సర్వస్వామ్యములు
ప్ర కా శ కు ని కి

1st Edition 1935
2nd Edition 1937
3rd Edition 1946

Saraswathi Power Press, Rajahmundry
Printed and Published by
A. Lakshmanaswamy Naidu
For Addepally & Co., Educational Publishers
Order No. 4136—12-8-46.

పీఠిక

వంగదేశమందంతట పేరుప్రతిష్ఠలు గాంచి, ఆంగ్ల, బాగాలీ భాషలలో ననేకగ్రంథములు రచియించిన రమేశ చంద్రదత్తుగారి 'స్లేవ్ గరల్ ఆఫ్ ఆగ్రా' (Slave Girl of Agra) అను ఇంగ్లీషు గ్రంథమున కీనవల ఆంధ్రీకరణము. ఇది తెలుఁగులో సుప్రసిద్ధ నవలలు రచియించి ప్రఖ్యాతిగాంచిన బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహము పంతులుగారిచే నాంధ్రీకరింపఁబడినది అత్యద్భుతనవలారచయిత యగు శ్రీలక్ష్మీనరసింహముగారికి 'ఆంధ్రాస్కాట్' అను బిరుదు వచ్చిన విషయ మాంధ్రలోకమునకు విదితము. వీరు రచియించిన నవలలు తెనుఁగు దేశములోఁ బ్రతియింటఁ జదువఁబడుచున్నవను మాట యతిశయోక్తిగాదు.

ఈ 'దాసీకన్య' యొక్కలి రసవంతమైన నవల. ఇందలి కథాకల్పన మతి విచిత్రము. బంగాలీదేశీయుల సాంఘికాచారవ్యవహారములు, సంప్రదాయములు ఈ నవలఁ జదివినవారికి కరతలామలకముగఁ దెలియును. ఢిల్లీచక్రవర్తియైన యక్బరుపాదుషా కాలపు కథయిందు వర్ణింపఁబడుటచే మొగలాయీసామ్రాజ్యవైభవము, అప్పటి ఢిల్లీదర్బారు ఠీవి, అంతఃపురముల సొగసు, మొగలాయిరాణుల యొక్క వేషభాషలు, అంతఃపురరహస్యములు అతిసుందరములై చదువరుల నానందసముద్రములో ముంచివేయును. ఢిల్లీపాదుషా యంతఃపురములో పరిచారికయైన తార్తారదేశపుస్త్రీ జలేఖాయను దాసీకన్య యొక్క మాయలు, చమత్కృతులు, విలాసములు వర్ణనాతీతములై యున్నవి.

ఇందలి కథానాయికా నాయకుల గుణపోషణ మత్యద్భుతము. అక్బరు పెద్దకుమారుడైన జహాంగీరు వలచిన మెహరున్నిసా యను

మారుపేరు గల 'నూర్జహాన్' అను జగత్ప్రసిద్ధ నాతిమణియొక్క విలాసములు, హావభావములు ఇందు చక్కగా వర్ణింపబడినవి. ఈనవలా రాజము చదివినకొలది పాఠకులను విస్మయసాగరమున ముంచి వేయును.

మాతృక చదివి చెప్పుటకు, చెప్పినది వ్రాయుటకు తగిన లేఖరి లేనిదే ఏమియు చేయలేని స్థితిలో, షష్టిపూర్తి యైనపిదప గూడ ఈ పెద్దనవలను తమ సహజమృదుమధురశైలిలో నాంధ్రీకరించి మా మండలియందలి యభిమానముచే మాకు దయచేసిన శ్రీలక్ష్మీ నరసింహాంపంతులుగారికి మేము కృతజ్ఞతాపూర్వకమైన యనేక నమస్కారములాచరించుచు, ఆంధ్రులుకూడ శ్రీ పంతులుగారికి తమ కృతజ్ఞతను వెల్లడింతురని నమ్ముచున్నాము.

1934 ఏప్రియల్. ప్రకాశకులు

మొగిలాయివంశమున కాభరణమును మహమ్మదీయ సార్వభౌములలో నగ్రగణ్యుడు నయిన యక్బరుచక్రవర్తి హిందూస్థానమును బరిపాలించు చుండెను. తూర్పుఖండములో నాంగ్లేయసామ్రాజ్యమును సంస్థాపించు టకై గాటమైన పునాదులు వేయుచుండిన యెలిజబెత్ రాణి యింగ్లాండు దేశము నేలుచుండెను. ఆ కాలమున క్రీ. శ. 1590 సంవత్సరమున నొకనాటి సాయంకాలమున ముగ్గురు హిందూపిల్లలు గంగానదీ తీరమున నాడుకొనుచుండిరి. ఆ స్థలము మిక్కిలి సుందరమై చరిత్రాత్మకమై వీరుల చేష్టితములకు నాస్పదమై యుండెను. పరమపావనమై యతి విశాలమైన యానది వంకలకొలది మెల్ల తూర్పుగాఁ బ్రవహించి యచ్చోట వంపుదిరిగి, రాజమహలు కొండలచుట్టుఁ దిరిగి దక్షిణాభిముఖమై ప్రవహించుచున్నది. ఈ యిఱుకుదారినుండఁ బశ్చిమము నుండి దండయాత్రాతరంగములు సారవంతమైన వంగదేశము భూములపైఁ బలుమారు వచ్చిపడెను. అనేక వంశములకు మూలపురుషు లయిన మహాశూరు లాయువు పట్టువంటి యాస్థానమునఁ దమ జయ ధ్వజముల నిలిపి రాజ్యములు స్థాపించిరి. గౌరు, టాండా, రాజమహల్ మున్నగు పట్టణములు నేఁడు జనశూన్యములై దారిద్ర్యదేవతానిలయములై యుండినను, మున్నొకనాఁ డవి హిందూమహమ్మదీయ మొగలాయి ప్రభువులకును మహాశూరులకును రాజధానులై యుండెను. పదునాఱవ శతాబ్దమున జరిగిన ఘోరయుద్ధము లీప్రాంతమున దృఢమనోబలమును బ్రశంసనీయ బాహుబలమును గల ప్రభువులు, నాయకులు, పలువురు పుట్టి పెరుగుటకు హేతువులయ్యెను. వీరు వంగదేశము యొక్క భాగ్యాభాగ్యములను నిర్ణయించినట్టి యనేకయుద్ధములలో నొకపక్షముననో, రెండవపక్షముననో చేరి పోరాడుచుండిరి.

పైనఁ బేర్కొనఁబడిన పిల్లలు ముగ్గురు నిసుకలో నాడుకొను చుండిరి. వారివెనుక తూర్పుగా సారవంతములైన పూర్ణామండలపు బయళ్ళుండెను. అవి పచ్చని వరిచేలతోడను, నేఁటికిని ప్రపంచములో నెంచను సాటిలేని తీయనిమామిడిపండ్లనొసగుచు శ్యామాయమానము లైన మామిడితోఁపులతోడను నిండియుండెను. వారియెట్టయెదుట గంగానది గాంభీర్యముతోఁ ప్రవహించుచుండెను. దానికావల రాజ మహలు కొండలయొక్క వక్రశిఖరములు కనఁబడుచుండెను సరకుతో నిండిన వందలకొలది నావలు రాత్రి కచ్చటలంగరు వేయఁబడి యుండెను. ఆనావలు బంగాళాదేశమందలి పంచదారను, ధాన్యమును, లవణమును, వస్త్రములను, పట్టుసరకును నుత్తరహిందూస్థానమునకుఁ దీసికొనిపోయి, విహారదేశమందలి పప్పుదినుసులను, కాశీనగరమందలి యిత్తడిసరకును చక్రవర్తులకు రాజధానులైన మహాపట్టణములందుఁ జేయఁబడిన విన్యాణపుసరకులను వంగదేశమునకుఁ దెచ్చుచుండును. ఏమన గంగానది యుత్తరదేశవాణిజ్యమునకు సాధనమైన గొప్ప రాచ బాట. ఆనదీప్రవాహమున నెగువకు దిగువకు రాకపోకలు సేయుచు మాతృవక్షస్థలమున బిడ్డలు ప్రాఁకునట్లు, నోడలు సంచారముచేయు చుండఁగాఁ జూచిన పెద్దలు నేఁటికిని గొంకలున్నారు. వాణిజ్యమిప్పుడు రైలుబండ్లమీఁద జరుగుటచే నతిత్వరితముగ జరుగుచున్నది. పడవల మీఁద నెడ్లబండ్లమీఁద జరిగిననాఁటికంటెఁ బయనము నేఁటికాల మున మిక్కిలి సుఖకరముగా జరుగుచున్నది. అప్పుడు జీవనమింతకంటె నెక్కువ సుఖకరముగా నుండెను. స్త్రీలు, పురుషులు వంశక్రమాగత ములైన తమతమ వృత్తులలోఁ బరిశ్రమలుచేసి పాటుపడి యెక్కువ విశ్రాంతిగలిగి ప్రశాంతములైన తమగ్రామములలోఁ బ్రాచ్యదేశములకు సులభమైన నిరాడంబరజీవనము జేయుచుండిరి.

మినుకుమినుకు మను చుక్కలవెలుఁగున వారి ముగ్గురిలో నిరువురు

మగపిల్లలు నిసుకతోను, మట్టితోను, కఱ్ఱముక్కలతోను నిండ్లు కట్టుచుండిరి. వారు చేయుచున్న పని నిశ్శబ్దముగా గమనించుచు నిగనిగలాడు సుందరనేత్రములు గల యొక యాఁడుపిల్ల సమీపమున నిలిచియుండెను. చీఁకటిలో గలిసిపోయిన మామిడితోఁపులు తప్ప సమీపమున నున్న వీరనగరము కనఁబడుటలేదు. అక్కడక్కడఁ జెట్లక్రిందఁ జిన్న చిన్న దీపములు మాత్రము కొన్ని పొడగట్టుచుండెను. నదిప్రక్క మాత్రము సందడిగ నుండెను. పడవవాండ్రు పగలెల్లఁ బాటుపడియుండుటచేఁ దనకు వచ్చిన పాటలు పాడుకొనుచుండిరి. సాయంకాలపు వంటనిమిత్తము ప్రతిపడవమీఁద ప్రొయిలో నిప్పు వేయఁబడెను.

ఆ మగపిల్లలిద్దఱు సమానవయస్సు గలవారు. అనఁగాఁ బదునైదేండ్లప్రాయముగలవారు. కాని, యాకారములందును, స్వభావములందును సామ్యములేక భిన్నులై యుండిరి. శిరీషుఁడు బలము, దేహపుష్టిగలవాడు. కుచ్ఛితవృత్తిలేక మనస్సులోనున్నది పయికిఁజెప్పువాఁడు. వయస్సు పదునైదేండ్లయినను యువకున కుండదగినంత బలదర్పము లతనికిఁ గలిగెను. చాలమంది బాలకులవలెనే యతఁడుగూడ శాంతస్వభావము గలవాడు. నరేంద్రుఁడు పచ్చనిచాయయు మృదువైన యంగములు గల సుకుమారి. ఇట్టి లక్షణములు మన దేశమున సత్కులప్రసూతను దెలియఁజేయుచుండును. తుమ్మెదఱెక్కలవంటి నల్లనిముంగురులు పసిఁడిచాయల నీను నరేంద్రుని నెమ్మొగముపై వ్రేలుచుండెను. ఆ యిసుకతిన్నియలమీఁదఁ బరువులెత్తుచున్నప్పుడు వాని నల్లని కన్నులానందపూరితములై నల్లగలువల సొబగును జూఱలాడెను. కాని, యతఁడు కోపశీలుఁడు. చీటికిమాటి కతని కాగ్రహము వచ్చుచుండెను. కోపసూచకములైన నల్లజీరలాతని మొగమునఁ గనఁబడినపుడు దృఢకాయుఁడైన యాతని చెలికాఁడు సుకుమారుఁడైన యా పిల్లవానిజోలికిం బోక శాంతపడుచుండును.

గొప్పవంశమునఁ బుట్టకపోయినను ధనసంపద లేకపోయినను శిరీషుఁడు యుక్తాయుక్త వివేకజ్ఞానము, శాంతము, సుఖజీవనమునకు సాధనమైన కార్యదీక్షయుఁ గలిగియుండెను. నరేంద్రుఁడన్ననో యొక సంస్థానమునకు వారసుఁడై యీ దేశమంతట గౌరవింపబడు పేరు ప్రతిష్ఠలుగల గొప్పకుటుంబమునకు జెందియుండెను. అతఁడు కుశాగ్రబుద్ధి. చక్కఁదనమువలెనే బుద్ధికుశలతగూడఁ దలిదండ్రులనుండి బిడ్డలకు సంక్రమించునుగదా! కాని శాంతము మొదలైన యుత్తమలక్షణము లాతనికడ లేవు. అవి లేనిచో నెంతటి తెలివితేటలున్న నవి నిష్ప్రయోజనములై జీవితము దుఃఖభాజనమగును.

నక్షత్రముల కాంతిని సైకతగృహము కట్టుచున్నప్పుడు నరేంద్రుఁడానాఁడు తనకార్యమునందు జయమునొందక పరాభవము పొందవలసినవాఁడయ్యెను. సామాన్యముగా నతఁడు తెలివిగలవాఁడు నేర్పరియునైయుండెను. కాని యానాఁడు నిశ్శబ్దముగా గమనించుచున్న యా బాలికయొక్క చూపులచేత నతఁడెందుచేతనో కంపితుఁడై కృతకృత్యుఁడు కాలేకపోయెను. హేమలత మిక్కిలి సుకుమారియైన పండ్రెండేండ్లబాలిక. ఆమెస్వభావము మిక్కిలి మధురమైనది. నరేంద్రుఁడామెను బాల్యమునుండి యెఱుఁగును. సిన్నవాండ్రకొండొరులపై నుండునట్టి గాఢానురాగముతో నతఁడామెను ప్రేమించుచుండెను. తనవంటి తలిదండ్రులులేని బిడ్డయొక్క మనోవ్యథలు బాధలు నతఁడామెతోఁ బలుమాఱు రహస్యముగా జెప్పుకొనుచుండును. అప్పుడప్పుడు తన మనోగర్భితములైన కోరికలన్నియుఁగూడ నామెతో జెప్పుచుండును. ఆమెయు జాలిగలిగి చెవియొగ్గి వానిగోడవలు వినుచుండును. మెత్తనిమనస్సుగల యా బాలిక వానిగోడవ నాదరముతో వినునేగాని యతని మనోవ్యథయేమో యెందుకతఁడు కుందుచున్నాఁడో యామె తెలిసికొనలేదు. కాని, యాతని నిమిత్తమై యామెవలెఁ బరితాపపడు

వారు మంచిమాటలతో నూరడించువారు మఱియొకరు లేరు. ఆ విధముగా నాబాలుఁడును బాలికయుఁ బరస్పరానురాగము గలిగి పెరుగుచుండిరి.

శిరీషుఁడు తరువాతఁ గొంతకాలమునకు వచ్చెను. అతనికాబాలిక మిత్రమై వానితో నాడుకొనుచుండెను. శిరీషున కంతకన్న నేమియు నక్కఱలేదు. కలలోనైనను శిరీషుఁడా చక్కనిబాలికను జేపట్టవలెనని తలంపలేదు. తండ్రికామె యొక్కతయె బిడ్డ. ఆయన యాప్రాంతమున గొప్పపలుకుబడి గలవాఁడు. అయినను బ్రశాంతములై నిరంతర మాలోచనను సూచించు నాతనికనులు గంభీరమైన యాశయమును సామాన్యులూహింపఁజాలని మనోనిశ్చయమును దెలుపుచుండును. అతనికోరికలేవో మనోగర్భితములై యుండెను. కాని వాగ్రూపమున బయలువెడలలేదు.

నేఁటిరాత్రి హేమలత శిరీషుఁడు చేయుచున్న పనివంక శ్రద్ధగలిగి చూచుచుండుటచేత నతఁడెంతయును సంతసించుచుఁ దనపని నోపికతోఁ జేయుచుండెను. నరేంద్రుఁడు మనశ్శాంతిలేక యుద్రేకపూరితుఁడై హేమలతాశిరీషులవంక నీర్ష్యాప్రేరితుఁడై చూడఁదొడఁగెను. ఇట్లొకయరగంట జరిగెను. శిరీషుఁడు చేయుచున్నపని ముగిసెను. ఆ యిసుకయిల్లంత చక్కఁగాఁ ద్వరగా నిర్మింపఁబడినందుకు సంతసించి హేమలత చప్పట్లుగొట్టెను. ఆమెనవ్వు తేలుకుట్టువలె నరేంద్రు నూరించెను. వానిచేతులు వడఁకెను. కట్టుచున్న యిసుకయిల్లు నేలఁగూలెను. నరేంద్రుఁడు నిశ్చేష్టితుఁడై నిలువఁబడెను. అప్పుడు హేమలతచేయి తనచేతితోఁ బట్టుకొని శిరీషుఁడు నరేంద్రునికడకుఁబోయి "ఓయీనరేంద్రుఁడా! ఈపూఁట నీవేమియు జేయలేదేమి? గొప్ప నేర్పరినని డాబులుగొట్టుచుందువే యానేర్పరితనమేది?" యని యడిగెను.

నరేంద్రుఁడు పడిపోయిన తనయిసుకయిల్లు పూర్తిగాఁ బడిపోవునట్లు

గాలితోఁ దన్ని “యీపూఁట నేనేమియుఁ జేయఁదలఁచుకొనలేదు” అని పెంకెతనముతో నుత్తరము జెప్పెను.

అనవుడు శిరీషనరేంద్రుల కీ క్రిందివిధముగ సంభాషణము జరిగెను.

“అట్లయిన నేటియొద్దునకు నీవు నన్నేల రమ్మంటివి? ఈమెను నీ విక్కడ నింతసేపెందుకుంచితివి? ఈపాటి కీమెతండ్రి బిడ్డనుగురించి విచారించుచుండునే.”

“ఆయన నన్నడిగినప్పుడు నేనాయనకు జవాబు చెప్పెదను నీకు మాత్రము నేను జెప్పదలఁచుకోలేదు.”

“నీ మోటతనము నీ తెలివితేటలకు సరిపోయినది. నీయిల్లేగాక, నీ శీలముగూడ కూలిపోయినది.”

“ఈయిసుకయిల్లు కూలిపోయినను నేను కాపురముండుటకు మంచి యిల్లున్నదిలే లోకములో నాదియనిచెప్పి తల దాఁచుకొనుటకైన దొప్పెడు కొంపలేనివార లనేకులున్నారు.”

ఇది శిరీషునకు మిక్కిలి యవమానకరమైన మాట. ఏలయన నతఁ డాకాలమున హేమలతతండ్రియొక్క యనుజీవియై వానిపోషణములో నుండెను అతనికి మిక్కిలి కోపమువచ్చెను గాని దానినడఁచుకొని, నరేంద్రుని స్థితికిని, గౌరవమునకును, దగినతెఱఁగున నిట్లు బదులు చెప్పెను. “నరేంద్రుఁడా! నేను నాస్థితిగతుల నెఱుఁగుదును. అందుకు నేను సిగ్గుపడవలసిన పనిలేదు. నీవుగూడ నీస్థితిగతుల నెఱిఁగి మీ తాతగారి పేరుప్రతిష్ఠలు నిలుపవలయునని కోరుచున్నాను.”

“ఇప్పుడైన మా తాతగారివంశమును పేరుప్రతిష్ఠలును నీకు జ్ఞాపకమువచ్చినవి. మంచిదే. పూర్వము మాతాతగారి కన్నులముందఁట నిలుచుటకైన యర్హతలేక గడగడ వడఁకువారు, నాకాయన విడిచి పోయిన సంస్థానమును హరించుటకు వెనదీయనివారై యున్నారు. ఈ పన్నుగడలు పాపము నీకుఁగూడ కొన్ని తెలిసియే యుండవచ్చును.

"నరేంద్రా! నీయిష్టమువచ్చినట్లు ప్రేలుకో! హేమలత నింటికిదీసి కొనిపోయెదను. తండ్రి యామెను వెదకికొనుచుండును."

"శిరీషుఁడ! హేమలతకు సంరక్షకుఁడుగా నిన్నెవ రేర్పఱచిరి? ఎంతకాలమునుండి నీవామెను సంరక్షించుచుంటివి?" అని నరేంద్రుఁడు భయంకరముగాఁ బలికి, హేమలత శిరీషునిచెంతకుఁ బోవుచుండుట కోర్వలేకపోయెను.

"నే నామెకు సంరక్షకుండనుగాను. కాని, నీవంటి పిచ్చివానినుండి యీయామెను సంరక్షించుట నాసంకల్పము."

"వెనుకకువెళ్లు. ఏటియొడ్డున నాడుకొనుట కామె నాతోవచ్చినది గనుక నేనే యామెనింటికిఁ దీసికొనిపోయెదను." అని నరేంద్రుఁడు చేతులు గట్టిగాఁజఱచి పలికెను.

"నరేంద్రా! ఇంతకన్న మంచిమర్యాద నీవు నేర్చికొన్నతరువాత నీ వామెనింటికిఁ దీసికొనిపోవచ్చును. కాని, నీవంటి మోటవానితో నేనామెను నేఁడు పంపను."

"వెళ్లు వెనుకకు వెళ్లు. నీచుఁడ! ఆమెప్రక్కను నిలుచుట కర్హత గలిగినవాఁడే యామెను దీసికొనిపోవును."

ఈనూతనపరాభవముచేత బలిష్ఠమైన శిరీషుని దేహము కంపింప, నతఁడు నరేంద్రునివంకఁ జూచుచు నిలువఁబడి, కోపము నాపుకొని యుత్తరము చెప్పఁదలఁచుకొనక భయపడుచుఁ బ్రక్కనిలిచిన హేమలతమీఁదఁ జేయివైచి యింటికిఁబోవుటకై నాలుగడుగులు వైచెను.

ఇది నరేంద్రునికి మిక్కిలి దుస్సహమయ్యెను. ప్రత్యుత్తర మీయకయె శిరీషుఁడుచేసిన యీ తిరస్కారమును నరేంద్రుఁడు వెఱ్ఱియెత్తినట్లు మెలఁగి తటాలునఁ దనయావద్బలముతోను శిరీషునిపైఁబడి కొట్టసాగెను. హేమలత భయముతో నడఁకి పెద్దకేకవైచెను. నరేంద్రుఁడు శిరీషునకుఁ జాలఁడు. కోపావేశముతో మీఁదఁబడిన నరేంద్రుని నడుము బట్టుకొని పైకెత్తి యాతఁడు గుభాలున నేలఁబడవైచెను.

ఆబాలికయెదుటనే తనకింత గొప్పపరాభవము జరుగుటచే దానిని సహింపలేక, శరీరము నిండ నలుముకొన్న యిసుకయు, మట్టియు దులుపుకొనుచు లేచి యొక పెద్దరాయి దీసి దానిని శిరీషునిపై విసరెను. ఆరాయి వాని కుడికంటికిఁ గొంచెము మీఁదుగాఁ దగిలెను. లోతుగా గాయము పడెను. శిరీషుఁ డిసుకతిన్నెపైఁ గూర్చుండి బట్టతో నెత్తురొత్తుకొనుచుండెను. హేమలత మాటాడక యిదియంతయుఁ జూచుచుండెను. దుర్నయపరుఁడైన నరేంద్రునివంక దిరస్కారసూచకములైనచూపులను శిరీషునివంక సాదర నిరీక్షణములను బఱపెను. అవ్వల నామె కంటినుండి బాష్పములు జాఱెను. ఆమె వెంటనే యేటికిఁ బోయి చీరకొంగు నీటితోఁ దడిపి శిరీషుని గాయము కడుగుటకై వచ్చెను.

కాని యతని గాయము గొప్పది కాదు. కాకపోయిన నతఁడు లేచి నిలువఁబడగానే నెత్తురుబొట్లు మొగముపైఁ బడుచుండెను.

“హేమలత! రా. ఇంటికి రా. ప్రొద్దుపోయినది. మన మింటికి వెళ్లవలెను” అని మెల్లగాఁ జెప్పెను. వారిరువురు చెట్టపట్టాలు వైచికొని నరేంద్రునివంక జూడనైనఁ జూడక యింటివైపు జనిరి. నరేంద్రుఁడు మనోవేదన నొందుచుఁ గారుచీఁకటులు గ్రమ్మువఱకు నక్కడనే యేకాకియై నిలువఁబడెను. ఆ యంధకారమధ్యమున నిలిచియున్నప్పు డాతని కెన్నో చెడ్డతలంపులు పుట్టెను. గొప్ప సంస్థానమునకు వారసుఁడైన తాను పిచ్చివానివలె మెలఁగుటయుఁ దన ప్రేమకుఁ గాణాచియైన యా బాలికకుఁ దనమీఁది గౌరవము బోవుటయు నతని మనస్సును గట్టిగా వేధించెను. ఒకని పోష్యవర్గములోఁ జేరిన శిరీషుఁడు తన్నుఁ బరాభవించి క్షమించి విడుచుటయే గాక యాబాలిక ప్రేమకు నాస్పదుఁడగుటయుఁ గూడ నతనికి విషాదహేతువులయ్యెను. ఇది యతని భవిష్యజ్జీవితమును సూచించునట్టి కార్యమేమో గదా?

ఈ కథాకాలమునకు మున్ను కొన్ని యేండ్లక్రిందట వీరనగర ముత్సాహకరములైన యనేక కార్యములకు నిలయమై యుండెను. ఆఫ్ఘనుజాతివారైన ప్రభువులు బంగాళాదేశమును నాలుగు శతాబ్దములవఱకు నెమ్మదిగా నేలిరి. కాని యుత్తరహిందూస్థానమున నక్బరు చక్రవర్తి మొగలాయీరాజ్యమును వ్యాపింపజేసి దృఢపఱచినందున బంగాళములో నాఫ్ఘనురాజుల పాలన మంతరించెను. అక్బరు పాటలీపుత్రమును స్వయముగా 1564 సం॥ రములో బట్టుకొనెను తరువాతి సంవత్సరములలో శూరులై జయశీలురైన మొగలాయిలకును బరాజితులయ్యు దృఢసంకల్పులయిన యాఫ్ఘనులకును జరిగినపోరాటములకు బంగాళాదేశము రంగస్థలమయ్యెను.

ఆ దినములలో హిందూ జమీందారులు తమ సంస్థానములను గ్రామములను దురకప్రభువులకు లోబడి యేలుకొనుచుండిరి. హిందూదేశములో హిందూజాతి గ్రామములలోనే వసించెను. జమీందారులు మహమ్మదీయప్రభువుల కేదో కొంత కప్పముగట్టి తమ సంస్థానములను సర్వస్వతంత్రులై పాలించుచుండిరి. జనులు తెచ్చెడి యభియోగములను విచారణచేసి దోషులను దండించి యా జమీందారులు న్యాయపాలనము సేయుచుండిరి. వారు విద్యాపోషకులై కవిపండితుల నాదరించుచుండిరి. చేతిపనులను దక్కిన పరిశ్రమలను వారు ప్రోత్సాహపఱచిరి. ఏనుఁగులను, సైనికులను దమయొద్ద నిలిపిరి. మహమ్మదీయ ప్రభువులకుఁ గావలసినప్పు డిచ్చుటకు నావలను గూడఁ గట్టించి యుంచిరి.

మన కథకు రంగమైన వీరనగర మొక పురాతన రాజకుటుంబమునకు నివాసస్థానము. అక్బరుచక్రవర్తి పాటలీపుత్రము బట్టుకొన్నప్పుడు

మొగలాయి సైనికులు బంగాళాదేశమంతను నాక్రమించిరి. ఆ సమయమున దేశములోని జమీందారు లందఱు మొగలాయీల పక్షమునం జేరంగా వీరనగరపు జమీందారు మాత్రము కిట్టకడపటి యాఫ్ఘనులకు ప్రభువగు దాయూదుఖానుని విడువక యాతని పక్షమున నుండెను. ఆ జమీందారుఁడు తన పట్టణమును శత్రువుల బారినుండి రక్షించుకొనలేక యూరు విడచి యడవులకుఁ బాఱిపోయెను. చక్రవర్తి సేనాపతులగు మునాయిమును, తోడరుమాల్ అనువారు వీరనగరము జొచ్చి జనశూన్యములైన భవనములలో స్వేచ్ఛగాఁ దమ గుఱ్ఱముల నేనుఁగులఁ గట్టుకొని వానిని లాయములఁ జేసిరి. దాయూదుఖాను గూడ మొగలాయీల దాడి కాగలేక బంగాళాదేశము నక్ర్యగు కర్పించి తానుత్కలదేశమునకుఁ బోయెను. అటుపిమ్మట నే వీరనగర ప్రభువు తన పట్టణమునకు మరల వచ్చి చక్రవర్తి ప్రతినిధియైన రాజా తోడరుమాలునకు విధేయుఁడై కప్పము జెల్లించి నూతన ప్రభుత్వమునకు లోబడి యుండెను.

కాని యచిరకాలములోనె దాయూదుఖాను మాటతప్పి మరల బంగాళమును జయించి సైన్యములం దీసికొని తనతోఁ జేరుమని వీరనగర ప్రభువునకు వర్తమాన మంపెను. వృద్ధుడైన యా జమీందారుఁడు ఖానున కిట్లు సందేశ మంపెను. "దాయూదుఖానుఁడు తనరాజ్యమును సంరక్షించుకొనలేక పోయినందునఁ దమకుఁ గల హక్కుల నన్నిఁటిని బోఁగొట్టుకొనెను. బంగాళాదేశమును మహాచక్రవర్తియైన యక్బరునకు విడిచిపెట్టితినని మాట యిచ్చెను. తలమీఁదఁ గిరీటము దాల్చిన భూపాలుఁడు తనమాట దప్పుట తగనిపని. చేసిన బాస తప్పుట మా వంశాచారముగాదు. ఆగ్రానగరపు చక్రవర్తియైన యక్బరునకే నేను విధేయుఁడనై యుండెదను."

తిరస్కారపురస్సరమైన యీ ప్రత్యుత్తరము దాయూదుఖానునకు

మహాగ్రహము గలిగింప, నతఁడు వెంటనే పట్టణము నాశనముజేసి ముసలిజమీందారుని సంకెళ్లువేసి తీసికొనిరావలసినదని వీరనగరమునకు సైన్యము నంపెను. కాని శూరుఁడైన యా ముసలిజమీందారుఁడు మిక్కిలి జాగరూకుఁడై యుండెను. పట్టణముచుట్టు నిటుకగోడ లుండెను. వానిమీఁద బురుజులు పదునుమొనగల గసికలు జాల గలవు. ఆయుధపాణులైన యోధులు రేయింబవళ్ళు కోటగోడలపైఁ దిరుగుచు శత్రువులకు వీలుగానున్న పట్టులనెల్ల జాగ్రత్తగాఁ గాచుచుండిరి. విలువిద్యయందుఁ గడతేరిన విలుకాండ్రు పలువురు శత్రువులకుఁ గనబడకుండ దాఁగియుండి యాకస్మికముగా వారు పైఁబడకుండఁ జూచుచుండిరి. తలయంతయు ముగ్గుబుట్టవలె నెఱసిన యా జమీందారుఁడు త్రుప్పుపట్టిన యొఱలో నుండి తన కత్తిదీసి నిలువంబడి, చిట్టచివరవఱకుఁ బట్టణమును గాచి యవసరమైనయెడలఁ దన ప్రాణములను నర్పించి తన పితృపితామహార్జితమైన స్థలమున జావ నిశ్చయించుకొనెను.

క్రమశిక్షనొందిన యాష్ఘను సైన్యమును బాఱఁద్రోలుట కీమోట సాధనములు పనికిరావు. కాని, దాయూదుఖానున కింతకన్న నధికులైన ప్రబలశత్రువులు గలరు. రాజాతోడరుమాలు మరల బంగాళమునకు వచ్చి యచ్చటి మొగలాయీ సుబేదారుతోఁ గలసి 'ఆల్ మహాల్' ఘగమునొద్ద దాయూదుఖాను సైన్యమును జుట్టవేసెను. అప్పుడు జరిగిన యుద్ధముతో నాఫ్ఘను ప్రభువుల యదృష్ట మవసానించెను. దాయూదుఖానుఁడు యుద్ధములోఁ బగతుఱచేఁ జిక్కి 1576 సం॥రములోఁ బ్రాణములు గోలుపోయెను. తోడర్‌మాల్ వీరనగరమునకుఁ బోయి చక్రవర్తివద్దనుంచి తాను దెచ్చిన క్రొత్తసన్నదును వీరనగరజమీందారున కిచ్చి, చేరువనేయున్న దేవీపురసంస్థానమును గూడఁ జూచుచుండుమని యాతనికప్పగించెను. ఆసంస్థానాధిపతి దాయూదు

ఖానునకుఁ జేయుటచే పదభ్రష్టుఁడయ్యెను. వ్యథచిత్తుఁడైన యా ముసలి జమీందారుని సత్యనిత్యతకును, రాజభక్తికి సిరి తగిన బహుమానము గదా! అందుచే నా వృద్ధప్రభువు తోడరుమాలు యొక్క గద్దెకడకుఁ దనకుమారుని, బాలుఁడైన తన మనుమని దీసికొనిపోయి మ్రొక్కించి యక్బరుచక్రవర్తికిఁ దానును దన సంతతివారును విధేయులై భక్తులై యుందు రన్లు ప్రమాణముజేసెను. ఆదినమున వీరనగరములో గొప్ప యుత్సవము జరిగెను. పురజను లక్బరుచక్రవర్తికి జయము జయమని కేకలువైచి యూరేగి రాత్రి పట్టణమును దీపములతో నలంకరించిరి. ఊరేగింపులో సింగారించిన యేనుఁగులపై వేయఁబడిన పసిఁడిహౌదాలలోఁ గూర్చుండిన తోడరుమాలుమీఁదను, వాని మిత్రులమీఁదను మేలిముసుంగులు దాల్చిన పౌరకాంతలు వీధిపొడుగున నిలిచి లాజలు పుష్పములు జల్లిరి

కొన్నియేండ్లు తరువాత ముసలిజమీందారుఁడు వయఃపరిణామము చేతఁ గాలధర్మము నొందెను. పితృవియోగము సహింపలేకనో యనునట్లు కుమారుఁడు బాడ నచిరకాలములోనే గతించెను. అప్పటికి రెండు సంవత్సరముల పసిబిడ్డయైన మనుమఁడు తన పితామహుని గొప్ప సంస్థానమునకు వారసుఁడయ్యెను. ఆ పసిబిడ్డయే నరేంద్రుఁడు.

పితృపితామహుల మరణముచేతఁ బసిబాలుఁడైన నరేంద్రుఁడు తగిన సంరక్షకులు లేనివాఁ డయ్యెను. పదభ్రష్టుఁడైన దేవీపురపు జమీందారుఁడు సామాన్యుఁడు గాఁడు. అందుచే నీబాలునకుఁ గష్టము లెక్కువ యయ్యెను. వీరనగర దేవీపుర సంస్థానములు రెండును శతాబ్దములనుండి బరస్పర మత్సరముగల సంస్థానము లగుటచే వాని ప్రభువులును మాత్సర్యము గలిగి, తరతరములనుండి మైత్రిలేక వైరులై యుండిరి అప్పుడప్పు డేవో కారణములచేత వివాహసంబంధములచేతఁ గలియుచు వచ్చిరి. క్రొత్తపెండ్లికూఁతు రొక రాజకుటుంబమునుండి

మఱియొక రాజకుటుంబమునకుఁ బోయిన తోడనే యామె మగని సాంప్రదాయములను, రాగ ద్వేషములను వహింపవలసిన దయ్యెను. ఆమె కన్న కొడుకులును దమ తల్లివంక చుట్టములు తమకు శత్రువు లనియు నెప్పుడో వారితోఁ బోరాటము సలుపవలసి యుండుననియు నుగ్గుపాలతోఁ బెట్టిన విద్యగా నేర్చుకొనుచుండిరి.

ఉభయరాజకుటుంబములకు సైనికు లుండిరి. వారు కలిసికొన్నప్పు డెల్లఁ బోరాటములు దప్పకుండెను. ఆ వివాదకారణములు గొప్పవి గావు. సరిహద్దు గ్రామములలోని సంతతావులంగూర్చియో, చెఱువు లోని చేపలు గూర్చియో కలహములు పుట్టుచుండెడివి. చిరకాల ప్రవర్థమై పలుపోరాటములకు హేతువైన యీ వైర ముండినప్పటికి నా సంస్థానప్రభువులు చక్రవర్తుల దర్బారులందును, సాంఘికోత్సవము లందును, మతసంబంధములైన సమ్మేళనములందును నప్పుడప్పుడు గలిసి కొనుచుందురు. ఆ సమయముల వారొండొరులయెడలఁ జూపుకొను గౌరవమునకు మితియు మేరయులేదు. ఒకరిని మించి యొక రన్యోన్య గౌరవము జేసికొనుచుండిరి.

దేవీపుర ప్రభువైన నవకుమారుఁడు, వీరనగర ప్రభువులయెడఁ దన వంశక్రమాగతమైన ద్వేషము సంతయు వహించెను. అతఁడు లోతు గుండెగలవాఁడు. కుటిలోపాయము లెప్పుడు బన్నుచుండును. అందుచే నతఁడు వీరనగర ప్రభువు సంపాదించిన పేరు ప్రతిష్ఠలకు మిక్కిలి యసూయపడుచుండును. జనులు కుటిలవర్తనుఁడైన నవకుమారుని మాయోపాయములను, మాయామర్మములులేక నిష్కళంకమనస్కుఁడై మహాశూరుఁడైన నరేంద్రుని తాతయొక్క గుణములను బోల్చి చెప్పుకొనుచుందురు. నవకుమారుఁ డా ముసలివీరుని సమక్షమున నున్నప్పుడు వానిముందర తా నెంతో యల్పుఁడైనట్లు భావించుకొని సిగ్గుపడుచుండును.

దాయూదుఖానుఁడు బంగాళము మరల నాక్రమింపఁదలఁచి జమీందారులందఱుఁ దనపక్షము జేరవలసినదని వర్తమాన మంపినప్పుడును, వీరనగరప్రభువు వారిసందేశము నిరాకరించినప్పుడును నవకుమారుఁడు తనకు మంచిసమయము దొరికెనని సంతసించి యౌత్సుక్యముతో దాయూదుఖానునితోఁ జేరి వీరనగరమును బట్టుకొని నేలమట్టము సేయవలసినదని తన సైనికుల నంపెను. రాజా తోడరుమాలునకు ఆక్మహాలువద్ద జయము చేకూరుటచే నవకుమారుని పన్నుగడలన్నియుఁ బన్నము నొందెను. అందుచే నతని సర్వస్వము బోయెను. అతని సంస్థానము గూడఁ గొంతకాలమువఱకు వీరనగరమునకుఁ జేర్పఁబడెను.

కాని నవకుమారుఁడు పరాజయమన నేమో యెఱుఁగఁడు. ఇల్లు, సంస్థానము విడచి మరల సమయము వచ్చినప్పుడు తగినపనిచేసి సంస్థానము స్వాధీనపఱచుకొనవలెనని దృఢనిశ్చయముతో సత్కాలము నిరీక్షించుచు దేశాంతరగతుఁడయ్యెను. అతనిమంత్రి గోకులదాసుఁడును యజమానునితోఁ గూడ దేశాంతరమున కరిగెను.

ఆఫ్ఘనులకు, మొగలాయీలకు యుద్ధములు ముగియువఱకు దాయూదుఖానుతోఁ జేరవద్దని గోకులదాసుఁడు తనయజమానునకుఁ బలువిధముల హితోపదేశము జేసెను. ఉత్సాహవంతుఁడైన నవకుమారుఁడు వాని యుపదేశము నప్పుడు నిరాకరించినను జిక్కులు సంభవించినపిదప నాయుపదేశముయొక్క విలువను మెచ్చుకొనక పోలేదు. మంత్రిప్రభువు లిద్దఱు నెచ్చటనో డాఁగియుండి యదను నిరీక్షించుచుండిరి.

ఎట్టకేల కదను చేకూరెను. రాజా తోడరుమాలు బంగాళము విడిచిపోయెను. నరేంద్రుని పితృపితామహులు మృతినొందిరి. తాలిమి లేని నవకుమారుఁడు తన సైనికులను బ్రోగుచేసికొని దేవీపురమును బలిమిని ముందుఁ బట్టుకొని కట్నములచేతను, గానుకలచేతను, దరువాతఁ

జక్రవర్తియొక్క యనుగ్రహాంగీకారములను బడయవచ్చునని నిశ్చయించెను. కాని పౌర్వాపర్యములఁ జక్కఁగా గుర్తెరింగిన గోకులదాసుఁడు తన యజమానునియొక్క వేగిరపాటును నివారించి యిట్లనియె. "రాజా తోడరుమాలు మరల బంగాళమునకు వచ్చుచున్నాఁడు. ఆయన వీరనగరరాజకుటుంబమును మఱచిపోఁడు. ఆ వంశస్థుఁడైన కుమారునకు నపకారము సేయువాని నతఁడు శిక్షింపకపోఁడు. కావున మన ముపాయాంతరములచేతఁ గార్యసాధనము జేసికొనవలయును. ఓరిమిగలవానిదే భాగ్యము."

వారు చిరకాలము నిరీక్షింపనక్కఱలేకపోయెను. తోడరుమాలుడు మూఁడవసారి బంగాళమునకు వచ్చెను. ఈసారి యాఫ్ఘనుల మీఁదికి రాలేదు. ఏలయన వారణచివేయఁబడిరి. ఈసారి చక్రవర్తి మీఁదఁ దిరుగుబాటుజేసిన మొగలాయీ ప్రభువుల నడచుటకు వచ్చెను. వారు బంగాళము మొదట మొగలాయీల యాధీనమైనప్పుడు మంచిమంచి సంస్థానముల నాక్రమించుకొని స్థానబలిమి గలిగినపిమ్మట జక్రవర్తికి లోఁబడక తిరుగుబాటు చేసిరి. కాని యక్బరుచక్రవర్తి యిట్టివానికి జంకువాఁడు కాఁడు. ఏది నిజబలప్రతాపములకంటె నధికమై స్థిరసామ్రాజ్యసంస్థాపనమునకుఁ దనకుఁ దోడుపడియెనో యట్టి బుద్ధివిశేషముచేత నక్బరు వీరు హిందువులు, వీరు మహమ్మదీయులను భేదములేక నెల్లర నొక్కమచ్చునం జూచెను. తోడరుమాలు రెండుసారులు బంగాళమునకు వచ్చి మునుపటి ప్రభువులగు నాఫ్ఘనులను జయించెను. ఈసారి యతఁడు తిరుగుబాటుజేసిన మొగలాయి సామంతుల నణఁచుటకుఁ జక్రవర్తిచేత 1580 సంllన గొప్పసైన్యముతో బంపఁబడెను.

ఈ పర్యాయమతఁడు సేనాపతిగాక బంగాళా దేశమును బరిపాలించుటకుఁ జక్రవర్తి ప్రతినిధియై వచ్చెను. అతఁడు మాంఘీరుపట్టణము

వఱకు వెళ్లెను. తిరుగుబాటుచేసిన మొగలాయి ప్రభువులు ముప్పదివేల సైనికులతో భాగల్పూరువద్ద విడిసిరి. ఈ రెండుస్థానములును దేవీపురమునకు సమీపముననుండెను. పితృపితామహార్జితమైన తనసంస్థానమునుండి తన్ను దొలఁగించిన తోడరుమాలుతోఁ గలియక పితూరిచేసిన మొగలాయీలతోఁ గలిసి కత్తికట్టవలెనని నవకుమారుఁ డాలోచనలు చేయుచుండెను.

అప్పుడు గోకులదాసుఁ డిట్లనియె—"సద్గువర్యా! ప్రతాపమునందుఁ గాని, రాజనీతియందుఁగాని తోడరుమాలునకు సమానులు మనదేశమున లేరు. మరల నతని నెదుర్కొనుట నీ నాశనమును పూర్తిచేసికొనుటయే? ఈపితూరీ నడచినవెనుక మనము తోడరుమాలును సందర్శించి క్షమింపుమని వేఁడుకొందము."

"నాలుగేండ్లక్రిందటనే దాయాదుఖానును జేరినవాని నారాజు క్షమించునని నీ వనుకొందువా!"

"ఆరాజు మనస్సులో నక్కసుపెట్టుకొనఁడు. మహోన్నతచిత్తుఁడు. మునుపటి యాఫ్ఘను ప్రభువులకు నమ్మిన చెలికాఁడవైన నీవు, నేడు మొగలాయిచక్రవర్తికి లోఁబడి రాజభక్తితత్పరుఁడవైతివేని నిన్నుఁ దప్పక క్షమించును."

"నాసంస్థానమునుండి నన్నుఁ దొలఁగించిన యక్బరు గులామునకు నేను పాదాక్రాంతుఁడ నగుదునని గోకులదాసుఁడ! నీ వనుకొనుచున్నావా?"

"నవకుమారా! నీతండ్రి తాతలు బంగాళమునకు దొరలైన యాఫ్ఘను ప్రభువులను వంశపారంపర్యముగ సేవించిరి. బంగాళాదేశమునకు మొగలాయీలు ప్రభువులగునట్లు దైవము నిర్ణయించినాఁడు. కనుక నీవు నీకులసాంప్రదాయమును ననుసరించి క్రొత్తయేలికలను గొలుచుటుచితము."

"నేను నీ ప్రశాంతచిత్తమును మెచ్చుకొనియెదను. ఎదురు బెదురు లేని హితోపదేష్టవు. కాని నా యుత్సాహము సన్న వేఱుదారి ద్రొక్కించుచున్నది. మొగలాయి పితూరీదారులలోఁ జేరి నేను తోడరుమాలుమీఁది కసిదీర్చుకొనియెదను."

"నవకుమార! నీ కేదిమేలని తోచునో యట్లు చేయుము. నేను కృతజ్ఞతగల సేవకుఁడను. మాతాతముత్తాతలు ఎందఱొ కొలఁది యేండ్లు కొలిచినట్లె నేనును నాకుటుంబమును భక్తితోఁ గొలిచెదను."

ఈ సంభాషణ ముగిసిన తరువాత నవకుమారుఁ డేకాంతముగ నీ విషయమైయాలోచనలు చేయఁదన మతి చెప్పినదే సరియని నిశ్చయించి తన సాధన సామగులతో రాజాతోడరుమాలునకు సాయము జేయ సంకల్పించెను.

దేనిబలమునఁ దాను ననమాన యోధాగ్రగణ్యుఁడు రాజయ్యెనో వేత్తయు నయ్యెనో, యాబుద్ధి కుశలతచేత నారాజు యుద్ధము చేయకుండగనే పితూరి నడఁచెను. ఎట్లన: పితూరిదారులకు సాయము జేయు హిందూ జమీందారుల నొక్కొకరిని దనపక్షమునకుఁ ద్రిప్పుకొనెను. భాగల్‌పురమందు విడిసిన శత్రుసైన్యమునకు నొక్క వస్తువైన నందకుండఁజేసి దారులరికట్టెను. ఈ జమీందారులలో నెల్ల నవకుమారుఁడు మిక్కిలి మెచ్చుకొన చాకచక్యముతోను, శ్రద్ధతోను, పనిచేసి యెల్లరను మించి కృతకృత్యుఁడయ్యెను. అతఁడొక సంస్థానమునుండి మఱియొక సంస్థానమునకు పసవిసబోయి వారికి నచ్చఁజెప్పి వారందరిని జక్రవర్తి పక్షమునకుఁ ద్రిప్పి, యర్ధరాత్రమున రహస్యముగా మాంఘీరునకుఁ బోయి శత్రువులజాడలు సంచారములు తోడరుమాలునకు విన్నవించెను. అతని ప్రయత్నములు వెంటనే సఫలములయ్యెను. హిందూజమీందారులందఱుఁ బితూరీదారులతోఁ జేరక, వారికేవస్తువు బంపక దూరముగ నిలిచిరి. అన్నపానములు లేక పితూరిదారులు తమ యుద్యమము

మాఱుకొని చెదరి నానాభాగములకుఁ బోయిరి.

ఎవ్వరెవ్వరు కృతజ్ఞులై సామ్రాజ్యమునకుఁ దోడుపడిరో యట్టివారి కెల్ల బహుమతు లియ్యవలసిన సమయము వచ్చెను. అత్తఱి నట్టివారిలో నవకుమారుఁ డగ్రగణ్యుడుగా భావింపఁబడెను.

"నవకుమార! నీ బహుమానమును నీవే చెప్పుము? నీవు బహుమతి కర్హుఁడవు. తన్నెవ్వరు భక్తితో సేవించిరో వారి సేవలను మహాచక్రవర్తి మఱువఁడు."

"మహారాజ! మునుపు నేఁ జేసిన నేరములను క్షమింపుము. ఇదే నా గొప్పవరము. మా తండ్రి తాతలు తరతరములుగా సేవించిన యాఫ్ఘను ప్రభువులను నేను సేవించినందుకు క్షమింపుము."

"నవకుమార! నీమాట నా కర్థము కాలేదు. బంగాళా దేశము నక్బరుచక్రవర్తికి మీ ప్రభువు లిచ్చువఱకు నీవు వాని గొలుచుట మెచ్చఁదగిన పనియే గాని, అందులో క్షమింపఁదగిన దేమియు లేదు. తమ పూర్వప్రభువునకుఁ గృతజ్ఞుఁడై యున్నందు కే జమీందారును మా యక్బరు చక్రవర్తి శిక్షించినట్లు నేను వినలేదు."

నవకుమారుఁ డేమి చెప్పవలెనో తెలియకుండెను. బహుమతు లిచ్చునట్టి యమూల్యకాలము దాటిపోవుచుండెను. బహుమానార్హులైన కొందఱు జమీందారు లావలఁ గనిపెట్టుకొని యుండిరి. లోకుల దాసుఁడు కొందఱు రాజులయొక్క స్వభావ సౌశీల్యములను సరిగా గ్రహించినందున వానియెదుట నెట్లు మనవి సేయవలెనో యతనికిఁ దెలిసెను. అందుచే నతఁడు వినయముగను హృదయపూర్వకముగను న్యాయముగను వారితోఁ బ్రసంగించెను.

"నా యజమానుఁ డగు నవకుమారుని నేర మంతేకాదు. మఱి కొంచె మెక్కువగా నున్నది. దాయూదుఖానుఁడు తనమాట దప్పి, మరల బంగాళా దేశము నాక్రమించుటకుఁ జక్రవర్తి కెదురై నిలిచి

నప్పుడు నా ప్రభువు చక్రవర్తికి వ్యతిరేకముగా దాయూదుఖాను పక్షముఁ జేరి ఆక్స్మహాలువద్ద మీతోఁ గయ్యముజేసెను. ఇది మా ప్రభువుగారి యాజ్ఞమీదనే నేను మీతో మనవిచేయుచున్నాను."

ఈమాట వినఁగానే యారాజు మొగమున గోపమేఘములు పొడమెను. "అది రాజద్రోహమే. ఆద్రోహమునకై దాయూదుఖానుఁడు తన శిరస్సును బలియిచ్చెఁగదా" అని యతఁడు సన్నకంఠముతోఁ బలికెను.

"మహారాజ? అతఁడట్లు చేసెను. అది దేవరవారికి విన్నపింపక కప్పిపుచ్చుట మా కిష్టములేదు. కాని యొక్క మనవి. మూడువందల సంవత్సరములపాటు వంశపరంపరగా నే ప్రభువులను వీరి పితృపితామహులు గొలిచిరో యా ప్రభువంశమునెడల గొంత కృతజ్ఞత జూపినందుకు దయామయుఁడైన చక్రవర్తి కనికరించి మా యేలికను క్షమింపవచ్చును. కావున నో రాజా, దయగలిగి దేవీపుర రాజకుటుంబము మొగలాయీ చక్రవర్తులయెడ భక్తి విశ్వాసములు గలిగి విధేయతతో మెలఁగునట్లనుగ్రహింపుము.

రాజా తోడరుమాలుఁడు కొంతసేపు మాటాడక యాలోచన సేయఁ దొడఁగెను. తనమాట లా రాజు మనస్సున నాటినట్లు తెలిసికొని మరల నవకుమారుఁ డిట్లనియె—

"వీరనగర దేవీపురములు పలుతరములనుండి యాప్తను ప్రభువులను సేవించెను. అధికారమునందును, రాజభక్తియందును వారొకరినొకరు మించి పన్నెగాంచిరి. ఏదయాశాలి నేఁడాగ్రానగరమున జక్రవర్తియై యున్నవాఁడో, యెవ్వని సామ్రాజ్యమునకు సముద్రమే హద్దుగా నున్నదో, యట్టి ఢిల్లీశ్వరుని గొలువుట మా రెండు సంస్థానములు నొండొంటిని మించి పూర్ణభక్తితోఁ జేయునట్లు గరుణింపుము."

అప్పుడు తోడరుమాలు కన్నులెత్తి చూచి మాటాడెను.

“వీరనగరమా ? ఔను, నేనాపట్టణ మెఱుఁగుదును. మమ్మనేకులు విడనాడిన దినములలో మమ్మింటిపెట్టికొని యుండిన పూజ్యుఁడైన యా ముసలిజమీందారుని నే నెరుఁగుదును. నే నాతని యతిథినై బహు సత్కారములు నొందితిని. అతని సేవకును శౌర్యమునకును జక్రవర్తి మిక్కిలి సంతసించి మెచ్చెనని యాతనికి నే నిప్పుడు వర్తమాన మంపఁదలఁచుచున్నాను.”

“మహారాజా! భూలోక పారితోషికముల కందరానిచోట నతఁ డిప్పుడున్నాఁడు. దేవరవా రాయన గృహమునుండి వెడలిన కొన్ని దినములకే యతఁడు స్వర్గస్థుఁడైనాఁడు. అతఁడనేక గౌరవములకుఁ బాత్రుఁడై చిరజీవియై మృతినొందెను. అతని చిన్నమనుమఁడు వీరనగరమునకును దాత్కాలికముగా దేవీపురమునకును నధిపతియై యున్నాఁడు.”

కోడమసూలు మాటాడక కొంత సేపాలోచించెను. అప్పుడెవ్వరును నోరెత్తి మాటాడఁజాలరైరి. తన భాగ్యము ఆ రాజు చేయఁబోవు నిర్ణయమునకు వశమై యున్నదని నవకుమారుఁడు తెలిసికొనెను కాని, నోరెత్తి మాటాడ వెఱచెను.

ఎట్టకేలకు రాజు తన నిర్ణయమును దెలిపెను.

“నవకుమార! నీ మంత్రి నీ పక్షమున లెస్సగా వాదించెను. నీవు నడుమ చేసిన సేవలు వేయినోళ్లతో నీ పక్షమున వాదించుచున్నవి. ఆ సేవలు పారితోషికమందక పోవు. నాలుగేండ్లక్రిందట నీవు చేసిన నేరములను గుఱించిన వివరములను జక్రవర్తి విచారింపఁడు. ఆ చక్రవర్తి నీతొల్లింటి తప్పులనెల్ల క్షమించి యికముందు నీవు రాజభక్తుఁడవై యుందువని మనసార విశ్వసించును. వీరనగరపు జమీందారునకుఁ దాత్కాలికముగా నీయఁబడిన దానము (అనగా దేవీపురపాలనాధికారము) నింతత్వరలో లాగికొనుట ఢిల్లీశ్వరునీతికి నౌదార్యమునకుఁ

దగదు. నీసంస్థానము మరల నీకిచ్చుటకు మఱికొన్ని సంవత్సరములు పట్టును. ఆ కాలములో సామ్రాజ్యమునకు నీవు బరమహితుఁడవని నీ ప్రవర్తనమువలన రుజువుచేయుము. నిన్ను వీరనగర దేవీపురసంస్థానములకు మంత్రిగాను, బాలుఁడైన వీరనగరసంస్థానాధిపతికి సంరక్షకుఁడుగాను నేను నియోగించెద. ఆ బాలకునకుఁ దగినసంరక్షకుఁడు కావలయును. అతఁడు యుక్తవయస్కుఁడైనపిదప దేవీపురమును వీరనగరమునుండి వేఱు చేసి, నీ కిచ్చెదము. ఈలోపుగా నీవు మంచివర్తనము గలిగి యీ కార్యము నిర్వహించిన పక్షముననే యిట్లు జరుగునుసుమీ. నీ కుటుంబమువంటి ప్రాచీనవంశము నిర్మూలించుటకుఁ జక్రవర్తి కిష్టముండదు. నీ పనిలో నీవు ఋజువర్తనము గలిగియుండి, పూర్వుల సంస్థానమును మరలసంపాదించుకొనుము. ద్రోహము మాటమనస్సులో గట్టిగా జ్ఞపకముంచుకో. తోడరుమాలు తనమిత్రుల సేవలగురించి పెద్దజ్ఞాపకశక్తిని, తన శత్రువుల నాశనమునకుఁ బెద్దబాహువును గలవాఁడుసుమీ."

గంభీరములైన యీ పలుకులు సభలోఁ బ్రతిధ్వనించి మనస్సుల ముద్రితములయ్యెను. నవకుమారుఁడు నిశ్చేష్టుఁడయ్యెను. తనకుటుంబమునకు వంశపరంపరగా శత్రువులయిన వారిసంస్థానములోఁ దాను దివానుగా నుండుట తలకొట్టివేసినట్లయని యతఁడు భావించెను. ఆ మాట యతనికి విషప్రాయముగా నుండెను. ఆ రాజు శాసనము ప్రచురింపఁబడిన వెంటనే యతఁడు మాటాడఁదలఁచి పెదవులు కొంచెము కదపెను. కాని, హితాభిలాషియైన గోకులదాసుఁడు యజమానునకు త్తఱిఁగా పాడెను. తొల్లిటిపితూరీలోఁ బాలుగొన్నందుకు దండన లేకుండఁ దనయజమానుని తోడరుమాలు క్షమించెనుగదా! దివాను పదవివల్ల వీరనగరదేవీపురసంస్థానములు చిరకాలమతని స్వాధీనములో నుండునుగదా. దేవీపురము కొంతకాలమయిన తరువాత మరల నిచ్చి

వేయఁబడునను వాగ్దానమువలనఁ దనయజమానునకు సంస్థానప్రాప్తి స్థిరమైనదిగదా, అను నాలోచనలు గోకులదాసు మనమున వాయువేగమునఁ బ్రసరింప నతఁడు రాజునకు వంగి నమస్కరించి యిట్లనియె.

"మహారాజా! మీ యనుగ్రహమువల్ల నా యజమానుఁ డానందపరవశుఁడై మాటలాడలేకయున్నాఁడు. ఈ మహాయనుగ్రహము భూలోకదేవేంద్రుఁడైన ఢిల్లీశ్వరునికే తగును. అది మీనోటవచ్చుటచేత మరింతశోభస్కరమైనది. నా యజమానుఁడీ దానమును గృతజ్ఞతతోఁ బరిగ్రహించుచున్నాడు. అతఁడు కంఠములోఁ బ్రాణమున్నంత కాలము కృతజ్ఞుఁడై సామ్రాజ్యమును సేవించును. మహారాజా! చిరంజీవివిగమ్ము. వీరనగరరాజకుటుంబమును, దేవీపురరాజకుటుంబమును పోటీలమీఁద నొకరినొకరు మించునట్లు చక్రవర్తి సేవచేయఁగలరు. అది మీరే చూచెదరుగాక."

అనంతరము నవకుమారుఁడు తన భార్యను, గూఁతురు హేమలతను వెంటబెట్టుకొని వీరనగరమునకుఁ బోయెను. ఆ బిడ్డ మిక్కిలి యందగత్తె. నరేంద్రుఁడును, హేమలతయుఁ బరస్పరప్రేమగలిగి మిక్కిలి జాగరూకతతోఁ గనిపెట్టి నవకుమారుఁడును, నతనిభార్యయుఁ గాచుటచే నొక్కయింటనే పెరుఁగుచుండిరి. నవకుమారునితోఁ గూడ నతనికి క్షేమంకరుఁడును జెలికాఁడును నైన గోకులదాసుకూడ వచ్చి దేవీపుర సంస్థానమును మరల దనయజమానున కిప్పించుటకై కావలసినపన్నుగడలెల్లఁ బన్నుచుండెను.

అట్లు పదిసంవత్సరములు జరిగెను. అక్బరుయొక్క మఱియొక సేనాధిపతియగు మానసింగురాజు బంగాళమున కప్పుడు రాజప్రతినిధిగా నుండెను. ఆక్మహాల్ పట్టణమును మానసింగు తన నివాసస్థానముగ నేర్పఱచుకొని, మునుపటిపేరుమార్చి దానికి రాజమహాలనుక్రొత్త పేరు పెట్టెను. ప్రశాంతమైన వీరనగరము రాజమహాలునకుఁ గొన్ని

క్రోసులదూరములో నుండెను. అక్కడనే హేమలతా నరేంద్రులు సుఖముగఁ దిరుగుచుండిరి. కాని, యీ పదియేండ్లలో శిరీషుఁడను క్రొత్త వాఁ డచ్చటఁ బ్రవేశించెను.

3

పదిసంవత్సరములు నవకుమారుఁడు జాగ్రత్తగాఁ బరిపాలించుటచేత వీరనగర దేవీపురసంస్థానములు సరియైన స్థితిలోనికి వచ్చెను. ఆఫ్ఘను మొగలాయీల యుద్ధములలో జనశూన్యములైన గ్రామములు మరలఁ బ్రజలతో నిండి కలకలలాడుచుండెను. మున్ను భయముతో గ్రామములు వదలిపెట్టిపోయిన కాపులు, పాటకజనులు తమపూర్వపుగుడిసె లున్నచోట మరలఁ గ్రొత్తగుడిసెలు కట్టుకొనిరి. ముండ్లచెట్లు, పొదలు మున్నగునవి పెరుగుటచే నిరుపయుక్తములైన పొలములు మరల సాగుచేయఁబడెను. గ్రామములలోని పిల్లలు తమపొలములలో జరిగిన యుద్ధముల సంబంధములైన సీసపుగుండ్లు తునకలైన తుపాకిముక్కలు తెచ్చుకొని యాడుచుండిరి. ఆఫ్ఘనుసైన్యములయొక్కయు, మొగలాయిసైన్యములయొక్కయు రాకలనుపోకలనుగూర్చి, వానిం జూచిన పెద్దలు బిడ్డలకా కథలు చెప్పుచువచ్చిరి. దాయూదుఖానుపక్షము ననో, తోడరుమాలు రాజుపక్షముననో యుద్ధములుచేసిన యోధు లిప్పుడు సాయంకాలము మఱ్ఱిచెట్లక్రిందఁ గూర్చుండి తమవెనుకటి వీరములఁజెప్పి జనుల సంతోషపఱచుచు చుండిరి. ఆ యుద్ధకథ లొక నోటినుండి మఱియొక నోటికిఁ బ్రసరించినకొలఁది నెన్నెన్నో యద్భుతములందుఁ జేర్పబడెను. తలలునెఱసిన పెద్దలాకథలు జెప్పుచుండ వినుచున్న యువకులు వారు గొప్పవీరయుగములోఁ జేరినవారనియు, వారియదృష్టము లానాటివారికి రావనియు దలంచుచుండిరి.

సంస్థానపరిపాలనములో నవకుమారునియందు దేవిధమైన దోషమును నెవ్వరుఁ గనిపెట్టఁజాలరైరి. వీరనగరమును జిరకాలమునుండి సేవించుచున్న ప్రాతసేవకులను మన్నించి యతఁడు బహుమానములు చేయుచుండును. నరేంద్రుని తాత పేరెత్తినప్పుడెల్ల నతఁడు వానినిగూర్చి మిక్కిలి గౌరవముతో మాటాడుచుండును. నరేంద్రునిపూర్వులు కట్టించిన దేవాలయములను ధర్మశాలలను, స్థాపించిన ధర్మసంస్థలను నతఁడు జాగ్రత్తతో నిలిపి నడుపుచుండెను. వ్యవహారమంతయు నతఁడు మెల్లగా జరిపెనేగాని జనులకు భయముగలుఁగునట్లు తనయధికారమును దుర్వినియోగము చేయలేదు. బంగాళమునకు నూతనపరిపాలకుఁడైన మానసింగు వీరనగరమునకుఁ బోయిచూచి తోడరుమలు రాజు చేసిన యేర్పాటులు సంతృప్తికరముగా నున్నదని తాను సంతసించుటయేగాక, నవకుమారుని గౌరవించి కొన్ని బిరుదులిచ్చి, వీరనగర రాజకుమారుఁడు యుక్తవయస్కుఁడైన పిదప దేవీపురమును నవకుమారుని కిచ్చునట్లు మున్ను చేయఁబడిన వాగ్దానము తప్పక జరుగునని నొక్కిచెప్పెను.

నరేంద్రునితాతనాటి సేవకులప్పటికిఁ జాలవృద్ధులై కొందఱు బ్రతికియుండిరి. వారి కనుమానము పొడమెను. దివాను చిఱునవ్వులు నవ్వుచు, తియ్యతియ్యగ మాటలాడుచు నేదో గంభీరమైన యాలోచన మనస్సులోఁ బెట్టుకొని చేయుచున్నాఁడని వారు తలంచిరి. రెండు సంస్థానములలో నున్న పెత్తనదారులను మెల్లగాను రహస్యముగాను నవకుమారుఁడు తనపక్షమునకుఁ ద్రిప్పుకొన్నట్లు వారు భావించిరి. నవకుమారుని మనుష్యులు రెండుసంస్థానముల గ్రామములలోను, సంతలలోను నేవో ప్రయత్నములు చేయుచున్నట్లు వారికిఁ దోచెను. మఱియు దేవీపురపు కోటగోడలు, బురుజులు మరమ్మతు చేయఁబడుటయు, నక్కడ సైనికులసంఖ్య వృద్ధిచేయఁబడుటయుఁగూడ వారు

కనిపెట్టిరి. దీని యర్థమేమో వారూహింపరి. కాని నోరెత్తి పలుకఁ జాలరైరి. ఇప్పటికిఁ బదునాఱేండ్లప్రాయము గలిగి శౌర్యోత్సాహము లతో మెలఁగుచున్న తమ రాజపౌత్రుని నరేంద్రుని నెప్పుడైన, గలిసి కొన్న యెడల, వారాబాలకుని జాటునకుఁ దీసికొనిపోయి, వారాతని చెవిలో నేదో గుసగుసలాడు చుందురు.

వారప్పుడప్పుడిట్లనుచుందురు. "తోడరుమాలురాజు గొప్ప సేనా పతి. మానసింగురాజు రాజ్యవ్యవహారవేత్త. అయినను వారిద్దఱుఁగూడ నవకుమారుని కుటిలచిత్తమును దెలిసికొనలేకపోయిరి. మీతాతగారి సంస్థానము వానిచేతిలోనున్నది అతఁడు చులకనగా దానిని వదలి పెట్టఁడు. నాయన! జాగ్రత్తగానుండుము. నీవు కుఱ్ఱవాఁడవు."

పట్టణములో నిక్కిలి జనసమ్మర్దమైనచోట నట్టినడిబజారులో రాజ గృహముండెను. జనులు దానిని రాజబారియందురు. అందులోఁగొన్ని భాగములు రెండుమూడువందల యేండ్లక్రిందటఁ గట్టబడినవి కొన్ని మరమ్మతులు కావలసియున్నవి. కాలక్రమమున మఱికొన్ని గృహములు గూడ కట్టఁబడినవి. ఇప్పటి దర్బారుచావడి నరేంద్రుని తాత కట్టించెను. అది వీధికిని బజారునకును నభిముఖమైయున్నది. ఈ సావడియందే నరేంద్రునితాత తోడరుమాలురాజును, నవకుమారుఁడు మానసింగును సన్మానించునది.

లోపల విశాలమైన మండువా కలదు. దానిచుట్టు ననేకభవన ములు నిర్మింపఁబడినవి. విస్తీర్ణమైన యాసంస్థానముయొక్క ప్రతిభాగ మునుండియు జనులు గుంపులుగుంపులుగా వచ్చి యిచటఁ జేరుచుం దురు. జమీందారుని గృహమెల్ల వారికి సులభప్రవేశము గలి యుండెడిది. జమీందారుడుగూడ పూర్వకాలమున తన జమీలోని ప్రజల లోఁగలసిమెలసియుండ నిష్టము గలిగియుండెడివాఁడు. సంస్థానపుగార్య స్థానములన్నియు మండువాచుట్టు మేడక్రిందనుండెను. మునసబుకర

ణాపులకు తమ తమ గ్రామములలోఁ బ్రోగుచేసిన శిస్తులు తెచ్చి దివాణమున కిక్కడ జమకట్టుదురు. కుగ్రామములయందలి పెత్తనదారు లనావృష్టిచేత బన్నుతగ్గింపవలెననియు జెఱువు త్రవ్వించుకొనుటకు ధనసాహాయ్యము గావలెననియు, పశువులను, నాగలిఁగొనుటకో, యిల్లు కట్టుకొనుటకో సొమ్ము కావలెననియో యిచ్చటనే దరఖాస్తు పెట్టుకొనుచుందురు. జమీందారునివలన నియోగింపఁబడిన యుద్యోగస్థులు తగవుల పరిష్కరించి, యభియోగములు విచారణచేసి, నేరస్థుల నిచ్చటనే దండించుచుందురు. ఒకప్పుడు జమీందారుఁడే స్వయముగా న్యాయాధిపతియై తగవులను విచారించుచుండును. అప్పుడు తమ్ము సర్వవిధములఁ గాపాడుచుండిన ప్రభువునొక్కసారి దర్శనముచేసి పోవలయునని వేలకొలఁది జనులు మండువాలోఁ జేరుదురు.

మండువాచుట్టునున్న పైభాగము జమీందారులకు నివాసయోగ్యమైయుండెను. ఆ భాగములు స్త్రీలువసియించు నంతఃపురములు. అందు రాజనివాసయోగ్యమైన గదిలో నరేంద్రుఁడుండును. అంతకన్న తక్కువ వైభవముగల గదులలో హేమలతయు, నామెతల్లియు నుండురు. జమీందారుని కుటుంబముతో సంబంధబాంధవ్యము గల దగ్గఱచుట్టములు, దూరపుచుట్టములు, తమతమకుటుంబములతో వచ్చి మనదేశాచారప్రకార మక్కడ వసియించుచుందురు ఈ మొదటిమండువాకు వెనుక రెండవమండువా కలదు. ఇచ్చట ధాన్యము బియ్యము నిలువజేయు కొట్టుండెను. పాలు పెరుగు చేపలు, కూరలు మొదలగు ప్రతిదినభోజనపదార్థము లిక్కడకే వచ్చును. ఇక్కడనే వంటశాలలున్నవి. ఉదయము మొదలర్ధరాత్రమువఱకు వంటప్రోయి యారక మండుచునే యుండును. పనికత్తెలు దినమంతయు నిచ్చట గృహకృత్యములు జేయుచుందురు. చిన్నబిడ్డలిచ్చట నల్లరిచేయుచు గంతులు వేయుచు నాడుకొనుచుందురు. ఈ రెండవమండువాలో నొకమూల

జమీందారుని గృహదేవాలయముండెను. పురోహితుఁ డక్కడ గంటలువాయించుచు శంఖములు ప్రయోగించుచుఁ బ్రతిదినము నుదయమున సాయంకాలమును బూజలు చేయుచుండును.

ఈయింటిని జేరిన పూవుఁదోఁటలు మిక్కిలి దూరముగా నుండెను. విశాలమైన యొక కొలనచ్చట గలదు. దానిచుట్టును పండ్లచెట్లుండెను. దానికి నలుప్రక్కల గోడలుండెను. ఆగోడలలో గొన్ని చిన్న ద్వారములుండెను. వాటినుండి పట్టణములోనికిఁ బోవచ్చును. జమీందారుని యంతఃపురస్త్రీలు పైకివెళ్ళవలసివచ్చినప్పుడు సింహద్వారముప యోగింపక వెనుకప్రక్కనున్న మార్గమునె యుపయోగింతురు.

నవకుమారుని భార్య పూర్వకాలపు జమీందారుల స్త్రీలవంటిది. గొప్పయింటికి యజమానురాలు గనుక నామె తనస్థితికిఁ దగినట్టియు గాంభీర్యము గలిగి దేవతాపూజలయం దేమరుపాటులేక పనులన్న విసుగులేకయుండెను. ఆమె ప్రతిదినము సూర్యోదయమునకు ముందే గంగలో స్నానముజేసి యంతఃపురోద్యానవనమందు నరేంద్రుని తాత ముత్తాత గట్టించిన కోవెలలో భక్తితోఁ బూజలు సేయును. పిమ్మట నంతమునేని గృహకృత్యములలో నెడతెఱపిలేక మునిఁగియుండును. ఆమెకు గర్వములేదు. ఇంటిలోనున్నవారు, చిన్నపిల్లలు భుజించినపిదపగాని, తాను భుజింపదు. పిమ్మటఁ గొంచెము విశ్రమించును. మరల సాయంకాలమున గృహకృత్యములు వంటలు జాగ్రత్తగఁ జేయించి యందఱిభోజనము లైనవెనుక తాను వంటసాలకుఁ బోయి యాహారించి పండుకొనును. ఆ యంతఃపురమున నున్న యాశ్రయులకు బంధువులకు నామెమాట శాసనమె. ఆమెభర్తయు సంస్థానవ్యవహారములనైతె మప్పుడప్పు డామెసలహాల నడుగుచుండును. ఈయిల్లాలు తనకు మంచిదని తోఁచినపని చేయఁదలఁచెనా రెండు గొప్పసంస్థానముల నసర్గళముగాఁ బరిపాలించుచు మహారాజువలెనున్న యామె భర్తయు

నామె కెదురాడలేడని లోపలనున్న స్త్రీలు పలుమారు గుసగుసలాడు కొని చెప్పుకొనుచుందురు.

నవకుమారుని భార్య నరేంద్రుని తనబిడ్డగా భావించి పెంచుచుం డెను. ఇందుకు రెండుకారణము లుండవచ్చును. ఆమె వీరనగర రాజ కుటుంబమునకుఁ జేరిన పడఁతియగుట యొకటి. గొప్పవంశమున బుట్టి చిన్ననాఁడు తలిదండ్రులను గోల్పోయి తమవలఁబడిన యనాధబాల కుని బెంచుట యుక్తమని యెంచుట రెండవది. ఆమె హేమలతను నరేంద్రుని సమానముగఁ బెంచును. వారిరువురును, బూవుదోఁటలోను, సరోవరతీరమునను నాడుకొనుచుండుట జూచి యామె మిక్కిలి సంతో షించుచుండును. ఆ బాలబాలికల భావి జీవితమునుగూర్చి యా మాతృహృదయమున నప్పుడప్పు డేవో కొన్నితలంపులు జనించుట స్త్రీ స్వభావమేగదా.

ఏమన హేమలతకు వివాహయోగ్యమైన వయస్సు వచ్చినది. నరేం ద్రుఁడు పదునాఱేండ్లప్రాయము గలవాఁడు. ఒకనాఁడామె ప్రాతః స్నానముజేసి వచ్చుచుండ వారిరువురు తోఁటలో నాడుకొనుచుండుట జూచెను. అప్పుడు నరేంద్రుఁడు కొలనులో నుండి నీళ్లు దెచ్చుచుండెను. హేమలత తాను స్వయముగా నాటిన మల్లెమొక్కలకు నీళ్లుపోయు చుండెను. హేమలతతల్లి యొక్క నిమిషమచ్చట నాగి వారివంక జూచెను. ఆ నాఁడే యామె మనస్సులో నొక్కనిశ్చయము చేసికొ నెను. దేవళమున నామె దేవతానమస్కారము జేయునప్పుడు తన కోరికగూడ నామె యిష్టదేవతకు విన్నవించెను.

నవకుమారుఁడు మధ్యాహ్నభోజనముచేసి విశ్రాంతి గైకొనుచున్న సమయమున, నాతనిభార్య మంచముప్రక్కకుఁబోయి, తన మొగము నతని మొగము కడకు జేరునట్లు వంగిమాటాడఁ దొడగెను.

"నీ మొగము జెంగవల్ల మనోవ్యథవల్ల, పాలిపోయినట్లున్నఁ

నీ కన్నులలో వెనుకటి నిగనిగ లేదు. నీ కార్యభారము నీయారోగ్యమునకు భంగము కలిగించుచున్నదని నే ననుకొనుచున్నాను.”

“ఎంగవాని కనేకకృత్యములు, బెంగలునుండును. అవియున్నియు నాయకురాలి కేమి తెలియును?”

“అయినను దానుగూడ నందుపాలుగొని యాకష్టములను నివారించుటకు నాయకురాలుగాక చాలం దెలియఁగోరుట సహజమేగదా! కొన్నివారములనుండి మీ మనస్సుమీఁద నేదో కార్యభారము పెద్దరాయివలె నున్నట్లు నాకుఁ దోచుచున్నది. అప్పుడప్పుడు మీమనోవ్యథలలో నేనుగూడ పాల్గొనుట కర్హురాలనని మీరును దలంచుచుండువారు గదా?

“నిజము. ఆ యేటికాయేడు క్రొత్తబెడదలు వచ్చి నాపైఁ బడుచున్నవి. ఏ వుపహతి నా కెప్పుడు నిలుపగలదె. నరేంద్రుఁడు తన సంస్థానమును తాను స్వీకరించుసమయము దగ్గఱకు వచ్చుచున్నది.”

“అమ్మా! సజ్జనులందఱు మిమ్ము చాల మెచ్చెదరు. రాజమహలులో నున్న మానసింహరాజుగూడ తలిదండ్రులు లేని యనాథబాలకుని బెంచి విద్యాబుద్ధులు చెప్పి యింత వానిని జేసి వాని సంస్థానము వానికప్పగించినందుకు మెచ్చి సంతసింపక పోఁడు. దేశమందంతట నీ పేరు ప్రతిష్ఠలు వెలసెను.”

“నా పూర్వులీ సంస్థానములో సమానులై యధికులై యడుగుబెట్టిడివారు. నేనో యిక్కడొక గులామునై పనిచేయుచున్నాను నా కేమి పేరేమి ప్రతిష్ఠయేమి? నీవుగూడ మునుపొకసారి దేవీపురపు రాణివై యుంటివి గదా! జమీందారుని భార్య మనస్సీ యవస్థలో నెట్లుండునో నీకుఁ దెలియదా.”

“అమ్మా, మీ కెంతకష్టముగానున్నదో నాకు నంతకష్టముగా నున్నది. భగవంతుని దయవల్ల మనము మరల మనసంస్థానమును, మనగౌరవమును త్వరలోనే బడయఁగలము.”

"దేవుని దయయుండెనా మనము సుఖింపగలము. నవకుమారున కిప్పటినేర్పు, శక్తియు నిల్చినపక్షమున దేవీపురము మునుపటికంటె నెక్కువవిఖ్యాతి బడయఁగలదు."

"అట్లయగుఁగాక, మన యాపదలనుండి మనల నుద్ధరించిన సర్వేశ్వరుఁడే మనకు మహాకీర్తి వచ్చుటకై మార్గమేర్పఱుచు చున్నాఁడు."

"కళ్యాణి! దాచక మనసులో నున్నది చెప్పు. ఈవిషయములో నీ కేవో కొన్ని యభిప్రాయములున్నవని నాయూహ. నాప్రయత్నములలో నీ బుద్ధిగూడ నా కెంతో సాయము జేసినది."

"అమ్మాయి హేమలత కిప్పుడెన్నవయేఁడు?"

"ఎందుకు? ఆమెకిది పండ్రెండవయేఁడు. మన మిక్కడికి వచ్చునప్పటికి రెండేండ్లది. పదియేండ్లయినది మనమిక్కడికివచ్చి"

"అట్లయిన మనయమ్మాయి పెండ్లిమాటనుగుఱించి యాలోచనలు చేయఁగూడదా?"

"నీవు చెప్పినమాట మంచిదే. నే నిప్పటికా విషయమై యాలోచింపలేదు. మనసంస్థానము మనకిప్పుడు చేకూరెనా దేశములో నున్న గొప్పవాండ్రలో గొప్పవాఁడు, చక్కనిచుక్కయైన హేమలతను జేపట్టుటకు వచ్చును. కాని, మనము వీరనగరములో సేవకావృత్తిలో నున్నంతకాలము మనసంబంధమును గొప్పవారెవరు కోరరు."

"అయ్యా, ఆ మాట నే నెఱుఁగను. దేవీపురసంస్థానమునకు మన బిడ్డ వారసురాలు గనుక, ఎంతగొప్పవాఁడైన నామెను పాణిగ్రహణము జేసికొనును. దూరమునుండియు దగ్గఱనుండియు నాకు వర్తమానములు వచ్చుచునే యున్నవి. పరమేశ్వరుఁడు మన కనుగ్రహించిన యీ యేకపుత్రికను దూరస్థు) కెవరికోయిచ్చి పంపివేయుటకుఁ గల్లి ప్రాణమెట్లొప్పును? హేమలతను నేను విడిచిపెట్టి బ్రతుకలేను."

"చాలుచాలు. కల్యాణీ! హేమలత నీ కెంతప్రియమో నాకంత

ప్రియమే. ఆమె నాకు వారసురాలుగదా. దేశములోనున్న గొప్ప వంశస్థుఁడామెను జేపట్టి దేవీపురములో నివసించి మన యనంతరమున సంస్థానముఁ బాలింపగలఁడు.

" ఈమధ్య నరేంద్రుని మీరు చూచినారా?

" ఔను, నేనుతరుచు చూచుచున్నాను ఎందుకడుగుచున్నావు?"

" అతను చక్కనివాఁడు కాడూ? అంతచక్కని మొగము నేనెప్పుడుఁజూడలేదు."

" ఏయ్ ఏయ్ మొగము చక్కనిదే. తాను చాలాగొప్పవాఁడని యతని యభిప్రాయము. అతడెప్పుడు విచారముగా నుండును. శత్రులు పన్ను మనుష్యులతని తలలో నెన్నో దురాలోచనలు ప్రవేశపెట్టిరి. అవి యతని తలనిండ నున్నవి"

" అతని వంశమునకు, నతపస్థితికిఁ గొంత గర్వముండక తప్పదు. అతను గర్వపడుటకుఁ గారణములేదా? అతని తాతగారిపదవి నతఁడు పొందినప్పుడతనికిఁ గొంతగర్వము తగదా?"

హా! హా! హా! ఆపిల్లవాఁడు చెడిపోయినాఁడు. తాతగారి గౌరవమెప్పటికతనికిరాదు. అతని తాతగారు నా కుపకారము చేయక పోయినప్పటికి, నతఁడు చాలాగొప్పవాఁడని నేను జెప్పగలను."

" అయ్యా! నన్ను నమ్మండి. వివాహవిషయములలో నాదుదియే సరిగా విచారణచేయుఁ గలిగినది. వీరనగరరాజు లెంతగౌరవముగా నుండిరో నరేంద్రుఁడుగూడ నంతగౌరవముగాఁ దలయెత్తుకొని తిరుగ గలఁడు."

" అతనిలో ముందుముందు గొప్పతనపుచిన్నెలు నాకంతగాఁ గన పడవు." అని నవకుమారుఁడు నవ్వుచుఁ బలికెను.

" అందము చందము చూచుటకాదు. వానికన్నులే కన్నులు. నే నిన్ని సంవత్సరములనుండి యాతనిని ప్రతిదిన ముదయము సాయంకా

లము చూచుచున్నాను. మొగము బట్టి మనుష్యుని తలలో నున్న రహస్యాభిప్రాయము లాడుదానికిఁ దెలియకపోవు."

"అతని తలలో గర్వము గొంటె తలపులు తప్ప వేరేమియు నాకగ పడవు."

"ఆ గజపోతు పిల్లవాఁడు మన హేమలత యుండఁగ మేకపిల్ల వలె మెత్తనై యుండుట మీరు చూచుటలేదా? దానిపను లన్నియు గులాము లాగుచేయును. అది నవ్వితే చాలునని కనిపెట్టుకొని యుండును. అది కంట తడిపెట్టునేమో యని భయపడి దానిపనులన్నియు శ్రద్ధతోఁ జేయును."

"ఎందుకీ యనవసరపుగొడవ? అర్థములేని మాటలివి. అతఁడు మనపిల్లకొంగుపట్టుకొని వెంటాడి తిరుగుచుండుట. అంతచనువు నా కిష్టములేదు. నీ వతనిమీఁద నొక కన్నుంచి జాగ్రత్తగా కనిపెట్టుచుండుము."

"అయ్యా, చిన్నతనముగదా చిన్న వాండ్రకుండవలసిన యాలోచనలే యతని మనస్సులోఁగూడ నున్నవి. హేమలతను పెండ్లాడుట నతఁడు ప్రపంచము తలక్రిందైన మానఁడు. నాం లేకలయి; వీరనగర దేవీపురసంస్థానములు నేకముగఁ జేయును. మీ పూర్వులకు వచ్చిన కీర్తికంటె మీకెక్కువ కీర్తి వచ్చును."

"నీ యభిప్రాయ మదేనా? నీవు నాభార్యవయ్యుండి; యీ రెండు కుటుంబములకున్న పూర్వవైరము మరువఁదగునా? నేను కొంతకాలము వీరనగరములో బనిచేయుచుండుట బట్టి వెనుకటి సంగతులన్నియు మఱచిపోయినా ననుకొంటివా? మూఁడువందలయేండ్లనుండి మే మొక రితో నొకరు విరోధములు గలిగియుండఁగా, నీ కుఱ్ఱవానికి నాబిడ్డను నే నిచ్చెదనని నీవెట్లు తలంచితివి?"

"అయ్యా, మీ మాటలు నాకర్థము కావు" అని తిరస్కారమును

సహింపక, కోపస్వరముతోం బలికి వెండియు నిట్లనెను. "మూడువంద ల యేండ్లనుండి రెండు సంస్థానములు వేరువేరై యున్నవి. ఈ వివాహమువల్ల నా రెండును కలిసిపోవునని నామనస్సులో కోరికయున్నది. ఆ రెండు సంస్థానములకు నొక హేమలతి రాణియై యుండుట మన కనులకు పండువుగాదా! మనకు గొడవలు లేవుగదా. ఎవడు హేమలతను పెండ్లియాడునో వాడే దేవీపురసంస్థానమునకు మీ నారసుడై యుండును. నరేంద్రుడే యామెను వివాహమాడవలెను"

నవ మాటయు భార్యచేసిన నిర్ణయమును జరిగి ప్రత్యుత్తరమీయలేక పోయెను. పిమ్మట నామె కొంచెము మెల్లగ నిట్లనియె.

"నరేంద్రుని గురించి నాయభిప్రాయము చెప్పినాను. వివాహమునకు ముందు స్వతంత్రుడుగా నేర్పరచుకొన్న పక్షమున నతడు వచ్చి దేవీపురములో కాపురముండును. వీరనగర రాజకుమారుడు దేవీపురము వచ్చి కాపురముండు పక్షమున, దేవీపుర యశస్సు మిక్కిలి యెక్కువ కాదా? దేవీపురగౌరవము గాపాడుటకు మీకెంత పట్టుదలయున్నదో, నాకు నంతే యున్నది. నేను దేవీపురకుటుంబ స్త్రీననియే మాటాడుచున్నాను."

నవకుమారుడు తన భార్యాభీష్టము సహేతుకముగా నున్నదని తెలిసికొని బదులుచెప్ప కూరకుండెను. వీరనగర దేవీపురసంస్థానములకు జిరకాలమునుండి జరుగుచుండిన వైరాగ్ని నొక్కమారు శాశ్వతముగా జల్లారిపోవును. విస్తీర్ణమైన వీరనగరసంస్థానము కలిసిన యెడల దేవీపురసంస్థానము కలిమియు బలిమియు, వైశాల్యమును జాల గొప్పదగును. అని నవకుమారుడు తలంచి "దానిని గురించి యాలోచింతము లే" యని బదులు చెప్పెను.

తననాదము పనిచేసినదని యామె గ్రహించెను.

భార్యాభర్తలు తమసంభాషణము ముగింపకమునుపే హేమలతయు,

నరేంద్రుఁడును గదిలోనికి వచ్చెను. నరేంద్రుఁడు మల్లెపూలబుట్ట దెచ్చి నవకుమారుని చేతులలో నిర్లక్ష్యముగా కొన్ని పూలు పెట్టి, పిమ్మట హేమలతతల్లికడకుఁ బోయి బుట్ట నామె ముందరబెట్టి, నెన్నుదురు పాదములకు సోకునట్లు నిజమైన భక్తితో నమస్కరించెను.

"నాయనా! చిరంజీవివి గమ్ము. నీవును హేమలతయు చిరకాలము సుఖింతురుగాక!" అని యాతని తలపైఁ జేయువైచి దీవించి మనసులోని తక్కిన యాలోచనల వెలిపుచ్చక యేదో గొప్ప యదృష్టము చేకూరినట్లాదినమున సంతోషముగా నుండెను.

గొప్పవన్నగడలు పన్ని యంతరాయములు గలిగించువట్టి ఘనుఁ డొకఁడున్నాఁడన్న మాట యామె మరచిపోయెను అతఁడే గోకులదాసుఁడు.

౪

గోకులదాసుయొక్క గృహము జమీందారీభవనమునకుఁ జాలదూరముగఁ బట్టణములో నొక మూరుమూల నుండెను. అతఁడు పెందలకడ భోజనముచేసి గృహమునుండి బయలుదేరి జమీందారీభవనమున కరిగి సంస్థానవ్యవహారముల జూచుచు దినమంతయు నక్కడ గడపును. తరుచుగా నాయన సాయంకాలము వఱకుఁ బనిచేసి, బజారులో దీపములు పెట్టిన తరువాత గూడ దినమంతయు శ్రమపడుటచే నీరసముగానుండి రెబ్బెటో కాలినడక నింటికిఁ బోవుచుండును. అతఁడు మిక్కిలి వినయముగా నున్నట్లు నటించుచుండును. ఇంటినుండి కచేరికి కచేరినుండి యింటికిఁ బోవునప్పు డాయన కంగరక్షకులుగాఁ గొందఱుందురుగాని, వారట్లు చేయుట రహస్యము. వీరనగర దేవీపుర సంస్థానములు రెండింటికి నిజముగాఁ బ్రభువై వేగులవాండ్రచేఁ బ్రతిరహస్య సమాచారమును దెప్పించుకొనుచుఁ, తాబేదారుల కండఱకుఁ దన

శాసనములఁ బంపుచు నిరంకుశాధికారముగల గోకులదాసునకు కొరడియే గాని చుట్టు గోడలేక గడ్డివేసిన మట్టిగోడలయింట వాసము చేయుచుండెను.

ఆ యావరణములో నిటుకతో గట్టిన యొక గది యుండెను. గోకులదాసుఁ డాగదిలోఁ దన దర్శనమునకు వచ్చినవారితోఁ గలిసి మాటాడుచు, రాజ్యవ్యవహారముల విషయమై ప్రసంగించుచు వారితో సంభాషించుచుండును. ముందరి వాకిలి వెనుక నాసభవన ముండెను. అందులో నొకగడ్డియిల్లు పడకగది, గుడిసెలవంటి రెండుమూడిండ్లు, వంట కొక గదియు దానిచుట్టుప్రక్కల నుండెను. ఈ యిండ్లవెనుక విశాలమైన దొడ్డియుండెను. అందులోఁ గొన్ని ఫలవృక్షములు లున్నను మొత్తముమీఁద నేలయంతయు ముండ్లచెట్లతోను, పొదలతోను నిండి యడవివలె నుండెను. విశాలములైన దొడ్డు చుట్టుఁగల వాకిండ్లు నుండుటచేత నే యుష్ణదేశమైన హిందూస్థానమునఁ గావలసినంత గాలి యును, వెలుతురును వచ్చుచుండును.

గోకులదాసుని భార్య మృతినొందెను. అతనికొక్కఁడే కొడుకు. అతనివయస్సులో, నతనిస్థితిలోనున్న వారనేకులు మరల వివాహము చేసికొందురు. కాని, దేవీపూజనస్థాన మెప్పటికయిన నాక్రమింపవలె నని యతనికి దృఢసంకల్పముగలదు. అందుచే నతఁడు వివాహము చేసి కొనలేదు. అతనికంతకంటె మఱియొక కోరికలేదు. మేనచుట్టములెవరో వచ్చి యతనియింట వంటజేసి సంరక్షణచేసి తాముగూడ సన్నవస్త్ర ములుగల్గి బ్రతుకుచుందురు. వీధిప్రక్కనున్న యిటుకగది యాతని ముఖ్యవాసస్థానము. అక్కడికిఁ బోవుట కెన్నడు సాహసింపరు. కాకితము లు చూచుకొనుచున్నప్పుడుగాని, వేగులవాండ్రతో రహస్యములు మాటలాడుచున్నప్పుడుగాని, జనూటువైపు దొంగిచూచుట కయిన వెలుతురు,

ఈ రాత్రి యా గదిలో నొక యాముదపుదీపము వెల్గుచుండెను. ఎవరో యిద్దరుమనుష్యు లక్కడఁగూర్చుండిరి. మకమకలాడుచున్న యా దీపకాంతి మూలమున సహజముగఁ గళాహీనములైన వారి మొగములు వ్యాపించియున్న కష్టచారిత్రములచే ప్రతీతములై యుండెను.

నవకుమారునకు నేఁబదియేండ్లుండినను తలమీఁద నొక వెంట్రుకయు నెరసియుండలేదు. విశాలమైన యాతని మొగమున ప్రాయపు చిహ్నములు గనుపడుచుండెను. తీక్ష్ణములైన యాతని కన్నులు మనస్సులో నున్న దృఢనిశ్చయమును వెల్లడించుచుండెను. అతని శరీరమంతయు లావుగను దృఢముగను నుండెను. జమీందారీభవనము జనసమ్మర్దము గల దగుటచే రహస్యాలోచనమునకుఁ దగదని నవకుమారుఁడు తానే రహస్యవిషయమును మాటలాడుట కర్ధరాత్రమున గోకులదాసుని గృహమునకే వచ్చెను.

గోకులదాసుని మొగమునకును యజమానుని మొగమునకును విరుద్ధముగా నుండెను. అతఁడును నవకుమారుని యీడువాఁడే. కాని యతనికి ముందే ముసలితనము ప్రాపించుటచే నతనికంటెఁ బదేండ్లు పెద్దవానివలెఁ గనుపడును. అతని మొగమున ముడుతలు పడియుండెను. అతఁ డతిగంభీరుఁడు. లోపలిభావము వెలికి రానీయఁడు. ఛాయ బొగ్గుబొట్టవలె నుండెను. కన్నులు చిన్నవి. అతఁడు తన యజమానునిఁ దగినట్లు గౌరవించెను. యజమానుని వాక్యోద్రేకమును నెమ్మదిగ వినుచు ప్రత్తిపెట్టెవంటి తన మాటలతో నాయుద్రేకము నణఁచెను. ముసలివగ్గువలె నున్న గోకులదాసుఁడు చేతులు జోడించి వినయముతో మాటలాడుచున్న సేవకుఁడైనను, దృఢకాయుఁడు దృఢసంకల్పములు గల యజమానుఁడు నవకుమారుఁడు, చేయిపట్టుకొని తన చూపినదారినే యీడ్చుకొని పోవుచున్నట్లు వారి సంభాషణ విన్నవారు తప్పక గ్రహింతురు.

“ఇక్కడ మనమిద్దఱమే గాని మఱియెవ్వరు లేరుగదా” యని

కొంతసేపూరకొన్నతరువాత నవకుమారుఁ డడిగెను.

"మా మనుష్యులందఱు వసంతోత్సవముఁ జూడఁబోయిరి. వీధి గుమ్మము తలుపుగొళ్ళెము వేయించితిని."

"గోకులదాసుఁడ ? క్రొత్త వార్త నీవు వినియుండవచ్చును."

"అవి మీకే బాగుగాఁ దెలిసియుండవచ్చును. అందుచేత మీనోటి నుండే వినఁగోరెదను."

"అఫ్ఘనులు దృఢచిత్తులై దక్షిణమునఁ బ్రబలులై యున్నారు. మానసింగురాజు వారినణఁచుటకు, జహనాబాదు వెళ్ళినాఁడు గాని, వారిబలమధికముగ నుండెను. మానసింగు కుమారుని వారాకస్మికముగఁ దాఁకి బందిగాఁ బట్టుకొనిరి."

"అది రెండేండ్లక్రిందట."

"ఇటీవల నా యాఫ్ఘనులు మానసింగు కుమారుని విడిచిపుచ్చి దానికి ఫలముగా నోరిస్సాదేశమును స్వాధీనము చేసికొని యనుభవించుచున్నారు. పేరునకుమాత్రము వారక్బరుచక్రవర్తి యధికారము నొప్పుకొని, నిజముగ వారీ యొరిస్సాలో సర్వాధికారులై యున్నారు."

"స్వామీ ! ఈ సంధి చిరకాలముండదు."

"కాదు, మానసింగింతకంటె నేమిచేయఁగలఁడో తెలియదు. అతఁడొరిస్సాలో మొగము కనుపరుపలేఁడు."

"మానసింగు మంచిసాహసుఁడు. దేనికిని వెనుదీయఁడు."

"అతఁడీ నడుమ నీకిచ్చిన బిరుదులు నేను జూచినాను. అతఁడు నిన్నుఁ దనకక్షిలోఁ జేర్చికొనెను." అని నవ్వుచు నవకుమారుఁడనెను.

"నా తాత, తండ్రులవలెనే నేనును దేవీపురకుటుంబమునకుఁ గృతజ్ఞుఁడనై సేవజేయుటయే యన్నిటికంటె నా కెక్కువగౌరవము" అని మెల్లగా గోకులదాసుఁ డుత్తరము చెప్పెను.

"నీవు నాకు విశ్వసింపఁదగిన మిత్రుఁడవని యెఱుఁగుదును. అది నా

మనస్సులో నాటియున్నది. ఎన్నటికి గెలువను. కాని మానసింగును గురించి నీ యభిప్రాయమేమో చెప్పుము. "

"అక్బరుచక్రవర్తికొలువులోనున్న వారిలో నింతకంటె సమర్థుఁడైన సేనాపతిలేఁడు. అంతేకాదు. కత్తిపట్టుట యందెంతప్రజ్ఞకలదో, కలము పట్టుటయందును గార్యాలోచనమందును గతని కంతశక్తియేగలదు.

" అయితే నేమిజరుగును ? "

"ఏమిజరుగునా ?, ఆఫ్ఘనుల చేతినుండి యతఁ డొరిస్సాను విడిపింపఁ గలఁడు."

" ఒరిస్సా నాఫ్ఘనులకు వదలివేసి సంధిచేసికొన్నాఁడే ? "

" ఔను, ఈ లోపుగా యుద్ధప్రయత్నములు చేసికోవచ్చునని"

" అతఁడు రాజపుత్రుఁడుగదా ! మాటతప్పునా ? "

"మాట తప్పనక్కఱలేదు. ఆఫ్ఘనుల బుద్ధితక్కువవల్లనే యుద్ధమున కాశము చేకూరును."

" ఈ సంగతి నీ కేలాగు తెలిసినది ? "

" మానసింగురాజు సన్నాహములో మన మనుష్యుఁడు రహస్యముగ నున్నాఁడుగదా. అతనివలన దెలిసినది. అది మీకుఁ జెప్పవలెనని సమయము కొఱకు నిరీక్షించుచుంటిని."

గోకులదాసుఁడు లేచి యాగదిలోనున్న యొకరహస్యపు తలుపు దెఱచెను. అది వెల్లవేయఁబడి గోడవలెనే యుండెను. తలుపుదీయ గానే యొక యినుపపెట్టె కనబడెను. అది యిటుకగోడలో నమర్పఁ బడియుండెను. అతఁడా యినుపపెట్టె దెఱచి, యొక కాగితఫునంచి తెచ్చి నవకుమారుని యెదుటఁబెట్టెను.

నవకుమారుఁడా కాగితములం దీసికొని గూడదపుదీపపు వెలుఁగున శ్రద్ధగాను, నెమ్మదిగాను జదువుకొని యక్కడబెట్టెను.

"ఇది చాలకష్టమైన వ్యవహారమే. ఆఫ్ఘనులు జగన్నాథస్వామి

యాలయను దోచుకొన్నారఁట ?" అని నరకుమారుఁడు పలికెను.

"మానసింగు హిందువుఁడు, రాజపుత్రుఁడు."

"హిందూను ద్రోహము నతఁడెంత మాత్రమును క్షమించఁడు."

"ఆయన తన సైన్యములో నిశ్శబ్దముగాను, వేగముగాను బైలుదేరి యొరిస్సాకుఁ బోవుచున్నాఁడు."

"ఆ రాజు గెల్చినను నోడిపోయినను నెత్తురువరదలు పాఱునట్టి యుద్ధము జరుగును."

"ఘోరయుద్ధము జరుగుట మాత్రము నిజమే మానసింగు సాధారణముగ నోడిపోవువాఁడు గాఁడు"

"అట్లయిన నాతఁడొరిస్సా గెలిచి జయించి యక్బరు యొక్క సామ్రాజ్యమునకుఁ జేర్చునని నీ యభిప్రాయమా ?"

"మీరు చక్కఁగా నూహించినారు. అందుచే మానసింగు కొంతకాల మొరిస్సాలో నుండవలసివచ్చును."

"ఎందుకు ? అది మన వ్యూహములను దలక్రిందు జేయునే"

"అట్లు గాదు. అది మన పన్నుగడలకు సాయముచేసి జయమును ద్వారలో సమకూర్చును."

"నీ గూఢసంభాషణలు నాకుఁ దెలియవు. నీ గాంభీర్యము విడిచి సంగతేమో స్పష్టముగాఁ జెప్పు. దేవీఘర సంస్థానము త్వరగా నాకు వశము చేయుటకు మానసింగునకు నీవొక యర్జీ సిద్ధముచేయుచున్నావు గదా ? ఆ రాజపుత్రుఁడు దూరదేశమున యుద్ధములోఁ జిక్కుకొన్న సమయములో నీలాటి చిన్న వ్యవహారములు గమనించునా ?"

"ఆ రాజు చాలదూరమున నున్నప్పుడు కానంగో అతని సంస్థాన వ్యవహారములు చూచి యుత్తరువులు పంపుచుండును."

"కానంగో మన కనుకూలముగాఁ జేయునని నీ వనుకొందువా ?"

"అయ్యా, దేవరవారి ఖజానాలో నుండి మూలాయన ముదుపాయన కిదివఱకే ముట్టినది."

గోకులదాసుని గూఢచర్యలలో నొకటియైన యీ విషయము వినఁగానే నవకుమారుఁడు విస్మితుఁడయ్యెను. కాని, దాసుని మొగము వలన నేమియు మార్పు కలుగలేదు.

"ఓయీ! మాయలమారి! మన ముసుపెంతమట్టిన రాజాజ్ఞోడర్ మాలుచేత నేర్పరుపబడి మానసింగుచేత సమ్మతింపబడిన వ్యవస్థను కానంగో మార్పఁగలఁడా?"

"ఇప్పటి యవస్థను మార్చుటకుఁ గావలసినంత యవకాశము కానంగోకు దొరకును. వీరనగరములోను, దేవీపురములోను నిఁక మీఁద నెన్నో పెద్ద యల్లరులు జరుగును. రెండు సంస్థానములనుం డియుఁ జక్రవర్తికిఁ జెల్లవలసిన పేష్కష్ చెల్లక బకాయిపడును. పేష్కషు సరిగాఁ జెల్లుట కేదో క్రొత్తయేర్పాటు చేయవలసి యుండును."

"పేష్కషు సరిగాఁ జెల్లుబడి యగుటకు నా దేవీపురసంస్థానము నాకిచ్చి వీరనగరసంస్థాన మాబాలునకు, వాని మిత్రులకు విడిచిపెట్ట వలసి యుండునా?"

"దేవరవారికి దేవీపురసంస్థానము వెంటనే యిచ్చివేయవలసి యుం డునుగాని, వీరనగరమును మాత్రము వదలవలసి యుండదు."

"నీవు పొడుపులు కథలు పొడిచినట్లు మాటాడుదువు. స్పష్టముగా జెప్పు. వీరనగర మేమగును?"

"నరేంద్రుఁడు యుక్తవయస్కుఁడగువఱకు వీరనగరముఁ బరిపా లించుటకుఁ జక్రవర్తి యెవరినో యేర్పఱచును. అప్పు డయినను బకాయిపడిన పేష్కషు చెల్లించువఱకు నతనికి సంస్థానము రాదు."

"అదెంతసేపు. వీరనగరములోఁ జాల ధనమున్నది గదా?"

"అదెప్పుడు జరుగదు."

"ఎందుచేత ?"

"ఎందుకనఁగా నా చక్రవర్తిగారు పరిపాలనకై ...ంపిన వసుమిత్రుని యొద్ద గోకులదాసునకుఁ గొంత పలుకుబడి యుండును."

"వీరనగరపు పేష్కషు బకాయిలోఁ బడఁజేయుటకా నీపలుకుబడి?"

"ఆ. వీరనగరపు పేష్కషు బకాయిపెట్టుటకే."

"తరువాత కథ యేమి ?"

"వీరనగరము చక్రవర్తి పేష్కషు చెల్లింపలేక మిక్కిలి బకాయిలోఁ బడినప్పుడు, ముందుముందెప్పుడో పేష్కషు నిమిత్తము దాని నమ్మవలసి వచ్చును. దేవీపురప్రభువు దానిని కొనఁగల్గిన స్థితిలో నుండవచ్చును. ఈలాంటి సంగతులెన్నో యిదివఱకు జరిగినవి"

"గోకులదాసుఁడ ! ఈగూఢాలోచనలు వెలిబుచ్చుటవల్ల నాగుండె ఝల్లుమనుచున్నది. ఒకక్షణ మాఁగు. నా పరిపాలనకాలములో నల్లరులు పుట్టినా నన్ను దీసివైచి కానంగో రెండుసంస్థానములు పరిపాలించుటకు మరియొక యములుదారు నేర్పఱుప వచ్చును."

"కానంగో యిదివఱకే యీ విషయమై నిశ్చయించుకొన్నాఁడు. ఒక పనిమీఁద క్రిందటివారము నేను వెళ్ళి చూచి వానితో మాటాడినాను."

తన సేవకుని ప్రశాంతమైన సాహసముచేత నవకుమారుఁడు నిశ్చేష్టుఁడయి యిట్లనియె.

"నాకార్యములలో నేను సాహసము ధైర్యము జూపితిని. నేను సహజముగా పిఱికివాడను గాను. కాని నీపన్నుగడలు వినఁగానే నాకు వణకు పుట్టుచున్నది!"

"నాపన్నుగడ నా యజమానుని దేవీపురసంస్థాన సింహాసనము మీఁద గూర్చుండఁబెట్టుటకే. వీరనగరము కాలక్రమమున దేవీపురమునకుఁ గలుపుటయే నా సంకల్పము."

“కాని, నాభార్య రెండుసంస్థానములు కలుపుట కింతకంటె నిరపాయమైన యుపాయ మొక్కటి చెప్పినది. ఇది యాఁడుదాని యాలోచనమె అయినను క్షేమకరముగా నుండవచ్చును”

“ఆమె చెప్పిన యుపాయము ఆ దేవియొక్క సదయహృదయమునకుఁ దగినదే. కాని, పురుషుని సంకల్పమునకు సరిపోదు” అని గోకులదాసుఁడు బదులు చెప్పెను.

ఆమాట వినఁగానే నవకుమారుని మొగమునఁ గొంచెము కోపము పొడసూపెను. కుటుంబరహస్యములు గూడ గోకులదాసునియొద్ద నెన్నఁడు దాచఁదగినవి కావు. కాకపోయినను దాసుఁడు యజమానుని ముఖవైఖరి గనిపెట్టి మెల్లగా నిట్లనియె—

“నన్ను దేవరవారు నమ్మినట్లె యమ్మగారు కూడ నమ్మియున్నారు. నలువది యేండ్లనుండి నేను మీసేవ జేయుచుండుటయు, మీకుటుంబము పట్ల భక్తివిశ్వాసములు గలిగి యుండుటయు నామెయు నెఱుఁగును.”

“వీరసింగదేవుని కుటుంబమును నాభార్య కలుపఁదలఁచుకొన్న విషయములో నీ యభిప్రాయమేమి?”

“అమ్మగారి సదయహృదయమునకీ యాలోచన తగియే యున్నది. అమ్మగారికన్నఁ బావనచరిత్రముగల స్త్రీ లోకములో లేదు ఆమె సీతాదేవి యవతారము. సీతవలెనే యామెయు భర్తతోఁ గూడ నరణ్యమునకుఁ బోవ సమ్మతించి, రాజ్యమునైన గడ్డిపఱకగా వదలివేయును.”

ఆ కడపటి వాక్యములో గర్భితమైన భావము నవకుమారుని హృదయమున ములికివలె నాటెను.

“నా కుమార్తెను నరేంద్రుని కిచ్చి వివాహము చేయుట రాజ్యమతనిచేతిలోఁ బెట్టి నేను సన్న్యాసినై పోవుటయే యని నీ యభిప్రాయమా?”

"ఆవిషయమై యాలోచించుటకు దేవరవారే తగుదురు. నేను మీచేతిలో బొమ్మవంటివాఁడను. మీ కుటుంబము భాగ్యభోగ్యాలకుఁ మీరే కర్తలుగదా?"

"గోవిందదాసుఁడా! నా భార్య పన్నిన యుపాయ మాఁడుదాని యుపాయమే. అయినను నది మన మాలోచించి చేసినదే."

"ఆఁడువాండ్రు కొన్నివిషయములను జక్కఁగాఁ గనిపెట్టఁగలరు. కాని, యన్నిటిలోఁ గాదు. అమ్మగారు నిష్కళంకచిత్తులు గనుక వారి కితరుల దోషములు పొడకట్టవు. మనుష్యుని హృదయములో ననేక భావములు, కోర్కెలు నుండును. సుందరాంగుల సందర్శనములు మొదలైనవి వానిని మార్చలేవు. నరేంద్రుఁడు తండ్రి కొడుకే. అతని తాత రక్త మతనిలోఁ బ్రవహించుచున్నది."

"నరేంద్రునకు హేమలతమీఁద చాల ప్రేమ. అతఁడు సంతోషముగ మరల దేవీపురమునకు వచ్చునని నా భార్య చెప్పుచున్నది. నా కూఁతును చేపట్టినా, యతఁడు దేవీపుర సంస్థానమునకు హక్కుదారుఁ డగును."

"నరేంద్రునివంటి వీరనగర రాజకుమారు లెందఱో దేవీపుర రాజకన్యల నింతకుముందు వివాహమై యుండిరిగాని, వారి కులాభిమానము వారు విడువలేదు. అట్లే దేవీపుర రాజకుమారులును వీరనగర సంస్థాన బాలికలను బెండ్లియాడిరి గాని, వారి కులసాంప్రదాయముల నెన్నఁడు మఱచియుండ లేదు."

"ఔను. కాని, యిప్పటివలె నీ సంస్థానము వారసురాలు, వారసుఁడు మును పెన్నఁడు దంపతులు కాలేదు. ఈసారి వీరిద్దఱు దంపతులైన యెడల విరోధములుగల కుటుంబములు కలిసిపోవునని నా భార్య యభిప్రాయము."

"ఆ మహాత్మురాలి పవిత్రాశయములు భగవంతుఁడు సిద్ధింపఁజేయుఁ

గాక ? కాని మూఁడువందలయేండ్లనుండి యున్న మాత్సర్యము లొక్క నాఁడు నశింపవు. తరతరములనుండి సంక్రమించి పెంపొందుచున్న రాజకుటుంబముల పరస్పరద్వేషాగ్ను లొక్కరాత్రి యుత్సవముతో నారిపోవు.”

“ఎందు కాఱిపోవు ? ఇటువంటి కార్యము లిదివఱ కెన్నో జరిగినవి.”

“పౌరుషముగల హృదయముతో మీ రీ విషయ మాలోచింపవలయును. మీరు గొప్పవంశమునఁ బుట్టినవారు. నావంటి యధముని కన్న నీవిషయమున మీరు బాగుగా నాలోచింపఁగలరు. నీభార్య వీరనగరపువంశములోనిది. ఆమె మిక్కిలి యుత్తమగుణసంపన్నురాలె. అయినను నామెకోసము మీరు మీ తాత తండ్రులను మఱచి, వంశమర్యాదలను మఱచి మూఁడువందల యేడ్లనుండి మీపూర్వు లెవ్వరితో యుద్ధముచేసిరో, నావైరుల పొందుఁ గోరెదరా ?”

“వంశమర్యాద నెన్నఁడు విడువను. నూరుమంది జోదులు నాకడనున్నంతకాలము, నా దేహములో రక్తపుచుక్క లున్నంతకాలము, నా వంశగౌరవము నేను గాపాడుకొందును.”

“స్వామీ! నరేంద్రుఁడు పెద్దవాఁడైన తరువాత పౌరుషవంతుఁడు కాఁడా ? అతఁ డిప్పుడు బుద్ధిలేని పిల్లవాఁడై, కుక్క తన యజమానురాలి వెంట వెంటఁ దిరుగునట్లు నీ కుమార్తె కొంగు బట్టుకొని తిరుగుచున్నాఁడు. ఇప్పుడు సైతము వాని తాతగారి చర్య లతఁడు విన్నప్పుడతని మొగముమీఁద నెత్తురుజేరులు కనబడును ఉత్సాహముచే నతని శరీరము పొంగును. అయ్యా ! నామాట నమ్మండి. తొడరుమాలు చేతినుండి వీరఖడ్గమును బుచ్చుకొన్న యాబాలుఁడు తన వంశగౌరవమెన్నఁడు మఱువఁడు. మీ భార్య వీరనగరవంశమునుండి పుట్టినది. ఈ సంబంధము కుదిర్చి యామె, మీ పితృపితామహుల సంస్థానము

వీరనగరమువారి యధీనము జేయును. దేవీపురము శాశ్వతముగ నాశన మైపోవును. దాని పేరయిన లోకములో నుండదు.”

కొంత సేపు వారిరువురు మాటాడక యూరకుండిరి. నవకుమారుఁడు తనలోఁ దా నాలోచనల చేసికొనుచుఁ గొంత సేపటికిఁ గన్నులెత్తి యాయాసపడుచున్న వానివలె మాటలాడఁ దొడఁగెను.

“గోకులదాసుఁడ! నీది సరియైన మాట. ముమ్మాటికి సరియైన మాట. నీ యాలోచన చెడ్డదియైనను నీ సూక్ష్మదృష్టి సరియైనదే. ఈ రెండు కుటుంబముల నడుమ మున్నుపు రక్త మపారముగఁ బ్రవహించి నది. ఆ నెత్తురు టేటిని దాఁట శక్యముగాదు. నా భార్య గొప్ప భావములు గలదే. అయినను వీరనగరవంశపు బాలిక యగుటచే నామె యాలోచనలపట్ల నా కెప్పుడును సంశయములు గలవు.”

సింహమును మచ్చికచేసినవాఁడు తన నేర్పిన యాట లన్నియు నది యాడునట్లు జేసిన విధమునఁ దన పలుకు లన్నియు నవకుమారుని తల కెక్కి నచ్చెనని గోకులదాసుఁడు గ్రహించెను. తన మాట నెగ్గి నందుకు మొగమున లేశమైన గర్వము పొడకట్టనీక, యతఁడు మఱి మఱి వినయముతో మాటాడఁ జొచ్చెను.

ఈ విషయములో దూరదృష్టి నా కంతగా లేదు. ఏమైన నున్న యెడల నది దేవరవారి యొద్దనే నేర్చుకొంటిని. నా భావములు మీ భావముల ప్రతిధ్వనులే. దేవీపురసంస్థానము దేవీపుర రాజకుమారునికే చెందవలెనే గాని, వీరనగరరాజకుమారునికిఁ జెందఁగూడదు. పుత్రసంతతి లేనప్పుడు వేఱొక బాలకునిఁ దెచ్చి పెంచుకొనుట గొప్ప సంస్థానముల సాంప్రదాయము. అతఁడు కుమారుఁడువలెనే వేద శాస్త్రానుసారముగా నుత్తరక్రియలు చేసి ధర్మశాస్త్రానుసారముగా సంస్థానమునకు హక్కుదారుఁ డగును. ఎక్కడనైనను మంచిపిల్లవానిని జూచి పెంచుకొనుఁడు. మీ యనంతరమున నతఁడు సంస్థానాధిపతి

యగును. కాని, యమ్మగారు పెంచుకొనుట కిష్టములేక హేమలతయే సంస్థానమునకు హక్కుదారు కావలెనని గట్టిపట్టు బట్టినయెడల దేవీపుర రాజబంధువులలో గొప్పసాంప్రదాయముగల యొక పిల్లవానిని దెచ్చి పెండ్లిచేయుఁడు. అతఁడు దేవీపుర గౌరవమును గాపాడి దాని గౌరవము నిలుపఁగలఁడు."

"గోకులదాసు! చెప్పు చెప్పు నీమాటలలో సారమున్నది. నీవద్ద నుండి యింకను వినవలెనను కుతూహల మున్నది. అట్టి పిల్లవాని కొఱకు మనము చాలదూరము వెళ్లి వెదకవలయును."

"దూరమక్కరలేదు. వెదకినపక్షమునఁ నట్టి బాలుఁడు మీ యింటనె దొరకును. శిరీషుఁడు తల్లిదండ్రులు లేని పిల్లవాఁడు. అతఁడు తన పితృసోదరియైన శైవలినితో వచ్చి మీయింటఁ దల దాఁచుకొని మీసంరక్షణలో నున్నాఁడు. వాండ్రు మీ వంశములో నొక శాఖలోనుండి జన్మించినవారు. ప్రస్తుతములో పేదలై మీయండ నుండినను, మంచి కుటుంబములోనివారు. ఆటపాటలలో నేనతనిని బలుమాఱు చూచినాను. నా పలుకులు గమనింపుఁడు. అతఁడు ప్రశాంతచిత్తుఁడు. మీవంశస్థుల ఠీవియు, తేజస్సును, నాతని గంభీర హృదయమునందు దాఁగియుండి కన్నులలోఁ బ్రజ్వలించుచున్నవి. హేమలత చిన్ననాటనుండియు నరేంద్రునితో నాడుకొనుచున్నను మనస్సులో శూరుఁడైన శిరీషునిమీఁదనే మక్కువ నిలిపియున్నది."

"నేనుగూడ శిరీషుని గుణములు కనిపెట్టుచున్నాను. అతని దృఢకాయము, శాంతము, పట్టుదల, దృఢమైన మనోనిశ్చయము మొదలయిన గుణములు నాకు నచ్చినవి. మొన్న సాయంకాల మతఁడు, నరేంద్రుఁడుఁ గలహమాడిరి. శిరీషుఁడు నరేంద్రు నెత్తి యిసుకతిన్నెమీఁద గూలవైచెను. ఈమాట హేమలతవల్ల వింటిని."

"అతఁడే నీకుమార్తెను జేపట్టి దేవీప్రభువైనప్పుడు మొన్న కొట్టి

నశ్లీన రేంద్రునిఁ గొట్టి యడఁచును. కావున నరేంద్రు కాత్ర, మనకు చేసిన యపకృతులన్నిటికి నీయువకుఁడు ప్రతిక్రియఁజేసి కసిదీర్చి కొనును."

"గోకులదాసు! ఆలోచించుకొనుటకు నాకవకాశమిమ్ము. నీ యాలోచనలతో నన్ను ముంచెత్తితివి. నీవన్నగడ లన్నిటిని నాశించు చుందుము. నాతలంపులేవో నాకున్నవి. దేవీపురమెన్నటికిని వీరనగర రాజకుమారునకుఁ జెందదు."

అని నవకుమారుఁడు వెళ్లెను.

దీపము మందకాంతితో వెలుఁగఁజొచ్చెను. తెలతెల దెల్లవారెను. తలుపుసందులలోనుండి వెలుగు లోపలికి వచ్చుచున్నను వృద్ధుడైన గోకులదాసుఁ డాలోచనలలో మునిఁగియేయుండి తనలో నిట్లను కొనెను.

"పునాది గట్టిగా వైచితిని? నా ప్రజ్ఞావిశేషము నాలో నిలిచిన పక్షమున దీనిపై సుహర్మ్యభవనము గట్టెదను. నవకుమారునిభార్య నాకడ్డము. ఆమె సాధారణమైన శత్రువుకాదు. ఆమె గుణసంపద ప్రశంసనీయము. కాని, యామె యెల్లవారిని రాణివలె శాసించునట్టి స్వభావముగలది. ఆమె భర్త యుద్రేకపూరితుఁడు. భార్యమాట కెదురాడలేఁడు. అందుచే నతని నామె లోఁబఱచుకొనును. ఎట్లయిన నామె యాఁడుదిగదా? స్త్రీస్వభావముచేత, పిల్లల ముద్దుముచ్చటలే ముఖ్యముగ నాలోచించును గాని, రాజకుటుంబములు మానమర్యాదలను గుఱించి తలంపఁజాలదు. నవకుమారుఁడు తన కుటుంబమునకు దనకు గౌరవమపేక్షించునేని, నది సాధించుటకుఁ దగిన పౌరుషము గలవాఁడు. కాకపోయినను నేనీరాత్రి యతనికి మంచి మాత్ర వైచితిని. దీనిబలముచే నతఁడు భార్యనుఁ బ్రతిఘటింపఁగలఁడు. వీరనగర భవనములోఁ గొన్ని గందరగోళములు పుట్టును. వాటిజోలి నా

కక్కుఅలేదు. భార్య కంటఁదడి పెట్టుకొనునేని, నవకుమారుఁడు జడియునేమో? కాని మరల నాకడకు వచ్చును. నవకుమారుడా! నీకుటుంబముమాట నీవు మఱచినను మఱువని వా డొక్కడున్నాఁడు. గోకులదాసుఁడు తన కృత్య మెఱుఁగును. తప్పులదారి నెన్నఁడు నడువఁడు."

౫

ఉత్తరహిందూస్థానమునందు హిందూజనుల కందఱకు మహానందకరమైన పండుగ హోలిపండుగు. ఇది వసంతకాలమునాడు జరుగును. చలికాలము వెళ్ళిపోయినది. గోధుమ, యవధాన్యము మొదలగునవి కోయఁబడినవి. కందులు మొదలగు పప్పుజాతులు నూవులు పండినవి. పంటకాఁపులు దివాణములకుఁ బన్నులు జెల్లించి, ధాన్యములు పురులలోను, గాదులలోను నిలువచేసికొనిరి. వారి యిల్లాండ్రు క్రొత్తకోఁకలు ధరించి, కొన్ని నగలను జేయించుకొనిరి. పల్లెటూరి పడఁతులు బట్టలు తెచ్చి యూరూర నమ్ముకొను వర్తకుల మూటలు విప్పుచుండ నెంతో యాసక్తితోఁ జూచుచుండిరి. ఆ పడఁతులు సొమ్ము లేనప్పుడు గంపెడు గోధుమలో ధాన్యమో యిచ్చి, గాజులో క్రొత్తమాదిరి చీరలో క్రయమునకుఁ దీసికొనుచుందురు. ఈ ఋతువునందే మామిడిచెట్లు యెఱ్ఱనిచిగుళ్లతోఁ బచ్చని యాకులతోఁ గనుపండువై యుండును. మామిడిపూవు సువాసన దేశ మంతటఁ బరిమళించుచుండును. గండు కోయిల చెట్లకొమ్మలపై నిలిచి 'కో'యని మధురస్వరముతో గూయుచు నిది వసంతకాలము, సంతోషసమయమని చాఁటుచుండును.

హోలిపండుగ ప్రణయసూచకమైన పండుగ, ఇది కామదేవు నుద్దేశించి పూర్వకాలమునఁ జేయఁబడుచుండెను. కాని రమారమి

వేయియేండ్లనుండి కామదేవుని స్థానమును శ్రీకృష్ణుఁ డాక్రమించెను. నాఁటినుండి యీ యుత్సవగాథ లన్నియు శ్రీకృష్ణునివే. ఉత్తర హిందూస్థానమునఁ బ్రతిపల్లెయందలి వడఁతులు కృష్ణుని ప్రణయమును గురించి పాటలు పాడుదురు. పురుషులు తమ పనులుమాని యాదినములలో బహుసంతోషముగాఁ దిరుగుచుందురు. ఉత్సవము కట్టకడపటి దినమున మిక్కిలి యెక్కువగా జరుగును. ఆనాఁటిరాత్రి యంతయు జనులానంద సముద్రమగ్నులై యుందురు. ఆ మఱునాఁ డుదయమునఁ గాల్యకృత్యములం దీర్చికొని యెవరిపనులమీఁద వారు వెళ్లుదురు.

ఈ పండుగలో జను లనేకవిధములైన యుత్సవములు కర్మలు చేయుచుందురు గాని, అన్నిటిలో ముఖ్యమై నేఁటికిని జరుగుచున్న దొక్కటి గలదు. వీధులలోను, బజారులలోను గృహములలోను బుక్కా బగ్గుండ చల్లుకొనుట యాచారమై యున్నది ఇది తప్పించుకొనువా రెవ్వరునులేరు. అందరిమీఁద జనులు బుక్కా చల్లుదురు. మంచి మంచి తలగుడ్డలు పెట్టుకొనివెళ్లు నుద్యోగస్థుల పాగాలు బుక్కాతో నిండియుండును. అంగరకాలు వసంతముతో నిండియుండును. పురోహితుల దుస్తులు సైతము బుక్కా బగ్గుండల రంగు గలిగి యుండును. బజారులలోని సామాన్యస్త్రీలు సైత మీపని చేయుచుందురు.

మర్యాదగల సంసారస్త్రీలు బుక్కా బగ్గుండల పీడ తప్పించుకొనుటకును, మోటపాటలు వినఁబడకుండుటకును నా దినములలో నిల్లువిడచి వయికిరారు. ఈ యుత్సవములో గొప్పవారు, కొలదివారను భేదము లేకుండ జనులందఱుఁ గలసి మిక్కిలి యుల్లాసముగా నుందురు. వేదాంత శాస్త్రవేత్త లీ వెడవెడ పండుగలు జూచి నవ్వుచుందురు.

ఆ దినము హోలీపండుగలోఁ గట్ట కడపటిదినము. నవకుమారుఁడు ఆలోచనలన్నిటిని నణచిపెట్టి నవవికాసము గ్రక్కుచున్న మొగ

ముతో బైలువెడలెను. వృద్ధుఁడైన గోకులదాసుఁడును వానివెంటవెళ్ళి యా సంతోష మనుభవించెను.

సంస్థానములోని నానాభాగములనుండి యుత్సవ సందర్శనార్థము వేలకొలఁది జనులు వీరనగరమునకు గుంపులు గుంపులుగా వచ్చిరి. నవకుమారుఁడును, గోకులదాసుఁడును జనసమ్మర్దముగల బజారుల నుండియు, వీధులనుండియుఁ బోవుచున్నప్పుడు, జనులు నవకుమారుని పేరు చెప్పి చప్పట్లు గొట్టి జయజయధ్వనులు చేసిరి. స్త్రీలు కృష్ణుని గూర్చి రెండర్థములుగల పాటలుపాడిరి. పిల్లలు బుక్కా బగ్గుండలు వానిపై విరివిగాఁ జల్లిరి. అతని శరీరమంతయు నెఱ్ఱబడెను.

అతఁడు బజారు దాఁటి సంసారులు కాపురముండని యొక సందు లోనికిఁ బోవునప్పటి కెన్నోచిత్రములైన పాటలు వానికి స్వాగత మొసఁగెను. అక్కడఁ గొందఱు స్త్రీలు నడివయస్సు గల్గియుండిరి. కొందఱు నిండుప్రాయమున నుండిరి. అందఱు హొయలు గులుకఁ బసందయిన చీరెలుగట్టి సందులో గుంపులు గుంపులుగా గూడి యెవరు వచ్చినను వారి నెదుర్కొన సిద్ధముగనుండిరి. వారి వాలకములు దిన మంతయుఁ బడిన శ్రమల వెల్లడించుచుండెను. కొప్పులు విడిపోయెను. చీరలు బగ్గుండతో నిండియుండెను. పాదములు వసంతముతోఁ దడి సెను. మొగములుకూడ వసంతముతోఁ దడిసెను.

నవకుమారుఁడు విసవిస నడిచిపోయెను. ఆ స్త్రీలతనిని విడిచిరి గాని గోకులదాసుని మాత్రము విడువలేదు. అతఁడు కనఁబడినతోడనే శరీరమును వసంతముతో ముంచియెత్తిరి. అతఁడు వెనుకకు మరలఁజూచెను గాని, కాలుజాఱిపడెను. అదిచూచి యాపడఁతులందఱు గిలకిల నవ్విరి. పడిపోయిన యావృద్ధునిపై మరల వసంతవర్షము గురిసెను. ఆ యువతులు సంతోషముతో కేరింతలు గొట్టుచుండ నతఁడు కొంత సేపు నేలమీఁదఁ బ్రాఁకులాడుచుండెను. అంతలో నేవకులువచ్చి

వృద్ధమంత్రిని లేవఁదీసిరి. మరల నవ్వులతోను కేరింతలతోను నాకాశము నిండిపోయెను. అప్పుడు వారొకవింత పాటబాడిరి. దానియర్థము మన భాషలో నిట్లుండును.

ద్విపద. "ఓహో! గోకులనవమోహనాంగుఁడు
స్నేహంబుజూప వేంచేసెనాఁడమ్మ
యెంతోయందమగు వసంతదినంబున
స్వాంతంబులలరఁ బ్రభాతకాలమున
శ్వేతలావులపాలు పితుకుచుండంగఁ
బ్రతిమైజేరెను పెనుచెట్లతోఁబు,
మురిసిగోకుల నవమోహనాంగుఁడు
దరిలేని ప్రేమతో దరిశనంబిచ్చె.
అవనీతలమునందు నాకాశమందు
నవనవప్రణయంబు నాట్యంబుజేసె.
గోకులనాథుని కోరచూపులను
వింతకాపట్యంబు వెలయుచుండెడి
చాలతియ్యగనుండె సకియనీపాలు
పాలకన్నను మోముపదిరెట్లు తీపి
అనుచు గోకులనాథుఁడాడెనోయమ్మ
గొల్లముద్దియలతోఁ గొంటెమాటలను
నీనల్లకనులలో మిగులలోతుగను
మానుగాదాఁగెను మమతలు పెక్కు-
మెత్తని నీకురుల్ మేఘంబులట్లు
యెత్తుగా నల్లనై యొప్పారుచుండె
నవనీతలమునందు నాకాశమందు
నవనవప్రణయంబు నాట్యంబుజేసె.

నయనంబులను జిఱునవ్వులొలాల్కఁడ
జయనాదముల నాకు స్వాగతంబిండు. 2
గోకులమోహనాంగునిఁ జూచియంత
యాకన్నెలనిట్లు హాసంబుజేసి,
యావులపాల్దీసి యంగళ్ళలోన
హావభావములొప్ప నమ్మునమయ్య
శీలంబుగల మంచిచేఁడెల మేము
ఏలాగు ద్రిమ్మరి నెదనమ్మఁగలము?
గాలిలాగుననుండు కడుచంచలమయి
నీలేతకూరిమి నీలేతవలపు
అవనీతలమునందు నాకాశమందు
నవనవప్రణయంబు నటియించుచున్న
యింటికి జనుమయ్య, ఇఁక నెందు కిచట
కంటిలో సొగసును గనలేమునీకు. 3

నేలఁబడుటచే సిగ్గువడిన గోకులదాసుని సొగసంపుటకో యన్నట్లు చివరపాట వారు సరిగాఁ బాడక గందరగోళముగా నఱచినట్లు బాడిరి. నవకుమారుఁడు గూడ వారితోఁబాటు నవ్వి యా వీరకాంతలకుఁ గొన్ని బహుమానము లిచ్చి పంపెను.

పిమ్మట నాసన్నసందువిడచి నవకుమారుఁడు పురజనులతో మర్యాదగల సంసారులు కాపురముజేయు మఱియొక వీధికిఁ బోయెను. మన దేశమందలి వాయవ్యదిశనుండి కొందఱు వర్తకులువచ్చి యా వీధిని గాపురముండి వ్యవహారము చేయుచుండిరి. దానికి కొట్టాబజారని పేరు. రాజస్థానము నుండియు, నుత్తరదేశమునుండియు వచ్చినవర్తకులే నేఁటికిని దేశమందంతట బదుళ్ళిచ్చి వడ్డీ వ్యాపారము సేయువారిలోఁ జేరి వ్నిక గన్నవారు. వారికోటీలకు దేశమందన్ని ముఖ్యపట్టణములయందు

శాఖలుండెను. వారిహుండీలు దేశమందంతట నిరాటంకముగా చలా
మణి గలిగియుండును. మహారాజులవంటి [illegible] కిరీటధారు
లైన రారాజులు సైతము కష్టకాలమునందు, [illegible]
పెద్ద మొత్తములు బదులుపుచ్చుకొని యుపయోగించుకొనుచుందురు.
ఈ యుత్తరహిందూస్థానపు వర్తకులలో గొందఱు [illegible]మైన
వీరనగరమునందు: గూడ వ్యవహారములు నిమిత్తము కాపురముండిరి.
మొదట రాజాతోడరుమాలు, పిమ్మట రాజా[illegible] వచ్చి
నప్పుడు వారితోఁ గూడ మఱికొందఱు వచ్చిరి.

వారు నవకుమారుని గౌరవించి బంగారముతో నిండిన వెండిపళ్ళెర
మతనికిఁ గానుకగా నిచ్చిరి. దేశాచారప్రకారము నవకుమారుఁడా
పళ్ళెము స్పృశించి యందులో నొక బంగారు నాణెమును జాఱవిడిచెను.
ఈ వర్తకులకోటీశులు నవకుమారుని సంస్థానమునను వెలకుఁ గొనఁగలిగి
నంత భాగ్యము గలవారైనను, గానుకలిచ్చినవారి కది గౌరవము గనుక
యా చిన్ననాణెము కోటీదారులు స్వీకరించిరి.

వీధులలో నాడుచున్న యావర్తకుల కొంటెబిడ్డలు మాత్రము గొప్ప
వారిని గౌరవించువారుగారు. వారు [illegible] బుగ్గుం
డతో నిండిన జీలుగుబెండు బంతులు జాళ్ళి నవకుమారునిమీఁదను వాని
యనుచరుని మీఁదను యథేచ్ఛముగా జల్లి కేరింతలు కొట్టి నవ్వి
పాఱిపోయిరి. నవకుమారుని తలపాగమీఁద నొకటి రెండు బంతులు
పడెను. నవ్వుకొనుచు మొగము తుడుచుకొని యతఁడు వెడలిపోయెను.

కొంతదూరము పోవునప్పటి కీవర్తకుల యాఁడువాండ్రు గంగాస్నాన
ములుచేసి వచ్చుచు నెదురుపడిరి. వారు మిక్కిలి గౌరవముగల
స్త్రీలు. కాని, పండుగయగుటచే మరియాద కొంత నతిక్రమించిరి. నవ
కుమారుఁడు వారికంటఁ బడఁగానె శ్రీకృష్ణునిగూర్చి వారి యుత్తర
దేశభాషతో నొక గేయమును బాడిరి.

ద్విపద. వెడలునే కానుండు విడనాడి మమ్ముఁ
గడుఁ జిన్నవోవు మా గ్రామగేహములు
గోపగోపికలెల్లఁ గ్రుమ్మరుచుండు
రేపాటిసంతోష మోదలోసలేక
మంద తేజంబయి మధురగన్పడెను
ని.దుఁడి కానఁడే యేగిన యెడల 1
తరలునే కానుండు ద్వారకాపురికి
తరువాత మా గోపబాలురవిడిచి
యానందహేతువై యతిమనోజ్ఞమగు
కానుని యా వేణుగానంబు వినమి.
కానుని పాటలు కర్ణముల్జొరమి
మానఁ బచ్చిక మేయు మాయావులెల్ల 2
కాళిందియొడ్డున గనుపండువైన
యాకేతతోఁటల నన్నింటి విడిచి
తరలునే కానుండు ద్వారకాపురికి
విరహంబు సైఁపక విడుతు రూరువులు
బృందావనములోన వేతలందఱును
అందమా పింఛియ పాదల మెఱయ
సుందరీహృదయముల్ చూరగొన్నట్టి
నందపుత్రుఁడు పోవునా మమ్ము విడిచి.
వరయశోదను బాసి వసుదేవు బాసి
నిరుపమశృంగారనిధియైన దాని
నరవిందమును బోలు నాస్యంబుదాని,
ఓజియు మల్లెలతావి వెదఁజల్లుదాని
రాముంచనశకల రహిఁ బోలుదాని

ప్రేయసి రాధను వేగంబె బాసి
పోవుచున్నందుకు మోహాబ్ధిమునిఁగి
వే విచారింపుఁడీ ప్రేతలందఱును. 4

కానుఁడనఁగా నుత్తరదేశభాషలో గృష్ణుఁడని యర్థము. నవకుమారుఁడు వీరనగరమును బాసి కొలదికాలములో దేవీపురమునకుఁ బోవుననువార్త కర్ణాకర్ణిగ దేశమున వినఁబడుటచే నావృత్తాంతము మనసులోఁ బెట్టుకొని యీ వణిజకాంతలు కృష్ణుఁడు మధురనుండి ద్వారకకుఁ బోయినకథ పాటగాఁ జేసి నవకుమారు నుద్దేశించి నర్మగర్భముగాఁ బాడఁజొచ్చిరి.

ఆపడఁతులందఱుఁ గంఠములెత్తి విచారకరముగాఁబాడిన యాపాటలోని చివరపద్యమునందలి భావము నవకుమారుని మనస్సున గాఢముగ నాటెను. నాటుటయు నతఁడాఁగి శ్రద్ధతో వినెను. "అయ్యా, రండి రండి. విననక్కఱలేదు. మనమిక్కడనుండి వెళ్ళినతరువాత రేపు నరేంద్రుని గురించికూడ నీపాటనె పాడుదురు" అని నవకుమారుని చెవిలో గోకులదాసు రహస్యముగఁ జెప్పెను.

"గోకులదాసా! నీవు గుండెలుతీసిన బంటువు. మనమేలు గోరు వీరినిగుఱించి యిట్లు నిర్దయగాఁ బలుకవచ్చునా? నాహృదయము నీదానివలె రాయిగాదు. తాత్కాలికప్రేమ జూపినను నీ సుందరాంగుల ప్రణయగీతముల నే నంగీకరించెదను.

"వ్యవహారము పయికి గనబడువంత స్వచ్ఛముగా నుండదు. వీరనగరమును నరేంద్రుని తాత పాలించినప్పుడు గూడ నిటువంటి యుత్సవములు జరిగినవి. వాటిని జ్ఞాపక ముంచుకొన్నవా రనేకులు గలరు. వారిని మనము గలుసుకొనవచ్చును. పోదము రండు."

పూర్వకాలమున నూలునేతయుఁ బట్టునేతయు బంగాళాదేశములో ముఖ్య పరిశ్రమలు. ఈ హిందూదేశపు నేతబట్టల వర్తక

ముగిసి తరువాత ... వలెనని పశ్చిమఖండ జాతుల వారు ... చేసిరి. పోర్చుగీసువారు సుప్రసిద్ధుడైన అల్బూకర్క్ ... నాయకత్వమున దూర్పు సముద్రములలో నొక రాష్ట్రము స్థాపించి ... మొదలుకొని తూర్పునఁ జీనాదేశము ... సముద్రతీరమునందలి రేవుపట్టణములు ... వేలకొలది పోర్చుగీసులు బంగాళాదేశము ... నేర్పఱచుకొని యాదేశ స్త్రీలను భార్యలుగా స్వీకరించిరి. వారి సంతతివా రిప్పు డనేకులున్నారు. హిందూదేశములోని యూరేషియన్ సంఘములో వీరి సంఖ్యయే యధికముగా నున్నది. ఆసమయముననె డచ్చివారును హిందూదేశమునకు నావల నంపజొచ్చిరి. ఎలిజబెత్ రాణి కాలమున నాంగ్లేయులుగూడ లాభకరమైన యీవ్యాపారమునందుఁ గొంత పాల్గొనఁ బూనుకొనిరి. వేలకొలది బంగాళాదేశపు స్త్రీలుఁ బురుషులు నూలువడకుట బట్టలు నేయుట వృత్తులుగా నేర్పఱచుకొని జీవింపఁ దొడఁగిరి. బంగాళాదేశపు మగ్గములు కండెలు వివిధగా బట్టలు తయారుచేసి యుత్తర హిందూస్థానపు బజారులకును బశ్చిమఖండపు బజారులకును నెగుమతి చేయసాగెను.

బంగాళాదేశములో నెల్ల వీరభూమిజిల్లా శ్రేష్ఠమైన నూలుసరకును బట్టుసరకును దయారుచేసెను. వీరనగర మాజిల్లాలోనిదే. పల్లెటూళ్లలోని నేతగాండ్రు పట్టుపురుగులను బెంచి పట్టుదీసి బట్టలునేసి వీరనగరమున నొక సందులో గ్రిక్కిరిసి యున్న బట్టలవర్తకులకుఁ దెచ్చి యమ్ముచుందురు. దానిపేరు పట్టుబజారు. నవకుమారుఁడు సపరివారముగా నా సందున వెళ్ళెను. ఆసందులో నిరుప్రక్కల రెండు మూడంతస్థుల మేడ లుండెను. ఆ వర్తకులు వీరనగర పరిపాలకుని సగౌరవముగాఁ బలుకరించి యాయన తలపాగమీద బగ్గుండ చల్లి వెండిబుడ్డిలోఁ

బోసిన పన్నీరు జల్లి సుగంధద్రవ్యములతో గుమగుమలాడు తాంబూల మిచ్చిరి. నవకుమారుఁడు పన్నీరు చల్లించుకొని తాంబూలము స్వీకరించి, యొక బంగారునాణెము పళ్ళెములో వైచి వెళ్ళెను.

ఇత్తడివర్తకులను, వడ్రంగులను, కమ్మరిపనివాండ్రను, కమసాలులను, సతఁపు వరుసగాఁ జూచెను. వారందఱతనిని గౌరవముగ బలుకరించిరి. వీరనగరములో నివసించుచున్న మహమ్మదీయ వర్తకులు సైతము తమ మసీదుగుమ్మముముందఱ నిలిచి నవకుమారుని బలుకరించి వెండి పళ్ళెములో నొక పట్టుగుడ్డబెట్టి యీహోలీపండుగలోఁ గొంత జోక్యము గల్గించుకొనిరి. నవకుమారుఁడు వారి గౌరవము సంగీకరించి, వారి పెద్ద ముల్లా చేతిలో నొక బంగారునాణెము బెట్టెను. హిందువులు మహమ్మదీయులుఁ బ్రతిపట్టణమున వైరములేక హాయిగా నివసించుచుండిరి. అక్బరు హిందూమహమ్మదీయులను గలుపఁదలఁచెను. మాన సింగు రాజు మహమ్మదీయుల మసీదు నిమిత్తము వీరనగరములో కొంత స్థల మిచ్చెను.

నవకుమారుఁడు సపరివారముగా నింటివైపు మరలునప్పటికి మిట్ట మధ్యాహ్న మయ్యెను. జమీందారీ గృహముయొక్క సింహద్వారము సమీపమున నొక చెట్టుక్రింద, నిద్దరు బాలురు శరీరములు బగ్గుండతో నిండి యెఱ్ఱబాఱియుండ నొక్కటే రాగముతో నేవో పాటలు బాడుచు నాట్యము సేయుచుండిరి. వారి కంఠమాధుర్యము, వారి గాన వైఖరియు నవకుమారునికి నచ్చుటచే నుదయమునుండి పట్టణమంతయు దిరుగుటవలన నాయాసపడి యుండినను వారి పాట వినఁదలఁచి యచ్చట గొంతసేపాగెను.

ద్విపద. పాలించుచున్నాఁడు పాపికంసుండు
నేల క్రౌర్యంబున నిండు తేజమున
నినుపదుడ్డునుబోలు నితని శాసనము

ఘనులు సైతము మ్రొక్కి గ్రహియించుచుండ్రు
అతని క్రూరపుదృష్టి కాఁగఁగలేక
ప్రతిమనుష్యుఁడు జంకి పాఱిపోయెడును. 1
చిరకాల ముండదు చెనటిపాలనము
త్వరితంబ వచ్చెడువాని నాశనము
పాపఁ డొక్కఁడు మున్నె ప్రభవించినాఁడు
ఏపునఁ గసిదీర్చు నితనిపై వాఁడు
అతని కోపముముందు నాఁగలేఁ డితఁడు
పతనంబు నీతండు బడయు వేగంబ. 2

ఆమాట విన్నవాఁ డా క్రూరు డంత
నేమియు శాంతిలే కేడ్చుచున్నాఁడు
పాలుద్రావెడువట్టి పసిబిడ్డనైన
బాలికల నాతఁడు పట్టి చంపించు
తల్లిఱొమ్మునుండి దయలేక తీసి
పిల్లల వధియించు భీరుఁ డాతండు
వారి యాక్రందనధ్వనులతో నిండు
ధారుణీగగనముల్ దారుణంబుగను. 3

అప్పుడే పుట్టిన యసురారి రాత్రి
తప్పించుకొనిపోవు దైత్యునిబారి
ఫణిరాజు పడగలు బాలుని గప్ప
తృణమైన నంటదా దేవదేవేశు
యమున మార్గము నిచ్చు నతని గొంపోవ
క్రమముగాఁ జీఁకటుల్ గాచును వాని
పొలమందు స్థలమందు పోరులేకుండ
వెలయుచు బాలుండు వృద్ధినిగాంచు. 4

పాలించుచున్నాఁడు పాపికంసుండు
నేల క్రౌర్యంబున నిండు తేజమున
నినుపదుద్దునుబోలు నితనిశాసనము
ఘనులు సైతము మ్రొక్కి గ్రహియించుచుండ్రు
పుట్టినాఁడు మురారి భూమిపై నేఁడు
గట్టిదాతనిచేయి కడుతీక్ష్ణంబు
వచ్చి కంసునిబట్టి వధియింపఁగలఁడు
హెచ్చుగా నీభూమి నేలగలండు.

రెండుజాములగంట కోటలో మ్రోఁగెను. దూరగ్రామములనుండి జనులు గుంపులుగుంపులుగాఁ బట్టణమునకు వచ్చుచుండిరి. అప్పుడు నవకుమారుఁ డేదో యాలోచించుచు నిలువఁబడి యొట్టకేలకు గోకుల దాసుని జూచి యి ట్లనియె—

"ఓయీ! యీ పాట కర్థ మేమి?

"వీరనగర పూర్వసేవకులు వారి పూర్వప్రభువులకు విధేయులై కృతజ్ఞులై యున్నారన్నమాట. ఇందుకు మీరు చిత్తక్షోభ పడనక్కఱ లేదు. ఈ పదియేండ్లలోను వీరు మనమీఁదఁ గుట్రలుపన్నని గడియ లేదు. నేను మేలుకొనియే యున్నాను. దేవరవారు సురక్షితులు."

"ఈ పిల్లలను గురించి యింకను నేను దెలిసికోవలెనని యున్నది. రాజమందిరము నెదుటనే నన్ను ధిక్కరింపుమని వీరినెవరు పంపిరో యెఱుఁగవలయు. నా మనస్సు చిక్కులి కలతపడియున్నది."

అన్నిప్రక్కలనుండి పట్టణమునకు వచ్చిన మనుష్యుల గుంపులలోఁ బడి యాపిల్లలు కనఁబడకుండ నెటకోపోయిరి. వారిజాడలు తెలిసి కొనలేము. నవకుమారుఁడు విచారగ్రస్థుఁడై దీర్ఘాలోచనపరుఁడై భవనమునకుఁ జరిగెను. విచారముచేత నా సాయంకాలమున జరిగెడు నుత్సవము జూడఁజాలకపోయెను.

౬

వేసవివచ్చి వెళ్ళిపోయెను. శ్రావణభాద్రపద మాసములందు విశేషవర్షములు గురిసి నదులను తటాకములను నింపి వరిపొలములకు జీవనము లొసంగిపెంచెను. హేమలతకిప్పుడు పదమూడవయేడు. అది యౌవనమునకుఁ బ్రారంభవయస్సు, హిందూదేశములోఁ దల్లిదండ్రులు బాలికలను యుక్తవయస్సు వచ్చువఱకు నవివాహితలుగా నుంచరు. కాని నవకుమారుఁడు తన దేవీపురసంస్థానము తనకు బ్రాపించువఱకుఁ గుమారితకు వివాహమహోత్సవము జేయఁగూడదని నిశ్చయించుకొనెను. అతఁడొక కార్యనిశ్చయము జేసికొన్నపిదప నది మార్చుమని నలహాయిచ్చుట కెవ్వరికి శక్యముగాదు.

వివాహము గాకపోయినను హేమలత మునుపటివలె నుల్లాసముగా నిసుకతిన్నెలమీఁద నాడుకొనుటకు వీలులేకపోయెను. ఆచారప్రకారము హేమలత యిల్లు గదలిపోక లోపలనే యుండవలసివచ్చెను. మునుపటికన్న శాంతము సౌందర్యము హెచ్చెను. వానితో సిగ్గు కూడ హెచ్చెను. దేవాలయములోఁ బూజసేయుటకుఁగాని, నదిలో స్నానము చేయుటకుఁగాని వెళ్ళవలసి వచ్చినప్పుడు మునుపటివలె నొంటిగాఁబోక తల్లితోఁగలిసి వెళ్ళుచుండెను.

జమీందారీ భవనములోనికి నేకారణముననైన వెళ్ళినప్పుడు దప్ప మఱియెప్పుడు శిరీషుఁడు హేమలతను గలిసికొనఁ జాలఁడయ్యెను. అట్టిసమయము లందతఁడు హేమలతను సమీపించి ప్రేమతో నామె ప్రక్కను గూర్చుండి చేయిబట్టుకొని, దేహారోగ్యమడిగి యెట్లు ప్రొద్దు పుచ్చుచున్నావని ప్రశ్నించి మునుపటి సంతోషకరమైన దినములను గురించి ప్రసంగించి పోవుచుండును. హేమలతయు దృఢశరీరుఁడును శాంతమూర్తియునగు నతనిఁగూర్చి విని యతని శాంతమును సద్గుణ

ములను బౌరుషాదులను మెచ్చుచుండును శిరీషుడు చెప్పకొనకపోయి నను నతని సత్కులప్రసూతత నామెకెంతో సమ్మతము. సత్కులజాతమునకు యుక్తప్రవర్తనమునకుఁ గనిష్ఠితి యతని నామె వరింప కోరుచుండును.

నరేంద్రుఁడు హేమలతను దఱచుగాఁ జూడఁబోవును. అప్పుడామె కెంతో మనోవైకల్యము గలుగుచుండును. అతని యసంబద్ధప్రలాపములు విన్నప్పుడామె మొగమెఱ్ఱబాఱుచుండును. ఎన్నోసారులు లేసుక తిన్నెలమీఁద నతనిలో నాడుకొన్న యా బాలిక యిప్పుడతనిఁ జూడఁగానే లజ్జావతియై మేలిముసుఁగుతో నగము మొగము గప్పుకొనును. అయినను వానినోటినుండి వెడలు సంభాషణలామె కష్టముగాకపోయినను నతని పన్నుగడలు, వింతమాటలు నామె చెవియొగ్గి వినుచుండును. అతని ముఖవికాసమును నతని నేత్రభావగాంభీర్యమును జూడఁ జూడ నామెకుఁ దెలియకుండఁగనే యతనిపై నిర్వాచ్యమైన యొకానొకప్రేమ పొడమెను.

హేమలతతల్లి స్త్రీసహజమైన తెలివితో నతని ముఖలక్షణములను నతనిహృదయములోఁ బెరుఁగుచున్న ప్రేమను జాగరూకతతోఁ గనిపెట్టుచుండెను. ఆమె, భర్తతో హేమలతానరేంద్రుల వివాహమునుగూర్చి మాటలాడినపిదప, మరల తద్విషయమై యే ప్రయత్నమును జేయలేదు. నవకుమారుఁడు స్పష్టముగా నామె యాలోచనను నిరాకరింపఁదలఁచుకొనక తద్విషయమైన సంభాషణమే రాకుండ జాగ్రతపడుచుండెను. దేవీపురము తనయధీనమగు వఱకు నామాట నతఁడెత్తఁదలఁచుకొననే లేదు. తనకు మిక్కిలి ప్రియమైన యా యుభయుల సమాగమము మగని కిష్టములేదని కొన్నికొన్ని సూచనలవల్ల నామె యించుక గ్రహించెను. స్త్రీసహజమైన సూక్ష్మదృష్టితో నామె, మగనికి వేఱుతలంపు గలదనియు, నతఁడది చెప్పసాహసింప కున్నాఁడనియు నామె కనిపెట్టెను.

ఆఁడుదాని కనుమానము కలిగెనా యా విషయమునందలి గూఢార్థ్యము నెక్కుడీయుచుండగ నామె విశ్రాంతినొందదు. మందమైన పురుష దృష్టికిఁ గనఁబడని జాడలామెకుఁ జూడఁబట్టెను. మగనికి వినఁబడని వార్తలామెకు వినఁబడఁజొచ్చెను. అతఁడు విప్పలేని సమస్యల నామె యవలీలగా గ్రహించుచుండును. కాలక్రమమున మెల్లగా నామె పరిచారికలద్వారమునఁ జేసిన విచారణమువలనను, నప్పుడప్పుడు పెంకెతనమునకు మోటతనమునకుఁ దావలమైన పెనిమిటి యొప్పుదలలు వలనను, నిజము బైలుపడెను అప్పుడామెకు మహాగ్రహము కలిగెను. కాని, దాని నప్పుడామె యడఁచుకొని యూరకుండెను. పురాతనసంస్థానమునకు వారసురాలయిన తనకుమార్తెను నిలువ నీడలేని యొకానొక యాశ్రితునకిచ్చి పెండ్లిచేయుట సత్కులప్రసూనతా గర్వముగల యామె మనస్సునకు నచ్చలేదు. అంతేగాక మహాశీలమూర్తియైన గోకులదాసుఁడు తనబిడ్డపెండ్లి విషయమై తనను దనభర్తను నాజ్ఞాపించుట మిక్కిలి యసహ్యముగా నుండెను. ఆమె మొదటినుండియు గోకులదాసు నెఱుఁగును. అందుచే రెండుసంస్థానముల పరిపాలనము సక్రమముగా నాక్రమించుకొని ప్రభువుల గృహకృత్యములలోఁగూడ ననవసరముగా జోక్యము గలుగఁజేసికొనుచున్న యీ వృద్ధజంబుకము యొక్క పన్నుగడలను బ్రతిఘటించుటకై యామె తన మనశ్శక్తినంతయు నప్పుడుపయోగింప నిశ్చయించుకొనెను.

ఈ కుటుంబకలహము నవకుమారునకు దుస్సహమగుటచే నిల్లాలితో నీ విషయమై యతఁడు ముచ్చటింపఁ దలఁచెను గాని యామె తద్విషయమై ప్రసంగింప నిచ్చలేక మగనిమాటల కుత్తరము జెప్పకుండెను. తనరహస్యమామె దగ్గఱ దాఁగదని యాతఁడెఱుఁగును. కుటుంబములో నప్పుడప్పుడు కొన్నిముచ్చటలు జరిగెను. అందులో నవకుమారుఁడే యోడిపోయెను. మంచివంశమునఁబుట్టి చక్కనిచుక్క

మైన హేళనలతోను, దూరదేశమునుండి తీసికొనివచ్చిన యొకనిరుపేద కిచ్చి పెండ్లిచేయుటకును గల్గు మానసికమును భర్తను నామె ములుకుల వంటి పలుకులతో జెప్పెను. ఆపలుకులు లామెహృదయమును గోసి వేసెను. పెంకెతనము గలపతివలన గలవాఁడయ్యు నతడు తనయిల్లాలి మాటయె సరియైనదనియు నీచుఁడైన గోపాలదాసుఁడు తనకుటుంబము మయగంగలో ముంచుచున్నాఁడనియు నతఁడు తలంచెను. కాని యతఁ డట్లొప్పుకొనఁడు కాని నిశ్చయముగా నతఁడు రాత్రులఁ బండుకొన్న ప్పుడు తన భార్యయొక్క మాటలోచనము విని కొమార్తె వివాహము వలన సరసగర దేవిప్పుడు సంస్థానములన గలిపివైచిన యెడల బహు ప్రమాదములతో బహుశ్రమలతో ననేకాశాభంగములతో నిండిన తన జీవయాత్ర పుట్టుతునైన సుఖముగా ముగింపవచ్చునని యతనికిఁ దోఁచుచుండును.

కుటుంబకలహము లో శంకించినవాఁడు పరాజితుఁడగును. నవ కుమారుఁడు వెనుకకు ముందుకు నూగులాడఁజొచ్చెను. సూక్ష్మదృష్టి గల యతనిభార్య యతని మనోవేదనను గనిపెట్టినట్లు నటించుచుండెను. తాను జయముపొందినను నామె మొగమున నొక్క చిఱునవ్వయినను గనఁబడనీక భావము గప్పిపుచ్చి తనయిచ్ఛానుసారముగానే వర్తింపఁ దలఁచెను. అవసరమైనయెడల కాలిక్రింద పురుగును త్రొక్కినట్లు గోకుల దాసును త్రొక్కి మావలకు వెడల నగుపవలయునని గూడ నామె నిశ్చయించుకొనెను. ఒకనాఁటి సాయంకాలము భార్యాభర్తలకుఁ దీవ్రమైన వాదము జరిగినపిదప "అయ్యా, సంస్థానవ్యవహారములు మీరు చూచుకొనుఁడు. అది పురుషలక్షణము, సంసారము దిద్దుకొ నుట స్త్రీలక్షణము కావున నది నాకువదలిపెట్టుడు." అని యామె నొక్కిపలికెను.

నవకుమారుఁడు మొగము ముడుచుకొని వెడలిపోయెను. గెలుపు

తన దేయుని భార్య సంతసించెను.

కాని గోకులదాసుని మాయలమారితన మామె కన్నులకుఁ గట్టి నట్లు కనఁబడుచుండెను. శిరీషుని దేవీపురమునుండి తెచ్చి నరేంద్రుని ప్రక్కను నిలిపినవాఁ డతఁడె శైవలిని హేమలతకు నిరంతరముఁ జెలికత్తెగాఁ జేసినవాఁ డతఁడె. శైవలిని బాలవితంతువై తన సౌఖ్యముల నెల్ల విడనాడి తన చుట్టు నున్నవారి కుపచారము చేయుటలోనే తన జీవిత మంతయుఁ గడపఁ దలఁచుకొని యెంతో యోపికయు నిర్మలచిత్తమును గలిగియుండెను. మన దేశములోని వితంతువుల పావన చరిత్రము లన్నియు నిట్టివే గదా. ఆమె యోగినివలె విశుద్ధచరిత్రయై బోధకురాలివలె జ్ఞానవతియై సోదరివలెఁ బ్రేమాస్పదురాలై యుండెను. ఈమెనే యాయుధముగాఁ జేసికొని గోకులదాసుఁడు వ్యూహము బన్నుచుండెను.

గోకులదాసుఁడు తనవ్యూహమును శైవలినికిగాని, శిరీషునకుఁ గాని చెప్పఁ దలపకపోయినను నప్పుడప్పుడు కొన్ని సూచనలు చేయుచుండును. అవి వారి యిద్దరి మనస్సులలో నాశలఁ బెంపఁ జొచ్చెను. నవకుమారుని పూర్వులు బలవంతముగాఁ ద్రోసివేసినందువల్ల రాజ్యము లేక పోయెనుగాని, లేనియెడల శిరీషుని పితృపితామహులే రాజ్యాధికారులై యుండి యుందురని యా పూర్వులచరిత్రము లతఁ డప్పుడప్పుడా బాలునితోఁ జెప్పుచుండును. మఱియు వివాహసంబంధములచేఁ బూర్వము గోలుపోయిన సంస్థానములకు నదృష్టవంతులైన యనేక రాజకుమారులు మరల నధిపతులైన కథలను నతనికిఁ జెప్పుచుండును. గోకులదాసుఁడు తన యజమానుఁడైన నవకుమారుని గుఱించి చెడ్డ మాట యొకటియుఁ జెప్పక "యతనికిఁ బుత్రసంతతి లేదు. వాని కష్టములు దేహారోగ్యము చెడఁగొట్టి మనోవైకల్యము గలుగఁజేసినవి. తుదకొక తగిన కుమారవీరుఁడు వచ్చి యదృష్టవశమున దేవీపురరాజ్య

మనుభవింపఁగలఁడు సుమీ” యని మాత్రము చెప్పుచుండును. దేవీపుర రాజబంధువుఁ డెవఁడో యొకఁడు దాని గౌరవముఁ గాపాడఁగల వాఁడు—తద్వంశమం దభిమానము గలవాఁడు—దానిని దన యధీనముఁ జేసికొని దాని కీవి నిలిపి పరిపాలించునట్లు భగంతుఁ డనుగ్రహించుఁ గాక యని యెడనెడ దీవించుచుండును. ఆ మాటలు శిరీషుని మనంబున ముద్రితము లయ్యెను. అగుటయు నతఁ డాస్థానమునకు నర్హతయు సామర్థ్యముగలవాఁడై నట్లు తన్ను భావించుకొని, దైవము తన కది విధించినట్లు విశ్వసించెను. అతని మనస్సులో నొక నూతన భావ ముదయ మయ్యెను. రాజభవనములో హేమలతను జూడఁబోయి నపు డెల్ల నతని మొగమున నొక వింతవికాసము వింతచెలువము స్ఫురింపఁ జొచ్చెను.

గోకులదాసుని భావగర్భితవచనములు శైవలినిమీఁదఁగూడ పని చేసెను. అక్కచెల్లెండ్రు తరుచుగా నన్నదమ్ములకుఁ దోడుపడుట సహజముగదా! స్త్రీలు ప్రాయికముగా గృహములకు భాగ్యములు సమకూర్చుచుందురు. ఆ ప్రాంతముల శిరీషునికంటె నుత్తమబాలుఁడు లేఁడు. పౌరుషశాలియు, దృఢసంకల్పుఁడు నైన యతని ముందట వేగిరపాటును జంచలస్వభావమును గల నరేంద్రుఁడు కొరమాలినవాఁడై యుండును. తోఁబుట్టువు చేయవలసిన పని యంతయు శైవలిని చేసి సోదరు నుద్ధరింప సమకట్టెను. దేవీపురసంస్థానము పరులపాలుగాకుండ నామెయే రక్షింపఁదగిన దయ్యెను. ఇట్లు స్త్రీలు సంస్థానముల నుద్ధరించిన కథ లనేకములు మన దేశమునఁ గలవు.

శైవలిని కీ సూచనలు చాలును. ఆమెకు శిరీషునిమీఁద మిక్కిలి ప్రేమ. భావికాలమున గొప్పదశ ప్రాపింపఁజేయు తలపుతో నామె హేమలతను శిరీషునకుఁ బెండ్లి చేయవలెనని సంకల్పించెను. ఆమె హేమలతతో సాయంకాలములందుఁ జాలసేపు చెలువుగట్టుననో

దేవాలయములోపలో గూర్చుండి యాలోచించుచుండును. ఆ సమయమున నామె తన పూర్వుల గొప్ప సాహసకృత్యములను, దేవీపురముయొక్క వైభవమును, గత తమ్ముని నిష్కళంక ప్రవృత్తియును గురించి యంతము లేకుండఁ బ్రసంగించుచుండును. ఆ కథలను హేమలత మిక్కిలి తమకముతో వినుచుండును. అత్తఱి శకేషుని గంభీరవిగ్రహ మామె మనో నేత్రమునెదుట స్ఫురద్రూపముతో గనుపడుచుండును. ప్రతిదినము రాజభవనములో నేమి జరుగుచున్నదో యదియెల్ల గోకులదాసుఁడు తప్పక తెలిసికొనుచుండును. తెలిసికొని కార్యసిద్ధి తన చేతిలోనె యున్నదని మురియుచుండును.

అది చతురంగపు టాటవలె నుండెను. రాజు బలహీనుఁడు. తక్కిన బల మతనిని రక్షింపవలెను. రాణి బలముగలదియై రంగమున బ్రకాశించుచుండెను. కాని, యిట్లుగూడ చేయవలసిన పని యుండెను.

ఒకనాఁటి సాయంకాలమున హేమలత శైవలినిగూడి తోటలోని సరస్సుగట్టునఁ గూర్చుండ నరేంద్రుఁ డొక్కటివలె హఠాత్తుగా నక్కడికిఁ బోయెను. శైవలిని లేచి యతని బలుకరించెను. హేమలత సిగ్గునఁ దల వంచుకొనెను.

కొంతసేపు ఒకరితో నొకరు వారు మాటలాడక యుండిరి. శైవలిని సహజ మృదుస్వరముతో "కుశలమా? నరేంద్రుఁడు! కొలఁది కాలములోనే నీసంస్థానము నీ కప్పగింతురని విని చాల సంతసించుచున్నాను. నీవు జనులకు దేవుఁడువలె నున్నావు. పూర్వము మాతాతగారు చేసినట్లు నీవును జనరంజకుఁడవై పరిపాలింపుము." అని పలికెను.

"అక్కా, శైవలిని! అవసరికాదు. సోమరిపోతులు వట్టివాదుకలు వేయుదురు. సంస్థానమెప్పుడు నాకప్పగింతురో నే నెఱుఁగను. సంస్థానమింతలో నప్పగించుట నాకిష్టములేదు. ఏమన మీరు దేవీపురము వెళ్లిపోదురు అందువల్ల మా యదృష్టముగూడ—"

నరేంద్రుడు మాటపూర్తిచేయక పోయెను. కాని శైవలిని యాతని యభిప్రాయము దెలిసికొని యిట్లనెను—"నీకిప్పుడు నీరజనగరమునకు దూరముగాలేదు. తమ్ముడా! అంతమాత్రమే కాదు తమరును గలిసికొనవచ్చును కాని నీకిప్పుడు [illegible] వెళ్లవలసిందే గదా. ఇప్పుడు కలిసినాటిగాని, [illegible] మోక్షమునుండి వేఱుగనే యున్నావుగదా!"

"అక్కా, శైవలినీ! మనము వారల వేఱుగా నుండవలెనా? అది యవసరమా?"

"తమ్ముడు? నే నాడుదానను గదా. మనవారు లాలోచించవలసిన సంగతులు నా కేమి తెలియును? కాని దేవీపురవంశము గొప్ప చరిత్రము, గొప్ప సాంప్రదాయములు గలవియు, నారాజవంశమునం బుట్టినమగ పిల్లలు నాడు బిడ్డలుగూడ, వారిసాంప్రదాయముల ననుసరించి తమ కుటుంబగౌరవము నిలుపుకొనరని పెద్దలుచెప్పగా వినుచుందును. చేపలు గాలిలో బ్రతుకలేవు, పక్షులు నీటిలో జీవింపలేవు."

అట్లు పలుకుచు లోపలినుండి యెవరో పిలుచుటచే నేదోపనిచేయుటకై శైవలిని హేమలతా నరేంద్రులను విడిచివెళ్లెను. శైవలినిసంభాషణములలోఁ గట్టకడపటి మాటలయర్థము నూహించి నరేంద్రుడు కొంచెమాలోచించుచుఁ బలుకకుండెను.

ఆకాశమునఁ జంద్రమాను వెలుఁగుచుండెను. అతని ప్రతిబింబము నీటిలోఁ దళతళలాడుచుఁ గదులుచుండె. మలయమారుతము చెట్ల మీఁదుగా వీచెను. వృక్షములనుండి చెంపకగంధమైన సన్నని [illegible] బైలుదేరెను. ఈస్థలమునందే నరేంద్రుని నోటనుండి చిన్నప్పుడు హేమలత యెన్ని వీర రసప్రధానములైన కథలప్పుడామెకు జ్ఞప్తికివచ్చెను. వచ్చుటయు నామె నరేంద్రుని మొగమంత నిష్కళంక హృదయమును దేఱిపాఱఁ జూచెను. నరేంద్రుని సుందరవదనము వెన్నెలసోకుటచే వింత చెలువము

దాల్చెను. అతఁడాకాశమువంక జూచుచుండఁ జిత్రమైన కథయొకటి యతనిమనంబున స్ఫురించెను.

"హేమలతా! నీవు చిన్నపిల్లవైనప్పుడు నేనిక్కడఁ గూర్చుండి సాయంకాలములందు ప్రొద్దుపోవువఱకు నీ కెన్నోకథలు చెప్పుచుం డెడివాఁడను. అవి జ్ఞాపకమున్నదా?"

"అదే నేను దలఁకొనుచున్నాను." అని కొంచెముసిగ్గుతో హేమ లత యుత్తరము చెప్పెను.

"నీవిప్పుడు చిన్నపిల్లవుకావు. అందుచే నీ విప్పుడు నాకథలు వినఁ దలఁచుకొనలేదా?"

"నరేంద్ర! నీకథలు వినవలెననేయున్నది." అని హేమలత బదులుపల్కెను.

'అట్లయినవిను! ఆ ధ్రువనక్షత్రమును జూచుచున్నావా?'

"చూచుచున్నాను. అదిగో నా చెట్టునకుఁ గొంచెము పైగా నున్నది."

"అది ధ్రువనక్షత్రమందురు. ధ్రువమనగా నిత్యమై సత్యమైనది."

"అదేందుచేత నిత్యమై సత్యమైనది?"

"హేమలతా! ఆనక్షత్రముతో మనపూర్వులొక కథ ముడిపెట్టి నారు."

"ఆ కథ నాకుఁజెప్పు" మని బాలికాసహజమైన కుతూహలముతో హేమలత యడిగెను.

"ఒకరాజున కిద్దరు భార్యలుండిరి. ఇద్దరికిఁ జెరియొకకొడుకు బుట్టెను. చిన్నభార్యమీఁదను నామెకొడుకుమీఁదను రాజునకిష్టము పెద్దభార్యను, కొడుకును రాజు నిరాదరించెను. అందుచే నామె యేదో మూల బిడ్డనుబెట్టుకొని కూర్చుండి దుఃఖపడుచుండును. తల్లి యెందు కేడ్చుచున్నదో కొడుకెఱుఁగడు.

"అతఁడు కొంచె మెదిగినపిమ్మట రాజునకు తనమీఁద విశ్వాసము లేనియుఁ, దమ్ముఁడుత్తముఁడు సకలభాగ్యములకుఁ దగినవాఁడయ్యు నాయెమెకొడుకు తోఁ జెప్పెను. ఆమాటలువిని కొడుకునుజూచి సేవకులకు ... తల్లికడకుఁ బోయి "అమ్మా! ఈ రాజులందఱికంటె నేను గొప్ప తేజశ్శాలినయ్యెదను, నాకు రాజ్యమువద్దు. మహాయోగినయ్యెద" నని చెప్పెను.

"ఆబాలకుని పేరు ధ్రువుఁడు. అతఁడే నిత్యుఁడు సత్యవ్రతుఁడు. అతఁడు పిమ్మట నరణ్యమునకరిగి రాజునకుఁ బ్రాప్తమైన దేవదేవునిగూర్చి మహాతపస్సుచేసి లోకమందెల్లగౌరవనీయుఁడై మహానుభావుఁడయ్యెను. మహారాజులు వాని యడుగులకు మ్రొక్కి పూజించిరి. అతఁడు మృతి నొంది నక్షత్రమయ్యెను. అతఁడాకాశమునందు నిత్యుఁడు సత్యవంతుఁడై ప్రకాశించుచుండును."

అది విని "నరేంద్రా! ఇది మనోహరమైన కథ. నేను దేవీపురము వెళ్లినతరువాత నైత మీనక్షత్రముజూచినప్పుడెల్ల నీకథను స్మరింతును."

"హేమంత! ఇది మనోహరమైన కథ. ఇందులో జక్కని నీతి గలదు. నిత్యమై సత్యమైన యానక్షత్రమును నీవు ప్రతి రాత్రియుఁ గనిపెట్టి చూచుచుండుము. నీవు దేవీపురము వెళ్లనక్కఱలేదు."

౭

వానలు వెనుకబట్టినవి. శరత్కాలము ప్రాపించినది. ఆకాశము నీలమై నిర్మలమై యుండెను. వానలు విరివిగాఁ గురిసి మాలిన్యము గడిగివేసి జీవనములిచ్చుటచేఁ బల్లెటూళ్లు పచ్చని చీరలు ధరించినట్లుం డెను. వానకాలమున గట్లుదాసిన యేరు శోషతగ్గి యెప్పటివలె నుండెను. పట్టణముల చుట్టును బల్లెల చుట్టును పొలములు పండనారంభించెను.

హిందూదేశమంతటను సింహవాహనయైన దుర్గాదేవి పూజలు శరత్కాలమున జరుగును. అవె శరదుత్సవములు. ఈ యుత్సవమునకు జ్యోతిషశాస్త్రసంబంధము కొంతగలదు. ఈ ఋతువున సూర్యుడు సింహరాశినుండి కన్యారాశికిఁ బోవును. కాని యీ జ్యోతిషశాస్త్ర సంబంధము జను లెఱుఁగరు ఎఱుఁగకయే తమకుఁ బంటలు పుష్కలముగా నిచ్చునని భక్తితో దుర్గను బూజింతురు. రాజపుత్రులు, మహారాష్ట్రులు మొదలగు యుద్ధప్రియజాతులు శరదుత్సవములో ఖడ్గమును బూజింతురు. శీతకాలమున దండయాత్రలు చేయఁదలఁచినవారి యుత్సవములలోఁ దమ సైన్యములను జక్కఁజేసి కొందురు. ఉత్తర హిందూస్థానమందంతట నీ యుత్సవములు గొప్ప పండుగులై వేడుకలకు విడుదులై నృత్యగానములతో వినోదములతో నిండియుండును.

ఈ యుత్సవములలోఁ గట్టకడపటిదినము వచ్చెను. వీరనగరమున దేదీప్యమాన ప్రభలతో సూర్యుడు ప్రకాశించెను. ఉత్సవసమయమునఁ దనభక్తి ప్రపత్తులు వెల్లియఁజేయుటకై గోకులదాసుఁ డాదినమున మొట్టమొదట రాజభవనమును జేరెను.

అప్పుడు నవకుమారుఁ డతని కిట్లనియె—

'గోకులదాసుఁడ! నీవు భక్తివిశ్వాసములు గలిగి చిరకాలము శ్రమపడితివి. కాని, నీ సంకల్పము నీ చేతఁ జిక్కలేదు.'

'నా తాత తండ్రులు చేసినట్లె నేనును కొలువుచేసినాను. నా సంకల్పము నాచేతఁ జిక్కినది.'

"ఆరుమాసములనుండి నీవిట్లె యనుచుంటివి. మానసింగు శత్రువులైన యాఫ్ఘనులతోఁ బోరాడుచు నొరిస్సాలో నున్నాఁడు. అతని కానంగో మనపని కట్టిపెట్టి నిద్రవోవుచున్నాఁడు."

"అయ్యా! ఒరిస్సా జయించినాఁడు మానసింగు. ఆ దేశము నక్బరు సామ్రాజ్యములోఁ గలిపినాఁడు. ఇఁక రాజమహాలునకు వచ్చును.

రాఁగానే యతని కానంగో వేసిన యుత్తరువులను స్థిరపఱచును."

"వేసిన యుత్తర్వులా?"

"ఔఁ వేసిన యుత్తరువులే. నేఁనాఁడుగాఁ వెళ్లడిచేయలేదు. ఈ యుత్సవము ముగిసినతోడనే దేశవాసు దేపీపురముల సుఖముగా నుందురు."

"నీవు విశ్వాసముగల సేవకుఁడవు. కార్యము లెస్సగాఁ జేసితివి. మానసింగు నా యుత్తరువులను స్థిరపఱచునందురా? మానసింగునకు వీరనగరకుటుంబము మీఁద నెక్కుడు పక్షపాతముగలదు. నరేంద్రుని తాతగారిచర్యలు నాని కతిసహాయకారులుగా నుండును. అందుచే నా మనస్సు శంకించుచున్నది."

"మానసింగు వీరనగర రాజకుమారుని గురించి యాలోచించుటకు వీలులేనంతగాఁ బనితొందర యాతని చేతిలో నున్నది. అతఁడు రాజ మహాలు పట్టణమును బంగాళా దేశమునకు నూతన రాజధానిగా నేర్పఱచినాఁడు. కోటలు బురుజులు గట్టి దానిని బలపఱచు చున్నాఁడు. రాజపుత్రస్థానములోఁ దనరాజధానియైన యంబరుపట్టణమును దృఢపరచినట్లె దీనిని గూడ సురక్షితము చేయ దలఁచు కొన్నాఁడు."

"గోకులదాసుఁడ! అతడెంత మహాయోధుఁడో యంతటి బుద్ధిశాలి. అతఁ డీప్రాంతమును విడిచి వెళ్లులోపుగా నక్బరుచక్రవర్తి సామ్రాజ్యమును విస్తరించి స్థిరపఱచును. ఆఫ్ఘను పరిపాలకుల దినము లస్తమించినవి."

"మానసింగు పని పూనినప్పుడు సగము సగము జేసి విడువఁడు. వాడుక యెంతవరకు నిజమో తెలియదుగాని, బంగాళములోఁ దన యధికారమును స్థిరపఱచుకొనుటకు నిక్కడి కన్య నొక దానిని గూడ జూచుచున్నాఁడట!"

"తన కుమారుడైన జగత్సింగు వివాహమునకా!"

"కాదు. తనకే."

ఓహో! గడ్డమునెరసిన రాజపుత్రుడు తళుకుగన్నులు గల చిన్ని బెంగాళీకన్య మందహాసముల నపేక్షించుచున్నాఁడా?"

"అయ్యా! యిట్టి కార్యములు లనేకములు పూర్వము జరుగలేదా? పొడుగు గడ్డములుగల మహావీరులయినను స్త్రీల వలలలోఁ బడక పోరు. ఎవరిపేరులు విన్నంతమాత్రమున జనులు గడగడ వడఁకుదురో యట్టి మహావీరులునైన మంతఃపురములో వాల్గంటుల చేతి కీలుబొమ్మలై మెత్తని పట్టుసంకెళ్లతో బంధింపఁబడిరి."

ఆమాట గోకులదాసుఁడు నవకుమారు నుద్దేశించి పలుకకపోయినను నది తనకుఁ దగిలినట్లె నవకుమారుఁడు భావించెను.

"గోకులదాసూ! నీవు మూర్ఖుఁడవు. వృద్ధుఁడవు. మానసింగు రాజెవతెను బెండ్లియాడును?"

"మానసింగు కచ్చిబిహారు మహారాజు తోఁబుట్టువును దన రాణివాసములోనికిఁ దీసికొనిపోయి, యుత్తరబాగాళమునఁ దన యధికారము వృద్ధిజేసికొనుటకు, నక్బరుచక్రవర్తియొక్క సామ్రాజ్యమును దృఢపరచుటకు యత్నించుచున్నాఁడు. క్రొత్త శత్రువులు సముద్రము మీఁదినుండి వచ్చి బంగాళముపై దండెత్తుచున్నారు. అందుచేత నా రాజున కన్నిప్రక్కలనుండి సాయము కావలసి యున్నది."

"ఔనౌను గోకులదాసు! సముద్రముమీఁదనుండి క్రొత్తగా నోడ దొంగలు గుంపులు గుంపులుగా వచ్చి మన రేవుపట్టణములను దోఁచుకొనుచున్నారని కింవదంతులు వినవచ్చుచున్నవి. వాండ్రనుగూర్చి నీకేమైన నిశ్చయమైన వార్త తెలిసినదా?"

"వాండ్రు సముద్రద్రిమ్మరులు. మిక్కిలి క్రూరులు. ఎంతో దూర దేశమునుండి వచ్చినారు. తమ దేశము 'పోర్చుగల్' అని వారు చెప్పుదురు. ఈజాతివారికి నాయకుఁడైన సబాస్టియన్ గొంజిలిస్ అనువాఁడు

గంగానదీముఖద్వారమున నున్న ద్వీపము నొక దాసిని జయించినాఁడని విన్నాను. వారిజాతిలో మఱికొందఱు హుగ్లీ రేవుపట్టణమును బట్టుకొని బలవఱిచి యీ దేశస్థులను దమ మతములోఁ జేరుమని నిర్బంధించుచున్నారఁట."

"గోకుల! ఇది చాల కఠినమైన వార్తయె. మానసింగు రాజునకు ఆఫ్ఘనులొక్కరే గాదు శత్రువులు. వీరు గూడను."

"నేలమీఁద నాఫ్ఘనులు మాత్రమే శత్రువులు. ఈ సముద్రశత్రువులు సముద్ర మెంత విరివిగా నున్నదో యంత విరివిగా నున్నారు. పోర్చుగీసులు ప్రతిరేవు పట్టణమున గుంపులు గుంపులుగా జేరి మన హిందూపడుచులను దొంగతనముగాఁ దీసికొనిపోయి వివాహమాడి మనవారలను వారి మతములోఁ గలుపుకొనుచున్నారు. కాని యింకను దూరదేశములనుండి యితర జాతులవారుగూడ వచ్చుచున్నట్లు విన్నాను. ఆ దేశముల పేర్లు హాలండట, ఇంగ్లాండఁట. వారునువచ్చి సముద్రముమీఁది యధికారమునకై పోర్చుగీసువారితోఁ బోరాడుచున్నారఁట."

"గోకులా! ప్రపంచము మన మనుకొన్న దానికంటెఁ బెద్దదేగదా. ఈ జాతులవారందఱు మన దేశముమీఁద వచ్చి పడనేల?"

"ప్రతి సంవత్సరము శీతకాలమున నిస్సారమై మంచుతోఁ గప్పబడి యుత్తరదేశమునుండి పక్షులు లాహారము నిమిత్తము గుంపులు గుంపులుగా మన దేశమునకు వచ్చుచుండును. అలాగే కూఁడుగుడ్డలు దొరకని పశ్చిమఖండములనుండి యితరజాతులవారు మందలు మందలుగా ధనము నిమిత్తము వాణిజ్యము నిమిత్తము ప్రశస్తమైన చేతిపనుల నిమిత్తము మన దేశము వత్తురు."

"కాని, గోకులా! ధనముకంటె వాణిజ్యముకంటె వారు మఱియొక కోరిక మనస్సులోఁ బెట్టుకొని వత్తురు. అది యేదనఁగా దేశము

సంపాదింపవలెనని."

"అక్బరుచక్రవర్తి వల్ల సంపాదింపఁబడి, మానసింగు మొదలగు మహాశూరులవల్ల సురక్షితమై ప్రపంచమునందెల్ల మిక్కిలి గొప్పది యైన యీ సామ్రాజ్యమున, నీ దేశద్రిమ్మరులు దేశము సంపాదించి రాజ్యములు స్థాపించుట కెంతమాత్రము నవకాశములేదు.

"గోకుల! రాజవంశములు బైలుదేఱవచ్చు; నడిపోవచ్చు. అక్బరుయొక్క పుత్రపౌత్రులకునియంత తెలివిగలవారు గాకపోవచ్చును. ఆఫ్ఘనుల వద్దనుండి మొగలాయీలు రాజ్యము జయించి తీసికొనినట్లె యీ సముద్రజాతులు గూడ మొగలాయీలనుండి దేశములు దీసికొన వచ్చును."

"అయ్యా! యిప్పుడున్న వ్యవహారములే నాకుఁజాలును. సముద్ర జాతులువచ్చి మన దేశము పాలించువఱకు నేనుండను. ఆ పొలములు పండి కోతకువచ్చులోపుగా దేవరవారు దేవీపురిసంస్థానమును బాలించు చుందురు."

ఆ నాడు శుద్ధదశమి. శరదుత్సవమున నదే కడపటిదినము. భక్తులు ప్రతిదేవాలయమునఁ బూజలుచేసిరి. భాగ్యవంతుల యిండ్లలోఁగూడ పూజలు జరిగెను. మంచి మంచి దుస్తులు ధరించుకొని మనుష్యులు పెక్కండ్రు పల్లెలనుండి యుత్సవముజూడఁ బట్టణమునకుఁ బోయిరి. వేల కొలఁది స్త్రీలు ప్రాతఃకాలమున గంగానదిలో స్నానము జేసిరి. వందల కొలఁది పిల్లలు మంగళవాద్యములతో నూరేగిరి. ఊరంతయు మిక్కిలి సంతోషపరవశమై యుండెను.

ఉత్సవము జూచుటకై వచ్చిన వేన వేలు జనులకు నవకుమారుఁడా నాఁటి మధ్యాహ్నమున గొప్ప విందుజేసెను. వానలు వెనుకబట్టిన తోడనే బంగాళమందలి నదులలో నీరు నిండుగా నుండుటచే రైతులు పెక్కండ్రు నావషికారు చేసిరి. సన్నముగాఁ బొడుగుగా నుండునట్టి

నావలు మంచిగతి కలుగునట్లు నిర్మింపఁబడును. పదియారుగురు మనుష్యులు తెడ్లువేసి వాటిని నడుపుదురు. నదుల్లోను వీలులేనంత వేగముతో నవి నీటిపై నడుచును. పొగయోడలు రానపుడు నీనావలే సాటిలేని వేగముతోఁ బ్రయాణము చేయుచుండెను. ఈనావ షికార్లలో పల్లెలు పల్లెలతోను, పట్టణములు పట్టణములతోను బోటీచేయును. ఆ పోటీలలో నావకళాసుల యుత్సాహమును, నావపందెములను జూచుటకు వచ్చెడు వేలకొలఁది జనుల యుత్సాహమును వర్ణింప నలవిగాదు.

దుర్గాపూజా మహోత్సవముల కడపటిదినమున నిట్టినావ పోటీలు వీరనగరమున జరుగుట చిరకాలమునుండి యాచారము. నవకుమారుఁడు తాను వీరనగరమున నుండుట కదే కడసారి యగుటచే నా సంవత్సరమున నుత్సవములు నావ పోటీలు మున్నెన్నఁడు లేనంత వైభవముతో జరిపించెను.

మధ్యాహ్నము పెందలకడ గంగానది తూర్పుగట్టు రమారమి యిరువదివేల జనులతో నిండియుండెను. వీరనగర మా ప్రక్కనే యున్నది. ప్రేక్షకులలో గొప్పవారి నిమిత్తము పందిళ్లు వేయఁబడెను. వీరనగర రాజకుటుంబ స్త్రీల నిమిత్తము నాలుప్రక్కలు తెరలతో నమర్పఁబడిన పందిరి వేయఁబడెను.

వీరనగర దేవీపుర సంస్థానములలోని పదియారు గ్రామములనుండి పడవ నడుపుటలోఁ బేరెన్నికగన్న గట్టికళాసులు గల పదియారు పడవ లేటిరేవులో నిలిచెను. పడవల యాకారమును, పొడవు వెడల్పులును నసమానములై యుండెను. ఒక్కొకదాని కిరువదిమంది కళాసు లుండిరి. వారుగాక వేరొక చుక్కానిపట్టువాఁ డుండెను. ఈపోటీలను విచారించి న్యాయము చెప్పుటకు నవకుమారుఁ డేర్పఱుపఁబడెను. వీరనగరరాజకుటుంబములోఁ జేరి మరియాదగల యిద్దరు పెద్ద మనుష్యులను నవకుమారుఁడు తన సహాయార్థమై నిలుపుకొనెను.

నవకుమారుఁడు గృహము వెడలకమునుపే భార్యను కలిసికొని ప్రత్యేకము స్త్రీలనిమిత్తమై యొకపందిరి వేయఁబడినదనియు, నక్కడ మంచి యేర్పాటులు చేయఁబడినవనియుఁ జెప్ప నామె యిట్లనియె—

"మా మాట జ్ఞాపకముంచుకొని దయతో నీ యేర్పాటు చేసినందుకు మీకు వందనములు. ఆ తోటలు మేము సంతోషముగాఁ జూచెదము. హేమలతకు అవి యెంతో ప్రియమైనవి. చిన్నప్పుడామె నావ షికారు వెళ్లుచుండెడిది. అప్పుడు నరేంద్రుఁడు తెడ్డు వేయుచుండెను."

"నీవు చాలా తెలివిగలదానవు. నీవు చేయఁదలఁచుకొన్న పని మాన్పఁగలవారెవ్వరులేరు. మన ప్రయత్నములు ఫలించినవి. ఈపండుగలు తరువాత మనము దేవీపురము వెళ్లుదము. వీరనగర సంస్థానము పాలించుటకుఁ జక్రవర్తి యొక యమలుదారును పంపును."

"అట్లయిన నరేంద్రుఁడు యుక్తవయస్కుఁడగువఱకు మనవద్దనే యుండును గదా?"

"నవకుమారుఁడు తనకుఁదానె యజమానుఁడు. అతఁడు దేవీపురము రాదలఁచుకొన్న పక్షమున మనము రానీకపోము. గొప్పకుటుంబములోఁ బుట్టినపిల్లవాఁడు మనయింటి కతిథియై రాఁదలఁచుకొనెనేని మనము తలుపులుమూసివేయ కతనికి స్వాగతమిచ్చెదము."

అనవుడు నామె "అదే చాలు! తక్కినపని నాఁడుదాని తెలివితేటలే చక్కఁబెట్టు" నని లోలోపల ననుకొనెను.

నవకుమారుఁడు తనలో నిట్లనుకొనెను—

"ఈమె మిక్కిలి తెలివిగలది. ఈమెను ప్రతిఘటించుట యసాధ్యము. ఆమె సలహా మిక్కిలి మంచిది కాదనఁజాలను. గోకులదాసుఁడు పెద్దవాఁడు నమ్మఁదగిన సేవకుఁడు. మాయలువన్నెలలో నసమానుఁడు. గుడ్లగూబకు పట్టపగటి సంగతి దెలియనట్లే, సంసారము లోనుండు నధికబాధకము లతనికిఁ దెలియవు. మానసింగు కచ్చిబిహారు

రాజుల యేలుబడుచున జేర్చునని నాతోఁ జెప్పెను. మానసింగు తెలివిగలవాఁడు. తాను పేరువెలసినకొన్ని పనులలో సాధకబాధకములతనికిఁ దెలియును. బంగాళాదేశము తయు సకల జైకఛత్రముక్రిందఁ దీసికొనివచ్చి సామ్రాజ్యములోఁ గలుపఁదలంచుకొన్నాఁడు. మా రెండు సంస్థానముల గూడ స ... బాంధవ్యములచేఁ గలసిన బాగుండును."

సూర్యాస్తమయమునకొక గంటముందుగాఁ బ్రయత్నములన్నియుఁ బూర్తియయ్యెను. స్త్రీలు చక్కఁగా నలంకరింపఁబడిన వారి పందిరిలోఁ గూర్చుండిరి. గొప్పవారును ధనవంతులును నర్తకులు పట్టుబట్టలు జరీపట్టులు గట్టుకొని నవకుమారుని చుట్టు నిలిచిరి. ఇరువదివేల మందిమనుష్యులు నదియొడ్డున జేరి పడవల దెసలను మిక్కిలి శ్రద్ధతో రెప్పవాల్చక జూచుచుండిరి. పడవనడపువారు దేశములో నెల్లనారితేరిన వారు. వారి విశాలవక్షస్థలములు, భుజములు వారిబలమును, నేర్పును సూచించుచుండెను. వారి బాహుదండములు గట్టి యినుపగడెలవలె నుండెను.

వీరనగరసంస్థానపు నావలలో నుంచి నడవడవ నొకదాని నేరు కొమ్మని నవకుమారుఁడు నరేంద్రునితోఁ జెప్పెను. దేవీపురసంస్థానపు నావలలో మంచిదాని నేరుకొమ్మని శిరీషునితోఁ జెప్పెను. ఆ రెండుపడవలపోటీయుఁ జిట్టచివర విచారణచేసి గెలుపెవరిదో నిర్ణయించుమని నవకుమారుఁడు తన మీఁదఁబెట్టుకొనెను. ఈ ఏర్పాటు నందరు భళీ యని మెచ్చిరి. శిరీషుఁడు తనకు సహజమైన శాంతగంభీరభావములతోఁ దన కార్యము జేయుచుండెను. నరేంద్రుఁ డుత్సాహపూరితుఁడై సంభాషింపఁ దొడఁగెను.

దేవీపురనావలు ముందు పరుగెత్తెను. పడవలు పోటీనిమిత్తము పోవలసిన దొకమైలు దూరము. పడవ లెక్కడాఁగిపోవలెనో యక్కడ

నొక స్తంభము పాతఁబడెను. పడవ లెగువనుండి దిగువకు నడుమ వలసియుండెను. ఆస్తంభము నవకుమారుని పందిరి కెదురుగా నాటఁబడెను. నరేంద్ర శిరీషులతని ప్రక్కనే గూర్చుండిరి. పందెములు మొదలు పెట్టగానే నరేంద్రుడెంతో యుద్రేకముతో గంతులు కేకలు వేయ నమకట్ట శిరీషుఁడు వానినెంతో ప్రయత్నముతో నివారించెను.

దేవీపురనావలు విజృంభించి బైలుదేఱి గట్టునున్న వారికి మైలు దూరమునందుండుటచే మొదట కనఁబడక క్రమక్రమముగా నల్లని మచ్చలవలె కనఁబడుచు, దగ్గరకు వచ్చినకొలఁది స్పష్టముగా కనఁబడెను. తెడ్లచప్పుడు, కళాసులపాటలు క్రమక్రమముగా వినఁబడెను. జండాలు కనఁబడగానే గట్టుననున్న జనులు నంతో షాతిశయమునఁ జప్పటులుకొట్టి కేకలు వైచిరి. మొట్టమొదటిపడవ మెఱుపుమెఱసిన తెఱఁగున తివ్వన గమ్యస్థానముఁ జేరెను. అదిచూచి నవకుమారుఁడు తన యాసనమునుండి లేచి చిరకాలము దేవీపురసంస్థానమును భక్తివిశ్వాసములతోఁ గొలిచిన యొకసేవకుఁడు చుక్కానుపట్టుచుండుటచేఁ జూచి సంతసించి గెలుపొందిన పడవవాండ్రను బహూకరించెను. నవకుమారుని పందిరిలో నున్నవారందఱు సంతసించిరి. అంతఃపుర స్త్రీలు గూర్చున్న పందిరిలోఁ గూడ సంతోషము మిక్కుటమగుటచే దాని చిహ్నలు కనఁబడెను. అప్పుడు నవకుమారుఁడు చుక్కానుపట్టువానిం జూచి యిట్లనియె——

"నీవు నావ మిక్కిలి బాగుగా నడిపితివి. నేను నిన్ను పూర్వము దేవీపురములోఁ జూచినప్పుడు నీ భుజము లెంతబలిష్ఠములుగా నుండినవో యిప్పుడు నంతబలిష్ఠములుగానే యున్నవి. బలమేమియు తగ్గలేదు."

అనవుడు నతఁడు మిక్కిలి వినయముతో నిట్లనియె——"నా ప్రభువుగారి దర్శనమే మాకుజయము."

"నీవే గెల్చితివి. నేను సరిగా తీర్పుచెప్పిన పక్షమున బహుమా నము వీరనగరమునకు వెళ్లదని చెప్పవలయును. నీవు శిరీషునివద్దకు బొమ్ము. ముందుగా గమ్యస్థానము చేరిన పడవపేరతఁడు చెప్పును."

శిరీషుడు గెల్చిన పడవపేరు కనుఁగొనుటకు వెళ్లెను. కాని, నరేంద్రుని కన్బొమలు విషాదమును సూచించెను "నవకుమారుఁడు మధ్యవర్తియు, విచారణకర్తయుఁ గదా? అట్లుండి దేవీపురనావలపై నభిమానముఁ జూపవచ్చునా? బహుమానము వారికే చెందునని ముందుగా మాటనీయవచ్చునా?" యని యతఁడు మనసులో విచా రించుచుండెను. అంతలో వీరనగరనావలు బైలుదేరెనని జనులలో నుండి కేకలు వినఁబడెను వెంటనే నరేంద్రుఁ డుత్సాహముతో నేటి గట్టునకుఁ బోయెను.

క్రమక్రమముగా కళాసుల తెడ్లచప్పుడులు, పాటలు, బిగ్గరబిగ్గరగా వినఁబడఁజొచ్చెను. ఆ విశాలనదిమీఁద బ్రాఁకుచున్న నావలు తమ తమ నయనగోచరములయ్యెను. నావలు గమ్యస్థానము సమీపించు నప్పటికి, మొదటినావల నడకకు నీ నావలనడకకుఁ గొంత భేదమున్నట్లు జనులు కనిపెట్టిరి. దేవీపురపు పడవలు మూఁడు నించుమించుగా సమ వేగముతోనే బరుగెత్తెను. వాటిలో నొక్కొకదాని కెడమంతగా లేదు. వీరనగరపు నావలలో నొకటి మిక్కిలి ముందుకుబోయెను. తక్కినవి చాల వెనుకఁబడి యుండెను. నరేంద్రుఁడు తనకు మిక్కిలి ప్రియమైన నావ నానవాలుపట్టి సంతోషపరవశుఁడయ్యెను. వీరనగరపు జనులంత వఱకు నిశ్శబ్దముగా నుండి పందెములం గనిపెట్టుచు, నప్పుడు సంతోష మునఁ జప్పట్లుగొట్టి కేకలువైచిరి. దేవీపురపు జనులుకూడ దానికిఁ బ్రత్యుత్తరముగా మరలఁ జప్పట్లుగొట్టిరి. అప్పుడుభయులకుఁ గల హము సంభవించునట్లు కనఁబడెను. అప్పుడు వృద్ధుఁడైన గోకుల దాసుడులేచి వలదువలదని చేతితో సంజ్ఞచేసెను, అప్పుడుత్సాహము

తగ్గెను. ఆ మధ్యాహ్నము పందెమునకు వచ్చిన పడవలలో వీరనగరపు మొదటినావకు సాటియైన నావ మఱియొకటి లేదని యచ్చట జేరిన వారిలోఁ జాలమందికిఁ దోఁచెను. నరేంద్రుని కన్నులు తననావకుఁ గల్గినవిజయమును సూచించి యానందబాష్పములు విడిచెను

అరగంటకు ముందెంతో సంతోషమున వికసించిన నవకుమారుని మొగమిప్పుడు చిన్నవోయెను. కాని, గోకులదాసు మాత్రము తనసహజ గాంభీర్యముతో నిట్లనియె.

"వీరనగర రాజకుమారుని తన నావలలో శ్రేష్ఠమైనదాని నేనో దానిం జేర్కొనవలయును. కాని, యీపందెముల నిబంధనలప్రకారము వీరనగరపు నావలు, వీరనగరపు కళాసులచేతనే నడుపఁబడవలయును." అనవుడు నా పందిరిలోని వారందఱు క్షణకాలము మాటలాడక యూరకుండిరి. గోకులదాసుని పలుకులలోని యర్థము పెక్కండ్రకుఁ దెలియలేదు. ఉద్రేకముతో మేనుకంపింప నరేంద్రుడు "గోకులదాసుడ! ఈ క్రొత్తనిబంధన కర్థమేమి?" యని యడిగెను. అనవుడు గోకులదాసుడు నెమ్మదిగ నిట్లనియె—

"నాముసలికన్నులు సరిగాఁ జూచినపక్షమున వీరనగరపు మొదటి నావ పూర్తిగా వీరనగరపు కళాసులచే నడిపింపఁబడలేదు"

"వట్టిమాట" అని నరేంద్రుడు గట్టిగాఁ గేకవైచి, వెంటనే తన యుద్రేకము నణంచుకొని గోకులదాసు ప్రక్కనున్న శిరీషుం జూచి, "శిరీషుఁడా! నీపడుచుకనులతో నీవుచూడుము! మా మొదటిపడవమీఁది కళాసులు వీరనగరపు మనుష్యులేయని నేను చిన్నప్పటినుండి యెఱుఁగుదును. నిజము చెప్పు. వారు వీరనగరపు వారగుదురా కారా?"

శిరీషుఁడు శాంతముతో నిట్లనియె—"నీవు చెప్పినది నిజమే. ఆ మొదటినావలోని కళాసులందఱు వీరనగరపువాండ్రే. చుక్కాని పట్టువాఁడు మాత్ర మిక్కడివాఁ డగునో కాదో సందేహము."

మరల నొకక్షణకాల మంతఁ బూరకుండిరి. విచారణము చేయఁగ మీఁదట చుక్కానివాని తండ్రి రాజమహల్ గ్రామనివాసియనియు, నీచుక్కానివాఁ డక్కడనే పుట్టెననియుఁ జాలకాలమునుండి వీరనగరముతో నావలమీఁద పనిచేయుచున్నాఁడనియు నరేంద్రునకు వానిమీఁద మిక్కిలి యిష్టమనియుఁ దెలియవచ్చెను.

అప్పుడు నరేంద్రుఁడు నవకుమారునిఁజూచి యతనిపదవికి, వయస్సునకుఁ దగినగౌరవము జూపక నిర్లక్ష్యముగా "మీరు మధ్యవర్తులుగదా? వాఁడు వీరనగరపువాఁడగునో కాదో నిర్ణయింపుఁడు" అని గట్టిగాఁ బలికెను.

నవకుమారుఁడు కోపము నణఁచుకొని "కాఁడు. అతఁడు రాజమహాలు మనుష్యుఁడు. అతఁడు నడిపినపడవ మనపందెములకుఁ బనికి రాదు."

నరేంద్రుని మొగము కోపావేశమున నెఱ్ఱనాయెను. పెదవులు వడఁకెను. అతని యనుచరులు నవకుమారుని వైఖరిఁజూచి లోలోపల గొణుగుకొనిరి. గొడవజరుగునేమో యని మరల సందేహము గలిగెను. అప్పుడు శిరీషుఁడు తనమిత్రునికడకు విసవిస నడిచిపోయి యాతనిచెవిలో నేదో రహస్యముగ నిట్లు చెప్పెను.—

"నరేంద్ర! ఇక్కడ గొడవసేయకుము. నీ మిత్రులు నీయనుచరులు నిక్కడ మిక్కిలి తక్కువగా నున్నారు. తక్కినవారెక్కువయున్నారు. అందుచే నీవు గెలువవు. నా నిమిత్తమును, దూరమునున్న పందిరిలో నుండి యంతయుఁ గనిపెట్టుచున్న హేమలత మొగముజూచియు నీవు కోపము నణఁచుకొని శాంతుఁడవు గమ్ము."

నరేంద్రుఁడు మొగము ముడుచుకొని పలుకక కొంతసేపూరకుండెను. అప్పుడతని కొక క్రొత్తయాలోచన తోఁచెను. తోఁచుటయు నతఁడు వీరనగరపు నావలోనికి దుమికి చుక్కానిపట్టుకొని యిట్లనియె.

"నేను దేవీపురవాసినేగదా? ఈ పడవచుక్కాని నేనుపట్టుకొంటిని. దేవీపురప్రభువుగారు వీరనగర దేవీపురముల తారతమ్యమిప్పుడు విచారింపవలయును."

హాస్యవైఖరి యీవిధముగా మారుటచే నెల్లవారు నాశ్చర్యపడిరి. వీరనగర రాజకుమారుడు చుక్కానిపట్టుట పనికిరాదని దేవీపుర జనులుం గట్టిగాంజెప్పిరి. నవకుమారుడు నరేంద్రునిచర్య నాపేక్షించి యది పనికిరాదని చెప్పంబోయెను. కాని, దూరదర్శియైన గోకులదాసుం డడ్డముపోయి యిట్లనియె—

"జమీందారుడు చుక్కానిపట్టుట మనపందెములలోం బనికిరాదు కాని దేవరవారు మునుపటి నిబంధనలను మార్చి వీరనగరరాజకుమారుని కోరిక చెల్లింపందగును. రాజకుమారుడు మోటవాండ్రగు దేవీపుర కళాసులతో పోటీచేసి చుక్కానిబట్టుట మంచిదికాదు. అందుచేత దేవరవారే దేవీపురపు మొదటిపడవ చుక్కానిం బట్టుకొనుడు. రాజులకు రాజులు పోటీగా నుండుటమంచిది. మీభార్యయు మీకుమార్తెయు మధ్యవర్తినులుగా నుండి తీర్పుచేయుదురుగాక!"

అద్భుతమైన యీ సలహా రాంగానే క్షణకాలమందఱూర కుండిరి. నవకుమారునకు తనమంత్రి చెప్పినమాట లిష్టముగ లేవు. అది కనిపెట్టి గోకులదాసుడు చెవిలో నిట్లనియె—"అయ్యా! నా మాటనమ్ముండు నేం జెప్పినట్లు జేయుండు. దేవీపురమునకు జయముసిద్ధముగా నున్నది."

వీరనగరప్రజలు తలలూంచి లోలోపల గొణుగుకొనిరి. నరేంద్రుడు మట్టుకు సంతోషోత్సాహములతో నిండియుండెను. తాను పడవ నడుపుట, హేమలత విచారించి తీర్పుచెప్పుట యతనికెంతో సంతోషకరముగా నుండెను. తనజీవితకాలములో నది మిక్కిలి సుఖప్రదమైన సమయముగా నతండెంచుకొనెను. తనకోపమంతయుమరచి యతండు తనకిటువంటి యవకాశము గలిగించినందులకు గోకులదాసునకుం గృత

జ్ఞత దెలిపి వందనములు జేసి దేశీప్రభువు నావ నెక్కినప్పుడు నవకుమారునకు సాయము జేసెను. అతనిహృదయ మానందముతో నుప్పొంగెను. అప్పుడు శిరీషుఁడు నరేంద్రుని చెవిలో మెల్లగా నిట్లుచెప్పెను—

"ఇక్కడ నది మిక్కిలిలోతు, నీటివడికూడ మిక్కిలి యెక్కువ. కాఁబట్టి వేగిరపాటు వలదు. రెండురాజకుటుంబముల యదృష్టములు రెండుపడవలమీఁద నున్నవి. జాగ్రత్త నరేంద్రా!"

నరేంద్రు డా హెచ్చరికను జెవిని బెట్టలేదు. ఏలయన నతని యాలోచనయు దృష్టియు వేఱొకచోట నుండెను. సాయంకాలమైనది. సూర్యుఁ డస్తమించెను. రెండుపడవలు ప్రవాహమున కెదురుగా మొదట బైలుదేరిన చోటికి నడుపఁబడఁజొచ్చెను. అప్పుడు శరత్కాలపు చంద్రుఁడు గంగానది జలములలో నృత్యము చేయుచున్నట్లు ప్రకాశించుచుండెను. రెండుపడవల జండాలు, తోరణము మొదలగు నలంకారములు వెన్నెలలోఁ దళతళ మెఱసెను. ప్రసిద్ధములయిన రాజకుటుంబములకు నపూర్వముగా జరుగుచుండిన యీనావ పందెములు సరిగా జూడవలెనని ప్రేక్షకులు మెడలెత్తి ఱెప్పవాల్పకజూచుచుండిరి.

పడవలు బైలుదేరినవని తెలియజేయుటకై యొక పెద్ద యవాయి ప్రేల్చిరి. వెంటనే తెడ్లచప్పుడు, కళాసులపాటలు శ్రవణగోచరములయ్యెను. రెండుపడవలు నొకదానినిమించి యొకటి పోవ సమకట్టెను. తమతమ యజమానులు నావలమీఁద నుండుటచే నావికులు మహోత్సాహముతో నడుపుచుండిరి. జండాలు తటతట గొట్టుకొనఁ జొచ్చెను, ఆపడవలు నడుచుచుండఁగా జనులు సంతోషముచేఁ జప్పట్లు చఱచి కేళింతలు గొట్టిరి.

నది పడటివైపున వంపుదిగిరి యుండెను. వీరనగరపు నావ పడమటివైపున నుండుటచేనది కొంచెము ముందు వెళ్లుటకు వీలుగలిగెను

చంపెదము' అని వారతని ననుక్షణము బెదరించుచుండిరి.

అదిచూచి నవకుమారుఁడు మేఘగర్జనధ్వనితో 'దూరముగా నిలువుఁడు!' అని గట్టిగాఁ బలికెను. తోడనే యాయుధపాణులు పందిరి విడిచి దూరముగాఁ జనిరి. అప్పుడు కోపముతో భయంకరమై నీటిలోఁ గొట్టుకొని కొట్టుకొని యప్పుడే లేచుటచే నీరసమునఁ గొంత సన్నమైన కంఠధ్వనితో నవకుమారుఁడు నరేంద్రున కిట్లనియె.

"నరేంద్రా! నేను చిన్ననాఁటనుండియు నిన్ను బెంచి పెద్దవానిని జేసి నీ సంస్థానము నీకప్పగింపఁ దలఁచినయతని, మహోపకారుని, మిత్రుని, సంరక్షకుని నీవు నేఁడు చంపఁదలఁచితివి గదా."

విషాదముతోను సిగ్గుతోను నరేంద్రుఁ డిట్లనియె—"అయ్యా! నేను గొప్పనేరము చేసిన మహాపాతకుఁడను. నేను జీవింపఁదగను. నేనున్న చోటనే నన్ను జంపివేయుఁడు."

అందఱు నిశ్శబ్దముగా నుండిరి. అప్పుడు శిరీషుఁడు మాత్రము సాహసించి యిట్లనియె.

"అయ్యా! నే నొక్కమాట చెప్పెద. చిత్తగింపుఁడు. నరేంద్రుని నే నెఱిగినట్లు మఱెవ్వరు నెఱుఁగరు. అతను వేగిరపాటుగలవాఁడు. దూరాలోచన లేదు. ఏదేని యుత్సాహము వచ్చెనా యతనికిఁ బిచ్చి యెత్తును. కాని మీతలమీఁది వెండ్రుకకైనను హానిచేయవలయునను తలంపు వానికెన్నఁడును లేదు. నేటి సాయంకాలమున జరిగిన యీ దుష్క్రియకు వాని వేగిరపాటే కారణముగాని మీకు హాని చేయవలెనను సంకల్పముగాదు. ఈ విషయమై తమరు చక్కఁగా నాలోచించి యనుగ్రహింప వలయును."

అప్పుడందఱూరకుండిరి. అప్పుడు నవకుమారుఁ డీవిధముగాఁ గొన్ని మాటలాడెను—"నరేంద్రుఁడు వేగిరపడెనో హత్య చేయఁదలఁచెనో యతని యుద్దేశమేమో యీ విషయములన్నియు బంగాళాదేశ

పరిపాలకుఁడైన మానసింగురాజు కొన్ని దినములలో విచారింపఁ గలఁడు. అంతవఱకు నీవిని దగిన కట్టుదిట్టములలో నుంచవలసిన విధి నాకున్నది శిష్యుఁడ! రమ్ము. ముసలివాఁడు తడిగుడ్డలతోఁ జాల సేపుండఁగూడదు. అతనిని జాగ్రత్తగాఁ జూచుచుందుము. అతనికి నీవు సంరక్షణము జేయవలసి యుందువు. నరేంద్రుఁడు నేఁడు నన్ను జంపవలఁచినాఁడు నీవు నన్ను రక్షించితివి."

౮

ఒకమాసము జరిగెను. నరేంద్రుఁ డప్పటికిని జెఱలోనే యుండెను. కట్టుదిట్టములుగల యొక ప్రత్యేకగృహములో నతఁ డుంచఁబడెను. అతని స్థితికి, గౌరవమునకుఁ దగినట్లు సౌఖ్యము లన్నియు జరుగుచుండెను. అతని కుత్తరప్రత్యుత్తరములు వచ్చిపోవుటకు వీలులేదు. అతనితో నెవ్వరు వచ్చి మాటాడుటకు వీలులేదు. ఆయుధపాణులైన సిపాయీలా గృహమును గాచుచుండిరి. ఏలయన వీరనగర నివాసులు తిరుగుబాటుచేసి తమ యజమానుని బంధమునుండి విడిపింతు రేమో యని యనుమానము. కొంతప్రయత్నము జరిగెను. చెఱసాల వద్ద కొంత యల్లరి జరిగెను. వీధులలోఁ గొంత పోరాటము నడచెను. కొందఱు చచ్చిరి. కాని యది యంతయు వ్యర్థమయ్యెను. ఆ యువకుఁడు నిర్జనమైన యాగదిలో దిగులుపడి చిక్కి తెల్లబడి విచారగ్రస్తుఁడై యుండెను. అప్పుడప్పుడు కోటలోనున్న యుద్యానవనమువైపు గవాక్షములనుండి తాళశక్యములేక బాష్పాకులితములైన కన్నులతోఁ జూచుచుండెను. ఆసుందరోద్యానములలో తన కావించిన విహారములు జ్ఞప్తికిఁ దెచ్చుకొని యా సుఖదినములు గతించెనని విచారించుచుండెను. రాత్రులు ప్రొద్దుపోవునఱకు మేలుకొని యుండును. కళా

హిందువైనయొక పేరును గౌరవించుటకై తెలిసి యారిపోయి కారాగారము నంధకారమయము చేయుచుండెను.

మానసింగురాజు రాజమహల్పట్టణమునకు వచ్చినట్లును స్వల్పకాలములోఁ దన దర్శనము నిచ్చి ప్రజల నెల్ల గౌరవింపఁదలచుకొన్నట్లును వార్తలు తెల్పెను. అందువలనఁ దగినట్లు సన్మానించుటకై చిన్నపట్టణములో గొప్ప ప్రయత్నములు జరిగెను. వీధులను శుభ్రపరచి, నీళ్లు జల్లించి, తోరణములు కట్టించి, వీధులందక్కడక్కడ నరఁటి స్తంభములు పాతించి నగరము నెంతయు నలంకరించిరి. గ్రామవాసులు బంగాళా దేశ పరిపాలకుని సందర్శించుటకై వేనవేలు నగరమునకు వచ్చిరి. మానసింగురాజు మొగిలాయీలయొక్కయు, రాజపుత్రులయొక్కయు బలములతో శివిగల యోధులనెక్కి యా పట్టణము జేరగానే యారేగింపులు, మంగళవాద్యములు, నృత్యగానవినోదములు విశేషముగ జరిగెను. చిన్నపిల్లలు స్వాగతగీతములు పాడిరి. పౌరసుందరులు మేడల మీఁదనుండి ముత్తెసరాల లాజలు, పుష్పములు చల్లిరి. నూఱు యుద్ధములలో గెలుపుగొన్న మహాశూరుఁడును, అక్బరుచక్రవర్తియొద్ద నున్నకొలువుకాండ్రలో నతిసమర్థుఁడునైన మానసింగు విజయమంగళ ధ్వనులతోఁ బట్టణము జేరి యనాయిలు గుభీల్గుభీల్ మని మ్రోయఁ గృతజ్ఞులైన జనులు జయజయ ధ్వనులొసఁగ తననిమిత్తమై యలంకరింపఁబడిన రాజమందిరముఁ బ్రవేశించెను. అశ్వని, సింగపుఁగొదమల వలె నతనిచుట్టు నున్న వీరశిఖామణులను వనితలు కిటికీలలోనుండి తొంగితొంగి చూచి యానందించిరి.

ఉత్సవముల సందడిలోఁ గొన్నిదినములవఱకు రాజకార్యము లంతగా జరుగలేదు. రాజపుత్రోద్యోగస్థులు బజారులలోను వీధులలోను దిరిగిరి. బిరుసుగడ్డములు గల మొగలాయీలు బంగాళా దేశపు పట్టు దుస్తులు ధరించి, దూరదేశమున నున్న తమయిండ్లకుఁ బోయినప్పుడు

తీమ యీ బిడ్డలకు బహుమానము జేయవలెనని ఉక్కా లో నేసిన నన్నదుస్తులువలను గొనిరి.

చక్రవర్తిగారి యుత్తరువును మానసింగురాజు ప్రకటింప నిశ్చయించిన దినము వచ్చెను. అది మేఘచ్ఛన్నము గాక ప్రకాశవంతమైన శీతకాలపు దినము. ఆకాశము నీలవర్ణమై యుండెను. వాయువు నిర్మలమై యుండెను. సూర్యుడు ప్రభాభాసమానుడై వీధులలో బజారులలో వెలుగుచుండెను. ఆదినమున మానసింగురాజు భవనములో బంగారు గద్దెపై నాసీనుడయ్యెను. సార్వభౌముని కొలువు చేయుచున్న గొప్పయుద్యోగస్థులాతనిచుట్టు నిలిచియుండిరి. వారివెనుక నవకుమారుడును గోకులదాసుడును మిక్కిలి వినయముతో నిలువబడిరి.

అనేక యుద్ధములలో మానసింగు చేతిక్రింద పనిచేసి విజయములు గాంచిన వీరసైనికులు పరివేష్టించిరి. కుస్తీపట్లు సాములు మొదలగునవి జనులను సంతోషపరిచెను.

కొంతసేపైన తరువాత మానసింగురాజిట్లనియె "సిపాయీలను శిబిరమునకు బంపివేయుడు. కాలాతిక్రమణమైనది. మనమవసరమైన పనులు చూచుకోవలయును."

అనవుడు నవకుమారుడిట్లు బదులు చెప్పెను. "మీయాజ్ఞ శిరసావహించెదను. కాని రాకరాక మా పట్టణమునకు విజయంచేసి మమ్ము గౌరవించిన చక్రవర్తి యుద్యోగస్థులను, మా పేదబంగాళ దేశమున కనువయిన రీతిని కొంత వినోదపెట్ట దలచుచున్నాను. మా దేశమున మంచి కవులు, మంచి గాయకులు నున్నారు. దేవర వారి కిష్టమగునేని పాటకుడు శ్రీకరుడు కొన్నికృతులు, పద్యములు పాడగలడు."

"నవకుమార! నీకోరిక నేను నిరాకరింపజాలను. నీవు చక్రవర్తికి మిక్కిలి విధేయుడవు. విశ్వాసపాత్రుడవు. తోడరమల్ నీకు విధించిన

కృత్యము నీవు సంతృప్తికరముగా నెరవేర్చితివి. పశ్చిమదేశవాసులమైన మేము మీ మృదువైన భాషనుగురించి యేమియు నెఱుఁగము. అయినను మృదువైన మీగానమును, శ్రావ్యమైన మీ గానమును— మేము విని యానందింపఁగలము. ఆ కవిని రమ్మను. మేము సావధానులమై విందుము.”

అనవుడు నవకు బారుఁడు—“ అతఁడు కవియగు చెప్పుటకు వీలు లేదు. అతఁడు తన నివాసమైన వర్ధమానమునుండి యిక్కడికి వచ్చి యున్నాఁడు. బంకురావాసనములలో నతఁడు నివసించును. చండీదేవత యాతని హృదయమును నాకర్షించెను. అందుచేత నతఁడు చండీగీతములు చక్కఁగాఁ బాడఁగలఁడు.” అని బదులు చెప్పెను

అంతట నొకకవి వచ్చి చండీనిగూర్చియు, నేలమీఁద, సముద్రము మీఁద జరిగించు మానవులకు నామె చేసిన యుపకారములఁ గూర్చియు మంచి కీర్తనలు పాడెను. అతఁడు పాడిన పాట యొక వర్తకునిగూర్చించి. ఆ వర్తకుఁడు స్వదేశమైన బంగాళమును విడిచి, సుగంధద్రవ్యములును, మఱికొన్ని యితరవస్తువులను గొప్పయోడలలో వేసికొని సముద్రయానము చేయుట, నట్టనడిసముద్రములో నావ దగులుట, యతఁడు సింహళద్వీపమున బంధింపఁబడుట, ఇంటియొద్ద నతని చిన్నకుమారుఁడు క్రమక్రమముగాఁ బెరిగి పెద్దవాఁడై తండ్రిని గురించి తల్లివలన వినుట, విని జనకునిఁ జూచునాసక్తిచే నోడపయనము జేసి సింహళము జేరుట, చండీదేవి యనుగ్రహమునఁ దండ్రి కొడుకులు కలిసికొని సుఖప్రయాణముచేసి యిల్లు జేరుట మొదలగు వృత్తాంతమంతయు నాపాటలో నుండెను. పాటలోని సాహిత్యము సులభముగా నున్నందున మానసింగు గేయము రచించినవాని భక్తిప్రపత్తుల మెచ్చుకొని వానికి గొప్ప బహుమానము చేసెను. సార్వభౌముని యుద్యోగస్థులుఁ గూడ వానిపై ననుగ్రహము గలిగి

కొన్ని పారితోషికము లిచ్చిరి. ఈగొప్ప యుద్యోగస్థుల పేర్లిప్పు డెవ్వరు నెఱుఁగరు. కాని ముకుందరాముని కవిత్వమును, గేయములును నేఁటికి సైతము బంగాళీజాతివారు నిధినిక్షేపములవలె గూఢవాఙ్మయమును దాచుకొని పాడి యానందించుచుందురు.

గానము ముగిసిన పిదప నరేంద్రుని మానసింగు సన్నిధికిఁ దీసికొని వచ్చిరి. ప్రదేశ మంతయు నిశ్శబ్దముగ నుండెను. గొప్పకుటుంబములోఁ బుట్టి, చక్కనివాఁడై దుస్సాహసమునఁ జెడిపోయిన యీ మంద భాగ్యునిఁ జూచి మానసింగు జాలిపడి "నరేంద్రనాథరాయ," యను పూర్ణనామముతో నా బాలుని బిలిచి యిట్లనియె——

"మీ తాతగారు మిక్కిలి గౌరవము పొందిన చోటనే నిన్నింత దీనదశలోఁ జూడవలసి వచ్చినందుకుఁ జాల విచారముగా నున్నది. మహామహుఁడైన తోడరమల్ రాజు నీ వంశస్థుల వీరఖడ్గమును చిన్ననాఁడు నీ తొట్టిలోఁ బెట్టి నిన్ను గౌరవించెను. నీవు చాల తొందరపడి తప్పుదారి త్రొక్కి నీ సంరక్షకునకుఁ బ్రాణాపాయము తేఁ జూచితివి. విశేషించి శాంతి నెలకొల్పుటకై నవకుమారుఁడు నిలిపిన సైనికులపై నీ యనుచరులు తిరుగుబాటు జేసిరి. రక్తపాతము గూడ నయ్యెను. అయినను నేను నిన్ను దయాపూర్వకముగ విచారించెదను. నీ పితామహుని సత్కార్యములును, రాజభక్తియు నీపక్షమున వాదించుచున్నవి. తనప్రాణములు నీవు తీయఁ సంకల్పించితివని నీ సంరక్షకుఁడు నవకుమారుఁడు నీమీఁద దోషారోపణము జేయలేదు. ఆయన ప్రాణముల రక్షించిన యీ మంచిబాలకుఁడు శిరీషుఁడు నీ సంరక్షకుని జంపవలెనను సంకల్పము నీ కెన్నఁడు లేదని ప్రమాణముచేసి మాతో నొక్కి వక్కాణించెను. వారి వాక్యములు నేను సమ్మెదను. నీవు నవకుమారుని పడవమీఁదికి నీ పడవను నడుపుట, యానసమయమునందుఁ గలిగిన యుత్సాహముచేతనే గాని దురుద్దేశముచేత వా పిచ్చిపని నీవు

చేయలేదని నేను నమ్ముచున్నాను ఇంత పనికిమాలినపని పదేండ్ల బాలుడైనను జేయడు. నరేంద్రనాధరాయ! నీవు నేరము చేయలేదని నేను నమ్మి నిన్ను విడిచిపెట్టుచున్నాను."

విషాదముచేత రక్తహీనుడై పాలిపోయిన యా బాలుడు తన శత్రువుల పన్నుగడలచేత దనకు మహోపద్రవము తప్పక వాటిల్లునని నమ్మి నిరాశజెంది యున్నందున బంగాళాదేశ పరిపాలకుని కృపారసపరిపూరితమైన తీర్పు వాని నాశ్చర్యమగ్నుని జేసెను. అతను మాట్లాడదలచి పెదవులు కదపెను. కాని యాత్రపాటుచే మాట రాలేదు. కన్నులనుండి రెండు వేడిబాష్పబిందువులు చెక్కులపైబడి యాతని కృతజ్ఞతను వెల్లడించెను.

అప్పుడు మానసింగు వానితో నిట్లనియె—"నీ సంస్థానవ్యవహారములు చిక్కులలో బడియున్నవి. వానిని గూర్చి మంచి విచారము చేయవలెను. అక్కడక్కడ తిరుగుబాట్లు జరిగినవి. గత సంవత్సరము మాకియ్యవలసిన పేష్కషు చెల్లలేదు. నీకు యుక్తవయస్సు రాలేదు. నవకుమారుడు తన సంస్థానమునకు వెళ్లవలసియున్నది కాబట్టి ముసాఫి రాజా తోడరమల్ చేసిన యేర్పాటులలో గొన్నిమార్పులు జరుగవలెనని చక్రవర్తిగారి యభిప్రాయము. నవకుమారుడు తన సంస్థానమును దాయస్వత్వముగా నేడు మొదలుకొని పాలించుకొనును. నీ సంస్థాన పరిపాలనమునకు నేను నేడే యొక యుమలుదారు నేర్పరచినాను. అతడు నీకు యుక్తవయస్సు వచ్చువఱకును, బకాయిపడిన పేష్కషు చెల్లించువఱకు నతడే నీ సంస్థాన వ్యవహారములు చక్కబెట్టును."

ఇదియు నరేంద్రునకు ఇష్టమైన యవస్థయే. ఏలయన తనసంస్థానము కఠినుడైన నవకుమారుని హస్తమునుండి విముక్తమగును. తాను యుక్తవయస్సు వచ్చి, తన పితామహుని గద్దె తా నెక్కువఱకు తన సంస్థా

నము సాహసాద్భుతముగా నియుక్తుఁడగు నయాఁబహాదుని చేతిలోనుండి చక్కఁగ వ్యవహరించినాఁడవు. ఇంతేకాక దాని వలన జీవనమునకుఁ గావలసిన కృత్యము లన్నిటికి సిద్ధము గాదన్నావు.

నరేంద్రుఁడు ఉక్కిరిబిక్కిరై చూడఁగా మానసింగు మరల నిట్లనియె. “నీ వుత్సాహప్రేరితుఁడవై ప్రవర్తించుచున్నాఁడవు. నీవు మీనగరములో నీనగరమున నుండఁగూడదు. నీ చెలికాండ్రు నీతల పాడుతలంపులతో నింపినారు. నీవు నాచెంతఁ గలిసియుంటివా నేను పేర్కొనఁజేసిన యమలు దారునకు శాఖలు కలుగఁజేయుదును. నీకు నేనొక స్థలము నిర్దేశింపఁ జాలను. కాని నీవు మాతో వచ్చుట కిచ్చగించితివేని, మాకడ మీ తాత నెలకొలిపిన రాజపుత్రయోధాగ్రేసరు లనేకు లున్నారు. వారు నిన్ను శస్త్రవిద్యలయందు నేర్పరిగాఁ జేయుదురు. పెద్దవాఁడవైన తరువాత నీవు శూరుఁడవై స్వాతంత్ర్యముతో సంస్థానము బరిపాలింపఁగలవు. సమర్థులై భక్తివిశ్వాసములు గల మీవంటి జమీందారులకూడ నీ గదా చక్రవర్తి మహాసామ్రాజ్య మాధారపడి యుండును.”

నరేంద్రుఁడు మొగమునకను దీనుఁడై నిరాశాహీనుఁడై యుండెను. ఆ పలుకులు చెవిని బడినప్పుడు వేగముగ కన్నులనుండి కృతజ్ఞతాసూచక బాష్పబిందువులు రాల నిట్లనియె—

“మహారాజా! మీదయలో నేను మునిఁగిపోయి పరవశుఁడ నైనాను. నేను వేగిరపడి దుష్కార్యము చేసినమాట నిజమే. అందుచే దండ్యుఁడనైతిని. కాని, మీరు నన్ను క్షమించి బహుమాన మొసఁగిరి. దయామయా! నేఁటిమీద మీ యనుగ్రహమునకుఁ దగిన వాఁడ ననిపించుకొనుటకుఁ బ్రయత్నించెదను. మహాచక్రవర్తిగారు నాచేత నెక్కడ కొలువుచేయించుకొన్నను, నేను వారి భక్తివిశ్వాసములకుఁ బాత్రుఁడనని వారు తెలిసికొనునట్లు మెలఁగెదను.”

ఆపలుకులు వినఁగానే మానసింగుని నేత్రములు సంతోషముతో

మెచ్చెను. అక్బరుచక్రవర్తియొక్క మహాసామ్రాజ్యమునకుఁ బ్రాత సంస్థానాధిపతుల భక్తివిశ్వాసములు సముపార్జించుటకంటె నధికసంతోషకరమైన కార్యము మానసింగునకు మరొకటి లేదు.

ఆరాత్రి వీరనగరము భేరీభాంకారములతోను, శంఖధ్వనులతోను మ్రోగి ప్రతిధ్వను లిచ్చెను. నగరమంతయు దీపములతో నలంకరింపఁ బడెను. రాజభక్తి హిందువుల మతధర్మము. అది వారి కుగ్గుపాలతోఁ బెట్టిన విద్య. వీరనగర యువపాలకుని మీఁద మానసింగు చూపిన దయ పురజనుల కందఱకు మహానందము కలిగించెను ఇండ్లు, వీధులు దీపమాలికలతో ధగధగ మెఱయుచుండెను. నిఱుపేదరాలు గూడ మంటిప్రమిదలలోఁ గొంచెము చమురుపోసి తన గుమ్మములమీఁదఁ గొన్నిరేని దీపములు వెలిగించి తన సంతోషమును వెల్లడించెను. గాయకులు మేడలమీఁదఁ జేరి యుచ్చైస్స్వరములతోఁ బాటలు పాడిరి. స్త్రీలు, పురుషులు గుంపులు గుంపులుగా బజారులలోను, వీధులలోను, వీధి మూలలలోను, చేరి యాగ్రానగరమందున్న పాదుషాను, బంగాళాపరిపాలకుఁడైన మానసింగును, బంధవిముక్తుండైన వీరనగర రాజకుమారుని మెచ్చుచుఁ బ్రసంగింపఁ జొచ్చిరి. ఆచిన్ని పట్టణమున సందడి యడఁగునప్పటి కర్ధరాత్ర మయ్యెను

ప్రాతఃకాలమున హేమలతి లేచి, యంతఃపురోద్యానమునఁ బూవులు గోయ వెళ్లి యాకసుచీకటిలో నరేంద్రుని నిదుపైన విగ్రహమును, దీనమయిన ముఖమును జూచెను. ఒక్కనిమిషమున నామె సంభ్రమమునకు లోనయ్యెను. కాని, మానసింగుని యుత్తరవులు నామె కడచిన రాత్రియే విని యుంటచే, తనయొద్ద సెలవు పుచ్చుకొనుట కాతఁడు వచ్చి యుండునని యూహించెను. అది లజ్జ నభినయించుటకు సమయము కాదుగనుక యామె ప్రశాంతమైన నిశ్చలభావముతో నిలువఁ బడెను. ఆమె తన బాల్యమిత్రుని సన్నిధికి మెల్లగాఁ బోయి మీఁదఁ

జేయుచుండెను. క్షణకాలము మాటలాడఁజాలక యిద్దఱూరకుండిరి. ఒకరి యభిప్రాయ మొకరు గ్రహించిరి.

అప్పుడామె వానితో నిట్లనియె—"ఏమోయి నరేంద్ర! నీవు మేటి జోదువగుటకు వీరసాగరము విడిచి వెళ్ళితివని వింటిని. సంతసము! మనమింకఁ జాలకాలమువఱకుఁ గలసికొనము గాఁబోలు! మనము చిరకాల మిత్రములము గదా? యావజ్జీవము మనమైత్రి యిట్లే యుండుగాక!"

"హేమలతా! ఇట్టి ప్రియవాక్యములు బలికినందుకు దేవి నిన్ననుగ్రహించుఁగాక! ఔను, మనమెప్పుడును మిత్రములమే. నాకంఠములోఁ బ్రాణమున్నంతకాలము నిన్ను నేను మఱచిపోక యెప్పుడు స్మరించుచుందును."

"నరేంద్ర! అది నేనెఱుఁగుదును. నీవు నామీఁద మిక్కిలి దయగలవాఁడవని, ప్రేమగలవాఁడవని యెఱుఁగుదును. నీహృదయ ముదారమైనదనియు నెఱుఁగుదును. లోకమంతయు నిన్ను నిందించినప్పుడుఁ గూడ దయాపూరితమైన నీహృదయమున దురాలోచన ముండదని నేననుకొంటిని. కాని, యిప్పుడప్పుడు నీకంత వేగిరపాటు, నుద్రేకము, నెందుకుఁ గలుగుచుండును?"

"హేమలత! నాకు వేగిరపాటు గలదని స్పృహనైన మాటనుచున్నావు. నేను పొగరుబోతుతనము గలిగి వర్తించితిని. వేగిరపాటు గాదు. నీవు దయచేత నిట్లనుచున్నావు. నేను గర్వముచే నీతండ్రి ప్రాణముల కపాయము దెచ్చితిని. భగవంతుఁ డనుగ్రహించి నన్ను రక్షించినాఁడు. ఆసమయమున నేను నీకు మీయమ్మకు నెంతో యడలు గలిగించితిని. అందుకు క్షమింపుము."

"మాయమ్మ యిదివఱకే నిన్ను క్షమించినది. అంతేగాదు నీపక్షమున మాతండ్రితో వాదించినది గూడ. నీవల్ల నేరములేదని నేనెఱుఁ

గుణమును గనుక నేను నిన్ను క్షమించవలసిన దేమియులేదు. నీయౌదార్యమునకు బాలుపడుచున్నాను. నీవట్లు శాంతము, నోపిక గలిగి యుందువు. వీరసింగరాజ కుటుంబముకంటె గొప్పది బంగాళమున మఱియొకటి లేదు. పుత్రా! పూర్వము మీతాతవలెనే నీవును చిరకాలము జీవించి యీసంస్థానమును పేరు ప్రతిష్ఠలు గలుగునట్లు పాలింపుము."

"హేమలత! నీవు క్షమించుటచే నాహృదయము చల్లబడినది. నీచల్లని మాటలు నాయభివృద్ధికి సాయపడును. ఇదివఱకు నేను మిక్కిలి కష్ట మనుభవించితిని. ఇకముందు ననుభవింపవచ్చును కాని యికముందు నాకుఁ గలుగు కష్టములను [illegible] పౌరుషములతో నెదుర్కొని ప్రతిఘటించెదను. ఈసందర్భమున నేనొక గొప్పపాఠము నేర్చుకొంటిని. అది జీవితకాలములో నెన్నడు మఱువను."

"అయితే కొద్ది దినములలో నీసంస్థానము నీ కప్పగింపరా! మాతండ్రి తన కృత్యమును విశ్వాసముతో నిర్వర్తించెను. మాయమ్మ నన్ను పెంచినట్లె నిన్నును ప్రేమతోఁ బెంచినది."

"హేమలతా! మీయమ్మ భూదేవత. మాతల్లి బ్రతికి యుండినను నన్నంత గారాముతోఁ బెంచదు. మీనాయనగారిని గురించి గూడ నానోటనుండి యొక చెడ్డమాటయైన రాదు. నిజముగా నేనాయన యెడల ద్రోహము చేసితిని. అయినను నన్నాయన క్షమించెను. మన మెడబాయవలసిన యీ సమయమున నీవును నన్ను క్షమించితివని చెప్పవచ్చును. నీవు నాప్రాణమునకు ప్రాణమవు. నా సౌఖ్యమునకు నాకోరికలకు నాప్రేమకు నిధానమవు!"

ఆపలుకులు వినగానె హేమలత మొగము త్రిప్పుకొని యూరకుండెను. ఆమాటల యర్థము సరిగా నామె గ్రహింపలేకపోయినను నామె బాలహృదయ మామాటలు వినఁగానె కొట్టుకొనెను.

“ హేమలతా ! నీనిమిత్తము నేనిదివఱ కెన్నఁడు మాటలాడలేదు. కాని, నేను మనసిచ్చి మాటాడవలసిన సమయము వచ్చినది. ఇదే మొదటిసారియు నిదే కడపటిసారియుఁ గావచ్చును అప్పుడప్పుడు మనము సత్యము నొప్పుకొనవలసిన సమయము లుండును. ఇది యట్టి సమయము. మనము విడిపోకమునుపె సత్యము నొప్పుకొందము. ప్రియమైన సీతల్లియు, నన్ను క్షమించిన మీ తండ్రియు నిన్ను నాకిచ్చి పెండ్లిచేయుదురని నే నాసపడుచుంటిని. చిన్నతనమున మన మెట్లు కలసిమెలసి సుఖించితిమో వయస్సు వచ్చిన తరువాత గూడ మన మట్లు సుఖింపవలెనని నాకోరిక. నీవు సిగ్గుచే మొగ మటు త్రిప్పుకొనకుము. మనకుఁ గొన్ని నిమిషముల కాలము మాత్రమె యున్నది. ఈలోగానె మనము మాటాడుకొనవలెను. ఆనక్షత్రములఁ జూచుచు, మన మీ యుద్యానవనమున ననేక రాత్రులు కలసి మెలసి గడపితిమి. అవి మనమీఁద దమ చిఱువెలుఁగు లనెడు మందహాసముల నెల్లప్పుడు వెదఁజల్లునని యూహించుచుంటిమి ఈయుపవనమునఁ దిరుగునప్పుడును, నదియొడ్డున షికారు చేయునప్పుడును, నే నొంటిగాఁ గూర్చుండి యాలోచించునప్పుడును, నీవు నాపితృపితామహుల సంస్థానమునకును, నాహృదయమునకును రాణివై యుందువని యువ్విళ్లూరుచుంటిని. ”

అనవుడు హేమలత మొగ మెఱ్ఱవడెను. కన్నులనుండి రెండు బాష్పబిందువులు జాఱెను. గడుసుదనముచే నామె యామార్పును గప్పిపుచ్చెను. అదివఱ కామె యెన్నఁ డనుభవింపని యొకానొక విపరీతభావ మామె మనంబునఁ గలఁతపెట్టి యుండవచ్చును. కాని యామె దానిం దాఁచఁగల్గెను.

“ హేమలత ! నేను విస్తరించి చెప్పఁగూడనట్టియు, నీవు వినఁగూడనట్టియు విషయమును గురించి నేనింక ప్రసంగింపను. నామనోరథము

లన్నియు భగ్నములైనవి. నే నికమీఁద దేశద్రిమ్మరి నగుదును. నే నీదినమునందే వీరనగరము విడిచి రాజమహాలు వెళ్లుదును. మాన సింగురాజునకు నామీఁద మిక్కిలి యభిమానము గలదు. మాతాత నాఁటినుండి యుద్యోగస్థు లనేకు లాయనవద్ద నున్నారు. వారు నాకు క్షాత్రధర్మము యుద్ధకర్మము నేర్పుదురు. ఆరాజు శిబిరము ననుసరించి నేనొక యూరినుండి మఱియొక యూరికి నొక మండలమునుండి మఱియొక మండలమునకుఁ బోవుచుందును. కాని, నాహృదయము మాత్రము వీరనగరమునందే జన్మమధ్యమునందు నే నెన్నఁడు మరువఁజాలని యొకానొక వ్యక్తిమీఁద నిలిచియుండును. నేను దూరమున నున్నప్పుడు హేమలతా! న న్నెన్నఁడైనఁ దలఁచుకొందువా!"

అనవుడు హేమలత నేత్రములనుండి స్రవించు బాష్పముల నాపుకొనలేక "నరేంద్ర! నే నెన్నఁడైన నిన్ను మఱువఁగలనా?" యని మెల్లఁగఁ బలికెను.

"హేమలతా! కంటఁ దడి పెట్టకుము. మనము విడిపోవలసిన యీ సమయమునందు నీకు నేను ఖేదము గలిగింపఁగూడదు. మనము విడిపోవలెను. సూర్యోదయము కాఁబోవుచున్నది. నేను నిన్ను విడువక ముందు న న్నెప్పటికి నీవు జ్ఞాపక ముంచుకొనునట్లు నే నొక యభిజ్ఞానము నీకిచ్చెదను. చిన్నప్పుడు మన మీమల్లెతీఁగ నాటితిమి. అది పెరిగి పూలు పూయుచున్నది. దీనితో నీకొక యభిజ్ఞానము గల్పించి యిచ్చెదను."

అని చిన్న మల్లెతీఁగ నొకదానిని దెచ్చి కడియముగాఁ జేసి హేమలత చేయి పట్టుకొని యాకడియము నామెకుం దొడిగి యిట్లనియె.—

"ఈపువ్వు లొకటి రెండు దినములలో వాడిపోవచ్చును. కాని యీతీఁగ చాలకాలముండును. నీకు నామీఁద దయయున్నంతకాల మీతీఁగ కడియము నీచెంత నుంచుకొనుము. నీకు నామీఁద దయ

దప్పినప్పుడు—నన్ను నీవు తలంచుకొనినప్పుడు—దానిని దీసి యూఁపు కాఱవేయుము."

శీతకాల సూర్యోదయము నభోమండల మంతను జపాకుసుమకాంతులలో నింపివైచెను. ఆ యుదయకాలప్రభాకరమండలము స్వస్థానము విడిచి యేకాకియై దేశదేశముల భ్రమ్మరఁ దలచి, చిన్నినావలో గంగానదిని దాఁటుచున్న యొక యువకునిం జూచెను. వెండియు నది వీక నగరోద్యానపంచలి దేవాలయపు మెట్లమీఁదఁ గూర్చుండి యువతీజనసమాజమైన మక్కువతో ప్రథమబాష్పబిందువులు విడుచుచున్న యొక బాలికను గూడ వీక్షించెను.

౬

నరేంద్రుఁడు స్వగృహమువిడచి యిప్పటికి తొమ్మిది సంవత్సరములైనది. ఈ తొమ్మిదేండ్లు పరియాయముగ జయాపజయముల నడుమను యుద్ధరంగమున వెళ్లిపోయెను. నరేంద్రుడిప్పటి కిరువదియైదు సంవత్సరములు ప్రాయముగలిగి చక్రవర్తిసేనలో నొక యుద్యోగస్థుడై యుండెను. అతని సంస్థానము మాత్రము సార్వభౌముఁడంపిన యధికారుని పరిపాలనములోనే యుండెను. వీరనగరమునుండిగాని, దేవీపురము నుండిగాని వార్తలేమియు నతనికిఁ దెలియులేదు. త్వరత్వరగాఁ జేయు ప్రయాణముల సందడిని స్వగృహముమాట తలఁచుకొనుటకే యతని కవకాశము లేకపోయెను. యౌవనశాలి భావములను, మనోరథములను గాలమడఁచి మందముగఁ జేయునుగదా! కాలగతి చేత దుస్సహమైన వియోగముయొక్క వ్యథలు తగ్గిపోవును. ఏండ్లుగడచినకొలఁది మొదటఁగలిగిన యాశాభంగములు సులభముగా సహ్యములగును. అయినను చిన్ననాఁటి వేడుకలు, మందిరోద్యానవిహారములు, దాని

యుండెడి సరస్సు, తత్తీరమునందలి దేవాలయము మున్నగువానిం గూర్చి యతఁ డప్పుడప్పుడు తలంచుకొనుచుండెను. ఆ సాన్ప్యుల నడుమ నాస్కంధావారజీవితసంధ్యమున నరేంద్రుఁ డెడనెడ నిర్దుష్టరామణీయకము గలిగి, తన ప్రాణసఖునకుఁ గాఢానురక్తమైన యొక వ్యక్తిం దలంచుకొని వేఁడినిట్టూర్పులు పుచ్చుచుండును. కాని, వెనుకటి తలంపులన్నియు నిప్పుడడుగంటెను. ఏమన నరేంద్రుఁ డిప్పుడు రోగపీడితుఁడై స్మారకమునులేక మంచమెక్కియుండెను. అతఁడు విషమజ్వరపీడితుఁడై సంధివశమున నొడలెఱుఁగక రేయింబవల్లు పేలుచుండును. క్రొత్తదేశములోఁ గ్రొత్తపడఁతు లతని కుపచారములు చేయఁజొచ్చిరి. వైద్యులు వాని యాసన్నస్థఁజూచి తలలూచి పెదవులు విఱిచిరి. దయాపూర్వకమైన యుపచారమును, విశ్రాంతియు, వానిసహజశరీరపాటవమును వానిని మృత్యుముఖమునుండి తప్పించెను.

ఒకనాఁడర్ధరాత్రమున నతనికి మెలకువవచ్చెను. వెండిగొలుసులకు వ్రేలఁగట్టిన వెండిదీపపు స్తంభములలోని దివ్వెలు విశాలమై సుందరమయిన యా భవనమున నలుదసల తేజఃపుంజముల వెదజల్లెను. గోడలెట్టురాతివి. సుందరమైన నగిషీలు చెక్కిన తెల్లస్ఫటిక శిలలు, నల్లస్ఫటికశిలలు గోడలో నెడనెడ నమర్పఁబడెను. శిలాస్తంభములు బాసలుదీరి స్నిగ్ధములై, గంభీరములై యుండెను. వాని మీఁద శిలములు పగడములు మొదలగు మణులతో, తీగలు, పూవులు, కాయలు చెక్కఁబడియుండెను. సరంబీనుండి క్రిందికి పట్టుతెరలు వ్రేలుచుండెను. వెలగలతివాచి నేలఁ బఱచఁబడెను. జౌఖానా యొకటి మధ్యభాగమునందుండి తెల్లస్ఫటికశిలతో నిర్మింపఁబడి విశాలమైన పళ్లెరమందు తళతళమెఱయు సన్ననీటి బిందువులను జల్లుచుండెను. ప్రేక్షకుల చూపులను వంచించి క్రింద గలగల పాఱుచున్న నీటిలోఁ బలురంగుల చేపలున్నవని వారు భ్రమపడునట్లు పళ్లెరములో నానావర్ణము

లుగల మణులొచ్చుట కాపటము చేయుచుండెను. మంత్రివనంతయు నిశ్శబ్దముగానుండెను. ఒక్కొక్కప్పు డొక పక్షి మాత్రము కూతలు వింతలు చేయుచుండెను. పరిచారకుఁడు చిరుతపులి రూపమును పోలుఁ జూచి భయభ్రాంతుఁడయ్యెను. అది స్వప్నమో? యని యతఁడు మొదట భావించెను. ఇదమిత్థమని నిర్ణయించుట కతని కోపిక లేక పోవుటచే శిరస్సు తలగడమీఁదఁ జేర్చి మరల నిద్రించెను.

మరల నతఁడు మేల్కొనునప్పటికి సుగంధదీపములు వెలవెలఁ బారుచుండెను. పట్టుతెరలలోనుండి సూర్యకిరణములు తొంగిచూచు చుండెను. గది రాత్రిచూచిన గదియే. వైభవ మంతయు వైభవమే. కాని గది యిప్పుడు జనసమ్మర్దము గలిగియుండెను. ఒక వృద్ధపరిచారిక యింకను నిద్రపోవుచుండెను. వేషమునుబట్టి యామె రాజపుత్రస్త్రీయని యూహింపఁదగియుండెను. ఒక పరిచారకుఁడు కూడ నక్కడనుండెను. జన్నిదమునుబట్టి యాతఁడు బ్రాహ్మణకుమారుఁడని తోఁచును. రోగపీడితుఁడైన రాజకుమారునకుఁ దగిన పథ్యపానము లమర్చుట కతఁడక్కడ నుండియుండును. అతని మంచము ప్రక్కను నిశ్శబ్దముగా నతనిని గనిపెట్టుచు లేఁబ్రాయమునందున్న యొక యువతి నల్లనై చూపఱ మర్మభేదకములైన కన్నులు గలిగి నిలుచుండెను. ఆమె మొగ మతి సుందరమైనదే గాని యెడతెగని పాటుపడి యెండవానల కగ్గమగుటచే వివర్ణమై యుండెను. తుమ్మెద రెక్కలవంటి యామె తలవెంట్రుకలు నల్లమొఖమలు టోపీ క్రిందనుండి యుంగరములవలెఁ జుట్టుకొని యామె ముఖారవిందమునకు వింతయందము దెచ్చుచుండెను. బంగారు చెమ్కీపనిగల నల్లమొఖమలు రవికె యామె శరీరమును గప్పెను. చిరకాలము ధరించుటచే నది ప్రాతదై మాసినట్లుండెను. ఆమె బాహువులు దీర్ఘములై వస్త్రాచ్ఛాదన మేమియు లేక నగ్నమై స్నిగ్ధములై సౌందర్యనిధులై యుండెను, పోతపోసిన యుక్కుతునుకలలాగున

నుండెను. బంగారు పూత మాసిపోయిన యొక వొడ్డాణమామె నడుము నాశ్రయించెను. దానిలో నొక కైజారమర్చఁబడి యుండెను. ఘను పొకసారి యాకుపచ్చగానుండి యిప్పుడు రంగుమాసిన యుత్తరీయము నామె పైట వైచికొనెను. ఆమె యొక యంగరకా ధరించెను. దాని యడుగున తురకలు సామాన్యముగా ధరించు వదులుషరాయి చీల మండకు బిగువుగా నంటకట్టబడి యుండెను. ఆమె జోడు దొడుగక వట్టిపాదములతో నుండెను. ఆమె పొడగరి. మిక్కిలి సుకుమారి. మర్మభేదకములైన యాసల్లనికన్నులు ప్రేక్షకునకు మోహము కలిగింపకపోవు. కాని, నరేంద్రుఁడా సౌందర్యమును జూచి యానందించుటకు వీలులేని మూర్ఛలస్థితిలో నుండెను. "నాకు దాహముగా నున్నది. త్రాగుట కేదైనఁ నిమ్ము" అనుమాట మాత్రమే యతఁడు పలుకఁగలిగెను. అది వినిపించుకొనక యా జవరా లంతర్హితురాలయ్యెను.

"నాకు దాహము. ఏదేని త్రాగుట కిమ్ము" అని మరల నతడు పలికెను. అక్కడనున్న బ్రాహ్మణబాలకుఁడు వానిదగ్గరకుఁ బోయి మందు కలిపిన రసాయన మేదో యిచ్చెను. అది త్రాగి నరేంద్రుఁడు వెంటనే నిద్రించెను.

ఆవిధముగ కొన్ని పగళ్లురాత్రులు కడచిపోయెను. అయినను నరేంద్రుఁడు మంచముమీఁదనె యుండెను. పరిచారకు లతనితో నెన్నడు మాటలాడరు. మాటలాడఁదలఁచుకొన్నను నతనికి మెలకువయే లేదు. అప్పుడప్పు డతఁడు కలలోనో, నిజముగానో తన ప్రక్కమీఁదికి వంగి తన సుఖలక్షణములు కనిపెట్టుచున్న పొడుగుపాటి యువతి నొకతెను జూచుచుండెను. ఉదయమున నతనికి మెలకువ వచ్చినప్పుడు తివాసిమీఁదనుండి పోవుచున్న యడుగుల చప్పు డతనికి వినఁబడుచుండును. ఒక మానవ విగ్రహముయొక్క నీడగూడ తన ప్రక్కమీఁదనుండి యావలకుఁ బ్రసరించినట్లతనికిఁ గనఁబడుచుండును.

ప్రాణాపాయస్థితి తప్పెను. నరేంద్రుడు క్రమక్రమముగా నారోగ్యము గాంచెను. పూర్వవృత్తాంతము మెల్లమెల్లగా నతనికి జ్ఞప్తికి వచ్చెను. నరేంద్రుడు మానసింగు చేతిక్రింద ననేకయుద్ధములలోఁ బని చేసెను. ఆ మహారాజుని ప్రయత్నములు తరుచుగా జయమునె పొందుచుండెను. వారు పట్టణములు పట్టుకొనిరి. దోచుకొనిరి. అడవులు జయించి స్వాధీనము జేసికొనిరి. ఆఫ్ఘనుల నణగద్రొక్కిరి. పోర్చుగీసుల పొగరు మాన్పిరి. ఆ మహారాజుయొక్క పరిపాలనము క్రింద బంగాళాదేశమున శాంతి నెలకొనెను.

కాని 1596 సంవత్సరమున మానసింగుమహారాజు బంగాళము విడిచి వెళ్లవలసి వచ్చెను. అంతట మొగలాయీల యదృష్టము తొలఁగెను. అతని కుమారుఁడు జగత్సింగు శూరుఁడు యుద్ధప్రియుఁడు నైనను కార్యాలోచనను సేయు మంత్రులకును నుంకటకంటె ద్రాగుబోతుల నడుమ నుండుట యతని కెక్కువయిష్టము. దృఢసంకల్పులైన యాఫ్ఘనులు మెండియు నొకసారి లేచి విజృంభించి ఒరిస్సాను జయించి మరల స్వాధీనము జేసికొనిరి. రాజపుత్రమొగలాయిసేన లాఫ్ఘనుదళములను భద్రకను గ్రామమునొద్ద క్రీ. శ. 1600 సంవత్సరమున దాఁకెను. అది మొగలాయిలకు దుర్దినము. ఉస్మానుఖాకుఁ డగ్నివలె విజృంభించి మొగలాయి జోదుల నణుకఁజొచ్చి వారిం దెగనఱికి పలాయితులం జేసెను. ఈ పలాయనములోనే నరేంద్రునకు గుండుదెబ్బ తగిలెను. వెంటనే యతఁడు తన సేనాపతియైన గజపతిసింగుప్రక్క నిశ్చేష్టుఁడై పడెను.

భద్రకుగ్రామమునుండి రాజమహాలు నగరమునకు సార్వభౌముని సేనలు సిగ్గులుచేటుగాఁ బరుగులెత్తిననాటికథ యతఁడు జ్ఞాపకముంచుకొనెను. గజపతిసింగుయొక్క దయచే నతఁడు గాయపడిన తక్కిన జోదులతోఁ బాటుగా వెనురు బొంగునవారిలో నావలకుఁ గొంపో

బడెను. శ్రావితికి యింకొక యవనాశకు చేరవోయెను. తన సాయ మునకు రాజధానినుండి కొన్ని బలములు వచ్చుచుండునని జగత్సింహు చక్రవర్తికి సందేశ మంపించి, మహారాజు బాలును గొనిపోవుటకు గజపతిసింగును నియమించెను. నరేంద్రుఁడు యుద్ధమునకుఁ బనికిరాక పోవుటచేఁ సేనానాయకుఁ డతని విడిచి పోఁదలఁచెను. గంగానదిమీఁద నోడపయనము తగిన విశ్రాంతి నొసఁగి యతని కారోగ్యము గలిగించు నని వారనుకొనిరి గాని యది విపరీతముగాఁ బరిణమించెను. అతని గాయము మానలేదు. పైపెచ్చు చలిగాలి మిక్కుటముగా నుండుటచేఁ దీవ్రమైన జ్వరము వచ్చెను నరేంద్రుని కంతవఱకె జ్ఞాపకమున్నది. నాఁడు మొదలుకొని యతఁడు శవప్రాయముగ మొఱఁగక పడి యుండి యాక్రొత్తదేశమున నాక్రొత్తనగరిలో నున్నట్లు రోగము మళ్లిన తరువాతఁ జాల దినములకుఁ దెలిసికొనెను.

రాజపుత్రస్త్రీచారిక నరేంద్రుని రోగము కొంచెము మళ్ళినతోడనే వచ్చుట మానెను. నరేంద్రుని సంగతిమాట బ్రాహ్మణ బాలకునికిఁ దెలియదు. అప్పుడు నరేంద్రునకు మనోవ్యథయు నాలోచనయు హెచ్చయ్యెను. తానక్కడి కెట్లు వచ్చెనో తెలియదు. గుమ్మములు, కిటికీలు మూయఁబడి యుండుటచే నది చెఱసాలయని యతఁడు భావించి, తప్పించుకొనిపోవు మార్గ మేదియని యతఁ డాలోచింపఁ దొడఁగెను.

ఈవిధమైన యాలోచన మితఁడు చేసికొనుచుండఁగా నొకనాఁటి రాత్రి యతని మంచముదగ్గఱ నతని కడుగుల చప్పుడు వినఁబడెను. అదియేమని ప్రక్కకు దిరిగి యతఁడు చూచునప్పటికి మున్ను పలుమాఱు తనకంటఁబడిన యా పొడుగుపాటి విగ్రహమె మరలఁ గనఁబడెను. తీవ్రములై మర్మభేదములైన యామె నేత్రములతని కక్కజము గొలిపెను. హిందూదేశయువతుల దేహములయందుఁ గనఁబడు కాంతికంటె నామె శరీరకాంతి యధిక ప్రభావంతమై యుండెను. ఆమె

చిన్నదానిం బిల్లనెత్త మిక్కిలి చమత్కారముగ నుండెను. చప్పుడులేని యామె మనుగులజాడలు బట్టి, యొకవైపు నిశ్శబ్దముగా నెమ్మదిగాను నడచి జంతువు చరిత్ర యామెనికి జ్ఞప్తికి వచ్చుచుండెను.

ఎట్టకేలకు నరేంద్రుఁడామె నిట్లు పలుకరించెను. "కల్యాణి! నేను నిన్ను స్వప్నములలో జూచితిని. కాదేని నేను స్మారక మెఱుఁగక పడి యున్నప్పుడు నీవు నా ప్రక్కను నిలిచి నా స్థితిగతులు కనిపెట్టియుండుదువు. నా యందు దయయుంచి నే నెక్కడ నున్నానో చెప్పి నాయమగా వలసిన నాకు సాయముజేయుము."

ఆ బాలిక మాటాడక, యేమియుఁ బలుకఁగూడదని తెలియఁ జేయుటకు గాఁబోలు వ్రేలెత్తి తననోటిమీఁదఁ బెట్టుకొనెను. కాని, నరేంద్రుఁ డూరకుండలేదు.

"అపూర్వసుందరీ! మాటలాడుము. ఈ దివ్యభవనము నీదా? గాయపడిన జీవునకు నీవు నిలువనీడ నిచ్చితివా? నా జబ్బులో నన్ను గనిపెట్టి మందులిచ్చి నా ప్రాణములు గాపాడితివని నా నమ్మకము. ఈ క్రొత్తచోట దిక్కులేని వానికి నీవు దిక్కైయున్నావు" అని పలికెను.

అయినను నా బాలిక మాటలాడక కదలక మెదలక ప్రభావంతమైన దేహముతో, తీవ్రములైన నిరీక్షణములతో వానికట్టెదుట నిలిచెను.

ఆమె యూరకుండుటచే విసుగుజెంది యాతురతతో మరల నిట్లనియె. "నీవు మానవస్త్రీవా? కాక మనుష్యులు మందభాగ్యులై నప్పుడు వారింజూచి యెగతాళిచేయు రాక్షసాంగనవా? నీ వాలకముజూడ గొప్పవంశమునఁ బుట్టిన మహమ్మదీయ యువతివని తోఁచును. నీవు మనుష్యాంగనవు కావు. అనమానరూపలావణ్యవతివి."

ఈ పొగడ్తచే నామె మనుష్యాంగన గాని, లేక రాక్షసాంగనగాని, యెవతెయైన నేమి యించుక సంతోషించినట్లు కనఁబడెను. పరిహాసా

స్వచ్ఛమైన చిఱునవ్వొక యింత యామె మొగము నలంకరించెను. కాని యామె పశ్చాత్తాప మొలుకలేదు.

అయినను నరేంద్రునకుఁ గొంత యాశపుట్టెను. పుట్టుటయు నతఁ డామెహస్తముఁ బట్టుకొని మృదుస్వరముతో నిట్లనియె—"నీ హృదయము చప్పనగా స్త్రీహృదయము. కల్యాణి! ఈ క్రొత్తవానియందు దయయుంచి స్త్రీసహజమైన జాలి జూపుము."

ఎట్టకేలకా బాలిక ముత్యాలకోవ వంటి దంతపఙ్క్తి యించుక కనఁబడునట్లు చిఱునవ్వు నవ్వి, యా నవ్వుచే నీలనేత్రములు నిగ నిగ లాడ మెఱయ మెల్లగ నిట్లు పలికెను—"నే నాఁడుదాననని తెలిసికొనుటకు, పాపము? నీకు చాలకాలము పట్టినది నేను పిశాచమునో, రాక్షసిని గానని నీకు నమ్మకగలిగినదా? నా చేయి రక్తమాంసములు గల మనుష్యహస్తమేనా?"

"ఔను! నీ నాడులలోఁ బాఱుచున్న వేఁడిరక్తము నాస్పర్శవల్ల గ్రహించుచున్నాను. నీవు మానవాంగనవే."

"స్త్రీ కనఁబడినప్పు డామె స్త్రీ యని యజ్ఞానవంతుఁడైన మహాయోధుఁడు తెలిసికొనఁ గలిగినాఁడు. నయమె"

"విదేశములోఁ గ్రొత్తయువతి మొగములోఁగూడ నీ యోధుఁడు దయాదాక్షిణ్యములు గనిపెట్టఁగలఁడు సుమీ."

"ఈ క్రొత్తదేశముసంగతి నీ కేమియుఁ దెలియదు నీవు క్రొత్తవాఁడవు. ఇప్పుడప్పుడే నా దయాదాక్షిణ్యముల మాటనమ్మియుండకుము. నీ వెట్టిదయకుఁ దగుదువో యట్టిదయయే నీకుఁ జూపఁబడును."

"కల్యాణి! నావిషయమై న్యాయకర్తవుగా నుండుము. ఇంతకంటె నా కధికమేమియు నక్కఱలేదు."

"నీవు నీ వ్యాపారములో గట్టివాఁడవె. ఇతరుల సాయమెందుకు?" ఆ చక్కని పలుకులు క్రొత్తదేశములోనైన నెట్టిసుందరి నయిన వల

పింపఁగలవు. ఎన్నో దినములు గడవకముందే తియ్యనిమాటలుగాక, మఱియొక యధికఫలము నీయొద్దనుండి యపేక్షింపఁబడును."

"నా వలనఁ గావలసిన దేదో చెప్పు?"

"మహాయోధుని ధైర్యము మానవుని పౌరుషము"

"అవకాశమిమ్ము నేను తప్పినచో నప్పుడనుము."

"ప్రగల్భము లెక్కువగాఁ జెప్పకుము. వాక్ప్రాగల్భ్యమున్నచోటవాస్తవ మగుసాహసముండదు శూరుఁడ, నరేంద్రుఁడా! నేను నిన్ను గుఱించి విన్నాను. నేను నగరకానుండి నీ లక్షణములు కనిపెట్టినాను. ముఖ లక్షణములను బట్టి మనుష్యుల గుణములను నేను సరిగాఁ జెప్పఁగలను. నేను కలిసికోఁదలఁచిన మనుష్యుఁడు నీవేమో!"

"మర్మము పెట్టి మాటాడకుము. తన్ను నమ్మినవారి నెన్నడు మోసపుచ్చి యెఱుఁగని శూరుని విశ్వసింపుము." ఆ బాలిక కొంత సేపూరకుండి మిక్కిలి మెల్లగా నిట్లనియె—"నేను తార్తారజాతిస్త్రీని. నా జాతివారు మిత్రునిమరువరు. శత్రుని క్షమింపరు. మావారు నాకు మహమ్మదీయమతమంతగా నేర్పలేదు. అనేకమతములున్న మీ దేశములో నాకది కొంచెమేనియుఁ బట్టుబడలేదు. కాని నా తల్లి నాకొక మంత్రమును నొక కైజారును నిచ్చినది. అందులో నొకటి మిత్రుల కొఱకు, నొకటి శత్రువులకొఱకు."

"రోగపీడితుఁడై యప్పుడు నీ వెవ్వని కుపకారములు చేసి బ్రతికించితివో యతఁడే నీకు మిత్రుఁడని నీవు కనిపెట్టఁగలవు. అతఁడు ద్రోహి యగునేని నీకైజారు తనపని నిర్వర్తించుఁగాక!"

నీవు ప్రాయమునందున్న యోధుఁడవు. నీ మాట నిజము. నీమొగము సత్యమును జాటుచున్నది. నేను నిన్ను నమ్మెదను. కాని యాలోచనలో నైన నీవు ద్రోహము తలంపఁగూడదు సుమా. జాగ్రత్త. నాకంటె మిక్కిలి ఘనులైనవారు మఱొకరున్నారు. వారు శిక్షించు

టకు, ఉపయోగించుటకు సమర్థులు. వారే నీ బుజాత్రమును గమ
నించి, నీ వలనఁ గార్యార్థులగుదురు.

"ఓ తార్తారసుందరీ! నీ వింకను మర్మముబెట్టియే మాటలాడు
చున్నావు గదా?"

"మనుష్యుఁడెన్నఁడు నడుగుబెట్టని యొకానొకచోటు నీవు చూడఁ
గలవు. ఒకలోకైకసుందరి యాజ్ఞలను నీవు వినఁగలవు. మహాశూరు
నైన గంపింపఁజేయు మహాసామర్థ్యమును నీ వెఱుఁగఁగలవు. ఇంత
కంటె నీ వాత్రి యధికముగ నడుగకుము. ఒక వారము వేచి
యుండుము. నీవు చేయవలసిన యా కార్యమునకై నీ యావచ్ఛక్తియు,
నీ యావద్ధైర్యమును వినియోగించుటకు సిద్ధముగా నుండుము. ఉదయ
కాలపు టరుణకాంతులు నీ గదిలోఁ బ్రవేశించుచున్నవి. నే నిఁక
వెళ్ళవలెను—"

అంతట నరేంద్రుఁడు కొంచెము భయపడుచు సుకుమారమైన
యామెహస్తమును బట్టుకొని "సుందరీ! నీ వృత్తాంతమో పూర్తిగా నాకుఁ
జెప్పకుండ వెళ్లవలదు. ఈ మాయనుగురించి నే నింకను నెక్కువగాఁ
దెలిసికొనవలె" నని పలికెను.

అనఁగానే వెండియు నిశ్శబ్దమైన యొక మందహాస మామె మొగ
మున వెలయఁజేయు, పాముకన్నులవలె నల్లని కన్నులు మెఱయ
"కామిక వ్యాపారమునకు నీవు శ్రోతవాఁడవు కావని నాయూహ.
నా మాయామర్మములు నీవు మఱియొకనాఁడు తెలిసికొనవచ్చును.
నన్ను వెళ్ళనీ. నా పేరు జలేఖ" యనుచు నంతర్ధాన మొందెను.

౧౦

ఒక వారము గడచెను. నరేంద్రుఁ డారోగ్యవంతుఁడయ్యెను. క్రమ
ముగా బలము చేరుకొనెను. కాని మనోవిచారములు కొన్ని యతనిని

బాధ పెట్టుచుండెను. తా నిప్పుడున్న యీ యావరణములను గురించి తెలిసికొనుటకై యనేకవిధముల ప్రయత్నములు చేయుచుండెను. తాను [illegible] దశరి లేక సహాయము లేకుండ [illegible] పోయెను. తాంత్రికుడైన చెప్పిన మంత్రవాక్యములు వానికి జ్ఞప్తికి రాకపోయెను. అనేక యుద్ధరంగములలో సహాయముగా నెన్నటినో యెదుర్కొనెను కాని కుట్రలెట్టివో యెఱుగడు. ఆ సాక్షిప్త ప్రహారము కంటే నెక్కువగా, చాటుకై కాచుకొనిపోటు పొడుచువాని ప్రత్యక్షపోటు కంటె సమయము కలదని వాఁడు భావించెను. ఎవ్వరైన కుట్రలలో పని చేయుచున్న దేహమనస్సు ఏకాంత స్థానమందును తెలిసికొనవలెనని ప్రయత్నించెను. కాని శక్యము కాలేదు. తా నిప్పుడున్న మహాభవనములలో స్ఫటికాలంకారములు, హారంబట్టు తెరలు నా సమస్తము నిప్పుడు జాలమయ్యెను. తన చెఱసాలను గాచుచున్న రూపరక్షకభటులు గూడ నెవరును లేక శవములవలె నుండిరి.

అతఁడు పండుకొన్న గదిలోనుండి చూచెను వంకరమెట్ల మీఁదనుండి దానిలోనికి తప్పించుకొని పోవచ్చును. అందుచే నతఁడటు డకుంబోయి, మూసియుంచబడిన యొక తలుపు సందులోనుండి చూచుచు తిరుగుచుండెను అక్కడనుండి చూడగా మొదట నాయుధపాణులైన రక్షకభటులు క్రింది వాకిటిలో గనబడుచుండిరి. అతనికి వెనుక స్ఫటికశిలానిర్మితములైన మేడలు కనబడుచుండెను. వాటి వెనుక నొక పెద్ద రాతికోట యుండెను. అటువంటి కట్టడములను నరేంద్రుడు రాజమహలులో నెన్నడును జూడలేదు. ఈ భవనములను మానసింగు మహారాజుకంటె సర్వాధికులగువారి నిమిత్తము కట్టఁబడెనా, లేక బంగాళములోనున్న రాణివాసపు బడేతులకంటె మిన్నలగు విలాసవతుల నిమిత్తము కట్టఁబడెనా యను యతనికి సందియము

తోఁచెను. అవి గొప్ప రాజులకొఱకే కట్టఁబడి యుండవచ్చునని యతనికిఁ దోఁచెను. ఆ గుహకు నాలుగు చుట్టునున్న మెత్తరాతిగోడకు గవాక్షములు లేవు పెక్కు ద్వారములు లేవు.

ఒకనాఁడు సాయంకాలము ప్రొద్దుపోవుటకు మున్నె యతఁడు దిరిగి గాఢాంధకారము మేడల నన్నిటినిఁ గప్పివేసెను, మనస్సున గాటమైన కలఁతతో నతఁడు మఱుఁడు క్రిందికి దిగివచ్చెను అన్నము తిన్నగాఁ దినకయే యేదో మత్తుపదార్థము పుచ్చుకొన్నట్లు ఒంటఁగొని యొడ లెఱుఁగక గాఢనిద్ర జెందెను.

మొదటిజాము దాటిపోవఁగ నడచెను. నగారాఖానలోనుండి ధ్వని యొసఁగను వినఁబడుచుండెను. అప్పుడు దీపపువెలుఁగు మందముగానున్న గూఁగదిలోనికి జలేఖ మెల్ల మెల్లగ నడుగులిడుచు జాగ్రత్తతో వచ్చెను. ఆమె నేత్రములనుండి యొకవిధమైన కాంతి వెడలెను. ఆమె బాహువులు నగలుగాని చొక్కాయిగాని లేక వట్టివిగా నుండెను. కుడిచేత కైజా యుండెను. అప్పుడు గాఢముగ మంచముకడకుఁ బోయి యామె నిలిచి కొన్ని నిముసములవఱకుఁ జూడ్కి నిలిపెను.

అతని యుచ్ఛ్వాసనిశ్వాసముల నామె కనిపెట్టి యవి స్వప్నహీనమైన గాఢనిద్రయని తెలిసికొనెను. అతని హృదయధ్వని నామె పరిశీలించి యది బలాఢ్యుని హృదయమే యని గ్రహించెను. ఆమె మొగము వికసించెను. చిఱునవ్వు పెదవులపై వెలసెను. మొదట నామె కైజారు కడిగి తనభాషతో నేవో కొన్ని మంత్రములు చదువుచు నా కైజారు వాని తలచుట్టుఁ ద్రిప్పెను. ఆ మంత్రములలోని యర్థ మిది—

1. నడిరేయి చీఁకటి నీడలు విరివిగా వ్యాపించినవి. యోధుని నిద్రమీఁద మంత్రము పాఱఁగలదు. కొండలలో జాగరూకతతో నుండు దేవతలు, నదులలో మేల్కొనియుండు దేవతలు నీ హృదయ

మును దృఢపఱచి, నీ శాసనము విని తుదకు జేయుదురుగాక! అద్భు తమైనవాని మంత్రశక్తిచే నిన్నుఁ గాపాడుదురుగాక! నక్షత్రము తీరం గముమీఁద నున్నది. లెమ్ము! ధీరుఁడవు గమ్ము!

2. నడిరేయి చీకటి నీడలు విరివిగా వ్యాపించినవి. కాని వాని భూతములు నీచుట్టుఁ బ్రాకుచున్నవి. అవి నీకు బలమిచ్చుచు విశ్రాంతి నిచ్చును. నాయాజ్ఞ ననుసరించి యవి నిన్ను మేల్కొలుపును. వాటి శక్తివలన నేను నిన్ను పరిపాలించుకొంటిని. స్త్రీమనోభీష్టము నెరవేర్చు టకు యోధుఁడా! లెమ్ము! ధనుఁడవు గమ్ము! నక్షత్రము తీరంగము మీఁద నున్నది.

3. నడిరేయి చీకటి నీడలు విరివిగా వ్యాపించినవి. కొందఱు నవ్వుదురు; కొందఱు ఏడ్తురు. ఈమంత్రము ముచ్చటించు తల్లులు సుఖిం తురు. యుద్ధములలోఁ జచ్చిన తండ్రులకొఱకు బిడ్డలు విలపింతురు. తా ర్తారదేశపు భూతములు నాయాజ్ఞ ననుసరించుటకు నిన్ను పిలుచును గాక! నక్షత్రము తరంగముమీఁద నున్నది. కన్యకు దాసుఁడవుగమ్ము!

4. నడిరేయి చీకటి నీడలు విరివిగా వ్యాపించినవి. ఉదయము తొంగిచూడకమునుపె లెమ్ము! ఈ మాయాకళచేత బద్ధుఁడవై, రక్తము నకు రక్తము, హృదయమునకు హృదయము నిచ్చి, జీవమందు మరణ మందు సత్యవంతుఁడవై, లెమ్ము! యోధుఁడువలె పశ్వాసముం బుచ్చుము. నక్షత్రము తీరంగముమీఁద నున్నది. యశమో మరణ మో కలుగుఁగాక!

మంత్రము ముగిసెను. అంతట జలేఖ కైజారుమొన నిద్రితుని గుండె పై మోపి మెల్లగఁ గ్రుచ్చెను దానితో నొక నెత్తురుచుక్క పైకివచ్చెను. గాఢనిద్రనుండి నరేంద్రుఁడు మేల్కొని కనులు దెఱచి, కళవళపడి చుట్టుప్రక్కలఁజూచి, యప్పుడే కైజారు నోరలోఁ బెట్టి తనమంచము ప్రక్కను నిలిచియున్న యాక్రొత్తబాలికపై చూడ్కులు నిలిపెను.

"యోధుడా! నీ పతి దీర్ఘకాలము నిద్రించునని తోచుచున్నది. మన మనుకొన్న సమయము వచ్చినది."

నరేంద్రుఁడు మేల్కాంచి నవ్వి "సుందరీ! నేను సిద్ధముగానే యున్నాను. ఒక్కనిమిష మవకాశ మిమ్ము. నేను సిపాయి ధరించు దుస్తులును ఖడ్గమును ధరించి వచ్చెదను." అని బదులు చెప్పెను.

"యోధుఁడు చేయవలసిన కృత్యములు గాక నేటిరేయి నీ వితర కృత్యములు కొన్ని చేయవలయును. నీవు వేఱు వస్త్రములు ధరింపవలయును. ఇదిగో నేను నీకొఱకుఁ దెచ్చినాను."

నరేంద్రుఁడా దుస్తులను పుచ్చుకొని చూచి, "ఎందు కివి? ఆఁడు దాని దుస్తులు" అని క్రిందఁ బెట్టివైచెను.

"ఔను! అవి యాఁడుదాని దుస్తులే."

"అట్లయిన నవి పురుషునకు శూరునకు ధరింపఁదగవు."

"నీవు వీరాలాపము లాడితివనియుఁ, జచ్చినను బ్రతికినను నరకుఁ జేయక నాకు మాట యిచ్చితివనియు నే ననుకొంటిని." అని క్రూరమైన చూడ్కులు చూచుచుఁ బెదవులఁ జిఱునవ్వు వెలిబుచ్చుచు నుత్తరము చెప్పెను.

"ఔను! పురుషునకుఁ దగిన వ్యాపారమునందు సాయముచేసెదను" అని శాంతముతో నరేంద్రుఁడు బదులు చెప్పెను.

జలేఖ మరల చిఱునవ్వు నవ్వెను. కాని యా చిఱునవ్వు నిముషములో నంతరించెను. ఆమె తన మొగము నరేంద్రుని చెవియొద్దఁ జేర్చి గుసగుసలాడుచు నిట్లనియె: "యోధుడా! నరేంద్రా! నీప్రాణము నా ప్రాణము నొక గొప్ప యంతఃపురస్త్రీ గౌరవము, నీ యంగీకారముపై నాధారపడియున్నవి. వీరపురుషోచితముగా స్త్రీకృత్యము చేయుటకు వ్యవధి లేదు."

నరేంద్రుఁడు మాఱాడక [illegible]. ఉత్తర [illegible] స్త్రీలు ధరించు

నట్టి పెద్ద నిలువుటంగీ, యశేదు పటకాసు, కత్తిని వ్రేసట్లు తొడుగుకొనెను. అతఁడు దానిని సరిగాఁ దొడుగుకొనఁజేకపోయెను. జలేఖ నవ్వుచు వచ్చి తొడుగుకొనుటలో నతనికి సాయపడెను. తలవెండ్రుకల టోపా యొకటి తెచ్చి గుఫ్రీమామె యతని తలపై నమర్చి ముడి బెట్టెను. ముగము సగముసగము గనఁబడునట్లు మేలిముసుగు వైచెను. ఒక శాలువ యతని వక్షమును వీపును గ్రమ్మునట్లు గప్పెను. మెడలో పగడాలహారము వైచెను. బంగారపుగాజులు మిక్కిలి కష్టముతో నతని మోటుమణికట్టునకుఁ దొడిగెను. గల్లుగల్లు మనునట్లు వెండి యందెలు కడియములు గాళ్లకుఁ దొడిగెను

“రాజాస్థానమందలి సామంతు లందఱు నీ పొడుగుపడతిని దప్పక ముద్దుపెట్టుకొందు” రని వేషము పూర్తియైన తరువాత జలేఖ నవ్వుచుఁ బలికెను. విసుగుదలచే నరేంద్రుని మొగ మెఱ్ఱవడెను. అందుచే నతఁ డా మాటలకు బదులు చెప్పలేదు.

అనంతర మామె గోడలో నమర్పఁబడిన యొక సన్నదిడ్డికంత తలుపు దెఱచెను. ఎంతశ్రద్ధతో శోధించినను, బట్టపగలు సైతము దాని నెట్టి నిపుణుఁడును గనిపెట్టలేఁడు. అది దాటి వారు కారుచీఁకటి దారిలోఁ బడిరి. ఈ గుమ్మమునుండియే గాఁబోలు జలేఖ మాటిమాటికి నేను జబ్బుతోఁ బండుకొన్న గదిలోనికి వచ్చి యిట్టె మాయమై పోవుచుండెడిది యని నరేంద్రుఁడు తనలో ననుకొనెను.

నరేంద్రుఁ డా గాఢాంధకారములోఁ దడుముకొనుచు వెళ్లవలసి వచ్చెను.

“అక్కా, పరీషా! జాగ్రత్త. ఇక్కడ మెట్లున్నవి. అవతల వంపుదారు లున్నవి. ఇది మొదలుకొని నీవు నాతక్కగారు వౌదువు. ఉత్తరదేశమునుండి వచ్చితివని చెప్పుదును. ఇది మఱచితివా నీప్రాణము నాప్రాణమును బలియగును.” అని జలేఖ నవ్వుచుఁ బలికెను.

ప్రస్తుతస్థితికి, దనకు గల్గిన యుపాయములను నరకుసేయుకి నరేంద్రుఁడు తనపైఁ బడిన విపరీతకార్యభారమునకు నచ్చెరువందుచు దానిఁ జేయ సుబలాటపడుచుఁ బరిహాసములో సమగ్రముగాఁ బాల్గొనెను. పాల్గొని, నవ్వి కాలుజారి యొక చెట్టుమీఁదఁ బడెను.

"అక్కా, పరీఫా! నేననుకొన్న దానికంటె నీ వెక్కువ ఖంగారు పడుచున్నావు. మన యుత్తరభూములనుండి నీవు క్రొత్తగా వచ్చితివి. హిందూశిల్పులు కట్టునట్టి దారి తెలియదు. యీ చమత్కారమందిరములసంగతి నీకుఁ దెలియదు. నీవు నా హవాలాలో నున్నప్పుడు నీ కేదైన దెబ్బతగిలెనా యుత్తరదేశమందున్న మన యమ్మ నన్ను గట్టిగా దండించును. ఈ చీఁకటిదారిలో నెన్నో మెట్లున్నవి. ఎన్నో వంకరటింకరమలుపు లున్నవి. కావున నా చేయి పట్టుకో!" అని జలేఖ హెచ్చరించెను.

మెత్తనై వెచ్చగ నున్న యామె భుజము పట్టుకొనుట యతని కిష్టమె. అందుచే మెట్లమీఁదఁ దడఁబడి పడునను భయము లేకపోయినను నతఁ డామె చేయి మిక్కిలి గట్టిగా నొక్కి పట్టుకొనెను.

"అక్కా, పరీఫా! నీశరీర మెంత మోటగా నున్నదే! నీచేయి తాఁకినవారు మగవానిచేయి యనుకొందురు. ఆడపిల్ల సుకుమారముగా నుండవలయును. ఏమన, జవరాలు మృదుమధురభావములచేత నేగదా ప్రియుని వలపింపఁగలుగుట."

"చెల్లెలా! నీవు నాజూకుతనమునకుఁ బేరుపడితివి. కాని, జవరాలు పురుషునియొద్ద నొకప్పుడు మోమోటముండవలయునని కోరియును. ఆధునాంధ్రమైన మనమందఱను సాధారణముగా, నాజూకుగా నుండవలెనని కోరుచుందురు."

"అక్కా! కొంతతివన్నదయితమ లల్లుండవచ్చును?"

"సోదరీ! [illegible] నా మనస్సులను. నీవు నాకుఁ జేసిన మేలు

నెన్నడు మఱువఁజాలను."

"అక్కా! నీవు సోదరీ ప్రేమతోఁ బలికితివి. మిక్కిలి సౌభాగ్యవంతు లయిన స్త్రీ పలుకవలసినట్లు పలికితివి. నన్ను హిందూస్థానీ స్త్రీని జేయఁ దలంచుకొన్న యేయౌవనశాలియొక్క పురుషలక్షణము లైన నీ మనసునకుఁ బట్టుపడిన వా యేమి?"

"చెల్లెలా! జలేఖా! నీవు సరిగా నూహించితివి. అది నిజము. నా జబ్బులో నన్నొక పొడుగుపాటి పడుచువాఁ డుపచారముజేసి కాపాడెను. అతనిమీఁద నేను కన్ను వేసితిని. అతని తెల్లని దీర్ఘబాహువులు నిరుపమానములు. అతనికన్నులు నక్షత్రములవలె మెఱయుచుండును. అతఁడు నాకేదో మంత్రప్రయోగము చేసెనేమో యని భయపడుచున్నాను. అతని యెఱ్ఱని పెదవు లప్పుడప్పుడు చిఱునవ్వుతో వెలయుచుండును. కాని, యతని కన్బొమలుముడి నన్ను వెఱపించుచుండును. అతఁడు క్రూరుఁడుగాఁడు పయికట్లు గనఁబడుచున్నాఁడని నేఁ దలంచెదను!"

"అక్కా! అటువంటివాని విషయమై జాగ్రత్తగా నుండుము. అతనిమీఁద వలపు నిలుపుకొనుము—నిలిపితివా యావజ్జీవము వానికి దాసివై యుందువు."

"చెల్లెలా, జలేఖ! ఔనౌను. నేనిదివరకే వానికి దాసిననైనాను. అతఁడు నన్ను గొలుసునఁగట్టి యీడ్చుకొని పోవుచున్నాఁ డది నేఁ ద్రెంపఁజాలను. నీ వెప్పుడైన నిట్టి దనుభవించితివా?"

"లేదు షరీఫా! లేదు. నేను గొలుసుతో బంధింపఁబడు దాసినవై యుండుటకుఁ బుట్టలేదు. నాకు వలపుకాఁడు కావలసిన—నాయాజ్ఞ శిరసావహించి నాకు విధేయుఁడై పట్టి పడుచువానిని, దాసినవలెఁ బోయి క్రయముకుఁ దీసికొందును. నేను చిన్నదాన [illegible] నా తల్లి కై జాగు మున్న [illegible] దేశించినది. [illegible]

జేసికొనుటకు మఱికది యుపయోగించును."

"చెల్లెలా! ఆ కైజాను సంత్రమినివలు కెవనిమీఁదనైనఁ బ్రయోగించితివా! జర్బలో సంచారముచేసి నీవు కొనాడిన యా పీరబాల మునిపైఁ బ్రయోగించితివా?"

"అక్కా! నీ వతి చిత్రమైన దానవు. నీ తలలో పెంకినాలుక యున్నదని తోఁచుచున్నది."

"కాను లేదు. నీవు తోడఁబుట్టిన దానితప్పు మన్నింపవలయును. ఒకానొక లేఁబ్రాయమువాఁడు, కల్లకన్నులవాఁడు నా మనశ్శాంతికి భంగము గలిగించినాఁడని నీతో చెప్పలేదా? ఇల్లువిడిచి సౌఖ్యము లేక ద్రిమ్మరుచున్న లేఁబ్రాయము గల వాఁడెవఁడో నీకు జ్ఞాపకములేదా? అతనిమీఁద కైజాను మంత్రముగాని, నీ వాఁడిచూపు బాణముగాని ప్రయోగించి చూడవచ్చునే?"

"అక్కా మళీఫా! నీవు నెఱజాణవే. నీవు మేధకురాలవని నే నను కొనుచున్నాను. ఒక లేఁబ్రాయము వాఁడున్నాఁడు. అతనిమీఁద నేనిది ప్రయోగింపఁదలఁచితిని. అతఁడు ధైర్యశాలి. సుందరుఁడు. కాని యొకసూకరుఁడో యంత మోసగాఁడు కావచ్చునని తోచుచున్నది. ఈ దేశపు కావలివాలుబు వంచకులై యుండవచ్చును. నే వలచిన వానినీఁడు మఱియొక యువతిపై వలపు నిలిపియుండవచ్చును. అతఁడు మృదువైన మాటలతో నన్ను వంచింపఁదలఁచు చున్నాఁడు."

ఆ పలుకులు విని నరేంద్రుఁ డాశ్చర్యపడెను. ఇవి యదృచ్ఛగా వచ్చిన పలుకా? లేక, నా పూర్వవృత్తాంత మీమె యెట్లయినఁ దెలి సికొన్నదా యని నరేంద్రుఁడు తనలోఁ దలంచెను. అంతట నిద్దరు [illegible] దారి [illegible] నొక్కసారిగా [illegible] పోయిరి.

[illegible] మఱియొక [illegible] తలుపు [illegible] అది [illegible] దాసియుండు [illegible]

మడతబడి యుండెను. నక్షత్రములకాంతి జలేఖ మొగముపైఁ బ్రస రించెను. ఆ మొగము వింత ప్రకాశము దాల్చెను. ఆ మొగము వెంటనే మారిపోయెను. [illegible] ఆ వాఁకిలి మొనటినుండి [illegible] నాఁడిచూచుచుండి నామెు పరిశీలించి చూచెను. పక్షికూఁతలు, [illegible] చప్పుడులు నామెకు వినఁబడెను. ఆమె మనస్సు కలఁతపడఁజొచ్చెను. కలఁతయే గాదామె భయవిహ్వలయయ్యెను. ఎంతో రహస్యముగ వినఁబడి వినఁబడనట్లు ఆమె పలుకఁజొచ్చెను.

"బాలవీరుఁడా! వినుము. మర్మము తెఱచి విడిచి పలుకవలసిన సమయమువచ్చినది. నీ వంతయుఁ దెలిసికొని ధైర్యముతో సంతయు నెదుర్కొనవలయు. ఎత్తుగోడలతో నావరింపఁబడిన యీకోట యాగ్రాకోట. ఇది నీ విదివఱకే యూహవలనఁ దెలిసికొనియుందువు. ఇటువంటికోట భూలోకములో లేదు."

"జలేఖా! నే నిదివఱకే యట్లూహించితిని. కాని, చెప్పు చెప్పు, నీ మాట కడ్డమురాను."

"నీకగపడునది మిద్దెమీఁద నుండి నీవుచూచినది యీకోటయొక్క వెలుపలిభాగము. దివాణపు భవనములును, సార్వభౌముని మహా సామంతుల గృహములును నక్కడనున్నవి. ఉద్యోగస్థులు, నౌకరులు రేయింబవళ్లు వాని గాచుచుందురు. అంబరురాజపుత్రికయు, చక్ర వర్తిగారి రాణులలో నొకర్తెయునయిన దేవికక్కడ నొకమేడ యున్నది. అందులో నాకు జ్యోతిష్కులు, వైద్యులు నుందురు. మానసింగు మహారాజామెక్కు మేనల్లుఁడు. నీవు బ్రతుకుదువని నెవ్వరును దలఁపనిదశలో, నతనికోరికమీఁదనే నీవా దివ్యభవనములో రోగివై యుండఁగలిగితివి. నీ[illegible] చక్రవర్తిగారి వైద్యులు [illegible] జూచి [illegible].

"ఆ మహారాజు మిక్కిలి మంచివాఁడు. నాకు నాకుటుంబమునకు మేలుచేసెను. నేను దండ్యుఁడనైనప్పుడు నాకు సంస్థానమిచ్చి నన్ను బహూకరించెను. మృత్యుముఖమునుండి తప్పించి రక్షించెను."

"అతఁ డెంతదయాళువో యెంతయుదారుఁడో, యంతగొప్పవాఁడు, నంతసమర్థుఁడు. అతనిచెల్లెలినే యువరాజగు సలీమునకిచ్చి వివాహము చేసిరి. ఇటుమీఁద నతఁడే చక్రవర్తియగును."

"ఔను! నే నాలాగె విన్నాను."

"ఈరాత్రి నీవతనిని జూచెదవు."

"ఏమి! యువరాజగు సలీమును జూఁడగలనా?"

"సలీమునే కా, దాయనతల్లిని, నాయనహృదయముమీఁద ముద్రితమైన మఱియొకవ్యక్తియొక్క యద్భుతవిగ్రహమును గూడఁ జూచెదవు."

"జలేఖా! నీమాటలు విచిత్రములుగా నున్నవి. రాజకుటుంబములోని వారికనులు వక్క, నితరులకన్ను లాయంతఃపురస్త్రీలఁ జూడఁగలవా?"

"ఔను! రాజకుటుంబములోని పురుషులుదక్కఁ దదితరపురుషులు వారిం జూడఁజాలరు. కాని, నేఁటిరాత్రి నీవాడదానవు. నాసోదరివి యైనమాట మఱచితివా?"

ఆ వీరబాలుని హృదయము ధైర్యవంతమైనదే, కాని జలేఖాయొక్క పన్నుగడలు విన్నప్పుడు వానిమొగము వెలవెలఁబాఱెను. విచ్చుకత్తులుదాల్చిన నూఱుగురురాజభటులు గాచుచున్న యంతఃపురమును నాఁడువానివేసము వేసికొనిప్రవేశించుట మృత్యుముఖము బ్రవేశించుట యని యతఁడు భావించెను. కాని, యాలోచించి కర్తవ్యము నిశ్చయించుకొనుటకతనికి జలేఖ యవకాశమీయలేదు.

"ఈ నాటిలీకాపు పెద్దరాతిగోడ కనఁబడుచున్నది చూడు!

ఈగోడ రాణులయొక్కయు, నాగ్రాలోని బేగములయొక్కయు రాణివాసముల నావరించియున్నది. ఈవఱ కేమనుష్యుఁడు నెక్కి దాఁటి మరల బ్రతికివచ్చియుండని యాపెద్దగోడ నేఁడు నీ వెక్కి దాఁటి యావలకుఁ బోవలెను. ఇదివఱ కేపురుషుఁడుఁ జూచియెఱుఁగని యాసుఖముల నేఁడు నీవు చూతువు."

"ఎందు కీ పిచ్చిసాహసము?"

"నీగుండె తాళుటలేదా? తిరిగివచ్చుటకు వ్యవధియున్నది. భయములేదు."

"నా విధికృత్యములయందెప్పుడును ధైర్యవంతమైయుండును. తాళకపోవుటలేదు. కాని, గౌరవనీయుఁడై మహామహుఁడైన యాచక్రవర్తి యంతఃపురము, నాఁడుదాని వేసము వేసుకొని, చొచ్చి, పవిత్రమైన రాణివాసముఁ బ్రవేశించుట నావిధికృత్యమా? అది తెలియఁ జెప్పు?"

యంతఃపురస్త్రీలలోనెల్ల నత్యున్నతపదవి నిఁక మీఁద నాక్రమింపఁగల యామెయే నిన్ను రమ్మని యానతిచ్చినది. ఆమె నోటితో నామెయే నీవు జేయవలసినపనిని గుఱించి యాజ్ఞాపించును."

"అట్లయిన దారిదీయుము. నీవెంట నేను వచ్చెదను."

౧౧

వారిరువురు నక్షత్రములమందకాంతిని ముంగిలివాకిలి దాఁటి యావలకుఁ బోయిరి.

అభ్యంతరమందిరములకుఁ దీసికొనిపోవు కవాటమునొద్ద జనానా కావలిపట్టి శోజ్జాయుండెను. అంతిపురము గాచువాఁడగుటచేఁ జిత్రవస్త్రధారిణిని స్వాయత్తముగా నెఱుఁగును. ఆకారణమున సుమ్మరావులు, మహారాజులు, నవాబులు, రాజులు ధనమిచ్చి, కానుకలిచ్చి యతనిచేత

నపేక్షించుచుండును. అంతఃపుర దాసీజనము వానిపేరు జెప్పిన గడ గడ వణఁకును. అతఁడు ప్రతిదాని నామధేయము నెఱుఁగును. ప్రతిదాని నానవాలు పట్టఁగలఁడు. తరుచుగా వాని యదృష్టము వానినోట మీఁదనే యుండును.

"అదిగో! మస్రూరు" అని కొజ్జానుజూపి జలేఖ భయముచే వడఁకెను.

"మస్రూరనఁగా నెవరు?"

"ఊరుకో!"

జలేఖయు, వానిమిత్రులును ద్వారముకడకుఁ బోయిరి. మస్రూరు తననల్లమొగము మందహాసము వెలయ జలేఖను బలుకరించెను.

"తార్తారుపడుచా! జనానావిడిచి నీవు ప్రొద్దుపోవువరకు వెలుపల నుందువు. ప్రతిరాత్రి క్రొత్తక్రొత్త స్నేహితులను సంపాదించుకొనుచుందువుగాఁబోలు! ఇప్పుడు నివంతఃపురమునకుఁ దీసికొనిపోవుచున్న యీ జవరాలెవ్వతె? ఈమెను నేనెన్నఁడుఁ జూడలేదు."

"మస్రూరూ! చిత్తగించుము. ఈమె నాతోడఁబుట్టినది. ఈమధ్యనే హిందూస్థానమునకు వచ్చినది. అంతఃపురములో నామె యుద్యోగము నంపాదించుకొనవచ్చినది. దొరికెనా నీకుఁ బరిచితురాలగును."

"కావచ్చును. పనియు దొరకవచ్చును. జలేఖా! వాఁడికైజారులుకల తార్తారుపడుచులు ముఖ్యముగా నిక్లిష్టసమయములలోఁ గావలసియున్నారు. నీతోడఁబుట్టినది వింజామరలు విసరుటకంటె కైజారులుపయోగించుట కెక్కువగాఁ బనికివచ్చునట్లున్నది. అల్లాకు మనమీఁద ననుగ్రహము గలుగుఁగాక! వెలుపలి ప్రపంచమునకుఁ దెలియకుండ నెన్నో రహస్యకృత్యము లీయంతఃపురమున జరుగుచుండును గదా! నీతోడఁబుట్టిన దీకవాటముదాఁటి పోవకమునుపు చాటుగా నామెతో నేనొకమాటాడవలెను. ఏమన్న, నామె వాలకములోను

నడకలోను నేనొక క్రొత్తపద్ధతి కనఁబఱుచున్నది. అందుచే నామెంగూర్చి తెన్నఁగాఁ దెలిసికొనఁబిలెను.”

అనవుడు జలేఖ వదనములో రక్తము బాఱి మొగమెఱ్ఱవడ నెంతో శాంతముగా నతనితో నిట్లనియె—“మాటాడవలెనా! ఈరాత్రివద్దు. ఆమెకు మనదేశపుమాట రాదు ఆమె మనమాట త్వరలోనే నేర్చుకొనును. ఆమె తెలివిగలది. అప్పుడు నీతో గర్వముతో మాటలాడఁ గలదు. అయ్యా! దయచేసి మమ్ముఁబోనిమ్ము.”

“నీ మాట నిజమే. నేనుకాదనను. నీతోడఁబుట్టినట్టి జనానాకుఁ గ్రొత్తదే. క్రొత్తపశువుయొక్క చక్కనిమొగము సుస్రూపముగా చూచిగాని యామెను లోపలికిఁ బోనీయను.”

ఆవలికులువిడి జలేఖ విసుగుకొనుచు, బట్టలుకత్తరించు, బెదవిగఱచుకొని మొగము జేవురింపఁ గంఠస్వరమునఁ దనయాలుక గొంచెముకోప నిట్లనియె—“నేను రాణియైన జోడుబాయిగారి దాసినని నీవెఱుఁగుదువు. నాతోడఁబుట్టినది రాణిగారియుత్తరవు ననుసరించి నావెంట వచ్చుచున్నది. ఇదిగో రాణిగారియుంగరము. ఆనవాలుచూచుకో మాయక్కను నీవు తాఁకితివా రాణిగారికి నీవు జవాబు చెప్పవలసి యుండును.”

అదివినఁగానే కొజ్జావాని మొగము మఱింత నల్లబడెను. అతని కన్నులు కోపమునుసూచించెను. అతఁడుంగరమును బాగుగాఁ బరీక్షించి రాణిచేయని గ్రహించి యాయుంగరమునకు నేల జాగిలఁబడి మ్రొక్కి మాఱుమాటాడక జలేఖను, నెచ్చెలిని లోనికిఁ బోనిచ్చెను.

“ఆపొగరుబోతునకు నీవు గర్వభంగము జేసితివి. ఇఁకముందు నీ విషయమై యతఁడెన్నఁడు నిట్లు జేయడు.”

“ఆలోచనవద్దు. ఆనల్లపీనుఁగుపగ పాము పగవంటిది. వానిసంగతి నీవెఱుఁగవు. ఈరాత్రి నేను వానిని విరోధినిజేసికొంటిని. ఆఁడుది

పరాభవమును మరచిపోవచ్చును; మగవాఁడు మఱచిపోవచ్చును. కాని యూఁడుది మగవాఁడుగాని యాకొజాతొత్తుకొడుకు మాత్రము మఱచిపోఁడు. క్షమింపఁడు."

అంతట జలేఖ పెదవులపై వ్రేళ్లుపెట్టుకొనెను. ఇద్దరు సాగివెళ్ళిరి. స్ఫటికశిలలతోను వెలఁగలరాళ్ళతోను నిర్మింపఁబడిన యనేకసౌధము లను గడచి వారువెళ్లిరి. గోపురములు మేడలు నక్షత్రకాంతిలోఁ దళ తళ మెఱయుచుండెను. మార్గములయందుఁ గావలిగాచు స్త్రీలు కత్తులు, కైజారులు ధరించియుండిరి. ఆశీతకాల రాత్రియందలి చీఁకటి యంతఃపురములలోని దీపములవలనఁ గొంత తగ్గెను. కోటగోడ కావల నున్న యమునానదీ ప్రవాహధ్వని కొంచెముకొంచెము వినఁబడు చుండెను. ఎట్టకేలకు వారు మిక్కిలి గొప్పసౌధముకడకుఁ బోయిరి. లోన పెక్కుదీపములు ధగధగ వెలుఁగుచుండెను. సంగీతధ్వని, బయ టికి బాగుగా వినవచ్చెను. జలేఖ మెల్లగా ద్వారముదెఱచెను. వా రిద్దరు గొప్పచావడిఁ బ్రవేశించిరి.

చెమికీ పనితనముగ ప్రశస్తమైన బనారసు పట్టువలువలు పఱుపఁ బడిన యెత్తైన వేదికమీఁద, యువరాజగు సలీము కూర్చుండెను. ఈయన యక్బరుచక్రవర్తి జ్యేష్ఠకుమారుఁడు; భవిష్యచ్చక్రవర్తి. వెండిదీవపు గంబములమీఁద నత్తరుదీపములు వెలుగుచుండెను. కాబూలునుండివచ్చిన శ్రేష్ఠమైనఫలములు స్ఫటికపుగిన్నెలలో నుండెను. బంగారుగిన్నెలలో షిరాజునుండివచ్చిన మేలుసారాలు ధగధగ మెఱయు చుండెను. రాజపుత్రరాజ్ఞి, యక్బరుచక్రవర్తి పట్టపుదేవి యగు జోడ్బాయి, తనకుమారుఁడు సలీమునకు విందుసేయుచుండెను. మందిర మంతయు దీపములతోఁ బ్రకాశించుచుండెను. ఆగ్రానగరములోని 'కంచని' లని చెప్పఁబడు వేశ్యాంగన లర్ధచంద్రాకారముగా సింహాసన మచుట్టు నిలిచి యాటలు, పాటల నతనినివినోదపెట్టుచుండిరి.

ఆయన కనుగుణముగా వారు నృత్యము త్రొక్కుచుండిరి. అభినయవశమున రాజకుమారుని గౌఁగిలించుటకోయనునట్లు వారు చేతులు చాఁచుచుండిరి వారుధరించిన విలువలగల చీరలమీఁద బంగారునగలు ధగధగ మెఱయుచుండెను. ఎట్టకేలకు సంగీతమాగిపోయెను. పాటలణఁగెను. ఆటకత్తెలు వలయముగాఁగాక తలలువంచి చేతులు జోడించుకొని రాజకుమారుని కెదురుగా నిలువఁబడిరి.

రాజకుమారుడగు సలీము సంతసించెను. మొగము సారాయము త్రాగిన చిహ్నములు లెస్సగఁ గలిగియుండెను. అచ్చరలవంటి యాపడుచులు జూచునప్పుడాతని కన్నులు మెఱసెను. ఆటవెలఁదులకుఁ దూరముగా, స్ఫటికకుడ్యమునకుఁ జేరఁబడి, తలలువంచుకొని మాటాడక దాసీజనము వినయవిధేయతలతో నిలువఁబడియుండెను. వారి నడుమ నొక స్ఫటికస్తంభముప్రక్కను జలేఖయు, నామె నెచ్చెలియు నిలువఁబడి యుండిరి.

అప్పుడు సలీము తల్లితో నిట్లనియె—"అమ్మా! నీదగ్గఱ మిక్కిలి యందగత్తెలైన నటకత్తెలున్నారు. వాండ్ర పాటలు నాకింపుగానున్నవి. నేను ప్రయాణమై వెళ్ళుటకుముందు నాకీవిందు నీవు చేసినందుకుఁ జాలసంతసించుచున్నాను. నేను దూరము వెళ్ళినప్పుడు నిన్ను, తప్పక తలంచుకొనుచుందును."

అనవుడు పుత్రవత్సలయగు మాత యిట్లనియె—"కుమారా! నాయానందమే నీవు. నామనోరథమే నీవు. నిన్ను జూచుట, నీకు విందుసేయుట నాకుఁ బరమప్రియము. తండ్రిగారు ప్రపంచములో నెల్ల గొప్ప చక్రవర్తి! అంతటియోగ్యులు మఱియొకరులేరు. ఆయన యడుగుజాడలలోనే నీవు నడువుము. నీ రాజపుత్రమాతను మఱువకుము. హిందూప్రజలను దయతోఁ గావుము."

తల్లిమాటలు కుమారుని చెవిని బడలేదు. ఏలయన, సారాయముల

మత్తువలన నతని కన్నులు స్వాభావికము తప్పిపోవుచున్నవి. చిన్ననాఁటి నుండియు భోగపరాయణుఁడై పెరుఁగుటచే, నాయువరాజునకుఁ దండ్రి సద్గుణము లొక్కటియు సంక్రమింపలేదు. ఆస్థానమందున్న బుద్ధిమంతులు సామ్రాజ్యానంతర మతఁడేలు పాలక, సామ్రాజ్య మెట్టి దుస్థితిలో నుండునో యని చింతించుచుండిరి. ఆ రాత్రి యువరా జిక్కడికి, తల్లిని జూచుటకును, నానాఁటఁ దన హృదయము నధిష్ఠించిన యొకానొక ముద్దుమొగమున్నను గనుఁగొనుటకును వచ్చెనే గాని, విందులారగించుటకును, దల్లి దీవెనలం బడయుటకు రాలేదు.

"అమ్మా! అర్ధరాత్రియైనది. అటక త్తెల చెక్కులయందలి గులాబి పోవులు శ్రమచేత వాడినవి. ఈ సంచి నాటికి బహుమానము లిచ్చి పంపివేయుము."

అందఱు వెడలిపోయిరి. ఆభవనములోఁ దల్లియుఁ గుమారుఁడును, నమ్మికగల పరిచారికలు కొందఱు మాత్రమే యుండిరి. జలేఖయు, నామె నెచ్చెలియు నక్కడ నుండఁదగిన వారిలోఁ జేరిరి.

"ఈదినములలో సాధారణముగా నీ వక్కడెక్కడనో యుందువు. తరుచుగా నాగ్రాలో నుండవు. నిరంతర ప్రయాణములచేత నీ మొగము కొంచెము వెలవెలఁబోవుచున్నది."

"అమ్మా! ఆగ్రాలో నాకుఁ బ్రియమైన దిప్పు డేమియు లేదు. ప్రయాణశ్రమకన్న, యుద్ధవ్యాపారముకన్న నుత్సాహభంగములు విషాదములు శరీరము నెక్కువ పాడుసేయును."

"నాయనా, సలీమూ! నీవు మున్ను పెండ్లాడఁదలఁచిన యాపార సీకకన్య మాటయా నీవిప్పు డనుచున్నది? మీతండ్రిగారు మంచి పనియే చేసినారు. ఆమెహరున్నీసా యిక్కడి రాజభక్తి గల యొక సేవకుని భార్య యైనది. అపవిత్రములైన తలంపులు నీ మనస్సులోఁ బెంచుకొనకుము. నీ యున్నతపదవికిఁ దగినట్లు మెలఁగుము."

ఆ పలుకులు విని సలీముతల్లి కుత్తరము చెప్పలేదు.

తల్లి కుమారునితో వెండియు నిట్లనియె: "నా రాజపుత్రజాతిలో మహోన్నతవంశములలోఁ బుట్టిన రాజపుత్రికలు పెక్కండ్రు నీ రాచ పాన్పు నలంకరించి సామ్రాజ్యమునకుఁ బేరుప్రతిష్టలు తేఁగల బుత్త్రులకుఁ దల్లులైనారు. మానసింగుయొక్క చెల్లెలు నీ ప్రియకళత్రము గదా! ఆమె నీవాని జక్కఁదనమునకు మగంటిమికిఁ బేరువహించుచున్న కుస్రూకుమారునిఁ గన్నదిగదా, నీ జాతివారు, నీ మతమువారు నైన బేగములుఁ గూడ నీపాన్పు నెత్తుచున్నారుగదా. గౌరవనీయుఁడైన ఖాజాహాలుస్సెన్ కుమారిక గూడఁ జక్కని పరివీసు కుమారునిఁ గన్నది గదా! ఉదయసింగుని కూఁతురు గూడ నీ ప్రేమకుఁ దావలమై, ఖుఱ్ఱామను ముద్దులు మూటగట్టు కుమారుని నీకుఁ గానుకగా సమర్పించినది గదా! అతఁడింకను పసిబిడ్డయేగాని, వాని చూపులు వాని తెలివితేటలు, వాని చక్కఁదనము మెచ్చఁదగినవి. టిబెటు దేశపు రాజు తన ప్రియపుత్రికను నీకు సమర్పించినాఁడు. రాజస్థానమందు నసమానపుష్పంబని పేరుగన్న జగత్సింగు పుత్రిక నీ భార్యలలో నెల్లఁ జిన్నదై నిన్ను సంతోషపెట్టుచున్నది గదా! నీ ధర్మపత్నులను బవిత్రమైన ప్రేమతోఁ జూచుకొనుము. ప్రస్తుతము షేరాఫ్ఘనుని ధర్మపత్నియైన మెహరున్నిసాయొక్క ప్రణయము నపేక్షింపకుము."

"అమ్మా! నీమాట వినుట యనగా శిరసావహించుటయె, నా తండ్రిగారి యిచ్చు భూమి కంతకు శాసనమె. రెండుజాములైనది, నీ నిద్రకు నేను భంగము జేయఁగూడదు. నేను మఱొకరి దర్శనము చేయవలెను. మానాయనగారి జ్యేష్ఠపత్ని యగు సుల్తానారాఖియా బేగముగారి యెదుట నేనిప్పుడు హాజరు కావలెను."

"కుమారా! నీవిప్పుడు దర్శింపఁ దలచిన కాంత నా సోదరియైన రాఖియా బేగము కాదు. కాని, యిప్పుడు నిన్నపేక్షించునది మెహ

యొక్క. ఆ పారసీకకన్య మెహరున్నీసాను నీవు కడసారి చూడఁ గోరుచున్నావు. వెళ్లు చూడుము! కాని, యామె యిప్పుడు షేర్ ఆఫ్ఘను యొక్క ధర్మపత్ని యను మాట జ్ఞప్తియందుంచుకో! పెండ్లియాడిన స్త్రీ కెంత గౌరవ మున్నదో యంత గౌరవమునకు నామె పాత్రము. నా దాసి జలేఖ నిన్ను నూరుచక్క రాఖియాబేగమునకు నిన్ను దీసికొనిపోవును.”

రాజకుమారుఁడు మఱియొక గిన్నెఁడు సారాత్రాగి, తల్లికి సలాము జేసి భవనము విడిచిపోయెను. జలేఖయు, నామె మిత్రేయును శాకొమరుని యంతఃపురముయొక్క మఱియొక భాగమునకు స్ఫటికశిలాపూర్ణమునఁ దీసికొనిపోయెను. యమునానది క్రొత్తగాఁ గట్టిన కోటగోడల నొరసి ప్రవహించుచుండెను. గాలి సుకుమారమై నెత్తావులఁ జిమ్ముచుండెను. ప్రపంచ మంతయు నా మధురాత్రమున నిద్రామగ్నమై యుండెను.

సలీము రాత్రి ప్రవర్తించుచున్న ప్రకృతి సౌందర్యమును గణింపలేదు. ఆతని కన్నులు మొగమునెత్తబడెను. రాఖియాబేగము సౌధమునకు వెళ్లుప్పుడు మెట్లమీఁద నతని యడుగులు తడఁబడెను.

“తార్తారపిల్లా! నీ చక్కని మొగము నేఁ డివఱకు జూచియుంటిని. నీ నల్లని కన్నులు నేను వెంటనే మఱచిపోలేదు సుమీ!” అని జలేఖ వంక జూచి రాజకుమారుఁడు పలికెను.

“నేను దేవరవారి దాసిని. మహారాజకుమారా! నేను మీయమ్మగారి కొలువులోనున్న పరికత్తెను.” అని జలేఖ వినయముతో బదులు చెప్పెను.

“ఈ పిల్ల నీతోఁ డఁబుట్టినదా? తార్తారు బాలికలు మిక్కిలి పొడగరులు. నీ యక్క నీకన్న మూఁడంగుళములు పొడుగుగా నున్నది. ఆమె మొగము నీ మొగమంత మనోహరముగా నుండకపోయినను

మగవాండ్ర వాలకములు గలిగియున్న యువతులను నేనసహ్యించు కొందును."

జలేఖ నిశ్చింతముగా నిట్లు ప్రత్యుత్తరమిచ్చెను;—"రాజకుమారా! మాజాతి యంగనల వాలకములు మిక్కిలి మోటుగానుండును. మా మగవాండ్రు యుద్ధమన్నం జెవి గోసికొందురు. మా యాడుపిల్లలు నిర్జనములయిన కొండలలో మేకమందలను గొఱ్ఱెమందలను మేపుకొను చుందురు. కైజారు ప్రయోగించుటలో మిక్కిలి నిపుణులు."

"మీ యక్కకు హిందూస్థానీభాష వచ్చునా? ముద్దుపెట్టుకొన నిమ్మని యడుగవలెనని యున్నది. ఆమె కామాట యర్థమగునా?"

"రాజకుమారా! మా యక్కకు మాభాషతప్ప మఱియొకటి తెలియదు. మా దేశములో ముద్దుపెట్టుకొననిమ్మని యడిగితే చాల తప్పు. అడిగినవానిని పడుచుకన్నెలు కైజారుతోం బొడిచెదరు."

"మీ యడవులలోను, కొండలలోను మీ రడవిపిల్లులవలె సంచరింతురు గాంబోలు! అయినను నీయడవిపిల్లిని ముద్దుపెట్టుకొనవలెనని నాకోరిక. అది నన్ను బఱికినను సరె, కొఱికినను సరె. ఆమెయధరములో మంచి సారాలోనున్నంత సువాసన యున్నట్లు నాకుం దోంచుచున్నది. ఈ మోటపిల్ల నన్ను సంతోషపెట్టినా యామెను నా యంతఃపురమునం జేర్చుకొందును. మహమ్మదీయాంగనలు మోటవాండ్రు. రాజపుత్రాంగనలు మితిమీఱి వర్తింతురు. తార్తారపడుచు పచ్చిమాంసము వంటిది. అది మహామొఘలునకు రుచించును."

నరేంద్రుండా సంభాషణనువిని విసుగుతోను, చిట్టలుకతోను పెదవులు విఱిచెను. అతనిచేయి యప్రయత్నముగా, పటకయొఱకి వెళ్లెను. అత్తఱి నేమాత్రము తెలివితక్కువపని జరిగినను జలేఖయొక్కయుం, దనయొక్కయు శిరస్సులు ఛేదింపంబడును. నరేంద్రుడు తప్పించుకొని పాఱిపోవుటకైన, మృతినొందుటకైన నవకాశముండునా? యని కోట

గోడక్రిందఁ బాఱుచున్న యమునవంకఁ జూచెను. కాని, జన్మకు చిన్నా టనుండియు రాచనగళ్ళలోఁ బెరిఁగిన దగుటచే నానోపాయము లందు మిక్కిలి కుశలురాలు. ఆపత్తులు తప్పించుకొనుయుక్తులు, చమ త్కృతులు నామెకు బాగుగాఁ దెలియును. అందుచే ధైర్యవతియై యుండి, యుక్కుముక్కలవంటి తన బాహువులతో యువరాజును గట్టిగఁ బట్టుకొని చిఱునవ్వు మొలకెత్తు నెమ్మొగముతో మధురభాష ణముల నిట్లనియె.

“దేవరవారి కన్ను దానిమీఁదబడి, మీ రామెను వలచి మీ యంతఃపురపరిచారికగా మాయక్కను బరిగ్రహించుట, దానికిని నా పితృవంశమునకును గొప్పగౌరవము. కాని నేఁటిరేయి యొకసుందర యువతి మీ దర్శన మపేక్షించుచున్నది. ఆమె మీ విగ్రహమును హృదయపీఠమున నిలుపుకొన్నందున దేవరవారియొద్ద సెలవు పుచ్చు కొని వెళ్ళదలచుచున్నది.”

“ఆహా! నిజము చెప్పితివే తార్తారపిల్లా! ఆ సుందరి నా నిమిత్తము కనిపెట్టుకొని యుండును. నే నాలస్యము చేయఁగూడదు. ఆ పారసీక యువతి కటాక్షవీక్షణములలో నొక్కదానికైన, వేయిమంది హిందూ తార్తారపడఁతుల విలాసములు చాలవు.”

వారందఱు విసవిస నడిచి గమ్యస్థానముఁ జేరిరి. వారియెదుట మహోన్నతమయిన గొప్పసౌధ మొకటి కనఁబడెను. దానిచుట్టు ననేక వింతవింత క్రొత్తపూల మొక్కలు, పండ్లచెట్లుగల తోఁట యుం డెను. తెల్లని మల్లెపూలు నెత్తావులు వెదజల్లెను, గులాబి సంపెఁగ మొదలగు పుష్పములును, పరిమళమును విరజిమ్ముచుండెను. యమునా నదీజలము తోఁటను దడిపి సౌధముచుట్టుఁ జిన్నికాలువలలోఁ బాఱు చుండెను. [illegible]ముల కాంతి స్ఫటిక గవాక్షములలో నుండి వెలు పలికి గనఁబడుచుండెను.

సలీము లోపలికిఁ బోయెను. జలేఖయు, మిత్రమును ద్వారముకడ నిలిచిరి. ఆనగరములోఁదనపరిచారకులు పరివేష్టింప, బంగారుపనిచేసిన ముఖమలు దుస్తులు ధరించి సల్లిపట్టుమేలి ముసుంగుచాటునఁ దన నిరుపమాన లావణ్యతారుణ్యములు ధగధగ మెఱయుచుండ లోకైక సుందరియగు నొక యువతి కూర్చుండెను. ఏ యువతీమణి చక్రవర్తి కుమారుని హృదయము నధిష్టించియుండెనో యట్టి మెహరున్నీసా యా కాంతయే.

౧౨

మెహరున్నీసా యొక్క చరిత్ర హిందూదేశ చరిత్రములో విన సొంపై మిక్కిలి విచిత్రమైనది. ఆమెతండ్రి పారసీకుఁడు, సత్కులజాతుఁడు. కాని నిరుపేదయై బాగుపడవలెనని హిందూస్థానమునకు రాఁదలఁచెను. పయనములో మార్గమధ్యమున గాంధారనగరము నొద్ద మెహరున్నీసా జన్మించెను. ఆ పసిబిడ్డనైనను రక్షించుకొనలేనంత దారిద్ర్యము గలుగుటచేఁ దలిదండ్రు లాబిడ్డను బాటమీఁద వదలివేసిరి. దయాళువైన యొకవర్తకుఁ డామెనుదీసి పెంచుమని యామెతల్లినే దాదిగా నేర్పఱిచెను. ఈ విధముగా మెహరున్నీసా పరమదరిద్రుని కడుపునఁ బుట్టి హిందూస్థానమునకు వచ్చి పెరిగి పెద్దదియై యిరువదియైదు సంవత్సరముల తరువాత భాగ్యము పండుటచేఁ జక్రవర్తికిఁ బట్టపుదేవియై నూర్జహాను నామధేయముతో హిందూస్థానమంతయు నిరాఘాటముగాఁ బరిపాలించెను. నూర్జహాననఁగా జగజ్జ్యోతియని యర్థము.

ఆమెను బెంచుకొన్న వర్తకుఁడు కన్నతండ్రిని వ్యాపారమందుఁ బ్రవేశపెట్టి, యక్బరుచక్రవర్తి దర్బారునకుఁ బరిచితుని జేసెను. ఆమె తండ్రి త్వరలోనే ధనవంతుఁడై ప్రసిద్ధుఁడయ్యెను. తల్లి పాదుషా

యంతఃపురమునఁ బ్రవేశము గలదయ్యెను. ఆ యవకాశముఁ బురస్కరించుకొని యామెతల్లి కూఁతును నంతిపురమునకుఁ బలుమారులు దోడ్కొనిపోవుచుండెను. రాణులు, బేగములు, రాజపుత్రికలు నామెయెడ ననుగ్రహము గలిగియుండిరి. మెహరున్నీసాకు నవయౌవన ప్రాదుర్భావమైన తోడనే సాటిలేని యామె చక్కఁదనము నసేకులహృదయముల నాకర్షించెను.

యువరాజగు సలీము మహారాయలుమీఁదు నా పారసీకపు జవ్వని నొకసారి తండ్రి యంతఃపురమునఁ జూచి, యామె వలపును దగిలెను. వలపు క్రమక్రమముగ నతిశయమై నివారించుటకు వీలులేనంత తీవ్రమగుటయు, నామెను సలీము వివాహమాడ సంకల్పించెను. ఆ వివాహము పనికిరాదని యక్బరు నివారించెను. అతని యానతిచొప్పున నామె శూరుఁడైన రాజభక్తుఁడైన షేరాఫ్గను నతనికిచ్చి పెండ్లిచేయఁబడెను. ఆమెభర్తకు బంగాళములో గొప్పపదవులు, జాగీరుల నక్బరు ప్రసాదించెను. మెహరున్నీసాను సలీము దృష్టిపథమునుండి తప్పించుటకుఁ బాదుషా యాజ్ఞాప్రకారమామె భర్తతో బంగాళమునకుఁ బోవలసియుండెను.

బంగాళమునకుఁ బయనము గాకమునుపు, చక్రవర్తి పెద్దభార్యయైన రాణియాబేగ మామెకు దర్శనమిచ్చి యొకదినము తనయొద్ద నుంచుకొనెను ఆ సమయమున నామె సలీమునకుఁ గడసారి దర్శనమీయఁదలంచెను.

సలీమా గదిఁ బ్రవేశించినతోడనే పరిచారిక లావలకుం బోయిరి. మెహరున్నీసా మాత్రమె యక్కడనుండెను. కాని తనమనోరథ మీడేరునని గంపెడాశతో వచ్చిన సలీమున కాశాభంగము గలిగెను. ఆ వివాహితయైన స్త్రీ యుండవలసిన యాత్మగౌరవమెట్టిదో యెఱుంగును. అధిగాక సామ్రాజ్యములో నున్నతపదస్థుఁడైన వాని భార్యయై దాన

గుట యెఱుంగును. ఆమె తెరచాటునకుఁ బోక పోయినను మొగము గనఁబడకుండ కేలి ముసుగు దట్టముగ వేసికొనెను. అతనితో నామె మాటలాడుట కనుగ్రహించినదిగాని, యది మితభాషణము, గౌరవ సమేతము. ఆ పలుకులవలన రాజకుమారుని కుత్సాహము కలుగ లేదు.

ఆమె చూపిన యనాదరణచేఁ గొంత విషణ్ణుఁడై "మధుర వాణీ! ఇదే మన కడపటి సమాగమమా!" యని రాజకుమారుఁ డడిగెను.

అది విని యాసుందరి మెల్లగ నిట్లనియె—"రాజకుమారా! మనము కలుసుకొననే గూడదు. ఏమన నేను వివాహితను; పరకాంతను. ఎంతటి చక్రవర్తికిని—ఎంతటి రాజకుమారునకును—గూడ నేను గనఁబడఁగూడదు. కాని, నా బాల్యమునుండియు మహారాజ్ఞియైన రాణిమా బేగము, నాతల్లికన్న నెక్కువ మక్కువతో నన్నాదరించినది. ఆమె కోరిక యనఁగా శాసనమే అగాక మన బాల్యస్నేహముచేతఁ గూడ నేను మిమ్ముఁజూడ నొప్పుకొంటిని" యని కడపటి మాటలు మెల్లగా ననెను.

"నీ పలుకులు ఉదారములు. నీ వొకరి భార్యవైతివను భావముచే మర్యాద కిట్లనుచుంటివి గాని, యివి నీయంతఃకరణశుద్ధిగా వచ్చిన మాటలు కావు."

"పెండ్లియైన పడఁతికి మగనాలి కుండవలసిన హృదయమే యుండును గాని వేఱొక హృదయముండఁబోదుగా?"

"ఓహో? నీ [illegible]సాగరములోని ఖాజీవలె మాటలాడుచున్నావు. మెహరున్నిసా! నేను కురానులోనుండి ధర్మపన్నములు వినుటకు నీయొద్దకు రాలేదు."

"రాజకుమారా! మగనాలై పతివ్రతగా నుండవలసిన యుత్తమ

కాంత పలుకవలసిన విధముగా నేను బలికితిని. కురానుగూడ పతివ్రతాధర్మములను బోధించుట లేదా ?"

అప్పు డిద్దరు క్షణమూరకుండిరి. రాజకుమారుఁడు పీఠమునఁ గూర్చుండియు మనశ్శాంతి లేక యుండెను. ఎవతె హృదయమును దా నాక్రమింపఁదలఁచెనో యామె కఠినోక్తులు పలుకుటచే నతఁ డుత్సాహశూన్యుఁ డయ్యెఁ దన కోరికయంతయు సంపూర్ణముగా నిరాకరించినచో కార్యము పాకము దప్పుననియు, నామె కోపింపవచ్చు ననియు భయపడి మెల్లగ నిట్లనియె—

"కల్యాణీ! నన్ను క్షమింపుము. దారుణజ్వరపీడితుఁడైన రోగి యొకప్పుడు వైద్యునియాజ్ఞ మీఱును. అట్లె తీవ్రకామాతురుఁడైన నిర్భాగ్యుఁడును మత గ్రంథములలోని మంచిమాటల మఱువవచ్చును. నాయభిప్రాయము సరియైనదైన పక్షమున నీ హృదయములోఁ గూడ ప్రేమాగ్ని కొంత వెలుఁగుచున్నదని చెప్పఁగలను. నాహృదయము నుండి యాప్రేమాగ్ని యెన్నటికి నారిపోదు. రెండు హృదయములు త్రెంపనలవిగాని బంధముచేఁ గట్టఁబడినప్పు డవి కలుసుకొనుటకు సాధనములు మన మతగ్రంథములలో నున్నవి."

"స్వామీ! మీ మాటలు నా కర్థముకావు. పవిత్రమైన వివాహ బంధముచేత నే నిదివఱకే యొకని భార్యనై యున్నాను."

"ఆ పవిత్రబంధములను విడియాకులవలనఁ ద్రెంపివేయవచ్చును. నేఁదలఁచుకొంటినా నాశాసనముచేత మన మౌలవీలు, ముల్లాలు నీకు, నీ భర్తకు విడియాకు లిప్పించఁగలరు. మనము హిందువులము గాము. వారిలో భార్యాభర్తలకు శాశ్వతబంధము గలదు. ఒకప్పుడు భార్య భర్తతో సహగమనముచేసి యగ్నిఁ జొచ్చును."

"రాజకుమారా! అగ్నిప్రవేశములు, సహగమనములు మనకక్కఱ లేదు. ఇ[illegible]గావలసినదియావజ్జీవము పతిననుసరింపవలసినధర్మమే."

"మెహరున్నిసా! నాప్రణయమును నీ వాదరింపవేని నాకగ్ని ప్రవేశమైనట్లి యున్నది. నేఁ బ్రతుకుచున్నంత యగ్నిజ్వాల బాధ, సహగమనము జేసిన నేహిందూవితంతువుగూడ బడియుండదు. నిరంకుశాధికారియైన యామహమ్మదీయచక్రవర్తి యాజ్ఞ నన్నీప్రకారము యావజ్జీవము హింసింపవలసినదేనా?"

"రాజకుమారా! నీ తండ్రియందు గౌరవముంచుము. ఆయన నీకొఱకు మహాసామ్రాజ్యము సంపాదించి యుంచినాఁడు. ప్రపంచమునం దెక్కడలేని మేటిసింహాసనము నీకాయన యిచ్చిపోవును."

"నీవు నాతోఁ గలసి రాజ్యసుఖ మనుభవింపకపోయిన యెడల నాకు సింహాసనమెందుకు? సామ్రాజ్యమెందుకు? నిన్ను నాకౌఁగిట నుండి బలిమిని లాగివైచి నన్ను యావజ్జీవదుఃఖము పాలుజేసిన యాయనయెడ నాకుఁ గృతజ్ఞత యుండుమన్న నెట్లుండును. అట్టి పరాభవమును నలీము సహించువాఁడు గాఁడు. నాతండ్రి యెంతబలవంతుఁడైన—నేఁత వైభవాఢ్యుఁడైనను నేను మహాసాహసుఁడనని తెలిసియుండవలసినదె."

"అయ్యో! చాలు చాలు! అట్లు పలుక వలదు. గోడలకు చెవులుండును. పూజ్యుఁడైన మీజనకుని పద్ధతులు వివేకముతోను మతధర్మముతోను గూడినవి. కావున నాయనయాజ్ఞ మీరు శిరసావహించుట మీకు ధర్మము శ్రేయస్సును."

"మతధర్మమా! ఆయనకు మతము కలదా? ఆయన కాఫరు. సూర్యారాధకుఁడు; కాని మహమ్మదీయుఁడు కాఁడు. ఆయనయు, మతద్రోహియైన అబులఫేజలును గలసి క్రొత్తమత మొకటి కల్పించినారు. అది దేవమత మఁట. దానిచేఁ బనికిమాలిన హిందువులతో వారు మనలను గలుపఁదలచు కొన్నారు."

అనవుడు కోపము నణఁచుకొనలేక యామె యిట్లు బలికెను—

"రాజకుమారా ? ఇట్టి మాటలు నేను విన సిచ్చగింపను. నాభర్తను గౌరవించి జాగీరులు మొదలగున విచ్చిన గొప్ప పాదుషావిమయుమున గౌరవహీనములైన మాటలను నేను వినఁజాలను. కాఫరులు కాఫరులని నీవనుచున్నావు. మీతల్లిగారు గూడ నాకాఫరుజాతిలోఁ జేరినదే గాదా? స్త్రీజాతిలో నంతటి యుత్తమోత్తమ గుణసంపన్నురాలు గలదా ?"

ఆ పలుకులవలన గర్వభంగము కాఁగా నతఁ డిట్లనియె—

"మెహరున్నిసా! నన్ను క్షమింపుము. నాప్రియజనని గురించి గాని, నాకెంతో యపకారము చేసినప్పటికి నాతండ్రిని గురించిగాని, గౌరవహీనముగా మాటలాడుట కిక్కడికిరాలేదు. ఆయపకారమునకు ప్రతిక్రియ చేసికొనుటకే యిక్కడికి నేను వచ్చినాను. నీకిష్టమైనయెడల నాకు సాయము చేసి కార్యసిద్ధి చేసెడి భారము నీపై నున్నది. నాయేర్పాటు లన్నియుఁ జేసికొని సిద్ధముగా నున్నాను."

"మీరు మర్మగర్భముగా మాటలాడుచున్నారు. అదియేదో స్పష్టముగాఁ జెప్పండి."

"నీవు కొన్ని వారములవఱకో, మాసములవఱకో యెక్కడనో రహస్యముగా దాఁగియుండవలెను. పిమ్మట నంతయు బాగుగా జరుగును. నీభర్తయగు షేరాఫ్ఘనుకు నాతండ్రి యిచ్చిన దానికంటె, పదిరెట్లు బహుమానము నేను చేసెదను. అందుచే నతఁడు నీతో విడియాకులు పుచ్చుకొనుట కొడంబడును. యువరాజు కోరినప్పుడు ముల్లాలు దానికి సమ్మతింతురు. మాతండ్రి జీవించియుండఁగాఁ గూడ నీవు నాప్రియురాలవై భార్యవై యుండవచ్చును."

ఎట్లని పెదవులు పరిహాసముసూచింప నవ్వి యామె యిట్లనియె. "మీయుపాయము చాల బాగున్నదండీ! కాని, కొన్ని చిన్నసంగతులు మీరు మఱచిపోతిరి. కత్తిపట్టినశూరులలో నగ్రగణ్యుండు

నాభర్త. మరణభయముగాని, మహాసామ్రాజ్యవైభవాశగాని, యతనిని చలింపఁజాలదు ఆయన గౌరవమునకు, ప్రేమకు నాస్పదురాలైన భార్య నాతఁడెన్నఁడు విడిచిపెట్టఁడు కొన్ని నెలలలోనో, వారములలోనో నేను నీభార్య నగుటకు మాఱుగా, నాభర్తతోఁ గలిసి చక్కని బంగాళాదేశమున కరిగి సుఖముగా నుందును. అది మాతండ్రిగారి యిచ్ఛయు నాజ్ఞయు."

"మెహరున్నీసా! నేను యుద్ధములయందు దారితేరిన యోధుఁడను. నీకడకు రాకముందే నేను తగిన యేర్పాటులు చేసికొంటినని నీవెఱుఁగవు గాఁబోలు! కత్తులు మిక్కిలి నిపుణతతో నుపయోగింపఁగల తార్తారపడఁతు లిద్దఱు ద్వారముకడ వేచియున్నారు. ఈయంతిపురిలోనున్న కొజ్జాలందఱిలో దండిమగలైన యిరువదిమంది యావలి వాఁకిటిలో సిద్ధముగా నున్నారు."

"రాజకుమారా! ఈకోటగోడలు గట్టివి. ఆయుధపాణులచే సురక్షితములైనవి."

"నదివైపుననున్న ద్వారము నాసెలవైనచో తెఱువఁబడును. రాచనావ కళాసులతో, సరంగులతో సిద్ధముగానున్నది. మెఱికయల వంటి గుఱ్ఱపురౌతు లైదువందలమంది నదికిరువంకలఁ జెట్లక్రింద సిద్ధముగ నున్నారు."

"మహారాజకుమారా! చక్రవర్తి సూక్ష్మదర్శి. చంచలుఁడైన కుమారుని శాసించుటకుఁ దగిన భుజాదండముగలవాఁడు."

"ప్రియురాలా! సురక్షితమైన యాగమ్యస్థానమును కొలఁది దినములలోఁ జేరవచ్చును. ఇరువదివేలమంది వీరయోధులతోఁ గూడిన సలీము నెదరించుటకు సామ్రాజ్యసైన్యములు సందేహించును."

"సురక్షితమైన శిబిరమును ఛేదించుటకన్నను, చంచలుఁడైన కుమారుని లాఁగదీసి బుద్ధిచెప్పుటకన్నను సామ్రాజ్యసైన్యములు

గొప్పపనులు చేసినవి. వృద్ధుఁడయ్యు మీతండ్రి చిన్నయుద్ధములోనైన నోడిపోలేఁడు. ఏకార్యమును సాధింపకుండ రాలేదు."

"ప్రియురాలా! ఆయన మహాసాహసుఁడే. మీవాగురాణాను మేము జయించి, వానిసేనలను బాఱద్రోలినప్పుడు హల్దీఘట్టములో నాతండ్రి నాప్రక్కను నిలువఁబడి పోరుట నేనెఱుఁగుదును. మాన సింగు నామీఁదికిరాఁడు. ఏమన బంగాళములో నాఫ్ఘనులమీఁది కతఁడెత్తి వెళ్లవలసియుండుటచే నతనికిఁ జేతినిండ పనిగలదు. అదిగాక తన చెల్లెలిని నాకుఁ బెండ్లి చేయుటచే నాతో నతఁడు పోరాటము నలుపరాఁడు."

"అయ్యా! మీయేర్పాటు లన్నియు లెస్సగానె యున్నవి. ఆఁడది మీకు హితోపదేశముచేయ సాహసించినందుకుఁ గోపింపక మన్నింపుఁడు. మీతండ్రిగారి కన్నులు సర్వముఁ గనిపెట్టుచుండును. ఆ రేకులు నిర్నిద్ర తేజస్కులు. నేను రాణియాబేగముగారి దర్శనమునకు వచ్చుట, మీరిక్కడికి వేంచేయుట, కూడ వారి యవగాహములో నున్నవే. యమునప్రక్కనుండి నేనీకోటలోఁ బ్రవేశించినప్పుడు సామ్రాజ్యసైనికుల యాయుధములచప్పుడు వింటిని. అదిగాక కొందఱు సైనికులు నది కావలియొద్దను దాఁగియుండిరి. నేను మఱి మఱి చెప్పుచున్నాను. నన్ననేక విధములఁ గనిపెట్టిన ప్రభువుగారికి మీకు మర్మములేక దాఁచకుండ స్పష్టముగాఁ జెప్పెదను. మెహరున్నీసా పతిభక్తిగల భార్య. భర్త కెన్నఁడు ద్రోహముచేయదు. ఇది ముమ్మాటికి నిజము. మనము మిత్రులుగానె విడిపోదము. మన మింక మరలఁ గలసికొనము."

"సరే మన మిప్పుడు విడిపోదుము; కాని శాశ్వతముగా విడిపోము. మరల కలసికొందుము." అని కొంచె మాలోచించి సలీము పల్కెను.

దీర్ఘమయిన యీల యొకటి యంతఃపురములో వినబడెను. అది చెవిని బడఁగానె యిద్దరు లేచిరి. ఆ యీలసంగతి వారిద్దరు బాగుగా నెఱుఁగుదురు. ఆగదివెనుక స్ఫటికశిలాకల్పితమైన వాఁకిట నడుగుల చప్పుడులు వినఁబడెను. సశస్త్రభటుల వెలుఁగున, కత్తులు కైజారులు తళతళ లాడెను. కొన్నికొన్ని గోణగోణ ధ్వనులు వినవచ్చెను. అంతట నంతయు నిశ్శబ్దమయ్యెను. రాత్రి వాయువులు మందిరముల మీఁద వీచెను. యమునాతరంగములు కోటగోడలు దాఁటజొచ్చెను. సలీమునియొక్క కొజ్జాలచేతులలో నుండి యాయుధములు లాగివేయఁ బడెను. కొందఱు చంపఁబడిరి. అప్పుడే చావనివారు వెనుక దండింపఁ బడుటకు సిద్ధము చేయఁబడిరి.

ఏటి యావలియొడ్డునుండి తుపాకులు ప్రేలెను. సలీము గుఱ్ఱపు రౌతులను సామ్రాజ్యసైనికులు చుట్టవేసిరి. ఆచప్పుడు విని యువరాజు గడగడ వడఁకెను. రాకుమారుఁడు మొదటనుండియు భోగములలోఁ బెరిఁగెను. అతని శూరత్వము సారాగిన్నెలమీఁదనే కనఁబడెను. తండ్రి యొక్క దయాళుత్వముగాని, వివేకముగాని, దూరదర్శిత్వముగాని, యతని కించుకయుఁ బట్టువడలేదు. విజయము గలిగినప్పుడు పగసాధించి క్రూరుఁడగును; అపాయము వచ్చినప్పుడు మొదటనే పిఱికికండ గలిగి గడగడ వడఁకును. ఆతుపాకుల చప్పుడు విన్నకొలఁది భయముచే నతఁడొక స్ఫటికస్తంభమునకుఁ జేరఁబడెను. అతని మొగము స్ఫటికమువలెఁ దెల్లబడెను.

ఆసమయమున మెహరున్నీసా యెంతో ధైర్యము జూపెను. ఈధైర్యమే తిరువాతఁ గొండొక కాలమునకు విచ్ఛిన్నముగా నుండు సామ్రాజ్యమును నిలుపఁగలిగెను.

“రాకుమారా! పౌరుషము జూపుము. చక్రవర్తివి గాఁదలఁచు కొన్నావుగదా! ఆమేటి చక్రవర్తి కొడుకు నేనని బుజువు చేసికో

నుము. ఈ గుంతిపురములు స్త్రీలకైన మాకొఱకు గాని, శూరులకుఁ గావు. ఎంత ధైర్యముతో లోనఁ జొచ్చితివో యంత ధైర్యముతో వెలుపలికి వెళ్ళుము. వెళ్ళి దయాళువైన నీతండ్రిని నిర్భయముగఁ గలిసికొనుము. కలిసికొని మున్ను వలచిన యంగనను బ్రయాణసమయమునఁ గడసారి చూచిపోవుటకు వచ్చియుంటినని స్పష్టముగఁ జెప్పుము. మీతండ్రి సహజముగాఁ గృపాళువు. కల్మషము లేనివాఁడు. నీతప్పు గాచును. ఇంక నూరకుంటి వేమి? నిముసముక్రిందట నీధైర్యసాహసముల గురించి యెన్నో ప్రగల్భములు పలికితివి గదా! అట్లయిన నిలువుము. నీవు నీతండ్రి కభిముఖముగాఁ బోవఁ దలఁపవేని, ఆఁడుదాననైన నేనే యాయన దర్శనముజేసి, యింకముందు నేనెన్నఁడు నిన్నుఁ గలుసుకొనుట కవకాశములేని మిత్రునికై క్షమాపణ వేడుకొందును."

జంకుగొంకు నెఱుఁగని యా యాఁడుదాని ముందఱ, తన పిఱికితనము వెల్లడించినందుకు సలీము సిగ్గుపడెను. ఆమె పలుకులు ములుకులవలె మనసునకు వచ్చుటయు, నతఁ డెప్పటిగర్వముతో నుత్తరము చెప్పెను.

"మెహరున్నిసా! యోధునకు భయముండునా? నేను గొంచెము మొదట భయపడుట నిజమే. ఎందుకన, మనకుట్ర బైటపడిన తరువాత నీమందిరములలో నిన్నొక్కతెను విడిచి పోవలేక నీప్రేమము నిమిత్తమే భయపడితిని. నా పడవవాండ్రు సిద్ధముగా నున్నారు. నాగుర్రపురౌతుల నే నిప్పుడైనఁ గలిసికొనగలను. హిందూస్థానములో నా విక్రమక్రీడ లెల్లవా రెఱుఁగుదురు. యువరాజును జూచినతోడనే సామ్రాజ్యసైనికులు తప్పక జంకుదురు. అపాయకాలమున నిన్నొంటిగ నేవిడుతునా? విడువఁ గలనా?"

"అయ్యా! వేగిరపాటు విక్రమము కానేరదు. ఇట్టి తొందరపనుల వలన నీస్థితిని నీవు పాడుచేసికొందువు. మీకొజ్జాలు బంధింపఁబడిరి.

నదికిం బోవు ద్వారము మూయంబడినది. ఈపాటికి మీయాశ్వికులు కారాబద్ధులై యుందురు. ఆఁడుదాని మాట విని యామె సలహా నంగీకరింపుము. నీతప్పు రేపు మీతండ్రికి విన్నవింపుము. నీవు కోరి నప్పుడు కృపానిధియైన మీతండ్రి నిన్ను క్షమింపక పోఁడని నానమ్మకము. నావిషయమా—నాపుణ్యము నాది. ఆత్మసంరక్షణవిషయమై మెహరున్నీసా బాగుగ నెఱుఁగును. నేను షేర్ అఫ్గను భార్యను. నేఁటిరేయి పట్టపుదేవినైన యతిథిని. నన్నెఱింగినవారు నాకుఁ గోపము దెప్పించుటకు, నాతో విరోధపడుటకు నొప్పుకొనరు. ”

అని వేఱుప్రతిష్ఠలు లేని యొక యుద్యోగస్థుని భార్య గంభీరముగాఁ బలికెను. ఆమె తన బుద్ధివైశద్యమును, తన గొప్పతనమును, దెలిసికొని వానిచేత నావేశింపఁ బడినట్లు బలికెను. మహాపత్సమయమునఁ జెక్కు చెదరక నిలిచియున్న యాదివ్యసుందరవిగ్రహమును సలీము తెప్ప వాల్పక చూచి యక్కజపడి ధైర్యసాహసములకు మెచ్చి మరల నిట్లు పలికెను.

“ మెహరున్నీసా ! నీవు శాసించుటకుఁ బుట్టితివి. ఆ శాసనము జవ దాఁటకుండుటకు నేను బుట్టితిని. మహాసామ్రాజ్యము నీశాసనములకుఁ దలయొగ్గి మన్నించుకాలము వచ్చును. నీకోరిక ననుసరించి నిన్ను నేనిప్పుడు విడిచెదను. నీవు చూపినదారిని నడచెదను. కాని యొక్క యుపకారము కోరెదను. నేను పోకమును పిదే కడపటి యుపకారము. యువతీజనమునకు నీవు రాణివి ! ప్రభావంతమైన నీసుందరముఖారవిందము నొక్కసారి మనసారఁ జూడనిమ్ము ! నేను వెళ్లకమునుపు నీవాలు గన్నులతో నన్నొక్కసారి చూడుము ! ఈమందభాగ్యుఁడు, దేశద్రిమ్మరియై తిరుగుచు ననేక సంవత్సరములవఱకు హిందువులు తమ దేవుని విగ్రహమును బలె, నీవిగ్రహమును దన హృదయమునఁ బ్రతిష్ఠించుకొనును. ”

మెహరున్నీసా యాఁడుదిగదా! గర్వము, మర్యాదయును కవచములు సంరక్షించుచున్నను నామె స్త్రీహృదయమున నామాటలు నాటెను. నాటుటయు నించుక చలించి, "రాకుమారా! నేను తప్పు చేసితినేని యల్లా నన్ను క్షమించుగాక! నీ కట్టకడపటి కోరిక నేను నిరాకరింపఁ జాలను." అని బదులు చెప్పెను.

అంతట మేలిముసుగు మెల్లగ జాఱెను. జాఱుటయు నిరుపమాన తారుణ్యలావణ్యములకు నిలయమై సొగసులు గ్రుమ్మరించుచున్న సుందరవదనము బయల్పడెను. ఆనెమ్మొగములో నించుక లజ్జగలసి యుండెను. ఆలజ్జ ముఖచంద్రబింబమున కెంతో వింతవన్నె దెచ్చెను. కవనమునకు, గానమునకు, మెఱుఁపుదీగలంబోలు మిటారులకు ప్రసిద్ధి కెక్కిన పారసీకదేశమున నెందు వెదకిన నింతహొయలుఁగులుకు దివ్య సుందరముఖము లేదు. నీలాలవంటి నల్లకన్నులుగల హిందూదేశ పుత్రికలయందునైతము సమ్మోహనాస్త్రముం బోలునట్టి సుందరి లేదని చెప్పవచ్చును.

ఢిల్లీనగరములోని చిత్రకారులు లోకైకసుందరి సొబగును దంతము మీఁద మఱి యితరవస్తువులమీఁదఁ జిత్రింపవలెనని వృథాప్రయత్నములు జేసిరి. ఆజగజ్జ్యోతిని నానావర్ణములతో వర్ణించుటకై మహాకవులనేకులు వృథాప్రయత్నములు చేసిరి. యువతీసౌందర్యము కవులయొక్కయుఁ జిత్రకారులయొక్కయుఁ బరిశ్రమను బరిహాసించును. మెహరున్నీసాయొక్క సౌందర్య మామెతోఁ బుట్టి యామెతో నంతరించును.

ఆ సుందరీలలామయొక్క క్రొవ్వాఁడిచూపులు సలీము మీఁద మెల్లగా, మృదువుగాఁ బడెను. పడుటయు నారాకుమారుని హృదయము మేరమీఱి యుప్పొంగెను. కొన్నినిముషములలోనే మేలిముసుగు నా మొగమునావరించెను. సలీమునకది స్వప్నవృత్తాంతము వలె నుండెను.

౧౩

నరేంద్రుఁడు చదివిన యత్యద్భుత కథలకంటె నారాత్రి జరిగిన వృత్తాంతము లతనికి మహాశ్చర్యమును గొలిపెను. జలేఖసన్నిన పన్నుగడలోని రహస్యము తెలిసికొనుటకై యతఁడుచేసిన ప్రయత్నములు సఫలమయ్యెను. ఇప్పుడు తెరపైకి లేచెను. అంతయు విదితమగుచుండెను. ఆయమునాతీరమున నక్బరుచక్రవర్తియొక్క బుద్ధికుశలతవల్ల నిర్మింపఁబడిన యా విచిత్రభవనములలోని కతనికిఁ బ్రవేశముగలిగెను. ఆభవనములు కుతూహలానందకరములు గదా! చక్రవర్తి ప్రతిదినము దర్బారు జరుపునట్టి మందిరముల సమీపమున ననఁగా లోపలికోట కావల నతిథులనిమిత్తమై కట్టఁబడిన సౌధములో నతనిబసగదా. రాణులయొక్కయు, బేగములయొక్కయు నంతిపురములలోఁ బ్రవేశముగలిగెనుగదా. అక్బరు చక్రవర్తి రాణులలో నగ్రగణ్యయు, యువరాజగు సలీముతల్లియునై జగత్ప్రసిద్ధికెక్కిన జోధుబాయి దేవిని జూచుభాగ్యము గలిగెనుగదా. అదివఱకే హిందూస్థాన మంతట తన రూపురేఖా విలాసముల విషయమై యశస్సు సంపాదించిన యా పారసీకయువతిని సందర్శింపఁబోవుచున్న యువరాజుననుసరించి వెళ్లెనుగదా. యువరాజు పన్నుగడలు భగ్నమగుట గన్నులారఁ జూచెనుగదా! అదియంతయు నయినతరువాత, నటమీఁదఁ దనగతి యేమి కాఁదలఁచియున్నదో యని నరేంద్రుఁడు మిక్కిలి యాతురతతో నిముసమొకజాముగాఁ గడపుచుండెను.

యువరాజు వెళ్లిపోయినతరువాత జలేఖయు, నామె మిత్రమును లోపలికి రావలసినదని యాజ్ఞాపింపఁబడిరి. స్త్రీవేషమును దాల్చిన నరేంద్రుఁడు భయపడుచు నిలిచెను. మేలిముసుగులోనుండి యా పారసీకయువతి యాతనివంక నొకసారి చూచెను. అంతలో నతఁడు

కొంచెము ధైర్యము దెచ్చుకొని నిర్భయముగా నిలువంబడి చేతులు జోడించి యామెయాజ్ఞల నిరీక్షించుచుః దలవంచి నేలజూచుచుండెను.

అతనింజూచి రాజకీవితో నామె యిట్లనియె: "ఆయాడవేసము తీసివేయుము. అది మేటి జోదునకుఁ దగనిది. ఈ వేషముతో పురుషుఁడు దాఁగఁడు."

అంతట నరేంద్రుఁడు గదివిడిచి యావలకుఁబోయి మరల వీరపురుషోచితమైన వేషముతోఁ బ్రవేశించెను. అప్పుడు మెహరున్నీసా వానిఁజూచి వెండియు నిట్లనియె: "బంగాళాదేశములోని యొక పురాతన సంస్థానమున కధిపతియై, చక్రవర్తి కొలువులోనుండి, యుద్ధమున గాయపడి స్మారకములేని స్థితిలో నిక్కడికిఁ దీసికొనిరాఁబడిన యువకుఁ డితఁడే గదా!"

"చిత్తము దేవి!" అని జలేఖ బదులు చెప్పెను.

"ఆఫ్ఘనులు సామ్రాజ్యమున కలఁజడి గలిగించిననాఁడు, రాజా తోడర్‌మల్లుగూడ జయమువిషయమున సందేహించిననాఁడు—ఈతని తాత రాజభక్తి తత్పరుఁడై చక్రవర్తియండను నిలిచెనుగదా?"

ఆమాటకు జలేఖ బదులు చెప్పలేదు. నరేంద్రుఁడు మాత్రము వినయముతో నిట్లనియె:... "మహాదేవీ! సామ్రాజ్య సైనికులకు మా సంస్థానముజేసిన సాయము మిక్కిలి తక్కువ. కాని, మాతాత చక్రవర్తి పక్షమున నిలిచి సర్వస్వముఁ గోల్పోయెను. ఈ మీసేవకుఁడు గూడ పనివచ్చినా వెనుకదీయఁడు."

అనవుడు మెహరున్నీసా యిట్లనియె: "ఈదేశపుభాష తిన్నగా రాకపోయినను నీ యోధుఁడు చక్కఁగానే మాటలాడుచున్నాఁడు. జలేఖా! ఇతనికి మొట్టమొదట కోటలోఁ బ్రవేశమెట్లు గలిగినదో చెప్పుము."

"అమ్మా! ఇతఁడు జీవింపఁడని మానసింగు మహారాజు వైద్యము

చేయించుటకై యితనికి కోటలో బసయిమ్మని సిఫారసుచేసెను. మానసింగురాజుగారి మేనత్త,—మన చక్రవర్తిగారి పట్టపుదేవి—దిక్కులేని యీబంగాళాయువకునికి మందిచ్చుటకు, దమ సొంతవైద్యులను బంపి యతని యారోగ్యవిషయములను దరుచుగాఁ గనుఁగొనెను."

"గొప్పరాణుల యనుగ్రహమునకుఁ బాత్రమైన యీపడుచువీరుఁడు ధన్యుఁడు. చక్రవర్తి కొలువుచేసి ప్రాణముసైత మాయనకై ధారవోయఁదలఁచిన వీరకుమారుల నెట్లు గౌరవింపవలయునో రాజపుత్ర కుటుంబములకుఁ జెందిన రాణులుఁ బాగుగా నెఱుఁగుదురు."

అనవుడు నరేంద్రుఁడు నేల సాగిలఁబడి యామెకు మ్రొక్కెను.

అంతట మెహరున్నీసా మనోజ్ఞమైన కంఠస్వరముతో నిట్లు బలికెను:—"ఆరాణుల యనుగ్రహమునకుఁ దోడుగా నితనికి సంరక్షణముగూడ బాగుగా జరిగియుండును. ఆముసలి హిందూవైద్యులకంటె జోద్బాయిరాణిగారి తార్తారుబానిసయొకర్తె యెక్కువ శ్రద్ధతో రేయింబవళు లితనికుపచారములు చేసెనని నేనువింటిని. అదినిజమా?"

అంతట జలేఖమొగ మెఱ్ఱవాఱెను. కాని, యామె వినయముతోనే ప్రత్యుత్తరమిచ్చెను—"అమ్మా! మీకుఁ దెలియని దేమున్నది? నేను ప్రతిరాత్రి రోగియొద్దకువెళ్లి యతని దేహస్థితి దెలిసికొని తమకు విన్నవింపవలసినదని మహారాజ్ఞిగారు నాకుత్తరువిచ్చిరి."

"జలేఖా! వివరములనుగురించి నిన్నడుగను. మీరాణిగారివద్ద నుండి వెళ్లి రాత్రి ప్రొద్దుపోవువఱకు నీవు తిరిగి వెళ్లకపోవచ్చును, లేక యాపడుచు జోదుమీఁద నాపరిచారికకెక్కువ జాలియుండి యతనికడ జాలసేపు గూర్చుండి యుండవచ్చును. దాని కేమిలే!"

జలేఖమొగము మరల నెఱ్ఱపడెను. కాని, స్థలమెఱిఁగి మసలవలెనుగనుక కోపమడఁచుకొనెను.

అంతట మెహరున్నీసా కంఠముమార్చి యిత్తెఱంగునఁ బలికెను—

"ఓయీ! నీవృత్తాంతము నాభర్తవలన నెఱిఁగితిని. విని యీకోట లోనే నీవున్నావని తెలిసి, యీరాణి యంతఃపురమున నిన్ను జూడఁ దలఁచి మాఱువేషము వేయించి పిలిపించితిని. జలేఖ సాహసకారాలు. నా యాజ్ఞ భక్తితో నెరవేర్చినది. దాని యజమానురాలికిఁ గాని, మఱియెవ్వరికిఁగాని తెలియకుండ నిన్నుఁ దోడ్కొనివచ్చినది. ఎంత శూరునైన గజగజ వడకింపఁజాలు మహాసాహసమును నీవుగూడఁజేసితివి. నాకోరిక దీర్చినందుకు నిన్ను నేను మెచ్చుకొనుచున్నాను.

మేము బంగాళమునకు వచ్చుచున్నాము. అదిమాకుఁ గ్రొత్త దేశము. మాకచ్చట మిత్రులులేరు. నాభర్తగారు నీమైత్రి గోరుచున్నారు. అవసరమైనప్పుడు నీసాయము మేము పేక్షింపవచ్చునా?"

మెహరున్నీసా తన యాజ్ఞను కోరికగా మూర్చియెట్లు చెప్పవలెనో యెఱుఁగును. అందుచే వేఁడినెత్తురు శరీరములోఁ బ్రవహించుచున్న యోధుఁడెవ్వఁడు నామెయాజ్ఞను నిరాకరింపఁడు. సురేంద్రుఁడా పలుకులు విని నేలఁ జాఁగిలఁబడి మ్రొక్కి కత్తిపిడి నామెకు విధేయతజూపుటకై యందించెను. ఆమె కత్తిపిడి స్పృశించి, ఖడ్గమును బట్టుకొన్న యాశూరుని హస్తముగూడ కావలెననియే స్పృశించెను. ఆస్పర్శ యాతని మేను గగుర్పడఁజేసెను. దానంజేసి విచిత్ర చరిత్ర గల యా యంగనయెడ నతఁడు పరమభక్తుఁడై యుండెను.

వెండియు మెహరున్నీసా యిట్లనియె—"నాభర్త బర్ద్వానుమండలములో జాగీరుదారుఁడు. దానికి మీ సంస్థానమునకు దూరమెంత?"

"మేము సామాన్యముగా మంచినడ పడవలలో నేఁటిమీఁద నొక నాఁడు ప్రయాణముచేసి, యచ్చటనుండి మఱియొకనాఁడు బర్ద్వానుకు మెట్టమీఁదఁబోవుదుము."

"నీవంటి పడుచుజోదునకు నదియొక దూరముగాదు. మాబర్ద్వా నుగృహద్వారములు వీరనగరప్రభు వెప్పుడు వచ్చినను తెఱచియే

యుంచఁబడును. అతనిని సగౌరవముగా మే మాదరింపఁగలము.” అని మెహరున్నీసా నవ్వుచుఁ బలికెను.

“మీ ప్రభువుగారి పరిచయమును జేసికొనుటకు మీరు నాకు సెల వియ్యవలెను. అదినాకు మిక్కిలి గొప్పగౌరవము.”

“తోడిజాగీరుదారుని జూచుటకు నీవుగూడ జాగీరుదారుని హోదా తోనే యాయన దర్శనమునకు రావలెను. మీ దేశాచారమునకు విరుద్ధము కాని యెడల నీ భార్యనుగూడ నీతోఁ దీసికొనిరమ్ము. ఈ మహమ్మదీయసోదరి యామెను గౌరవముగ సన్మానించును.”

అన నరేంద్రుని మొగము చిన్నవోయెను. అతఁడు వినఁబడి వినఁ బడనట్లు మెల్లగా “బేగంసాహెబా! నాకు వివాహము కాలేదు. భార్య లేదు” అని ప్రత్యుత్తరమిచ్చెను.

అతని మొగము చిన్నవోవుటఁ గనిపెట్టి యతని వృత్తాంతముఁ దెలిసికొనవలయునని కుతూహలము గలదై యిట్లనియె—“శూరుడా! నా తప్పు మన్నింపుము. ఈ దేశమున నీ వయసువారు వివాహము గాక యుండరు. మీ సంస్థానాధిపతులు తమసంస్థానములను, దమ కుమారులకు సక్రమింపఁజేయవలెనని కుతూహలపడు చుందురుగదా! నీవిషయములో మాత్రము దైవసంకల్పము విపరీతమైనది గాఁబోలు! ఈ విషయములు నీకు విచారము గలిగించునేని—ఇఁక నేనామాట దలపెట్టను.”

“దేవీ! నేను చిన్నవాఁడనై యుండగానే సేనలో జేరితిని. నాఁట నుండి మఱల నే నింటికిఁ బోలేదు.” అని స్వల్పముగా నతఁడుత్తరము చెప్పెను. మృదుస్వభావముగల యంగనారత్న మగుటచే మెహరు న్నీసా యాప్రసంగము గట్టిపెట్టి విషయము మార్చెను.

“ఓయీ! మీ సంస్థానమువలెనే ప్రాచీనములై, బలదర్పములు గల యితరసంస్థానములు గూడ బంగాళములో నున్నవా?”

"మా సంస్థానమువలె పురాతనములయి రాజభక్తిగలవియెక్కువ లేకున్నను మా దానికంటె భాగ్యవంతములైన సంస్థానము లనేకములు బంగాళములోఁ గలవు. జమీందారులు చక్రవర్తికి పేష్కషు చెల్లించి, తమ సంస్థానములలో నల్లరులు లేకుండ శాంతి నెలకొలిపి, చక్రవర్తినిమిత్తము సేనల నిలిపి పోషించుచుందురు." అని నరేంద్రుఁడు గర్వోక్తిగాఁ జెప్పెను.

"నేను నట్లేవిన్నాను. ప్రజలయొక్కయు, వారి నాయకులయొక్కయు భక్తివిశ్వాసములమీఁద నాధారపడియున్న సామ్రాజ్యము ధన్యమైనది. మీ సంస్థానమంత పెద్దవి బంగాళములో మొగలాయి ప్రభువులక్రింద, నాఫ్ఘనుప్రభువుల క్రిందనున్నవని వింటిని."

"ఔనాలాగె! పూర్వకాలము నుండియు నాఫ్ఘను నాయకులు పెద్దసంస్థానములు సంపాదించుకొని పాలించుచున్నారు. మనచక్రవర్తిగారుగూడ నీ నడుమ కొండలకు క్రొత్తజాగీరులు దయచేసినారు. నీ భర్తగారి వంటి శూరశిఖామణులు మాత్రమెవ్వరును లేరు. మహామ్మదీయప్రభువులు యుద్ధప్రియులై హిందూజమీందారుల నుండి శిస్తు వసూలు చేసికొని, వారిజోలికిఁబోక ప్రజలకు పాలకులకు సంబంధము చెడఁగొట్టక సుఖముగా నుందురు."

"శూరుఁడా! జమీందారుఁడా! నీ సంగతి నాకుఁదెలిసినది. నీ వింతగాఁ జెప్పినందుకు నీకు నేను కృతజ్ఞురాలను. బంగాళములోఁ బుట్టిపెరిగిన యతినినుండి నేను కొన్నిసంగతులు తెలిసికొనఁదలఁచితిని. ఇతరులకంటె నీ వవి చక్కఁగాఁ జెప్పఁగలవు. ఒకయోధుని, తనమగనికిఁ బరిచయములేని వానిని, నర్ధరాత్రమున, నావంటి ఘోషాపడఁతి కలిసికొని మాటాడుట యాచారవిరుద్ధము. మాస్థితినిబట్టి యిట్టియవసరము లప్పుడప్పుడు వచ్చుచుండును. మా జాతిస్త్రీలు సింహాసనమునెక్కి రాజ్యముచేసి, సేనలుగూడ నడిపినట్లు నే నెఱుఁగుదును."

ఇట్లు మాటాడిన యీసాహసురాలు భవిష్యద్దశను మనసులో నుంచుకొని మాటాడియుండునా! ఆసియాఖండములో నెల్ల మహోజ్జ్వలమైన సామ్రాజ్యసింహాసనము నెక్కి మహాసేనల దాను నడుపఁగలసమయమువచ్చునని యీమె మనస్సులో భావించియుండునా ?

అంతటఁ గొంతసేపూరకుండి మెహరున్నీసా మరల నిట్లడిగెను.—

" ఓయీ, జమీందారుఁడా! బంగాళములోని జమీందారులు పరస్పర కలహములు గలిగి చక్రవర్తి కృత్యములు మఱచి తమలోఁ దాము పోరాడుచుందురని వింటిని. నిజమా ?"

" పురాతన సంస్థానములకు తరతరములనుండి వైరములున్నవి. అందుచే నప్పుడప్పుడు జమీందారులు పోరాడుకొనుచుందురు. కాని యెవ్వరును జక్రవర్తి కృత్యములయెడల నిర్లక్ష్యముగఁ జూపరు."

"అయితే నీ సంస్థానమున కెవ్వరితో నైన ప్రాతవైరమున్నదా !"

" ఓమహాదేవీ! మాకును, మాపొరుగుననున్న దేవీపురసంస్థానమునకును మత్సరము తరతరములనుండి గలదు. మూఁడువందల యేండ్లనుండి మేము శత్రువులము. అయినను మేము పరస్పరగౌరవము గలిగి చక్రవర్తిపని భక్తితోఁ జేయుదుము. మచ్చరముగల యీ సంస్థానములను గలుపుటకు నడుమనడుమ వివాహసంబంధములు గూడ గలవు.

"జమీందారుఁడ! గొప్పవంశస్థులట్లె చేయవలెను. కాని, సంబంధములమాట చెప్పితివిగనుక నొకమాట యడుగ కుతూహలముగు చున్నది. మానసింగురాజు నిన్ను తనయధీనము జేసికొనకమునుపు దేవీపురసంస్థానపు బాలిక నెవతనైన నీవు స్వీకరింపలేదా ?"

నరేంద్రుడుఁ డాపలుకులువిని తలవంచుకొని నేలజూచెను. రోషవిషాదములచే ముఖమరుణారుణమయ్యెను. అద్భుతప్రజ్ఞగల యీ యంగన, పూర్వవృత్తాంత మెఱుఁగునా! మందహాసగర్భితమైనక్రూరత్వముతో పచ్చిపచ్చిగా నున్న యతనిహృదయ వ్రణమును రేఁపఁదలఁచు

కొన్నదా ? అతఁడు నోట నుచ్చరించుట కిష్టములేక హృదయమున దాఁచిన రహస్యమును బలవంతముగఁ జెప్పింపఁదలఁచుకొన్నదా ? నరేంద్రుఁడా ప్రశ్నకు వినయముతోను ధైర్యముతోను బ్రత్యుత్తరము చెప్పెను.

"పిల్లవాఁడు స్వప్నములు పెక్కు గనుచుండును. పెద్దవాఁడైన తరువాత వానింగురించి తలంపఁగూడదు. యుద్ధసైనికుఁడైన వీరుఁడెన్నో యాశలు, భంగపాటులు గలిగియుండును. అట్టి గొడవలు మీవంటి జనానాస్త్రీలు వినఁదగినవి కావు.

"వీరుఁడా ! అవి నీలోనే యుంచుకొనుము. నీమనస్సునకు నొప్పి గలిగించునట్టి విషయములు చెప్పుమని నేను నొక్కి యడుగను. నేను నిన్నిక్కడికి పిలిపించి, యపాయకరమైనస్థితిలోనికిఁ దెచ్చితిని. నా కోరిక దీర్చుటకు నీవు నతిసాహసము చేసితివి. మన సమాగమమునకు నానవాలుగా నీయుంగరము నీయొద్ద నుంచుకొనుము. పౌరుషశాలివైన వీరనగరప్రభువుకడనుండి మేము ముందెప్పుడైన సహాయమపేక్షించుసమయము రావచ్చును."

అని మెహరున్నీసా తన పీఠమునుండిలేచి యుంగర మిచ్చెను. నరేంద్రుఁడు వినయమున మోకాళ్లపై గూర్చుండి యామెకు నమస్కరించి యామె మృదుహస్తస్పర్శముచే రెండవసారి ధన్యుఁడై యంగుళీయకమందుకొనెను.

"జమీందారుఁడా ! లెమ్ము. వెళ్లుము. నీవు నోట నుచ్చరింపఁజాలని రహస్యవిషయమును, నాస్త్రీనేత్రములు నీమొగమున కనిపెట్టినవి. చెప్పఁజాలని కోరికలు మనస్సున నిలుపుకొన్న యౌవనశాలిని స్త్రీహృదయము గౌరవించును. నీజీవితము నొక గాఢవిచారము మలినము చేసెనేని, యది నీచరిత్రమును బరిశుద్ధము జేసి బలపఱుచును. [illegible] భార్యవలన స్త్రీహృదయము నాకర్షించవేని యాప్రణయము[illegible]

నీజీవితమును భోజనము చేయుఁగాక! నామాటనమ్ము. బలవంతుఁడై గొప్పవాఁడై న వాఁడు సెవేను తల్లియొక్కగాని సోదరియొక్కగాని ప్రియురాలియొక్క గాని, కూతురుయొక్కగాని ప్రేమకు లోనుగాని యెడల వాఁడు సగము మనుష్యుఁడుగాని నిండుమనుష్యుఁడుగాఁడు. అల్లా వానిని సంపూర్ణమనుష్యుని జేయ మఱచియుండును.”

౧౪

జలేఖయు, సౌమిత్రియును మొదటఁగోటఁ బ్రవేశించిన ద్వారము కడకు వచ్చునప్పటికి మూఁడు నాలుగు ఘడియల రాత్రి మాత్రమె యుండెను. తలుపు తాళము వేయఁబడెను. ద్వారరక్షకుఁ డక్కడ లేఁడు.

అదిచూచి జలేఖ తనలో నిట్లనుకొనెను:—“ఇది చేయవలెనని చేసినది. ఇది వానిపని. గోడపైని దాటవలెను; నదివైపు గుమ్మమునననయినఁ బోవలెను. రెండవదే మంచిది.”

ఒక్కప్రశ్నయైన నడుగక నరేంద్రుఁడు నిశ్శబ్దముగాఁ దారిపొడుచువెంట మలుపులు దిరుగుచు, మెట్లెక్కుచు దిగుచుఁ బోయెను. రెండుబిందెలు పుచ్చుకొని నదీద్వారముకడకుఁ బోయి గడియలుతీసి, వారు తలుపులు దెఱచిరి. ఆచీఁకటిలో నీళ్లు తెచ్చుకొనుటకు వచ్చిన యంగనలవలె యమునయొడ్డున వారు నిలిచిరి.

నరేంద్రుఁడు తనయవస్థ మహాపాయమధ్యమం దున్నదని గ్రహించెను. అంతలో జలేఖ నవ్వుటచేత నతని యాలోచన లాగిపోయెను.

“జలేఖ! ఈమకాలపు వెఱ్ఱినవ్వెందుకు?”

“నీవెవరవో, నీనెఱుఁగుదువో లేదో యని నాకు నవ్వువచ్చినది.”

“పిల్లా! నీసహవాసములో నుండుటచే నేనెవఁడనో నాకే సరిగా

తెలియకున్నది. గంటక్రిందట నేను నీతోడఁబుట్టినదానను, పరీక్షానై యుంటివి."

"కాని, నా సోదరి, పరీక్ష యింతప్రొద్దుండఁగానే నీళ్ళకెన్నఁడు రాదు."

"నేను యోధుఁడను. నాటకము లాడఁజాలనుసుమీ!" అని మోటగా బదులు చెప్పెను."

"కాదు. ఆయోధుఁ డపతలివాఁకిలిలో నతిథుల మందిరమునఁ బందుకొనియున్నాఁడు. చక్రవర్తిగారి జనానాలో గనఁబడినపక్షమున, నతని తల తీయఁబడును."

"అట్లయిన నీవు నన్నాజ్ఞాపింపుము. విధేయుఁడనై యుందును."

"కాదు. అక్కా, నాసిమా! మన మిద్దఱము తోడిబానిసలము. ఆజ్ఞాపించుటకు నేనెవతను? నేను జోద్బాయిని గొలుచుచుంటిని; నీవు మెహరున్నీసాయొక్క బానిసవు. మన మిద్దఱము నీళ్లు తెచ్చుటకై యిక్కడికి వచ్చితిమి తెలిసినదా?"

ఎంతో విసిగియున్నను నరేంద్రుఁడు పక్కున నవ్వి యిట్లు బదులు చెప్పెను—"తెలిసినది. జన్మజన్మములకు, ఆడవేషము మాత్రము నాకు వద్దు."

"అక్కా, నాసిమా! నీవెంత యందవికారమైనపిల్లవే. నీ తల వెండ్రుకలన్నియు నొకప్రక్కకే జాఱుచున్నవి. చిన్నప్పుడు మీ యమ్మ తల తిన్నగా ముడివేసికొనుటయైన నేర్పలేదఁటే. నే సరిగా ముడిచెదను—అలాగు—ఇలాగు—అలాగు, ఇప్పుడు సరిగా నున్నది. నీరవిక కొంచెము క్రిందికి లాగుకో! నీకొమ్ము క్రమ్ముటలేదు. ఎంత సిగ్గుమాలినపిల్లవే! నీళ్లబిందె తలమీఁద కుదురుగాఁ బెట్టుకో. ఎడమ చేయి [illegible]బెట్టుకో. ఎడమకాలు ముందుబెట్టు. నడుచునప్పుడు కుడి [illegible] [illegible] మంచియంతఃపురదాసివి

కాఁగలవు. నీయజమానురాలైన మూబేగము మఱికొన్ని మంచి యుంగరములు బహుమాన మిచ్చును."

ఆపరిహాసమున్ సైఁపక తన్నుగతాళిచేయుచున్న జలేఖ నెత్తిమీఁద నీళ్ళబిందె పాఱవేయవలెనని నరేంద్రుఁడు తలంచెనుగాని, యుద్రేక మణఁచుకొని యొకప్పుడు రాళ్లదెబ్బలు తగిలిపడుచు, నొకప్పుడు కాలితో నీళ్ళు చిమ్ముకొనుచు జలేఖ వెంటనరిగెను.

ఏటివైపున గస్తీ తిరుగుచున్న యారెకుఁ డొకఁడు వారి నాపెను. అప్పుడు జలేఖ తన మిత్రమును వానికిఁ జూపి "ఈమె నాసిమ! మెహరున్నిసా బేగముగారిదాసి, నేను జోద్బాయిరాణిగారి దాసిని. జలేఖను" అని చెప్పెను.

అందు కారెకుఁ డిట్లనియె. "ఈనీగరున కీమె క్రొత్తది. నేనామె నెఱుఁగను. నేను మన్సూరు సెలవుచొప్పున వెళ్లెదను. ఈ రాత్రి క్రొత్తపడఁతులను వెలుపలినుండి లోపలికి, లోపలినుండి వెలుపలికి పోనీయ వద్దన్నాఁడు"

నరేంద్రుని గుండె తటతటఁ గొట్టుకొనెను. ఆఁడుదుస్తులలో నణఁగి యున్న కత్తిమీఁది కతని చేయి వెళ్ళెను. జలేఖ సర్వమెఱిఁగినది గదా ! సమయస్ఫూర్తిగా నామె యిప్పు డిట్లనియె—

"అక్కా, నాసిమా! మీ యజమానురాలి యుంగరము జూపుము. ఈమూనవాలు నతఁ డొప్పుకొనకపోయినయెడల, రాణిగారికి, బేగము గారికి నతఁడే జవాబు చెప్పుకొనును."

నాసిమ యంగుళీయకము జూపెను. ఆరెకుఁడు తలయొగ్గి సలాము చేసి వారిని పోనిచ్చెను.

అట్టి యాటంకము రెండుమూఁడు త్రోవలో వారికిఁ దటస్థించెను. జలేఖ తనలో "ఇది వానిపనే. వాఁడు వల విరివిగా పన్నినాఁడు. కాని చేఁప లందులో పడవు. తప్పించుకొనకపోతినా నేను తార్హార

పిల్లను గాను.'' అని యనుకొనెను.

అంబరు రాజపుత్రియొక్క రసపుత్రపరిచారికలు వారి యలవాటు ప్రకారము రాత్రి ప్రొద్దుపోగానే యేటికి వచ్చిరి గాంబోలు! వారు కుండలు నీలాటిరేవులోఁ బెట్టి యేదో మాటలాడుకొనుచుండిరి. వారి మాటలు జలేఖాకు వినఁబడెను. ఆఁగి యామె వినెను. ఆ కంఠము లామె యెఱుఁగును. వెంటనే యొక పన్నుగడ పన్నెను.

“ఏమే నాసిమ! నీబట్ట తడిసినదేమి? కుండ చిల్లిపడి నీరుకారు చున్నది. గోడ దగిలి పగిలినది గాంబోలు. అది యావలఁ బాఱ వేయుము.''

“జలేఖా! ఈ యొగతాళి చాలుఁలే. ఇదిగో కుండ పాఱవేసితిని. నే నిఁక నేమి చేయవలెనో స్పష్టముగాఁ జెప్పుము. కొందఱు స్త్రీలు మనముందఱ మాటాడుచున్నారు. మనము వాండ్రను తప్పించుకొని పోవలెను.''

“వాండ్రను మనము కలుసుకొనవలెను. నెత్తిమీఁద కుండ పెట్టు కొనుటయైన తెలియని తెలివితక్కువపిల్లకు వాండ్రేదైన సాయము చేయుదురు.''

“జలేఖా! నీకు పిచ్చియెత్తినదా యేమి? వాండ్రను మనము తప్పించుకొని పోవలెను. లేదా, మన గుట్టు బయలుపడును.''

“కాదు. మనము వాండ్రసాయము బొందవలెను. పిచ్చిపిల్లా! అంతగా మాటలాడకుము. నీపని యంతయు నేను చేసెదను. నన్ను విడిచిపెట్టుము. నీవు ఇక్కడికి క్రొత్తదానవు; తెలివితక్కువదానవు.''

“ఓ బాటసార్లులారా! జాగ్రత్త. ఇక్కడ మానీటికుండలున్నవి.'' అని యొక రాజపుత్రస్త్రీ వారిని మందలించెను.

“అక్కా! నన్ను, నీనెచ్చెలులను నే నెఱుఁగుదును. జాగ్రత్తగానే యుందును. అంబరురాణిగారి భవనమునకుఁ జేరినవారు మీరు.

నామాటనుబట్టి మీరు సన్ను తెలిసికోలేదా ?" అని జలేఖ మెల్లగ బదులు చెప్పెను.

"ఔనౌను ! నేనెఱుగుదును. నీవు జోధ్పూరురాణిగారి దాసివి"

"ఔను ! ఈమె నాసిమ. మెహరున్నీసాబేగముగారి దాసి. ఈమె యీనడుమ పారసీకదేశమునుండి వచ్చినది."

"సరిసరి ! ఈమె నీతోఁ గూడ నీళ్లు తెచ్చుకొనుటకు వచ్చినదా ? మీరు సావధానముగా నీళ్లు తెచ్చుకొను రేవు విడిచి చాల దూరము వచ్చినారే."

"కోట కావలివైపున జబ్బుతో పడియున్న జమీందారుని యారోగ్యవిషయమై తెలిసికొనుటకు రాణియాబేగముగా రామెను బంపెను. అవతల తలుపులు మూసియున్నవని యీపిల్ల చెప్పుచున్నది. అందుచేత ఏటిగుమ్మమున వచ్చినది."

"ఔను, జలేఖా ! అది నిజమె. ఈరాత్రి యన్నితలుపులకు తాళ ములు వేసినారు. సలీముగారి కొజ్జా లందఱు పట్టుబడిరి. ఇప్పు డాయ నయే మిక్కిలి యపాయస్థితిలో నున్నాఁడట ! సలీముగారు నేటిరేయి యెవరినో మాఱువేషముతో మెహరున్నీసాబేగముగారి జనానాకు బంపిరని చెప్పుకొనుచున్నారు. ఈమాట నీవు వినలేదా ?"

"ఏదో పోరాటము జరిగినట్లు ధ్వని వినిపించినది. కాని, అదేమి టని నావంటి తాత్పారదాసి విచారింపఁగూడదు గదా ?"

"ఔను జలేఖా ! కాని, యీ వార్త మా యంబరురాణిగారికిఁ దెలిసినది. అప్పుడు నేనక్కడ నుంటిని. కాని, ప్రొద్దు పొడవకముందే యీ రహస్యవేషధారిని పట్టుకొని తీరుదునని యీ మాయలమారి మన్సూరు ప్రతిజ్ఞ చేసినాఁడు."

"అక్కా ! ఔను. అతఁడు పట్టుకొని తీరును." అనినవ్వుచు జలేఖ పలికెను.

“ కాని, యూదారిని బోయినయెడల యీ నాసిమా, కోట కావలి భాగము జేరలేదు.”

“ ఔను! నేనామెతో నట్లే చెప్పితిని. ఆమె పారసీకపడుచు. మన మాటామెకుఁ దెలియదు. మెహరున్నీసాబేగముగారి పనికత్తెలు తరుచుగా దారి తప్పుచుందురు. వాళ్ళవి మట్టితలలు ? ”

“ ఈ పారసీకయువతి చూడఁగా మట్టితలపడుచులాగు కనఁబడదు. ఈరాత్రివేళ నీమె యీ యేటికడకు మరేదో పనిమీఁద వచ్చియుండును. ఏదో రహస్యమైన పనిమీఁద రావచ్చును! ”

ఆచమత్కారవాక్యము వినఁగానే యందఱు పక్కున నవ్విరి.

అనవుడు జలేఖ యిట్లనియె—“ ఆలాగైన యుండవచ్చును. తార్తార పిల్లలమైన మేమీ పారసీకపు యువతులను సరిగా నమ్మము. వారు తఱుచుగా వలపుగాండ్రను గురించి పాట పాడుచుందురు. వాండ్రు రాజస్థాన స్త్రీలవలె వివేకముగాని, సద్గుణముగాని, కలవాండ్రు కారు. ఈ మట్టితల పిల్లగూడ నేఁటిరాత్రి యెవరో పారసీక యువకుని జూచి వానిని వలచియుండును. నాసిమా! నీ వేమందువు ?”

నరేంద్రుఁడు వారించుటకు వీలులేని జలేఖ మోటమాటలకు విసిగి పెదవులు కఱచుకొనెను, కాని కాలవశమున నూరకుండవలసి వచ్చెను.”

వెండియు జలేఖ యిట్లనియె—“ ఈమట్టితల పడుచు మాటాడదు. ఈ నడుమనే పారసీకమునుండి వచ్చినది. మన మాట తెలియదు.”

“ కాదు. జలేఖా ! ఈ పారసీకయువతికి నీమాట తెలుసును. కాని తనగుట్టు దాచుకొనుట యెఱుఁగును. ఈ తెల్లవాఱుజామున విరహవేదనకు తాళజాలక, రాధ కృష్ణుని వెదకుకొనుచు యమునాతీరమునకు వచ్చినదని తోఁచుచున్నది.”

“ ఈమె కృష్ణునికొఱకు ఈలవేయవచ్చును. కాని యీమాయన్న [illegible]వలె పొడుగుగాను, అందవికారముగానున్న యీపడుచుమ

మోహించి రాఁడు.” అని జలేఖ బదులుచెప్పెను.

అప్పుడు సందరును వికవికి నవ్విరి. నరేంద్రునకు మహాగ్రహము పెంపొంద నోపిక పోవుచుండెను.

“గాయపడి వెలుపలి కోటలోనున్న యాతూర్పు దేశపు జమీందారునిమాట యేమైన తెలిసిన దేమో చెప్పుము.” అని జలేఖ యడిగెను.

“జలేఖా! తెలిసినది. ఆయన అంబరురాజగృహములోనున్నాడు. మారాణిగారి వైద్యులే మందిచ్చిరి. ఇప్పుడు నెమ్మదిగా నున్నది. ఆతఁడు కోట విడిచి రేపు పోవును. మానసింగురాజు తనమేనత్త కట్టి వర్తమాన మంపినాఁడు.”

“అక్కా! అట్లయిన ఈకొంటెపిల్లకు త్వరగా సాయముచేయుము. ఆ జమీందారుఁడు వెళ్ళకమును పీమె యాతనితో మాటాడవలెను. తూర్పు దేశములకుఁ బోవఁదలఁచుకొన్న మెహరున్నిసాబేగము, ఆతూర్పు దేశపు జమీందారునకు సవో హుకుము లీమె ద్వారా బంపుచున్నదని నేననుకొన్నాను. ఆబేగముగారి యాజ్ఞ చెల్లింపదేని— యామె యీమెతల తీయించును.”

“ఆగ్రానగరమునకు నీ క్రొత్తపిల్లలు వచ్చుట నాకిష్టములేదు. కాని జలేఖా నీనిమిత్త మీమెకు నేను సాయము చేసెదను.”

“అక్కా! నీవు జాలిగుండెదానవు. మా రాణిగారుకూడ నీవంటే యెంతో గౌరవము. నీవు తలచుకొంటే యన్ని తలుపుల తాళములు తీసి వేయుదురు.”

“జలేఖా! నిజమే. మాతలుపులు తెఱచుటకు నాదగ్గఱ తాళము చేయి యున్నది. ఈపిల్లను అంబరు రాజగృహమునకు పోవుదారిలో విడిచెదను. అక్కడినుంచి యామె పోఁగలదు.”

“ఆపని చేయగలదు. అక్కా! నీకు దండము. రాజపుత్రస్త్రీ

హృదయ మెప్పుడును జాలిగలదే. మా జోద్పూరురాణిగారు మీ యంబారాణిగారికి చాలాచాలా అడిగినదని చెప్పుము."

వెంటనే జలేఖ నరేంద్రునికడకుంబోయి చెవిలో "ఆ రాజపుత్రి వెంటపో! ఆచీకటిదారియొద్ద నాకోసము కనిపెట్టుకొని యుండుము" అని గుసగుసలాడెను.

ఆరాజపుత్రబాలిక దారిజూప నరేంద్రుడు చీకటికోణములో నెన్నో చిక్కుదారులంబడి వెళ్ళెను. అంబరాణి యక్కడ లేకపోవుటచే మందిరము చీకటికోణమయ్యెను.

అంతట వారు వేఱుదారులంబట్టి వెలుపలికోటకు, జనానాకు నడుమనున్న గోడకడకుం బోయిరి. రాజపుత్రస్త్రీ యొకతలుపు తాళము దీసి, యామెను గచ్చువాకిండ్లలోనుండి తీసికొనిపోయి, చీకటిదారి మొగజేరి యిట్లనియె—"క్రొత్తపిల్లా! ఈదారినివెళ్లు. ఆబంగాళా జమీందారుడున్న చోటికి తిన్నగా వెళ్లగలవు. ఇంతమట్టుకు నా మాట తెలిసినదా?"

నరేంద్రుడు నోరెత్తక తలయూచి తన కృతజ్ఞతం దెలుపుటకు సలాముజేసెను. రాజపుత్రకన్య చిఱునవ్వు నవ్వి తన దేశపుపాట నేదో పాడుకొనుచుం గనబడకుం బోయెను.

ఆ గాఢాంధకారములో నరేంద్రుడు చాలసేపు వేచియుండెను. అతని కేమియు వినబడలేదు. కనబడలేదు. జలేఖకు నెన్నో యపాయములు, ప్రమాదములు సంభవించునని యతని మనస్సునకుం దోచెను. తోచగానె గుండెలు జల్లుమనుచుండెను. శీతకాలపు చలిగాడ్పులు తిన్నన విసరుటచే నరేంద్రునకు వడంకెను.

అంతట జలేఖవచ్చి మీాద జేయునైచి "ఆ చప్పుడు వినబడుచున్నదా?" యని యడిగెను.

"నా [illegible] తప్ప నాకేమియు వినబడుటలేదు."

కాని, మఱియొకమాఱు చప్పుడయ్యెను. అది గాలిచప్పుడుగాదు. అడఁగియడఁగి బైటికివచ్చిన పిశాచపునవ్వువంటి పెద్దనవ్వు. ఉక్కుతును వంటి జలేఖ గూడ యాధ్వని విని నరేంద్రుని గాఁగిలించుకొని వడఁకి "అల్లా మనలను గాచుఁగాక!" అని మిక్కిలి మెల్లగ ననెను.

"జలేఖా! అపారసీకస్త్రీ యుంగరము నేను దెచ్చితిని. అది మనల నిశ్చయముగాఁ గాచును."

"జనానాలో మగవాఁడు దూరినట్లు తెలిసెనేని చక్రవర్తి యుంగరమైనను తెలకాఁజాలదు. అదృష్టవశమున నీవు రాజపుత్త్రస్త్రీలతో వచ్చితివి గనుక నన్నెవరు ననుమానింపలేదు. నన్ను వారు కనిపెట్టుచుండిరి. ఏటిగొయ్యిప్పటినున్న కావలివాండ్రకు నన్నుఁ గనిపెట్టుమని యుత్తర్వులు వచ్చినవి నేను వెళ్లినచోట్లు వారెఱుగుదురు. నన్ను వారు వెంబడించుచున్నారు."

"నీవు ధీరురాలవు. లేనిపోని భయమున బెంగపెట్టుకొనకుము! వారు నిన్నేల వెన్నంటి తిరుగవలెను?"

"నేను గాచనగరులోనికి మాఱువేసము వేసి క్రొత్తవానిని దీసికొని పోతినని యనుమానముచేత."

"అట్లయిన మన గదిలోనికిఁ బోదము రా! అచట మనము క్షేమముగా నుండవచ్చును."

"అట్లయిన మనలను వారు కనుఁగొని యిరువురఁ జంపుదురు. వారు మన వెంటనంటి వచ్చెదరు."

"ఎవరు వెంటఁదగులుదురు? ఎవరు నీజాడలు కనిపెట్టుచున్నారు?"

"ఎవఁడా? ఎవఁడు కన్నుమూయుఁడో, ఎవని క్రూరత్వమున కంతములేదో వాఁడు."

"ఎవఁడు వాఁడు?"

ఆమాట కుత్తరము రాలేదు.

చాలసేపు వారక్కడ నిలిచియుండిరి. దయనైన పాదముల జాడ వారున్నచోటికి వినబడెను. మెఱపుతీగవలె జులేఖ వేగముగా మనస్సు దిట్టపఱచుకొనెను.

"వెళ్లు. నీగదిలోనికి వెళ్లు. మనము కలిసియుండరాదు. అప్పటికే చచ్చితిమి. ఉదయముగాకమునుపే నిన్ను నేను మఱల చూచెదను. ఈలోపుగా నా—నావలపుగాని తెలుసుకొనవలెను."

చప్పుడుగాకుండ వెలవెలబోవుచున్న యువతి గుట్టుమాయమయ్యెను.

ఈసారి నరేంద్రుఁడామె సలహాకు వ్యతిరేకముగా నడిచెను. దీని పర్యవసానమేమో తెలిసికొనుటకు నరేంద్రుఁడు చీఁకటిదారిలో నొకమూల కానబడకుండ దాఁగియుండెను; కాని, యువతి వెంట గదిలోనికి బోలేదు; అతఁడు కత్తిపిడిపైని జేయివైచి శ్రద్ధతోఁ గనిపెట్టుచుండెను.

అటమీఁద అడుగులజాడ కనబడలేదు. ఆలేకున్న దూరముగా మఱియొకచోటికిఁబోయి యుండును. జులేఖ వారిననుసరించియుండును. ఇట్లరగంట జరిగెను. మఱియేమియు వినబడలేదు. కనఁబడలేదు.

దూరమున నెవరివో మాటలవలె ధ్వని వినఁబడెను. నరేంద్రుఁడు భయవిహ్వలుఁడయి తలుపుదగ్గఱకుఁ బోయెను. ఆధ్వనులు ప్రతిమాటలుగా మారెను—పిమ్మట కోపపుమాటలుగా వినఁబడెను—అమ్మో కుయ్యో మొఱ్ఱో యను ధ్వనులువలె వినవచ్చెను—పిమ్మట నాధ్వను లంతరించెను.

మఱియొకసారి దూరమున సన్నని దెబ్బ—తరువాత సన్నని యార్తనాదము—తరువాత దీర్ఘరోదనము. అటమీఁద నరేంద్రునకు దుర్భరమయ్యెను. అతఁడీవలకువచ్చి చుట్టుప్రక్కలఁ జూచెను. ఎటు చూచిన దుర్భరగాఢాంధకారమె యతని కన్పట్టుచుండెను. ఎటు

బోవుటకు ధ్వనియే వినఁబడుటలేదు.

మఱియొకసారి పెద్దపూలుగు వినఁబడెను. తరువాత మెత్తని వస్తువుమీఁదఁగొట్టిన దెబ్బ. పిమ్మట నిశ్శబ్దము!

అంతట జలేఖ విడివడివచ్చి చేయిబట్టుకొని నతనిని వేగముగా గది లోనికీడ్చుకొనిపోయెను.

జలేఖతోఁగూడ నతఁడు గదిఁ బ్రవేశించినప్పుడు. పకపక నవ్వు తన చెవులకు వినఁబడెను. దీపపువెలుఁగున నతఁడాశ్చర్యకరమైన దృశ్యముఁజూచెను. జలేఖ గూర్కా దుస్తులు చీకాకుపడియెను. తల వెండ్రుకలు విడిపోయెను. ముఖముమీఁద నెత్తురుగా దెబ్బకనఁబడెను.

నరేంద్రుఁడు పిచ్చివాఁడువలె వెనుకకుఁబోయి తొందరతో నిట్ల నియె—"జలేఖా! ఇది నవ్వులాటకు వేళగాదు ఆవాకిటిలో నేమో జరిగినది. అది నాకుఁ జెప్పు. నీవు నాయొద్ద నది వృథాగా దాచఁ దలచుచున్నావు."

"ఏదో జరిగినది. అది నీకుఁ దెలియకూడ దాచవలెనని నా కోరిక. రాచనగరున నెన్నో రహస్యములుండును పరిచారికలెన్నో సాహసకృత్యములం దగిలియుందురు. అవి వెలిబుచ్చఁగూడదు!"

"జలేఖా! రాచకన్య. నీవు నాకు చుట్టముకంటె నెక్కువదానవు. నీకేమైన నేను సాయపడఁగలుగుదునేని, ప్రాణమిత్రముగా నుండఁ దలఁచుకొన్నాను. నీమృదుశరీరమింకను భయముచే నదరుచున్నది అందుచే నిది వలపుసంబంధమైన సాహసములఫలితము కాదు."

"శృంగారనాయకుఁడా! నీ దృష్టి యతిసూక్ష్మము. పడుచుదాని మనోదౌర్బల్యము గ్రహింపఁగలుగుదువు. కాని నేను భయపడు చుంటినా క్షమింపుము. రహస్యముగా దానినెవ్వడైన ముద్దువెట్టు కొన్న తరువాతఁ గలుగు కంపమును పడుచుపిల్ల సిగ్గులేక చెప్పుకొన వలెనాయేమి?"

"ఈయసందర్భపు వేళాకోళముచేత నీవు కాలము పాడుచేయుచున్నావు. తెల్లవారిపోవుచున్నది. ఇద్దరికి సహాయము రావచ్చును. నేనొక దెబ్బచప్పుడు వింటిని. అది ప్రణయకలహముగాదు. పిమ్మట పెద్దమూలుగు వింటిని. అది వలపుకాని ముద్దుగాదు."

"నీవు పిన్నటగూడ అటస్థించినదా? ఈ నగరులో నీవు క్రొత్తవాడవు. ఇక్కడ నెన్నో కలయికలు జరుగుచుండును. వాటిలోనుండి వలపుకాండ్రు మరల విడిపోరు. ఎన్నో గాఢాలింగనములు జరుగుచుండును. అవి ప్రళయకాలమువరకు నుండును."

"జలేఖా! మనస్సు కుదురుబాటు చేసికో! పిచ్చిపిచ్చిమాటలు ప్రేలుచున్నావు."

అనవుడు జలేఖ నరేంద్రునితోఁ జెప్పినట్లుగాక, తనలోఁ జెప్పుకొన్నట్లుగా నిట్లనియె— "ఓయీ కోటగోడలు మాటలాడఁగలిగెనా యెన్నికథలైనఁ జెప్పును. బేగములుగూడ నెత్తురు మాంసము గల మనుష్యాంగనలే. అంతఃపుర స్త్రీలందఱు చీఁకటిదారు లెఱుఁగుదురు తలలు వంచుకొని నేలచూపులుచూచు బానిసకూఁతుల కెవరిరహస్యములు వారికున్నవి. ఎల్లకొజ్జాలు మోహములలో నోడలెఱుఁగక వాళ్లవెంటఁ దగిలి చివఱకు పెద్దపులులవలె వాండ్ర నెత్తురు ద్రావుదురు."

"చాలు. జలేఖా! చాలు. నీవు పిచ్చిదానివలె ప్రేలుచున్నావు. నీకు నిజమైన మిత్రుని మాటలు వినుము. నీవు నాప్రక్కనఁగూర్చుండి వడఁకుచున్న నీ చేతులు నామీఁద వేసికో. నీవు నా జబ్బులో నెంతో యుపచారము చేసితివి. నీ కష్టములో నేను నీకు నుపచరింపఁ గోరుచున్నాను. నీ మనస్సు క్షోభపడుచున్నది. నవ్వుచున్నావుగాని యది మునుపటి నవ్వుకాదు."

జలేఖయందు కొడంబడెను. నరేంద్రుఁడు తనచేయిబట్టుకొని ప్రక్కను గూర్చుండఁ జెట్టుకొనుట కొప్పుకొనెను. తన దుఃఖము వంచుకొన

వలసిన యాపరపురుషయౌళుని ప్రక్కను గూర్చుండఁగానే యామె వడఁకుచున్న, చిత్తక్షోభము కొంత తగ్గెను.

"జలేఖా! యిల్లు నీవుండుట నాకిష్టము. నన్ను కుగుర్చుకొని వినుము. నీగుట్టుమట్టు తెలిసికొనవలెనని నాకిచ్ఛలేదు. సమానాపాయము మనల నిద్దఱను గలుపుచున్నది. నన్ను నమ్ము. ఇష్టమైన యెడల రహస్యము చెప్పుము. లేనిచో దాఁచుకొమ్ము. మిత్రహీనుఁడైన యీ మోఘుఁడు నీ కుపకరించునేని, యా యుపకారము వానివలన నీవు పొందుము. అతఁ డది కృతజ్ఞతతోఁ జేయును."

అంతకుముందు జలేఖ యనుభవించిన సంభవము తరువాతఁ బొడమిన శాంతిచేతనో, నరేంద్రుని మాటల మాధుర్యముచేతనో, యెంగుచేతనో యామె యింతవఱ కెన్నఁడు నేమనుష్యునకు నొదిగి యుండనంత వినయ విధేయతలతో, "కాని చెప్పుచెప్పు" మని యాతని మాటలకుఁ జెవి యొగ్గెను.

"జలేఖా! ఇంతకన్న జెప్పవలసిన దేమియు లేదు. ఏమనః అక్కడ నేమి జరిగినదో నే నెఱుఁగను. నేను నీదయాదాక్షిణ్యము లెఱుఁగుదును. నీ సాహసము కనులారఁ జూచితిని. నీ స్వభావము మోటదైనను సుల్తాను యంతఃపుర పరిచారికవైనను, నీవు సరియైన యాఁడుదానవు; సాహసురాలవు. సరియైన మనుష్యుని నన్ను నమ్ముము. నిన్నతఁడు ద్రోహము చేయఁడు."

జలేఖ మెత్తనై వలచుట కదే మొదటిసారి. కన్నీటిచుక్కలు రెండు దంతపు పలకలవంటి యామె చెక్కులనుండి జారెను. ఆమె యుపహృదయము కదలెను. నరేంద్రుఁడు మానవప్రకృతికి లోనై యామెను దనదగ్గఱగాఁ జేరఁదీసి మొగము ముద్దుపెట్టుకొని ముంగురుల సవరించి సమయోచితముగ లాలించెను.

ఆ స్పర్శవలన జలేఖ పులకాంకురములు గలిగి, కంపించి, తనలో

నిట్లు గొణుగుకొనెను—"ఆ యవ్వనప్రవలనే మగవాండ్రకు గూడ [illegible] బరవశ మొందఁజేయు సమ్మోహనశక్తి గలదు. తాత్కాలిక [illegible] మాటమోహమున [illegible] మోగము జేసికొనిరి."

అందుకు నరేంద్రుఁడు నెమ్మదిగ నిట్లనియె: "ఆడువారి [illegible] మానవుని ప్రయోగించు మంత్రము లన్నిటిలోను [illegible] [illegible] జలేఖా! నాయందు నీకున్న [illegible] సాయము చేయుటకు మాత్రము. కాని, నాకేమియుఁ జెప్పవు. ప్రొద్దువాలెను."

"నీవు నా కిట్టి తెలియని పలుకులేమి [illegible]"

నరేంద్రుఁడు [illegible] ముఖమును [illegible] అడిగెను. అంతకు [illegible] జరిగిన [illegible] లో కాబోలు యీ జలేఖ చాలసేపటి [illegible] [illegible]ను. అని నేత్రములతోఁ [illegible] జూచి యతఁడు [illegible] సమ్మోహ[illegible] యడిగెను. అతని తీయుటతోడనే యప్పటికి [illegible] గాలిచున్న [illegible] తొలుత [illegible] మందముగాఁ [illegible]ను. అదృష్టవశమున [illegible] గుండెకుఁ [illegible]

"జలేఖా! [illegible] యేమిటి?" యని నరేంద్రుఁడా మె నడిగెను.

అప్పుడు జలేఖ నవ్వుచు నిట్లనియె: "అది నావలపుకాని [illegible] గుర్తు. కాని నా వలపుకాఁడు నిద్రించుచున్నాఁడు. తాత్కాలిక [illegible] యొక్క ముద్దులు కొంతసేపటివఱకు వానిని జోకొట్టినవి."

"నీ పుణ్యమాయెను. పొడుపు తలలాగు మాటాడకు" అని నరేంద్రుఁడు విసుగుతోఁ బలికెను.

అంతట జలేఖ లేచి నిలిచి యిట్లనియె:

"నీ పుణ్యమాయెను ఈ గదిని, ఈ కోటను విడిచి వెళ్లుము. ఒక గంటలో కోట తలుపు లన్నియు మూసి తనిఖీ చేయుదురు. రాచవేట [illegible] గ్రహించి వెంటఁబడుదురు."

నిన్నెక్కడ విడిచి ఈ గదిని, కోటను విడిచివెళ్లను. నేను నీకు సాయము చేయుటకై యిచటనుండెదను."

"ఓ దేవుడా! మనుష్యుని స్థితిగతులు తెలిసికొనిన తల సంహరింప జేసితివా? పిచ్చివాఁడా? నీవు నాచావునకు సాయము చేసెదువా? నాపుట్టినిల్లు విడిచినప్పటి మొదలుకొని నేటివఱకు నా మీఁద నెవ్వరుఁ జూపనంత కనికరము నీవు చూపితివి. అది నే నెఱుఁగుదును."

"ప్రియబాలికా! నన్ను నమ్ము. నేను నీవిషయమై వగచుచున్నాను. నీ కుపకారము చేయుటకై నాప్రాణమునైన ధారవోసెదను." అని నరేంద్రుఁడు బదులుచెప్పెను

"అట్లయిన నీవీకోట విడుచుటే నాకు సాయముజేయుట. నీవు కోటలోనుంటివా గుట్టు నిజముగా బైలుపడును. చావు తప్పక వచ్చును. నీవు లేకుంటివా యపాయము మిక్కిలి తక్కువ. తోర్తాంబాలికలు, నగరులోని కొజ్జాలు మునుపెన్నోసారులు పోరాడుకొనిరి. కాని కొలఁది కాలములోనే వారవి మఱచిపోవుచుందురు."

"జహీరా! ఏకొమ్మలో అది నీవే యెఱుఁగుదువు. కనుక నీవు చెప్పినట్లు చేసెదను. కాని నిన్ను నేను మరల నెక్కడ కలుసుకొనఁగలనో చెప్పుము! నామిత్రము, నా ప్రాణరక్షకురాలు, నైన సుపడఁతిని జన్మమధ్యమున మఱియొకసారి కలుసుకొనకుండ నే నుండఁజాలను. అట్లు కలిసికొనుట నా కృతజ్ఞతను, నా విశ్వాసమును తెలియఁజేయుటకే."

"అట్లయిన నాలుగునాళ్లు, సరిగా నిది దినములకే, యీకోటయొక్క పొలిమేరద్వారము కడ నర్ధరాత్రమున మరల నన్ను కలిసికొనుము. అప్పటి మానసమునావేశము చాలనేపుండును. ప్రమాదకరమై గూడ నుండును. కాని, మిత్రుఁడా! నిన్ను నేను నమ్మినాను. నేను నా పుట్టినిల్లు విడిచిన తరువాత నేపురుషునియందును జూడని యొకవిధమైన

దాక్షిణ్యదృష్టి నీకన్నులలోఁ బొడఁగనుచున్నాను. నేనవకాశమునకు చిరకాలమునుండి నిరీక్షించుచుంటినో—ఆ పురుషుఁడవు నీవే." అని జలేఖ గద్గదకంఠముతోఁ జెప్పి యంతర్హితయయ్యెను.

౧౫

ఉత్తరహిందూస్థానమునఁ జలికాలమందలి ప్రాతఃకాలములు మిక్కిలి సుందరమై యుండును. అట్టిది ప్రపంచమున మఱెచ్చట నుండదు. ఆకాశము మబ్బులేక నీలముగ నుండును గాలి చల్లగా నుండును. సూర్యమండల మెల్లరకు సౌఖ్యప్రదముగాని వెచ్చగా నుండి గోపురములమీఁద, మసీదులమీఁద, దేవాలయములమీఁద, గ్రామములమీఁద, విశాలములైన పరిపాలనములమీఁద దేదీప్యమాన ప్రభలతో వెలుగుచుండును. అట్టి యొకనాఁటి యుదయమున గజపతిసింగును, నరేంద్రుఁడును జెఱియొక గుఱ్ఱమెక్కి యాగ్రానగరవీథుల స్వారి వెడలిరి. పట్టణ మప్పుడెంతో రమణీయముగా నుండెను ఇప్పటి ఢిల్లీ నగరము మనుమఁడైన షాజహానుచేతఁ గట్టఁబడినట్లు, యిప్పటి యాగ్రానగర మక్బరుచేతఁ గట్టఁబడెనని చెప్పవచ్చును. మొగలాయీ చక్రవర్తులలో నగరనిర్మాతలయినవారలలో నక్బరు ప్రథముఁడు. ఆగ్రా, ప్రయాగ, యట్టక్, అను మూఁడు పట్టణములలోని కోటలు వాని నిర్మాణశక్తికి సాక్షులు. అతని మనుమఁడైన షాజహానుని కాలమున భవనాది నిర్మాణచాతుర్యము మహోచ్ఛదశ నొందెను. అతని కాలమున నెక్కువ ప్రశస్తమైన స్ఫటికశిలాదు లుపయోగింపఁబడెను. కాని హిందూమహమ్మదీయ శిల్పమును జూడవలెనన్న నక్బరుచక్రవర్తి నిర్మించిన మహాభవన ప్రాసాదములే చూడవలెను.

ఆగ్రానగర మిప్పటివలెనే పదునాఱవ శతాబ్దాంతమునఁ గూడ

మహానగరమై యుండెను. గజపతిసింగు మిత్రసహితముగాఁ బట్టణముఁ జుట్టియున్న పేటలలో నెత్తైన తావున నిలిచి చూడఁగా, నట పట్టణమువలెఁ దోఁపక దూరమునుండి పల్లెటూరువలె వారికిఁ గనఁబడెను. సామ్రాజ్యమందలి ప్రధానపురుషు లనఁగా రాజులు నుమ్మరావులు, మునసబుదారులు మొదలగు సామంతులు నగరపరిసరములు ఫలవృక్షముల నాటి వారి మందిరముల చుట్టు నుష్ణదేశమున కనువగునట్టి యుద్యానవనములఁ బెంచిరి. ఎడనెడఁ దెల్లని భవనములతో హర్మ్యములతో నా యుద్యానవనములు, పచ్చని యాకులతోఁ జిగుళ్లతోఁ గాయలతోఁ బూవులతోఁ జూపఱ నేత్రములకు విందులు సేయుచుండును. హిందూవర్తకు లెఱ్ఱరాళ్ళతోఁ గట్టిన గృహములును సౌందర్యము హెచ్చించెను.

ఆస్థలము విడిచి యా రాతు లిద్దరు మెట్టనేల దిగి సన్నని వంకఱటింకరసందులలోనికి రాఁగానే యాసౌందర్యము తగ్గెను. ఇక్కడ వ్యాపారము జేసికొను మనుష్యుల సందడి యెక్కువగా నుండెను. ఈ భాగమందలి యిండ్లు మట్టివి. పైకప్పుగడ్డి. సిపాయీలు శిబిరానుచరులు, తమతమ కుటుంబములతో నీప్రాంతములయందే కాపురముండిరి; అచ్చటనే చిన్నచిన్న వ్యాపారము జేసికొను పేదలు గూడ నివసించియుండిరి. చిన్న చిన్న దుకాణములు బెట్టుకొని చిన్నవర్తకు లక్కడ జీవయాత్ర జరుపుచుండిరి. పండ్లవర్తకులు కాబూలునుండియు, సమరఖండమునుండియుఁ దెప్పించి బాదము, పిస్తా, యాఁబ్రకారా, నల్లద్రాక్ష, తెల్లద్రాక్ష, ఖర్జూరము మొదలగు పండ్లనంగళ్ళలోఁ బ్రదర్శించి విక్రయించుచుండిరి. రొట్టెలసాంద్రు, మిఠాయిదుకాణదారులు, తమతమ కాతాదారులకు సరకు లిచ్చుచుండిరి. మేఁకమాంసము వేల్చియు, నానావిధములుగ వండియు బాటప్రక్కను మాంసము నమ్ముచుండిరి.

నన్నసందులనుండి వారు కాయగూరల బజారులకును, చేపలబజారులకును బోయిరి. కాని, యచ్చట నరేంద్రుఁడు బంగాళాదేశపు బజారులకును, నీ బజారులకును భేదము గనిపెట్టెను. అప్పటికప్పుడే జను లా బజారులో గుమిగూడిరి. బంగాళాదేశమందలి కూరలతోఁ బోల్చిన నాగ్రానగరమందలి కాయగూరలు మిక్కిలి తక్కువగ నున్నట్లు నరేంద్రునకుఁ దోఁచెను. యమునానదిలో దొరకెడి చేపలు బంగాళమందలి మితిలేని నదులలో, మడుగులలోను దొరకు మత్స్యములకంటె మిక్కిలి తక్కువగ నుండెను. బంగాళమందు విరివిగా దొరకు, కోళ్ళకు, బాతులకు బదులుగా నా రాజధాని యంగళ్లలోఁ గొన్ని పావురములు తక్కువరకపు కోళ్లు, కోఁజుపిట్టలు మాత్రమే కనఁబడెను.

జనసమ్మర్దమైన యీ భాగము విడచి యాత్రికు లిద్దరు విశాల వీథులు గల నగర మధ్యభాగమునకుఁ బోయిరి. ఈవీథుల కిరుప్రక్కల విశాలములై సుందరములైన మేడలు మిద్దెలు కట్టఁబడియుండెను. వానిమీఁదఁ జిత్తరువులు, నగిషీపనులు మెండుగఁ గనఁబడెను. మేడల కడుగున నున్న గదులలో ధనవంతులగు వర్తకు లున్నిసరకులను, బట్టసరకులను విక్రయమునకుఁ బెట్టుకొనిరి. ఉత్తరహిందూస్థాన మిప్పటికి నేవదార్థములకుఁ బేరువడియున్నదో, యట్టి నగిషీపనులు గల వెండి వస్తువులను బంగారునగలను గంసాలులు దుకాణములలోఁ బ్రదర్శించిరి. వీథుల కిరువంకల నున్న యంగళ్లలో, కాశీనగరపు టిత్తడివస్తువులు, ఢిల్లీనగరపు చెమ్కీవస్తువులు, బంగారపునగలు, రాజస్థానపు మలామానరుకులు, గుజరాతులోఁ జేయఁబడిన యీటెలు, కత్తులు, బంగాళములో నేయఁబడిన ప్రశస్తమయిన నూలుబట్టలు వర్తకు లమ్మకము నిమిత్తము ప్రదర్శించిరి. అక్బరుచక్రవర్తి చేతిపనులను, కళాకౌశల్యమును మిక్కిలి ప్రోత్సాహించుటచే హిందూదేశమందలి నానాభాగములనుండి వర్తకులు తమతమ సరకులను విక్రయమున కాగ్రానగర

ములకుఁ బంపుచుండిరి.

పారసీకము, తార్తారి మొదలగు దూరదేశములనుండి విదేశవర్తకులు సరకుల నమ్ముటకై యాగ్రాకు వచ్చుచుండిరి. యూరపునుండి గూడ వర్తకు లా నగరమున కాకర్షింపఁబడిరి. చక్రవర్తి యూరోపియనులను, క్రైస్తవులను గూడ వచ్చి, యచ్చటఁ గాపుర ముండుమని యాహ్వానించెను. క్రైస్తవ మతబోధకులయిన పోర్చుగీసులు కొందఱక్కడ నొక చర్చి కట్టి యొక మతకళాశాల స్థాపించి యందు రమారమి ముప్పదిమంది క్రైస్తవకుటుంబములకు మతవిద్య నేర్పుచుండిరి. వచ్చిన వారు గూడ వారి మార్గము ననుసరించి యానగరమునకే పోయి యొక సరకులసాల నిర్మించుకొని వ్యాపారము సాగించుచుండిరి.

విలువగల యంగళ్లను, బాటసారుల నిమిత్తము కట్టఁబడిన సత్రములను, చావడులను దాటి యా రాహుత్తులు ప్రధానద్వారమున కెదురుగా నున్న విశాలమైన చౌకమును జేరిరి. ఆ చౌకమున నిలిచి నరేంద్రుఁడు సుందరమైన యెఱ్ఱరాతి చుట్టుగోడచే నావరింపఁబడి, మహోన్నతములై నేత్రపర్వము జేయుచున్న మహాసౌధముల సౌందర్యముం జూచి యక్బరు చక్రవర్తియొక్క శిల్పనైపుణ్యమును మెచ్చుకొని యక్కజంపడెను. యమునానది యున్నవైపునఁ దప్పఁ దక్కిన మూఁడుప్రక్కల నగరమునకుఁ జుట్టుకోట గోడ క్రిందరాతితో నిర్మింపఁబడి జలపూర్ణములైన కందకము లుండెను.

చక్రవర్తి కొలువునం దుండి రాజపుత్రనాయకులు గుఱ్ఱముల నెక్కి వంతులవారీఁద నీ చౌకమును గాచుచుందురు. కోట సింహద్వారమును గాచుటకై యీ నాయకుల సిపాయీల నిమిత్తము తెల్లని డేరా లా చౌకమున నమర్పఁబడియుండెను. చక్రవర్తి గుఱ్ఱముల కక్కడ ప్రతిదినము కదము నేర్పుదురు. గుఱ్ఱపుదళముల నాయఁకుడు వాని స్థితి జూచుట కక్కడకు వచ్చుచుండును. పట్టణమందలి నానాభాగ

ములనుండి జనులిక్కడ గుంపులు గూడుచుందురు. దొమ్మరాటలు, గారడీలు, కోతులు, భాగవతములు, భోగమువాండ్ర యాటలు మఱి పలు తెఱంగుల వినోదములు నిక్కడ జరుగుచుండును. జ్యోతిష్కులు గూడ నిక్కడ జేరి జ్యోతిషము జెప్పి ధన మార్జించుకొనుచుందురు.

ఇక్కడఁగూడ నన్నివిధములైన సరకుల నమ్మునట్టి బజారొకటి బయలుదేరెను. చిన్నబిడ్డలు, మేలిముసుగులుఁ దాల్చిన యాఁడువాండ్రు నచటికిఁబోయి కావలసిన సరకులఁ గొనుచుందురు. రాజులు, మనసబుదారులు నాయుధపాణులైన సైనికులతో జనసమ్మర్దముగల యాచోటునుండి పోవుచుందురు. 'ఓం ఓం' అని ధ్వనిచేయుచు బోయలుమోయు పల్లకులనెక్కి సామంతులాదారిని బోవుచుందురు. సామాన్యజనులు కోటలోనికి వెళ్లుటకై నరప్రవాహమో యన్నట్లా దారిని నడుచుచుందురు.

ఆరౌతులిద్దఱు చౌకమును విడిచి సురక్షితములైన రాజద్వారముల వంకజని, లోపలికిఁ దీసికొనిపోవు విశాలమైన బాటమీఁదికిఁ బోయిరి. అక్కడ మహమ్మదీయ గుఱ్ఱపురౌతులు కావలిగాచుచుందురు. ఆబాట కిరువంకల నంగళ్లుండెను. ఆగ్రాలోని మంచిమంచి పనివాండ్రందఱు నంతఃపురవాసులనిమిత్తము ప్రశస్తమైన వస్తువులనుజేసి, యమ్మకము నకు దెచ్చుచుందురు. వెండిబంగారు చెమికీపనివాండ్రు, బంగారు వెండి నగల పనివాండ్రు, చిత్రకారులు, ముచ్చివాండ్రు, పట్టు, మొఖమాలు నేతగాండ్రు, బేగములకు మిక్కిలి ప్రియములైన సన్నదువ్వాలువల నేతగాండ్రు, ప్రశస్తమైన సూదిపనిచేయు కుట్టుపనివాండ్రు, మున్నగువారుదయము మొదలు సాయంకాలమువఱకు నిచ్చటనేయుండి సరకు లమ్ముచుందురు. హిందూదేశములో వృత్తులు వంశపరంపరగా వచ్చును గదా! నేర్పరియైన ప్రతి పనివాఁడు తనకుమారునికిఁ దనవృత్తియే నేర్పి తన [illegible] వివాహము చేయును. ఈ యాచారము

హిందువులేగాక మహమ్మదీయులుగూడ, ననుసరించిరి. ఉమ్రావులు, రాజులు, తక్కినసామంతులు కోటలోనున్న యీ యంగళ్ళలోనుండియే తమకుఁగావలసిన, వెలలేని పదార్థములను గొనుచుందురు.

ఆబాటనుబోవుచు నరేంద్రుఁడు రెండుదెసలనున్న యున్నతప్రాసాదములను జూచుచుఁ దనకు నివాసమైన యంబరురాజ గృహమును గొంతయాసక్తితోఁ గనుంగొనెను.

"నీ జబ్బులో నీకునికిపట్టయి, నీకుపచారము జరిగిన యా మందిరమువంకఁ జూడు! రాజవైద్యుల తెలివితేటలవలన బ్రతికితివిగాని, లేనిచో వీరనగరమునకు మంచిప్రభువును, నాకుఁ బ్రాణమిత్త్రుఁడును లేకపోవునుగదా!" అని గజపతి నవ్వుచు నరేంద్రునితోఁ బలికెను.

ఉదయకాల సూర్యప్రభలు ధగధగ మెఱయుచున్న యంబరురాజు గృహమువంక తాను జూచినప్పుడు వైద్యులమాటయు మందుల మాటయు నతనికి జ్ఞప్తికిరాలేదు. ఏవోయితరవిషయము లాయన మనంబునకుఁ దట్టెను. ఏదోబెంగ యతనిని బీడించెను. ఆ మేడకిటికీ నుండి తెల్లనిచేయిరుమాలో, యే దేని గుడ్డముక్కయో తనసేమము సూచించుటకు తారాబాలిక యాడించునేమో యని యతఁడా కిటికీవంక మాటిమాటికిఁ జూడఁజొచ్చెను. కాని యే యానవాలు గనఁబడలేదు. ఆభవనమున మనుష్యులున్న జాడయే కనఁబడలేదు.

భేరీధ్వనులు, శంఖాలచప్పుడులు, నగరానాదములు నరేంద్రుని యాలోచనల కంతరాయమును గలిగించి, చక్రవర్తి దర్బారుమందిరమున నకువచ్చి సింహాసనాసీనుఁడై కొలువుండినట్లు సూచించెను. జనులు ప్రవాహమువలెఁ జొరఁబడి తమ చక్రవర్తిని దర్శింపఁగోరిరి. గజపతి నరేంద్రులుగూడ గుఱ్ఱములను హెచ్చరించి త్వరలోనే సభామంటపమునఁ గలిసిరి.

చక్రవర్తి ప్రతిదినము కొలువుతీర్చినను దక్షిణ దండయాత్ర జేసి

యహమ్మదునగరమును జయించివచ్చినతరువాతఁ జేసిన గొప్ప దర్బారిదియె. అందుచే నాగ్రాలోనున్న సామంతులే గాక దూరమండలముల నుండి మేటి సుబేదారులు గూడఁ జక్రవర్తికిఁ దమ భక్తిం దెలియఁ జేయ సభకు వచ్చిరి. అక్బరు వారిమధ్యమున గొప్ప సింహాసనమునం గూర్చుండెను. మనుమఁడైన షాజహాను గట్టించిన మయూరపీఠమంత సుందరమైనది గాకపోయినను నీతని గద్దెకూడ బ్రశంసనీయమైనదె. అక్బరు పొడగరి. చామనచాయవాఁడు. విశాలమైన ఫాలతలము, నీలాలవంటి నల్లకనులను గలిగియుండెను. అతని దీర్ఘబాహువులు ప్రమాదకరములైన యుద్ధరంగములలో నతనికెంతో యుపకరించెను; కాని యతని దేహదార్ఢ్యము వయస్సుమళ్లుటచే ప్రీలిపోయెను. అపాయములకు యుద్ధములకు నలవడియుండినను, నతని హృదయము దయారసపూరితమై జంతువు బాధపడుచుండినను సహింపక నంత మృదువుగా నుండెను. కార్యారంభములయందు దృఢసంకల్పమును, నిర్వహణమునఁ జాకచక్యమును గలిగియు నతఁడు మిక్కిలి దయాళువై దేశము బాలించెను. అతనిచే జయింపఁబడిన శత్రువులే రాజ్యభవన భారమువహించు స్తంభములు. అక్షరజ్ఞానము లేనివాఁడయ్యు నతఁడు తత్త్వశాస్త్ర సంబంధములైన వాదములం దెలిసికొనగలఁడు. మహాతార్కికుల హేతువాదములకు సైతము లొంగని పరమార్థము నతఁ డప్పుడప్పుడు గ్రహించుచుండును. సహజవివేకముతోడను సాటిలేని కార్యదీక్షతోడను, దన విశాలసామ్రాజ్యమునఁ బ్రతివిషయమునఁ దానే సన్నాహము సేయుచు వచ్చెను. ప్రతిచిన్న వ్యవహారమున, నతనికి బుద్ధికుశలతయు, గ్రహణశక్తియు ముదితములై యుండెను.

తండ్రివలన నతనికి దేశములో నాలుగైదు చిన్నమండలములు మాత్రమే సంక్రమించినప్పటికి, నక్బరు తన బాహుబలముచేతను, [illegible] త్తరహిందూస్థాన మంతయు, నొక్కగొడుగు

క్రిందికిఁ దెచ్చి న్యాయముగఁ బరిపాలించెను. అతఁడు తన చుట్టు శూరులైన యోధాగ్రగణ్యులను, రాజనీతివేత్తలను, నార్థిక శాస్త్రపరిజ్ఞాతలను, మహాకవులను, విద్వాంసులను జేర్చెను. ఇట్టి కీర్తి తరువాత మఱే చక్రవర్తికి రాలేదు. విశేషించి యతఁడు తన ప్రజ లందరియందు సమాన విశ్వాసముంచెను. అతఁ డన్ని మతములయందు సమానాదరము జూపెను. అట్టి సమబుద్ధి యతని కాలమునఁ బ్రపంచమునం దే దేశమునను, నే రాజును బ్రదర్శింపలేదు.

ఆనాటి దర్బారులోఁ జక్రవర్తి ప్రక్కను జ్యేష్ఠకుమారుఁడు యువరాజు నైన సలీము నిలువఁబడెను. సభాసదు లందఱు వానివంకనె జూచుచుండిరి. ఈ నడుమ నతఁడు తండ్రియెడఁ జేసిన తిరుగుఁబాటు కర్ణాకర్ణిగా జనులు వినిరి. కాని, నిజమైన వృత్తాంత మెవ్వరికి సరిగఁ దెలియదు. ఆవిషయమై యొక్క మాటయు సభలో రాలేదు. సింహాసనముక్రిందఁ గొంతదూరమున వెండిజవ్వాలతో నొక హద్దు కట్టఁబడెను. ఆ యావరణములో సుప్రభువులు, మనసబుదారులు, రాజులు, విదేశపు రాయబారులు, సామంతులు గూర్చుండిరి. అచ్చటనే మహాశూరులై చక్రవర్తి నిమిత్తము పరిసరదేశములను గెలిచిన బాహుశాలురు, వివేకముతోను సామర్థ్యముతోను దేశమును బరిపాలించిన ప్రజ్ఞావంతులుఁ గూడఁ జేరియుండిరి. తక్కిన ప్రభువులు మఱికొందఱు గౌరవనీయులు నా యావరణమున కావల నుండిరి. వీరుగాక చూడ వచ్చిన జను లనేకులు దర్బారుమందిరమునకు వెలుపల నిలిచిరి.

ఆచారప్రకారము నానావిధాలంకారములు గల యుత్తమజాతి హయములు, బంగారు హౌదాలుగల మదపుటేనుఁగులు చక్రవర్తి యెదుటనుండి నడిచి పోయెను. ఆ యేనుఁగులు తొండము లెత్తియు, కాళ్ళవంటి పాదములు వంచియు, సార్వభౌమునకు సలాములు చేసిపోయెను. అనంతరము జంతుప్రదర్శనము జరిగెను. పెంపుడు

జింకలు, నల్లయెద్దులు, బారెడేసి కొమ్ములుగల బంగాళీ దున్నపోతులు, చిఱుతపులులు, సివంగులు, పలుజాతికుక్కలు రాజసమ్ముఖమునకుఁ దీసికొని రాఁబడి పిమ్మట తొలఁగింపఁబడెను. ఎన్నో పక్షులు గూడఁ బ్రదర్శింపఁబడెను. తరువాత గొప్ప యుద్యోగస్థులు కొందరు కవచములు, చెమికీగుడ్డలు, దాల్చిన గొప్పగుఱ్ఱములపై నెక్కి చక్రవర్తి యెదుట స్వారి జేసిరి.

అవ్వల నగారాఖానానుండి నాదము వినబడెను. అది కార్యారంభమునకు సూచన.

జనులు నిశ్శబ్దముగ నుండిరి. అప్పుడు చక్రవర్తి "కుమారా! సలీము! యువరాజ!" అని ప్రియపుత్రుని బలుకరించెను.

సలీము వంగి తండ్రికి సలాముజేసి యుత్తరువు నిరీక్షించుచుండెను.

"నేను నిన్ను మిక్కిలి గారముతోఁ బెంచి, దయతో బెద్దవానిని జేసితిని. అచిరకాలములోనే యీ సామ్రాజ్యము నీచేతిలోఁ బడఁగలదు. అందుకు నీ వర్హుడవై యుండవలెనని నాకోరిక. పడుచువాండ్ర నెత్తురు వేడిగ నుండును. పడుచువాండ్ర భావము లోకప్పుడు తప్పుదారి ద్రొక్కును; కాని పశ్చాత్తాపము దోషమును గడిగివేయును. కుమారుని దోషముల యెడలఁ దండ్రిచూపు గ్రుడ్డిది. ఇది మొదలు నీవు విధేయుఁడవై యుండుము. నీ వెంత శూరుఁడవో యంత ధర్మశీలుఁడవు గమ్ము. సర్వేశ్వరుఁడు నిన్ను ధర్మమార్గమునఁ ద్రిప్పుగాక! పూర్వపు తప్పులన్నియు క్షమించితిని. మఱచితిని. కావున నీ దుస్తులను, గౌరవచిహ్నమైన యీ ఖడ్గమును దాల్చి నీతండ్రి ప్రక్కనే నీవు గూర్చుండుము. నీయెడ నాప్రేమలో నెట్టి మార్పు లేదు."

యువరాజు, తండ్రికి వంగి సలాముచేసి ఖడ్గము దుస్తులను వినయముతో నందుకొని, యాతని కుడిప్రక్కనే గూర్చుండెను. ప్రభువుల యొక్కయు, జనసమూహముల యొక్కయు హర్షధ్వనులు, తప్ప

దారిని నడచిన తనయుని యెడలఁ దండ్రిచూపిన వాత్సల్యమును నౌదార్యమును మెచ్చినందుకు సూచనలయ్యెను.

తరువాత రాజబంధువులు కొందఱు కొన్ని గౌరవముల నందిరి. పిమ్మట మానసింగురాజు వంతు వచ్చెను. అందఱిదృష్టియు నామహాయోధునిపైఁ బడెను. అతఁడు చక్రవర్తి కట్టెదుట వినయముతో నిలువఁబడెను.

అంతట చక్రవర్తి యతని నుద్దేశించి యిట్లనియె—"అంబరుమహారాజా! సామ్రాజ్యమునకు నీవుచేసిన సేవకు నీకు నీ వివేకమునకు, నీ నిరుపమాన ప్రతాపమునకు నేనిచ్చిన దేమియు లేదు. నాయాస్థానములో నెల్ల నీవంటి ప్రతిభాశాలురు లేరు. సామ్రాజ్యముయొక్క కొట్టకొన భాగములఁ గూడ నీయశము వినఁబడినట్లు మఱియొకరి యశము వినఁబడదు. నీవు మాయధికారమును పశ్చిమమున కాబూలుస్థానములోను, జబులుస్థానములోను స్థిరపఱిచితివి. తూర్పున నోరిస్సాను, బంగాళమును, నాఫ్ఘనులఁ జేతినుండి విడిపించితివి నీప్రయత్నము లెప్పుడు జయప్రదము లైనవి."

అనవుడు మానసింగు వినయగర్భితమైన కంఠముతో నిట్లుత్తరము చెప్పెను—"రాజాధిరాజా! నే నిప్పుడు మాటలాడఁదగను. కాని, కృతజ్ఞత నాహృదయమున నిండియున్నది. నాఖడ్గము నీది. సార్వభౌమ! నాకత్తికంటె వాఁడియైన మఱియొక ఖడ్గము ఒరిస్సాను, బంగాళమును మీసామ్రాజ్యమునకుఁ జేర్చినది. కీర్తిశేషుఁడైన మామహాత్ముని యడుగుజాడలలోనే నేనును నడచితిని."

అప్పలుకులు విని చక్రవర్తి విషాదసూచకమైన కంఠధ్వనితో నిట్లనియె "కాలధర్మమునొందిన యా మిత్రులను, కృతజ్ఞులైన యాసేవకులను మఱవఁజాలను. కీర్తిశేషుఁడైన తోడరుమాలురాజు, మహాయోధుఁడు, రాజకార్యవేత్త, ఈసామ్రాజ్యమున కలంకారము. నారా

ప్తమును వ్యాపింపఁజేసి యతఁడే దిట్టపఱిచెను. ముసలితనమున నతఁడు కొలువు చాలించుకొని, విశ్రాంతి గైకొని, గంగాతీరమునఁ గాపురముండి యచటనే మృతినొందవలెనని కోరెను. కాని, సామ్రాజ్య మతనిసాయ మపేక్షించుటచే మరలఁ గొలువులోఁ జేరి కాలధర్మ మొందెను. ప్రభువు సేవకులకు నీయఁగల బహుమానములకెల్ల నతీతుఁడై యున్నాఁడు. గతించిన మిత్రునకుఁ జక్రవర్తి కన్నీరు విడుచుచున్నాఁడు."

పరమపదము నొందిన యా మిత్రునిగురించి యట్లనుచుండ, నాతని ముసలి చెక్కులనుండి బాష్పబిందువులు జాఱెను. అచ్చటఁ జేరిన జనులందఱుఁగూడ విషాదగ్రస్తులయిరి.

పిమ్మట నెండియు నతఁ డిట్లనియె : "మానసింగురాజా! నేనీయఁ గలిగినన్ని బిరుదములు గౌరవములు నేఁడు నేను నీ కిచ్చెదను. నీకుమారుని సేన భద్రకయుద్ధమునఁ బరాజయమును నొందిన తరువాత, వృద్ధుఁడ వయ్యు నీవు మహాయోధుఁడ వగుటచే వెంటనే తూర్పు దేశములకు మరల నరిగి షేర్పూరు యుద్ధమున నాఫ్ఘనుల నోడించి ఒరిస్సాను వారి చేతినుండి విడిపించి మరల సామ్రాజ్యమునకుఁ జేర్చితివి. నేను నీ కేడువేలసైన్యమున కాధిపత్య మిచ్చుచున్నాను. ఈగౌరవము రాజబంధువులకుఁ దప్ప నీవఱకు మఱెవ్వరికి నిచ్చినదిగాదు. గౌరవార్థ మీవస్తువులను నెన్నటికిని మార్పు జెందని నామైత్రిని స్వీకరింపుము."

సార్వభౌముని హస్తమునుండి యిట్టి యపూర్వగౌరవము బడసినతోడనే యతని హృదయము కరఁగెను. అతఁడేవో కొన్ని కృతజ్ఞతాసూచక వాక్యములు బలికెనేమో యవి జనుల జయజయ ధ్వనులలో నడఁగిపోయెను.

[illegible] యడఁగినతోడనే పాదుషా చిఱునవ్వుతో నిట్లు ప్రారం[illegible] గానము మొదలుకొని కాలము

వఱకు తురకరాజు పక్షమునఁ బోరాటము సలిపి జయము చేకూర్చిన హిందూరాజు చరిత్రను హిందూస్థానములో కథలుగా ముందు ముందు చెప్పుకొందురు.”

అంతట మానసింగు కొంత చనవు మెఱయ జాగరూకతతో నిట్లనియె: “మామగారూ! ఇనుముకన్న నిశ్చలమైన ప్రేమతోను మైత్రితోను హిందూరాజుల నెల్ల తన కుటుంబమునకు బంధించిన తురక చక్రవర్తి చరిత్రముగూడ జనులు ముందుముందు కథలుగా చెప్పుకొందురు సుఁడీ!”

అని మానసింగు రాజు వెనుకకుఁ దప్పుకొనెను. మఱియొక రాజు ముందుకు వచ్చెను. ఆతఁడు ‘ఖాన్‌ఖానన్’ అను బిరుదుగల బహాదూర్ రహీము. అతఁడు లేచినతోడనే అదిగో ఖాన్‌ఖానన్ గుజరాతు జయించిన శూరుఁడు! శూరులలో శూరుఁడు, మహాకవి, దయాళువైన దాతయని జను లతనిని గూర్చి ప్రశంసావాక్యములు బలికిరి.

చక్రవర్తి యతని నుద్దేశించి యిట్లు ప్రసంగించెను :—“ఓ ఖాన్‌ఖానా! స్వాగతము. చాలకాలమునుండి యిక్కడ లేక నూతనముగా వచ్చిన నీకు స్వాగతము. సామ్రాజ్యములో నెల్ల మిక్కిలి సారవంతములైన గుజరాతు, బంగాళా దేశములను గెలిచినందుకు నీ పేరును మానసింగు పేరును కలకాలము కలసియుండును. నీ పరాక్రమమును మెచ్చి మే మిప్పుడు నీ కైదువేల సేనకాధిపత్య మొసంగుచున్నాము. శూరశిఖామణీ! విక్రమమునకే గాక, మఱియొకందుకుగూడ నిన్ను గౌరవింపవలసి యున్నది. నీఖడ్గము నీతో సమాధిలో నున్న తరువాత [illegible] చిరకాలమువఱకు నీమధురకవిత్వము భవిష్యత్కాలమున జనులు గానముచేసి సంతసింతురు. అహమదునగరములో మొన్న [illegible] సంపాదించిన విజయముల కివిగో వెండియు నీదుస్తుల గ్రహింపుము.”

అనవుడు రహీము వంగి సలాముచేసి గౌరవసూచకమైన యా దుస్తుల నందుకొనునప్పు డీ క్రిందిపద్యము పారసీకమున జేసి చదివెను.

ద్విపద. అతనిమారోన్మసెము సక్బరుకథల
గవి వ్యర్థముగఁజేయుగాస మాఁపట్టు
నతని నామమువిన్న నడలువైరులకు.

"కరామత్ ! కరామత్ !" (అద్భుతము. అద్భుతము) అనుచు నతని కవిత్వముకంటెఁ బరాక్రమమునే మెచ్చుచు జనులు హర్ష ధ్వనులు జేసిరి.

తరువాతఁ బాదుషా చనవును మైత్రియు మెఱయ నతని నిట్లడిగెను. "ఓయీ, ఖాన్ఖాననా! ప్రభువులకు ప్రభువా! నీ త్యాగము నీవివేకమును మించి నడచుచున్నదని చెప్పుకొందురు. నిజమా? బిచ్చగాండ్రు నిన్ను మిక్కిలి పీడించుటచే నిచ్చుట కేమియులేక కట్టకడపటి భిక్షుకునకు నీసిరాబుడ్డి నిచ్చివేసితివని వింటిని. అనేక మనోజ్ఞ పద్యములకు నాధారమైన యానుషీభాండము లట్టె యుంచుము. ఆ సిరాబుడ్డి పోయినచో మా యాస్థాన మడఁగినట్లె!"

"ప్రభూ! దేవరవారి యంతఃపురమునకు నాసిరాతో పనిలేదు. కవనము మీ మందిరములోనే పుట్టి పెరిగినది." అని ఖాన్ఖానను చమత్కారముగా నుత్తరము చెప్పెను. అక్బరు రాణులలో నొకర్తయైన సలీముబేగము గొప్ప కవయిత్రి. అది మనసులో నుంచుకొని యాకవి యట్లు బదులుచెప్పెను. ఆమాట మెల్లగా నుండుటచేఁ జక్రవర్తికిఁ దప్ప నొరులకు వినఁబడలేదు. పాదుషా సంతోషించెను.

ఖాన్ఖానను వెనుకకుఁ బోయినతోడనే మీర్జా అజీజ్ పాదుషా సన్నిధి నిలిచెను. అతనింజూచి చక్రవర్తి యిట్లనియె : "యోధుఁడైన మహాకవి యింకొకఁడు వచ్చుచున్నాఁడు. స్వాగతము! భక్తిగల మహమ్మదీయుల విధిప్రకారము దివ్య పవిత్రమైన మక్కాక్షేత్రమునకు

యాత్రచేసి వచ్చితివి. నీకు దివ్యజ్ఞానము గలిగినది. భగవంతుని మతమే నీ వవలంబించితివి. ఆమతమే మనకందఱకు నుపదేశింపఁ దలఁచు చున్నాము. హిందువులు మహమ్మదీయులుఁగూడ సర్వేశ్వరు నొక్కనినే కొలుచుచున్నారు. నీవు దూరముననున్న బిహారుదేశమును మిక్కిలి వివేకముతోఁ బరిపాలించిన సంగతి మాకు జ్ఞాపకమున్నది. ఈనాటి బాలకులు మీపద్యములను మిక్కిలి తమకముతో వల్లింతురు. గౌరవనీయుని గౌరవించుట మంచిది. ”

మీర్జా అజీజు వంగి సలాముచేసి తనకుఁ బ్రసాదింపఁబడిన బిరుదములను, గౌరవములను స్వీకరించెను.

అనంతర మనేకు లొకనితరువాత నొకరువచ్చి చక్రవర్తియొక్క కృపారసభరితములైన పలుకులచేఁ గౌరవింపఁబడిరి. వారిలో నొకఁడు కాశ్మీరరాజు. అతఁడు తురక. అతనిరాజ్య మక్బరు కలుపుకొనెను. పదభ్రష్టుఁడైన యారాజునకు దయదలఁచి యక్బ రొకజాగీరును బ్రసాదించి మఱికొన్ని బిరుదములను గౌరవములను నతని కొసఁగెను. అందుచే నతఁడు చక్రవర్తియెడ భక్తిగలిగి యుండెను. వారిలో నక్బరు కుమార్తెను వివాహమాడిన మీర్జాషారకుగూడ నుండెను. మఱియు గాంధారదేశపు మీర్జా లిద్దరుండిరి. అక్బరు వారికి గాంధార దేశముకన్న పెద్దవగు జాగీరుల హిందూస్థానమున నిచ్చెను.

అంతట నొకరాజపుత్ర రాహుత్తు, తన దేశమునకు, జాతికి నను గుణములైన దుస్తులను ధరించి చక్రవర్తికి సలాముచేసి యెదుట నిలిచెను. అతఁడు కనఁబడఁగానే జనులు మిన్నుముట్టునట్లు హర్ష ధ్వనులు చేసిరి. అక్బరు వానిని బహూకరించి యిట్లనియె.

“ ఓహో ! రాజకుమారుఁడు, మహాకవి, రాజపుత్రశౌర్యావతారుఁడు, బికనీరు ప్రభువునగు పృథ్వీరాజునకు స్వాగతము ! శస్త్ర ప్రయోగమందును, కవితా నైపుణ్యమునందును పేరుగాంచినవాఁడవు.

నీపద్యములు నీ రాజస్థాన ప్రతాపమును స్వర్గములోవలె ప్రతిష్ఠింపఁ జేయును."

అనవుడు నతఁ డిట్లనియె: "నా స్వదేశ వీరగాథలను నేను కావ్యములుగా రచించుట కశక్తుఁడను. అవి యింతకు మునుపే కాలధర్మము నొందిన మహాకవులు రస ముట్టిపడునట్లు తమ కవితాచమత్కృతిచే వర్ణించియుండిరి. మహాశూరులైన మాపూర్వులుగూడ గతించిరి. మావీరులలో కట్టకడపటి యతఁడుగూడ నశించెను."

"నీవు ప్రతాపసింగుని గూర్చి గదా మాటాడుచున్నావు! నాతో నిరువదిసంవత్సరములు పోరాడియు నాకు లోఁబడకపోయిన శూరుఁడు. అతఁడే మీవారు దేశపురాణా. నీవు నీపద్యములచేత సాహసింపఁ బురికొల్పి యుద్ధము సాగింపుమని ప్రోత్సహించిన ద్రోహివి పృథ్వీరాజా!" అని యక్బరు నవ్వుచు నతనితో ననెను.

"ఆ రాణా ప్రతాపసును కీర్తించుట రాజద్రోహమైన యెడల నీ విషయమై నాకన్న నెక్కువద్రోహము చేసిన యతఁడు మఱొకఁ డున్నాఁడు" అని యతఁడు బదులుచెప్పెను.

దయాళువైన చక్రవర్తి యప్పలుకులు మెచ్చి యిట్లనియె: "తన దేశముకొఱకు, తనజాతికొఱకు పోరాడి గతించిన శూరశిఖామణిని అక్బరు మెచ్చుకొనును. ఇట్లనుటచే సామ్రాజ్యసేనాపతులు నాపై కోపగింపవచ్చును. మానసింగు రాజు కీర్తిశేషుఁడైన యామహారాణాతోఁ గలిగిన కలహముల నిప్పటికిని మఱువలేదు. నేను జీవించినంతకాల మతని కుమారునకు స్వాతంత్ర్యమును, శాంతిని బ్రసాదించెదను. వట్టికొండలు నిస్సారభూములు గల మీవారు దేశము కంటె హిందూప్రజల గాథా [illegible] గావలసినది."

అక్బరు [illegible] దయా సౌజన్యములు. జయింపఁబడిన శత్రువులను [illegible] తనతో పోరాడి లోఁబడకయున్న

సంస్థాన ప్రభువుల యెడలఁగూడ నతఁడు మహౌదార్యము జూపెను. ఇతరనాయకులు, వీరులుకూడ గౌరవింపఁబడిరి. పిమ్మట వేదాంత శాస్త్రము, కవిత్వము, సంగీతము నేర్చిన మహావిద్వాంసులు గౌరవింపఁ బడిరి.

"విచారకరమైన నిరంతరదీర్ఘాలోచనము సూచించు మొగముగల యాబుషి నిజూడు! చక్రవర్తికి సలాముచేయు చున్నాఁడు" అని గజ పతి పలికెను.

"చూచినాను. కాని యెవరో, యెఱుఁగను." అని నరేంద్రుఁడు బదులు చెప్పెను.

"నిరాడంబరముగా నున్న యావృద్ధుఁడీ యాస్థానమునకున్న వా రందరిలో గొప్పపండితుఁడు. ఈకాలమున ననేక పండితులున్నారు గాని వ్రేలుపెడిచి చెప్పుట కతనిసాటివారొక్కరులేరు."

"గజపతీ! నీ మాటలు నా కాశ్చర్యము గలిగించుచున్నవి."

"ఔనతఁడట్టివాఁడె. అతఁడు చరిత్రకారుఁడు. తత్వశాస్త్రవేత్త. రాజ్యవ్యవహారవిమర్శుఁడు. ఆయన పేరు అబుల్ ఫేజులు."

"ఇతఁడా అబుల్ ఫేజులు! ఈ సంస్థానమున కితఁడుదీపము. ఇతని పేరు హిందూస్థాన మంతయు గౌరవించును."

"అతనియెడ గౌరవమున్నది. ద్వేషమునున్నది. చిన్ననాఁడితఁడు దర్బారునుండి వెడలగొట్టబడి మిక్కిలి పేదవాఁడై చాలకష్టపడెను. ఈచక్ర వర్తి పెద్దవాఁడై గద్దెనెక్కిన పిదప, ఈయనను రావించి సన్మానిం చెను. ఇతని యొద్దనుండియే చక్రవర్తి యీశ్వరమతము నుపదేశము నొందెనని చెప్పుకొందురు. ఆమతమువలన నతఁడు హిందువులను మహమ్మదీయులను నేకముజేయవలెనని సంకల్పము. ఈయాస్థానమం దలి ముల్లాలాయనను ద్వేషింతురు; అతని బోధనలను విను వారు మహ మ్మదీయులలో మిక్కిలి తక్కువ. చూడుము ! యువరాజుసలీము చూచి

చుఱమని యతనినైై పెట్లు చూచుచున్నాఁడో? ఈసలీము సింహాసన మెక్కినపిదప సీ స్వఛ్ఛచరిత్రకారుని పని యేమగునో యని భయము."

"కాని యీ యువరాజొకప్పుడు చాల నానందభరితుఁడగును." అని యేవోసంగతు లజ్ఞప్తికిఁదెచ్చుకొని నవ్వుచు నరేంద్రుఁడు బదులు చెప్పెను.

"చాలు! ఊరుకో! ఊరుకో! చుట్టుప్రక్కల వారందఱికి వినఁబడును. ఇట్టిచోట రాజకుమారులు తప్పులు చెప్పుకొనగూడదు."

"బుద్ధిశాలియు, నబుల్ ఫేజులు తమ్ముఁడునైన ఫేజి యెక్కడున్నాఁడు? మృదుమధురములైన యాతని పద్యముల నాగ్రాలో నెట్లు ప్రీతితోఁ జదువుదురో, బంగాళమునఁ గూడ నట్లె చదువుదురు."

"అయ్యో! అతఁడు గతించినాఁడు. సార్వభౌముని యాస్థానము లోని యా దీపము మిక్కిలి త్వరలో నారిపోయినది!"

"అనేక విచిత్రకథలలో పాదుషాపేరుతోఁ గలసియున్న వీర బలుఁడుగూడ గతించినాఁడు. అతనిని గురించిన కథలు, చమత్కార వాక్యములు, బంగాళములోను, దేశమందలి ప్రతిగ్రామములోను చెప్పు కొందురుగదా!"

"గొప్పయోధుఁడు, మంచియుపదేశకుఁడు, చమత్కారముగల స్నేహితుఁడునైన యావీరబలుఁడు పశ్చిమపర్వతములలో నొక దండయాత్రా సందర్భమున మృతినొందెను. ప్రియమిత్రుఁడు, మంచిసేవకుఁడునైన యాతని మరణమువిని చక్రవర్తి యన్నము తినలేదఁట! నీళ్లు త్రాగలేదట! అబులు ఫేజులుకు సమీపమున, ఆకువచ్చతలపాగతోను, పొడుగుగడ్డముతోను నిలచి, అసూయా సూచకములైన కన్నులతో [illegible] జూచుచున్న యామనుష్యుని జూడుము."

"[illegible] గర్వమును సూచించు నతని వాలకమువలనే గనిపెట్టు చున్నాను. [illegible] యాలోచించుచున్నాను."

"ఆయనగూడ గొప్ప చరిత్రకారుఁడు. మంచివ్రాతగాఁడు. ఈ చక్రవర్తియొక్క చరిత్రను, కథలను ఇతఁడు వ్రాయుచున్నాఁడు. ఏకవ్యాపారము చేయువారి కెప్పుడు స్నేహితియుండదుగదా! ఆయనకు నబుల్ ఫేజలుకు సరిపడదట. అతని పేరు బాదాని."

అంత్తటి నగార్ ఖానానుండి భేరీమ్రోత వినఁబడెను. చక్రవర్తి కొలువు చాలించుచున్నాఁడని దానిసూచన. దర్బారు ముగియక మునుపు సామంతప్రభువులకుఁ బ్రజలకు నేదోయొక విషయము ప్రకటింపవలెనని చక్రవర్తి తలంచినందున నొక యుద్యోగస్థుఁడు లేచి సాదుపాకు సలాముచేసి యిట్లు వచించెను——

"ఓ మహాచక్రవర్తీ! ఈశ్వరప్రతినిధీ! మతసంరక్షకా! చిత్తగింపుఁడు. పడమటదేశములో నివసించుచు సముద్రసంచారమునందు, వాణిజ్యమునందు నిపుణులైన యొకజాతివారు దేవరవారి దేశములతో వర్తకము చేయఁదలచుచున్నారు. ఆ జాతివారి దేశములతో వర్తకము చేయుఁదలచు చున్నారు. ఆ జాతివారి రాణియొద్దనుండి దేవరవారి కొకయుత్తరము వచ్చినది. హిందూస్థాన జనులతో వ్యాపారము చేసికొనుటకు సెలవు దయచేయుమని యాతెల్లరాణి కోరుచున్నది. ఆ జాతివారు పడమటిసముద్రములలో నొకదీవిలోఁ గాపురముందురు. ఇంగ్లాండు దానిపేరు.

ఆ యింగ్లీషురాణీ వ్రాసినలేఖ పారసీకమునకు తర్జుమా చేయఁబడెను. అందిట్లుండెను:

"ఎలిజబెత్తు, దైవానుగ్రహమువల్ల, ... దుర్జేయులై, మహాబలవంతులైన, యెరాబ్దిన్ ఎకబర్, కాంబేయారాజులునైన మహాచక్రవర్తిగారికి.

మహా ప్రజలు ప్రపంచమున మిక్కిలి దూరముననున్న దేశములు జూడ నాసక్తిగలవారు. వారికి శక్యమైనంతవఱకు నానాదేశముల

సరకులను మీ దేశములో దింపవలయునను మంచియుద్దేశము కలదు. అందువలన నుభయులకు లాభకరమైన వ్యాపార మెల్ల సరకులలో జరుగును. అందుచే నీ లేఖ దెచ్చిన జాన్‌న్యూబరీయను నతఁడు తన సహచరులతో గలిసి మిక్కిలి వినయముతో దేవరవారి దర్శనము నిమిత్తమై వచ్చియున్నాఁడు. మీ రాజ్యములోను, సరిహద్దులలోను వ్యాపారము చేయఁగలఁచు చున్నాము. మహాసార్వభౌములైన మీరు, వీనిపై సంపూర్ణానుగ్రహముంచి మా మనవి సమ్మతింతురుగాక యని కోరుచున్నాము.

“ మే మిందుకు మీకు మిక్కిలి కృతజ్ఞుల మగుదుము.”

“ దేవరవారు మహాసార్వభౌములై పరమదయాళులని కీర్తి మా ప్రాంతములఁగూడ వినఁబడుటచే భారము తగ్గి మిక్కిలి తక్కువ మాటలతో నీ విన్నపము పంపుకొన్నాము. వీరు మా ప్రజలు గనుక వానిని దయతోను, గౌరవములతోను ఆదరింపవలెనని మిమ్ము గోరుచున్నాము. వీరు కడుదూరముననున్న మీ దేశమునకు, సముద్రములమీఁద మిక్కిలి ప్రయాసపడి ప్రయాణముచేసి వచ్చినందున వర్తకము నిమిత్తము మీ కుచితమని తోఁచిన హక్కులను, సౌకర్యములను వారికి దయచేయవలెనని కోరుచున్నాము. మీరిట్టి సదుపాయములు చేసిన పక్షమున మేము మీకు శాశ్వతముగా కృతజ్ఞులమై యుందుము. మీకు శుభమగుఁగాక !”

అని యుద్యోగస్థుఁ డాజాబు జదువ నాస్థానమందున్న జనులందఱుం [illegible] విని కని యెఱుఁగని దేశప్రజలమాట యేదో విచిత్ర కల్పితకథగా భావించి యాశ్చర్యముతో నాలకించిరి.

“ఓసామంతులారా ! స్థానజనులారా ! ఆ లేఖ మీరు విన్నారు గదా. [illegible] నాకును గావలెను. ఓయా! [illegible] గూర్త [illegible]

"మొదటివాఁడవు ; ఓట్టివి. చెప్పు! సలహా చెప్పు!" అని పాదుషా అడిగెను.

అడుగుటయు, వివేకియైన ఖాన్‌ఖానను డిట్లనియె ; "లోకము విశాలమైనది. ఇస్లాముమతముయొక్క జయపతాకములు పారసీకమున, ఈజిప్టుదేశమున, టర్కీదేశమున నెగురుచున్నవి. అంతే కాదు. ఆల్జీర్సులోను, ట్యూనిసులోను, మొరాకోలోనుగూడ నున్నవి. పడమటనున్న యీచిన్నదీవిని గురించి మన మేమియు నెఱుఁగము. సత్యమతస్థుల విజయములు (మహమ్మదీయులవిజయములు) ఫ్రాన్సు, స్పెయిను దేశములలోను ఆస్ట్రియా, హంగేరి దేశములలోను వ్యాపించినవి గాని, దీనిమాట మనకు తెలియదు. పడమటి దేశముల జనులు నౌకాయాత్రలలోను, వాణిజ్యములోను గట్టివారు. అందుచే భాగ్యవంతమై నిత్యకల్యాణప్రదమైన మహాసామ్రాజ్యముతో వారు వ్యవహరింపఁదలచుకొన్నారు."

అని యాతఁడు చెప్పగానే "రాజామానసింగు చెప్పెడు సలహా యేమి?" అని పాదుషా యడిగెను.

అనవుడు మానసిం గిట్లు విన్నవించెను: "పశ్చిమరాజ్యములను గురించిగాని, యక్కడి ప్రజలను గురించిగాని, నాకు తెలియదు. నేను కాబూలుస్థానును, జబూలుస్థానును, హిందూకుష్‌పర్వతములను నెఱుఁగుదును. ఏలినవారి జయధ్వజముల నక్కడ మారాజపుత్రులు నాటిరి. నాకంటె బుద్ధిమంతులగు వారివిషయమున సలహా చెప్పవలెను."

అంతటఁ జక్రవర్తికన్ను లబుల్ ఫైజలుమీఁదఁ బడెను. పడుటయు నతఁడు వినయముతో నిట్లు మనవిచేసెను:

ఖాన్‌ఖానను సెలవిచ్చినట్లు ప్రపంచము విశాలమైనది. ఈపశ్చిమ జాతులవారే క్రొత్తప్రపంచమును గనిపెట్టిరి. ఆక్రొత్తప్రపంచమున స్పెయినుదేశపు [illegible] చాల దేశములలోఁబడినవి, పోర్చుగీసువారు

ఆసియా, ఐరోపా, ఆఫ్రికాఖండముల చుట్టునున్న సముద్రములనన్నిటిని దున్నినట్లు కలంచివేయుచున్నారు. డచ్చివారు గూడ నౌకావిహారమున, వాణిజ్యమున నిపుణులు. అన్నిప్రక్కల సముద్రముచేతఁ జుట్టఁబడిన యింగ్లాండుదేశీయులు మిక్కిలి గర్వముగలవారు. కొన్నియేండ్లక్రిందటనే వారు స్పెయినుదేశపు నౌకాసైన్యమును నాశనము జేసిరి. ఇఁకమీఁద వారు సముద్రముమీఁద సర్వాధికారము సంపాదింతురు. వాణిజ్యమే యెల్లజాతులు భాగ్యమునకు సాధనము. విదేశీయుల వాణిజ్యమును ప్రోత్సాహపఱచుట దేవరవారి కిష్టముగదా."

అతని సలహా విని పాదుషా యిట్లనియె:

"వివేకియైన నాపుత్రుఁడు చక్కఁగాఁ బల్కెను. తూర్పుననుండి పడమరనుండి వచ్చెడు నెల్లజాతులవారికి నారాష్ట్రము వర్తకము నిమిత్తమై ప్రవేశయోగ్యమై యుండును. ఈలేఖ తెచ్చిన యూరపియదేశదూతకు నారాష్ట్రము స్వాగత మిచ్చును. మామైత్రి సూచించుప్రియభాషణములు పడమటి దీవి నేలుచున్న మహారాణికి, తెల్ల రాణికి పంపెదము."

౧౬

ఆ సాయంకాలముననే నరేంద్రునకుఁ బాదుషాయొక్క కార్యాలోచన మందిరముఁ బ్రవేశించు భాగ్యము గలిగెను. దర్బారుమందిరమున నున్న వైభవమునకుఁ గార్యాలోచన మందిరమున నున్నదానికి నెంతో భేదము గలదు. బంగాళములోని స్థితిగతులు వివరముగాఁ దెలిసికొనవలయునని తలంచి, చక్రవర్తి బంగాళాదేశపు యువకుని దోడ్కొనిరమ్మని మహాసింగును గోరెను.

ఆమందిరము దర్బారు మందిరముకన్న మిక్కిలి చిన్నది. [illegible] గురించి రహస్య

కార్యాలోచన మిూభవనముననే చేయుట యక్బరున కలవాటు. మిక్కిలి గొప్పవారు తప్ప తదితరు లీమందిరమునఁ బ్రవేశింపరాదు; చక్రవర్తికి విశ్వాసముగల యుద్యోగస్థులు మాత్రమే యిక్కడికి రానర్హులు. ఈమందిరమునఁ బాదుషా వెలలేని నగలు, దువ్వాలువలు దాల్చి చక్రవర్తివలెఁ గూర్చుండక, తన సామ్రాజ్యముయొక్క పరిపాలనా వ్యవహారమును నడుపుకొనుచున్న సామాన్య మనుష్యునివలె నాసీనుఁ డయ్యెను.

ఈ మహాచక్రవర్తి నలువదయిదు సంవత్సరములు సామ్రాజ్యమును బాలించెను. ఆకాలమందు దేశ మలజడులు, తొందరలు లేక ప్రశాంతమై యుండెను. రాష్ట్ర మన్ని ప్రక్కలఁ బెరిగెను. కాబూలు, గాంధారము, కాశ్మీరము, సింధు దేశము, ఘూర్జర దేశము, రత్నగర్భవంటి బంగాళము సామ్రాజ్యమునకుఁ జేర్పఁబడెను. అతని కాలమున సామ్రాజ్యము హిమాలయము మొదలుకొని దక్షిణమున వింధ్యపర్వతము వఱకును, పడమట హిందూకుష్ కొండలు మొదలుకొని, ఆసాము పరిసరములవఱకును వ్యాపించియుండెను. ఈనడుమనే యతఁడు వింధ్య పర్వతము దాఁటి యహమదునగరముఁ బట్టుకొని, దక్షిణదేశమునఁ గూడఁ దన విజయధ్వజముల నాటెను. ఈగొప్పరాష్ట్రము పదిహేను మండలములుగా విభజింపఁబడెను. అన్నిజాతులవారు, నన్ని తెగలవారు గలసి పదికోట్లజను లతనిపాలనము క్రిందనుండిరి. సహనవిశ్వాసములవల్ల నీ జనులందఱుఁ జక్రవర్తియెడ భక్తియు ననురాగముఁ గలిగి యుండిరి.

అంతటి చక్రవర్తి యాకాలమున నాసియాఖండమునఁ గాని, యూరపుఖండమునఁ గాని లేఁడు. కాని యామహాచక్రవర్తియొక్క మనస్సీదశ బహు విచారములతో నిండియుండెను. ఆయన విశాల ముఖమున విషాదము ముద్రితమైనట్లు నరేంద్రున కగపడెను. కొన్ని

విషయములను గురించి యాలోచించుటకే చక్రవర్తి యానాటి సాయంకాలమున దనకు నమ్మిన బంటులైన పురుషులం గొందఱ రావించెను.

చక్రవర్తి, తన సన్నిధానమున నిలువఁబడిన ఖాన్‌ఖానానను జూచి సాదరమున నిట్లనియె: "అహమదునగరమును నీ భుజబలమువలన సాధించితివి. వివేకముతోను న్యాయముతోను దానిం బరిపాలించు భారము నీపైఁ బెట్టి నిన్ను నమ్ముచున్నాఁడను."

"దేవరవారు వింధ్యపర్వతము దాటి స్వయముగా వచ్చి మా కార్యములన్నియు నడుపకపోయినయెడల మాకు గెలుపు చేకూరకయే పోవును. మహాతేజఃపుంజమైన సూర్యమండలమునుండియే కాంతి మెరవు దెచ్చుకొని గ్రహములు ప్రకాశించుచుండును గదా!

అనువుగ ఖాన్‌ఖానానుఁడు తనమొదఁ జేసిన స్తోత్రమును, ప్రసంగములోఁ దెచ్చిన యుపమానమును సరకుసేయక పాదుషా యిట్లనియె. "కష్టమైన పనియంతయు ముందేయున్నది. అహమదు నగరములో నింకను దండిమగలు చాలమంది యున్నారు. మన కాలమునను, మన దేశమునను మిక్కిలి శూరురాలైన యానారీమణిని స్మరించి యాదండిమగలు గట్టిగఁ బోరుదురు."

"దేవరవారట్లనఁ దగినదే. చాంద్‌బీబీ రాణి. అహమదునగరపు మహమ్మదీయుల గాథలలోఁ జిరకాలము యుండును. దుర్గావతి గాండ్వానా హిందువుల కథలలో నున్నట్లే యీమెయు నుండును. అసమానమైన ప్రజ్ఞాశౌర్యములుగల యీ యిద్దరు కాంతలు నాగ్రా నగరములోని స్ఫటికపు మసీదు ద్వారమునకిటు వలుఁగునట్టి రెండు జ్యోతులవలె నీవరి [illegible]కాలమును దీపింపఁజేయుటకై భూమి మీఁదఁ బుట్టిరి."

ఆనాఁటి [illegible] చక్రవర్తి [illegible] తనసభా[illegible] [illegible]భోగించు [illegible] [illegible] [illegible]

మనోవికాసము లేకయుండెను. పగవారి ధైర్యసాహసముల మెచ్చు కొనుటలో పఠాణ్ శ్రీ వంటెటి యుదారపురుషుఁడు మఱియొకఁడు లేఁడు.

"ఆ సంస్థానములు రెండు పడిపోయిన తరువాత, నాయిరువురు కాంతలు బ్రతికియుండిన నెంతో బాగుండును. దుర్గావతీదేవి నేఁడు జీవించి యుండెనా, నారాష్ట్రములో మిక్కిలి ప్రశస్తమైన జాగీరొకటి, యామె కిచ్చియుండును. నావంశస్థుఁడైన యుత్తమరాజకుమారుఁ డొకఁడు చాంద్‌బీబీని మిక్కిలి గౌరవముతోఁ బెండ్లియాడి యుండును. ఓయీ, ఖాన్‌ఖాననుఁడా! ఆమెధైర్యసాహసముల నీవు స్వయముగాఁ జూచితివి గదా!"

"చిత్తము. మహాచక్రవర్తీ! ఆ ధీరురాలివలన నేనును, రాకుమారుఁడగు మురాదు, పరాజయము నొందితిమని యొప్పుకొందుము. రెండు దినములవఱకు జరిగిన, యాగొప్ప యుద్ధమున, గోదావరీతీరమున, మొగలాయీసేనలోని శూరులెందరో మడిసిపోయిరి. దేవరవారి కనిష్ఠపుత్రుఁడైన దేనియలు తక్కినవారికంటె నెక్కువ విజయము బడసెను. దేవరవారు వచ్చి స్వయముగా మా ప్రయత్నములకుఁ దోడ్పడునంతవఱకు నహమ్మదునగరము మన యధీనము గాలేదు."

తన కుమారుల పేళ్ళు చెవిని బడినతోడనే చక్రవర్తి మొగమున విషాదచ్ఛాయలు పొడకట్టెను. మరల నతఁడు మాటలాడునప్పుడు కంఠములో నించుక గాద్గద్యము కనఁబడెను.

"నాకుమారుఁడు మురాదు - పనుచువాండ్రను - భ్రమపెట్టు తప్పుదారిని నడిచి యకాలముఁ జెల్లిపోయెను. నాకుమారుఁడు దేనియలు కూడ వీరధర్మము విడిచి భోగపరాయణుఁడై యుండెఁ దని చెప్పట్లు ద్యోతకమగుచున్నది. నీవు నీకుమార్తె నిచ్చి పెండ్లి సేయుటచేత నతనికి తండ్రివంటివాఁడవు. ఒక కన్నతనిమీఁద వేసి కనిపెట్టుచుండుము. అతఁడు దీర్ఘాయువై, అహమ్మదునగర పరిపాలకుఁడై నన్ను సంస్థానమువలన

హారమంతయుఁ జూచు భారము నీదే.”

“దేవరవారి శాసనము శిరసావహించెదను. రాకుమారుఁడైన దేనియలునకు నా కుమార్తె నిచ్చుటవల్ల నే నెంతో గౌరవనీయుఁడ నైతిని. నా తల దన్నిన గొప్పవా రెందరో, యీసంబంధము నపేక్షించుచున్నారు. బీజపూరు సుల్తాను గూడ మిక్కిలి సుందరియైన తన పుత్రికను గూడ నీకుమారునకే యియ్యఁదలఁచినట్లు వింటిని. దక్షిణ హిందూదేశమున మఱియొక విద్వాంసుఁ డొకఁడీ పెండ్లి రాయబారము నడుపుచున్నాఁడు.”

“అతని పే రెవరు ?”

“ఆయన పేరు ఫెరిస్టా. గుజినీమామూదు కాలము మొదలుకొని దేవరవారి కాలమువఱకు హిందూస్థానచరిత్రము నతఁడు వ్రాయుచున్నాఁడని చెప్పుదురు. మన మిత్రుఁడు డబుల్ ఫేజులు దానిం జూచి మెచ్చుకోవలెను.”

“పండితుఁడైన యబుల్ ఫేజులు జ్ఞానసంపన్నుఁడైన యట్టి పండితునికి స్వాగతమిచ్చి యాదరించును. దక్షిణదేశమందున్న యామిత్రుని బదాని గూడ తప్పక యాదరించును.” అని చిఱునవ్వు నవ్వి “యీ ముగ్గురు పండితులు తలఁచుకొన్న పక్షమున, మేము పోయిన తరువాతఁగూడ, మా గాథలు, మా విక్రమములు నీ దేశములోని జనులు చాలకాలము చెప్పుకొందురు.”

అనవుడు ఖాన్ఖానుఁ డిట్లనియె: “ఇతర దేశములలోఁ గూడ జెప్పుకొందురు. అబుల్ ఫేజులు కీర్తి హిందూస్థానముననే బంధింపఁబడ లేదు. మీ శాత్రుఁడయిన పారసీకపురాజు ‘నే నక్బరు ఖడ్గమునకు జడ లేదు; యబుల్ ఫేజులు కలము మిక్కిలి వెఱపుగొలుపు’ నని యనినాఁడట. అతని కలముయొక్క యశస్సు తన మృదలము సమాధులలో [illegible] గూడఁ జాలకాలము నిలుచును.”

"ఓయీ, ఖాన్‌ఖానుఁడా! వివేకములేని యాబిచ్చగానియొద్దనుండి నీవు మరల సంగ్రహింపఁగలిగుదువేని, నీ సిరాబుడ్డి యశస్సు గూడఁ బ్రపంచమునఁ జిరకాలముండును." అని తననుగూర్చి ఖాన్ పల్కిన యుపచారవాక్యమున కుత్తరముగా నబుల్ ఫేజిల్ పలికెను.

అప్పుడు చక్రవర్తి యబుల్ ఫేజలున కిట్లనియె: "అబుల్ ఫేజలు! జీవితములో మేము చేసిన కార్యముల నెల్ల నీవు జాగ్రత్తగా నడపుటచే నీకును, మేము జేసిన కార్యములనెల్ల సరిగా లిఖించుటచే నీ కలమునకును, మేము కృతజ్ఞులము. ఇదిగాక కొన్ని యితర విషయములలో మేము నీసాయ మపేక్షించుచున్నాము. నా జ్యేష్ఠకుమారుని ప్రవర్తనము నాకు మిక్కిలి విచారము గలిగించుచున్నది."

అంతట మానసింగురా జిట్లనియె: "మహాప్రభూ! మీరు దక్షిణదేశమునకు వెళ్ళినప్పుడు మీ పెద్దకుమారుని సలీమును దేవరవారికి మీరు దేశమునకు పరిపాలకునిగా నియోగించిరి. ఆయనకు సాయము జేయవలెనని నేను బంగాళమునుండి వచ్చితిని. అంతట బంగాళములో మరల సల్లరులు బైలుదేరుటచే యువరాజు నజిమీరులో విడిచి నేను బంగాళమునకుఁ బోవలసి వచ్చెను. బంగాళము మరల జయింపఁబడినది. గట్టిగా బుద్ధిచెప్పితిమి గనుక నికమీఁద నాఫ్ఘనులు మనమీఁద తిరుగుబాటు చేయరు. దేవరవారి కిష్టమగునేని నేను యువరాజునొద్దకుఁ బోయి యిప్పటికిని బెనఁగులాడుచున్న కడపటి రాజపుత్రసంస్థానమును సాధించుటలో సాయపడెదను."

"ఆహా! రాజపుత్రున కిది తగినపనియే!" అని యెగతాళిగాఁ బృథివిరాజు తనలో గొణుగుకొనెను.

గర్విష్ఠమైన యా పృథ్వీరాజు మాటలు వినకపోయినను మానసింగు నటించెను. కాని యతని మొగమునను గోపచిహ్నములు కనఁబడెను.

చక్రవర్తి మానసింగుతో నిట్లనియె:—"రాజా! అట్లు గాదు,

నిన్ను బంగాళమునుండి వెలుపలికి తీసికొనిరాను. నీవు మేలైన బంగాళ దేశమును న్యాయముగా పదిసంవత్సరములకంటె నెక్కువ కాలము పరిపాలించితివి. నేను బ్రతికియున్నంతకాలము నీ వా దేశమే పాలింప వలయును. అదిగాక మీవారు దేశపు యుద్ధము నామనస్సులో ప్రధాన విషయముగ నుండలేదు ; నా కుమారుఁడు సలీమును గురించియే నాకు బెంగగా నున్నది. నీవు బంగాళమునకు వెళ్ళినప్పుడు, మీవారును జయించుట విషయమై మఱచిపోయి కోటను బట్టుకొని యువరాజు తాను సింహాసన మెక్కవలెనని మిక్కిలి వేగమున నాగ్రాకు వచ్చెను. బుద్ధిహీనుఁడైన యీయువరాజీసామ్రాజ్యము భగవంతుఁడు మన కప్పగించిన ధర్మసంస్థ యనియు, భగవంతుని యిచ్ఛయైనప్పుడా సంస్థ తనకు సంక్రమించు ననియు నెఱుఁగఁడు. కాని రాజకుమారుల కోపిక లేదు. ముసలివానిని సుఖముగాఁ జావనీయరు.”

కడపటి పలుకులు పలుకునప్పు డక్బరు చిఱునవ్వు నవ్వెను. కాని యతని కన్నులలో పెద్దబెంగ పొడకట్టెను. అది మానసింగు గ్రహించి యిట్లనియె:—“దేవరవారికి సలీము విషయమున నిట్టి యభిప్రాయ మున్నపక్షమున, మన యనంతరమున సామ్రాజ్యము క్షేమముగా నుం డుటకుఁ దగిన యేర్పాటులు చేయుట మంచిదిగాదా? సలీమునకు బుద్ధిమంతులగు కుమారులున్నారు. చెడుబుద్ధిగల సలీము చేతిలో కంటె రాజ్యము కుమారుల చేతులలో నెక్కువ బాగుగా నుండదా ?”

మానసింగు మనస్సులోనున్న యాలోచనలను మహామేధావియగు చక్రవర్తి తత్క్షణమే గ్రహించెను. మానసింగు చెల్లెలిని సలీము వివాహమాడి కుస్రూ యనుకుమారుని గనెను. అతఁడు కాఁగలవాఁడని యెల్లవారు తలంచుచుండిరి. సామ్రాజ్యక్షేమమో, మేనల్లునిమీఁది ప్రేమయో, యేదైన నేమి పనికిమాలిన సలీమును రాజ్యహీనునిజేసి, కుమారుఁడైన కుస్రూను సామ్రాజ్యపదవియం దుంచుట మంచిదని

యతని మనంబునకుం దోంచుటచే నతం డాసలహా చెప్పెను. కాని, బుద్ధిశాలియగు నక్బరు వాని సలహానుం గమనింపలేదు. అక్బరు మృతి నొందునప్పుడు బలవంతుండైన మానసింగుయొక్కయు, వానిమిత్రుల యొక్కయు కోరికలకు వ్యతిరేకముగా సలీమునకే సామ్రాజ్యము సంక్రమించునట్టి యేర్పాటులుచేసి పోయెను.

కొంత యాలోచించి యక్బరు మానసింగున కిట్లనియె;—"రాజా అట్లుగాదు. నీయాలోచన నే నంగీకరింపంజాలను. నీ చెల్లెలికొడుకు చక్కనిపిల్లవాండే యని నేనెరుంగుదును. పౌరుషశాలియైన కుస్రూ, మనుమ లందఱిలో నాకు మిక్కిలి ప్రియుండు. కాని, తండ్రిని దీసి వైచి కొడుకును గద్దె నెక్కించుట దురభ్యాసము నెలకొల్పుట. రాజ్యముయొక్క యక్రమసంక్రమణము ముందుముందు బలవద్విరోధము నకు రక్తపాతమునకు c గారణమగును. సలీము నాయెడల విధేయుండు గానిమాట నిజమె; కాని వినయవిధేయతలు వానికిం గలుగునట్లు నేనేర్పాటు చేసెదను. ఓయీ అబుల్ ఫేజలు! నా కెల్లప్పుడు ప్రియ మిత్రుండవు, ధర్మోపదేష్టవు. ఈ విషయములోంగూడ నీవు నాకు సాయము జేయువలెను."

"దేవరవారి కేమిగావలెనో సెలవిండు. ఈ సేవకుండు తప్పక దానిం జేయును."

"నేను లేనప్పుడు యువరాజుసలీ మాగ్రాకు వచ్చెను. కాని, యతనిని కోటకాచువారు లోపలికి రానీయలేదు. ఆగ్రానుండి యతం డలహాబాదునకు వెళ్ళి, బిహారుదేశమువల్ల వచ్చిన శిస్తునంతయు నపహరించి తిరుగుబాటునకుం బ్రయత్నములు చేసెను. అంతట నతండు తల్లి జూడవలెనను వంక బెట్టి యీ యంతఃపురము జొచ్చెను. వచ్చి వెళ్ళనిమ్మని కావలివాండ్రాజ్ఞాపింపబడిరి. అతనికి దురుద్దేశమేదో పుట్టెను. నదిమొద్ద కొంత గుఱ్ఱపుదళమును నిలిపి, యాయుధపాణులైన కొజ్జా

లను గోటలోఁ బ్రవేశపెట్టెను. వివరముగ నతని చెడ్డపన్నుగడలను నే నిప్పుడు చెప్పను. అతని ప్రయత్నములవలననే ప్రమాదము జరుగ లేదు. అత డాగ్రాకు వెళ్లకమునుపు నేను నేఁటియుదయమున నిండు దర్బారులో వానిని గౌరవించితిని. అతఁ డిప్పు డలహాబాదునకు వెళ్ళి నాఁడు. నీవు కావలసిన పరిజనముం దీసికొని యచటికిఁబోయి ధర్మ పథ మిదియని బోధించి చెప్పి వానిం బాగుజేయుము. తిరుగుబాటు చేసినవాని పొగరణఁచుటకు సేనాధిపతివలె నీవు వెళ్ళవద్దు. తప్పుజేసిన తనయునియొద్దకు, పుత్రవత్సలుఁడగు తండ్రిపంపున రాయబారివై పొమ్ము!"

"మీమాట వినుటయనఁగా శిరసావహించుటయె." వెండియు నక్బ రిట్లనియె: "అబుల్ ఫేజలు! నీవు సహేతుకముగ, మనసు కరఁ గునట్లుగ మాటలాడు శక్తిగలవాఁడవు. మానవులలో నిట్టిశక్తి చాల మందికి లేదు. కావున నీవుపోయి సలీమును ధర్మపథమునకుఁ ద్రిప్పుము. సమర్థుడైన ఖాన్ ఖాననుఁడు దక్షిణదేశముననున్న నా రెండవకుమారు నకు బుద్ధిచెప్పి బాగుచేసినట్లే యీకుమారుని నీవు చక్కఁబఱు పుము."

అనవుడు నబుల్ ఫేజలు వినయమున వంగి సలాముచేసి రాజాజ్ఞను మన్నించి సలీముకడకుఁ బోయెను. కాని యచ్చటనుండి తిరిగిరాలేదు. నీచుఁడైన సలీము లంచమిచ్చి హంతకులచేత నీమహాత్మునిం జంపించె నని చరిత్ర చెప్పుచున్నది.

అనంతరము బంగాళమువిషయమై సంభాషణము జరిగెను. అప్పుడు మానసింగురాజు ప్రధానవక్త. ఖాన్ ఖానసువలెఁ జమత్కారపుమాట గాని, కవనముగాని, యతనికి రాదు. బంగాళములోని స్థితిగతులను సంగ్రహముగా నతఁడు చక్రవర్తికి విన్నవించెను. ఆఫ్ఘనుల ప్రయ త్నము లారిపోవుచున్న యగ్నిమంటవలె నుండెను. మొగలాయీల

పరిపాలనమునకు బంగాళాదేశము సమర్పించెను. రాజ్యవ్యవహార మంతయుఁ జక్కఁగ నేర్పఱుపఁబడెను. హిందూజమీందారు లందఱు మొగలాయీల యధికారమునకుఁ దోడ్పడిరి. అట్లుకొంత చెప్పి మానసింగు నరేంద్రుని, సింహాసనముకడకుఁ దోడ్కొనిపోయి, రాజా తోడరుమాలుయొక్కస్థితి బంగాళాదేశములో సంశయాస్పదమైయున్న కాలమున, నరేంద్రునితాత మొగలాయీలకు మంచియదనునఁ దోడ్పడుటయు, నరేంద్రుఁడు గూడఁ దనకునచ్చిన తెలఁగున నెన్నో భయంకరయుద్ధములలో మొగలాయీల పక్షమునఁ బోరాటము సల్పుటయు సంగ్రహముగాఁ జక్రవర్తికి విన్నవించెను.

మానసింగుమహారాజు తన్నుగురించి ప్రశంసావాక్యములు బలుకుటయుఁ, జక్రవర్తి యాసక్తితో వినుటయు నరేంద్రున కుత్సాహము, సంతోషము, గరువము గలిగించెను. చక్రవర్తియుఁ బ్రశంసాపూర్వకముగాఁ గొంతసంభాషించెను. నరేంద్రుని హృదయమున సంతోషము మిక్కుటమగుటచే నతఁడు మాటలాడలేకపోయెను. రాజానుగ్రహమునకుఁ దనకృతజ్ఞతను దెలుపుటకై నేలసాగిలఁబడి సలాముజేసెను.

అనంతర మక్బరు వెండియు నిట్లనియె: "భక్తివిశ్వాసములుగల మంత్రులారా! ప్రొద్దుపోవుచున్నది గనుక నేను మిమ్ము చాలసేపు నిలుపను. మఱియొకవిషయము నాహృదయమును పీడించుచున్నది. ఇరువదిసంవత్సరములు కొండలలో, నడవులలో నాసేనలనెదిరించి, నాతో గత్తికట్టి పోరిన మీవారు రాణాప్రతాపసింగు మృతినొందెను. అతఁడు నాకుఁబగవాఁడె. అయిననేమి! ప్రపంచమునందలి మహావీరులలో నతఁడొకఁడు. మానసింగురాజా! యుద్ధములో నీవతనిని గలిసికొంటివి గదా!"

మానసింగు ప్రతాపునిపేరు వినఁగానే వచ్చెడుకోపము నణఁచుకొని, కంఠము గంపింప నిట్లుబదులుచెప్పెను. "అయ్యా! చిత్తము.

ఇరువదియైదేండ్లక్రిందట నతనినొకసారి కలిసికొంటిని. మేము మరల విడిపోవులోపున హల్దీఘట్టము రాజపుత్రమొగలాయీ సైనికుల నెత్తురుతో నెట్టబడెను. అతఁడు మృతినొందకమునుపు మరలఁగలసికొనవలెనని నాకుత్సాహ ముండెడిది. మాకిరువురకును ప్రాతఋణములు కొన్నియుండినవి. ఆకలహఋణములు రాజపుత్రులెన్నడు మఱువరు. కాని ప్రతాపసింగు మృతినొందెను. ఆ మహావీరుని యాత్మకు శాంతి గలుగుఁగాక !"

రాజ్యపుత్రులశౌర్య మెల్లెఱుఁగునో యక్బరుచక్రవర్తి వారిద్వేషములు, వారికయ్యములుగూడ నట్లె యెఱుఁగును. అందుచే మానసింగుయొక్క మనస్తత్త్వమతనికిఁ దెలియును. కాని యాకలహముల నతఁడెన్నడుఁ బురికొల్పలేదు. తనకులోఁబడి రాజపుత్రులు సామ్రాజ్యమునకు సాయము చేయవలయుననియే యతనికోరిక. అందుచే నతఁడు రాజపుత్రసంస్థానములలోపలి వ్యవహారములజోలికిఁబోక, వారి యాత్మగౌరవమును గాపాడెను. ప్రతాపుఁ డొక్కఁడే చక్రవర్తికి లోఁబడని రాజపుత్రవీరుఁడు. ప్రతాపుని శౌర్యము కొంతవఱకతని మెప్పుకోలుఁబడసిన కారణమునను, సామ్రాజ్యముయొక్క యితరభాగములలో నవసరమైనపనులు తగిలిన కారణమునను, హిందూప్రజల మనస్సులు రంజింపఁజేయవలెనను కారణమునను, నక్బరు తనపరిపాలనములోని కడపటిదినములలో మీవారుదేశముపై యుద్ధము సాగింపలేదు.

ఆసభలో నప్పు డక్బరిట్లనియె : " మీవారు రాజధానియగు చిత్తూరు నాది. కొన్ని కొండలనడుమ నొకసరోవరతీరమున నున్న యుదయపూరుపట్టణమున, ప్రతాపుని కుమారుఁడు నివసించుచున్నాఁడు. శూరుఁడైన యతనితండ్రి గతించినాఁడు. నేనిఁక యుద్ధముసాగింపను. కనుక నతఁడా పట్టణములో సుఖముగా జీవించుగాక !"

అప్పలుకులువిన్న మానసింగుని మొగమున నాగ్రహామును, పృధివి రాజు వదనమున వికాసములును నేక కాలమునఁ దోఁచెను.

వెండియు నక్బరిట్లు వచియించెను—"అంతియేగాక, నాకతనియెడఁ గల మంచిభావమును దెలుపుటకును, తండ్రి చనిపోయినందుకు పరామర్శము దెలుపుటకును, నేనతనికొక సందేశమంపెదను. త్వరగానో ఆలస్యముగానో యీ రాజకుమారుఁడు తనతండ్రిత్రొక్కినత్రోవ తప్పు త్రోవయని తెలిసికొని, యందఱకు సామాన్యసుఖకరమైన యీమహా సామ్రాజ్యమును స్థిరపఱచుటకై తక్కిన రాజపుత్రులవలె తానుగూడ తోడ్పడఁగలఁడు. ఆకార్యము చేకూర్చుటకై నేను తొందఱపడను. ఈలోపున దేశమున శాంతి నెలకొలుపవలెను."

మానసింగుతప్పఁ దక్కినవారందఱందుకు సమ్మతించిరి. మానసింగు మాత్రము మొగముముడుచుకొని యూరకుండెను. కఠినమైన కొందఱు మహమ్మదీయ సర్దారులు తమమతమందు విశ్వాసములేని కాఫరులతో సంధిచేసికొనుట కించుకంతయు నిష్టపడలేదు; రాజనీతికొఱ విదులూరకొన్నప్పుడు మతగురువులు తమగోడవలు విప్పుచుందురు.

"పూజ్యులైన గురువులారా! మీతో నేను వేఱొకసారిమాటాడెదను. ఇంతలో ప్రతాపుని కొమారుఁడైన యమరసింగునకు, నా మిత్రభావమును, నాపరామర్శమును దెల్పుటకు మీలో నెవ్వరునను కట్టిరో తెలుపుఁడు!" అని యక్బరుపలికెను.

అదివినినంతసించి పృధివిరాజుగర్వముతో సార్వభౌముని యెట్టయెదుటికిఁబోయి నిలిచి సలాముజేసి మీవారు రాజకుటుంబమునకు గౌరవముసలుపుటకుఁ బ్రతి రాజపుత్రనాయకుఁడు సంతోషముతో నొడంబడును. అది మారాజపుత్రులలో నగ్రగణ్యమైనసంస్థానము. దేవరవారిట్టి యుత్కృష్టకార్యము నన్నునమ్మి నాకప్పగించినందున నేను మీకు మిక్కిలి కృతజ్ఞుఁడను. ఇందునన్ను నియోగించి మిక్కిలి గౌరవించిరి."

అని విన్నవించెను.

విన్నవించుటయు, సార్వభౌముఁడు సంతసించి, "వీరరాజా! నీ మనోరథ మొసంగితిని. రాజస్థానమున నీవంటికవి పుట్టలేదు. ప్రతాపునకు నీకంటె నెక్కువ ప్రియులు లేరు. నారాయబారము నీద్వారమున వెళ్ళినా యది ప్రతాపుని పుత్రునకు రెట్టింపు సంతోషము గలిగించును. ఈ రాయబారమున నీ వెంటవచ్చుటకు నాయాస్థానమందలి యుద్యోగస్థులలో నీయిచ్చవచ్చినవారి నేరికొనుము." అని సెలవిచ్చెను.

అనవుడు నతఁడిట్లనియె—"మానసింగు మహారాజు నమ్మతించునేని అతనిచేతిక్రింద పనిచేయుచున్న గజపతిసింగును సహకారిగాఁ దోడ్కొని పోవలతును. అతఁడు జోద్పూరురాజ వంశస్థుఁడు. మాబికనీరురాజ కుటుంబమునకు బంధువు. విశేషించి నేనును గజపతిసింగును బాల్యమిత్రులము. ఈ రాయబారములోఁగూడ మేము సహకారులుగా నుండుట నాకిష్టము."

అందుకు మానసింగిట్లు ప్రత్యుత్తరము జెప్పెను: "నా తాబేదారులందఱు చక్రవర్తిగారి సేవకులే. ఆయన యీ రాయబారమునకు గజపతిని నియోగించునేని వారియాజ్ఞకు నేను బద్ధుఁడను. గజపతి నా చేతిక్రింద మిక్కిలి పౌరుషముతోఁ బనిచేసెను. ఏ పని నప్పగించిన నతఁడది మిక్కిలి శ్రద్ధతోఁ జేయును."

"ఆలాగేకానీ. ఈశాంతిదౌత్యమున గజపతి నీసహకారిగానుండుఁగాక! గజపతి మన యాస్థానమునకుఁ దోడ్కొనివచ్చిన యీ బంగాళీ యువకునిగూడ నీవెంటఁ దోడ్కొనిపొమ్ము." అని గద్దెనుండి లేచుచుఁ జక్రవర్తి పలికెను.

మాంత్రులందఱుఁ జక్రవర్తికి సలాముచేసి వెడలిరి. నరేంద్రుఁడు వెడలుటలోఁ గట్టగడపటి వాఁడయ్యెను. ఈ క్రొత్త సందేశములో

బాల్గొనుటకుఁ దనకవకాశ మొసఁగి యనుగ్రహించినందుకు, సార్వభౌమునియెడఁ గృతజ్ఞతా సూచకముగ నతని కన్నులనుండి యానంద బాష్పములు జాఱెను. చక్రవర్తి యతని మనోభావము దెలిసికొని, తండ్రి కొడుకునకుంబలె నగౌరవముట్టిపడ మాటాడెను.

“నరేంద్రనాథరాయా! రాజస్థానము సందర్శించుటకు నీకు కోరికకలదని గ్రహించి నీ యభిలాష మొసఁగితిని. జాగుచేయకుము. ఈసందేశమున నాలస్యము పనికిరాదు.” అని చిఱునవ్వుతో వెండియు నిట్లనియె— “ఆగ్రాకోటకంటె నీకు రాజస్థానమె సురక్షితమైన స్థలము. కోటలో తాత్తారుబానిసలు మోహపాశములఁ బన్నుదురు. ఆయుధపాణులైన కొజ్జాలు సంచరించి కనిపెట్టుకొనుచుందురు.”

ఈమాటలు పిడుగులవలె నరేంద్రునిచెవిని బడి, యతనిని భయవిస్మయములఁ బాలుజేసెను. ఆ పాటునుండి యతఁడు కోలుకొనక మునుపే చక్రవర్తి వెడలిపోయెను.

౧౫

అప్పు డర్ధరాత్రము. అక్బరు తన యంతఃపురమున స్ఫటికశిలానిర్మితమైన యొక గదిలో నిద్దఱుమిత్రులం గూడియుండెను. ఆ గది యమున కెదురుగా నుండెను. స్ఫటికగవాక్షములలోనుండి చల్లని చంద్రకాంతి గదిలోఁ బ్రవేశించుచుండెను. క్రింద నదియొక్క మర్మరధ్వనులు వినవచ్చెను. గదియంతయుఁ గమ్మకమ్మని తావులతో నిండియుండెను. మేలైన నగిషీపనులుగల రంగురాళ్లు నడుమ నడుమఁగల గోడలకును, స్తంభములకును బ్రక్కను మెత్తని యాసనము లమర్పఁబడియుండెను. అక్బరు మిత్రులిరువురతోఁ గలసి యల్పమైన సాయంకాలాహారము నారగించి, విశ్రాంతి గైకొనుటకు ముందు నొకగంట వారితో నిష్టా

గోష్ఠి నలుపఁదలఁచెను.

ఆ యిరువురుమిత్రు లెవరన, నక్బరున కాప్తమిత్రుఁడు, హితోప దేష్ట యునగు నబుల్ ఫేజ లొకఁడు ; పరమభక్తిగల మహమ్మదీయుఁడు, నబుల్ ఫేజలునకుఁ బ్రత్యర్థియగు చరిత్రకారుఁడు నగు బాదానీ రెండవ వాఁడు. ఈ గదిలోనికి రావింపఁబడుట మిక్కిలి గౌరవము. సంస్థానము లోని గొప్పగొప్ప యుద్యోగస్థులు సామంతులుఁగూడ నిక్కడికి రావింపఁబడరు. చక్రవర్తికి మిక్కిలి మిత్రుఁడై యతని విచారము లన్నిటిని దనచమత్కార వచనములచేత నిమిషమాత్రమున నడఁపఁ జాలిన ప్రజ్ఞగల బీరబలుఁడు పలుమాఱు లీగదిలోనికి రావింపఁబడును. కవియైన రాకుమారుఁడు పృథివిరాజుగూడఁ దాను రచించిన రాజపుత్రు వీరులపాటల నిచ్చటఁ బలుమాఱు గానముచేసెను. క్రైస్తవమత గురువులు, మహమ్మదీయముల్లాలు, హిందూపండితులుఁ గూడఁ దమ తమ మతసిద్ధాంతములను జక్రవర్తి యెదుట సూర్యకిరణములు స్ఫటిక గవాక్షములనుండి తొంగిచూచు వఱకు నీగదిలోఁ జర్చించుచుం దురు. కాని నేఁటిరాత్రి చక్రవర్తి విశ్రాంతిగోరెను. ముసలితనమున నక్బరు చక్రవర్తి మనస్సున కానందము గలుగఁ జేయఁగల యత డబుల్ ఫేజలు తప్ప మఱియొకఁడు లేఁడు.

అత్తఱిఁ జక్రవర్తి యిట్లు ముచ్చటించెను. "అయ్యా, అబుల్ ఫేజలు ! మహాకవియుఁ గీర్తిశేషుఁడు నీ సోదరుఁడు నైన ఫైయిజీ పాటలలో నేదైనఁబాడుము. ఆయన చిన్ననాఁడు తన గేయములతో మిక్కిలి నన్నలరించెను. లేదా, నీ పాటలనైనఁ గొన్ని పాడుము. గభీ రభావమును మృధుమధురపదములతో గుంభనముసేయు సామర్థ్యము నీ కొకనికే గలదు."

అంతట నబుల్ ఫేజలు తన పాటలలోఁ గొన్ని పాడెను.

"నిన్ను ప్రజలు చాలకాలము స్మరింతురు. సత్యసంధుఁడైన ప్రజ్ఞా

శాలిదొరకుట యరుదుగదా ! నీ భావము గంభీరము. నీ కవనములో ప్రాచీనకవిత్వములో నుండు విజ్ఞానము చూడఁగలము. ఈ నాఁటివారి కవనములో నది కనఁబడదు. " అని యక్బరు వచియించెను.

" పూర్వులు విశేషముగా ప్రకృతిసంబంధము గలిగి బ్రతికి ప్రకృతి రహస్యముల మనకు విప్పి చెప్పిరి. మనమో మనచే సృష్టింపఁబడిననూతన ప్రపంచములో జీవించుచున్నాము. "

" చిరంజీవియైన మన ఫిర్దూసీయొక్క యుద్రేకపూరితమైన కవనమును, హిందూదేశములోని భారతరామాయణాది మహాకావ్యములను బోలిన కావ్యములు మన మీనాఁడు చూడఁగలమా ? ఈ నాఁటి కృతులు వానిప్రక్క నిలువఁగలవా ? "

" అయ్యా ! లేదు. మన - యాస్థానములలోని కవిత్వము రేపు వికసించి మాపు మాడిపోవు పూవువంటిది. పారసీకహిందూదేశముల ప్రాచీనకవిత్వమన్ననో హిమాలయపర్వతముల యందుఁ బుట్టి మిక్కిలి లోతుగా వ్రేళ్లుబారిన టేకువృక్షముల వంటిది. అవి యుగయుగములుండును. "

" మనదానివంటి గొప్పసామ్రాజ్యము దాని ప్రతిష్ఠకుఁదగిన గొప్ప కావ్యము నేదైన లోకములో విడిచిపోవలయునని నా యభీష్టము. ఈ కాలమును జిరస్మరణీయముగాఁ జేయుపాట యేదయిన నున్న బాగుండును. "

" ఈ నాఁటి గొప్పచరిత్ర రాజభాషయైన పారసీకములోఁ గాక జనులభాషలలో జీవించియుండును. రాజభాషయగు పారసీకము, కొందఱు మాత్రమే మాటాడుదురు. మన యాస్థానకవుల కవిత్వము కుండ్లలోఁబెట్టి పెంచిన మొక్కయందు పూచిన చక్కనిపూవువలె నొక్కనాఁడు తావుల వెదఁజల్లి, మఱునాఁడు నశించును. జీవజ్జాతుల కవిత్వమన్ననో ఫలవంతమైన భూమిలోఁబుట్టి యేపుగాఁబెరిగి, జనులకు

నీడల నొసగినట్టి పెద్దయడవి వంటిది."

"అబుల్ ఫేజులూ! మనభాషయైన పారసీ, మనయంత బాగుగనే హిందువులుగూడ వ్రాసి చదువఁగలరని వింటిని. కీ॥ శే॥ రాజా తోడరుమాలు హిందూదేశమందంతట మనకచేరిలలో పారసీభాషనే వాడుకచేసెను."

"అయ్యా! హిందువులు బుద్ధిమంతులు. రాజభాష యేదైనను వారు సులభముగా నేర్చికోఁగలరు కాని, తమ హృదయములోనిభావములు తల్లిపాలతో సంక్రమించిన దేశభాషలలోనే వారు విస్పష్టముగాఁ దెల్పుదురు."

"అట్లయిన నట్టికావ్యములు వారు నేఁటికాలమున వ్రాసిరా?"

"అయ్యా! సూరదాసుని యొక్కయు, కేశవదాసుని యొక్కయు పాటలు జనరంజకములని దేవరవారు వినియున్నారు. తులసీదాసుఁడు రామాయణమును హిందీభాషలో మరల వ్రాసినాఁడు. ఉత్తరహిందూస్థానమున నెల్లగ్రామములలోను, పల్లెలలోను, కోట్లకొలది స్త్రీలు పురుషులు దానిని జదువుచుందురు, వినుచుందురు. ఇప్పుడే కాదు.— మనమందఱము పోయినతరువాతఁగూడ దాని నెల్లవారు చదువుదురు."

"ఔను! అబుల్ ఫేజులు, నీ పలుకులు జ్ఞానపూరితములు. ఈ కాలమున నుత్తరహిందూస్థానమువలె, తక్కిన మండలములలోఁ గూడ వాఙ్మయ మభివృద్ధి నొందుచున్నదా?"

"అయ్యా! దేవరవారికా విషయమై మానసింగురాజు విన్నవింపఁగలఁడు. బంగాళాదేశములో హిందూదేశపు గొప్ప యితిహాసములను నవీనకవులైన కాశీరామకవియు, కృత్తిబనకవియు మాతృభాషలో రచియించిరి. అవి ప్రతిపట్టణములోను పల్లెలలోను జనులు విశేషముగా చదువుచున్నారు. ఇప్పుడిప్పుడే పైకిఁదేరుచున్న ముకుందరాముఁడను కవి తనగేయముల నీ రాజునొద్ద పాడి మెప్పించెను."

"అబుల్ ఫేజలు! బంగాళీల కవిత్వమును గురించి యీ రాజ్ఞి నాతోఁ జెప్పెను. వినవలెనను కుతూహలమున్నది. కాని బంగాళీ భాష నాకురాదు. ఇంతవయస్సులో నిట్టి కార్యభారములో నిప్పుడితరములు నేర్చుకొని ఈ భాష నభ్యసించుట యసాధ్యముగదా?"

"ఖానెఖానానుఁడు పాలించు దేశముల కింకను దక్షిణమున శూరులు యుద్ధప్రియులునైన మహారాష్ట్రులకుఁగూడ, మంచికావ్యములున్నవి. శ్రీధరుని పద్యములు గొప్పవారికి, తక్కువవారికిఁ గూడ దెలియును. మహాచక్రవర్తీ! మీ కాలమున వర్ధిల్లిన వాఙ్మయమిది. ఈ కాలపు భావమును, విజ్ఞానమును, రాఁగల తరములవారికవి తెలియఁజేయును."

"నా ప్రజలలో నన్నిజాతులవారు, నన్ని తెగలవారు, తమ తమ మాతృభాషలలో కావ్యములు రచించి గానముచేయవలెనని నా కోరిక. అనేక సంస్కర్తలుగూడ నీ కాలమున బైలుదేరినారు. వారికి లక్షలకొలఁది స్త్రీలు, పురుషులు శిష్యజనముగాఁ జేరుచున్నారు. మనము నిర్మించిన 'దిన్-ఇలాహి' యను నీశ్వరమతములోఁ గూడ కొందఱు చేరుచున్నారుగదా!"

"అయ్యా! వారిభావములును మీ భావములవంటివే. కాని, వా రవి సామాన్యజనులకు బోధించుచున్నారు. కాని, మీ మతము మీరలను నుమ్రావులను నాశ్రయించి యున్నది. నూఱుసంవత్సరముల క్రిందట కాశీలో రామానందుఁడని యొక మహాత్ముఁడుండెను. ఏకేశ్వరారాధన మతఁడు ప్రజలకు బోధించెను. అతని శిష్యుఁడు కబీరుఁడు. దేవరవారివలెనె యొక్కఁడై సత్యుఁడైన పరమేశ్వరుని నారాధింపవలయునని జనులకు బోధించెను. ఎన్నటికి నాశమొందని యీ క్రింది యర్థమిచ్చు గేయమతఁడే పాడెను. GR 4730

"అన్నా! హిందువుఁడా! కాశీ నీ దేవుఁడుండు చోటా?"

"అన్నా! మహమ్మదీయుఁడా! మక్కా నీదైవమునకు నిలయమా?"

"కాని, మీ యంతఃకరణములను వెదకికొనుఁడు. భూమ్యాకాశ ములదేవుఁడు, హిందూ మహమ్మదీయుల దేవుఁడు నక్కడనే యున్నాఁడు."

"ఓయి, అబుల్ ఫేజలు! అది మిక్కిలి యున్నతభావము. మనపండితులు పెద్దపెద్దమాట లుపయోగింతురు, అవి జనులకు నచ్చవు. అట్టివారీ దేశములో ననేకులున్నారా;"

"పంజాబు దేశమున నూఱేండ్లక్రిందట నానకుఁడను మహాపురుషుఁడుండెను. అతని యభిప్రాయము నిట్టిదే. అతని మతములో హిందువులు, మహమ్మదీయులు గూడ జేరిరి. వారుసిక్కులని పిలువఁబడుదురు. వారె శూరులు. శాంతభావులు. దేవరవారి ప్రజలలో మిక్కిలి రాజభక్తి తత్పరులు."

"అయ్యా, వారినిగురించి విన్నాను. వారేకేశ్వరారాధనా తత్పరులు. కావున వారియెడ నాకు గౌరవముగలదు."

"నూఱేండ్లక్రిందట బంగాళములోఁ గూడ నొకమత సంస్కర్త పుట్టెను. ఆతని పేరు చైతన్యుఁడు. అతఁడుగూడ నేకేశ్వరారాధనము బోధించి హిందువుల మహమ్మదీయులఁ గలుపఁజూచెను. అతనిమతము వారిప్పుడు పదిలక్షలున్నారు."

"మనవైభవముతోను, మనశక్తితోను, మనము చేసినదానికంటె నెక్కువపనిచేసి, పనులలో కలసిమెలసి నిరాడంబరముగ జీవించి, యెక్కువ విజయముగాంచిన యా మహాత్ముఁడు ధన్యచరిత్రుఁడు."

"అది యెప్పుడు నిట్టిదే. పేదలై నిరాడంబరజీవులైన మహాత్ముల బోధలే కోట్లకొలఁది హృదయములకెక్కి వారి హృదయము లజ్ఞాన జ్యోతిని వెలిఁగించి వారికి సౌఖ్య మొందగూర్చును. జీసనుమహాత్ముఁడు పేదవాఁడు. గలిలీ సముద్రతీరమున పేదలగు పల్లెవాండ్రతోఁ గలిసి మెలఁగెను. కడపటి దేవదూతయగు మహమ్మదు మక్కానుండి మదీ

నాకుఁ బాటిపోయెను."

"నేను పాశ్చాత్త్యులగు పురుషులఁ గొందఱను కలిసికొంటిని. వారు జీసను చరిత్రమును నాకుఁ జెప్పిరి. ఆయన సిలువమీఁద వధింపఁబడినారని వినఁగానే నాకనులనుండి బాష్పబిందువులు జొట జొట జాఱినవి. పశ్చిమఖండవాసు లంద ఱాయన మతము ననుస రించిరని వారు చెప్పినరు. పోర్చుగీసు, డచ్చివారు, చిన్నదీవు లలోఁ గాపురముండు నింగ్లీషువారు కూడ నామతములోనివారె."

"హిందువులకు మహమ్మదీయులకుఁ గూడ దేవుఁడైన సర్వేశ్వరు నొక్కనినే నాప్రజలంద ఱారాధింతురేని నామనస్సు సంతుష్టి జెందును. మననాఁడు మనము విత్తనములు నాటుదుము. పంట క్రమముగ పండును. నేను కాశ్మీరము జయించిన తరువాత నచ్చట హిందువులకు మహమ్మదీయులకుఁ గూడ నుపయోగించుటకై యొక యాలయమును గట్టించితిని. అయ్యో! దానిమీఁద నేమి వ్రాయఁబడియున్నదో యెఱుఁగుదువా ?"

అబులుఫేజ లామాట లెఱుఁగును గనుక, వాని నప్పుడు చదివెను:

"ఓమహాదేవా! నే నెటుజూచినను జనులందఱు నిన్నే వెదకి కొనుచున్నారు."

ఏ భాషనూటాడినను దేవా! మనుష్యులందఱు నిన్ను గూర్చియే మాటాడుదురు.

భక్తుని భక్తియు, శంకితుని శంకయు, నిన్ను గురించియే పోవు చుండును.

నీ వద్వితీయుఁడవు—అన్ని మతములు నిన్నే తెలుపును. మసీదులోఁ జేరిన జనులందఱు నిన్నే లోలోనఁ బ్రార్థింతురు.

"ఆలయములలో భక్తులు నీకొఱకే గంటలు వాయింతురు. నేను గుడికి మసీదునకుఁ గూడ తరచుగాఁ బోవుదును;

నీయనుగ్రహాను పంచుకొనుటకు గుమ్మగుమ్మమునకుం బోయి నిన్ను వెదకికొందురు.

ఛాందసనముమండి నాస్తికతను వేఱుపఱచి యెవ్వ రెన్నడు చెప్ప జాలరు.

ఛాందసులు తెరచాటుననున్న వెలుంగును జూడలేని నాస్తికులు.

ప్రతినాఁడును తననుతాను నత్యముని నమ్మి నేనువేరుగా ప్రార్థనలు చేయుదు.

గులాబిపుష్పాడి విక్రయించువాని హృదయమును నెత్తానితో నింపును."

"మానవజాతికి తన నామకీర్తనము నయ్యంటకై నియోగింపం బడిన వరాతని పృథ్వియందుంగూడ గులాబిపుష్పాడి ఉందుగాక. పరమేశ్వరుఁడు నన్ను కాశీపుననివాసం దుంచినాఁడు—భూమిమీఁద నతని ప్రతినిధిగా నన్ను జేసినాఁడు—తన పని చేయుమని విధించినాఁడు. జ్ఞానియగు బదాని తలంపూ మంచున్నాఁడు. మిత్రుఁడ! నీ మనోభావము స్వేచ్ఛగాఁ దెలుపుము. పండితుఁడైన యబుల్‌ఫేజలు నీ కుత్తరము జెప్పును. మీ చర్చలు విని నేను జ్ఞానము ప్రోగుచేసి కొంగును పమన చిల్కిద్దటికి అల్లా గొప్ప మేధ నిచ్చెను. ఉపన్య సించుటకు భగవదావేశము పొందిన మహాత్ములందఱుండి జ్ఞానసంపాద నము జేయుట నాకు పరమసంతోషము."

"మహమ్మదీయదేశములైన అరేబియా, ఈజిప్టు, పారసీకము మొదలగు భూముల చరిత్రలు నేను చదివితిని. ప్రతిచోట నిస్లాము మతమే యవలంబింపఁబడినది. మస్లిందేశములోఁ గ్రైస్తమతము బోధింపఁబడినదని నేను వినలేదు." అని బదానీ గర్వోక్తితోఁ బల్కెను.

"ఏక్కడరాజు, ప్రజలుగూడ మస్లిముమతస్థులో నట్టి దేశములను గురించి నీవుమాటలాడుచున్నావు." అని అబుల్‌ఫేజలు బదులుచెప్పెను.

"ఓయీ, అబుల్ ఫేజులు! వేయియేండ్లక్రిందట నిట్లుండలేదు. పారసీకము జోరాష్ట్రునుతమును నవలంబించెను. ఈజిప్టులో మఱియొక మతముండెను. అది వారి హైరోగ్లాఫిక్ శాసనములలో లిఖింపఁబడి యున్నది. కాని, మన మహమ్మదు వారి బోధనలు బైలుదేరి యాదేశములలోని యపవిత్రమతములను తుడిచివైచెను. గొప్ప మహమ్మదీయ చక్రవర్తుల పరిపాలనములలో హిందూదేశముగూడ తన యబద్ధపుమతములను, విగ్రహములను వదలుకొని, కట్టకడపటి దేవదూతయైన మహమ్మదు వారి మతము నవలంబించునని మేమాశపడితిమి. అరేబియాలోను, పారసీకములోను, ఈజిప్టులోను జరిగిన మార్పులను హిందూస్థానముగూడ మనకుల నూడఁగూడదు:"

"చరిత్రకారులలో నగ్రగణ్యుఁడా! నీపట్టుదల నే మెచ్చితిని. కాని, యీజిప్టు, అరేబియా, పారసీకములోనున్న జనము మన చక్రవర్తిగారి పదిహేనుపరగణాలలో నేపరగణాలలోనున్న జనముకంటె తక్కువన్నమాట నీవెఱుఁగుదువా? నైలునదీతీరమునను, అరేబియా యెడారులలోను, పారసీకపుకొట్టనేలలోను, కొన్ని లక్షలజనులు మాత్రమే యున్నారు. హిందూస్థానమున పదికోట్ల జను లున్నారు. వారు మిక్కిలి పురాతనమైన మతమును, వేదాంతశాస్త్రమును గలిగి యున్నారు. అలగ్జాండరునాఁటినుండి యెందరో దేశముపైవచ్చినను వారామతమును కదపలేకపోయిరి."

"అయ్యా, అబుల్ ఫేజల్ పండితుఁడా! నన్ను క్షమింపుము. మహమ్మదుపయిగంబరువారివల్ల బోధింపఁబడిన మతమును మిక్కిలి గొప్పఖండములుగూడ ననుసరించినవి. మహమ్మదువారు గతించిన నూఱేండ్లలోపుగా నే, మహమ్మదీయుల గుఱ్ఱపుదళము ఆక్ససునది యొక్కయు, నైలునదియొక్కయు, టేగసునదియొక్కయు జలములు త్రాగెను. దేవుని పరమసేవకులవల్ల నిస్లాముమతము వ్యాపింపఁజేయఁ

బడఁగా ఆసియా, ఆఫ్రికా, యూరపుఖండము లామతమవలంబించెను. ఈ పని బాగ్దాదును పరిపాలించిన కాలిఫుల కాలమున జరిగినది. ”

“ అయ్యా బదాసీ! ఆకాలిఫులు చిర స్మరణీయులగుటచే వారిని నేను గౌరవించెద. తార్తారిదేశమునను, ట్రిపోలీ మొదలగు నాఫ్రికా దేశములలోను నిలువనీడలేక దేశదిమ్మరులగు మోటజాతులకు సత్యమత ముపదేశించి, వారికేకభావము గుదిర్చి యేకేశ్వర సేవ నేర్పినందుకు నేను వారిని మెచ్చెదను. కాని, విశేష జనముగల చీనా, హిందూదేశములు వారిప్రాచీనవేదములనుండి సత్యము గ్రహింతురు. వారు సత్యమును గ్రహించినంతకాలము దేనినుండి గ్రహించినను, ఏభాషనుండి గ్రహించినను మంచిదే. జనులయందైకమత్యము నెలకొల్పుటె మన చక్రవర్తి యభిప్రాయముగాని, విడదీయుటగాదు. ”

“ మిత్రుఁడా! మనచక్రవర్తిగారి పూర్వులు జనులలో నైకమత్యము మతొకవిధముగా, నెలకొల్పిరి. మహామహులైన కాలిఫులు యూరపుఖండమునఁగూడ సత్యమైన యిస్లాం మతమును స్థాపించిరి. మహమ్మదీయుల యర్ధచంద్రధ్వజము స్పెయినులో నైదువందల సంవత్సరముల వఱకు నెగిరెను. ”

“ మిత్రుడా! ఆధ్వజ మక్కడ నిప్పుడేల మెరుగుటలేదు? స్పెయినులో నుండిన సారసినులు గొప్పవారు బలవంతులు గదా! వారు మహాభవనములు నిర్మించిరి కళాశాలలు స్థాపించిరి. కళలను, విద్యలను వ్యాపింపఁజేసిరి. యూరపుఖండమున నాగరికతయను కాగడా వెలిఁగించిరి. కాని, వారికి లోఁబడి యుండిన క్రైస్తవులను మెప్పింపలేకపోయిరి. జనుల హృదయములను రంజింపఁజేయని యధికారము చిరకాలముండదు. మన చక్రవర్తిగారు జనుల సంతుష్టిమీఁద శాశ్వతముగా సామ్రాజ్యమును సరిస్థాపింపఁ దలఁచుకొన్నారు. ”

" మిత్రుడ ! క్షమింపుము. స్పెయినులోని సారసీనుల తరువాత నితరు లారాజ్య మాక్రమించిరి. అందుచేత యూరపుఖండమున నిస్లాం మతము నాశ మొందలేదు. మన చక్రవర్తిగారికంటె నూరేండ్లు ముందు మహాయోధుం డొకండు పూర్వము క్రైస్తవుల రాజధాని యైన కాన్‌స్టాంటు నోపిలుపట్టణము బట్టుకొనెను. ఆయన యనంతర మున వచ్చిన రాజులు యూరపు ఖండములో నిప్పటికి నిస్లాం పతాక ములను ప్రసరింపం జేయుచున్నారు."

" బదానీ పండితుండా! మహాయుద్ధములుచేసి యూరపులో విజయ మొందిన యావీరుల శౌర్యము గొప్పది. వారి యధికారము, వారి కీర్తియుం జిరకాల ముండునుగాక. కాని, రాజ్యతంత్రమును, దేశచరిత్ర మును జదివిన వృద్ధుని గొంచెము విశ్వసింపుము. యుద్ధరంగములం బ్రదర్శింపంబడు మహాపౌరుషము మాత్రమే సామ్రాజ్యమును స్థిరపఱు పదు. తురుష్కులు శౌర్యవంతులు, గొప్పవారు. కాని యూరపులో వారి స్థితి యిప్పటికిని దుర్బలముగానేయున్నది. తమ సామ్రాజ్యములో నున్నక్రైస్తవులను గూడ నొడంబఱచి రంజింపం జేయగల నూతన తురుష్క సామ్రాజ్యమొకటి ముందు ముందు బైలుదేరవచ్చును."

"సత్యమతము విషయమున విశ్వాసము లేని కాఫరులతో నెట్టి రాజీనామా పనికిరాదు."

' సత్యమతము బలవంతపెట్టి కలుపుట మొదలగు నీచపు పన్నుగడ లకు దిగంగూడదు. రాజులనంగా ధర్మకర్తలు. వారు జనుల యభిమ తము ప్రకారము పరిపాలింపవలెను.'

పిమ్మట బదానీ కొంతసే పూరకుండెను. మతమునం బట్టుదల గల వారు వానికి నచ్చిన విషయములలో వెనుదీయరు. ఈ చరిత్రకా రుండు చక్రవర్తి సముఖముననైనం దన యభిప్రాయమునైనను దాంచు వాండుకాండు.

“ ఈ యేఁబది సంవత్సరములనుండి మనము నేర్చుకొన్న రాజ్యతంత్రమును విసర్జించుటకు నే గులామునైన నాపని గాదు. కాని, యిట్టి వాదములో నేను నోరు మూసికొని యుంటినా యిస్లాం మతమునకు ద్రోహినగుదును. సత్యమతము విశ్వాసహీనులకు వారితో నెట్టిసంధికి నొడంబడదని యిదివరకే చెప్పితిని. ఇస్లాం మతము హిందూస్థానమున విజయ మొందును. ఏ వేదమును నమ్మక యీశ్వరమతమని మీరు క్రొత్తగా పేరుపెట్టి స్థాపించిన యీమతము మీతరువాత నామరూపములు లేకుండ స్వప్నవార్తవలె నశించును.”

‘ బదానీ ! అట్లేకానీ. నేటికాలమున గుడిసెలలో నివసించు పేద గురువులు ఏసిద్ధాంతములను మహాసక్తితో వినవచ్చు లక్షలకొలఁది జనులకు బోధించుచున్నారో, యీసిద్ధాంతములనే సింహాసనపు నీడను నిలువఁబడి నేనును బోధించి, దేవుని సేవకుఁడనై ప్రపంచమున స్మరణీయుఁడనైనచో సంతుష్టుఁడ నయ్యెదను.’

‘ కాని మహమ్మదీయసామ్రాజ్యము విశ్వాసహీనుల బోధనల మీఁదకంటె పరమభక్తుల ఖడ్గముమీఁదనే యధికముగా నాధారపడి యుండును. ఈ మహాచక్రవర్తియొక్క రాజనీతిని గురించి ప్రసంగించినందుకు చరిత్రము జదివిన యీయల్పుని క్షమింపుము. కాని గజనీ మహమ్మదునాఁటనుండి హిందూస్థానమును జయించిన మహమ్మదీయ ప్రభువుల రాజనీతి యదికాదు. ఇకముందు రాఁబోవు మహమ్మదీయ చక్రవర్తుల నీతియు నట్లుండదు. హిందువులకు బుద్ధిచెప్పి వారి నుంచ వలసినచోటనే యుంచి ఖడ్గబలముననే దేశము పాలించునట్టి చక్రవర్తు లీ రాజకుటుంబమునందే యుద్భవించెదరు. ప్రపంచములో సగముభాగము నేఁడు మహమ్మదీయులే పరిపాలించుచున్నారుగదా!’

ఇది చక్రవర్తిమీఁదనే కొట్టిన దెబ్బ. సంవాదము పెరిగినకొలఁది బదానీకి నుద్రేక మెక్కువగుచుండెను. కాని యక్బరుచక్రవర్తి పండి

తులు వచ్చి తనయెదుట వాదము జరిపినప్పుడు భయపెట్టి యడ్డగింపక వారికిఁ గావలసినంత స్వేచ్ఛ నొసఁగుచుండును. అబుల్ ఫేజలు వాదముమాని యూరకుండ నతఁడు మెల్లగా బదానీ కిట్లనియె :

"సౌజన్యమునకు బదులుగా ఖడ్గము నుపయోగించునట్టి రాజులు నావంశమున బుట్టవచ్చును. కాని వారి దేశమును జిరకాలము పాలింపఁజాలరు. సామ్రాజ్యపుయోధులు పరాక్రమశాలులు, గుఱ్ఱపుదళము చుఱుకుగలది, కోటలు దుర్భేద్యములు, ఫిరంగులు ప్రబలములు, అటు చూడు! కట్టెలమ్ముకొనువాఁ డొకఁడు తెల్లవారకమునుపే యాగ్రా బజారులో నాలుగు డబ్బులకు కట్టెపుల్ల లమ్ముకొనఁ దలఁచి పోవుచున్నాడు చూడు. చిన్న చిఱుగులగుడ్డ కట్టుకొన్న యా పేదవాఁడు మొగలాయిసామ్రాజ్యపు మహాబలము నంతను నెదిరింపఁగల శక్తివంతుఁడు. అట్టివారి యిష్టము మీఁదనే యీ సామ్రాజ్యము మేము నిర్మించితిమి. వారి సమ్మతి ననుసరించియే మేము పరిపాలించుచున్నాము. వారి యసంతుష్టిచేతనే మేము పడిపోదుము. మీకున్న పాండిత్యము నాకులేదు. పూర్వకాలమునఁ బుట్టి పెరిగి పడిపోయిన సామ్రాజ్యముల చరిత్రము నేను చదువుకొనలేదు. అనేక మనుష్యులతోను, అనేక జాతులతోను వ్యవహరించిన వృద్ధునిమాట నమ్ముము. గూఢమో బహిరంగమో యేదోవిధమైన ప్రజాసమ్మతిని బడయకుండ పాలనము సేయు రాజుల యధికారము చిరకాలము సలుపదు. నాపరిపాలనము కాబూలు మొదలు బంగాళమువఱకుఁ గల యావద్దేశజనులయొక్క మెప్పును బడసినదని నా నమ్మకము. నా కొడుకులలో, మనుమలలో నెవఁడైన, నాజనుల సహాయమును, ప్రేమను గోల్పోయిన యెడల, నేఁబదియేండ్లలోపుగా నీసామ్రాజ్యము తునియలై పోవునని నేను ఘంటాపథముగాఁ జెప్పెదను. నే నెక్కువకాల మిచ్చినాను. ఆలోపుగానే యది పోవచ్చును."

౧౮

చక్రవర్తి నరేంద్రున కిచ్చిన హెచ్చరిక యూరక పోలేదు. ఆగ్రాలోఁ దనకు సంభవించు నపాయముల నతఁడెఱుఁగును. యువరాజు సలీము నగరులోనికి గూఢచారిణియైన యొక స్త్రీని దీసికొని వచ్చెననియు, రేయి గాఢాంధకారములో నొక కొజ్జాకు గాయములు తగిలెననియుఁ దార్తారబాలిక యొకర్తె పాఱిపోయెననియు ప్రవాదములు బైలు దేరెను. గూఢచారిణి యెట్లు తప్పించుకొని పోయెనో యెవ్వరెఱుఁగరు. కాని జలేఖమీఁద ననుమానము గలిగెను. ఆమెయే గూఢచారిణికి బ్రవేశ మిచ్చెను. ఆమెయే కలహములో మస్రూరునకు గాయము గలిగించెను. ఆమె యెట్లో తప్పించుకొనిపోయెను. అనుమానింపఁబడిన యా గూఢచారిణి నరేంద్రుఁడే యని యెవ్వరెఱుఁగరు. చక్రవర్తియు నెఱుఁగఁడు. కాని, నరేంద్రుఁడు రాజమందిరము విడిచిపెట్టిన దినము ననే జలేఖగూడఁ బాఱిపోయినదని జనులు విశేషముగఁ జెప్పుకొన సాగిరి. అంతఃపురమందలి కొజ్జాలందఱేకమై రహస్యముగా విచారణ సేయుచుండిరి. వారికసియు, బూనికయు వేఁటకుక్కల కసి పూని కలవంటివి;

నరేంద్రుఁడు సాధ్యమైనంత త్వరగా నాగ్రా విడుచుట మంచిదని వివేకిఁ గావునఁ దెలిసికొనెను. కాని, తానిచ్చిన మాటచొప్పున నే నాటిరాత్రి తాను, కోటవెలుపలి ద్వారముకడ జలేఖాను గలిసికో వలయునో, యా రాత్రి యేపగారాఖానాలో నర్థరాత్రమైనదని తెలియఁ జేసినప్పు డాస్థలమునఁ దాను నిలిచెను. అక్కడఁ జిక్కని జవరాలెవ్వ తెయుఁ గనఁబడలేదు. వీపుమీఁదఁ గట్టెలమోపు బెట్టుకొని మిక్కిలి వంగిపోయిన ముదుసలి యొకఁడచటఁ గనఁబడెను. సిపాయీలతనిని మోటతనముగఁ దరిమివైచిరి. ఆవృద్ధుఁడు తడఁబడి నేలఁగూలెను.

వీపునుండి పుల్లలమోపు క్రిందబడెను. వాఁడు తన దినములు బాగున్నవి కావని పగచుచు మెల్లగ లేచి యావలకుఁ బోయెను. అతఁడు నరేంద్రుని దగ్గఱనుండి పోవుచు నతిరహస్యముగ 'రా' యని యొక మాట చెప్పెను.

నరేంద్రుఁడు మిక్కిలి యక్కజపడెను. అతఁడా కంఠధ్వనిని, బాము కన్నులవలె మెఱయు నా నేత్రములను లెస్సగ నెఱుఁగును. కట్టెల వాఁడు తనదారిని బోయెను. ఏమియుఁ దోఁచక నరేంద్రుఁడును వాని వెంట వెళ్ళెను.

కోటయొక్క సింహద్వారమునుండి యరక్రోసులోపున దట్టమైన యడవి యొకటి యుండెను. కట్టెలవాఁడు కారుచీఁకటిలో నాయడవిలో నదృశ్యుఁడయ్యెను. నరేంద్రుఁడును వెంటఁదగిలిపోయెను;

“నీవు నీమాట నిలబెట్టుకొంటివి. నీకన్నులలో సత్యాగర్తనము కనఁబడుచున్నది. ఈరాత్రి భగవంతుఁడు మనలను రక్షించుఁగాక! కాని, రాచనగరులోని వేఁటకుక్కలు మన జాడలు వెదకుచుండును.” అని జలేఖ తాను దాల్చిన వృద్ధవేషము దీసివైచి యతనిం బలుకరించెను.

“జలేఖా! నే నిదివఱ కెన్నోసారులు యుద్ధపు వేఁటకుక్కల నెదుర్కొంటిని. నేను చక్రవర్తి రాయబారిని. కనుక నగరులోని నీచసేవకులకు భయపడ నక్కఱలేదు.”

“చిన్నవాఁడవు. నీచసేవకుల శక్తి నీవు సరిగా నెఱుఁగవు. చక్రవర్తికొడుకులకైనను వారివలన నపాయమగుచుండును.”

“జలేఖా! నీ వెవరికి భయపడుచున్నావు? ఆ పాపిష్ఠి మన్సూరునకేనా?”

“మన్సూరువలన మనకింకఁ గొన్నాళ్ళవఱకు భయములేదు. వానిని మెత్తని పాన్పు జేర్చితిని. నెలవఱకు వాఁడు మంచము దిగలేఁడు. కుట్ర పన్నుటలోను, నీచకృత్యములు చేయుటలోను కొజ్జాలందఱు సహా

కారులె. వారు శత్రువును పసిగట్టి చీఁకటిలోనైన పట్టి యీఁడ్వఁగలరు."

"ఆకుఁకుల నిప్పమువచ్చినట్లు మొఱఁగనీ. తెల్లవారుఁకవరకు నరేంద్రుఁడు తన యంగరక్షకుల నడుమనుండును."

"సరే! అంతవఱకు నతఁడు బ్రతికినప్పుడుగదా? విను!

ఆ యడవులలో సన్నని యీల వినఁబడెను. గట్టి మోసము డయ్యె నరేంద్రుఁడు భయమున వడఁకెను. వెంటనే యతఁడు జలేఖకు వాని యెడమచేతితో నామెం బట్టుకొని కుడిచేయి ఖడ్గముపై వైచెను.

ఈల మరల వినఁబడెను. ఎవనినో వెదకుచున్నట్లు నల్గురు మనుష్యులు చెట్లక్రిందఁ గనఁబడిరి. జలేఖయు నరేంద్రుఁడును దాఁగి యున్న పొద చెంక్క నీడ, యీవలివారికిఁ గనఁబడకుండ వానిని మాటుజేసెను. కొన్ని నిముషములలో నంతయు నిశ్శబ్దమయ్యెను.

జలేఖ నిట్టూర్పు విడిచి యిట్లనియె: "నరేంద్రా! కోటగుమ్మమువద్ద వారు నిన్ను గుర్తుపట్టిరి. నీ వడవికి వచ్చుచుండఁగాఁ జూచిరి. నీవని యింకను మురియలేదు. వారి మాటలు నాకు వినఁబడినవి. మఱికొంత బలగముం దీసికొనివచ్చి వారీయడవియంతయు వెదకుదురు. ఇంక వ్యవధానములేదు."

"వారి యుద్దేశమేమో నాకుఁ దెలియుటలేదు. రాత్రి నన్ను వారిక్కడ వెదకుకొననేలా? నేను రేయింబవళ్ళు పట్టణములోను, దర్బారులోను నుంటినిగదా. వారక్కడే నన్ను నెదుర్కొనవచ్చును గదా!"

"తెలివితక్కువవాఁడా! వారిబుద్ధి తప్పిగాదు. ఆగ్రావీధులలో పట్టపగలు వారు చక్రవర్తి యుద్యోగస్థులను గొట్టరు. అర్ధరాత్రము నిక్కడ వధించినచో నీ చెట్లు కొండెములు చెప్పవు. శవమును భూమి చల్లగా తన కడుపులో బెట్టుకొనిదాఁచును. కాని, మనము కాలము వ్యర్థముచేయుచున్నాము. నీ యంగరక్షకులేరి?"

" నలుబదిమైళ్లదూరములో నున్నారు."

" ఈ రాత్రి నీవక్కడికి వెళ్లు పోఁగలవు ?"

" నాగుఱ్ఱము శంభునాథుని లాయములో నున్నది."

" అది చక్కని యేర్పాటే. శంభునాథుఁడు దానిదగ్గఱనే కాపుర మున్నాఁడు. ఆశిబిరమునకు నీవు దారి తెలియుదువా ?"

"ఆగ్రావీధు లెట్లెఱుఁగుదునో యట్లె యెఱుఁగుదును."

" అట్లయిన వేగము పొమ్ము. మరలఁ గలిసికొందము."

" అట్లయిన జలేఖా ! నీ వెట్లు తప్పించుకొందువు ?"

" ఇంతకన్న గొప్ప యుపాయములను జూచితిని. తార్తారగండ భేరుండ మెగురుటకు ఱెక్కలు విప్పినేని దానిని పంజరములో బంధింపఁగల మగవాఁడు హిందూస్థానమున లేఁడు."

"ఈపాము తోఁడేళ్లబారి నిన్నుఁ బడవైచి నే నిచ్చటనుండి యొక యంగుళమైనఁ గదలను."

" మూర్ఖుఁడా ! నేనింకను చానఁదలఁచుకోనలేదు. నా తార్తార నాళములలో రక్తమింకను వేడిగా నున్నది. నిన్ను నేను సంరక్షించు కొను మార్గ మెఱుఁగుదును. నిన్ను మరల చూడఁగలను. వడిగాఁ బొమ్ము నీ కనకాశము తక్కువగా నున్నది."

" ఘోరకృత్యములు జరుగునట్టి యీచోటినుండి నిన్నావలకుఁ బంపకుండ నేను చోటువిడువను. ఈవఱకు నేను నాప్రాణము నిన్ను నమ్మి నీచేతిలోఁ బెట్టితిని. ఇప్పుడు నీవు నన్ను నమ్ముము."

" నీవు యుద్ధములో గడిపిన దినములు వ్యర్థముగఁ గడపలేదు. పడుచుపిల్లను స్వాధీనము చేసికొనుట యెట్లో యెఱుఁగుదువు. కాని తార్తారబాలిక యిటువంటివానికి లోఁబడదు. నీదారిని నీవు వెళ్లు. నాకిష్టమైనప్పుడు నిన్ను గలిసికొందును."

" నెత్తురు త్రాగు ఆ వేఁటకుక్కలు నన్ను బట్టుకొనుటకంటె

నిన్ను పట్టుకొనుట కెక్కువగా వెదకుచున్నవి. ఎఱుఁగుదువా ? ఒక తార్తారబానిస పాఱిపోయినదనియు, నోయినుసు వైజానుతో నది దుష్కార్యము చేసినదనియు, రాజభటులు వింటిరి. సుస్రూసునకుగాని, వాని దుష్టమిత్రులకుగాని, దయాదాక్షిణ్యము లున్నవా ? మఱపున్నదా ? ఈగడవులలో వారు నన్ను వెంటాడి పట్టుకొని సంకెళ్లు వేసి, కోటలోనికి తీసుకొనిపోయి, సుంకము హింసించి చిత్రవధ జేసి పిమ్మట పొడిచి చంపుదురు. అది రుజువైన నేను నిన్ను విడిచి పోదునా ?"

ఈమాటలు వినఁగానే లోహదేహముగల జలేఖ శరీరములోఁ గంపము ప్రసరించెను. కాని యామె నవ్వి యిట్లు బదులు చెప్పెను : "ప్రియుఁడా! నీవేదో పనిమీఁద రాజభవనమునకు, వెళ్ళినట్లును, అక్కడ రహస్యములను దెలిసికొన్నట్లును నీమాటలవలన నాకు స్పష్టమగుచున్నది. నన్ను నీతోఁ గూడ తీసికొనిపోవుదువేని నీ ప్రాణములకు క్షేమములేదు. ఎఱుఁగుదువో లేదో. దగ్గనయ్యా, గోనాధుఁడా! వెళ్లు నిన్ను మరల కలిసికొందునులే."

నరేంద్రుఁడు సంగ్రహముగా నిట్లు బదులు చెప్పెను: "నీయిష్ట మైనయెడల నిక్కడనే యుందును. నేను నీప్రక్కనేయుండి చచ్చెదను."

అతని నిశ్చితాభిప్రాయము జలేఖ మనస్సున నాటుకొనెను. ఆమె మెత్తపడి "మూఢశూరుఁడా! నీసంరక్షణమును నే నంగీకరించితిని. వేదబానిసకూఁతురుకొఱకు తమ ప్రాణములు ధారవోయు సత్పురుషులు లోకమున నరుదుగానుందురు. అట్లయిన రా. నేను నీనిమిత్తమై చిరకాలము నిరీక్షించుచుంటిని."

నిశ్శబ్దముగా వారా యడవి విడచి శంభునాథుని యింటికిఁ జనిరి. కళ్ళెము పెట్టి జీనువఱచి వాఁడు గుఱ్ఱమును సిద్ధముచేసి చెట్టునకుఁ గట్టి పెట్టెను. నరేంద్రుఁడు ముందుగా గుఱ్ఱ మెక్కి, చేయూతనిచ్చి జలేఖ

నెక్కించి తన వెనుక గూర్చుండఁ బెట్టుకొని త్రోలుపటకాతో నామెను దన నడుమునకు బంధించెను. మాటమూటలేక గుఱ్ఱము, రౌతులుఁ గూడఁ గారుచీఁకటిలో నాగ్రాగరపుఁ బొలిమేర దాఁటిపోయిరి.

ఆవలఁబడిన తరువాతఁ బొలములలోను, నిద్రావశములైన గ్రామములలోను నరేంద్రుఁడు గుఱ్ఱమును మిక్కిలి త్వరటుచేసి పరుగెత్తించెను. అతఁడు రాచబాటను విడచి, తన్నెవ్వరుఁ దెలిసికొనకుండఁ జుట్టుదారులఁ బయనము జేసెను. అప్పటికి రెండుగంటలలోఁ జంద్రోదయమగును. అత్యంతాపాయకరమైన ప్రయాణములో సగమప్పటికి ముగియవచ్చును.

ఆ సమయములో వారి నోటనుండి యొక్కమాటయైన వెడల లేదు. మాటచేతఁగాని, దృష్టిచేతఁగాని తన స్త్రీమిత్రమును హెచ్చరించుటకు నరేంద్రుఁడు వెనుకకుఁ దిరుగలేదు. ఒక్కమాట నాడలేదు. ఆ ధీరురాలికి హెచ్చరికతోఁ బనలేదు. ఇనుపత్రాడువలెఁ దన యెడమచేయి సంరక్షకుని నడుమునకుఁ జుట్టవైచి, పాముకన్నులవలె మెఱయు నేత్రములతో నాగాంధకారమున నలువంకలఁ జూచుచుఁ గుడిచేయిగట్టిగ, కైజారుమీఁదఁ బెట్టి యుంచెను. ఆమె కొప్పు విడిపోయి గాలిలో నెగురఁజొచ్చెను. ఉద్రేకముచే నామె మేనువడఁకెను. నడిరేయి గుఱ్ఱపునవారి కట్టి మిత్రను నెవ్వరుఁ దోడ్కొనిపోవరు. ఒర నుండి తీసిన వాఁడి కైజారు చేతిలో నుండఁగా నట్టిపడఁతితో నలపు మాటగూడ నెవ్వారాడ సాహసింపరుగదా!

చుక్కలవెలుఁగున గుఱ్ఱముసామాన్యమైన దౌడులుదీసియొక్కొక్క క్రోసుదూరము గడచెను. చప్పుడు గాకుండఁ బోవుచున్న యాబాటసారుల జూచి యెడనెడ నేదో యొక యూరి కుక్క మొఱిఁగెను. ఒక్కసారి యొక ధర్మశాలప్రక్క నొక మంటవెలుఁగున దుపాకులు దాల్చిన కొందఱు సిపాయిలమాత్రము కనఁబడిరి. జులేఖ పట్టు మరింత దృఢమయ్యెను. నరేంద్రుఁ డాసంజ్ఞఁ దెలిసికొని యాదారి

తప్పించి యరక్రోసుమేర చుట్టుఁదిరిగి పోయి ధర్మశాలకు దూరమయ్యెను. ఆసిపాయిలు తన నగవారిపంపునఁ దన్ను బట్టుకొనుటకే వచ్చిరో, లేక యాగ్రాకుఁ గొంపోఁబడు ఖజానాను గాచుటకే వచ్చిరో నరేంద్రుఁ డెఱుఁగఁడు.

పదిక్రోసుల పయనమయ్యెను. ఆ యుత్తమాశ్వమును జెట్టుక్రింద నతఁడు కొంతసేపు నిలిపెను. నరేంద్రుఁడు తన మిత్రమును జేయూఁత నిచ్చి క్రిందికి దింపి "సాహసురాలా! ఈ పయనము నీవు సమర్థముగ నిర్వహించితివి. మన కపాయము దాఁటినదని నా నమ్మకము." అని నరేంద్రుఁ డామెను బలుకరించెను.

"అయ్యో, అప్పుడే యట్లనుకొనవద్దు. రాచనగరులోఁ గుఱ్ఱములు ఉన్నవారి చేతులు చాల పొడుగైనవి. ఎంతదూరమైనఁ బోవును."

"మన మాగ్రానుండి పదిక్రోసులు వచ్చినాము. ఇదియొక మకాము. ఇక్కడఁ గ్రొత్త గుఱ్ఱము మనకై వేచియున్నది."

"వారి చేతులు నూఱుక్రోసుల దూరములో నున్నను మన నందు కొనఁగలవు. ఈ మకాములు నీకుఁ దెలిసినట్లె వారికిఁ గూడఁ దెలియును."

"పిల్లా! నీ లేనిపోని భయములు విడిచిపెట్టుము. నాగుఱ్ఱపుసకిలింపులు వినబడుచున్నవి. దాని దార్ఢ్యము నేను బాగుగా నెఱుఁగుదును. చంద్రోదయ మగుచున్నది గనుక నది మన శిబిరమునకు రెండుగంటలలో మనలను గలిసికొని పోఁగలదు."

"పాప మీగుఱ్ఱమువంక జూడు! అది నిలఁబడలేక గడగడలాడు చున్నది" అని గుఱ్ఱమును గట్టినచోటికిఁ బోయి దానిని జూపి జలేఖ బలికెను.

గట్టిగా శోధింపఁగా రెండు కత్తిపోటులు దాని కాళ్ళపైఁ గనఁబడెను. అది నిలిచినచోట నెత్తురు కాలువ గట్టెను.

"ఇది యేమిటి!" అని నరేంద్రుఁడు భయవిహ్వలుఁడై పలికెను."

అనవుడు జలేఖ యిట్లు బదులు చెప్పెను: 'ఇదేమిటా? గ్రుడ్డివాని కైన నిది తెలియును. నీ గమ్యస్థానము వారికిఁ దెలిసెను. నీగుఱ్ఱము వెనుకనే వారు వచ్చి దానిని నఱికిరి. నీప్రాణములు, నాప్రాణములు దీయఁదలఁచినవారీ ప్రక్కనే యెచ్చటనో దాఁగియుందురు.'

"ఆ పరమనీచు లెక్కడ దాఁగొని యున్నారు?"

"ఇక్కడ గాదు. ఇది బట్టబయలు. ఆ పొదలలో దాఁగియుందురు. జాగ్రత్త యని యీవఱకే నేను నిన్ను హెచ్చరించి యుంటిని."

"వా రాపొదలము దాఁగలేరు. నా కత్తి వారిపైఁ బడును."

"తొందరపడకు. నీవు చక్రవర్తి రాయబారి నను మాట జ్ఞాపకముంచుకో. కారుచీఁకటిలో వారు మన సంక గుర్తింపలేదు. గాయపడిన యీ గుఱ్ఱమును విడువుము. అది చచ్చిపోవును. ఆయాసపడి యున్న రెండవ గుఱ్ఱము మనను మోయలేక యున్నయెడల, రేపు ప్రొద్దెక్కులోపుల మన మీ యిరువదిమైళ్లు నడిచిపోఁగలము."

గాయపడిన గుఱ్ఱమును విడిచి జలేఖతో గూడ నరేంద్రుఁడు కొంత ముందుకు నడిచెను. గాయము తిన్న యాగుఱ్ఱమును గట్టిన యాచెట్టు వంక సతఁడు పలుమాఱు వెనుక దిరిగి చూచి చూచి, యాదుష్కృత్యమునకుఁ బ్రతిక్రియ చేయకుండఁ బోవలసి వచ్చినందుకు విచారించెను.

వారు చాలదూరము వెళ్లకమునుపే డెక్కలచప్పుడు వినఁబడెను. జలేఖ యూహించిన ప్రకారము సరిగా నిరువు రాశ్వికులు పొదలమాటుననుండి తమవంక వచ్చుచుండుట నావెన్నెలలో వారు కనిపెట్టిరి.

"జలేఖా! యీ గుఱ్ఱము నొక చెట్టుచాటునకుఁ దీసికొనిపోయి విడువుము. ఒక సిపాయికి నీవు పని గలిపింతువు, నేనొకఁడను వారిద్దఱు.

ఈరాయి నన్ను తన చాటున దాఁచఁగలదు.”

ఆ గుఱ్ఱపురౌతులు నరేంద్రుఁడును, జలేఖయు నక్కుచును వచ్చినది మొదలుకొని, వారిం గనిపెట్టుచునే యుండి యిప్పుడు మెల్లఁగా వీరి వంక రాసాగిరి. నరేంద్రుఁడు కత్తి చేతఁ బట్టుకొని యొక నల్లరాతి వెనుక నిబ్బరముగా నిలువఁబడెను. ఆగ్రాసుఁడి నచ్చుటచే నలసి పోయిన యా రెండవ గుఱ్ఱమును జెట్టునకుఁ గట్టి జలేఖ చెట్టుచాటున నిలువఁబడెను.

ఆ యాశ్వికులు నరేంద్రుఁడు చక్రవర్తి యుద్యోగస్థుఁ డని యెఱుఁగుదురు! దాసియైన జలేఖను గూడ నెఱుఁగుదురు. అందుచే బహిరంగముగా నతనితోఁ యుద్ధమున కిష్టపడక ప్రసంగించుటకు దిగఁబలచు కొనిరి.

“ఈరాత్రి నీవు చేసిన పనికి నీవు జవాబు చెప్పవలెను. ఎవ్వఁడు నిన్ను క్షమింపఁ దలఁచుకొనునో వాని యెదుట నిలిచి నీవు జవాబు చెప్పవలెను.” అని యొక యాశ్వికుఁడు నరేంద్రునితోఁ బలికెను.

“ఎవని యాజ్ఞ నేను నిర్వర్తించుచున్నానో యాచక్రవర్తికే నేను సమాధానము జెప్పెదను. చక్రవర్తి రాయబారిని బాధింపఁ దలఁచి రాజాశ్వము కాళ్ళునటికి మండగుఱైన గజదొంగల నెదురించినందుకు తప్పక సమాధానము జెప్పెదను.’

“చక్రవర్తి రాయబారి కంతఃపురదాసిని దొంగలించుకొనిపోవుట మంచిపనియే గదా! అంతఃపురము నుండి దాసిని దొంగిలించినవాఁడు తప్పక చావవలయునని నీ వెఱుఁగవా! రాజమాతే! నీ దారిని నీవు పొమ్ము. నీతో మాకు పనిలేదు. జోద్బాయిదేవిగారి దాసిని న్యాయముగా విడిచిపెట్టుము. మాకు గావలసిన దామె! ఆమెను తిరిమి పట్టుకొమ్మనియే మా కుత్తరువు.’

“ఏదో చీకటిరాత్రి నీ పేద బానిస్న పడుచును పొడిపించి చంపఁ

దలంచుకొన్నది జోద్బాయిరాణియా? లేక యీమెను చంపింపం దలంచినది మీ యజమానుఁడైన యీ నల్లకొజ్జా, మసూ్రరుఁడా? దురాత్ముఁడైన కొజ్జాయొక్క చేఁటి బానిసీలారా! ఈమెమీఁద వాఁడు పగదీర్చుకొనకుండ నా శక్తితో నేను రక్షించెదను. ఇట్లె దేవుని బిడ్డల నపమృత్యులపాలు పడకుండ నాశక్తికొలఁది నేను రక్షించెదను."

"రాత్రి జరిగిన కలహమును మే మెఱుఁగుదుము. అందులో కొందఱు దెబ్బలు కొట్టిరి. కొందరు దెబ్బలు తినిరి. అంతఃపురమునుండి పాఱి పోయినందుకు న్యాయముగా జలేఖ నిమ్మని నేను కోరుచున్నాను. నీవు రాజదూతవు. నిన్నుఁ బట్టి గౌరవించుచుమని నిన్నడుగు చున్నాము."

"ఇట్లడుగుటకు చక్రవర్తిగారి వాకిటనున్న దేమో చూపుము! రాచగుఱ్ఱపుదాఁట్ల నడుకుట, రాజదూతను నాగ్గముగ్గమునఁ బట్టి బాధించుటకు నీ కుత్తరువు లెక్కడున్నవో చూపుము! మఱియొకరి యుత్తరువు నేను మన్నింపను. మీ యజమానుఁడైన యీ నల్లకొజ్జా యుత్తరువు నేను తృణీకరించెదను."

అటువిమ్మట సంభాషణము ప్రయోజనములేదని "రేపు సూర్యాస్త మయములోపుగా రాచనగరునుండి పాఱిపోయిన యీ బానిస కూఁతునకుఁగాను నీవు జవాబు చెప్పవలసి యుండును" గాని యీ గుఱ్ఱపురౌతు, తన సహకారితోఁ గూడ సురేంద్రునిమీఁదికిఁ బోయెను.

"రేపు సూర్యోదయము గాకుండ నీవు నాకు ముందుగా జవాబు చెప్పవలయును. రాచగుఱ్ఱమును కుంటుపఱిచినందుకు నీ వేమి చెప్పె దవు" అని సురేంద్రుఁడు మేఘగర్జనమట్లు బలికి, రౌతులలో నొకని మీఁదికి దుమికి, కత్తియొక్క వెనుకప్రక్కతో నతనిని గూల్చి "యీ గుఱ్ఱమునకు బదులుగా దీనిం దీసికొనెద" ననెను.

అత్తఱి జలేఖ రెండవగుఱ్ఱము కళ్లెము బట్టుకొని యాపి, తన

కైజారుతో నాతనినిం బొడిచి, 'యీగుఱ్ఱము నేను దీసికొనెద' నని బలికెను. రెండవ దెబ్బ తగులకుండ గాయపడిన యా మనుష్యుఁడు నేల కుఱికితప్పించుకొనెను.

గుఱ్ఱముమీఁద నుండి, క్రిందికిఁ ద్రోయఁబడిన యారౌతులు కన్నొహాలు ముడివిడి బిట్టలిగి కత్తులు దూసిరి. కాని నరేంద్రుఁడు వారిని జంపుట కిష్టపడక యిట్లనియె :—"వెనుకకు బొండు ! లేదా యీ యజమానుఁడైన నల్లకొజ్జావలెనే మీరు కూడ, మీ వాడికత్తులకంటె నాఁడుదాని కైజాగే యెక్కువ సామర్థ్యము కలదని త్వరలోఁ దెలిసికొనఁగలరు. మీరు వెనుకకు వెళ్ళి యొక యుద్యోగస్థుని గుఱ్ఱమును కుంటుపఱిచినందుకు తగిన శాస్తి మీకైనదని మీ యజమానునితోఁ జెప్పుకొనుఁడు. ఆ చెట్టునకు మేము గట్టిన యీగుఱ్ఱమును జాగ్రత్త పెట్టుఁడు. గాయపడిన జంతువు మనుష్యునివలెనే సంరక్షణ మపేక్షించును గదా ! ఈరాత్రి మీప్రాణముల నేను రక్షించితిని. రేపోమాపో యుర్రితాఁడు మీ మెడల జుట్టుకొనునని యీ మొగములమీఁద వ్రాసియున్నది."

అట్టియెడఁ గయ్యము నిష్ప్రయోజనము గదా ! గాయపడిన యీరౌతు తన మిత్రునిమీఁదఁ జేయివైచుకొని, యిచ్చోటు వాసి పోయెను.

నరేంద్రుఁడు, జలేఖయు నట జాగుచేయరయిరి. రెండుగుఱ్ఱములు శ్రమపడి యుండనివగుటచే బలముగల్గి యుండెను. గాలి చల్లగా నుండెను. ఇద్దఱు జెరియొక గుఱ్ఱ మెక్కి బైలుదేరిరి. జలేఖ దారితీసి ముందుఁ జనుచుండెను. నరేంద్రుఁ డామెతో సమానముగాఁ జనలేక పోయెను. ఆమె కొప్పు విడిపోయెను. ఆమె దుస్తులు చీకాకుపడెను. ఆమె పకపక గట్టిగ నవ్వఁజొచ్చెను. తెల్లని చేతులతో నామె గుఱ్ఱమును దరటుచేయుచుండెడ దయ్యమువలె, భూతమువలె గాలిలోఁ బఱచు

నము సేయుచున్నట్లు కనఁబడుచుండెను. అంతలో నరేంద్రుని యంగ రక్షకుల తెల్ల డేరాలు నూరగున వెన్నెలలోఁ బొడసూపెను.

అక్కడ వా రాగిరి. నరేంద్రుఁడు గుఱ్ఱమునుండి దుమికి, యంత వఱకు గుఱ్ఱముమీఁదనే కూర్చుండిన జలేఖ కడకుఁ బోయెను. అతని కన్నుల కగపడిన యాదృశ్య మేమని వర్ణింపవచ్చును ?

జీనుమీఁదఁ గూర్చున్న యాబాలిక భూతమా, మనుష్యాంగనయా యని సందియము దోఁచెను. మొగ మెఱ్ఱవడెను. చెమటపట్టు మొగ మంతయుఁ గ్రమ్మెను. ఆమె క్రూరనేత్రములమీఁద నుదయసంధ్యా రాగము మిక్కిలి శోభావంతమై మెఱసెను. సన్నని పెదవులసందు నుండి క్రౌర్యముతోఁ గూడిన మందహాసము వెలువడెను. వీడిన తల వెండ్రుకలు తెల్లని మొగమును గప్పి భుజములపైఁ బడెను. చీకాకు పడిన యామె వస్త్రములు వక్షస్థలమునుండి జాఱి గుండె తటతట గొట్టుకొనుచుండుట స్పష్టముగ సూచించెను. అంత వికృతముగా శోభావంతముగా జగన్మోహనముగ నున్న విగ్రహమును నరేంద్రుఁ డంతకు ముం దెన్నఁడుఁ జూచి యుండలేదు.

ఆ సుకుమారశరీరము జీనుమీఁదినుండి మెల్లగ జాఱ, నరేంద్రుఁడు సందిటఁబట్టి దింపెను. కెంజిగురువంటి యామె యధరము నాసమయమున నరేంద్రుఁ డొకసారి ముద్దుపెట్టుకొనెను. జలేఖ దాని కిష్టపడక నవ్వి కేకవైచి తప్పించుకొని యావలి కరిగెను.

కాని, మరలఁ బ్రీతితో నామె యతనికడకు వచ్చి మెల్లగ మాటా డెను. పలుకునప్పుడు బాష్పబిందు వామె కంటినుండి జాఱెను.

"ఆప్తమిత్రులు లేక దిక్కుమాలిన యొక బానిసకొఱకు నీవు గొప్పసాహసము జేసితివి. మా దేశపు దేవతలు నిన్నాగ్రాకు రప్పించిరి. నీవు వచ్చి నా సంకెళ్లు విడగొట్టువఱకు నీకొరకు నేను వేచియుంటిని. మన మిప్పుడు విడిపోవుదము. ఏమన మన మార్గములు భిన్నభిన్నములు,

తార్తారపడుచు ఉపకారము, నెన్నఁడు మఱువఁగు. అందులో జలేఖ మిత్రము నెన్నఁడు మఱచిపోదు.”

అని పలికి యద్భుతచరిత్రగల యామాయఁగన నరేంద్రుఁడు ప్రత్యుత్తర మిచ్చులోపలనే వినవిన బోయి యడవిలో నదృశ్యమయ్యెను. అతని యంగరక్షకులు తమ యజమాను నాగ్రానగరమునుండి దారి జూపి యటకుఁ దోడ్కొని వచ్చిన తురకపడఁతి కొఱకు వెదకిరిగాని, యామె కనఁబడలేదు. నరేంద్రుఁడు జలేఖయొక్క ప్రణయకాలపు వాక్యములను, తత్కాల బాష్పబిందువులను స్మరించి తనలో విచారించెను కాని యామె చిత్రచరిత్ర మాత్ర మతనికిఁ దెలియలేదు.

౧౯

నవకుమారుఁడు దారపుత్రికలతోఁగూడి నెట్టకేలకు దేవీపురమునకుఁ బోయెను. గ్రామమందు మహోత్సవములు జరిగెను. మరల సంస్థానము సంపాదించుకొన్న తమ పూర్వప్రభువును సందర్శించుటకై పల్లెలనుండి వేలకొలఁది జనులు వచ్చిరి. బాలికలు చక్కని హేమలతను జూచుటకై యంతఃపురములోనికిఁ బోయిరి. వారందఱు నచిరకాలమున జరుగఁ బోవు నామె వివాహమును గురించి ప్రసంగించుచు వచ్చిరి. ముసలి వాండ్రు గోకులదాసు ప్రక్కను జేరి తమ కాలములోఁ దాము జూచిన భాగ్యవిపర్యయములను గురించి చెప్పుకొనిరి. అమ్మలక్కలు బావుల చుట్టుఁ జేరినప్పుడు నవకుమారుని భార్యయొక్క సద్గుణములను బ్రశంసించి యామె సుగుణములం బట్టియే దేవత లామెపై ననుగ్రహము జూపి యామె భర్తకు జన్మచేతనే రావలసిన సంస్థానమును బ్రసాదించిరని చెప్పుకొనిరి.

సంస్థానము తనకు మరల వచ్చుటకు దేవతానుగ్రహమే కారణ

మని నవకుమారుఁడు తలంచుచుండిసను, నిజము చెప్పవలసెనా నిశ్శబ్దముగా గోకులదాసు చేసిన ప్రయత్నమే ప్రధానకారణము. అయినను నవకుమారుఁ డతని నిట్లు బ్రశంసించెను! "గోకులదాసుడా! నీవు నాయెడ భక్తి గలగి యుంటివి. అనేక సంవత్సరములు పాటుపడి కృతకృత్యుఁడ వైతివి. నాకష్టములలో నాప్తమిత్రుఁడవై నాయండ నిలిచి, నా కుటుంబమునకు మరల సుఖసంతోషములను నొడఁగూర్చి చూచి సంతసించుటకు బ్రతికియుంటివి."

"అయ్యా, యిందు నాప్రజ్ఞావిశేషము లేదు. నీ యదృష్టము మంచిది. గ్రహము లనుకూలముగా నున్నవి. అవి నా ప్రయత్నమునకు తోడుపడునేని, నేను మృతి నొందకముందే మఱియొక సంస్థానము గూడ మీకు రాఁగలదు.'

"సాలెపురుగు తన దారమును, గోకులదాసు తన పన్నుగడలను, విరివిగా పన్నును. కాని మిక్కిలి తెలివిగలవాఁడు గూడ జయప్రదములు గాని యెక్కువ పన్నుగడలను పన్నును." అని నవ్వుచు నవకుమారుఁడు పలికెను.

కాని నవకుమారుని భార్య మాత్రము గోకులదాసుని సరిగా మెచ్చి ప్రశంసింపలేదు. ఆమెకు వైరాగ్యము ముదిరినందున లోకవ్యవహారములను శక్యమైనంతవఱకు విడిచి స్నానములు జపములు మొదలగు వానియం దధికాసక్తి గలదయ్యెను.

అయినను గ్రొత్తగా దీపిపురము వచ్చినందున నక్కడి సందర్భములం బట్టి తనకు వివాహమైనతోడనే క్రొత్తపెండ్లికూఁతురై తానా గృహప్రవేశము జేయుట, యాగృహ యజమానురాలై తానక్కడ గాపురము జేయుట మొదలగు పూర్వ విషయము లామెకు జ్ఞప్తికి వచ్చుచుండెను. అంతఃపురము, పూఁదోఁటలు, దేవాలయములును మునుపటివే. కాని నెఱజవ్వనమున నామె కుండిన మనోవిలాసములు

హృదయానందనములు గతించినవి. చుట్టును సాయంకాలపు నీడలు వ్యాపించినవి. హిందూదేశమందలి యనేక పుణ్యాంగనలవలె దేవీపుర రాణియు శరీరబంధమునుండి విముక్తి నిమిత్త మెదురు చూచుచు ముందు జన్మమున త్వరలో మోక్షము గలిగించు జీవితము ప్రసాదింపు మని దేవతలను వేడుచుండెను.

ఆమె గోకులదాసును గాపురమునకు వచ్చిన క్రొత్త దినములలోఁ జూచెను. అతని మెత్తదనమునకుఁ బేదతనమునకు నామె కొంత జాలి పడెను. ఆమె తనయెడల దయగలిగి యున్నందుకుఁ గృతజ్ఞుఁడై యుండెను. కాలము గడచినకొలఁది గోకులదాసుఁడు బుద్ధికుశలత గల వాఁడై తన భర్త యనుగ్రహమునకుఁ బాత్రుఁడయ్యెనని విని యామె సంతోషించెను.

నవకుమారునకు సంస్థానము పోయినప్పుడు వారు కలసి యొక చోటనే యుండిరి. గోకులదాసుఁడు తోడునీడవలె యజమానునివెంటఁ బోయి, వాని యింటిలో నొకఁడై యుండెను. నవకుమారుని భార్య గోకులదాసు కనఁబడినప్పుడు మేలిముసుగు వేసికొనుటలేదు. ఆమె యతనితోఁ బ్రతిదినము తరుచుగ మాటలాడుచుండును. అట్టి సమయములయందే యామె యతని మనోరథములను, గంభీరమైన కుట్రలను గుఱించి కొంత తెలిసికొనుట కవకాశము కలిగెను.

కలుగుటచే నామె భర్తతో నిట్లనుచుండెను:—"అయ్యా! గోకుల దాసు కృతకృత్యుఁడగును. మన సంస్థానము మనకు వచ్చును."

"ఆమనుష్యుని శక్తి నీవు కనిపెట్టితివి. నిరాధారుఁడైన యీ మనుష్యుఁడు తన శక్తిని, బుద్ధికుశలతను కనబఱచెను. ఇంకను తన కృతజ్ఞతను దెలుపఁగలఁడు."

అన్నట్లుగానే గోకులదాసుఁడు కృతకృత్యుఁ డయ్యెను. నవకుమారుఁడు పిరోనగరమునకు, దేవీపురమునకుఁ గూడఁ బరిపాలకుఁడయ్యెను.

ఆలస్యముగానైన సంతతి గలిగినందు కతఁడు మిక్కిలి సంతసించెను. ఆమె కతఁడు హేమలత యని పేరుపెట్టెను. ఆమాటకు బంగారుతీఁగ యని యర్థము. ఆమె యెదిగినకొలఁది దలిదండ్రులపైఁ దన మృదు హృదయము నిలిపి, యత్యంతప్రేమ గలదయ్యెను.

" అయ్యో! ఆబిడ్డయే నాయానందము. ఆబిడ్డయే నామనోరథము, అదేనాప్రాణము. దానిని విడచి నేను బ్రతుకజాలను." అని నవకుమారునితో భార్య తరుచుగాఁ జెప్పుచుండును.

" నేను దాని నెప్పుడు విడిచిపెట్టను. కుమారుని బెంచుకొనను. నరేంద్రుఁడు వీరనగరమునకై నట్లే యీబిడ్డ దేవీపురమునకు వారసురాలగును."

కాని, కష్టములు సంభవించెను. నవకుమారుని మనస్సునఁ గ్రొత్త కోరికలు పొడమెను. వీరనగరరాజకుటుంబము మీఁద మాత్సర్యము ముదిరెను. భార్య వీరనగరరాజపుత్రిక యగుటచే నతనికి, భార్యకు మనస్పర్థలు బైలుదేరెను. ఆమె భర్తను బిలిచి యేప్రశ్న లడుగలేదు. కాని, స్త్రీసహజమయిన తెలివితో మార్పును గుర్తించెను. అప్పుడామెకు మొట్టమొదట గోకులదాసుమీఁద ననుమానము గలిగెను.

కాని, గోకులసుదాఁడు మునుపటివలెనే తన యజమానురాలి యెడల వినయవిధేయతలు గలిగియుండెను. ఉన్నను మునుపటివలె మనసువిప్పి మాటాడుటలేదు. వంగివంగి దండములుబెట్టి వినయముతో మాటలాడునే గాని, యేవిషయమునను నామె సలహా పుచ్చుకొనఁడు. మొదట జాలిగొని యెవరికామె సాయముజేసి వృద్ధిలోనికిఁ దెచ్చెనో యాగోకులదాసుఁడు, మాయలమారియై, యనుమానముల కునికిపట్టయి, ముసలితనము రాకమునుపే వృద్ధుఁడయ్యెను. మున్నిదము పంచనుజేరి బ్రదికిన యీనిఱుపేద నేఁడు రెండు సంస్థానములకు సర్వాధికారియై, తనదారి కెవ రడ్డము వచ్చినను, మిత్రుఁడుగాని,

శత్రుఁడుగాని వారి నావలకు గెంటివేయఁగల శక్తివంతుఁ డయ్యెను. అతఁడు తొల్లింటిమాటఁ దలఁచుకొనఁడు. స్నేహాభావములు, మానవుల కుండవలసిన మోమోటలు వానియొద్దఁ బసికిరావు. అతఁడు గమ్యస్థానము జేరుటకై తన ప్రియమిత్రుని నయిన సతికి నేలఁగూల్చి, వాని శరీరము మీఁదినుండి బండి తోలించుకొని పోఁగలఁడు. నవకుమారుఁ డీ దురాత్ముని వలలోఁ జిక్కియుండెను.

నవకుమారుని స్వభావము సహజముగ మృదువైనదే గాని, కాలక్రమమునఁ గఠినమయ్యెను. కోపమశని కిట్టకెట్టి ఎచ్చుచుండెను. బహు కష్టపరంపరలు సంభవించిన కాలమున, సతనిని ధైర్యముతో నిలువఁ బెట్టిన యా మనోదార్ఢ్యము మాటిపోయెను. ఇట్టిదని చెప్పుటకు వీలు లేని యహంకారము, కోపము దాని స్థానము నాక్రమించెను. ఏవేళప్పు డతఁ డెట్లుండెనో యెవఁడును జెప్పఁజాలఁడు. నిర్మల మనోవృష్టి గల యా యిల్లాలు తన మగనియందలి మృదుమధురభావముల క్రమక్రమముగా నొకదాని వెనుక నొకటిగా రూపుమాసిపోవుటయు, నొకానొక నీచుని వలలోఁబడి పెద్ద యగాధములో మునిఁగిపోవుటయు నామె కనిపెట్టెను. మగని నిట్లు బాధచేయుచున్న యానీచుని క్రూరచేతముల నామె ఘూశ వెఱచుచుండెను.

మగవానిని దన యధీనము జేసికొనుటయే యాఁడుదాని గట్టికోరిక. అతఁడు భర్త గాని, వలపుగాఁడు గాని, యనుచరుఁడుగాని, మిత్రుఁడుగాని, యెవఁడైనను వానిమీఁద నధికారము చేయుటయే స్త్రీ మనోరథము. మానవుని వశపఱచుకొనుటకు స్త్రీ చచ్చిపోవునంత యాయాసపడును. ప్రకృతివలనఁ దనకు సంక్రమించిన తెలివితేటల నన్నిటిని మగవానిం దనవశమునం సురక్షితముగా నుంచుటకై యువతి యుపయోగించును. సన్నిధినుండి యనాదరణమైన ననుభవించును గాని తిరస్కారము సహింపదు. క్రౌర్యమైన భరించును గాని, నిర్ల

ర్త్యము భరింపదు. లతలకు దేనికైనం జుట్టుకొని ప్రాంకి బ్రతుకునట్టి శక్తి నిచ్చిన ప్రకృతియే, లతాంగులకుంగూడ నీశక్తి యొసంగెను. సుఖమునకో దుఃఖమునకో ఒక శూరుని ధర్మపత్ని యావజ్జీ మేవృక్షము నాశ్రయించి బ్రతికెనో యది యామె హృదయమునకు దవ్వుగాం జేయంబడుచుండెను. ఆత్మగౌరవము గల పడంతి యగుటచే నామె యేదో పోయినట్లు దనలో నగవం దొడంగెను. మహావృక్షమును బట్టి తినుచున్న యా వేరుపురుగును నిండు నెవ్వగతో నూరక చూచుచుండెనే గాని, కాలితోం ద్రొక్కి నలిపి చంపలేకపోయెను.

భూలోకబంధ మొకటి యింకను నామెయందు దృఢముగా నుండెను. అభము శుభ మెఱుంగక, నవనవ వికాసములం జెలువొందు మొగ్గ ముంతోం గుమారిక యుక్తవయస్కురా లయ్యెను. తల్లిగనుక, మంచి వరుని వివాహమాడి కూంతురు సుఖముగాం గాపురము జేయవలెనని యామె కోరెను. రెండు సంస్థానముల వ్యవహారములలో నామె యెట్టి జోక్యము గలిగించుకొనుటలేదు. చక్కని బాలుండైన నరేంద్రుడును, సుకుమారియైన హేమలతయు జిన్ననాండు తనకడ నాడుకొనుచున్నప్పుడు, వారిరువురు దంపతులైన బాగుండునని యామెకోరిన కోరిక, యిప్పు డామెకు మరలం బ్రాదుర్భవించెను. ఆబాలుండు యౌవనము బ్రాపించి, బాలిక ప్రాయము సమీపించునప్పుడు సైతము హిందువుల యాచారమునకు విరుద్ధముగా వారిద్దఱను జెలిమి జేయనిచ్చి యాడుకొన నిచ్చి యామె వారిరువురకు వలపు పెంచెను.

గోకులదాసుండు మొట్టమొదట శిరీషుని దేవీపురమునుండి తీసికొని వచ్చి హేమలతానరేంద్రుల నడుమ నిలిపినప్పుడు మెఱుపువెలుంగునం జూచిన ట్లామె యామంత్రి దురాలోచనలను గనిపెట్టి యాశ్చర్యము భయము మనోవేదనను బొందెను. మాత్సర్యము స్త్రీల స్వార్థమునకుం బదునువెట్టును. మగవాని దృష్టికి నగోచరము లగు

చిహ్నల నామె చూచి చదువఁగలదు. నవకుమారుని యిల్లాలా చిన్నెలఁ జూచినప్పుడు గరునతసముగల యామె మనస్సు మఱింత దృఢమయ్యెను. కృహాకృత్యములయందు గోకులదాసుఁడు గాని, తనమగడు గాని జోక్యము గలుగఁజేసికొనుట యామె కెంతమాత్రము గిట్టదు. తన కుమార్తెను బిచ్చగానికిచ్చి పెండ్లిసేయుట యామె కిష్టములేదు.

ఆమె దృఢసంకల్పము దెలిసికొని నవకుమారుఁడు జంకెను. "అబ్బా నే నెందరనో సుబేదారులను, ఫౌజుదారులను జూచితిని గాని, యీమె సాటియైన వారి నెన్నఁడుఁ జూడలేదు" అని యతఁడు తనలో ననుకొనుచుండును. గోకులదాసుఁడుగూడ మొట్టమొదట సంశయించెను. కాని "దేవీపురసంస్థానము మట్టుకు వీరనగరమున కెన్నడు సంక్రమింపఁగూడదు" అని యతఁడు నిశ్చయించుకొనెను.

చిన్నయార్పుగాలిసైత మొకప్పుడు గొప్ప మంచుగడ్డను బర్వతమునుండి క్రిందికిఁ ద్రోయును. నావలపందెములో యదృచ్ఛగా జరిగిన ప్రమాదము వీరనగర దేవీపురసంస్థానముల భావిస్థితిని నిర్ణయించెను. హేమలత తల్లి యప్పుడు కోపముతోఁ బెదవులుగఱచుకొనెను. కాని, యేమియు మాటలాడదయ్యెను. తన మగని ప్రాణము దీయఁ దలఁచిన పిల్లవాని కామె తనకూఁతు నిచ్చునా యని లోకము చెప్పుకొనఁ జొచ్చెను.

హేమలతతల్లి యోడిపోయెను. న్యాయమైన యుద్ధములో మాత్రముగాదు. మనుష్యుఁ డామె నణఁచలేదు; విధి యామెనణఁచెను. పరాజయమును మెల్లగా ననుభవించి నోరెత్తక యూరకుండెను. ఈలోకముతో నామెను బంధించిన కడపటిగొలుసు తెగిపోయెను. పురాతనమై గౌరవనీయమైన సంస్థానమునకు రాణి యగుటచే దేవీపురమున నామె యెల్లరమన్ననలఁ బడయుచుండెను. గాని, యామె యాలోచనలన్నియుఁ బైలోకముమీఁదనే యుండెను; ఆమె హృద

యము దేవుని సన్నిధినుండెను.

హేమలత వివాహమునిమిత్తమై గొప్ప ప్రయత్నములు చేయఁబడెను; ఒకటిరెండు తరములనుండి యట్టి యత్నము లెన్నఁడు జరుగలేదు; పట్టణమంతయు ధ్వజములతోను, తోరణములతోను, సింగారింపఁబడెను. వీధిమూలలలో గాయకుల నిమిత్తము వేదికలు వేయఁబడెను. గెలలతో నఁటిచెట్లు వీధులకిరువంకల నాటిరి. ప్రక్కను నీళ్ళకుండలుంచిరి. పెండ్లికుమారుఁడూరేఁగునప్పుడు నిలుచుటకై చల్లనిపందిళ్లు, లాజులు నిర్మింపఁబడెను. పేదలకుఁ బంచిపెట్టుటకు నన్నము, కూరలు, పిండివంటలు బండ్లలోనింపి తెచ్చిరి. బట్టలు వారి నిమిత్తమై కట్టకట్టలుగాఁ దెచ్చిరి. ఉత్సవమునిమిత్తము వీధులు శుభ్రముగా నూడ్చి నీళ్లుజల్లిరి. వేలకొలఁది జనులకు, పొలములలోను, వీధులలోను సన్నదానము జేయుట వారి సంకల్పము.

వివాహమున కంతకుముందెన్నో దినముల క్రిందటనే యుదయము మొదలు సాయంకాలము వఱకు నెడతెగక పట్టణమున సంగీతము వినఁబడుచునేయుండెను. ఆయుత్సవములలోఁ బాల్గొనుటకుఁ బల్లెల నుండి వేలకొలఁది జనులు మూగుచుండిరి. ఎవరు వచ్చినను మంచిదె. అన్నము బట్ట ఎల్లవారికి నీయ నిశ్చయించిరి.

వివాహదినము వచ్చెను. సాయంకాలమయ్యెను. శిరీషుఁడు మేలి పట్టుబట్టలు గట్టుకొని వెండిపనిచేసిన పదియారుబోయల పల్లకిలోఁ గూర్చుండెను. వేలకొలఁది స్త్రీలు, పురుషులు పెండ్లికుమారుని గనుల పండువగాఁ జూచుటకై వీధులకిరువంకల బారులుగట్టి నిలిచిరి. దీపములవెలుఁగు పట్టపగలువలె నుండెను. భేరీధ్వనులు పెండ్లికుమారుని రాక సూచించెను. పెండ్లికూఁతురు గృహమున సందడి యింతంత గాదు.

దేశములోనెల్ల మిక్కిలి గౌరవనీయులగు వారందఱు వివాహము

నకు వచ్చిరి. మహోత్సవము వారియెదుట జరిగెను. అగ్ని వెలిఁగింపఁ బడెను. మేలిముసుగుదాల్చి వధువు వరునకభిముఖురాలై కూర్చుండెను. పురోహితుఁడు సంస్కృతమంత్రములు చదువ నవకుమారుఁడు కాళ్ళు గడిగి కన్యాదానము జేసెను. పాణిగ్రహణకాలమున పెండ్లికుమార్తె హస్తము సిగ్గుచే వడఁకెను.

"నవకుమారుని సాలంకృతకన్యను హేమలతను నీవు భార్యగా పరిగ్రహించుచున్నావా ?" అని పురోహితుఁడడుగ "గృహ్ణామి ! (పరిగ్రహించుచున్నాను.)" అని శిరీషుఁ డుత్తరముజెప్పెను.

అంతట మేలిముసుఁగుదీసి సిగ్గుపడుచున్న యావధువునుజూచి "నీ భర్తవంక జూడవమ్మా !" అని పురోహితుఁడు పలికెను. అంతట నాలుగుకన్నులుఁ గలుసుకొనెను. హేమలతయొక్క పిఱికికన్నులు వెంటనే క్రిందికితిరిగెను. ఆసుందరిముఖమున లజ్జ పొడకట్టెను. శిరీషుఁడు స్వభావముచేత నెమ్మదియైనవాఁడే గాని యాస్నిగ్ధ చక్కనికన్నులు, తనకన్నులఁ గలసినప్పుడును అంతమధురమై, యంతసుందరమై, చిర ప్రేమాస్పదమై, యుండిన యా మోహనాంగి తనసాత్తగుటచేత నపూర్వమైన యుద్రేకమున కానాఁడు వశుఁడై కంపమొందెను.

పురోహితుఁడు తక్కిన మంత్రములు చదివి మిగిలిన వివాహవిధు లన్నియు నిర్వర్తించెను. పెండ్లికుమారుఁడు లాజహోమము చేసెను. అగ్నిమండెను. సప్తపది ద్రొక్కెను. అంతట వివాహవిధి సంపూర్ణ మయ్యెను. మంగళసూత్రము గట్టినపిదప వధూవరు లంతఃపురము లోనికిఁ బోయిరి.

వివాహమునాఁటిరాత్రి వధూవరులు యథేచ్ఛముగాఁ గడుపుటకు హిందూదేశమున వీలులేదు. అది వివాహమహోత్సవము జూడవచ్చిన బంధువులందఱు సంతోషముతోఁ గడపుటకేర్పడినది. పూర్వాచార ప్రకారము వధూవరులారాత్రి విశాలమైనగదిలో నాఁకుచుట్టములు

నడుమఁ గడుపవలయును. పెండ్లికూఁతురు సాధారణముగా మాట లాడదు. కాని, యామె చెలికత్తెలును, పెండ్లికుమారునకును జమత్కార సంభాషణములు చాలజరుగును. ఆఁడువాండ్రయుక్తులు చమత్కారములు పెండ్లికుమారునిమీఁదఁ బ్రయోగింపఁ బడినప్పుడు మిక్కిలి చురుకుగాను, జిత్రముగాను నుండును. పెండ్లియై కాఁపురము చేయుచున్న యువిదలును, పెండ్లికాని కన్నెలును దమ చెలికత్తెను దమలోనుండి విడఁగిసి తీసికొనిపోవుటకై వచ్చిన పెండ్లికుమారుని వేళాకోళమాడి, వానితోఁ జమత్కృతిగల వాగ్యుద్ధము జేయుటకై తయారైవచ్చుచుందురు. అప్పుడు వారి యిచ్చవచ్చినట్లు మాటలాడుటకు, నానందమొందుటకు దేశాచారము సెలవిచ్చును. దేవీపురమునకు వీరనగరమునకుఁగల చిరకాలస్పర్ధ దెప్పులతోఁ గూడిన పరిహాసమునకుఁ గావలసినంత యవకాశమిచ్చెను. శిరీషుఁ డగ్నిహోత్రమధ్యమున నున్నట్లుండెను ఏలయన రెండు రాజకుటుంబములలోని యాఁడువడుచులు పరిహాసపుదెబ్బలు జాలిలేకుండఁ గొట్టిరి. కాని యతని చిఱునవ్వులును, మధురసంభాషణమును బరిహాసింపవచ్చిన యాపడఁతిమిన్నలను బరాజయము నొందించెను. ఈపరిహాసములలోనే భల్లునఁ దెల్లవారెను. గవాక్షములనుండి సూర్యకిరణములు ప్రసరించెను. అంతవఱకు శిరీషునకు విశ్రాంతి లేదు.

మిగిలిన వివాహవిధులన్నియు నుదయమున నిర్వర్తింపఁబడెను. ఇప్పుడు శిరీషునిభార్యయైన తమకుమార్తెప్రక్కను, నవకుమారుఁడును, భార్యయు నిలిచిరి పెండ్లికూఁతురు తండ్రి తత్కాలోచితములైన కొన్ని పలుకులు పలికెను.

శిరీషుఁడా! నేనీబిడ్డను మిక్కిలి గారాబమునఁ బెంచితిని. ఇంతదనుక నీబిడ్డ నాది. నేఁడు మొదలు నీయది. ఈమెను నీవు ప్రేమతోను దయతోను, ఏలుకొనుము. నీవు మంచి భర్తవుగమ్ము. ఆమె నీకు గుణ

వతి యగు భార్యయగుఁగాక!"

అప్పగింతలవేళఁ గన్నులనుండి బాష్పములు విడువకుండఁ గూఁతుల నప్పగించుతండ్రులు మన దేశమున సాధారణముగ నుండరు. పుత్రికలకు వివాహమైనందుకు సంతసించినను, జననీజనకులు చిన్ననాఁటనుండి పెంచి ప్రేమించి పెద్దవారుగఁ జేసిన గాదిలికూఁతులు తమ్ము బాసిపోవు చున్నందుకు విచారించుచుందురు. నవకుమారుఁడు సాధారణముగా విచారమునకు లోనగువాఁడుకాఁడు. హేమలతయును, శిరీషుఁడు దన గృహమందే సుఖముగాఁ గాపురము సేయుదురని యతఁడెఱిఁగియుఁ, దన యేకపుత్రికను, దనముద్దులమూటను భర్తకప్పగిఁచినప్పుడు కన్ను లనుండి బాష్పములు విడువకపోలేదు.

నవకుమారుని భార్య ధైర్యముతోఁ బనిచేసెను. ఆమె తన కృత్యము లెఱిఁగి యవి నిశ్శబ్దముగా నెరవేర్చెను. ఆ మహోత్సవ సందర్భమున విరసమైన మాట యొకటియు నామె నోట రాలేదు. నిలువ నీడ లేని బిచ్చగాఁడొకఁడు సత్కులప్రసూత యగు తన కూఁతురును జేపట్టినందు కామె కోపింపలేదు. కనుబొమ ముడివేయ లేదు. అన్ని యేర్పాటులు నెమ్మదిగఁ జేయించెను. వివాహవిధు లన్నియు రీవితో నెరవేర్చెను. అప్పగింతలైనపిదప నభ్యంతర మందిర మునకుఁ బోయి యొక్కసారి వెక్కివెక్కి యేడ్చెను.

పెండ్లియైన వారముతరువాత నింటి తాళముచేతులు దెచ్చి యామె హేమలత కిచ్చి యిట్లనియె :—

" అమ్మా! ఇప్పుడు నీయిల్లు చక్కఁబెట్టుకొనుటకుఁ దగిన యీడు వచ్చినది. మీనాయనగారిని సరిగాఁ జూడుము. నీభర్తకు విధేయు రాలవై యాయన యాజ్ఞ మీరక వర్తింపుము. సేవకులకు బంధువు లకు నిష్టురాలవై వారియెడ దయాదాక్షిణ్యములు గలిగియుండుము. ఈజీవితములో నాపని ముగిసినది. ఇంక నే నాట్టేకాలము బ్రతుకను.

పెత్తనములో నేను చేసికొనవలసిన పూజాపురస్కారములకు, భక్తి ప్రపత్తులకు నన్ను విడిచిపెట్టుము. భగవంతుఁడు నీకు సుఖముగలుగఁ జేయుఁగాక. కొడుకులను కూతుండ్రను సకలైశ్వర్యములను భగవంతుఁడు నీకుఁ బ్రసాదించుఁగాక!"

హేమలత కన్నుల నీరువెట్టుకొని యట్టి నియమములు పూనవలదని తల్లి నెంతో బ్రతిమాలెను. కాని యామె వేడికోలు వ్యర్థమయ్యెను. నాఁడు మొదలుకొని యామె తల్లి విరాగిణి యయ్యెను. ఉపవాసవ్రతములు దేవాలయమందు ఇంటిలో నున్నప్పు డెవ్వరితోఁబలుకక జపమాల ద్రిప్పుకొనుచు నొక చోఁ గూర్చుండును.

౨౦

హేమలత చిన్నబిడ్డయై యాడుకొనునప్పుడు శిరీషుని మిక్కిలి ప్రేమించెను. హేమలత యిల్లాలైననాఁడును, వాని సద్గుణములను, వాని యోగ్యతను మెచ్చెను. ప్రశాంతమైన యాతని ముఖమున లీనమైయున్న కార్యదీక్ష నామె గ్రహింపగలిగెను. ఆతని సత్ప్రవర్తనమునకును, సత్యనియమమునకును భార్యకుండవలసిన గర్వ మామె కలిగియుండెను. జననీజనకులు తనకు భర్తగా నేర్పఱచినట్టియు, దేవతలచేత నియుక్తుఁడైనట్టియు నాయుత్తమ పురుషు నామె యారాధించి గౌరవించుచుండెను.

మిక్కిలి గొప్ప సంస్థానమునకు వారసురాలయ్యును సహజముగా సత్కులజాతుఁడై, కాలవశమున దుస్థితి బ్రాపించిన యువకుని బెండ్లాడినను నామె మిక్కిలి వినయవిధేయత గలిగి, సాధుశీలములు గలిగి, తాను గొప్పదానను, అతఁడు తక్కువవాఁడు నను భావము మదిలోఁ బెట్టుకొనక, యట్టి శాంతుఁడు—నట్టి బుద్ధిశాలి—యట్టి యుదార

శీలుఁడు—తన్ను జేపట్టినందు కెంతో సంతోషించుచుండును.

ఇట్లు సుఖముగాఁ గొన్ని యేండ్లు గడిచెను. ననకుమారుని దేహస్థితి క్రమక్రమముగాఁ జెడిపోవుచుండుటచే శిరీషుఁడు సంసార వ్యవహారములను స్వయముగాఁ జూచుకొనుచుఁ గా నున్నతపదవికి నర్హమైన వివేకముతో మెలఁగ జొచ్చెను. హేమలతయు, గాల క్రమమునఁ బెద్దదై యనుభవము గలిగి శాంతముతోను వివేకము తోను దన గృహకృత్యముల నన్నిటిని మిక్కిలి జాగ్రత్తగాఁ జక్క పెట్టుకొనుచుండెను. ఇంటిపనియైన తరువాత నామె మెల్లగా భర్త కడకుఁ బోయి ప్రక్కను గూర్చుండి, ఘన కార్యనిర్వాహణముచే నలసి యున్న హృదయేశ్వరుని దన సరసల్లాపములచేత నలరింపఁజేయు చుండును.

అయినను హేమలత మనంబున నప్పుడప్పు డొక యాలోచన పొడముచుండును. అది యామె హృదయములోనే యడఁచుకొను చుండును. చిన్ననాఁడు తనకుఁ జెలికాఁడై, యౌవనారంభమునఁ దన్నుఁబాసి దేశభ్రష్టుఁడైన యా బాలకునిమీఁది కామె మనస్సప్పు డప్పుడు పోవుచుండును. తీక్ష్ణమైన యా మొగము, మెఱయుచున్న యాకన్నులు, నరేంద్రుని యాయసందర్భసంభాషణములు నామెకు జ్ఞప్తికివచ్చెను. బాలికగా నున్నప్పు డామె గ్రహింపలేక పోయినను యువతియైనపిదప స్మరించి యామె గ్రహింపఁగలిగెను. సద్వంశజాతుఁ డైన యా యువకునకు సంభవించిన కష్టములు, వానిని భరించిన యాతని మనోధైర్యము, వానిని జయించిన యాతని దృఢనిశ్చయము గూడ నామె తలఁపునకు వచ్చెను- పరనగరోద్యానవనమందలి దేవా లయముకడఁ గడసారి యతఁడు తన్నుఁ గలిసికొనుటయు, నతఁడప్పుడు కన్నీరు విడచుటయు, నతఁడప్పుడు పలికిన పలుకులు నామె తఱచుగా స్మరించుచుండును.

ఇట్లనుటచే హేమలత తలంపులలోనైన గలలోనైనం బతిభక్తిలేని దని మన మూహింపరాదు. నరేంద్రుండు వీరనగరమున సుఖముగా నుండిన పక్షమున నామె యతనిని దన యూరికి రావించి, మగని ప్రక్కను గూర్చుండంబెట్టి, వారిరువుర సంభాషణములు చిన్నప్పుడు విన్నట్లే మిక్కిలి తమకముతో వినుచుండును. అతండు సంస్థాన భ్రష్టుం డగుటయు, యోధుండై సైన్యమునం జేరుటయు, యోధున కనే కాపాయములు గలుగుచుండుటయు, నతని చరిత్రమంతయుం బ్రచ్ఛన్న మగుటయు, జాలిగల యామె హృదయమును గరగించెను అట్లుండు టచే నొక్కనాండామె శిరీషుని సోదరిం జూచి యిట్లడిగెను.

“ శైవలినీ! రాజమహాలునుండి వార్త లేమైనం దెలిసినవా? ”

“హేమలతా? పాదుషా సేనలు ఆఫ్ఘనులతో మరల యుద్ధముచేయు టకు దక్షిణమునకుం బోయినవని మాతమ్మునకు వార్తలు తెలిసినవి. మన నరేంద్రుండు సేనతో వెళ్లినాండు కాని భయపడకు. పాదుషా సైన్యము మునుపటివలెనే గెల్చును. నరేంద్రుండు మరల వచ్చును.”

హేమలత ముఖము వెలవెలంబాఱెను. బాష్పబిందువు లాపు కొనలేకపోయెను.

“హేమలతా! పాపము సంస్థానమును గోలుపోయి, యతండు దేశాం తరములం దిరుగుచుండుటచే, మన కందఱకు విచారము గలుగు చున్నది.” అని శైవలిని యోదార్చెను.

బొటబొట గారిన యాకన్నీరు హేమలత తుడుచుకొని యూర కుండెను.

హేమలతా! విచారింపకు. సంతోషించు దినము సమీపించు చున్నది. యుద్ధములు త్వరలోనే ముగియు ననియు, నరేంద్రునకు వీరనగరసంస్థాన మిచ్చివేయుదురనియు మాతమ్ముండు చెప్పినాండు. మాశిరీషుండు నరేంద్రుని తన సోదరునివలెనే చూచుకొనును. నరేం

ద్రుఁడు మరల తన తాతగారి సంస్థానమును చేకొని సుఖించునట్లు మాతమ్ముఁడు జేయ నిశ్చయించుకొన్నాఁడు."

శైవలినీ! మీతమ్మునికంటె నుదారశీలురు లోకములో లేరు. నా పుణ్యవశముచేత నన్నాయన ప్రేమించి చెట్టఁబట్టినాఁడు."

"నరేంద్రుఁడు చాలాకాలమునకువచ్చిన పిమ్మట నాతమ్ముఁ డెంతో సంతోషించును. మన మందఱ మాయనను ప్రేమతో నిక్కడకు రావింతము. అతఁడు నీ చిన్ననాఁటి చెలికాఁ డగుటచే నతనికిఁదగిన పిల్లను వెదకి పెండ్లి చేయుదము."

"అతఁడు సుఖముగా జీవించుటకు నాచేతనైన సాయము నేఁ జేసెదను."

"హేమలత! మనము వీరనగరములో నున్నప్పుడు కోటలోనికి మనలను దీసికొనిపోయి, తన పూర్వుల వృత్తాంతము చెప్పుచుండెడి వాఁడు. జ్ఞాపకమున్నదా? ఆ సమయమున నతని కన్నులనుండి బాష్పములు జొటజొటఁ గారెడివి. తన జాతి కుండవలసిన పౌరుషమంతయు నతని మొగమున నప్పుడు గనఁబడుచుండెడిది. జ్ఞాపకమున్నదా?"

హేమలత ప్రత్యుత్తర మీయలేదు. బాష్పపూరితములైన యాకన్నులును, నా చమత్కారవచనములును నామెకు జ్ఞప్తిలో నున్నవి. అందుచే నిట్లనియె: "ఆ తరువాతనే గదా నదిలో పడవల ప్రమాదము, మానసింగు విచారణచేయుట, దేశములోనుండి వెడలఁ గొట్టుట జరిగినవి. అది మొదలతనిని మరల మనము చూడలేదు. ఏమమ్మా! మనను మరల నొకసారియైనఁ జూడకుండఁ బోవుట క్రూరత్వము గాదటమ్మా?"

"శైవలినీ! రాజమహలు వెళ్ళకమునుపొక్కసారి మాత్రము మనలను జూచినాఁడు."

"నేనప్పుడు చూడలేదు. నీవు చూచితివా?"

"వెళ్లుచు వెళ్ళుచు నాకు కనఁబడినాఁడు. శైవలినీ! ప్రొద్దుపోయి నది. లే. మీతమ్ముఁడు మనకోసము కనిపెట్టుకొని యుండును. వెళ్లుదము రా."

శైవలిని సరియైన హిందూవితంతువు. చిన్ననాఁడే యామె భర్త గతించెను. అందుచే దాంపత్యసుఖ మేమో యామె యెఱుఁగదు. పశ్చిమఖండములలోఁ బెండ్లికాని ముసలికన్నెలు బ్రతుకునటులనే హిందూదేశమున బాలవితంతువుల జీవితము సంతోషహీనమై భరమై యుండును. భగవంతుఁ డెట్టివారికిని నేదో యూరట గలిగించును గదా! సంతతిలేని వితంతువు మన దేశములో పుట్టింటి పెత్తనము వహించి, తనవారికి సంరక్షణ మొనర్చి, యిల్లు దిద్ది కాపాడుచుండును. తనకు బిడ్డలు లేకపోయినను నామె యితరుల బిడ్డలను బెంచును. తండ్రికో, యన్నదమ్ములకో నెల్లప్పుడు సేవచేయుచుండును. హిందూవితంతువు తనపాలఁ బడినవారిని దయతోఁ జూచినట్లు మఱియొక రెవ్వరుఁ జూడరు. మతధర్మము గూడ నామెను విడువదు. ఉపవాసములు, తీర్థయాత్రలు, స్నానములు, జపములు మొదలగు నియమము లన్నియు నామె నిత్యజీవితములో భాగములే. ఈవిధముగా నామె తనకు విధింపఁబడిన జీవితమును తృప్తిగలిగి జీవించును. వివాహము చేసికొన్న తన యక్కచెల్లెండ్రకంటె నేమాత్రము తక్కువ లేక యెక్కువకాలము జీవించును. ఆమెను పెద్దలయాచారము ననుసరించి నడుచుచుండుటచేఁ జుట్టములు, పక్కములు గౌరవింతురు.

శైవలిని మిక్కిలి సాధువు. స్వార్థపరత్వము లేదు. మంచి యాలోచనము గలది. చిన్ననాఁడే తలిదండ్రులు పోయినను తన తమ్ముని మిక్కిలి శ్రద్ధతోఁ బెంచెను. శిరీషుఁడు పెద్దవాఁడై గొప్పపదవిఁ బ్రాపించినం దునఁ దన యగ్రసోదరియందు గౌరవముంచి యన్నివిషయములలో నామె సలహా పుచ్చుకొనుచు నతిగౌరవము గలిగి యుండెను. ఎంతో

మంది సేవకు లున్నను శిరీషునకుఁ దన యక్క స్వహస్తములతో వండిన వంటకములే యెక్కువగా రుచించును. సంస్థాన వ్యవహారములలో సలహా చెప్పవా రెందరో యున్నను నతఁడు తన యక్కకడకు వచ్చి యామె సలహా నపేక్షించుచుండును. అట్టి సమయముల హేమలత యచ్చటికిఁ బోయి మేలిముసుగు సగము దింపుకొని వారి సంభాషణములు వినుచుండును. రాత్రి ప్రొద్దుపోయిన తరువాత హేమలతా శిరీషులు పడకటిల్లు చేరిన వెనుక శైవలిని జమీందారీ గృహము నాశ్రయించి యుండు చుట్టములు పక్కములు భోజనము చేసిరో లేదో కనుఁగొని, వారి కన్నపానాదులు సమకూర్చి పిదప నల్పాహార మేదో తీసికొని నిద్రపోవును.

ఆదినములలోఁ జదువుట వ్రాయుట నేర్చిన స్త్రీలు చాలమంది లేరు. మతధర్మములు, గృహకృత్యములు నేర్వనివారు మాత్రము చాలమంది లేరు. ఆమె చిన్నబిడ్డయైనప్పుడు పురాణేతిహాసములలోని కథలు వినెను. బాలికగా నున్నప్పుడు, దనగ్రామములోని కోవెలలో దేవతలను బ్రతిదినముఁ బూవులతోఁ బూజించుచుండును. పెద్దదైన తరువాత నామె సాయంకాలము తనచుట్టుఁ జేరినవారికిఁ బురాణ గాథలు చదివి వినిపించుచుండును. ఆమె తక్కిన హిందూస్త్రీలవలెనే తమ కాలమునాఁటి వీరులయొక్క, రాజులయొక్క కార్యములకంటెఁ బురాణగాథలె నిజముగా జరిగిన వృత్తాంతములని నమ్ముచుండును. దేవతలు కనఁబడకుండఁ దన చుట్టుప్రక్కలు దిరుగుచుందు రనియుఁ బూజలు మొదలైనవి కోరుచుందురనియు నామె విశ్వసించెను. ఇంటిలోనున్న వృద్ధస్త్రీ లామెచుట్టుఁ గూర్చుండి యిసుకపాతరవలెఁ దెంపులేని యామె చెప్పు పురాణకథలను దమకముతో వినుచుందురు.

ఇంటిలో నున్న బిడ్డలందఱకు నామెమీఁద మిక్కిలి యిష్టము. చిన్నబిడ్డలు గూడ నోరులేని జంతువులవలెనే భగవంతుఁ డిచ్చిన

యంత్రశక్తిచేత మనుష్యుల స్వభావములను గనిపెట్టఁగలదు. చూపును బట్టియుఁ గంఠధ్వనిని బట్టియుఁ గ్రొత్తమనుష్యుఁడు తమపై ప్రేమగల వాఁడో కాఁడో బిడ్డలిట్టె తెలిసికొనఁగలరు. మధ్యాహ్నముగాని, సాయంకాలముగాని తీరుబడిగాఁ గూర్చున్నప్పుడు చిన్నబిడ్డలాడుచుఁ బాడుచు శైవలిని దగ్గఱకుఁ బోయి యదివఱకు నూఱుమారులు వినినను నాకథలనే మరల మరలఁ జెప్పుమని తలవెండ్రుకలు లాగి, బట్టవీకి పీడించుచుందురు.

శైవలిని చెప్పునట్టికథలు, చదువునట్టి పురాణములు, హేమలత వలె మిక్కిలి శ్రద్ధతో నాలకించువా రాయింట మఱెవ్వరు లేరు. అన్నికథలకంటెఁ బాతివ్రత్యము, గృహిణీధర్మములు, భక్తివిశ్వాసములు మున్నగు విషయములను గుఱించి చెప్పఁబడు కథలు హేమలతకు మిక్కిలి యిష్టముగా నుండును. పరమపతివ్రతల కథలు వినుటకంత యాసక్తి గలుగుటకు నామె భర్తయొక్క నిష్కలంక చరిత్రము కారణమా? అట్టి సద్గుణవంతునకు నీమె తగినభార్య యనిపించుకో వలెనను కోరిక కారణమా; సకల విధముల భర్త కుపచారములు జేసి లోకఖ్యాతి బడయవలెనను నభిలాష కారణమా? శైవలిని హేమలత కోరిక నిరాకరింపక ప్రపంచమునం దెల్ల మహాపతివ్రతలని విఖ్యాతిగాంచిన సీత, సావిత్రి, దమయంతి మొదలగు నారీశిరోరత్నముల చరిత్రములు జెప్పుచుండును.

అట్టి కథలు విని హేమలత యన్యుల కెవ్వరికిఁ దెలియని యొకానొక తలంపు హృదయమునఁ బెట్టుకొని ప్రతిరేయి శయనాగారమునకుఁ బోవును. అప్పుడు భర్త నిద్రించుచున్నను, గాఢనిద్ర పోవుచున్న భర్తమంచముకడ మోకాళ్ళమీఁద నిలువఁబడి యిట్లు తరుచుగాఁ బ్రార్థించును: భగవంతుఁడా! లోకములో నే నుత్తమస్త్రీగా నుండున ట్లనుగ్రహింపుము. నేను మనోవాక్కాయకర్మముల మహాపతివ్రతనై

యుండునుగాక! జీవించినప్పుడు, మరణించినప్పుడు నట్లేయగుఁగాక! పరపురుషుల తలంపులు నామనంబునఁ జేరకపోవుగాక!"

౨౧

దేవీపురపు రాజభవనము నేఁడు బెంగకు దుఃఖమునకు నిలయమయ్యెను. హేమలత తన గృహకృత్యములను సరిగాఁ జూచుకొనుట లేదు. తల్లియుఁ దన వైరాగ్యమును విడిచిపెట్టవలసి వచ్చెను. నవకుమారుఁడు జబ్బుపడి మంచ మెక్కెను. జీవించునను నాశ యంతగా లేదు.

చిరకాలము కష్టపడుటచే నిప్పచ్చరమువంటి యాతని శరీరము చెడిపోయెను. దేవీపురమువచ్చిన తరువాతఁ దత్ఫలితము గనఁబడెను. సహజముగా నతని కప్పుడు విశ్రాంతిగావలసియున్నను నట్టి విశ్రాంతి సుఖ మతఁ డనుభవింపఁడయ్యె. తనకు జయము గలిగినదని గర్వించి వెండియు నధికారము గలిగినందు కుబ్బి చెలరేగి, తనవయస్సు వానికిఁ బ్రాణహాని గలుగఁజేయు ననర్హాకృత్యములు మితిమీఱి చేయఁదొడఁగెను. అతఁడు భోగపరాయణుఁడై నిరంతర ముత్సవములయందుఁ నానందప్రదములగు కార్యములందుఁ గాలము గడుపఁ దొడఁగెను. తత్ఫలము త్వరలోనే కనఁబడెను. కొన్నియేండ్లలోనే శరీరపాటవము చెడ నతఁడు మంచ మెక్కెను. కొన్ని సంవత్సరములక్రిందట నడివయస్సులోనుండి మంచియారోగ్యస్థితిలోనున్న యా జమీందారుని పాలినమొగము, గుంటలుపడిన కన్నులు, జూచి దివానపు ముసలి వైద్యులు తలలూఁచి పెదవులు విఱిచిరి.

అప్పుడు చిరకాలముక్రిందట భర్తనుండి విడిపోయి, దేవతారాధనలలోఁ గాలము పుచ్చుచున్న యాతని ధర్మపత్ని, తాను గొలుచు

చున్న దేవతలపేళ్లు లిఖింపఁబడిన చీరఁగట్టుకొని, వచ్చి రేయుంబవళ్ళు భర్తపంచమునకడనే యుండి, తన జీవితేశ్వరుని యవస్థను బాష్పపూరితనేత్రయై కనిపెట్టుచుండెను. సహజముగా నాదంపతు లిరువురు నున్నతౌదార్యము, సాధుశీలము గలవారు. కాని, చిన్నభేద మొకటి యామైత్రిని జెడఁగొట్టెను. ఆయనయెడ నామె ప్రేమ సత్యమైనది. కష్టకాలములనామె యోపికయు, భర్తృసేవయు, మిక్కిలి ప్రశంసనీయములు. ఆమెసాయమును సలహాయు వివేకగర్భితములు. ఉత్తమధర్మాసక్తియు, మంచివివేకము, గలదని యాదేశమం దంతటఁ బేరుపడిన యానారీమణి కొన్నిసమయములలోఁ గొన్నిసంగతులు మఱచిపోయి యావలివారిని క్షమించి సుఖింపవలయునను మాట యెఱుఁగదు. మగని యపరాధములు, ననాదరణములు నాత్మగౌరవముగల యామె స్వభావమున వ్రణములఁ గల్పించెను. ఆశాభంగములు మనస్సున ముద్రితములయ్యెను.

ఎవతె దండించి క్షమింపఁగలదో యాజ్ఞాపించి సంతోషపెట్టఁగలదో తన సంసారసుఖము చెడకుండ లోఁబరచుకొనగలదో యామె లోకమున సుఖించును. తప్పులు మఱచి క్షమింపనివడఁతి సంసారసుఖము లనుభవింపఁజాలదు. తెలివియు, వశీకరణశక్తియుఁ గల యంగనకే భరతఖండమున గృహలక్ష్మి యని పేరు. చీవాట్లుపెట్టి యామె దోషులను దండించునుగాని నూఱుతప్పులయిన సైరించును; అధికారముచేసి మానతు లిచ్చునుగాని, జీవనము సుఖప్రదముచేసి కొనును; ఆమె యినుపగొలుసులకన్నఁ గట్టివైన ప్రేమయను పట్టుత్రాళ్లతోఁ దనవారినందఱ బంధించును. అట్టి తల్లుల పెంపుచేతనే కొడుకులు విధేయులగుదురు. కూఁతులు తలిదండ్రులఁ బ్రేమింతురు. స్త్రీల యోగ్యతలోనే గృహసంపద యున్నదని ప్రాచ్యదేశపు సామెత చెప్పుచున్నది.

ఆ గృహమందు బందుకొన్న సమయములో మగని కేమేమి విషయములు, భార్య కేమేమి తలంపు గలిగెనో వారువురకే తెలియును. అప్పటితలంపులు వెనుకటి క్రూరకార్యముల మరపించును. కఠినవాక్యములు నోటరాకుండఁజేయును. పూర్వవృత్తాంతముల గురించి యొక మాటయు నక్కడ రాలేదు. ప్రతిరాత్రియు నాపతివ్రత మగని తలగడలునర్ది యొషధులు రాసి, బాధానివారణముచేసి యనేకోపచారములు జేసెను. చిక్కి శల్యమై పాలిపోయి మంచమునఁ బడియున్న హృదయేశ్వరుని జూడఁ జూడ నెట్టి దుర్దశలోనైన నీరువిడిచియెఱుఁగని యామె కన్నులు బాష్పములతోఁ దడియుచుండెను. తన కెల్లప్పుడు విధేయురాలై ఋజువర్తనము గలిగినట్టి యాపతివ్రతయంక నతఁడు గూడఁ జూచి యింతకాలము నే నీమె సద్గుణముల దెలిసికొనలేకపోతిఁ గదా యని విచారించి కన్నీరు నించుచుండును. వారి భావము లప్పుడు కలసిపోయెను. దుఃఖము సమానమయ్యెను. ప్రార్థనలు నిర్బద్ధముగా వారి హృదయమందుండి ప్రసరించియుండును.

పాపము హేమలత దుఃఖము నణఁచుకొనలేక వెలిబుచ్చెను. ఏకపుత్రియగుటచే నతిప్రేమచేత నామె తండ్రి దోషముల గణింపలేదు. బాల్యమునుండియుఁ దండ్రి తనయెడఁ బ్రేమయు దయయు నుట్టిపడఁ దన్ను బెంచెనని యామె యెఱుఁగును. ఆమె తండ్రిబలమును, మనోదార్ఢ్యమును, గొప్పతనమును జూచి గర్వించుచుండును. తల్లియొడిలోఁ గూర్చుండి, తన ప్రియజనకుఁడు—తన ప్రాణసమానుఁడు—తన్ను విడిచిపోవుచున్నాఁడని దుఃఖించుచు నతని కేసి గంటలకొలఁదిఁ జూచుచుండును. చూడఁ జూడ నడఁచుకొనలేనంత యేడుపు యామెకు వచ్చుచుండును. గుండెలు ప్రీలఁజేయునట్టి యా మహాదుఃఖము నొక్కసారి పెద్దపెట్టున యేడ్చి వెళ్లబుచ్చుట కామె తండ్రిగదినుండి వేఱొక స్థలమునకుఁ బోవుచుండును.

శిరీషుఁడు గూడఁ దరుచుగ నాతనికడ నుండుట గాని, మగవాఁ డగుటచే దుఃఖమునకు వశుఁడు గాకపోయెను. అతఁడు తగిన వైద్యము జేయించి రోగనివారణమున కేమేమి కావలయునో యా వస్తువుల నెల్లఁ దెప్పించి, కావలసిన యేర్పాటు లన్నియుఁ జేసెను. వైద్యుఁడు చెప్పిన మందులు, రసాయనములు నతఁడే స్వయముగా నిచ్చెను. పథ్యపానములు తన యెదుటనే చేయించెను. కన్నులు వాచున ట్లేడ్చినప్పుడు హేమలత నూరడించి, యతఁడును, శైవలినియు విశ్రమింపుమని యామెను బలుమాఱు బ్రతిమాలుచుండును. ఎల్లప్పుడు మేల్కొని యుపచారములను చేయుచుండుటచే నలసి సొలసిన యత్తగారిని గూడఁ గొంచె మాహారము పుచ్చుకొని విశ్రమింపుమని యతఁడు వేఁడుకొను చుండును. శిరీషునిమీఁద హేమలత తల్లి కెప్పుడు నిష్టములేదు. కాని, ప్రాణాపాయము దుఃఖము హృదయము నాక్రమించినప్పుడు నిర్హేతుకమైన ద్వేషమును, గర్వమును వెనుకఁ బడిపోవును. అల్లుఁడు బిచ్చగాఁ డని యతనిం గడు నీచముగాఁ జూచిన హేమలత తల్లి నిరంతర భర్తృపరిచర్యవల్లను, దుఃఖమువల్లను డస్సియుండుటచే వెనుకటి గర్వమును దురభిప్రాయమును విడిచెను. సహాయ మవసరమైనప్పు డా పిల్లవాని యందే సహాయము నాపత్తుల నామె యపేక్షించెను. దుఃఖముచే నామె వడఁకుచున్నప్పుడు దాని భుజముమీఁదనే యామె యానుకొనెను. తనకు నాపద గలిగినప్పు డతని యాదరణమే తనకు దుఃఖవిమోచనమని యామె నమ్మియుండెను.

కుమారుఁడువలె నతఁ డహోరాత్రములు తెరిపిలేక యుపచారములు చేసెను. కొడు కుండినను నట్లు చేయఁడు. రాత్రి ప్రొద్దుపోయిన పిదప, రోగికి నిద్రపట్టినప్పుడు శ్రద్ధతో నతఁ డేదో కొంచె మాహారము దెచ్చి యామె కిచ్చి, పండుకొనుటకుఁ బక్క పఱచి కొంచెము విశ్రమింపుమని యామెను బ్రతిమాలుచుండును. అప్పుడప్పు డామెకు

గన్నుల నీరు వచ్చును. అది పశ్చాత్తాపమున వచ్చియుండుటచే శిరీషుని దైపలిని దగ్గఱ దీసికొని యి ట్లనుచుండును—"మీరే నాబిడ్డలు. నా హేమలత యెట్టిదో నాకు మీరు నట్టివారే. నేను జాల కష్టముల ననుభవించితిని. అందుచేఁ గొన్ని విషయములు మఱచిపోతిని."

ఆ దీర్ఘరోగమునవలనఁ బెద్దలు పిన్నలుఁ గూడఁ గొన్ని పాఠములు నేర్చికొనిరి. రేయింబవళ్లు శిరీషుఁడు రోగి కుపచారములు చేయుటచే భార్య కతనియెడఁగ మఱింత ప్రేమ గలిగెను. అతఁడు జాలిగుండెగల వాఁడని యదివఱ కెఱుఁగకపోయినను నప్పుడు స్పష్టముగాఁ దెలిసి కొనెను. అతని మెత్తని లోతుకన్నులలో నగువఱ కెన్నఁ డామె చూచి యెఱుఁగని తలంపు లామె చూడఁ గలిగెను. ఆమె తండ్రికై యధిక దుఃఖాక్రాంతయైన సమయమున నతఁ డామెను మెల్లగాఁ దోడ్కొనిపోయి, ముద్దుపెట్టుకొని కన్నీరు దుడిచి పాన్పు జేర్చును. అప్పు డామె యాతని వక్షఃస్థలముమీఁదఁ దల చేర్చి పండుకొనఁ గొప్ప యూరట, గొప్ప బలము గలిగినట్లు గొంత ధైర్యముతో మెలఁగు చుండును.

ఎంత జాగ్రత్తగా సంరక్షణము జేసినను, నెంత వైద్యము జేయించి నను నది యెల్ల వృథ యయ్యెను. శీతకాలమున నొకనాఁటి యుదయము మున పిశేష వేదన లేకుండ నవకుమారుడు లోకయాత్ర ముగించి వెళ్లిపోయెను. అంతఃపురమున గొప్ప రోదనము బైలుదేరెను. దాని వలన ముసలి జమీందారుడు మృతినొందెనని బంధువులకుఁ బుర జనులకుఁ దెలిసెను.

మరణము సమీపించుచున్నదని కనిపెట్టి శిరీషుఁ డెల్ల ప్రయత్నము జేయించెను. అడుషాఁడ్ర యేడ్పులు, బ్రాహ్మణుల మంత్రములుఁ బ్రతి ధ్వను లొనఁగ శవమును బాడెమీఁదఁ బెట్టి మంచునాటి తెల్లనిబట్ట గప్పి వెలుపలికిఁ గొంపోయిరి. గంగాతీర మక్కడికిఁ జాలదూరమున్నది.

దూరమైన నక్కడికే దీసికొని పోవలసి యుండెను. అంతదూరము బంధువులు మిత్రులు మోసిరి. శిరీషుఁడు ముందు నడువ శవమువెంట విషాదముతో ననేకులు కాలినడకతో నారాయణనామస్మరణఁ జేయుచు బోయిరి. వారు గంగాతీరమునకుఁ గొన్ని గ్రామములలో నుండి వెళ్లవలసివచ్చెను. ప్రతిగ్రామమునందు స్త్రీలు, పురుషులు గుంపులు గూడి చూచి నవకుమారునిఁ బ్రశంసించిరి. రెండుజాములు ప్రొద్దెక్కెను. అప్పటికివారు సగముదూరము పోయిరి. కటుకు భుజముమీఁదినుండి దింపి చెట్టుక్రిందఁ బెట్టి వాహకులుఁ దక్కినవారుఁ గొండొకసేపు విశ్రమించిరి. గంగానది వారి కంటఁ బడునప్పటికిఁ బగలు వెళ్లిపోయెను. శీతకాలపు రాత్రి ఛాయలు క్రమ్మెను. హరినామస్మరణపూర్వకముగా వారు శవమును గంగాతీరమునకు దింపిరి.

ముందు కొందఱు మనుష్యులను బంపి శిరీషుఁ డక్కడఁ బ్రయత్నమంతయుఁ జేయించెను. మంచిగంధపుఁ జెక్కలతో దగినట్లు కాడు పేర్చి బ్రాహ్మణులు మంత్రములు చదివి కర్మ జేయింప శవమును దానిపై భక్తిప్రపత్తులతోఁ బెట్టి యగ్నిసంస్కారముఁజేసి నేయిపోసిరి. దానితో నగ్ని విశేషముగా మండ శవదహనము పూర్తియయ్యెను. జాగ్రత్తతో నస్తికలు ప్రోగుచేసి వానిని గంగానదిలోఁ బాఱవైచిరి. అంతట గంగలో దిగి వారందఱు స్నానముఁజేసిరి. ఆ రాత్రి వారొక యింట విశ్రమించి, మఱునాఁడు బైలుదేరి యజమానుఁడు లేకపోవుటచేఁ జిన్నవోయిన జమీందారీభవనముఁ జేరిరి.

మైలదినములలో బంధువులందఱు దర్భాసనములు చేతఁబట్టుకొని తిరిగి వానిమీఁదనే కూర్చుండిరి. ఎట్టిభోజనము శాస్త్రమునందుఁ జెప్పఁబడినదో యట్టి భోజనమే చేసిరి. చేఁపలు, మాంసము, పిండి వంటలు మొదలగున వన్నియు వర్జించిరి. స్త్రీల యంతఃపురమునుండి ప్రతిదినము రోదనధ్వని చెలఁగెను. ఆ నూతనవితంతువుయొక్కయు,

హేమలతయొక్కయు దుఃఖము జూడ శక్యము గాకుండెను. నారితోఁ గలిసి చుట్టములైన యాఁడువాండ్రును బెద్దపెట్టున నేడ్చిరి.

పదిదినములైన తరువాత గతించిన వాని గౌరవమునకుఁ దగిన రీతిని శ్రాద్ధము జేయఁబడెను. శ్రాద్ధసమయమున దేవీపుర కుటుంబము నాశ్రయించిన విద్వాంసులును, బరిసరగ్రామములనుండి వందలకొలఁది బ్రాహ్మణులును వచ్చిరి. వీరనగరమునుండి కూడఁ గొందఱు వచ్చిరి. చుట్టుప్రక్కల పల్లెలనుండి వచ్చిన వేలకొలఁది జనులకు అన్నదానము చేయఁబడెను. పూజ్యులైనవారి కనేక బహుమానములిచ్చి, సేవలకు బట్టలిచ్చిరి. కర్మయంతయు గిరీశుఁడు చేసెను. కూర్చున్న మనుష్యుల నడుమఁ దిరిగి, పెద్దలఁ బలుకరించి, సేమ మడిగి, పూజనీయునకుఁ దగిన పారితోషిక మిచ్చెను. అందఱును విచారించి దేవీపురపు క్రొత్తజమీందారును దీవించిరి.

రాత్రి ప్రొద్దుపోయిన తరువాత గిరీశుఁడభ్యంతరమందిరమునకరిగి, యత్తగారి యడుగులకు నమస్కరించి దీవింపుమని యడిగి యిట్లు విన్నవించెను: "అమ్మా! నేను నిజముగ పేదవాని కొడుకును. గుడిసెలోఁ బుట్టితిని. నీవు నన్ను కుమారునిఁగాఁ జూచుకొని భాగ్యభోగ్యము లిచ్చి జమీందారుని జేసితివి. తల్లీ! నీవు నాయం దనుగ్రహ ముంచి తోడు పడుదు వేని యీ దివాణముయొక్క పేరుప్రతిష్ఠలు నా చేతిలో లేశమైనఁ దగ్గిపోవు."

ఆమె యాతని దీవించి యంతఃకరణశుద్ధిగా నిట్లు పలికెను: "ఇహలోకసంపదలకంటె నెక్కువ సంపద లున్నవి. కుమారా! పరమేశ్వరుఁడు నీ కట్టి సంపదలను, బుద్ధివిశేషములను నిచ్చినాఁడు. ఈ గొప్ప పదవి నీకుఁ బ్రసాదించిన పరమేశ్వరుఁడే సాయముచేయును. అతఁడు నీకు దీర్ఘాయురారోగ్యములిచ్చి నీకీర్తి లోకములో వెలయింపఁ జేయుఁగాక. నేను బ్రతికిననాళ్లు బ్రతుకను. దినములు దగ్గఱఁబడినవి. నావంటి

విశ్రాంతిపొందుటకు మనుష్యునకంటె మహాక్షేత్రములు నివాసయోగ్యములు. మఱియొక జన్మమునందైన నాభర్తగారిని గలిసికొనుటయే నామనోరథము."

ఇంకను బ్రొద్దుపోయిన తరువాత విచారించుచు నొంటరిగాఁ గూర్చుండి భార్యకడకుఁ బోయెను. కొన్నిమాసములనుండి వారేకాంతముగాఁ గలిసికొనుటలేదు. శిరీషుఁడు భార్యదుఃఖమును గుర్తించి యూఱడింపఁదలఁచి యామెను దగ్గఱదీసి కౌఁగలించుకొని యామెశిరస్సుఁ దనబాహువుమీఁదఁ జేర్చి నుదుటఁ బుద్దుపెట్టుకొని బుజ్జగించి యిట్లనియె:

"హేమలతా! చిన్నప్పటినుండి నిన్ను నేను ప్రేమించితిని. నీవు నాకు ప్రేమాస్పదరాలవైన భార్యవైతివి. మనల నిద్దఱను గలిపిన యీ మహానీయుఁడు పోవుటచే నీవు నాకు మఱింత ప్రియురాలవైతివి. మనమిరువురము జీవించినంతకాల మాయన పేరు జ్ఞప్తిలోనుంచుకొని గాఢానురాగముగల దంపతులమై యుందము."

"మీరన్నట్లు మహానాయనగారిని జ్ఞప్తిలోనుంచుకొని నేను మీకు యావజ్జీవము సహధర్మచారిణినై యుండెదను." అని పలికెను. ఆ మాటలామె పెదవులనుండియే గాక యంతఃకరణము నుండిగూడ వచ్చెను.

అప్పలుకులువిని యతఁడిట్లనియె—"హేమలతా! నీకెప్పుడు నా మీఁద ప్రేమకలదు. కాని, నీవు ధైర్యముతో వినవలసిన విషయ మొకటియున్నది. నరేంద్రునివిషయమై కొంత చెప్పవలసియున్నది. అది యిన్నాళ్ళుచెప్పక కప్పియుంచితిని."

ఆమాటలు చెవిఁబడఁగానే కలఁతఁజెందిన చూపులతో నామెభర్త వంక జూచెను. కొట్టుచున్న గుండెచప్పుడు పైకివినఁబడెను.

అఫ్ఘనులతోఁ బోరాడుటకు నరేంద్రుఁడు చక్రవర్తి సేనలతో దక్షి

ణమునకుఁ బోయెను. చక్రవర్తి సేనలు పరాజయమునొందెను. ఆదారుణ యుద్ధమున నరేంద్రునికి గాయముతగిలినది."

ఇట్టియాపద వచ్చునని యామె ముందే యూహించినది. ఊహించి యావిషయమై చాలకాలమునుండి యామె తలపోయుచుండెను. అనుకొన్నంత జరిగినదని వినఁగానే యామె నిట్టూర్పువిడిచి మొగము భర్త వక్షమునఁ బెట్టుకొని దుఃఖించెను.

"ప్రియురాలా! దుఃఖపడవలసినదే. ఏమన నీవు చిన్ననాఁటనుండి నరేంద్రుని సోదరభావమున ప్రేమించితివి. అతఁడు నాకును ప్రియమిత్రుఁడై సోదరునికొఱకు విచారించినట్లు అతనికొఱకు నేను విచారించితిని."

అప్పుడిద్దఱు మాటలాడక కొంతసేపూరకుండిరి. సమరమారుని జబ్బులోఁ జెప్పక యతఁడు పోయినతరువాతఁ గొన్ని వాక్యములవలనఁ జెప్పక యాదుఃఖవార్త నప్పుడతఁడు వెలిబుచ్చెను. యోగ్యుఁడై గాయపడిన మిత్రుని కొఱకుఁ దనకళత్రము దుఃఖించుచుండ నతఁడసూయజెందక యామెను మన్నించెను.

"భగవంతుఁడతనిని బ్రతికించును. నేను జేయవలసిన కృత్యమును జేయుటకు దేవుఁడు నాకు తోడుపడును. మీతండ్రిగారి సంస్థానమునకు నేనిప్పు డధిపతినైతిని: నీవు దేవీపురరాణివైతివి. దేవీపురము వీరనగర విషయమునఁ దీర్పవలసిన ధర్మములు కొన్నియున్నవి. ఆ భారమిప్పుడు నీ మీఁదను నామీఁదను నున్నది."

దుఃఖాక్రాంతయైన హేమలతకీ పలుకులు మిక్కిలి యూరటగలిగించెను. బలవంతుఁడైన భర్తనుండి యామెకు మనోబలము సంక్రమించెను. అంతట నామె కన్నీరు తుడుచుకొని దృఢనిశ్చయముగల మగని మోమువైపు జూచెను. కంటికి భగవంతునివలెఁ గనఁబడుచున్న యా పురుషవిశేషుని పాదములకామె నమస్కరించి వలెనని యనుకొనెను.

" హేమలతా! ఔను. కుమారుడును సంస్థాన భ్రష్టుడు నైన నరేంద్రుని భగవంతుఁడు తప్పక రక్షించును. నేనిందు చేయవలసిన కృత్యమొకటి యున్నది. ఈ కార్యమున నీవొక్కతవే నాకుసాయము జేయఁగలదానవు. ఏమన నీవు నరేంద్రుని చాలకాలమునుండి యెఱుఁగుదువు. అతఁడు చెల్లెలువలె నన్ను జూచుకొనును. నీమాట కెదు రాడఁడు. అమ్మగారితోఁ గలసి మనము మధురాపురము వెళ్ళుదము. అక్కడ నరేంద్రుని గలిసికొనవచ్చును. విధేయురాలైన భార్యవై నందుకు నీవు నాపనుపుజేయుము. నరేంద్రుఁడు సోదరుఁనువలె నీ యభిమానము సంరక్షించును. నీపని నీవు చేయునట్లు నాకు మాటయిమ్ము. అతని నిక్కడికి తీసికొనివత్తునని మాటయిమ్ము."

అనవుడు హేమలత కంఠమెత్తి భర్తకిట్లనియె :—" అయ్యా! నేను చేయవలసినపని నేనెఱుఁగుదును. నీకు భార్యగాను, నరేంద్రునకు చెల్లెలుగాను చేయవలసిన కృత్యములను జేయుటకు పరమేశ్వరుఁడు నాకు తోడుపడుఁగాక!"

౨౨

ఎట్టకేలకు నవకుమారుని వితంతువు గోకులదాసుఁడును గలిసికొనిరి.

దేవీపురపు దివాణముసంటియున్న వృద్ధసేవకులలో నెవరును నవకుమారుని మరణమును గూర్చి గోకులదాసునివలె దుఃఖింపలేదు. అతని జీవితము పడుగుపేకవలె యజమానుని జీవితముతోఁ గలిసిపోయినది. యజమానుఁడు పదభ్రష్టుఁడైనప్పుడు విడువక వెంటవెళ్ళెను. సంస్థానమతనికి మరల నిప్పించుటకెన్నో యెత్తులు పన్నెను. అతని విజయము తనదని సంతసించెను. ఇంకను మిక్కిలి గొప్పదయినసేవ నతఁడు చేయఁ

దలఁచుచుండఁగా యజమానుఁడు లోకాంతరగతుఁ డయ్యెను. పని దాదాపుగా ముగియునప్పుడు చేతిలోని పనిముట్టు విఱిగిపోయెను. పనివాఁడు మిక్కిలి చింతించునుగదా. గోకులదాసుని దుఃఖము నిజమైనది హృదయమునుండి వచ్చినది. మనుష్యసహజములైన ప్రేమవిశ్వాసము లతనికంతగా లేకపోయినను చిన్నతనమునుండి నలుబదియేండ్లాయన ననుసరించియుండుటచే గోకులదాసునకు యజమానునిమీఁదఁ గుక్కకున్నంత విశ్వాసముండెను. అతఁడు యజమానునికొఱకుఁ గన్నీరు విడుచుచుండఁ జాలమంది నమ్మక యది నటనమనిరి. కాని యవి నిజమైన బాష్పబిందువులె. గోకులదాసుఁడు నిజముగా నేడ్చినది నవకుమారుని శవము ప్రక్కనే.

అతఁడు శవమువెంట గంగాతీరమునకుఁ బోయి దహనముఁజూచెను. కాలినడకను దేవీపురమునకువచ్చి, యుత్తరక్రియలకుఁ దగినయేర్పాటులుచేసి, శ్రాద్ధము గొప్పగాఁ జేయించెను. శిరీషుని దనయజమానునిగా నేర్పఱచుకొని యాయన యుత్తరువుల మన్నించెను.

క్రమముగా నుత్తరువులు వచ్చెను. ఇహలోకసంబంధము లన్నియు వదలుకొన్న వృద్ధవితంతువు యమునాతీరమందున్న మథురానగరమునకుఁబోయి యీశ్వరసేవలోఁ గాలముబుచ్చఁ దలఁచెను. శిరీషుఁడు, శైవలిని, హేమలతయు నామెవెంటఁబోయి యామెకక్కడ సుఖప్రదమైన వసతుల నేర్పఱిచి, పిమ్మట నింటికి రాఁదలఁచిరి. గోకులదాసుఁడు ప్రయాణమునకు వలయు నేర్పాటులన్నియుఁ జేయవలెను. చేసి, వారితో రాజమహలువఱకు వెళ్ళి, క్రొత్తయజమానుఁడు దేశములో లేనప్పుడు సంస్థానవ్యవహారములు సరిగా నడుపుటకు దేవీపురమునకు మరల రావలయును.

గోకులదాసుఁ డాయాజ్ఞలను శ్రద్ధతో విని మన్నించెను. అన్ని యేర్పాటులు చక్కఁగాఁ జేయఁబడెను. ప్రయాణకులకు వారి పురోహి

తుదకుఁ పెట్టిన మంచిముహూర్తమున బైలుదేరవలయునని యాదినము నెదురు చూచుచుండెను. అంతకుముందే కడసారి తన పూర్వపు యజమానురాలిని సందర్శించి, యామె యాశీర్వాదము బడయవలయునని గోకులదాసుఁడు మిక్కిలి వినయముతోఁ గోరెను.

ఎట్టకేలకు సకుమారుని వితంతువును, గోకులదాసును గలిసికొనిరి. కాని, మునుపటివలెఁ గాదు. వారి మనస్పర్థ లంతరించినవి. వారి యాశాపాశములు కాలవశమునఁ దెగిపోయినవి. వారి జీవితకాలము సమాప్తమునకు వచ్చుచుండెను. పూర్వ మెవరి యెత్తులు వారెత్తిరి. ఎవరి బలము వారు చూపిరి. జయాపజయములు పర్యాయముగ ననుభవించిరి. కనుక గోకులదాసుఁడు దర్శనమునకు వచ్చి నేలమీఁదఁ జాగిలఁబడినప్పుడు, జీవితములో జరమావస్థను బ్రాపింపఁదలఁచిన యా పూజ్యురాలు సామవాక్యములతో నతనిని బలుకరించి దీవించి పూర్వస్పర్థలన్నియు మఱచిపోయెను. కాషాయవస్త్రములు గట్టుకొని, ధర్మాచరణమునందుఁ గాలము గడుపఁదలఁచిన యావృద్ధ వితంతువు దీవించినప్పుడు గోకులదాసుఁడుగూడఁ దన వెనుకటి వర్తనము దలంచి కొంత మనోవ్యథ నొందెను. మొట్టమొదటఁ దాను దిక్కులేక యా దివాణమునకు వచ్చుటయు, నాకు తిన్న, కూడు గుడ్డ నిచ్చి, పోషించి పనిచెప్పించి, యాదరించిన నాటికాల మతని తప్పుడు జ్ఞప్తికివచ్చెను. గోకులదాసుఁ డెంతలెంతల మొనగాడైనను గర్వము విడచి లొంగిపోలేదు. కాని యావృద్ధదేవి మొగట నతఁడా దినమున గరువతనము నడఁచుకొని రాణిమొగాట నేరస్థుఁడ ట్లుండెను.

"లోకములోని గొడవలు విడిచి అమ్మగారు పుణ్యక్షేత్రమైన మధురకుఁ బోవుదురు గాఁబోలు." అని యతఁడు మెల్లగ నడిగెను.

"అలాగే అనుకొన్నాను. ఈశ్వరానుగ్రహ మెట్లున్నదో ?"

"అమ్మగారు మంచిహృదయము గలవారు గనుక భగవానుఁడు

మీ కడపటి కోరికలు దీర్చును. భక్తిమగ్నులై మీరు మహానందము నొందగలరు. సంసారపు గొడవలలోఁ బడి పాపాత్ములమైన మేమే మీరులేని వెల్తిచేతఁ జిక్కులు బడుచుందుము."

"అన్నిగొడవలు వదలిపెట్టి పోవుచున్న ముసలమ్మగారికొఱకు విలపించువారు చాలమంది యుండరు నాయనా! నాకూఁతురు సంసారము దిద్దుకొనుచుఁ బనులలో మునిఁగి యుండును. శిరీషుఁడు కులగౌరవము నిలఁబెట్టుచు, సంస్థానము పాలించుచుండును."

"అమ్మగారు సెలవిచ్చినట్లె జరుగును."

"గోకులదాసుఁడ! నీ వేర్పాట్లన్నియు చేసినావు గదా?"

"చిత్తము. అన్నియేర్పాటులయినవి. మిమ్ము రాజమహాలు దీసికొని పోవుటకు బోయలతో పల్లకులు సిద్ధముగా నున్నవి. అక్కడ రెండు పెద్దపడవలు కుదిర్చితిని. ఇరువదిమంది సిపాయిలు, కావలసినన్నిమంది కళాసులు, ఆపడవలను జాగ్రత్తగా మధురకుఁ దీసికొని పోవుదురు."

"గోకులదాసుఁడా! మంచిపని చేసితివి. నీ వెప్పుడును నాకును దివానునకునుగూడ భక్తిశ్రద్ధలు గల సేవకుఁడవే."

ఎంతో దయారస ముట్టిపడ నామె పలుకులచే దోషపూరితమైన గోకులదాసుని మనస్సున నా కడపటిమాటలు గట్టిగా నాటెను.

"గోకులా! నేను కొన్నిదినములు కాశిలో నుండవలెనని కోరిక యున్నది. నావంటిదానికి గంగాతీరమందున్న యా విశ్వేశ్వరాలయము చూడఁదగినది."

"అమ్మగారి కోరిక నేను గ్రహించితిని. కాశిలో గంగయొడ్డున చక్కనియిల్లు కుదిర్చితిని. అక్కడ మీరు కొన్నిదినము లుండవచ్చును. మీరు మరల బయలుదేరువరకు పడవలక్కడ నుండును."

"తరువాత త్రివేణీసంగమము గల ప్రయాగలో గూడ మేము

కొన్నాళ్లాగవలెను. గోకులా ! గంగాయమునా సంగమములో స్నానముచేసిన ప్రకృష్టమున చాలాపుణ్యమగును. మే మక్కడ జేరునప్పటికి పుణ్యకాలమువచ్చును.”

“అమ్మగారికి, మా యజమానునకు, భార్యకు, చెల్లెలికి నక్కడ గూడ మంచిబస కుదిర్చితిని. అక్కడి నీళ్లు, గాలి మిక్కిలి మంచివని చెప్పుదురు. తేనుసేఁగల మన బంగాళమునుండి పోవువారి కది సౌఖ్యముగా నుండును. మా యజమానునకు గూడ కొంత విశ్రాంతి, నీటి మార్పు కావలెను.”

“గోకులా ! నిజమె. శిశువునకు కొంతస్థలము మార్పు కావలెను. దానిచే నతఁడు బాగుపడును. మొదటినుండి మా యమ్మ భక్తివిశ్వాసములు గల యుద్యోగస్థునిచేతిలో సంస్థాన మతనులేనప్పుడు పడును గనుక, నతఁడ దృష్టవంతుఁడు.”

ఈ కడపటిమాటలు వినఁగానే గోకులుఁడు తనలో నిట్లనుకొనెను. “అబ్బా ! ఈమె మాటలెంత తీక్ష్ణములో ! ఈమె భర్త ఉఱుముఱిమి నట్లు నన్ను చీవాట్లు పెట్టి తిట్టినప్పుడును, నేను జంకలేదు. ధైర్యముతో నిలఁబడితిని. ఈమె తీక్ష్ణమైన నాలుకయే కత్తివలె మంచి వాఁడి యున్నది. దానితో మనస్సు కోసివేయఁగలదు?”

అనంతర మాతఁ డిట్లుచెప్పఁదొడఁగెను : “యమునా నదిపైన దేశము మిక్కిలి బాగుండునని చెప్పుకొందురు. నదికి రెండుప్రక్కల నెన్నో దేవాలయములున్నవట. సేవించుట కెందఱో యాత్రికులు వత్తురఁట. ఇదిగాక వారి వేషభాషలు వేరట. అయినను యాత్రకువచ్చిన వారి పండాలు వారిని మర్యాదగా దేవాలయములోనికి రానిత్తురఁట.”

“చనిపోయిన మా యజమానుని పేరు దేశమం దంతట ప్రసిద్ధికెక్కినదే. అందుచేత నమ్మగా రెక్కడికి వెళ్లినను చాలా గౌరవము జరుగును.”

“ ప్రయాగనుండి పాదుషా వసించునట్టి పట్టణమునకు ప్రయాణము చాలదినములు పట్టునందురు. ఆ పట్టణము పే రేమిటి ? గోకుల ! ”

“ అమ్మా ! ఆపట్టణము పేరు ఆగ్రా. అక్కడనుండి వచ్చినవా రటువంటి పట్టణము లోకములో నెక్కడ లేదని చెప్పుదురు. అక్కడ నున్న గొప్ప కోటల మనుష్యులు మన దేవీపురములో వర్తకముచేయు చున్నారు. మీకు మంచిబస వారిద్వారా యేర్పాటు చేసితిని. ”

“ అయితే దేవుని దయవల్ల మే మక్కడ సురక్షితముగా చేర వలెను. ఏలయన శిరీషుఁడు పాదుషాగారి దివ్యభవనములను గురించి చెప్పుచుండును. హేమలత గూడ రాణులయొక్క బేగములయొక్క స్ఫటికమందిరములను చూడఁ గోరుచున్నది ”

“ అమ్మా ! అట్టికోరిక యుండవలసినదే. ఆకోరిక దేవుని దయవలన తీరును. పాదుషాగూడ చనిపోయిన మా యజమానుని గురించి మానసింగురాజువలన వినియున్నాఁడు. అందుచే నాయన కుటుంబమునకు తగిన గౌరవము జేయును. ”

“ గోకుల ! నా కేగౌరవము వద్దు. కడపటిదినములు మధురలోఁ గడుపఁ దలఁచుకొన్న ముసలితంతువునకు గౌరవము లెందుకు ? కాని ఆగ్రాత్రోవలో నున్నది గనుక కొన్నాళ్లక్కడ నుండవలెను. శిరీషుఁడు నరేంద్రుని గురించి కొంత భోగట్టా చేయఁ దలఁచుకొన్నాఁడు. చాల కాలమునుండి యతని వృత్తాంతము తెలియుటలేదు గదా. ”

అనవుడు గోకులదాసు తనలో నిట్లనుకొనెను : “ నరేంద్రుని మాట తలపెట్టుటచేత నీమె కేదో దురుద్దేశ మున్నట్లు కనఁబడుచున్నది. ఆ విషయము ఆమె గట్టిగా నెత్తినయెడల నేను కాచుకోఁగలను. ”

“ గోకులా ! ధైర్యశాలియైన యా పిల్లవాఁ డిల్లువదలి తొమ్మిదేండ్లయినది కాదా ? వాఁడు పాపము చాల బాధపడినాఁడు. ”

“ అదిగో ఆప్రసంగము వచ్చినది. నేను తగిన జవాబు చెప్పెదను. ”

అని తనలో ననుకొని గోకులుఁడు విషయముతో, విచారముతో నామె కిట్లనెను : "అమ్మా! తోమ్మిదేండ్లకు పైనయినది. అప్పటినుండియు మన మతనికోసము విచారించుచునే యున్నాను. కాని, మా వెనుకటి యజమానులతనిని చాల ప్రేమించి కొడుకువలె చూచుకొనిరి. పడుచు దనము గనుక దురుసువాఁడై తన వంశగర్వము నప్పుడప్పుడు చూపు చుండెడివాఁడు."

ఆమెయు వీరనగర రాజపుత్రిక యగుటచే నతని కిట్లనియె : "కుటుంబగౌరవమును బట్టి వానికి కొంత గర్వ ముండవచ్చును. అయినను గర్వము కూడదు. అందుచేత గొప్ప కులములో బుట్టి కష్టము లనుభవించినాఁడు."

"ఔను! అనుభవించినాఁడు. మానసింగురాజు దయదలఁచి క్షమించినాఁడు. మా ప్రభువుగారిని నీటిలో ముంచి యతఁడు చంపఁ దలఁచినందుకు మానసింగు క్షమించినాఁడు గాని, మరొకరైన పక్ష మున నతఁ డంత చులకనగా తెలిపోవునా ?"

ఇప్పటికి గోకులదాసుఁడు ధైర్యము చిక్కఁబట్టి, కొంత యెదిరించి మాటాడఁ దలఁచెను.

అంతలో నా వృద్ధురాలు మెల్లగ నిట్లనియె: "దేవుఁడు దయగల వాఁడు. పిల్లవాండ్రు దురుసుతనము, తప్పను అతఁడు దయతో క్షమిం చును. గోకులా! దేవుని దయ మనము గూడ కోరవలసినదే. ఏల యన కాటికి కాళ్ళు చాపుకొని యున్నప్పుడు గూడ మనము మాయలు పన్నుదుము. పరుల సొత్తు హరింతుము. దొంగిలింతుముగూడ."

ఎందు కీ విషయము గురించి మాటలాడితినా యని గోకుల దాసు విచారించెను.

"గోకుల! రాత్రిప్రొద్దుపోయినది. ఈ సంగతు లింక నేను మాటాడను; నరేంద్రుని గూర్చియు, వాని తాతగారి సంస్థానమును

గూర్చియు శీఘ్రముగ నీతో కొన్ని సంగతులు చెప్పుచున్నాను. ఆగ్రా నుండి మధుర కెంత దూరమో చెప్పు? ఆ విన్యస్తము నా మాటకు నా మనస్సు తత్తరపడుచున్నది. నా ప్రాణములు పోకముందు నా క్షేత్రమును నేను చూచునట్లు దేవుండు దయతో ననుగ్రహించుంగాక."

"అమ్మా! ఆగ్రాకు మధురకు ఎంతో దూరము లేదు. పడవమీంద నొక్కనాంటి ప్రయాణము."

"అట్లయిన యమునయొడ్డున నా కొక చిన్నయిల్లు కుదుర్చు. అక్కడ ప్రతిదినము ప్రొద్దుపొడిచెడివేళ స్నానము చేసెదను. అక్కడ దేవాలయములలో పూజలు చేసికొందును. అక్కడ నే చిత్తశాంతితో దేహము విడిచెదను. ఈలోకములో నేను చేయవలసినపని ముగిసినది."

"అమ్మగారి కోరికలు తప్పక సిద్ధించును. మీరు దూరముగా నున్నను, మీరు సుఖముగా చిరకాలము జీవింపవలెను."

"గోకులా! సాయంకాలపు పూజకు నేను వెళ్ళకముందు నీకు మఱొక్కమాట చెప్పవలెను. పిల్లవాండుగా నున్నది మొదలు నిన్ను నే నెఱుంగుదును; పెద్దయిన తరువాత గూడ నిన్ను పోషించితిని. నేను వెళ్ళిపోయిన తరువాత నన్ను గుఱించి నీ మనస్సులో దురభిప్రాయ మేమియుం బెట్టుకొనవద్దు. మన మొకప్పుడు గర్వముచేత మనస్సులో ద్వేషభావము పట్టుకొంటిమి. ఈ లోకములో వ్యర్థ ప్రయత్నములు చేసి మన మొకరిపై నొకరు ఈర్ష్య బూనితిమి. అవన్నియు మఱచిపోవలెను సుమీ. ఇంక మనము బ్రతికియుండంగా కలిసికొనము. దేవునియనుగ్రహము బడసి దేహము చాలింపక మునుపు నే నందఱి యనుగ్రహము నందు కోరెదను. నీవు నా కెప్పుడయిన అపకారముగాని, తప్పుగాని చేసియున్నయెడల, నాయనా! నే నది మఱచిపోయి అంతఃకరణశుద్ధిగా నిన్ను నా బిడ్డవలెం జూచుకొందును. దయాళువైన భగవంతుండు నా పాపము లన్నియు క్షమింపంగలండని

నానమ్మక. నాయనా! వెళ్లు. దేవుఁడు నీమీఁద దయయుంచును."

ఈపలుకులు పలికినప్పు డామె కన్నులనుండి మెల్లగా బాష్పములు జాఱ నామె లోపలికిఁ బోయెను. ఆ పూజ్యురాలి యెదుట గోకులదాసుఁడు నేల సాఁగఁబడి మ్రొక్కెను. అదివఱ కెన్నఁడు నతఁ డెఱుఁగని భయ మతని నాదినమున నావహించెను. అతఁడు లేచి, నుదురు తుడుచుకొని, పరాభవము నొందినట్లు తలఁచుకొనుచు చీఁకటిలో నడచి యింటికిఁ బోయెను.

౨౩

సనకుమారుని భార్యను గోకులదాసుఁడు చూచి మూఁడు దినములయ్యెను. కాని, యా సమావేశము జ్ఞాపకమువచ్చినపు డెల్ల నతని మనస్సు కలఁతపడుచుండెను. అందుచే నతఁ డిట్లు తనలోఁ దలంచెను :

"చక్కనిదై నిండుజవ్వనియై క్రొత్తపెండ్లికూఁతురై వచ్చినప్పు డామెను నే నెఱుఁగుదును. నాటిలేసు తెలుఁగున నెన్నో యెత్తు లెత్తినప్పుడు నే నామెను బ్రతిఘటించితిని. కానీ, యీ విధముగా నుండుట నెన్నఁ డెఱుఁగను. అన్ని వ్యవహారములు వదలుకొన్నదైయుండి యెంతో యధికారము చెల్లించుచున్నది. చూడగా వితంతువు, ఒంటి మనిషి. కాని, నన్ను నేలకఁ డఁగద్రొక్కుచున్నది! ఆమె రేపు వెళ్ళిపోవును. చాల మంచిది. ఇఁక నామె మొగము నేఁజూడను. దేవీపురమువంటి పురాతనసంస్థానముయొక్క యభివృద్ధి యాఁడుదాని జపములమీఁదను తపములమీఁదను ఆధారపడియుండదు! నేను నా క్రొత్తయజమానుని సాయంకాల మరగంటలో గలిసికొనవలెను. నిజముగా క్రొత్త యజమానుఁడే! దిక్కుమాలిన స్థితిలోనుండఁగా నడివీథిలోనుండి తన్ను దీసికొనివచ్చి యెవ్వఁడు సనకుమారుని కప్పగిం

చెనో, యా సంగతి యతనికిఁ దెలియునో లేదో, ఈ పెండ్లికూఁతును, ఈ సంస్థానమును తన కెవ్వఁడిచ్చెనో యా సంగతి జ్ఞాపకమున్నదో లేదో? ఇవన్నియు నొక యినుపగొలుసులోని లంకెలు. ఈ లంకెలతోనే నేను వానిని గట్టివేసెదను. ఈ బాలుఁడు గోకులదాసు వేసిన సంకెళ్ళు గట్టివని త్వరలోనే గ్రహించును. ఆయన ప్రమాణము గాక మునుపు నాకేవో కొన్ని యుత్తరువు లిచ్చునఁట. నవకుమారునివద్ద నుండియే నాకుత్తరువు లవసరము లేకపోయినవి. ఎందుచేతనో యీ కుమారుని మూఁకభావములు నాకిష్టములేదు." అని కొంతసేపు తనలో ననుకొని తనలోనే శిరీషు నుద్దేశించి వెండియు నిట్లనుకొనెను—

"ఓరీ, కుబ్జవాఁడా! జాగ్రత్త. ఆ ముసలిపందెప్పుకోడిని అడఁచి పెట్టిన చేయి పిల్లగొంతు కిట్టే నలిపివేయఁగలదు. చేతనైతే కొన్ని కొన్ని కూఁతలు కూయుము. ఇన్నాళ్ళనుండి యెట్లేలినాఁడో అట్లే గోకులదాసుఁడీ సంస్థానమును—కాదుకాదు—ఈ రెండు సంస్థానములను గూడ నేలును."

అరగంటలోపుగానే శిరీషుఁడా గదిలోనికి వచ్చెను. గదిలో రెండా ముదపుదీపములు వెలుఁగుచుండెను. నేలమీఁదఁ గాగితములు గుట్ట వేయఁబడెను. ఆవర్జాలు, చిట్టాలు నక్కడే యుండెను. గోకులదాసుఁడు మెల్లగాఁ దలుపు దెఱచి, నవయజమానుని లోపలికిఁ బిలిచి, మంచి యాసనముమీఁదఁ గూర్చుండఁబెట్టి, యెంతో వినయముతో దూరముగా నిలువఁబడెను.

"గోకులదాసుఁడ! నా దగ్గఱగాఁ గూర్చుండుము. నేను నిన్ను సేవకునిగాఁ జూడక మిత్రునిగాఁ జూచెదను. ఏలయన యావజ్జీవము నీవి దివాణముననే కొలిచియుంటివి. నేను పేదవాఁడనైనప్పుడు నీవు నాకు దయతో నుపకారము జేసితివి. నీ సహాయము కావలసినప్పుడు

నా కెంతో సాయము జేసితివి. అంత యుపకారము జేసినవాని యెడల శిరీషుఁ డెప్పుడు కృతఘ్నుఁడుగా నుండఁడు."

అనవుడు గోకులదాసుడు గౌరవముతో నిట్లనియె—"అయ్యా! మీకు నేను చేసిన దేమియులేదు. మనుష్యులను బాగుచేయునది పాడుచేయునది యదృష్టము. అది కంటికి కనఁబడదు మీ గొప్ప గుణములే మామగారికి మీమీఁద ప్రేమ గలిగించి మిమ్మీ యున్నత దశకుఁ దెచ్చినవి. ఈపదవికి మీకంటె సమర్థులు లేరు. ఈ ముసలి నౌకరు ఏదైన కొంత సేవ చేసినయెడల, అతఁడు స్వధర్మమే నిర్వర్తించినాఁడు. అతఁడు అతని పూర్వులు గూడ, ఈదివాణమును గొలిచి యేగదా బ్రతికిరి."

"ఈదివాణమును చిరకాలము కొలుచుటకు నీవు చాలకాలము బ్రతుకవలెను. నీతరువాత నీ కుమారుఁ డాపదవియందుఁ బ్రవేశింపవలెను."

"అయ్యా! ఇట్టి మంచి తలంపులు గలిగినందుకు భగవంతుఁడు మిమ్ము రక్షింపవలె. నేననేక సంవత్సరములు ఈదివాణపు సొమ్ము తినియుంటిని. నా కుమారుఁడును అట్లే మీసొమ్ము తిని యిక్కడే పని చేసి యిక్కడే దేహము చాలింపవలెను."

"గోకులదాసుఁడా! నాకోరిక యిదే. పెద్ద పెద్ద వాగ్దానములు నేను చేయఁజాలను. నీవు చేసిన సేవలకు ప్రత్యుపకారముగా నీ కుమారుని మీఁద నేను దయాభిమానములు గలిగియుంటినా, నా ధర్మము సరిగా నిర్వర్తించినవాఁడ నగుదును. మీపిల్లవాఁడు గూడ తగినవాఁడు; మేను వంచి పనిచేయువాఁడు"

ఈకడపటిమాట లంతఃకరణశుద్ధిగా వచ్చిన వగుటచే నవి గోకులదాసుని రాతిగుండెను గూడ కరగించెను. అంతట నతఁడు తన యజమానునికి మ్రొక్కి యిట్లు విన్నవించెను.

"అయ్యా! నాకుమారుని శరీరములో పితృపితామహుల రక్తమే ప్రవహించుచున్నది. అతఁడు, దేవీపురసంస్థానమునెడల కృతఘ్నుఁడు గాఁడు. మేమల్పులమే గాని మే మెవరిని కొలిచియుందుమో వారి పట్లకృతజ్ఞుల మగుట మాకు వంశపరంపరగా సంక్రమించిన ధర్మము."

"గోకులదాసా! అది నే నెఱుఁగుదును. భాగ్యవిపర్యయములలోఁ గూడ విడువక నలువది సంవత్సరములు నీవు నామామగారి నెట్లు కొలచియుంటివో నే నెఱుఁగుదును."

"అయ్యా! నిజమే. మాకాలములో మే మెన్నో కష్టములు పడి దుర్దినములు గడపితిమి. మాప్రయత్నములు దైవము తోడ్పడి నందున మీ మామగారు మరల దేవీపురసంస్థానాధిపతులై సుఖముగా దేహము చాలించిరి."

"గోకులదాసా! అది యంతయు నీప్రయత్నఫలితమె. నీవల్లనే దేశపరిపాలకుల యనుగ్రహము గలుగుటచేతను, రెండు సంస్థానముల కాయన యధిపతి యగుటయు సంభవించెను. నీ ప్రయత్నమువల్లనే మృతినొందక మునుపు మరల దేవీపురసంస్థానమును సంపాదించుకొనఁ గలిగెను."

"దైవమే మన ప్రయత్నములను ఫలింపఁజేయవలెను. నేను చేత నయినంత పని చేసితిని. నాయజమానుని మరల సంస్థానాధిపతినిఁ జేయఁగలిగితినను సంతుష్టితో నేను నిర్విచారముగా ప్రాణము విడిచెదను."

"గోకులదాసా! నీ వింక చాలకాలము బ్రతుకవలెను. దేవీపుర ప్రజల క్షేమమే నేను కోరెదను. నీవు చిరకాలము మంత్రివై యది సమకూర్తువుగాక!"

"ఇన్నాళ్లనుండి మన సంస్థానములో పంటలు మిక్కిలి బాగున్నవి. సంస్థాన మంతయు నెమ్మదిగా నున్నది. శిస్తు చక్కఁగా వసూలగు

చున్నది. మీమామగారి దినవారములకు ద్రవ్యము విశేషముగా వెచ్చపెట్టినను ఖజానా యింకను నిండుగానే యున్నది. నేటివఱకు లెక్కలు తయారై యున్నవి. మీరు తనిఖీ చేయవచ్చును." అని గోకులదాసుడు పేలపిండిచక్కగా నొకదానిమీద నొకటి పేర్చి పెట్టబడిన చిట్టాలు మొదలగు లెక్కపుస్తకములం జూపెను.

"నేను నిన్ను నేటి సాయంకాలము కలుసుకోదలంచినది లెక్కలు తనిఖీచేయుటకుం గాదు. నేను తిరిగివచ్చువఱకు లెక్కలట్లేయుండనీ! అదిగాక, యీ పదునైదియేండ్లనుంచి గోకులదాసుని లెక్కలలో నెక్కడైన తప్పు లున్నవా? అవి సత్రీకొరకు విషయములు. అవి నా మనస్సును బాధించుచున్నవి. వాటిని గురించి జాగ్రత్తగా నాలోచింపవలెను."

అతడు చెప్పబోవు విషయ మేదో గోకులదాసునికిం బొడకట్టుటచే విన గోరి ప్రతీక్షించెను.

"గోకులదాస! పాదుషానియమించిన యమలుదారుని యధికారముతో వీరనగరపు స్థానిక వ్యవహారములు లెంకసూత్రము బాగుపడలేదని చెప్పుకొనుచున్నారు. అది నిజమేనా!"

"చిత్తము. నిజమేనండి!"

"తొమ్మిదేండ్లక్రిందట మన మీయూరు విడిచినప్పటికంటె నిప్పుడు బకాయి యెక్కువైనదట!"

"చిత్తము. అలాగేనండి!"

"అమలుదారుడు నిరాశ జెందినాడనియు, ఆమండలపు కాసింగో కఠినపద్ధతుల నవలంబించుచున్నాడనియు విన్నాను."

"సంస్థానము పేష్కుషు చెల్లింపనప్పుడు కాసింగో చక్రవర్తివాఱకు మునుబట్టిపోవును."

"అయితే బకాయిపడిన సంస్థానము నమ్మివేయుదురా!"

"ఆది పూర్వమునుండి రాజశాసనమేనండి!"

"మూడువందల యేండ్లనుండి యెక్కచెన్నేంద్రవంశ నిరంతరాయముగ నున్న యీ రెండు సంస్థానములలో నొకటి యంతరించిపోవుచున్న మాటా;"

"మూడువందల సంవత్సరములనుండి యొకదానితోనొకటి పోరాడిన యీ సంస్థానములలో నొకటి నిలుచును. ఒకటిపోవును."

"ఎక్కడనైతే చిన్ననాఁడు నేను తండ్రిచాటుచుకొని ప్రేమను సంతోషమున అనుభవించితినో, యా వీరనగర రాజభవనమును, ప్రాణము గూడ పగుల సాఁగునా?"

"అయ్యో! వీరనగరసంస్థానమిప్పుడే కూలునుగాదు. కాని పరాజయపాలు గాకతప్పలేదు."

"అట్లయినచో నాబాల్యమిత్రుఁడైన నరేంద్రుఁడు లోకములో నిలువ నీడలేక తిరుగవలయునుగాఁబోలు!"

"నరేంద్రుఁడు మహాసింగురాజును గొలుచుచున్నాఁడు. ఆరాజతని తప్పులు క్షమించినాఁడు గనుక ఏదో బహుమానము చేయక మానఁడు."

అదివిని శిరీషుఁడు కొన్ని నిముషములూరకుండెను. గోకులదాసుఁడు మంచిమాటలు చెప్పినట్లే కనఁబడెను. కాని, యాగా విషయము మాత్ర మొకనాఁడు విచారించుట కాపివేయవలెనని శిరీషుని మనసొప్పలేదు.

"గోకులదాసా! నీవు సమస్తలిచ్చినట్లు మాటాడుచున్నావు. నీవు నిజమైన మిత్రుఁడవని నా యభిప్రాయము."

"నేనెల్లప్పుడు మీయెడల భక్తివిశ్వాసములు గల సేవకుఁడనే స్వామీ!"

"గోకులదాసా! అట్లయిన నిజమైన మిత్రునివలె చెప్పుము. వీరనగరమింకెన్నాళ్ళు నిలఁబడి యుండనేల? దేవీపురమున వండినట్లె

అక్కడ కూడ పంటలు బాగుగా పండినవి. రైతులు రాజభక్తిగలిగి నెమ్మదిగా నున్నారు. మన ఖజానా నిండుగా నుండుటకు, వీరనగరపు ఖజానా వట్టిపోవుటకు కారణ మేమో యెఱుఁగుదువా ?"

"అయ్యా ! నే నేమి చెప్పఁగలను ? మానసింగు మహారాజు వీరనగర సంస్థానము నాకప్పగింపలేదు. అసలు దాసుఁడు మీ కా సమాచారము చెప్పఁగలఁడు."

అది విని శిరీషుఁడు గట్టిగా తెలిసికోవలెనను నుద్దేశముతో నెమ్మదిగానే యిట్లడిగెను: "వీరనగరములో దివాణపు పన్ను లెందుకు చెల్లలేదో నీ వెఱుఁగుదువా ?"

"అమలుదారుపై రైతులు తిరుగఁబడి కట్టుగట్టి యల్లరులు చేసిరి."

"మన సంస్థానపు కాపు లెవరైన వీరనగర సంస్థాన గ్రామములలో నిట్టటు తిరిగి పన్ను లియ్యవలదని రైతులను పురికొల్పినట్లు నీ వెప్పుడైన విన్నావా ?"

"ఆఁ, ఆవిషయమై విన్నాను." అని గోకులుఁడు చల్లగా జవాబు చెప్పెను.

"సంస్థానము త్వరలోనే నావశ మగుననియు, అమలుదారు నీకు చెల్లింపనక్కఱలేదనియు, నా మనుష్యు లా సంస్థాన గ్రామములలో చాటి చెప్పిరని తెలిసినది; అది నిజమా ?"

"పూర్తిగా నిజమేనండీ !" అని దాఁచిపెట్టుటవల్ల లాభము లేదనుకొని గోకులుఁడు పెంకితనముతో నుత్తర మిచ్చెను.

"దేవీపురపు దివానుయొక్క మంత్రికి తెలియకుండగనే మన మనుష్యు లాపని చేసిరా ? అతఁ డంతయు కనిపెట్టఁగలవాఁడు. అంతయుఁ జేయఁగలవాఁడు. అన్ని యేర్పాట్లు జరుపఁగలవాఁడు గదా ?"

"మన మనుష్యులు నా యాజ్ఞమీఁదనే యట్లు చేసిరి," అని దృఢనిశ్చయముతో నతఁడు బదులు చెప్పెను.

అంతట సకల సంభాషణ ముగిసె. వారు కొంతసేపు ఊరకుండిరి. యజమానుడుం గూడ స్పష్టసంభాషణమునకు అవసరము వచ్చినదని తెలిసికొనిరి.

"గోకులదాసా! దీపములారిపోవుచున్నవి. కొంచెము నూనెను ద్రోయుము. మన పని ముగించుటకై యింకను గొంతసేపు మన మిక్కడ నుండవలెను."

చెప్పినట్లు గోకులదాసుడు చేసెను.

"వీరనగరములో పన్నులు చెల్లించుట మానుటకు ప్రయత్నములు చేసితిమి. ఆ కార్యములు నెరవేరినవి గూడ."

"ఔను. చేసితిమి."

"గోకులదాసా! ఉద్దేశమేమి?"

"సంస్థానము జకాయిత్రించి అమ్మివేయించవలెను."

"కానంగో మఱియొకలాగు చేయదలచినచో నేమగును?"

"కానంగో అమ్మివేయఁ దలచుకొన్నాడు."

"గోకులదాసా! అది నీ కెట్లు తెలియగుదువు?"

"కానంగో నాకు వ్రాసిన జాబును బట్టి తెలిసినది. అది మీకు నేనిదివఱకే చూపవలసినది. ఈ నడుమ వచ్చిన కష్టములవలన నది ఆగిపోయినది."

అని గోకులదాసుడు తాను మిక్కిలి జాగ్రత్తతో దాచిన యొక జాబు తీసి మడతలు విప్పి శివీషుని చేతిలోఁ బెట్టెను. ఆ జమీందారీ బాలుడు జాబు చదివి యూరకుండెను.

"ఈ వేలమగునని చాటించినారా? గోకులదాసుడా!"

"అయ్యా! ఇంకను చాటింపలేదు."

"అట్లయిన నీ సమాచారము దేవీపురములో నింత పెందలకడ నెట్లు తెలిసినది?"

"అయ్యా! కార్యసాధనము నిమిత్తము దేవీపుర సంస్థానముననెన్ని రాజముద్రలులో కర్పుపెట్టఁబడినది. రాజసభాలు దర్బారులో మన యభిప్రాయమునకు, మన సలహాలకు కొంత గౌరవమున్నది."

"అట్లయిన మనము చక్రవర్తికి చెల్లవలసిన కప్పము అమ్మకము వల్లనే గాని రాదని సలహా యిచ్చి ఆసలహాకు తోడుగా కొంతలంచముగూడ మన మిచ్చినామా?"

"ఆహా, యిచ్చినాము."

"వీరనగరసంస్థాన మస్మాకమైన యెడల మన కేమి లాభము?"

"మనయుక్రమమునకుతీసుకొనవచ్చును. మీామామగారితలంపదే"

అనవుడు శిరీషుఁడు లేచి మంచిగాలి పీల్చుకొనుటకును గొంచె మాలోచించుకొనుటకును బయటికి వెళ్లెను. తనకుఁ దెలియకుండ నింతకాలము గప్పిపుచ్చిన రహస్యమంతయు నతనికి నాఁడు స్పష్టముగాఁ దెలిసెను. మాయలమారియు, టక్కరియునైన గోకులదాసుఁ డనేక సంవత్సరములనుండి వీరనగరము నాశనము చేయుటకై కుట్రలు పన్నెను. రైతులు కట్టుగట్టి పన్ను లెగఁబెట్టునట్లు బురికొల్పు మని యా సంస్థానమునకు మనుష్యుల నంపెను. వేలము త్వరగాఁ గావలెనని కానింగోయొక్క కచేరిలో రహస్యముగాఁ బనిచేసెను. ఆసంస్థానమును గొని దేవీపురమున కతఁడు కలుపఁ దలఁచెను. పొరబాటు లేశమైన లేకుండ నెంతో నేర్పుతోఁ దానుపన్నిన వ్యూహములోనికి నవకుమారుని లాగుకొని పోయెను.

ఇఁక నొక గడియైన నాలస్యము చేయుటకు వీలులేదు. వేలము నెలలోపుగా జరుగును. శిరీషుఁడు మధురనుండి తిరిగి వచ్చునప్పటికి వీరనగర దేవీపుర సంస్థానములు రెండును దన యధీనమగును. ఆమాయల మారి నిపుణతవల్లనే శిరీషున కంత గొప్పదశ పట్టినది ఆనిపుణతవల్లనే యింకను గొప్పయదృష్టము పట్టనున్నది. సంస్థానము గొప్పదికానున్నది.

ఇవి యన్నియు నాలోచించుకొని శిరీషుఁడు గోకులదాసుని తంత్రములు ననసహ్యించుకొన్నను దేవీపురమును చిరకాలమునుండి కొలుచుచున్న యా వృద్ధసేవకుని తెలివి తేటకు మాత్ర మక్కజపడెను. అతని నలువది సంవత్సరముల యనుభవము, నతని పన్నిన వివిధతంత్రములు, నతని గంభీరభావము, నతని నిశ్చలవిజయములు దలంచుకొని శిరీషుం డాశ్చర్యమొందెను. గోకులదాసుని తంత్రములు చెడ్డవైనను నతం డందులో స్వలాభమపేక్షింప లేదనిమాత్ర మతఁడు తెలిసికొనెను. స్వప్రయోజనము లేక యతఁడు దేవీపురపు మేలుగోరియే పనిచేసినట్లు వెల్లడియయ్యెను. కుక్కవలె నతఁడు యజమానుని యెడ విశ్వాసము గలిగి పనిచేసెనని తెల్లమయ్యెను.

ఆ జమీందారీ యువకుఁడు వసారాలో నరగంటసేపు పచారుచేసి మరల గదిలోనికి వచ్చెను.

యజమానుని యాలోచనల కంతరాయము గల్పించుట కిష్టము లేక కాగితములు చూచుకొనుచు లోపలనే కూర్చుండి యతఁడు రాఁగానే లేచి నిలువఁబడెను.

“గోకులదాసుఁడా! నాకోసము నీవింతసేపు కనిపెట్టుకొని యుండు నట్లు చేసినందుకు నన్ను క్షమింపుము. నేను సంస్థానమునకు క్రొత్త వాఁడను గనుక, కార్యనిశ్చయము చేసికొనకమునుపు కొంచె మాలో చించు కొనవలసి యుండును.”

“నాకాలము నా యజమానునిదే. మీపని నిమిత్తము నేనెక్కడ తెల్లవారునదాఁక కూర్చుండఁగలను” అని గోకులదాసుఁ డనెను.

“నీవు గొప్ప కార్యమును సాధింపవలెనని యెంతో శ్రమపడి యుంటివి. నీవెఱుంగనిది లేదు. కనుక వీరనగర మెంతకప్పమునకు బకాయి పడియున్నదో చెప్పుము?”

“అయ్యా! ఎన్నో యేండ్లనుండి బకాయి పడినది. దాదాపుగా

లక్షరూపాయ లున్నది."

"కొనుక్కొనుటకు మనము వెళ్ళిన పక్షమున, రాజమహాలు ఖజానాలో లక్షరూపాయలు మనము చెల్లింపవలెను గదా?"

"అంతేగాదు. మఱికొంత యెక్కువగూడ చెల్లింపవలెను. ఒక గొప్ప సంస్థానము మఱియొక సంస్థానమునకు చులకనగా జేయునా? చాల సొమ్ము ఖర్చుపెట్టవలెను. రెండుమూడు లక్షలు రూపాయలు ఖర్చగును. వీరనగరమంత విలువగలదే."

"మన ఖజానాలో అంత సొమ్మున్నదా?"

"నన్ను నమ్మియుండుడు. సొమ్ముకేమి! మన ఖజానా నిండుగా నున్నది. ఒయిగా లోకములో మనకు పరపతున్నది షావుకారులు వడ్డీ వ్యాపారమువల్ల తెగబలిసి యున్నారు దేవీపురసంస్థానము హామీ యిచ్చిన పక్షమున మనకు సంచులు గుమ్మరించి ఒదులియ్య గలరు."

"షావుకారులతో బేరమాడుటకు వ్యవధి యున్నదా?"

"అయ్యా! బేరమిదివఱకే కూడితిని. మనకు కావలసినంత సొమ్ము బదులియ్యవలసినదని, వారు రాజమహాలులోని కోఠీలకు వ్రాసిరి. నేను తిరిగి వచ్చిన తరువాత వారికి సొమ్ము తిరిగి యిచ్చెదను."

"నీశక్తి యద్భుతమయ్యా! నీ దూరదృష్టి నిష్కళంకమైనది. నీ యేర్పాటులు ప్రశస్తమైనవి! చేయవలసిన దంతయు ముందే చేసితివే?"

"ప్రభువుగారి సెలవొక్కటే తరువాయిగాని, తక్కిన పనియంతయు జరిగినది. మీ సెలవుగూడ రాజమహాలులో పుచ్చుకోదలచుకొన్నాను. నా తంత్రములన్నియు మీకు దెలిసినవి గనుక మీరు సమ్మతించిరని నమ్ముచున్నాను."

"మన ఖజానానుండియే పూర్తిగా మనము సొమ్మిచ్చివేయవలెనని.

నాకోరిక." అని ప్రతిమాట తూచినట్లు సరిగా బలికెను.

"ప్రభూ! శిరీషుఁడా! అది నే నెఱుఁగుదును. ఎఱుఁగుదును. మిమ్ము నేను చిన్ననాఁ డెఱుఁగుదును. పెద్దవారైన పిదప నెఱుఁగుదును. ఏండ్లకు చిన్నవారైనను మీరు బుద్ధిలో పెద్దలు."

గోకులదాసుఁడు సాధారణముగా నోరుజారి మాట విడుచువాఁడు కాఁడు. కాని, యీసమయమున నతని కపరిమితసంతోషము గలుగుటచే దానిం దాఁచిపెట్ట లేకపోయెను.

గోకులదాసుని పలుకులు ముగియుటకు మునుపే శిరీషుఁడు మెండియు నిట్లు చెప్పసాగెను: "వేలము మాపివేయుటకు నీనగరపు బకాయియంతయు, మన ఖజానాలోనుండి మనమే చెల్లింపవలెనని నాకోరిక. అతని తాతగారి సంస్థానము నరేంద్రనాథున కిచ్చివేయవలెనని నాతలంపు."

ఆమాటలు వినఁగానే గోకులదాసు చెప్పరానంత తత్తరపాటును భయమును బొందెను. తన సంస్థానమును గాపాడుకొనుటను నరేంద్రుని తాత దయ్యమై గోపము మిణుకు మిణుకు మనుచున్న యీ గదిలోనికి వచ్చినను గోకులున కంతభయముండదు. చిఱునవ్వంతరించెను. ఆగ్రహమేఘము మతని కనుబొమ్మమీఁద గ్రమ్మెను. అదివఱ కెన్నఁడు లేనంత నలుపు వాని మొగమున గనఁబడెను అది క్షణమాత్రమే యుండెను. గోకులదాసుఁడు మొగము చేతితో రాచికొని యిట్లు పలికెను——

"నరేంద్రుఁడు ప్రాణములకైన లెక్కసేయక మహాశౌర్యముతో తొమ్మిది సంవత్సరములు చక్రవర్తిని కొలిచినాఁడు. అందుచే పాదుషా యతనికి గొప్ప జాగీరు నేదైన తప్పక యిచ్చును. అది కారణముగా నతఁ డీ చిన్నసంస్థానమున కాశపడి రాఁడు."

"నరేంద్రుని తత్త్వము నే నెఱుఁగుదును. హిందూస్థానములో నెక్కడ నెంతసంస్థాన మతనికి వచ్చినను, తాతగారి సంస్థానము నేలు

కొన్నంత యానంద మతఁడు పొందఁడు."

"ఈతొమ్మిదేండ్లనుండి యతఁడు తాతగారి సంస్థానమును గురించి లేశమైన కనుఁగొనలేదు. సరే, వీరనగరమునకు కెన్నఁడు రాఁదలఁచు కొనలేదు. అందు కేవో కారణము లుండవచ్చును."

"గోకులదాసా! స్పష్టముగాఁ జెప్పు? ఇది సమస్యలకు సమయము గాదు."

"సరే. దేవరవారి మనస్సునకు నొప్పి గలుగునేమో యని భయ మున్నది. కానిచో స్పష్టముగానే చెప్పఁగలను. మీసెలవైనది గనుక చెప్పెదను. చిన్నప్పు డతఁడు హేమలతను పెండ్లాడవలెనని కోరెను. ఆమెతనకు దక్కనందున నతఁడు వీరనగరము రానిచ్చగింపఁడు. తాను పెండ్లాడఁ దలఁచిన కన్యను గలుసుకొనుట కతని కిష్ట ముండదు. లేదా యామె పెండ్లాడిన వాని మొగము జూచుటకుగూడ నతనికి మనసొప్పదు. నిండు ప్రాయములో నున్న వారి జీవితములలో నిట్టివి తఱచుగా జరుగుచుండును."

ఇది సంతృప్తికరమైన మాట, అయినను గోకులదాసుఁ డావిష యమునఁ బోరాడఁ దలఁచుకొనలుచే మొత్తదనము వదలిపెట్టెను. తన యజమానుని బోధించి చంపవలసి వచ్చినను జంకక యతఁడు వీరనగర సంస్థానమును గలుపఁ దలఁచెను.

శిరీషుని మొగము కోపముతోఁ గొంత జేవురించినను నెమ్మదిగ నిట్లనియె—"చిన్నపిల్లగా నున్నప్పు డామె నాతఁడు పెండ్లియాడఁ దలఁచినను ఇప్పుడు సాభాగ్య యతని నెట్లు సమ్మానింపవలయునో యె ఱుఁగును. ఆసి మర్యాద లెఱుఁగనిదిగాదు. మా గృహకృత్యములలో నీసలహా నాకక్కఱలేదు. చెప్పఁదలఁచిన యెడల సంస్థాన వ్యవహార ములలో సలహాచెప్పు?"

"ఇతర కారణములు చర్చింపవలసిన యవసరము లేదు. నరేంద్రుఁడు

బ్రతికియున్నాఁడో లేదో మాకు తెలియదు. అతఁడు జ్వరపీడితుఁడై సంధిచేత నొడలు తెలియక ఆస్పత్రిలోఁ బడియున్నాఁడనియు, రాజవైద్యులు వాని స్థితిఁజూచి యాశలేదని చెప్పినారనియు నాకు మొన్న మొన్ననే తెలిసినది."

అని వినఁగానె యతీశుఁ డూరకుండి యొకటి రెండు బాష్పబిందువులు విడిచి మరల నెప్పటియట్లు నెమ్మదిగా నిట్లనియె :

"చిన్ననాఁడే యనేకకష్టము లనుభవించి సంస్థానముఁగోలుపోయిన యా చిన్నవానికి భగవంతుఁడు శాంతినొసఁగుఁగాక! యుద్ధములోఁ దగిలిన గాయములచేత నతఁడు మృతినొందినను—అతని వంశమువారే సంస్థానమునకు వారసులుగా—జీవించినను జయింపఁగూడదు కాఁడు."

"వీరనగరమును తన సంస్థానములోఁ గలుపుకొనవలెనని పూర్వప్రభువుగారే కోరిరి; క్రొత్తప్రభువుగారు ప్రాతప్రభువుగారి కడపటి కోరికను నెరవేర్చుచున్నారు మీకుఁ దెలియునుగా."

"గోకులదాసా! నాయనగారు మంచము నెక్కి, పడి యున్నప్పుడు ఆయన దగ్గఱ నీవుంటివా? వచ్చి యాయనను నీవు చూచినావా?"

"అయ్యా, చూచితిని. నడిమధ్యాహ్నమునే యాయన నన్ను విడిచి పోవుటచేత నాగుండె పగిలిపోయినది"

"అప్పుడాయన నీతో వీరనగరమును గురించి మాటాడెనా?"

"లేదు. అతని యాలోచనలు పైకి తిరిగినవి; కడపటి దినములలో నాయన పరమేశ్వరధ్యానములోనే మగ్నుఁడై యుండెను."

"భగవద్ధ్యానము చేయుచున్న యాచరమావస్థలో తలిదండ్రులు లేని పిల్లవాని సంస్థానము నపహరింపవలెనను తలంపు సంతోషదాయకముగా నుండునని నీ యభిప్రాయమా?"

"అయ్యా! నేను పాపాత్ముఁడను. నాపూర్వప్రభువుగారు మరణ

సమయమున నేమనుకొన్నారో నాకు తెలియదు. కాని యావజ్జీవమాయన యేమి యాలోచించినో అదే మీకు చెప్పినాను."

"గోకులదాసా! మరణకాలమున ఆయన యేమనుకొన్నారో చెప్పెద విను. ఆతడు మృతినొందుటకు పూర్వదినమున సాయంకాలమున మాయత్తగారాయన ప్రక్కను గూర్చుండి యేడ్చి పిదప దైవప్రార్థనలు చేసెను. ఆమెతో గలిసి యాయన గూడ ప్రార్థించెను. తడబడుచున్న యాతని పెదవులనుండి దేశాంతరములలోనున్న నరేంద్రునిమాట మెల్లగా వచ్చెను. అతని కాయన యుపకారము చేసి యున్న పక్షమున మరణసమయమున పశ్చాత్తప్తుం డయ్యెను. అయ్యా, చచ్చిపోవునప్పుడు నామనస్సునకు విచారము గలిగించు పని నేను చేయను."

ఈవిధముగా వారిద్దరికి యుద్ధము ముగిసెను. శిరీషుడు అత్తగారి యాయుధాగారమునుండి యాయుధము సంపాదించి ప్రయోగించెను. ఆయాయుధమును గోకులదాసుడు ప్రతిఘటింపజాలకపోయి తనలో నిట్లు విచారించెను: ఆ యాడుదే చివరకు గెల్చి వీరనగరమును గాపాడినది. నే నోడిపోతిని. అటువంటి యాడుదానితో కలహము పెట్టుకొనుట నిష్ప్రయోజనమని నలువదియేండ్ల క్రిందటనే నేను తెలిసికొన్న నెంతో బాగుండును!"

"గోకులదాసా! ఊరకొన్నావేమి? నేను చెప్పినదే సరియందువా?"

"అయ్యా! మీ నిర్ణయము సరియైనదో కాదో చెప్పుటకు నేను చాలను. నాతల నెఱియునటుకు నాకున్న తెలివితేటలనుబట్టి నేను వ్యవహరించితిని. నేను పెద్దవాడను. ఇక మీయొద్ద కొలువునకు పనికి రాకపోవచ్చును. అందుచే కడపటిదినములు సుఖముగా గడపుకొనుటకు పనిలోనుండి తొలగించి నాకు సెలవిండు."

“నీవు మా కుపయోగింపవని అంతేమాట నే నాడలేదు. నేను మిత్రుఁడువలె నీ సాయమునుగోరి నీకడకు వచ్చితిని. నీవు నాతో రాజమహాలుపట్టణమునకు రా. మీనగరపుబురుజాయి నీవక్కడ పాలించుము. పేష్కషు పూర్తిగా చెల్లిపోవును గనుక కాసంగో, హీరానగరమును నరేంద్రున కిచ్చివేయవలసినపని నీ కుత్తరువు నొసంగెదను. నేను దేశములో లేనప్పుడు తిరిగి వచ్చునంతవఱకు మీనగర దేవపురసంస్థానముల వ్యవహారములు నీవే చూడవలయును. కృతజ్ఞత గల సేవకుఁడవు గనుక ఇవన్నియుఁ జేసెదనని నీవు నాకు మాట నిచ్చెదవా ?”

గోకులదాసుఁ డూరకుండెను. మహారాష్ట్రమున నున్నను స్వతంత్రములు, పడినబాధలు క్షణములో సూర్యోదయమున మంచువలె నదృశ్యములయ్యెను. దేవపురముయొక్క యభ్యున్నతికై తాను పన్నిన తంత్రము లన్నియుఁ గూలిపోయెను. సాహసుఁ డెప్పుడుఁ దెలిసికొనలేని యొకానొక మనోవేదన యతని కప్పుడు గలిగెను. అదివఱకెన్నఁడు నెవ్వరుఁ జూడని బాష్పబిందువులు కన్నులం బొడమి యెండిపోయిన యతని చెక్కులనుండి దిగజాఱెను.

“గోకులదాసా! పలుకవేమి? చాల రాత్రియైనది. ఈ కుటుంబమునకు కష్టములలోను సుఖములలోను గూడ నీవంటికృతజ్ఞుఁడు, నీవంటిమిత్రుఁడు మఱియొకఁడు లేఁడు. నాకీ లోకమున నీవలె సాయము చేసినవారు మఱొకరు లేరు. నీమాటతప్పకుండ మఱొకరి మాట మీఁద నాకు విశ్వాసములేదు. నీమైత్రియందు, నీసాయమునందు నున్నంత నమ్మకము మఱొకరియందు లేదు. ఉత్తరము చెప్పు! మనము బ్రతికున్నంతకాలము పరస్పరవిశ్వాసము గలిగియుందము. చచ్చిపోయిన ఆయనకు నీ వెట్లుంటివో నాకు నట్లే యుండగలవు.”

“మహాప్రభో! తన సంకల్పము లన్నియు భగ్నమైపోవుదినము, తన ప్రయత్నములు నిష్ఫలమైపోవుదినము వచ్చునని నే నెన్నఁడు

కలలోనైన దలంచలేదు. నేనిప్పుడు నాప్రభువుగారి తత్త్వము తెలిసికొంటిని. తన పితృపితామహులు వంశపరంపరగా నీరాజకుటుంబమును గొలిచి బ్రతికిరో యాకుటుంబమునకు గోకులదాసుఁ డెన్నఁడు కృతఘ్నుఁడు గాఁడు. నేను మీయిష్టప్రకారము చేసెదను. దేవుఁడు నామీఁద దయయుంచుఁగాత !"

"గోకుల దాసా! మన కృత్యములందును మనకు భగవంతుఁడు తోడ్పడవలెను. మనము చేయవలసిన పనియొకటి యున్నది."

అని శిరీషుఁడు వృద్ధసేవకుని గౌఁగిలించుకొని యాగది విడచి పోయెను. గోకులదాసుఁడు నిద్రరాక యొక్కఁడే దీపము లారిపోవు వఱకు, తెల్లవారి వెలుతురు లోపలికివచ్చి నెఱసిన యాతని తల మీఁదను, విచారములతో నిండిన యాతని మొగముమీఁదను బడు వఱకును నక్కడే కూర్చుండెను.

౨౪

బంగాళమునుండి కాశికిని, నచటినుండి మధురకును బూర్వకాలమున యాత్ర సేయుట, నేఁటి కాలమునఁ గలకత్తానుండి యుత్తరధ్రువమునకుఁగాని, న్యూయార్కు పట్టణమునకు గాని యోడల మీఁద బయనము సేయుటకంటె నెక్కువ చిత్రకథలతోడను, నొకప్పుడు ప్రమాదములతోడను గూడి యుండును. మార్గమధ్యమందుఁ దగిలెడు ప్రతిక్రొత్త పట్టణమున నేవో చూడఁదగినవి యుండెను. ప్రతి దేవాలయమునఁ బూజలు చేయవలసి యుండెను. పుణ్యనదులలోఁ బ్రతి యేఁడు జరుగు తిరుణాళ్లలో దేశములో నుండు జాతుల వారందఱుఁ గలిసికొందురు. తమ పల్లెల నెన్నఁడు విడిచియెఱుఁగని యంగనలు సైతము తీర్థయాత్రలకుఁ బోయినప్పుడు కాలినడకనో, పడవమీఁదనో,

యెడ్లబండి మీఁదనో, పయనము చేయుచుండు. ఆ యాత్రలలో మహారణ్యములు దాఁటి, కొండలెక్కి, నదీ, నదములను ఉత్తరించి, పట్టణములుజూచి హిందూస్థాన మంతయుఁ జుట్టివచ్చెను. తీర్థయాత్రలు ముగించి స్వగ్రామమునకు వచ్చినపిదప నాతఁడు తాఁజూచిన బహు దేశముల యొక్కయు, బహుజాతుల యొక్కయుఁ జిత్రకథలను శ్రోతలు చెవులు దొరబెట్టి విను నట్లు చమత్కారముగాఁ జెప్పుదురు.

దేవీపురమునకు మరల రాఁదలచుకొనని నవకుమారుని భార్య తీర్థయాత్రకై బయలుదేరెను. ప్రతి హిందూ పడఁతియు దేశము లోని పుణ్యక్షేత్రముల దర్శింపఁగోరును గనుక నామెతోఁగూడ యాత్రలుచేసి తరించుటకుఁ జాలమంది స్త్రీలు వెళ్లిరి. వారి ఖర్చు లన్నియు నామెయే భరించెను. హేమలతయు, శైవలియుఁ గూడఁ గొందఱు స్త్రీలను వెంటఁదీసుకొని పోయిరి. కొంత పరివారముతో శిరీషుఁడును, గోకులదాసుఁడును వారివెంటఁ జనిరి.

గంగా తీరమునకు మెట్టదారినే వారు పోయిరి. దేవీపురపు జనానా స్త్రీలు గవిసెనలువేసిన పల్లకు లెక్కిరి. కొందఱు కాలినడకను జనిరి. కొంద ఱెడ్ల బండ్లెక్కిరి. వారందఱు గంగానదిదాఁటి రాజమహాలుజేరి యక్కడఁ బెక్కుదినము లుండిరి.

శిరీషునకు, గోకులదాసునకుఁ జాలపని యుండెను. కార్యసిద్ధిలో వారనుకొన్న దానికంటె నెక్కువ చిక్కు సంభవించెను. బంగాళా దేశపు కానంగో పన్ను చెల్లింపని సంస్థానమును విక్రయింపఁ గలఁడు గాని, పాదుషా సెలవులేకుండా నమలుదారుని దీసివేయఁ జాలఁడు. అప్పుడు బంగాళమునకు రాజధానియైన యా పట్టణములోని పెద్దపెద్ద యింగళ్లను, దర్శనీయములయిన స్థానములను జూచుచు స్త్రీలు కాలముగడపిరి. అది హిందూస్థానమున కెల్ల రాజధానియైన యాగ్రా నగరమున కొకఁ బ్రతిబింబము. రాజమహాలు కోట గంగానదిలోఁ బ్రతి

బింబించెను. దేవాలయములు, మసీదులు మిక్కిలి యున్నతములై శిఖరములతో నాకసము నంటుచుండెను. పెద్దబజారు హిందూస్థానముయొక్క నానాభాగములనుండి వచ్చిన బేహారులతో నిండి యుండెను. అంగళ్లలో అమ్మకము నిమిత్తము పలుతావులనుండి వచ్చిన సరకులను దేవీపుర స్త్రీలు సంతోషముతోఁ జూచిరి.

గోకులదాసుఁడు తొల్లి యెన్నోసారులు జూచుటచే నతనికి రాజమహాలులోఁ జాలమంది మిత్రులుండిరి. శిరీషుఁ డిప్పుడు దేవీపురపు జమీందారుఁ డగుటచే నాపుర నివాసులలో ముఖ్యులనేకు లాతనిని గౌరవించిరి. స్త్రీలను గూడ ననేకు లాహ్వానించిరి. నవశ్యాముని భార్య యేస్థలములం జూడఁబోవక దేవాలయములోనే కాలము గడుపఁజొచ్చెను. హేమలత మాత్రము పలుతావులు సందర్శించెను. చిన్నగ్రామమునుండి పెద్దపట్టణమునకు వచ్చిన యంగనకు సమస్తము క్రొత్తగానే యుండును అంతయుఁ గ్రొత్త యనుభవమే.

ఆమెకొక చోటినుండి యాహ్వానము వచ్చెను. అది యామె మనస్సునకుఁ గలఁత గలిగించెను. అది యొక మహమ్మదీయ జాగీరుదారుని భార్యవద్దనుండి వచ్చెను. ఆమె మస్లిములు కాపురముండు వీధులలో వసచేసెను. ఆమె భర్త రాజమహాలు కచేరిలోఁ బనిగలిగివచ్చెను. ఆగ్రానగరమునుండి యానడుమనే తానక్కడకు వచ్చినట్లును, నాగ్రానగరమునకుఁ బోవుచున్న దేవీపురపు జమీందారుని భార్యను దాను జూడఁదలఁచుకొన్నట్లును జెప్పుమని యా మహమ్మదీయ స్త్రీ వర్తమానమంపెను. అదిగాక యాగ్రాలోనుండిన హీరనగరపు జమీందారుని గుఱించి వార్తలు కొన్ని తాను జెప్పఁదలచుకొన్నట్లు గూడ నామె వర్తమానమున సూచించెను. ఆ సూచన వినఁగానే హేమలత గుండెలు కొట్టుకొనెను. చిరకాలము క్రిందట విడిపోయిన మిత్రుని కొఱకుఁ గన్నులనుండి బాష్పబిందువులు స్రవించెను. ఆమె వెంటనే భర్తకడకుఁ

బోయి యతని సలహా నడిగెను.

"ప్రియురాలా! పోయి చూచిరమ్ము. ఆమె గొప్ప బేగము. ఆవిడ భర్త బంగాళాదేశపు జాగీరుదారులలో నెల్ల గొప్పవాఁడు; శూర శిఖామణి. వెళ్లిచూచి, ఆమె యేమైన యెఱిగియున్న పక్షమున, నరేంద్రుని వార్తలు చెప్పుమని నొక్కి యడుగుము. దూరస్థుఁడైన మన మిత్రునిగూర్చి భయంకరమైన వార్తలు వినిపించుటకు గోకులదాసుఁ డెంతో కుతూహల పడుచున్నాడు. నరేంద్రుఁడు సుఖముగానున్న వార్తలు నేను వినఁగోరుచున్నాను. హేమలతా! మన మిత్రుఁడు సుఖియైయున్న పక్షమున నీమనస్సునకు సంతోషము గలుగదా?"

"కలుగకేమి. తప్పక గలుగును."

"అట్లయిన నీవు పోయి నరేంద్రుని వార్తలు తెలిసికొనిరమ్ము. నేనును శూరుఁడైన షేరాఫ్ఘనుని గలసికొని యుద్ధాగ్రానుండి వార్త లేమైనఁ దెచ్చినాఁడేమో యడిగెదను."

సమావేశమునకు నిర్ణయింపబడిన దినమున హేమలత వెళ్లెను. ఆమె పల్లకి స్త్రీలు వసియించునట్టి యభ్యంతరమందిరమునకుఁ దీసికొనిపోఁబడెను. దేవీపురపురాణి నెదుర్కొని, బహురత్నభూషణములను, ముత్యాలహారములను ధరించి లోకైకసుందరి యమెహరున్నీసా సన్మానించెను.

సాయంకాలమగుటచే దీపములు పెట్టిరి. ఆ గది నిలువుటద్దములతోను, బొమ్మలతోను, చక్కని తెరలతోను నిండి నేత్రపర్వము చేయుచుండెను. స్త్రీజాతి కెల్ల నలంకారమై సొగసులకుఁ దావకమైన యా మెహరున్నీసా పూర్తిగా జరీతో నేసిన యొక గుడ్డ పఱచిన పీఠముమీఁద హేమలతను గూర్చుండఁబెట్టి, యటువంటి యాసనము మీఁదనే తానును గూర్చుండెను. ఆమె నీలనేత్రములు మెఱసెను. లక్కవంటి యామె పెదవులు చిఱునవ్వులతోఁ జెలఁగుచుండెను.

నిరుపమానమాధుర్యసౌందర్యములకు నిలయమైన యాజగన్మోహనాం గిని జూడఁ జూడ, స్ఫటికము వంటి యామె నెన్నుదుట నెంతో భావ గాంభీర్యము, నెంతో తెలివి హేమంత కనిపెట్టెను.

"అక్కా! నీవు నన్నెంతో గౌరవించితివి. నీవు నన్ను సందర్శింప వచ్చుటచే నేను ధన్యురాలను. దేవీపుర రాజకుటుంబమును గురించియు, గాని క్రొత్తప్రభువును గురించియు నేను విశేషముగ విన్నాను. శృంగారవతియైన యాతని భార్యను జూడకుండ నే నీయూరు విడిచి పోఁదలఁచుకొలేదు. సౌందర్యస్త్రీలు సాధారణముగా నున్నట్లుఁ జూచు టకు రారు. అమ్మా! నీలో నెంత చక్కదనమున్నదో యంత దయ యున్నది."

"బేగం సాహెబా! అట్లు గాదు. మీరాగమించుటచేత నాకు గౌరవము కలిగినది. నాభర్తగారు గొప్పవారైన మీ భర్తగారిని గురించి విన్నారు. ఆయనకంటె గొప్పవారుఁ డీ దేశములో లేఁడు. అట్టివారి బేగమును గలసికొనుట నా యదృష్టము."

"అమ్మా! నీ చూపు లెంత మధురములో నీమాటలు నంత మధుర ములే. చక్కనికన్నులు, మధురస్వరము గల యంగ నామణులకు ఆజ్ఞాపించు నధికారము నిలయమగును. అక్కా! గొప్పదానవు గొప్పదానవని నన్నననకుము; నన్ను నీసోదరిగాను, సఖిగాను ఎంచి యట్లె పిలువుము"

"అక్కా! బేగముసాహెబా! మీరు దయగలవారు; గర్వము లేనివారు. మీయున్నతస్థితికి నీగుణము వన్నె పెట్టుచున్నది."

"మాయున్న యున్నతస్థితేమిటి? ఈ దేశములో మేము క్రొత్త వారము. నీభర్తవలె బలము, పలుకుబడి, మంచిభావముగలస్నేహితులు నాభర్తగారికి కావలెను. నాభర్తగారు చెడిపోవలెనని యెందఱో కోరుచుందురు; నేనుతురకకడతినైనను ఎన్నోసుగుణములుగల నీవంటి

హిందూస్త్రీ నా సఖియని గర్వముతో చెప్పుకొందును."

మెహరున్నీసా యొక్క వచోమాధుర్యమును, నామె యంతఃకరణ శుద్ధియు హేమలత హృదయమును గరగించెను. కొన్ని నిముషముల లోనే హేమలత తొట్రుపాటు విడచి నెమ్మదిగలిగి చిరకాలమునుండి యెఱిఁగిన చెలికత్తెతో ముచ్చటించినట్లు నామెతోఁ బ్రసంగింపఁ జొచ్చెను.

"అక్కా! దేవీపురములోనున్న మీ యింటిని గూర్చియు, మీ దేశపు జనుల గుఱించియు నాకుఁ గొంత వృత్తాంతము జెప్పుము."

"అక్కా! మా కుటుంబ మిప్పుడు దుఃఖమగ్నమైయున్నది. ఏలనన, ఆ సంస్థానాధిపతియైన మా తండ్రి కొన్ని వారముల క్రిందటనె మృతినొందెను. మా తల్లి జీవితశేషమును విరాగిణియై గడపుటకు మధురకుఁ బోవుచున్నది. ఆమె నక్కడ స్థిరపఱచి మేము తిరిగి వచ్చెదము."

"అట్లే నేనును బానిసస్త్రీలవలన విన్నాను. మీ నాయనగారికి పుత్రసంతతి లేదఁట. అందుచే సంస్థానము సింహగఢము సంక్రమించెనఁట."

"అక్కా! అలాగే. ఆయనగూడ దేవీపురకుటుంబమునకు దూరపు చుట్టము. మా తండ్రి యాయనను పెంచుకొనవలెనని కొన్నాళ్ళు యోచన పడెను. పుత్రసంతతి లేకపోయిన పెంచుకొనుట మాలో నాచారము. కాని, మాయమ్మకు నామీఁద మిక్కిలి ప్రేమ; అందుచేత నన్నాము వదలఁదలఁచుకొనక యాయన కిచ్చి పెండ్లిచేసెను."

"అక్కా! నీవెంత చక్కఁగాఁ బలుకుచున్నావమ్మా, నీ మాటలు లోనే నీ యమాయకత్వమంతయుఁ గనఁబడుచున్నది. నీవు ఆ గర్భ శ్రీమంతురాలవు. యోగ్యుని చెట్టబట్టితివి. కనుక నీకు సర్వసుఖములు గలుగుఁగాక! నీకేకష్టములు లేవు. నావలె దూరప్రయాణములు లేవు."

"అక్కా! కాను కాను. నాకు కష్టములు కలిగినవి. ప్రయాణములు కలిగినవి. ఆఫ్ఘనులకు, మొగలాయీలకు వచ్చిన యుద్ధములలో మాతండ్రి కొన్ని యేండ్లపాటు సంస్థానమును గోల్పోయి దేశాటనము జేసెను ఆదినములలోనే నేను పుట్టితిని. నేను రెండేండ్ల పిల్లనైనప్పుడు మేము వీరనగరము వచ్చితిమి."

"ఓహో! వీరనగరమా నీవున్నది? ఆ సంస్థానమును గూర్చి కూడ విన్నాను—బహుశః నాబాల్యసఖిల్లలవల్ల ఆ సంస్థానము దేవీపురమునకుఁ జాల దూరమా?"

"అవి యిరుగుపొరుగు సంస్థానములే, కాని మొన్నటితరములనుండి వాటికి మాత్సర్యము కలదు. అందుచే నవి స్పర్ధలు, యుద్ధములు గలిగి సంబంధము లేక యుండినవి."

"అక్కా! అప్పుడప్పుడు వివాహసంబంధములచేత ఈ సంస్థానములు నడుమ నడుమ కలిసినవి కావా?" అని చిఱునవ్వుతో జేగ మనెను.

"అక్కా! మా దాసినలు మీకు నచ్చిన వార్తలే తెలుపుదురు. మీరు చెప్పినది నిజమే."

"అక్కా! నా దాసినలు వట్టి మొద్దులు. నేనిక్కడికి రాకమునుపు ఈ దేశమును గురించియు, ఇక్కడి జమీందారులను గురించియుఁ గొంత తెలిసికోవలెనని ప్రయత్నించితిని. నీవు వీరనగరములో నెందుకుంటివో, యెంతకాలముంటివో చెప్పుము?"

"అక్కా! మా తండ్రి సంస్థానము గోలుపోయెనని యిదివఱకే చెప్పితిని గదా! ఆ యంతరము వీరనగరపు నారసుఁడు చిన్నవాఁడగుటచే దాని కమలుదారుఁడుగా చక్రవర్తి మాతండ్రిని నియమించెను. మాతండ్రికి దేవీపుర సంస్థానము మరల వచ్చువఱకు పది పదకొండు సంవత్సరములు మేమక్కడనే యుంటిమి."

"అక్కా! యిప్పుడు తెలిసినది. వీరనగరపు శూరుండే వాడు యుక్తవయస్కుఁడై సంస్థానము నేలుచున్నాఁడు గదా?"

"అక్కా! లేదు లేదు. అతని చరిత్ర విచారకరముగా నున్నది. అతఁడు సంస్థానభ్రష్టుఁడై దేశాంతరముల కరిగినాఁడు. యుద్ధములో గాయ పడినందున ఆగ్రాకు తీసికొని వెళ్ళినారట. అక్కా! ఆగ్రాలో మీ కతని సంగతి కొంచెము తెలిసి యుండవచ్చును." అని చెప్పుచుండ హేమలత నేత్రములనుండి యెంత యాపుకొన్న నాగక బాష్పములు జారెను.

అతని పేరు ?

"అతని పేరు నరేంద్రనాథుఁడు."

అప్పటికి గదిలోని దీపములు వెలుఁగు కొంచెము తగ్గెను. హెచ్చు చేయుట ఇద్దరి కిష్టములేదు. హేమలత నిలువున చిన్నబోయెను. ఆ పారసీక స్త్రీ క్రిందఁ జూచుచున్నందున ముఖలక్షణము నిరూపించుటకు వీలులేదు.

కొంతసేపటికి మెహరున్నీసా యిట్లనియెను. "మేము తురక వడఁతులము గదా! మా కెప్పుడు ఘోషా యుండును. చక్రవర్తి దర్బారునకు వచ్చు పురుషులను గురించి మాకంతగాఁ దెలియదు. కాని, యతనిని గురించి కొంచెము తెలుసును జోధుబాయిరాణిగారి వైద్యులాయనకు చికిత్స చేసిరి."

"అక్కా! బేగముసాహెబా! వారాయన జబ్బు కుదిర్చిరా? ఆయన పూర్ణారోగ్యము కలిగియున్నాఁడా?" అని యామాటలలో హేమలతయొక్క యాత్రమును బెంగయు వెల్లడియయ్యెను. ఆ లక్షణములు మెహరున్నీసా గ్రహించి యిట్లు నవ్వుచుఁ బలికెను.

"అక్కా! వీరనగరపు వారనుని విషయమున నీ కెంతో యభిమాన మున్నట్లుకనఁబడుచున్నది. రాజవైద్యులాయన జబ్బు కుదిర్చిరి.

మహాచక్రవర్తియు వానికి స్వయముగా దర్శనమిచ్చి గౌరవించెను. దర్బారునకు వచ్చునట్టి ప్రసిద్ధ పురుషులను గురించి జనానా స్త్రీలమైనను, మేమేమో కొంచెము వినుచుందుము. అంతకంటె చక్కని జమీందారుఁడు ఆగ్రా దర్బారులోఁ గూడ లేఁడని చూచినవాండ్రు నాతోఁ జెప్పిరి."

"ప్రియసోదరీ! ఈ శుభ వర్తమానము చెప్పినందుకు పరమ దయాళువైన భగవంతుఁడు నీకు శుభములు గలుగఁజేయుఁగాక!" అంతకన్న హేమలత యేమియు మాటాడలేకపోయెను. కన్నీరు మాట రానీయక చూపు జూడనీయక కాలువకట్టెను. స్త్రీ సహజమైన మర్యాదతో మెహరున్నీసా, యామె యవస్థ తెలియనట్లు నటించి, కన్నులర మోడ్చి హేమలతవంక నోరచూపులు చూచుచుండెను.

"అక్కా! నీమనోవేదన నడఁపఁజాలిన శుభవార్త నీకు దెలుపఁ గలిగినందుకు చాల సంతోషముగా నున్నది. నీవు వీరనగరములో నున్నప్పుడీయువకుని బాగుగా నెఱుఁగుదువు గాఁబోలు?"

హేమలత మొగ మెఱ్ఱవడ సరిగా వినఁబడని స్వరముతో మెల్లగా నిట్లనియె: "ఎఱుఁగుదునమ్మా—మేము చిన్నబిడ్డల మైనప్పుడు."

"అక్కా! యిప్పుడతఁడు నిండు ప్రాయములోనున్న పురుషుఁడై నాఁడు. చక్రవర్తి దర్బారులోనున్న పురుషులందఱికంటె మిక్కిలి చక్కనివాఁడని చెప్పఁగా వింటిని. నేవిన్నది సరియో కాదో, పలుమాఱులు చూచి యెఱిఁగినదానవు, చెప్పవలెను."

"అతఁడు చక్కని పిల్లవాఁడె. చిన్నప్పుడు విడిపోయినాము. తిరిగి కలిసికో లేదు."

"అతఁడు మంచి యుత్సాహము, వీరరసము కలవాఁడు గాదా?"

"ఔను. అట్లె చెప్పుచున్నారు."

"గొప్ప వంశమునఁ బుట్టినందుకు తగిన గొప్పగుణము దయాళు

త్వము పట్టుబడితివి."

"ఔను. అట్టి వాఁడనే నానమ్మకము" అని గదిలో వేఁడి యెక్కువయై చెమట బోయుటచే హేమలత మొగము తుడుచుకొనెను.

"అట్లయిన నీకన్నతఁడు చిన్నప్పటినుండి యెఱుఁగు నన్నమాట. తను నాతో యుద్ధములో పనిచేయుటకు నిన్ను వదలి వెళ్లిపోయెను గాఁబోలు? అక్కా! ఆఁడుదానికిట్టి ప్రశ్నలడుగుట సహజము. ఈప్రశ్న లడిగినందుకు క్షమింపుము."

ఇది యడుగఁగూడని ప్రశ్నయనియు, నట్లడుగుట స్త్రీలకు సహజ లక్షణము గాదనియు హేమలతకుఁ దోఁచెను. అందుచే నామె కోపించెను, ఉద్రేకపడి ప్రత్యుత్తర మిచ్చెను. "బేగమిసాహేబా! అతని వంశ సంప్రదాయములను బట్టియు, మానసింగు మహారాజు నుత్తరువులఁ బట్టియు నతఁడు యోధుఁడై వెళ్లిపోయెను."

అనవుడు బేగము పకపక నవ్వెను. ఆనవ్వులో హేమలతకు మనోవికలత హెచ్చెను. అంతట బేగి యిట్లు పలికెను: "నీవంటి చక్కని నెచ్చెలిని విడిచి, చక్రవర్తి యాజ్ఞచేతనో, మానసింగు నాజ్ఞచేతనో, యతఁడు వెళ్లినయెడల నతని మనస్సెంత మంచిదిగాదని నేఁదలఁచెదను."

హేమలత సహజముగ సుశీల, అయిన నీమాటలచేత నామె మొగమునఁ గోపము, విసుగును బొడకట్టుచుండెను. ఈ లక్షణములను బేగము తెలియనట్లు నటించి, శస్త్రచికిత్సకుఁడు కత్తితో జాలిమాలి వ్రణమును గోసినట్లు శల్యములైన ప్రశ్నల నడుగసాగెను.

"అక్కా! అది తప్పుమాట. అతఁడు శూరుఁడని నేవిన్నాను. అతని మనస్సులో దయయున్నది. చిన్ననాఁటి నెచ్చెలిని మఱువలేదు. ఏమన నరేంద్రనాథుఁ డిప్పటికిని వివాహము చేసికొనలేదు."–

అని హేమలత తన పీఠమునుండి లేచెను. ఆమె తలతిరిగెను.

అందుచే బేగముసాహెబాకు నలాపముచేసి కంపితమైన స్వరముతో నిట్లనియె:

"అమ్మా! బేగముసాహెబా! ప్రొద్దుపోవుచున్నది. పోవుటకు నాకు సెలవిండు. మాలో మగపిల్లలు పెండ్లికూతుండ్రను వెదకికొనరు. ఆడుపిల్లలు భర్తలను స్వయముగా నేరుకొనరు. తల్లిదండ్రులే మాలో వివాహము లేర్పాటుచేయుదురు. ఈశ్వర సంకల్పమెట్లున్న నెవ్వెవ్వరు పాణిగ్రహణము చేసిరో యట్టిభర్తలకు మేము విధేయులమై వారి యెడ భక్తిగలిగి యుండవలసినదని మా మత ధర్మము. పతివ్రతలై సతీధర్మమును లోకములో నిర్వర్తించు స్త్రీల నందఱను భగవంతుడు రక్షించును."

హేమలత చిట్టచివర పలికిన పలుకులు బేగమున కర్థముగాక పోలేదు. కాని మెహరున్నీసాయొక్క యాట ముగియలేదు. విలవిల్ల గాయపడిన పక్షితోఁ జెరలాట లాడినట్లామె హేమలతను బీడింపఁ జొచ్చెను.

"ప్రియమిత్రమా! దేవిపుగప్పు రాణీ; ఒక్క నిమిషము కూర్చుండుము. నీవు నుందరయువతివు గనుక నన్నుఁ జూడవచ్చితివి. అంత త్వరలో వెళ్లిపోకు. మీ మానుష ధర్మములు నేనెఱుఁగుదును అవే మా మత ధర్మములును. మా ముల్లాలు మగవారియొక్క స్వేచ్ఛా విహారముల నడఁపలేరు ఏమందువు? ఏమందువు?"

అనవుడు హేమలత యిట్లనియె:—"అట్టి స్వేచ్ఛావిహార బుద్ధి పాపహేతువు. ఒకని భార్యను గుఱించి పరపురుషుఁడు తలఁచుకొనుట మహాపాతకము గాదా?"

"అక్కా! మగవాండ్రకు పాపకర్మలు కారా? తమనుండి విడిపోయి మఱియొకరిని వివాహము చేసుకొన్న వెలఁదులను తలఁచుకొనుచుందురు కాదా? కూడదనుగాని, పరసతులై నతరువాత కూడ, కొందఱు

స్త్రీలు తమ విగ్రహములను హృదయములందు నిలుపుకొని తమకై పరితపించు పురుషులను క్షమించుచుందురు. అట్లు చేయరా?"

ఇది వ్యక్తిదుర్నయము! దుర్నయముకన్న దుర్నయము! హేమలత చిట్టలుకతో మండిపడుచుఁ బీఠమునుండిలేచి యిట్లు బదులుచెప్పెను: "బేగముసాహెబా! మీ రిట్లు మాటాడుదురని నేను మిమ్ముఁ జూడ వచ్చునప్పు డనుకొనలేదు. మీరుచెప్పిన శుభవార్తకు నేను మీకు మిక్కిలి కృతజ్ఞురాలను. నేనింక వెళ్లెదను. సెలవిండు."

అంతట మహారాణిసాహెబా గంభీర స్వరముతో నిట్లనియె: "అక్కా! కూర్చుండుమమ్మా. ఇంకను నీకొక కథ చెప్పవలెను. ఎప్పుడైతే నేమి, యెక్కడైతే నేమి. నా కన్నులతో నరేంద్రనాథుని చూచితిని. నేనెంత మందినో రాజకుమారులను, జమీందారులను చూచితిని. కాని నీచిన్ననాఁటి చెలికాని వలె సాధుశీలము గలవానిని చూడలేదు. చిన్నతనమం దతఁడు ప్రేమించిన నెచ్చెలులు నతఁడింకను మఱచిపోలేదు."

హేమలత వడఁకి తనకు మూర్ఛవచ్చునేమోయని భయపడెను. అందుచే నామె ప్రత్యుత్తర మీయఁజాలకపోయెను.

"అమ్మా! నీపూర్వ చరిత్రమును, నరేంద్రనాథుని పూర్వచరిత్రమును దెలిసికొనఁగోరి యందునీకు కొంత మనోవ్యథ గలిగించినందుకు క్షమింపుము. అక్కా! నన్ను నమ్ము. ఇట్లడుగుటకు కారణము నీగుట్టుమట్టు తెలిసికొనవలెనను తలంపుగాదు. నీమనస్సు నొప్పించవలెనను క్రూరభావముగాదు. విధికృతమున రెండు జీవితములు సమానములైనవి."

అంతట వారూరకుండిరి. దీపముల వెలుఁగు తగ్గెను. అంత విచిత్రముగా మాటలాడిన యా సుదతి మొగము హేమలతకు సరిగాఁ గనఁబడలేదు.

బేగము వెండియు నిట్లనియె: "హిందూస్థానమున మిక్కిలి గొప్ప

పురుషుం డొకండు వలచి మోహపడిన మఱియొక మగువను నే నెఱుం గుదును. ఆ యంగన యిప్పుడు మఱియొకని భార్యయైనది. కాని మొదట వలచిన యా వన్నెకాండు నేడు సైతము నామె విగ్రహమును తన హృదయములో ముద్రితము చేసికొన్నాండు."

హేమలత వెల్లబోవుచు లేచెను.

"అమ్మా, హిందూసోదరీ! ఇటువంటి చిత్రకథలు మహమ్మదీయుల లోను, హిందువులలోను జరిగెనవి. ఇంతకంటె రహస్యములను గ్రుచ్చి గ్రుచ్చి యడుగుట నా కిష్టములేదు. నీ మనసు నొప్పించినందుకు క్షమింపుమని వేడుచున్నాను. కాని నీజీవితము నాకెంతో విన సొంపుగా నున్నది. నే నిప్పు డేయువతిని గుఱించి నీతో ప్రసంగించితినో — ఆయువతి జీవితము నీ జీవితమునకు నొక మచ్చునగ నున్నది. కాని, ఆమె యెవనిని వివాహము చేసికొనెనో యాయన యెడల భక్తియు, ప్రేమయుం గలిగి యున్నది; కాని యామె సింహాసనమును గోల్పోయెను."

షేరాఫ్ఘనుకు భక్తి విశ్వాసములుగల భార్యయైన మెహరున్నీసా యీ తెఱంగున భాషించి హేమలతను బంపెను. ఈస్థితి రానియెడల నే నెట్లుందునో యని యాలోచించుకొనకుండ నెవ రుండంగలరు? హేమలత వెళ్లిన తరువాత దీపకాంతి తగ్గిన యా గదిలోం గూర్చుండి యాసియా ఖండమందు మహోన్నతమైన సింహాసనము తనకు ముందు ముందు రాంగలదని యామె కలలోనైన ననుకొన్నదా?

౨౫

బికనీరు సంస్థాన ప్రభువా! పృథ్వీరాజా! స్వాగతము. నీకు స్వాగతము. నీవు కవనమునకు, గాఢ విక్రమమునకు సమముగా పేరుపడితివి! మీరు నా డేరాకు వచ్చి న న్నెంతో గౌరవించితిరి."

"కాదు. నరేంద్రనాథ! కాదు. మీరు సన్మానించి యెంతో గౌరవించిరి. మన మీరాతిమీద కొంతసేపు కూర్చుందము. పగ లంతయు శ్రమపడి యుండుటచే నీ సాయంకాల మలయమారుత మను భవించుట నాకిష్టము. మన పని ముగిసినది. ఈ సంధి శుభముగా పరిణమింపఁ జేసినందుకు చక్రవర్తి నీ సేవను మఱచిపోఁడు."

"రాజకుమారా! ఆకీర్తి మీదే. ఈ రాజస్థానమునకు నేను క్రొత్తవాఁడను గదా. అందుచే మీ సాయము లేనియెడల నేను లేశ మైన పనిచేయలేకపోదును. మీరు మన పక్షమున గట్టముగ వాదిం చితిరి. అనేకులు యుద్ధము యుద్ధమని గొంతులెత్తి యరచినప్పుడు సంధి శ్రేయమను మీ సలహా నెగ్గినది."

"నరేంద్రనాథ! ఔను. ఈ రాణా తండ్రిని ప్రతాపసింగును నే నెఱుఁగుదును. రాజపుత్రు లాత్మగౌరవము నిలఁబెట్టుకొనుటకు యుద్ధము చేయఁ దలఁచుచుండుటచే సంధిచేసికొమ్మని నే నాయన కెన్నడు సలహా యియ్యలేను. ఉన్నత చిత్తుఁడైన యక్బరు ప్రతాపుని విక్రమ మెఱిఁగి, ఉమ్రావులు, మనసబుదారులు కసి దీర్చుకొనవలసని యెుఱపెట్టినను, దేవీని యుద్ధమైన సమయమును మానెను. ప్రతాపుఁడు స్వతంత్రుఁడై యలజడిలేక మృతినొందెను. స్వాతంత్ర్యము చేకూరిన తరువాత ఆయనకొడుకుకు సంధి వలదనుట తెలివితక్కువ."

"చక్రవర్తి సందేశమును మనము రాణాయెదుటఁ బెట్టినప్పుడు, ఆ దర్బారులో నెందఱో మనల నెల నెగతాళి జేసిరి గదా! పూరిఆల కత్తి యెప్పుడు దూయవలెనో యెప్పుడు పొరవలెనో యెఱిఁగి యుండ వలయును."

"నరేంద్ర! వారి శౌర్యమును గురించి సంశయింపఁ బనిలేదు. ఇరువదియేండ్లు జరిగిన యీ మహాయుద్ధములోఁ దగిలిన గాయపు మచ్చలను వారిలో నెందఱో చూపఁగలరు. అగ్రాకు, మీవారుకు ననేక

సంవత్సరముల నుండియో, శతాబ్దముల నుండియో పెరిగిన వైర మొక్కనాటిలో మఱపుగాదు గదా! ఈ సంస్థానపు శూరుల హృదయములలో చిత్తూరు పరాధీనమగుట యింకను క్రొత్త వ్రణముగానే యున్నది."

"అక్బరుయొక్క ఉక్కుచేతినుండి చిత్తూరును విడిపింపఁగల మేటి మగఁడు హిందూదేశములో బ్రతికియుండఁజాలఁడని యీ మహాశూరు లందఱుఁ దెలిసియే యుందురు."

"కావచ్చునుగాని, మున్నూరు సంవత్సరముల క్రిందట ముస్లిములు చిత్తూరును జయించి పట్టుకొనఁగా రాజపుత్రులు దానిని మరల విడిపించిరి. మీవారు రాజపుత్రులు మునుపు గెలిచినట్లే యిప్పుడుఁగూడ గెలువవచ్చునని యాశపడుదురు."

"అందలి మంచిచెడ్డలు రాణాకే తెలుసును. చిత్తూరు మరల పట్టుకొనునాశ లడుగంటినవి. గనుక బుద్ధిమంతుఁడై సంధికి సమ్మతించెను."

"రాణా సంధికి సమ్మతించునప్పుడు గిజగిజ తన్నుకొనెను. నరేంద్రనాథా! నీవు రహస్యము దాచలేవా?"

"అమ్మా! ఇదివఱకు రహస్యము దాఁచగలిగితిని. రాజా! ఇఁక ముందు నట్లే చేయఁగలను."

"అదియంత రహస్యమే కాదులే. రాజపుత్రులలో నది యెఱుఁగని వారు సాధారణముగా లేరు. అమరసింగు రాణా చిన్ననాఁటనుండియు యుద్ధములలోని కష్టములు చాల చూచినాఁడు. కాఁబట్టి కలహమంతే యంతయిష్టము లేదు. గౌరవమైన సంధి చేసికోవలెనని చక్రవర్తి సందేశ మంపినప్పు డతఁడు సంతోషపూర్వకముగా దాని కియ్యకొనెను. కాని యతనికొక చిన్న సందేహమున్నది."

"తన తండ్రియొక్క మంత్రులకు, మిత్రులకు కోపము వచ్చునేమో యని భయముగలదు."

"తన తండ్రియొద్ద తానుజేసిన బాస తప్పవలసి వచ్చునను భయము గూడను."

"హా ?"

"సరిగా నట్లె. నూఱు యుద్ధములలో పోరాడిన ప్రతాపునకు చిత్తూరు స్వాధీనముగాని సంధి యిష్టములేదు."

"అనే నేను విన్నాను."

"ఆ యాలోచనయే మరణ కాలమునం బ్రతాపుని పీడించెను. ఆసమయమున శూరశిఖామణులైన మీవారు యోధులలో నృష్టు లచ్చట జేరిరి. వారందఱు మొదట చిత్తూరును బట్టుకొను ప్రయత్న మెన్నడు మాననని ప్రతాపుడు కుమారునిచేతం బ్రమాణము జేయించెను. అమరసింగు జనకుని యిచ్ఛాప్రకారము ప్రమాణము జేసెను. అంతట ప్రతాపుడు నిర్విచారముగా మృతినొందెను.

"అట్లయిన నమరసింగు మాటనిప్పెనా ?"

"రాణా తనమాట నెన్నడు తప్పడు. అవసరము వచ్చినప్పుడు చిత్తూరు పట్టుకొను ప్రయత్నములు చేసికొనుట కాక్షేపణ మేమియు లేదన్న షరతుమీదనే యక్బరుపంపిన సంధి సందేశమును రాణా యంగీకరించెను."

"అట్లయిన మన చక్రవర్తి యీషరతు నొప్పుకొనెనా ?"

"ఒప్పుకొన్నాడు. ఏమనంగా మొగలాయీరాజ్య మున్నంతకాల మట్టి యవసరము కలుగనే కలుగదు."

అంతట సిద్దఱు నేదో యాలోచించుచు క్షణ మూరకుండిరి. అంతట పృథ్విరాజు మరల సంభాషణ మారంభించెను.

నరేంద్ర! రేపు ప్రొద్దు పొడవకమునుపె నేను నా బికనీరు సంస్థానమునకు బైలుదేరెదను. తక్కిన రాజపుత్రప్రభువులవలె నేనును చక్రవర్తి దర్బారులో జాలకాల ముంటిని. కాని, నాస్వదేశము, బంధు

జనము నన్నుజూడ తహతహ పడుచుండును. దర్బారు మిక్కిలి శోభగా నున్నది. చక్రవర్తి మిక్కిలి మంచివాఁడు; దయగలవాఁడు. కాని రాజపుత్రకుమారుని రాజస్థానమునకు నంటఁగట్టునట్టి బంధము లంతకన్న గొప్పవి యున్నవి. వానిని ఆగ్రానగరములోని యాటలు, పాటలు, షోకులు త్రెంపఁజాలవు.”

“రాజకుమారా! మొగలాయిదర్బారులోనున్న రాజకుమారు లలో స్వదేశమునకై స్వజనమునకై తహతహ పడునట్టివారు మీ రొకరే. ఆ కారణమున మీయెడ నాకు మిక్కిలి గౌరవము గలదు.”

“నా దగ్గఱచుట్టములను, నా తెగవారిని మఱచిపోవుట నాకు గౌరవము గాదు. నరేంద్రా! నీయిల్లు నీ సంస్థానము చిరకాలము క్రిందట పిడిచినందుకు నీ కప్పుడప్పుడు విచారము కలుగదా?”

అనవుడు నిట్టూర్పు విడిచి నరేంద్రుఁడు మెల్లగా నిట్లు బదులు చెప్పెను:

“రాజా! నేను దేశద్రిమ్మరిని. మా తాతగారి సంస్థానమింకను నా క్రింద నున్నదో లేదో నాకు తెలియదు.”

“నీ తాతగారి సంస్థానము నీక్రింద లేకపోయినను చక్రవర్తి చేతిలో కావలసినన్ని జాగిరు లున్నవి. ఇవ్వవలెనంటె ఒరిస్సానుండి రాజస్థానము వరకుఁ గల యావద్దేశములో నెన్నివిధములనో కొలువు చేసిన నీకంటె సర్హుఁ డెవఁడు?”

“రాజా! మూడువందల యేండ్లనుండి నాపూర్వులు సంపాదించి పాలించిన సంస్థానమునకు బదులుగా జాగీరు నా కేదియు వద్దు. మీరు చెప్పినట్లు స్వగృహము మనుష్యులను బంధించును. చిన్నప్పుడు నేనెఱిఁగిన కొందరిని గురించి, యాలోచనలు రాత్రి చీఁకటిలోను, నీరెండారి లోను నొంటిగా నున్నప్పుడు నా మనస్సునకు దగులుచుండును.”

"ఎందుకు! దేశద్రిమ్మరి కాయాలోచనయే మనశ్శాంతి గలిగించునది. అదే మహాకవినుండి వచ్చిన యావేశము."

"రాజా! నాకు భగవంతుఁడొక కవిత్వము ప్రసాదింపలేదు. నేను లోలోపలనే తలచుకొని విచారించెదను. అది నీవు ప్రతాపసింగును గురించి చేసిన క్రొత్తపాటను జ్ఞప్తికిఁ దెచ్చుచున్నది. ఆపాట దర్బారులో నెంత యుత్సాహము పుట్టించి యక్బరునకు విన వేడుక పుట్టించెను గదా!"

"నరేంద్ర! నా పాటలు మిక్కిలి యుత్సాహము గలిగింపలేవు. ఏలయన చక్కగా కవనము చెప్పు శక్తి నాకులేదు. పద్యములు వ్రాయుట నాకు సంతోషకరము. అదిగాక చక్రవర్తి మెచ్చి నన్ను ప్రోత్సాహపఱచుచుండును."

"రాజా! నీశక్తిని గురించి నీవు తేలికగా మాటాడుచున్నావు. ఆగ్రాలోను, రాజస్థానములోను గూడ నీవు గొప్పకవివని నేను విన్నాను."

"జనుల మాటకేమిలే. అవి నమ్మకు. రాజు కవిత్వము చెప్పినా యందఱు తప్పక మెచ్చుకొందురు. నిజమైన కవిత్వము వినవలెనంటె సారంగు చేతఁబట్టుకొని పల్లెపల్లెలకుఁ దిరుగునట్టి పేదవాండ్ర దగ్గఱకుఁ బొమ్ము. అట్టివాఁడు జాతియొక్క భావములను, సాంప్రదాయములను లోకులకు వినిపించుటకై భగవంతునివల్ల పంపఁబడి యుండును. రాజస్థానములోని కవనము లట్టివి; కవియు, దేవదూతయున్నైన కబీరట్టివాఁడు; అట్టివాఁడే తులసీదాసు. అతనికావ్య ముత్తర హిందూస్థాన జనులకు పిత్రార్జితమైన యాస్తి."

"సాటిలేని దొరరాజా! మీనోటనుండియే మీరు రచియించిన ప్రతాప చరిత్రము వినగోరుచున్నాను. అది మిక్కిలి బాగున్నదని యాగ్రాలో వింటిని. ప్రతాపుని విక్రమములు జూచిన యీ పర్వతములు, అతనిని గురించి చేసిన గేయమును వినును. స్వాయంతః

కాలపు మలయమారుతములు తమ రెక్కలమీఁద మీ పాటల నెక్కించి మోసికొని దూరదేశములకుఁ గొనిపోవును. ”

“ నరేంద్ర ! నీవుగూడ కవనము చెప్పవలసిన సమయము వచ్చినది. ఏమన నీ నోటినుండి ప్రయత్నములేక కవనము వెడలుచున్నది. నీవు వినఁగోరుచుంటివి గాన, నాపాటనే పాడెదను. నాశిబిరము నంటి వచ్చిన జమ్మైదు అను భిక్షుకబాలకుఁడు శ్రుతివేసి కలిసి పాడును. ఓయీ జమ్మైదా ! అక్కడున్నావా ? ”

ఆబాలుఁడు రాజకుమారుని వెంట నరేంద్రుని గుడారమునకు నూండేవచ్చెను. కమత నమస్కరించి ముందు నిలిచెను.

“ పిల్లవాఁడా ! నీ సారంగు దీసికొనిరా. ఈనడుమ నేను రచియించిన పాట ఈయన వినఁగోరుచున్నారు. నీవు సారంగు వాయించి యిదివఱకు వేసినట్లె శ్రుతి వేయుము. ”

పిల్లవాఁడు దండముపెట్టి వెళ్లిపోయెను.

“ ఇల్లు వాఁకిలిలేని యాకుఱ్ఱవాఁడు చక్కఁగా గానము చేయఁగలఁడు. వానికి రాజపుత్ర భాష తెలియదు. అయిన సంగీతమన్నను చెవిగోసికొనును. ఒంటిగా నేదోయొక రాతిమీఁదనో పల్లెటూరి బావి ప్రక్కనో వాఁడు కూర్చుండి తనసారంగు మ్రోయించుచు నెంత మనోహరముగానయినను పాడఁగలఁడు. అతని గానమువిని రాజస్థానమందలి చారణులుగూడ నీర్ష్యబూనుదురు. ”

చీఁకటి కొండలన్నిటిని గ్రమ్మెను. ప్రపంచమంతయు నిశ్శబ్దముగా నుండెను. జమ్మైదు సారంగు తెచ్చి నరేంద్ర పృథ్వీరాజులు కూర్చున్న రాతికిఁ గొన్నియడుగుల దూరమునఁ గూర్చుండెను. అతఁడు సారంగు వాయింప మొదలు పెట్టఁగానే ప్రతాపుఁడా చల్లగాలిలోఁ బాడ నారంభించెను. అదియెంతో మనోహరముగా నుండుటచే నరేంద్రుఁడు శ్రవణపర్వముగా విని మెచ్చెను.

౨౮

దీపములు వెలిగించిరి. అతిథి నిమిత్తము తయారు చేయబడిన యుపాహారములను వారిరువురు భక్షించిరి. పరిచారకుడు వెడలి పోయెను. పృథ్వీరాజు, నరేంద్రుడును మాత్రమే గుడారములో నుండిరి. భిక్షుక బాలకుడు డేరాకు వెలుపల నుండెను.

పృథ్వీరాజు నాటి సాయంకాలము మహానందముతో గడపి యొక గిన్నెడు సర్బతు త్రాగెను. పాడుమని నరేంద్రుడు కోరకుండగనే పద్యములు పాడ నారంభించెను. శ్రోతలు మెచ్చుచున్నట్లు కని ప్రార్థనములేకయే పద్యములు చదువును.

"నరేంద్రా! రాజపుత్ర కవిత్వమును రాజపుత్రులకంటె నీవే బాగుగా మెచ్చగలవు. చక్రవర్తిగారి గీతములను విని ప్రశంసించిరో యని నేను నీవును మెచ్చుకొంటివి. బంగాళములో మన మున్నప్పుడు మానసింగు మహారాజు శిబిరములో నీవు నాపద్యములు కొన్ని వినియుండవచ్చును. నీవు వినగానే మంచి కవిత్వమేదో చెప్పగలవు."

"రాజా! కీర్తనము వినుటకు మానసింగున కవకాశ మెక్కడిది? అప్పనులు మనచేత వేటపాటలు పాడించిరి" అని నరేంద్రుడు బదులు చెప్పెను.

"కావచ్చును. నీకు సహజమైన కవిత్వము వచ్చును. తూర్పు దేశము, కవనమునకు ప్రణయమునకు స్థానమని విందును. అది నిజమేనా? నీ పడుచు మనస్సు మొదటిదాని రుచిని గ్రహించినట్లు రెండవదాని రుచినిగూడ గ్రహించినదా?"

రాజకుమారుడు మొదట త్రాగిన గిన్నె సర్బతు జీర్ణమయిపోయినందున మరల నొక గిన్నెడు త్రాగి యీ విధమైన ప్రశ్నలడిగి యతని వృత్తాంత మరయజొచ్చెను. నరేంద్రుడు మాట తప్పించవలె

నని ప్రయత్నించెను గాని వ్యర్థమయ్యెను.

"మిత్రుఁడా! విచారకరమైన నీకట్టి వట్టి చూపులు పనికిరావు. యుద్ధములోను ప్రణయములోను గూడ నా మిత్రుఁడైన బంగాళా జమీందారుఁడు కొంత కొంత జయమును బొందెనని నేను విన్నాను."

"పృథ్వీరాజా! పిచ్చిపిచ్చి వాడుక లెన్నైన పడవచ్చును. ప్రణయములో నేను గొప్పవాఁడనని చెప్పుకొనుటకుఁ దగిన ప్రజ్ఞ లేదు. ఆగ్రాలోని యందకత్తెలు చుట్టములు పక్కాలు లేని పరవంశీ క్రొత్తవానిని మోహింపరు. మహారాజులమీఁదనే వారి వలపులు గుమ్మరింతురు."

"నరేంద్ర! పరాక్రమశాలురైన రాజకుమారులకు, క్రొత్తవాఁడయిన నీవంటి చక్కనివానికి, గలిగినట్లు అంతఃపురప్రవేశము దొరకదు."

"రాజా! నేనొడలు తెలియకుండ నున్నప్పుడు అంబర రాజభవనమునకుం దీసికొని పోయిరి. అక్కడ నేను జబ్బుచే మంచముమీఁద పడియుంటిని. అది మీరు మఱచితిరా? నా మాటకేమిగాని మీ రదృష్టవంతులు. ఏమన నిగనిగలాడు కన్నులుగల దర్బారు భోగముపడుచులు బికనీరు రాజకుమారునిపై కన్ను వేసిరని యెన్నో వాడుక లున్నవి."

"కావచ్చు కాకపోవచ్చు, నా ప్రశ్న కది యుత్తరము గాదు. మిక్కిలి చక్కని భోగముపడుచులకన్న మిన్న సొగసుకత్తెలగు బానిస పిల్లలు రాచనగరులో నున్నారు. జబ్బుగా నున్న యొక పడుచు జోదునకు జబ్బులో నుపచారము చేసి, చక్కని బానిసపిల్ల యొకతె వాని వలలోఁ దగిలినదని గట్టి ప్రవాద మున్నది."

"రాజా! నే నెవ్వతె నెఱుఁగను. ఎవతెను నేను వలచియుండ లేదు. ఎవతెయు నా యధీనము చేసికొనలేదు. క్రొత్తవాఁడు రాచనగరులోఁ బ్రవేశించినా కొంత యపాయ ముండును. జబ్బు కుదురఁగానే నేను నగరు విడచి సామాన్యమైన బసకు పోతిని."

"అంతఃపురములోని వలపులముందఱ నపాయ మొక లెక్కా?

దాని నిమిత్తమే యపాయమైనఁ గడవచ్చును. రాణులకు, బేగములకు పరిచారికలైన నల్లకన్నుల బానిసలను గురించి నీకుఁ గొంత తెలిసి యుండవచ్చును."

"రాజా! జబ్బుపడి మంచ మెక్కినవానికి రాచనగరములోని నల్లకన్నుల బానిసలను గలసుకొనుట కేమి యవకాశ ముండును?"

"ఎప్పుడైన లేఁబ్రాయపు బానిస యొకర్తె యెవరినో నమ్మి పోవచ్చును దానికేమిలే. అందులో నొకతె నగరునుండి పారిపోయినదని చెప్పుకొనుచున్నారు. అది జోధబాయిదేవిగారి బానిస. అది మరల నగరు చేరునప్పటికి చాల కాలము పట్టును."

నరేంద్రుఁడు కొంచెము భయపడి తన భయమును గప్పిపుచ్చుకొని దొంగనవ్వు తెచ్చుకొని యిట్లు బదులు చెప్పెను: "ఆ మహారాజ్ఞి తప్పిపోయిన తన బానిసలను గురించి జవాబు చెప్పవలసినదని [illegible] మహారాజుగారి నడుగవచ్చును."

"అడుగవచ్చు మానవచ్చు. దానికేమి? ఇట్లు మాట తప్పించుట వల్ల నీవు దాటి పోలేవు. అప్సరసవంటి తార్తారబాలిక మాటయేమి? గజదొంగా! ఇప్పుడు దొరికినావా! నీ యిష్టమువచ్చిన నంగనాచి మాటలు చెప్పు."

"రాజా! దయయుంచి క్షమింపుమని వేడుకొనుచున్నాను. ఆగ్రాకు వచ్చిన క్రొత్తలోఁ డంకేశ్వరము నుండి పారిపోయిన తార్తారీ, పారసీ, రాజపుత్రీ, హిందూస్థానీ బాలికలను గురించి జవాబు చెప్పుమన్నచోఁ జెప్పఁగలఁడా?"

"మిత్రుఁడా! ఆగ్రాకోటగుమ్మముదగ్గఱనుండి కారుచీఁకటి రాత్రి, నొక జవరాలిని తన వెనుక గుఱ్ఱముమీఁద నెక్కించుకొని పలువది మైళ్ళు ప్రయాణముజేసిన మహాసాహసునిమీఁద దయయుంచ నక్కఱ లేదు. ఆ చిత్రకథ నీవు విన్నావా?"

అద్భుతమైన యొక ధ్వని కేకవంటి సన్న—గుడారము వెలుపలి నుండి వినఁబడెను.

"ఓరీ జస్మెండ్! జస్మెండ్! అచట్టి దేమిటి?"

జస్మెండు లోపలికి వచ్చి యజమానునికి దండము బెట్టి నిలిచె.

"నీ కేదైనా చప్పుడు వినఁబడినదా? గుడారము వెలుపల నెవఁడైన తిరుగుచున్నట్లు నీవు చూచినావా?"

"మహాప్రభో? చూడలేదు."

"జాగ్రత్తగా కాచుచుండుము. గుడారమునొద్ద కెవ్వరిని రానీకుము. జాగ్రత్తతో కాచుచుండుమని నరేంద్రుని యూరేకులతోఁ జెప్పుము. మే మిక్కడ రహస్యములు మాటాడుచున్నాము. అందుచే నెవ్వరిక్కడకు రాఁ గూడదు."

అది విని జస్మెండ్ దండము బెట్టి యవ్వలికిఁ బోయెను.

ఈయంతరాయము నరేంద్రుని యదృష్టవశమునకె కలిగెనది. ఏమన నతఁడంతలో నాలోచించుకొను టకవకాశము గలిగెను. కనుక తత్తర పాటు లేక ప్రత్యుత్తరనిచ్చెను.

"రాజా! మీరు విన్నది నిజము. అది నేను కాదనను. ఆ తార్తార బానిస రాచనగరులో పంజరములోని గండభేరుండమువలె నుండెను. అది వలపునకుఁ గాక, స్వేచ్ఛకొఱకు తంటాలుపడెను. అది యంతః పురపు కట్టుబాటుల నతిక్రమించి ముఖ్యుఁడైన కొజ్జాను పొడిచి గాయపరచెను. అందుచే ప్రమాదము గలిగెను. వలలో చిక్కుకొన్న దిక్కుమాలిన పక్షినైన విడిపించుట నా స్వభావము గనుక తప్పించుకొని ప్రాణము గాచుకొనుటకు దానికి నేను సాయము జేసితిని. జోద్బాయిరాణిగారికి చాలమంది బానిసలు గలరు. ఏమో దయదలఁచి దాని నామె రక్షింపఁగూడదా?"

"జోద్బాయిమహాదేవి దాని నదివరకే క్షమించినది. ఆమె యుక్తి

రువులు నాకు మున్ను నెయున్ననే చేరినవి. ఆ బానిస నాకుఁ గొనఁబడిన యెడల దానికి స్వేచ్ఛ నిచ్చినట్లు చెప్పుదును. నా కాశ్చర్యపఱచినది. అది ఖైదీవలె బాధపడుచున్నది. స్వస్థానమును తార్తార దేశమును చూడ వలెనని ముచ్చటపడుచున్నది. కాని తార్తారు దేశపు బోడికొండల కంటె ననుకూలమైన స్థానమే దానికి దొరికినదిలే."

"రాజా, మీరన్నట్లు కావచ్చు కాకపోవచ్చు."

"నాగుట్టు దాఁచుకొన్నట్లే నీ గుట్టు దాఁచుకొనుటకు నీకు హక్కు గలదు. నామిత్రుని సంతోషపెట్టి సుఖింపఁజేయఁగల యచ్చరవంటి లేజవరాలుండఁగా గుడారములో నే నొంటిగాఁడనై పరితపించుట చాల కష్టముగదా. నరేంద్రా! నీవిచ్చిన షరబతు త్రాగి సాయంకాలపు మలయమారుతము హాయిగా ననుభవించుచున్న యీ సమయమున, తార్తార బాలిక మనోజ్ఞ స్వరముతో హాయిగా కొన్ని పాటలు పాడిన పక్షమున, ప్రియురాలిని విడిచి విదేశమున నున్న నా వంటి వానికి మనోల్లాసము గలుగదా ?"

"రాజా! నాదఁటియు నీదే. మీరు తార్తార బాలికయైన జహ్రేఖను గురించి మాటలాడుచున్న పక్షమున నది మాటలు, పాటలు నేర్చినది గాదు. అది బానిసయైనను ఉన్నత చిత్తము, గొప్ప యాశయములు గలది. అది పాఱిపోయిన నాఁటి రాత్రి పిశాచమువలె నంతర్హితు రాలయ్యెను. మంత్రములచేత, తంత్రములచేత నదిగూడ నెల్లపుడు పిశాచ ముల నావాహనము చేయుచుండెడిదని నా నమ్మకము."

రాజకుమారుఁడా మంత్ర తంత్రముల మాట నమ్మక పెద్ద నవ్వు నవ్వి యిట్లనియె.

"ఆ మంత్రములు కొన్ని రక్తమాంసములతో నిండిన యొక ఘటముమీఁద నేదో ప్రయోజనముకొఱకుఁ బ్రయోగింపఁబడెను. అస్పృశ్యురాలయిన యచ్చర దేవతవలె నెప్పుడప్పుడు కనఁబడవచ్చును.

ఏమి, కనఁబడదా? ఒక్కరేయి నొక ముద్దులగుమ్మను దన వెనుకఁ బెట్టుకొని నలువదిమైళ్ళు గుఱ్ఱపుసవారి చేసిన యోధుఁడు గాలిలో దానిని విడిచి పెట్టి పోవునా?"

"రాజా! నే నెఱిఁగిన దేదో చెప్పితిని. నీయిష్టము వచ్చినట్లు నమ్ముము. మానుము." అని విసుగుతో నరేంద్రుఁ డనెను.

అప్పుడు మరల పకపక నవ్వుచు రాజకుమారుఁ డిట్లనియె: "నరేంద్రా! మేమందఱము నిట్టూర్పులు విడుచుచు చూచుచుండ బంగాళమునుండి వచ్చిన క్రొత్తవాఁడవు నీవు. ఆగ్రాలో నున్న పడఁతు లందఱికంటె నందగత్తె యగుదానిని దీసికొనిపోవుట చిత్రముగాదా!"

"రాజా! నామాట నమ్ముమని వేఁడుకొనుచున్నాను. నీ యనుమానములకు కారణము లేదు. ఆపిల్ల తాను దాల్చునట్టి యుక్కుముక్కవలె చేపగలది."

నరేంద్రుని విన్నపము చెవిని బెట్టకయే రాజకుమారుఁడు వెండియు నిట్లు బలుకసాగెను: "ఎక్కడో కొండలలో నుండి వచ్చిన తార్తార బాలిక రాజస్థాన కవీశ్వరుఁడు పద్యవర్షము గురిపించి వలపించుటకు సిద్ధముగా నుండఁగా, ఎక్కడో తూర్పుదేశమునుండి వచ్చిన చిన్న జమీందారుని మంత్రశక్తికి లోఁబడిపోవుటయేమి! హా! అది యేమిధ్వని?"

మఱియొకసారి వింతధ్వని వినఁబడెను. సన్నని యేడుపు, పిమ్మట పకపక నవ్వు. అది వినఁగానే వారిరువురుఁ జివాలున లేచిరి.

రాజకుమారుఁ డప్పటికి నవ్వుచు "వన్నెకాఁడా! అది నీకు హెచ్చరిక. నీకును, నీ యచ్చరలేమకును నడ్డముగా నేను చాలసేపుంటిని. అర్ధరాత్రమైనది. ఆకాశవాణి నన్ను పొమ్మని చెప్పుచున్నది. ఇట్టి సమయమునందే యచ్చరలు తమ మాంత్రికులకై కనిపెట్టుకొనుచుందురు." అని పలికెను.

కొంత కళవళపాటు, కొంత కోపము మల్లడిగొన, నెంతో గారవ

నీయుఁడైన తన యతిథియెడ విధేయత జూపుచునే యించుక తీవ్రముగా నిట్లు బదులు చెప్పెను.

"రాజా! మనము క్రొత్తదేశములో, క్రొత్తచోట ఒంటరిగ నున్నాము. ఆకాశదేవతలలో, యచ్చరలలో, భూదేవతలలో యెవరు మనలను గనిపెట్టి చూచుచున్నారో నే నెఱుగను కాని మీరు నెల్లికి మునుపు నే నొక్కమాట చెప్పెదను. చిత్తగింపుడు. నామీఁద నెట్టి యనుమానము లున్నను లెక్కసేయను. నేను నిర్దోషుఁడను. పుణ్యాత్ముఁడనుగూడ గావచ్చును. పాప మా బాలిక జులేఖ నారోగములో నా కుపచారము చేసి, మహాపాయములో నాకెంతో సాయము జేసినది. కాని, అనవసరముగా నామెను గురించి చెప్పుట నాకెంతమాత్ర మిష్టములేదు. ఆమె మంచి శీలము గలదని దైవసాక్షిగా నేను నమ్మెదను. నా ప్రాణము రక్షించిన యా బాలిక మీఁదను, నామీఁదను మీ కనుమాన మున్నయెడల నన్ను పరాభవించినట్లే. గొప్పవంశస్థులు పరాక్రమశాలురు నైన మీకిది తగదు."

నరేంద్రుని మాటలు నిష్కపటపద్ధతిగా నచ్చుటచే, పృథివీరాజు దాని యాథార్థ్యము గ్రహించి, తన జాతి కుచితమైన యుదారభావముతో నిట్లు వచించెను:—

"నరేంద్రా! నీ మనస్సు నేను నొప్పించినయెడల నన్ను క్షమింపుము. కాని నిన్నవమానపరుపవలెనని నా కుద్దేశము లేదు. అట్టి విషయముల గురించి యోధులమైన మనము తేలికగానే మాటాడు చుందుము. నీ తలంపులకు నే నడ్డమురాను. నీ రహస్యము నీ హృదయములో నుంచుకో. ఇదిగో! తన మిత్రుల కెప్పుడు విశ్వాసపాత్రుఁడైన రాజపుత్రుఁడు చేయూత నిచ్చుచున్నాడు. అందుకొనుము!"

నరేంద్రుఁడు హృదయపూర్వకముగా నాతని హస్తము గ్రహించి మృదువుగా నిట్లు బలికెను.

"రాజా! నేను కొంచెము తీవ్రముగా మాటాడియుందును. క్షమింపుఁడు. నాకు దిక్కు లేని యా దాసీస్త్రీముబాలిక గతియయ్యెను. నేను మృత్యుముఖమునఁ బడియున్నప్పుడు కాదియయ్యెను. ఆమె నెప్పుడు తలంచుకొన్నను కృతజ్ఞతతోనే తలంచుకొందును. ఆమెను మరలఁ గలసికొందునను నాసలేదు. ఆమెవిషయమున నాకు మఱియొక తలంపు లేదు రాజా! ఆఁడుదానివలనఁ గలుగు సౌఖ్యమును కాలము నాయెడ నతిక్రమించినది."

"నరేంద్రా! అంత చిన్నవాఁడవు—ఇంత విచారముగా మాటాడెద వేమి? ప్రొద్దు పోవుచున్నది సీగుట్టు మట్టు దెలిసికొనుటకు నేఁ బ్రయత్నింతును. ఈరాత్రి మనము విడిపోవుచున్నాము. బహుశః మరల మనము కలిసికొనము. నేను బికనీరు వెళ్ళుదును. నీవు బంగాళము పోవుదువు. నేను నిన్నెప్పుడు గౌరవముతోనే కలిసికొందును. అట్టి రాజపుత్రుఁడవైన నామైత్రి జ్ఞాపకముంచుకో."

నరేంద్రుఁడు పృథ్వీరాజును వాని గుడారము గుమ్మమువఱకు సాగనంపి మరలఁ దనడేరాకు నెమ్మదిగా వచ్చెను. జెన్షుదు దీపము బట్టుకొని దారిజూపుట కతనివెంట వచ్చెను.

"ఓయీ! నీవు తెలివిగల పిల్లవాఁడవు. మనము రాజస్థానములో నున్న దినములలో నీవు పెక్కుసారులు పాడితివిగాని, యాపాటలన్నిటికంటె నేఁటి పాటలు మిక్కిలి రసవంతములుగా నున్నవి. ఈ దానము దీసికొనుము. నీ వేర్పఱచుకొన్న వృత్తిలో సంపూర్ణ ప్రజ్ఞ సంపాదించు కొనుము."

"అయ్యా! నేను పాటలు పాడుకొనుచు దేశములవెంటఁ దిరుగు బిచ్చగాఁడను. మా రాజపుత్రప్రభువుగారి పాటలు వినుటయే నాకోరిక. ఆయనవల్ల జీత మేమియు నేను పుచ్చుకొనను. దేవరవారియొద్ద గూడ నే నేమియు గ్రహింపను అట్లను గ్రహింపఁడు."

“కుఱ్ఱవాఁడా! పాటలంటె నీకు పరమప్రీతి. నీకు పాటలే జీవనమైన యెడల నా డేరాలోకి రా! ఆ రాజుగారు నిన్ను రమ్మనకపోయిన యెడల సారంగు వాయించి కొన్ని పాటలు పాడుము. మాదేశపు పాటలు నీ వెప్పుడు వినలేదు. ఆ పాటలు పాడి నీ కష్టము మరలించెదను.”

“ఆయన మరల నన్ను రమ్మనలేదు. ఏమంటె నే నాయనతో బికనీరు వెళ్లదలఁచుకొనలేదు. మీరు మీ దేశపు పాటలు పాడుదు రేని నాకీరాత్రి నిద్ర రాదు.”

౨౮

ఆరాత్రి నరేంద్రనాథునకుఁ గూడ నిద్రపట్టలేదు. తాను పృథివిరాజుతోఁ జేసిన సంభాషణము, పృథివిరాజు తనతోఁ జేసిన సంభాషణమును దన మనస్సు నిట్టటు నూఁచఁ జొచ్చెను. అదిగాక నానాగతో నితరమైన యాలోచనలు గూడ, పరంపరగా మనంబునకు వచ్చి పోవఁ దొడఁగెను. నేర్చుకొనని భావములతో భయంకరములైన యూహలతో నున్న జలేఖరయొక్క విగ్రహము మాటిమాటికి తన మనోవీథిని నిలువఁ జొచ్చెను. ఇప్పుడు మోటసారంగుస్వరము వినినప్పుడును, తాను బంగాళదేశపు పాటలు పాడినప్పుడును వాని మనస్సు పూర్వస్థానమునకు మీఁదికిఁ బారి యెనుకటి వృత్తాంతములు జ్ఞప్తికిఁ దెచ్చెను. అట్లు కొంతసేపుండి యిట్లు ముచ్చటించెను.

“పిల్లవాఁడా! పాపము నీవు మిక్కిలి చిన్నతనమందే దేశములు వెంటఁ దిరుగ నారంభించితివి. నీకిల్లు లేదా?”

“అయ్యా! బిచ్చగాని కిల్లెక్కడ నుండును?”

“నిన్ను పెంచుటకు తల్లిదండ్రులు లేరా?”

"నా తల్లి దండ్రులు నా పసితనములోనే పోయిరి."

"అట్లయిన నీ వెక్కడ నేవిధముగ జీవించితివి ?"

"అయ్యా! ఆగ్రాకోటదగ్గఱ. నావంటి దిక్కుమాలినపిల్ల లెందఱో తగిన జీవనాధారము సంపాదించుకొనుట కాచుట్టుపక్కలఁ దిరుగు చుందురుగదా."

"కుఱ్ఱవాఁడా! అది చాల దీన జీవనము."

"అయ్యా! అంత దీనమైనది కాదు. ఏమన ఉమ్రావులు, మనసబుదారులు, నాపాట విని గోపురస్స వృద్ధ్వీరాజుగారు గూడ నాయెడ మిక్కిలి దయగలిగియున్నారు."

"పిల్లవాఁడా! ఆరాజు నిన్ను తన కొలువులోనికి దీసికొన్నాఁడా ?"

"అయ్యా! నాకు కొలువు పనికిరాదు. నేను జీతము పుచ్చుకొనను. నాయిష్టము వచ్చినప్పుడు వెళ్లుదును. నాయిష్టము వచ్చినప్పుడు పోవుదును. ఆగ్రానుండి యూయనతో వచ్చితిని. నాకాయన అన్నము పెట్టెను."

"ఆగ్రాలోనే యెప్పుడైన రాచనగరులో సారంగు వాయించితివా ?"

"అయ్యా! చాలసారులు వాయించితిని. రాచనగరులోనే నేను డబ్బు సంపాదించుకొని బ్రతికినది."

"ఎప్పుడయిన రాజకుమారుల యెదుట, వాయించితివా ?"

"స్వామీ! రాజకుమారులయెదుట, రాజకుమారికల యెదుట గూడ వాయించితిని. అప్పుడప్పుడు రాణులు, బేగములుగూడ నన్ను బిలిపించి నాపాటలు వినుచుండిరి."

"అట్లయిన నీవు అదృష్టవంతుఁడవైన పాటకుఁడవే. నిన్నెవరు పిలిపించిరి ?"

"అయ్యా! నన్ను పేరులడుగవద్దు. ఒక పేరునకు నొక పేరునకు నాకు భేదము తెలియదు. కాని యొక రాజపుత్రస్త్రీ చక్రవర్తిగారి

భార్య—పెద్దకుమారుని తల్లి నామీఁద నెంతో దయగలిగి యుండెడిది. ఆమె చేసి నాకుఁ దెలిసినమొదల బ్రతికి యున్నంతకాలము నామె కీర్తి పాడెదను.”

“నీవు మాట్లాడుచున్నది జోద్బాయి రాణీగారిని గురించి. క్రొత్త వారందఱియెడలఁ గూడ నామె మిక్కిలి దయగలిగి యుండును.”

“అయి యుండవచ్చును స్వామీ! నేనొకసారి పెద్దరాణీగారియెదుటను, ఆసమయమున నామెను జూడవచ్చిన యొక పారసీక యువతి యెదుటను పాడితిని. ఆ యువతి మిక్కిలి చక్కనిది. ఈయువతి యంత చక్కనిది రాచ నగరులో లేదు.”

“ఓహో! ఆమె పేరునీ వెఱుఁగుదువా?”

“అయ్యా? ఆ గొప్పగొప్ప స్త్రీలపేళ్లు నాకు జ్ఞాపక ముండవలెనా! పెద్దకుమారుఁ డామెను పూర్వము పెండ్లియాడఁ దలఁచెనని చెప్పుకొందురు.”

“నీవు మాటాడుచున్నది మెహరున్నీసా బేగమును గురించి. అంత చక్కనిదానిని—అంత దర్జాగల దానిని—నీ వెప్పుడైన చూచితివా?”

“స్వామీ! అట్లు మిర మీరామెను చూచినారన్న మాట.”

“ఊరకో. ఊరకో. నీవు బేలచూపులు చూచుచున్నను ఇట్టి పసికట్టు కుక్కవంటి వాఁడవు. కాని, నీ వామెవద్ద కెట్లు వెళ్లఁగలిగితివి?”

“నేనొకనాఁడు కొజ్జాలవద్దను నగరులోని బానిసలవద్దను పాడుచుంటిని. అప్పు డామె సభలో నన్ను పిలిపించినది.”

“ఆశ్చర్యము లేదురా కుఱ్ఱవాఁడా! రాణులు, బేగములు పిలిపించి నీ పాట విను పక్షమున ఈ వృత్తి నీకు చాలయిష్టమై యుండవచ్చును. ఆ బానిస లందఱి నెఱుఁగుదువా?”

“చెడ్డముండలు స్వామీ, వారంద్రు. వాళ్లకు ఎన్నెన్నో దుర్బుద్ధులు, ద్వేషములు లోలోపల నున్నవి. వాళ్లంటే నాంకెంతో భయము.’

" వారిలో నొక తార్తార బానిస యున్నది. అది జోద్బాయిరాణిగారి దాసి. దానిపేరు జలేఖ. దాని నెఱుఁగుదువా ? "

"అదంటేనే నాకెక్కువ భయము వారిద్దరిలో నదే యెక్కువ భయంకరమైనది. తీవ్రమైనది. అది పిచ్చిదని చెప్పుకొన్నారు. నగరులో నొక కొట్టులో కాలుచేతులు గట్టి దానిని పడవేయఁ దలఁచుకొన్నారు."

" దాని నిఁక నెవ్వరు కొట్టులో బెట్టలేరు. అది గాలిలాగునే స్వేచ్ఛగా దిరుగుచున్నది దాని పిచ్చిదని యెందుకన్నారు ? "

" అది నే నెఱుఁగను స్వామీ ! ఆ మది కాని యాఁడుది దానిని కన్నదని చెప్పుకున్నారు. అది పిశాచ జాతి దానఁట ఆపిశాచము వలన నామె రాత్రి పిలువఁగలదఁట, పడిరేయి నామెగదిలో పలుకులు, పెడబొబ్బలు, నవ్వులు వినఁబడుచుండునఁట. మీ రెప్పుడైన నటువంటి ధ్వనులు విన్నారా ? "

"కుఱ్ఱవాఁడా! నే నాగ్రాలో నున్నప్పుడటువంటి ధ్వనులు పలుమారులు వింటిని. ఈరాత్రి యిక్కడ కూడ కొన్ని క్రొత్త ధ్వనులు విన్నాను గాలిలోఁ దిరుగు దయ్యాలకంటె భయంకరమైన భూతములు భూమిమీదనే యున్నవి. నీకథ కాని ! జలేఖనుగురించి యింకేమివిన్నావు ? "

" గాలిలోని దయ్యములతో నామె ముచ్చటించునని నగరులోని వారు చెప్పుకొనిరి. ఆమెపోవుచుండిన మంత్రములు వెడలుచుండును. ఒక పిశాచముతో చెట్టాపట్టాలు వేసుకొని యామె నడచుచుండఁగా కొందఱు చూచిరఁట. "

" నిజమే ! అయితే ఆపిశాచ మేయాకారముతో కనఁబడినది ?"

" ఆపిశాచము యామె యక్కగారి యాకారము ధరించి వచ్చినది. పెద్దకొజ్జా కత్తి ఝళిపించి యామె నాపినప్పు డామె దీపమార్పినప్పుడు వచ్చునట్టి పొగరూపము ధరించి కనఁబడకుండ మాయమైపోయెను. "

నరేంద్రుడు కథ జాగ్రత్తగా వినుచుండెను! ఆవిచిత్రకథ వినఁగానే

కూర్చున్న మంచ మదిరిపోవునట్లు పెద్దనవ్వు నవ్వెను. కొంతసేపటికి కాని నవ్వణచుకొని మరల నాకథ చెప్పుమని యాతడు వృద్ధవానిని హెచ్చరించెను.

అంతట నాబాలకుఁ డిట్లు చెప్పెను : “ ఆ ఘోర తమసమందు నిర్జనప్రదేశమున మీరాసనన్నారు. అప్పుడు జలేఖ యొకర్తయే కోటలోనికి పోయెను. పోయి పారసీకస్త్రీ గదిలోనికి వెళ్ళునప్పటికి ___ ఆమె నేరేమనుకొనెను?”

“ నీవు మోహించుకున్న సాబేగము నేను గాంచుచున్నాను.”

“ జలేఖ ఆ పారసీక స్త్రీ గదిలో నున్నప్పుడు పిశాచము మరల కనఁబడెను. ఈసారి స్త్రీ రూపమునఁ గాక తూర్పుదేశపు ప్రభురూపమున కనఁబడెను. ”

అది నమ్మఁదగిన విషయము కాదు. పురుషుఁడు జనానాలోఁ బ్రవేశించినాఁడని తెలిసిన యది పలుగురు చెప్పుకొనుచున్న పక్షమున నరేంద్రుఁడు రాజస్థానములోఁ గాని బంగాళములోఁ గాని బ్రతుకుట యరిది. “ కానీ, కథ కానీ ! ” యని యతఁడు మరల వృద్ధవానిని హెచ్చరించెను.

అనవుడు బాలకుఁ డిట్లనియె: “ ఆతూర్పుదేశ ప్రభువు చక్కని మొగము, గొప్ప మనస్సు కలవాఁడు. అతఁడు జలేఖను పట్టుకొని దయతో మాటలాడెను. కాని యాపారసీక స్త్రీ గొప్ప మంత్రశక్తి. ఆమె పిశాచముల భావముల మనుష్యుల భావముల కనిపెట్టఁగలదు. ఆమె యాప్రభువును జూచి ‘ నీవు గొప్పయోధుఁడవు, చక్కనివాఁడవు. కాని నీమనస్సు నీస్వదేశముపైనఁ నున్నది ’’ యని పలికెను.

తనకాళ్లదగ్గఱఁ గూర్చున్న వృద్ధవాని నోట వెడలిన యావిచిత్ర కథ విన్నతోడనే నరేంద్రుఁడు భయవిహ్వలుఁ డయ్యెను. దీపముల మంద కాంతిలో నతఁడా వృద్ధవానివంక పలుసారులు చూచి తనలో నిట్లనుకొనెను “ వీఁడు నిజముగా భిక్షుక బాలకుఁడేనా ? లేక యట్టి

వేసము వేసికొనెనా? పయికి మాటలాడినదానికంటె నెక్కువ విషయ మితనికిఁ దెలిసియుండునా? వీఁడు పిశాచములతో మాట్లాడి యీ సంగతులు తెలిసికొనెనా? లేక, జలేఖయే చెప్పెనా?"

అమాయకుఁడైన యాపిల్లవాని ముఖవైఖరిని బట్టి యేమనుకొనుటకు వీలులేక పోయెను. ఈలోకమునఁ దన కానందము నిచ్చు సారంగాను సరిజేసికొనుచు నాబాలుఁడు కూర్చుండెను.

"ఓరీ శ్నైము! నీకథ ముగించు. నడుమ ఆఁగుటకు వీలులేదు. తుదదాఁక నేవినియెద."

"స్వామీ! చెప్పవలసిన దంతగా లేదు. ఆతూర్పు ప్రభువు తెల్లని పొగరూపముగా మాయమైపోయెను. ఆరాత్రియే జలేఖ జనానాలో నుండి పారిపోయెను. పెద్దకొజ్జా మరునాఁడు నెత్తురు వరదలో దొర్లు చుండెను."

నరేంద్రుఁ డింతకంటె నెక్కువ వినఁజాలక గుడారము వెలుపల నంధకారములోనికిఁ బోయెను.

రాత్రి గాలి కొండలమీఁదనుండి, చెట్లమీఁదనుండి తీవ్రముగ వీచు చుండెను. చుక్కలు మినుకు మినుకుమని వెలుఁగుచుఁ జీకటిం జూపఁ గలిగెను. కావలివాండ్రు గుడారమునకుఁ గొంచెము దూరముగాఁ దాముండవలసిన చోటనుండిరి. ఆభిక్షుక బాలకుని నోటనుండి నరేంద్రుఁ డదివఱ కెన్నఁడు వినియెఱుఁగని యద్భుత గానము గుడారములో నుండి వినఁబడెను.

నిశ్శబ్దమయిన యారాత్రి యాగానము చక్కఁగా వినఁబడెను. అరగంట తరువాత నతఁడు మనస్సు కుదురుపఱుచుకొని గుడారముఁ జొచ్చి బాలకుని దగ్గఱఁ గూర్చుండఁ బెట్టుకొని యిట్లనియె.

"కుఱ్ఱవాఁడా? నీ సంగతిగాని, నీ భూతపిశాచముల సంగతిగాని నా కర్థమగుటలేదు. కాని నేనొక్కమాట చెప్పెద. జాగ్రత్తగావిను!

అది నీ మేలుకొఱకే. నీకు కొంచెము తెలిసియుండవచ్చు; చాల తెలిసియుండవచ్చు. నీవీరాత్రి నాతో జెప్పిన సంగతులు మఱొకచోట జెప్పితివా నీనాలుక కోసివేయుదురు. ఒకప్పుడు నీతల పడిపోవచ్చును. తూర్పుదేశ ప్రభువు జనానాలోఁ బ్రవేశించినాఁడన్న కథ మఱచిపో. చక్రవర్తియు, కొడుకులుదప్ప మఱెవ్వరు జనానాలోఁ బ్రవేశించుటకుత్తరవుండలేదు. భూత పిశాచములు పొగరూపున నూఁగుచుండునన్న మాటకూడ మఱచిపో. ఇటువంటి వెఱ్ఱివెఱ్ఱి కథలు చెప్పినవారికి నివఱకు చాల ప్రమాదములు జరిగినవి. యుద్ధములో గాయపడిన తూర్పుదేశపు ప్రభు వొకఁడు రాజభవనమునకు రాఁగా, నీవిప్పు డెవతెనుగురించి చెప్పుచున్నావో ఆ తార్తారపిల్ల వానికి ఉపచారము జేసెను. అది శౌర్యముగలది. మంచిది. నమ్మదగినది. కొందఱు దానిమీఁద నేవో కొన్ని నిందలు మోపియుందురు. అవి వట్టియబద్ధములు గావున నమ్మకుము. తార్తారుపిల్ల స్వాతంత్ర్యముగా బ్రతుకవలెనను కోరిక కలిగియున్నది. తూర్పు దేశప్రభువు కష్టములోనున్న మాఱఁగమే మూఁడు దానికైనను జేసినట్లే, దానికి సాయముజేసెను. జరిగినదింతే. ఆమెను గురించి వారు చెప్పిన యితరవిషయమంతయు కల్పితకథ. ఇతరులకుఁ దెలిసిన విషయము నీకుఁ దెలిసినచో భయములేదు. జలేఖకు సాయము జేసిన తూర్పు దేశపు ప్రభువును నేనే."

ఆబాలకుఁడు నరేంద్రుని మాటలువిని పరవశుఁడై మెండై యుత్సాహముతో నిట్లనియె: "అయ్యా! నేను మిమ్ము నమ్మితిని, ఏమన సత్యమనునది మీ మొగమున వ్రాసియున్నది. అది మీమాటల వల్లనే తెలియుచున్నది. ఆఁడుదానికిఁగాని, మగవానికిఁగాని మీరు ద్రోహము చేయుదురని నేను నమ్మను."

"కుఱ్ఱవాఁడా! నీకు తెలియని విషయములను గురించి మాటలాడుచున్నావు. కాని నీమాటలు నాచెవుల కింపుగానున్నవి. నేనిప్పు

తప్పులు చేసియుండవచ్చును. ఆతప్పులలో నన్ను నమ్మిన యాడుదానిని మాత్రము మోసపుచ్చిన తప్ప నేనెప్పుడు జేసియుండలేదు. నాచిన్నప్పుడు నేనొక తెరు వలచితిని. అది జ్ఞాపకముండుటచేత నే నేనిట్టి తప్పు చేయకుంటిని."

అత్తఱి నరేంద్రుని కంఠస్వరము చాల మందముకాఁగా గుసగుసలాడినట్లు కొంత జెప్పి పిమ్మట చిఱునవ్వు నవ్వి యిట్లనియె: "నీవు పెద్దవాఁడవైన తరువాత నిట్టి విషయములు నీకర్థమగును, నీవెట్టి తప్పులు చేసినను న్యాయమైన మనిషివి కమ్ము."

అమాయకుఁడైన యా పిల్లవాఁడదివిని యజమానుని వంక జూచి యమాయక పద్ధతినే యిట్లనియె.

"స్వామీ! ఈ సంగతులు నాకర్థమగును. మగవాండ్రు తాము వలచిన యాఁడువాండ్రను పెండ్లియాడుదురు. కాఁబట్టి? మీరు వలచిన కన్యను మీ రెందుకు పెండ్లియాడలేదు?"

అనవుడు నరేంద్రుఁడు నవ్వుచు నిట్లు బదులుచెప్పెను; "క్రొత్తసంగతులు తెలుసుకోవలెనని నీ కెంత కుతూహలమున్నదిరా పిల్లవాఁడా! కాని, యప్పటి కామె చిన్నపిల్ల. అమాయకురాలైన యామెకు నా భావము తెలియలేదు. ఇప్పటికామె నాకన్న మంచివానిని, గొప్పవానిని పెండ్లిచేసికొని యుండును; నేను లోకములో మఱియే స్త్రీని వలచి యుండలేదు."

అప్పుడు తగ్గిపోవుచున్న దీపము నెగసన ద్రోయుటకు బాలకుఁడు లేచెను. కాని, దీప మారిపోయెను. గుడార మంతయు గాఢాంధకారమయమయ్యెను.

చాలసే పిద్దఱుఁ బలుకక యూరకుండిరి. ఎట్టకేలకు బాలకుఁడు మందస్వరముతో నిట్లనియె—"అయ్యా! అర్ధరాత్రమైనది. ప్రభువు వారిసెలవైనయెడల పోయి పండుకొందును."

"వెళ్ళునాయనా! సుఖముగా బ్రతుకుము. నీ వేఁపాపమును మావల్ల పుచ్చుకొనవు గనుక, యాశీర్వచనములె నీకిచ్చుచున్నాను."

"స్వామీ! దేశద్రిమ్మరికి లోకములో కష్టములుండవు. నే నెన్నో చోటుల కరుగుదును. ఎందఱినో కలిసికొందును. నే నేనైన నీవద్దనుండి రాయబారములు ఎవరికైన తీసికొని పోవలసియున్న వేమో చెప్పుఁడు!"

"అబ్బాయీ! లేవు."

"బికనీరు రాజుగారు త్వరలోనే యాగ్రానగరమునకు పోవుదురు. ఆయనకుఁగాని, అంతఃపురములో ఆయన యెఱిఁగిన మఱియొకరికిఁ గాని తెలుపవలసిన వర్తమానము లున్నవా?"

"లేవు. నేనంతఃపురములో నెవ్వరి నెఱుఁగను. అక్కడ నున్నన్ని నాళ్లు నేను జబ్బులోనే యుంటిని. ఐనను నాజబ్బులో నన్నెంత దయతోఁ జూచి సంరక్షణముజేసిన యా పిల్లను మాత్రము చూడవలెనని యున్నది. ఆ తార్తాకపిల్ల స్వాతంత్ర్యురాలై సుఖముగా నున్నదన్న మాట వినవలెనని యున్నది."

"మీరు మనసార జనేఖను జూడవలెనని కోరినయెడల చూడ వచ్చును."

"నీ యభిప్రాయ మేమిటి?"

"మఱచిపోక తలఁచుకొనుచున్నయెడల దూరమందున్న వారి వద్దనుండి వార్తలు వచ్చుచుండును."

"నీమాటలు చిత్రముగా నున్నవి. పిల్లవాడా! నాకర్థమగుటలేదు."

"ఒకప్పుడు మహాయోధుఁ డొకఁడొక స్త్రీని రక్షించెను. చాల కాలము తరువాత సతి యొంటిగా నున్నప్పు డామెదగ్గఱకుఁబోయి యూరడించి సంతోషపెట్టెను. ఎందుచేత? మఱచిపోలేదు గనుక."

"ఇది నీ పిశాచ కథలలో నొకటా యేమిటి? దూరమందున్న వాండ్రను మనము చూడఁగలమా?"

"దేహము విడిపోవుచున్నప్పుడు మనస్సు చూడఁగలదు"

"సరే! నీవు పూర్వపు కథలు పాడిచినట్లు మాటాడుచున్నావు. అది నే సరిగాఁ దెలిసికొనలేను! పిల్లవాఁడా! వెళ్లు. సంచారములలో నీకు సుఖమగుఁగాక! నీ వృత్తిలో నీకు జయమగుఁగాక! నీ వెప్పుడైన జలేఖను గలిసికొన్న, పక్షముగ జబ్బులో నుపచారముచేసి ఆపదలో నుండి రక్షించి, కాపాడిన యా శౌర్యవంతురాలిని, మంచిహృదయము గలదానిని నరేంద్రనాథుఁడు కంఠములో ప్రాణముండఁగా మఱచి పోఁడని చెప్పు. బ్రతికియుండఁగా నే నామెను కలిసికొనుట సంభవింపదు కాని యామె దయ నా హృదయములో నెప్పుడు జ్ఞాపకముండును."

అంతట నిద్దఱు మాటాడక యూరకుండిరి. జెన్నైడు మాటలలో కంపము గనఁబడె...

"ఆమెయు నిన్ను మఱచిపోలేదు. పురుగు నంట వెంటనగిలినట్లు జలేఖ తెలియకుండ, కనఁబడకుండ, కొండలనక గుట్టలనక, యడవి యనక పట్టణమనక నెల్లచోట్లు తిరిగి నిన్ననుసరించి వచ్చినది. దాసియైనను ఆమె యూఁడిగ గనుక యామె హృదయము జాలి గలిగి యున్నది. ఆ ముదాని విశ్వాసమూర్తి యున్నది. ఆమె యిఁక నిన్ను గొన్ని సంగతులు తెలుసుకొనవలెనని తత్తరపడుచున్నది. అవి యీ రేయి తెలిసికొనఁగలవు. భగవంతుఁడే విడఁదీయును. భగవంతుఁడు సర్వశక్తుఁడు. ఎవరిని నీవు వెదకికొనుచున్నావో పున్నమినాఁటి యుత్సవములో నీ వనితను మధురలోఁ గలిసికొనఁగలవో, యామెనుండి భగవంతుఁడు నిన్ను వేఱు చేసినాఁడు. జలేఖ తన స్వదేశ పర్వతములను జ్ఞాపకముంచుకొన్నట్లు ఆమెను నీవు జ్ఞాపకముంచుకో. ఆమె విడిపోవును. కాని, తార్తాగశాల యుపకార మెన్నడు మఱువను. జలేఖ మిత్రు నెన్నఁడు మఱువదు. శుభమగుఁ గాక!"

ఆ కంఠమును గుర్తుపట్టి తాను విన్న స్త్రీ కంఠ మగుటచే నగేంద్రుం డది విని యద్భుత రసమగ్నుం డయ్యెను. కాని సుడారము నిశ్శబ్దమై యంధకార బంధురమై యుండెను. జెనెమొసు వెళ్ళిపోయెను.

౨౮

నవరోజా యుత్సవము వచ్చెను. అది ప్రతియేఁడు సంవత్సరాది నాఁటి రాత్రి జరుగు నుత్సవము. రాత్రియైనతోడనే యాగ్రాలోని రాచనగరు దీపాలి శోభాయమానమయ్యెను. చంద్రకాంతము స్ఫటిక శిలానిర్మితములైన భవనములనిండను, భూములనిండను వెండిపిండి పోసినట్లు తన కాంతులు వెదజల్లెను. అంగణముల స్తంభములు తీఁగలతోను, తోరణములతోను సింగారింపఁబడెను. ఫవ్వారాలు గుత్తులు సమాను నాట్యముగా మనోజ్ఞముగా జలబిందువులను ముత్యములట్లు చిమ్ముచుండెను. సుగంధ తైలపూరితములైన దీపములు లెక్కలేనన్ని నవ్యాకములనుండి వెలుఁగుచు, పొదరిండ్లలో నుండి తొంగి తొంగి చూచుచుండెను. మేనుల నిండ వెలలేని నగలు దాల్చిన చక్కని చిన్నసానులు గుంపులు గుంపులుగా స్ఫటికశిలలతో తాపటము చేసిన చప్టాలమీఁదను జేరి, గలగల నవ్వుచు మేలమాడుచు మోదము నొందుచు విహరించుచుండిరి.

ఈ యుత్సవమునాఁటి రాత్రి పూర్వాచారమును బట్టి యంతఃపురము లోపల నొక వేడుకబజారు జరుగును. ఉమ్రావులయొక్కయు, మన్సబుదారులయొక్కయు, రాజులయొక్కయు భార్యలు సరుకులు తెచ్చి యంగళ్ళలోఁ గూర్చుండి యమ్ముచుందురు. రాణులు బేగములు వెలకు సరకులు గొనుచుందురు. మెడలు వంగిపోవునట్లు రతనాలు చెక్కిన మేలిమిబంగారు నగలు ధరించిన గొప్పగొప్ప స్త్రీలు, ముకమలుటోపీనో, సన్నదువ్వలువ రుమాలునో బేరమాడి కొనుట కెంతో పెనగులాడి

తమలోఁదాము నాగులాడుదురు. రాణి యెవ్వరైన కొనఁబోయినప్పుడు సరకు మంచిదికాదని పెదవి విఱిచి, వెలతగ్గింపవలెనని బేరమాడు చుండును. అంగడిలోఁ గూర్చున్న గొప్పపడఁతి సరకుఁగొనవచ్చిన రాణియొక్క పిసినిగొట్టుతనమునకు నవ్వి యెగతాళిజేసి, తక్కువ వెలకు సరకులు కావలసినయెడల మఱియొక దుకాణమునకుఁ బొమ్మని కసరుచుండును. పరిహాసోక్తులు, చమత్కార సంభాషణములు, మొద లగునవి యాబేరమునకు మెరుగుపెట్టుచుండును. అందఱు స్త్రీ జనము నకుఁ బ్రియముగా బేహారపు వివాదములు పడుచుందురు. బేరము కుదిరిన తరువాత నదియొకప్పుడు వెల దమ్మిడీకంటెఁ దక్కువైనను సరే—కొనవచ్చిన విలాసవతి పొరబాటుచేఁ బొఱవైచినట్లు, దుకాణము మీఁదఁ దానియ్యవలసిన వెలకుఁ దోడుగాఁ గొన్ని బంగారు నాణెము లను వదలిపెట్టి తానుకొన్న వస్తువును గర్వముతోఁ దీసికొని పోవు చుండును.

ఈ యాచారము జనసమ్మతమయ్యెను. పలువురు గొప్పయింటి పడఁ తులు పాదుషా నగళ్ళలఁ బ్రవేశించుటకును, జనానా స్త్రీలతోఁ బరిచ యము చేసికొనుటకును, నీ బజారు మంచి యవకాశము గలుగఁ జేసెను. మహమ్మదీయ ప్రభువులు చక్రవర్తి భార్యల పరిచయము గలిగించు కొనుటకును, వారి యనుగ్రహము సంపాదించు కొనుటకును దమ కూఁతులను, భార్యలను నీ బజారుకుఁ బంపుచుండిరి. నగరులోని రాజు లకు, బేగములకుఁ దమ్మొఱఁగించుకొనుట కిదే యవకాశమని హిందూ రాణులుగూడ నీబజారునకుఁ బోవుచుండిరి. పలుమాటలేల! పూర్వపు సమావేశములలో నెందును లేనంతగా నీ సమ్మేళనమున దేశములోఁ బేరు ప్రతిష్ఠలు, వన్నెవాసియుఁ గన్న నెలఁది మిన్న లందఱు నొక్కచో గానఁబడుచుండిరి. ఈ బజారునకుఁ బాదుషా యొక్కఁడు మాత్రము రావచ్చును. మఱియేపురుషుఁడు రాఁగూడదు. అందుచే నతఁడు తది

తెర సమయములం దనకుం జూడవీలులేని నారీరత్నములను జూచి వా రెవరో తెలిసికొనుటకు నవకాశము గలిగి యుండెను.

అక్బరు నిండుజవ్వనమున నున్న కాలమున నీయవకాశముం బురస్కరించుకొని పరపురుషుని మొగముజూడని రాజకన్యకలను సందర్శింప వలెనని కుతూహలపడి యంగళ్లకడకుం బోవుచుండినట్లును, నాతని కంటంబడకుండ సిగ్గుచే ననేక శుద్ధాంతకాంత లంగళ్లు విడిచి, తొలంగి యావలకుం బోవుచుండినట్లును నగరులోం గొన్ని కథలు కలవు. అక్బ రిప్పటికి వృద్ధుండు, కవయిత్రియైన తన రాణి సలీమా బేగము వెంట రాంగ, నతండు రాజకీయ వ్యవహారములను మఱచిపోయి, కొండొక సేపు మెల్ల మెల్లగా నొక యంగడినుండి యొక యంగడికిం బోవఁజొచ్చెను. చమత్కృతిగలుగ యుత్సాహము గలిగించు నీమీనబజారం దక్బరుకు మిక్కిలి ప్రతి; ఆస్థానజనులకిది యానందకరము, ఆమె మహారాజ్ఞియగుటచే లోకములో నామె 'మాక్షి' యను పేరుబెట్టు కొని కవిత్వము బ్రకటించెను. మాక్షీయనంగా, చాటుపడంతి. అంబరు రాజకుటుంబమునుండి వచ్చిన యొక స్త్రీ యంగడిలో విక్రయమునకుం బెట్టిన బంగారుకంకణ మామె దృష్టి నాకర్షింప నీమెమహారాణి భర్తను విడిచి యుగ బేరమాడుట కక్కడకుంబోయి యిట్లనియెను.

"ఓ రాజపుత్ర సుందరీ! నాకాలములో సంగళ్లలోం గూర్చుండి విక్రయింపవచ్చిన రాజపుత్ర కాంతల నెందఱినో చూచితిని. కాని, వ్యాపారములో నీయంత తెలివైన దానిని జూడలేదు. ఈ కంకణము ముప్పదివరాల కిమ్మతుగలదా? చెప్పు. ఇది పటవరహాలయిన నుండను. రాజస్థానములో సంధిస్థమైన తరువాత నక్కడి కడియములు చౌకనై నవి. ఎఱుంగుదువా?"

"సంధిస్థమైనదని యనుచున్నారా, మహారాణీ! అంబరుకు మీవారు నకు నడుమ నెత్తురుటేరులు పాఱుచున్నవి. ఈ సంధిగట్టులు దాని నాప

లేవు. బంగాళమునుండి మానసింగు రాజు రాసీ. అంబరు కడియము లెంతప్రియమునుగా నమ్ముచున్నారో చూతువుగాక ! మీరు చౌకనగలు తప్ప నిటువంటివి చూచియుండరు ; మఱొక దుకాణము మీఁదికి వెళ్లండి. మీ సొమ్మునకుఁ దగిన సరుకులక్కడ దొరకును. ”

“ అడవికోడి నెమలిని జూచువఱకు తానే గొప్ప పక్షినని గర్వించును. అంబరుస్త్రీలు, పురుషులు పైపై మెరుగులు గల తమ బంగారు సరుకులే మంచివని, ఆగ్రాలో మేలిమి బంగారు సరుకులు చూచువరకు భావించుచుందురు. కాని, అంబరు, ఆగ్రా మిత్రములు. అంబరు రాజైన మానసింగు సొమ్ము విశ్వాసముతోఁ గొలిచెనని మేమెఱుఁగమా ? పండ్రెండు వరహాలిచ్చెద నేమందువు ? ”

“ ఔనౌను, క్రొత్తరాణా తన పూర్వులవలె సిసలుఁ గూర్చుకొని చిత్తూరు ముట్టడింపఁబోయి నప్పుడు మీ యంబరు మహారాజు మరల కావలెను. బికనీరు రాజును, బంగాళమునుండి వచ్చిన జమీందారుఁడును తాత్కాలపుసంధియొకటి కచ్చా పచ్చాగా చేసినను, అంబరు—మేవారు రాజులకు విరోధము రక్తముతోనే పుట్టినది. ఈకడియము మీరు ధరింపఁగోరుదు రేని, మీసంచిలోనున్న పక్షమున ఇరువదిరెండు వరహాలిచ్చి పుచ్చుకొనుము. సంచి తేలికగానున్నది. అంతసొమ్ము లేదేమో ? ఇరువదరెండు వరహాలన్నమాటేగాని, ఈ బేరములో నాకర్ధవరహాయైన లాభము మిగులదు. ”

“ ఎంత మోసకత్తెవమ్మా నీవు ! అర్ధవరహాయైన లాభముండ దనుచున్నావా ? పైమెరుపులుగల ఈ కడియము వారెవరైన నీవు చెప్పినవెలకుఁ గొందు రేని ఈ బేరములో నీ కిరువది వరాలకంటె నెక్కువ లాభముండును, రా. రా. సబబుగాఁ జెప్పు ధర అంబరు స్త్రీలన్న నాకు మిక్కిలి యిష్టము. మానసింగు మేనత్తయైన అంబరు రాణికి నామీఁద చాలదయ. ఆమె వైద్యులే బంగాళా జమీందారు

గాయపడి యొడలు తెలియక వచ్చినప్పుడు వానిజబ్బు కుదిర్చితి. పదియేను వరాలకిచ్చెదవా? ఔనో కాదో వెంటనే చెప్పు ? నేనింకను వెలగలసుంకులు కొనవలెను పై మెరుగులుగల నివస్తువుల కొఱకు చాలనే పిచ్చట నిలువఁజాలను. ”

“ బంగాళా జమీందారుఁడు తనకు రాణిగారు చూపిన దయకు మంచి ప్రత్యుపకారము చేసినాఁడు. నగరులో మిక్కిలి యందకత్తె యైనబానిసను లేవఁదీసికొని పోయినాఁడు. అది తార్తారపిల్ల గూడ. అతఁడో హిందువుఁడు. అమ్మా ! బంగాళదేశములోని జనులు విచిత్రపు మనుష్యులు. అక్కడ స్త్రీలు రవికెలు తొడుగుకొనరు. చీరలు మాత్రము కట్టుకొందురు. మగవాండ్రు తలపాగ చుట్టుకొనుట నైన నిప్పటికి నేర్చుకొనలేదు. అమ్మా! మీదారిని మీరు వెళ్లండి. ఈకంకణము మీకు పనికిరాదు మీసంచిలో నిరువదియైదు వరహాలుండినగాని మీకిది దొరకదు. అంతమట్టుకు లేదేమోయని నాసంశయము.”

“ ఇంతకంటె నెక్కువ న్యాయముగా విక్రయించు దుకాణమునకు పోవలెను. ఆదుంగడిలో చీరెకట్టుకొని యొకపడంతి యమ్ముచున్నది; ఈరాజధానినగరమున కామె బంగాళమునుండి యేమైన వింతనగలు తెచ్చినదేమో చూడవలెను. ”

“ ఔనౌను! ఆబంగాళా స్త్రీ కొంచెము వెలకు వెండి తొడవస్తువు లమ్మగలదు. అవేవో పుచ్చుకొనండి. అవి సత్తు యొక్కలవని తెలిక. సన్న దువ్వలువలలోను, వెండిపనులలోను బంగాళీలు చాల జాణలన్నమాట నేను కాదనను. కాని, ప్రశస్తమైన బంగారుమలామా వస్తువులు కావలెనన్న అంబరుపే కొనవలెను. నేను కడపటిమాట చెప్పెద వినండి ! ఇరువది వరహాలిచ్చితిరా కంకణమిచ్చెదను. అంతసొమ్ము మీసంచిలో లేనియెడల మీభర్తగారి నడుగుడు. అదె ! వచ్చుచున్నారు. ” అని యా రాజపుత్రస్త్రీ మేలిముసుగు దిగవేసికొనెను. ”

"ఆహా! నాకాణి కవిత్వము చెప్పుటమాని, ప్రపంచ వ్యవహారములోబడి యీ సరకులపై దృష్టినిల్పినదా? కాని, ఆయంగడిమీద నున్న పడతి యంబరు స్త్రీయని నాయూహ. నాయూహ నిజమైనచో బేరమునకు మంచి నెఱజాణ దొరికినది. ఆగ్రా ఖజానాలోనుండి బంగారు లాగివేయుటకు అంబరు స్త్రీలు మిక్కిలి గట్టివారు."

"దేవా! అట్లాగే, అంబరు పురుషులు గట్టి చేతిపట్టుగలవారు; అంబరు స్త్రీలు మంచి మాటనేర్పు గలవారు. పదివరహాలైన చేయని యీ లక్షణమున కీమె యిరువది వరహాలు తెమ్మనుచున్నది. నేను వెట్టిదాననై పదియేను వరహాల కిమ్మంటిని. ఓమహాచక్రవర్తీ! అంబరు కాంతలతో బేరమాడునప్పుడు మిక్కిలి జాగ్రత్త. ఆనల్ల కన్నులకు, ఆగడుసు మాటలకు, మీరు సామ్రాజ్యమంతయు బేరములో గోల్పోవలసి యుండును."

"రాజపుత్రీసుందరీ! ఇందు కేమందువు" అని చక్రవర్తి యడిగెను.

అనవుడు స్ఫటికపు నేలమీద చూపులు నిలిపి, గరువముతో నారాజపుత్రాంగన యిట్లుత్తరము చెప్పెను:—"మహాప్రభూ! ఆగ్రా ఖజానాలోని బంగారము కొంత యెప్పుడైన నంబరు చేరినయెడల, అంబరులోని ఉక్కు ఎక్కువ తరుచుగా నాగ్రాలో కావలసియుండును. అంబరు స్త్రీలకు చురుకు నాలుకల నుపయోగించుటలో నేర్పుగలుగునుగాని—అంబరు పురుషులు సన్నని యీటెల నుపయోగించుటలో మిక్కిలి ప్రౌఢులు."

"రాజపుత్రీసుందరీ! చక్కగా జెప్పితివి. సామ్రాజ్యమునకు రాజపుత్రులు చేసిన సేవ నక్బరెన్నడు మఱువఁడు. మంచిదానవు. దీని నిజమైన వెలయెంతో చెప్పు? మంత్రకత్తెలవంటి రాజపుత్రసుందరులు మాహృదయము నెల్లప్పు డపహరించుచున్నారు. మా బంగారమైనను మాకు విడిచి దయజూడుడు."

నెఱజాణయైన యా రాజపుత్రసుందరి వెనుకటివలె మరియాదగా నిట్లుత్తర మిచ్చెను:—"మహాప్రభూ! దేవరవారి నగరును భటులు లెస్సఁగా గాచుచున్నారు. మంత్రగాండ్రుగాని, సూత్రకర్తలుగాని దొంగిలించుట కవకాశము లేదు. కానైతే—"

"కల్యాణీ! భయపడకు. నీమనసులోనున్న దేమో చెప్పు. కానైతే అంటివి. అదేమిటి?"

అనవుడు రాజపుత్రసుందరి చిఱునవ్వు నవ్వి యిట్లనెను! "కానైతే రత్నరాశి కధిపతియైన రాజు నీచహ్యాగయము గలవాఁడైన నప్పుడప్పుడిది జరుగుచుండును."

అనవుడు సలీమారాణి యిట్లనెను:—"ప్రియురాలా! ఈకంకణమునకు మఱియైదు వరహాలు. నీవు నిజము చెప్పితివి. ఈకంకణమునకు కిరువదివేలవరహాలు పుచ్చుకో. తమ చక్రవర్తియెదుట మంత్రులు, సామంతులు పలుకలేని సత్యమును నీవు పలికితివి."

అంతట నక్బరు నవ్వుచు నిట్లుపలికెను:—"ఇది యంతఃపురములో రాజద్రోహముగాదా? స్నేహముగా రాజపుత్రసంస్థానమునుండి యొక యంగనవచ్చి చక్రవర్తిమీఁద నిందవేయుచున్నది. ఆకుట్రలో మారాణిగారే చేరుచున్నది. తమ ప్రియురాండ్రను నిరంతరము మెప్పించుటకై ప్రయత్నములు చేయుచుండి పురుషుల గుణములు మెచ్చుకొనుచు నీవొక్కమాటయిన నాడలేవా? నీవు కవితాదేవతా ప్రతికవు గదా!"

ఆకవయిత్రి భర్తృవచనమువిని చిఱునవ్వు నవ్వి తలయూఁచి వెంటనే కొన్ని పద్యములతో నుత్తరమిచ్చెను.

సలీమాబేగము వెంటనే రచియించి పద్యములు చదువుచుండఁ జాలమంది పడఁతులక్కడ గుంపుగూడి చదువుట ముగిసినతరువాతఁ జక్రవర్తి పరాభవమునకుఁ జప్పటలుగొట్టి నవ్విరి.

చక్రవర్తియు వారితోఁ గలిసి నవ్వి "నాయందు కొంచెము దయయుంచండి! రాజపుత్రియు, మొగలాయిపడఁతియుఁ గలసి తాఁకిన యెడల నెవ్వరు కాఁచుకొను శక్యముగాదు. హిందూస్థానములో నిది యిట్టిదేయని ప్రతాపసింగు కనిపెట్టెను అందు నాఁగరులో నేఁడు నేను కనిపెట్టితిని." అని చక్రవర్తి యచ్చోటునుండి మూవలకుఁ దొలఁగి పోయెను.

"హా సంతోషమైన మోహనాంబరకళ్యాణి! ఇదిగో నీ కిరువదివరహాల నిచ్చుచున్నాను. మన యిద్దఱము కలిసి యీవఱకెవ్వడు పగవానికి భయపడి పాఱిపోవని శత్రువును పరిగెత్తించినాము." అని యిరువది వరహాలుగల సంచి యామె చేతిలోఁబెట్టి యిఁక వెంటఁ బోవలెనను తొందరతోఁ గుఱ్ఱమును బట్టుకొని వెళ్ళిపోయెను.

వెంటవెళ్ళి సలీమాబేగము నవ్వుచు భర్తతో నిట్లనియె; "అయ్యా! మీరెక్కడో యుండకుండుకొన్నను ఆయంగడిలో తూర్పుదేశమునుండి వచ్చిన యొక యంగన నందు లభ్యమగుచున్నది. ఆమె తెచ్చిన తూర్పు దేశపు సరకులు జూచుటకైన—లేదా యామె సుందర ప్రాచ్య దేశ ముఖమైన—జూచుటకయిన మీరక్కడే యుండవలెననుకొన్నాను."

"ఊరుకో ఊరుకో! నిర్దయురాలా! ఊరుకో. క్రొత్తవాండ్ర యెదుట మగనిని నీచపఱుపకు. చక్రవర్తికి తననగరులో గౌరవము లేకపోయినను తూర్పుదేశపు జనులవల్ల నిప్పటికిని కొంతగౌరవము పొందుచున్నాను. ఓ చక్కని యూస్థానుపడఁతీ! నీవెవతవు? ఆ సుందర విశాల నేత్రములను నేను మున్నొకసారి చూచియుంటినని జ్ఞాపకము. వింతవేషముతో వచ్చిన యీ క్రొత్తయువతి యెవరు? నాకగపడకుండ నీ వామెను దాచుచున్నావేమి?"

అనవుడు వినయముతోఁ జక్రవర్తికి సలాముచేసి యా యాఫ్ఘను యువతి యిట్లు మనవిచేసెను; "మహాప్రభూ! నాకిది యెంతో గౌర

నెఱజాణయైన యా రాజపుత్రీసుందరి వెనుకటివలె మరియాదగా నిట్లుత్తర మిచ్చెను:—"మహాప్రభూ! దేవరవారి నగరును భటులు లెస్సగా గాచుచున్నారు. మంత్రిగాండ్రుగాని, సూత్రకర్తలుగాని దొంగిలించుట కవకాశము లేదు. కానైతే—"

"కల్యాణీ! భయపడకు. నీమనసులోనున్న దేమో చెప్పు. కానైతే అంటివి. అదేమిటి?"

అనవుడు రాజపుత్రీ సుందరి చిఱునవ్వు నవ్వి యిట్లనెను! "కానైతే రత్నరాశి కధిపతియైన రాజు నీచహర్మ్యాగ్రయము గలవాడై నప్పుడప్పుడవి జరుగుచుండును."

అనవుడు సలీమారాణి యిట్లనియె:—"ప్రియురాలా! ఈకంకణమునకు మఱియైదు వరహాలు. నీవు నిజము చెప్పితివి. ఈకంకణమునకు నిరువదివరహాలు పుచ్చుకో. తమ చక్రవర్తియెదుట మంత్రులు, సామంతులు పలుకలేని సత్యమును నీవు పలికితివి."

అంతట సక్బరు నవ్వుచు నిట్లుపలికెను:—"ఇది యంతఃపురములో రాజద్రోహముగాదా? స్నేహముగా రాజపుత్రసంస్థానమునుండి యొక యువతి వచ్చి చక్రవర్తిమీఁద నిందవేయుచున్నది. ఆకుట్రలో మహారాణిగారే చేరుచున్నది. తమ ప్రియురాండ్రను నిరంతరము మెప్పించుటకై ప్రయత్నములు చేయునట్టి పురుషుల గుణములు మెచ్చుకొనుచు నీవాక్యమాలాటమున నాడతివా? నీవు కవితాదేవతా పుత్రికవు గదా!"

ఆకవయిత్రి భర్తృవచనమువిని చిఱునవ్వు నవ్వి తలయూఁచి వెంటనే కొన్నిపద్యములతో నుత్తరమిచ్చెను.

సలీమాబేగము వెంటనే రచియించి పద్యములు చదువుచుండఁ జాలమంది పడఁతులక్కడ గుంపుగూడి చదువుట ముగిసినతరువాతఁ జక్రవర్తి పరాభవమునకుఁ జప్పటలుగొట్టి నవ్విరి.

చక్రవర్తియు వారితోఁ గలిసి నవ్వి "నా పాదము కొంచెము దయ యుంచండి! రాజభక్తియు, నెమ్మలాయిపడఁతియుఁ గలసి తాఁకిన మోటు నాకు దెబ్బ తాఁకుకొను శక్యముగాదు. హాల్దీఘట్టములో నిది యెట్టిదేయగు ప్రతాపసింగు కనిపెట్టెను అల నాఁగయులో వేఁడు నేను కనిపెట్టితిని." అని చక్రవర్తి యచ్చోటునుండి మావలకుఁ దొలఁగి పోయెను.

"హా! పాత్రైన మా యంబరుకళ్యాణి! ఇదిగో నీ కిరువదివరహాల నిచ్చుచున్నాను. మరి మద్దెల కలిసి యువజాకెవ్వడు పగవానికి భయపడి పాఱిపోవని శత్రువును గుఱుగెత్తించినాడు." అని యిరువది వరహాలుగల సంచి యామె ముందఱబెట్టి యామెవెంటఁ బోవలెనను తొందరగాఁ గంబళమును బట్టుకొని వెళ్ళమఱచెను.

వెంటవెళ్ళి సలీమా బేగము నవ్వుచు భర్తతో నిట్లనియె; "అయ్యా! మీ రెక్కడే యుండవలసినను ఆయంగడిలో తూర్పుదేశమునుండి వచ్చిన యొక యువతి నాకు లభ్యమైనది. ఆమె తెచ్చిన తూర్పు దేశపు సరకులను జూచుటకైన—లేదా యామె సుందర ప్రాచ్య దేశ ముఖమైన—జూచుటకైనను మీ రక్కడే యుందురనుకొన్నాను."

"ఊరకో ఊరకో! నిర్దయురాలా! ఊరకో. క్రొత్తవాండ్ర యెదుట మగనిని నీచపఱుచకుము. చక్రవర్తికి తననగరములో గౌరవము లేకపోయినను తూర్పుదేశపు జనులవల్ల నిప్పటికిని కొంతగౌరవము పొందుచున్నాఁడు. ఓచక్కని యూష్ణసుందరీ! నీవెవరవు? ఆసుందర విశాల నేత్రములను నేను మున్నొకసారి చూచియుంటినని జ్ఞాపకము. వింతవేషముతో వచ్చిన యీక్రొత్తయువతి యెవరు? నాకగపడకుండ నీ వామెను దాచుచున్నావేమి?"

అనవుడు వినయముతోఁ జక్రవర్తికి సలాముచేసి యా యూష్ణ యువతి యిట్లు మనవిచేసెను: "మహాప్రభూ! నాకిది యెంతో గౌర

వసు. నన్ను మీరు గుర్తించుట నా భాగ్యము. నేను మీ యంతఃపుర ములో చెలగిన దాసనే. మా కుటుంబము మీ యనుగ్రహముచే వర్ధిల్లి నది. దేవరవారు మా యన్నగారైన షేరాఫ్ఘనునకు బంగాళములో గొప్పజాగీరు దయచేసినారు. దేవరవారికి కతఁడు సలాములు బంపి నాఁడు ఆతని భార్య మెహరున్నీసా కూడా సలాములు చెప్పుకొన్నది.”

“షేరాఫ్ఘనుఁడు శూరుఁడు, తగినవాఁడు. ఎంతగొప్ప జాగీరిచ్చి నను అతని ప్రజ్ఞకు తగదు. దేవుఁడతని కింతకన్న గొప్పమేలు చేసి నాఁడు మహాసుందరియు, పతివ్రతయునైన భార్యను ప్రసాదించి నాఁడు.” అని యక్బరు బదులుచెప్పెను.

“దేవుఁడు చక్కఁగా నాలోచించినాఁడు. ఆమె కన్నులలో ప్రమాద మున్నదిగనుక దేవుఁ డామె నా గ్రామమునుండి పంపివేసినాఁడు.” అని తనలోఁ దాననుకొనునట్లామె గొణుగుకొనెను.

“తెలివితక్కువ పిల్లా! చాలు చాలు, ఊరుకో. నడిబజారులో నట్టి విషయములు ముచ్చటింపఁగూడదు. నీ క్రూర నేత్రములలోఁ గూడ ప్రమాదమున్నదని నా యభిప్రాయము. చక్కని పడుచువాని నొకని నీకొఱకుఁ గూడఁ దెచ్చి మంచిజాగీరుతో గూడ నిన్ను వానికంటఁ గట్టినచో నీవల్లగూడ చాల మేలు గలుగవచ్చును. నా సైనికులు పడ మట పారసీకులను, తూర్పున నాఫ్ఘనులను, ఎదుర్కొని గెలువఁగలరు. కాని, రాచనగరులోని పారసీకయువతులు, ఆఫ్ఘను కాంతలు తాకిన మొదల, దుర్బలుఁడైన యీ చక్రవర్తి నెవరు రక్షింపఁగలరు?”

అనవుడు నా యాఫ్ఘనయువతి తలవంచుకొని కన్నులు మూసికొనెను. అక్బరు మందహాసముచేసి యిట్లడిగెను: “ఈ యంగడిలో నీప్రక్కను గూర్చున్న యీ క్రొత్త యువిద యెక్కడినుండి వచ్చినది?”

“అయ్యా! ఈమె బంగాళమునుండి వచ్చిన యొక గొప్పయువతి, మా వదిన మెహరున్నీసా వద్దనుండి నాకు సిఫారసులు తెచ్చినది.

ఆగ్రాలోని ముఖ్యప్రదేశము లన్నిటిని ఈమెకు నేను జూపి యీ బజారునకు రమ్మని బలవంతపెట్టి తీసికొనివచ్చితిని. ఆమె దూరమందున్న తన స్వగ్రామమునకు బోకమునుపు పాదుషాగారి దివ్యాంతఃపురములలో నున్న రాణులను, బేగములను జూచి సంతోషించునని యీ పని చేసితిని."

"నా యంతఃపురమున కామె వచ్చుట సంతోషము. ఆమె తిరిగి స్వదేశమునకు వెళ్లినప్పుడు, దూరమునను దాపునను సున్న తన ప్రజలందఱను సంతుష్టులఁ జేసి పరిపాలించుటయే నియమముగాఁ బెట్టుకొన్న యీచక్రవర్తినిగురించి మంచి తలంపులు కలిగి యాతని పేరు జ్ఞాపకము చేసికొనుఁగాక" యని కోరుచున్నాను.

"హిందూసోదరీ! ముందఱికి వచ్చి చక్రవర్తిగారికి సలాము చేయుము" అని యామెతో నాష్ఘను యువతి చెవిలోఁ జెప్పెను.

పాపము హేమలత దేవతల కథలు వినట్టుగానే హిందూస్థానము బరిపాలించు చక్రవర్తిని గురించి వింతవింత కథలు వినెనే గాని, సామాన్య మనుష్యుల కనులకుఁ గన శక్యముగాని యీ సార్వభౌము నెప్పుడుఁ జూడలేదు. నవరత్న ఖచితమైన కిరీటము ధరించు తలయు, హిందూస్థానమున కంతకు నభయప్రదాన మిచ్చి పాలించుహస్తములు నాఁ డక్కడ తన యెదుట నున్నవని యామె నమ్మలేదు. చక్రవర్తి యంగడి యెదుట నిలువఁబడినప్పుడు హేమలత మేలిముసుగు చాటు నుండి, యాతని విశాలమైన ముఖమును, నెఱసిన మీసములును గడ్డమును, నల్లని నేత్రములును జూచెను. ఆ నౌరోజా బజారులో సార్వభౌముడు, నాతని ప్రజలు హెచ్చుతగ్గులు లేక సమానులుగ సంచరించుట యాచారమైనను నది యెఱుఁగక, హేమలత, తన హృదయమునన దాఁగియున్న యొకానొక కోరికం బురస్కరించుకొని చక్రవర్తికి మోఁకాళ్లపై నిలిచి వినయ విధేయతలతో నమస్కరించుచు

నలాము జేసెను. సలీమారాణి నవ్వెను. కనుచూపున్నైన చక్రవర్తి హృదయము కరంగెను.

అనవుడు సహజముగా దయామయమైన హృదయమునుండి వెలువడు మాటలతో నతం డామె నుద్దేశించి యిట్లనియె: "బంగాళాదేశపు సోదరీ! లే లెమ్ము. నేనీరాత్రి చక్రవర్తిగ మీకడకు రాలేదు. అన్న, చెల్లెలను జూచినట్లు జూడవచ్చితిని. నీ భక్తి గౌరవములకు మిక్కిలి సంతసించితిని. హిందువుల యొక్కయు మహామ్మదీయుల యొక్కయు దేవుండు నావల్ల నెన్నిలోపములున్నను, నాకు తా నప్పగించిన యీపరిపాలనాకృత్యము జనానురంజకముగాం జేయున ట్లనుగ్రహించుంగాక!"

"హృదయేశ్వరా! ఇది నిజమయిన కవిత్వము, దేవరవారి నోట నుండి యప్రయత్నముగా వెడలిన మాటలముందట నా కవనము నిస్సారమై చప్పగా నున్నది." అని యాశ్చర్యముతో మగనిని జూచుచు సలీమారాణి పలికెను.

"కవయిత్రివైన యో రాణీ! నేను నిరక్షరకుక్షిని. నాహృదయములో నుండి యేమి వచ్చునో యదియే వెలికిం బలికెదను."

"మహాకవీశ్వరుండు మాత్ర మింతకన్న నెక్కుడుగా నేమి చేయంగలండు? దేవా!"

"ఏపట్టణమునుండి వచ్చినదో, యే వంశమునం బుట్టినదో యీ బంగాళాయువతి నడుగుము."

ఆ మాట కాప్తను యువతి వెంటనే యిట్లుత్తరము జెప్పెను; "స్వామీ! యీయామె దేవీపురమునుండి వచ్చుచున్నది. ఆమె భర్త దేవీపుర సంస్థానమున కిప్పటి ప్రభువు. క్రొత్తగా తమ యధికారము క్రిందికి వచ్చిన బంగాళాదేశములో నది. మిక్కిలి పురాతన సంస్థానములలో నొకటి."

"ఓహో! దేవీపురమా! ఇది నేను విన్నట్లే జ్ఞాపకము. దానికి ప్రక్కనున్న మఱియొక సంస్థానముతో నెడ తెగని పోరాటముగాదా? దాని పేరేమిటి?"

"మహాప్రభూ! వీరనగర సంస్థానము" అని యప్పుడప్పుడు హేమలత నడుగుచు నాష్టను పడఁతియే చక్రవర్తి కుత్తరము జెప్పుచు సంభాషణము సాగించెను. ఏమన హేమలతకు ఉత్తర హిందూస్థాన భాష బాగు రాదు. అర్థము చేసికొను శక్తిమాత్రము కలదు. అదిగాక చక్రవర్తియంతటి వానితో మాటలాడుట కామె సిగ్గు పడెను. "వీరనగరమునకు, దేవీపురమునకు చిరకాలవైరము గలదు. అది యిప్పుడు ముగిసినది. ఇప్పుడీమె భర్త వీరనగర ప్రభువునకుఁ బ్రాణమిత్రుఁడు." అని వెండియు నాష్టను పడఁతి చెప్పెను.

"వీరనగర ప్రభువా! దేశద్రిమ్మరియైన యాకుబ్జవానిని గురించి నేను కొంచెము మెఱుఁగుదును. అతఁడీ నగరున కొంత తెలివితక్కువపని చేసెనుగాదా? అందు కతనిని రాజస్థానమునకుఁ ద్రోసివేసితిమిగాదా?" అని నవ్వుచుఁ జక్రవర్తి పలికెను.

చక్రవర్తి నోట వెడలిన యీపలుకులువిని హేమలత భయమున వడఁకెను. ఆమె మనసులోనున్న కోరిక మఱియొకసారి యామె కప్పుడు జ్ఞప్తికి వచ్చెను. ప్రక్కనున్న యాష్టను మిత్రముతో నామె జంకుచు నేదో చెవిలోఁజెప్పెను. అదివిని యాష్టను పడఁతి యిట్లనియె:

"అట్లు కాదమ్మా! చక్రవర్తితో నీవిజ్ఞాపనము స్వయముగానే చేసికొనుము. నీకు మాభాష కొంచెము వచ్చును. తమ కష్టనిష్ఠురములు స్వయముగానే మనవిచేసికొను వారియెడల చక్రవర్తి మిక్కిలి జాలిగలిగి యుండును."

కృపాళువయిన చక్రవర్తియు నామె కుత్సాహముగలుగ నిట్లు హెచ్చరించె: "సోదరీ! చెప్పు. ఏదో నీకు బాధకరమైన విషయ

మున్నదని తోఁచుచున్నది. నీవేదైన నూతనముగ దలంచిన పక్షమున నది నాశక్తిలో నున్నయెడల, తప్పక నీకోరిక ఫలింపజేసి నీకు సంతోషము గలిగించెదను.”

సమయము గాంచిపోయిన యెడలఁ గలిసిరాదని హేమలత చిత్తక్షోభమును జయించి, కంటనుండి జాఱిన నీరు తుడుచుకొని, మేలిముసుఁగు దీసివైచెను. ఆమె మొగము వెలవెలం బారియుండెను. కంఠస్వరము నిష్కళంకమై గంభీరముగనున్నను తడఁబడు మాటలతో నిట్లు విన్నవించెను!

“మహాప్రభో! నన్ను క్షమింపవలయును. పూర్వులు పాలించిన సంస్థానమునుండి దేశాంతరముల పాలైన యొక పురుషునిగురించి నేను దేవరవారితో మనవిజేయ సాహసించుచున్నాను. అతని పేరు నరేంద్రనాథుఁడు. అతఁడు మీనిమిత్తము పోరాడెను. మీనిమిత్తము నలుకులుతిని గాయపడెను. ఈ మహాసామ్రాజ్యములో నతనికన్న పరాక్రమశాలియు నతనికన్న రాజభక్తుఁడును మఱియొకఁడు లేఁడు. అతఁడు పొరబాటున జేసిన పసుచుతనపు తప్పులను బరిపూర్ణానుగ్రహమున దేవరవారు క్షమించి, వాని సంస్థానము వానికియ్యవలెనని వేఁడుచున్నాను. ఈపనికి బంగాళములో కోట్లకొలఁది జనులు సంతసించి మిమ్ము దీవింతురు. ఇక్కడ లేనివానిగురించి యాఁడుది విన్నవించినందుకుఁగూడ క్షమింపుఁడు. అతనిని నేను చిన్నప్పటినుండి యెఱుఁగుదును.”

ఈ కడపటి మాటలు పలుకునప్పుడు హేమలత సిగ్గుపడెను. మొగము, చెక్కులు జేవురించెను బాష్పబిందువులు విడిచి తలవంచుకొనెను.

“ప్రియురాలా! సలీమా! ఇది నిజమైన కవిత్వము కాదా? ఈ బంగాళీయువతి కన్నీటితో వాదించిన వాదముకంటె నీకవితారచనలతో తప్పులు చేయుచున్న నీభర్తను గురించి యెక్కువ పాటవ

ముగా వాదింపఁగలవా?" యని చక్రవర్తి తన రాణి నుద్దేశించి పలికి, యంతవఱకు మోఁకాళ్లపయిఁగనె నిలిచియున్న హేమలత కిట్లు బదులు చెప్పెను:

"బంగాళదేశ సోదరీ! లేలెమ్ము. నరేంద్రనాథుఁ డెల్లప్పుడు పరాక్రమశాలి యనియు, మంచి మనుష్యుఁడనియు నేఁ దెలిసికొంటిని. అతఁడు పరమభక్తితోఁ జేసిన కొలువు నే నెఱుఁగుదును. రాజస్థానములో నీనడుమ నతఁడు జేసిన సేవఁగూడ ప్రశంసనీయము. మాకోరికయు, నీవాదమును సరిపోయినవి. కొలఁది కాలములోనే కొన్ని గౌరవములతోఁగూడ నతని సంస్థానము నతనికిచ్చునట్లు మేము ఫర్మానా పంపెదము. నీపతిని మరల కలిసికొన్నప్పుడు నీవంటి సాధుశీలయు, నీవంటి యుత్తమ చరిత్రముగల నారీరత్నముయొక్క యభిమానమునకు పాత్రమైన యాపరాక్రమశాలి, కనకసింహాసనముపైఁ గూర్చుండు చక్రవర్తికి సైతము నాశ్చర్యము గలిగించుచుండుటచే నతని జీవితము ధన్యమైనదని చెప్పుము."

హేమలత లజ్జావినయ సంభ్రమంబులు పెనఁగొనఁ జక్రవర్తికి వెండియు మోఁకాళ్లపై నిలిచి సలాముజేసెను. అంతలోనే చక్రవర్తి యటనుండి యావలకుఁ బోయెను.

౨౯

యమునానదీ తీరముననున్న మధురాపురముకన్న నెక్కువసుందరమై యనేకచరిత్రాత్మకమై వెలయు నగరము లోకములో మఱియొకటి లేదు. పవిత్రులైన చీనాయాత్రికులు క్రీ. శకమున నైదవ, యేడవ శతాబ్దములవచ్చినప్పుడు సైతము మధురానగరము హిందూమతమునకు నిలయమై విద్యాపీఠమైయుండి యిప్పటికిఁగూడ నట్లె యున్నది.

శ్రీకృష్ణుని జన్మస్థానమైన యీపురము బహుకవితా రచనలతో, ననేక గాథలతో నిండిన కృష్ణగుతము నకుచికిపట్టము, హిందూదేశ మందలి నానాభాగములనుండి వేలకొలఁది తీర్థయాత్రికులను నాక ర్షించుచున్నది.

అన్ని మతముల సామరస్యముగల హిందూధర్మములో ననేకమత ములుపుట్టి వర్ధిల్లినవి. కాని, యన్నిటిలో శ్రీమహావిష్ణు నవతారమైన శ్రీకృష్ణుని మతము సర్వోత్కృష్టమై జనులలో విరివిగా వ్యాపించి యున్నది. శివుఁడుఁగూడ దేవుఁడుగాఁ బూజింపఁబడుచున్నమాట నిజము. ఆదేవుఁడు పూర్వకాలమునఁ గాళిదాస, భారవికవుల కావ్య ములలోఁ బ్రశంసింపఁబడినాఁడు. మధ్యకాలమునఁ గాశ్మీరము మొదలు కొని యుత్కళదేశము వఱకుఁగల యావద్దేశమున ననేక దేవాలయ ములలో సేవింపఁబడుచుండెను. వానిలోఁగొన్ని యిప్పుడు పాడుపడి నను బూర్వపు ప్రాశస్త్యమును జాటుచున్నవి. ఇప్పటికిని శివుఁడు వారణాసిలోను, ద్వారకలోను బ్రధానదైవతము. ఎన్నో తెగలలో శివున కనేకభక్తులు గలరు. వారు ముఖ్యముగా నగ్రవర్ణములలో నున్నారు. కాని, శ్రీకృష్ణభక్తి జనసామాన్యములో నెక్కువగా వ్యాపించినది. కడచిన వేయిసంవత్సరములలోను హిందూదేశమున నది యింతింతనరాని ఆవేశముతో దేశమంతట సామాన్యజనుల మన స్సుల నాక్రమించినది.

మానవుల మతములను గుఱించి వ్రాయు చరిత్రకారులు మొదటి నుండియు హిందూదేశ చరిత్రమందేగాక, యన్ని జాతుల యొక్కయు, నన్నియుగముల యొక్కయుఁ జరిత్రములలోఁ గూడ నీశైవ వైష్ణవ మతద్వయముల యుత్పత్తి వృద్ధులనుగురించి వివరముగ లిఖింపవలసి యుండును. హిందూదేశమునఁ బూర్వకాలమున వైదికధర్మములు, కర్మములు పైవర్ణములవారికే కరణీయములై యుండెను. ఇఁక

...స్వర్గము మొదలగు ఫలములు, వర్ణభేదము మొదలయినవి నిరర్థకములు, ... నీతిసంపత్తియు సమానత్వము సులభమైన మతమును ప్రకటించెను. ... సంవత్సరములు త్రైవర్ణికులు బాహ్యులు, సామాన్య జనులును పెరవేరుగా నుండిరి. అగ్రవర్ణములు వైదిక కర్మకాండలో మునిగియుండిరి. సామాన్యులు బౌద్ధధర్మము నవలంబించి తత్సంబంధములైన యుత్సవములు జేసికొనుచుండిరి. ఇప్పటి హిందూమత సిద్ధాంతములు పద్ధతులు సృష్టి యేర్పడెను. కుమారిలభట్టు శంకరాచార్యుల సిద్ధాంతముల ననుసరించి వైదికుల మతము శైవమత మయ్యెను. జనసామాన్యుల మతము, మతములు, ఉత్సవములు మొదలగు ... నుండి చివరకు రానురాను విష్ణు రామకృష్ణ మతములుగా మారెను. బౌద్ధమతము విష్ణుమతములో లీనమగుటచే హిందూదేశమున నంతరించెను. మొదట బౌద్ధులకు హిందువులకుఁ గలిగిన పరస్పర విరోధము నానాఁటికి హిందూపురాణములలో శైవ వైష్ణవ మతముల పోరాటముగాఁ బరిణమించెను. నామరూపములు లేని పరమేశ్వరుఁడు మాయాప్రతాప ...కర్మ నియమముల సూత్రముల నెట్టి విశ్వమును బరిపాలించుచున్నాఁడని పరిశుద్ధ శైవసిద్ధాంతము. వైష్ణవమత ప్రకారము పురుషాకృతిగల విష్ణువు వారి దేవుఁడు. అతఁడు భక్తులను ప్రేమతో నాదరించి, వారి ప్రార్థనల నాలకించి వారికి నిత్యము గావలసిన పదార్థముల నొసఁగునని వారినమ్మకము. హిందూదేశమందలి పూర్వ సారస్వతము శైవమతమును బ్రకటింపఁగా నవీన వాఙ్మయమంతయు శ్రీకృష్ణగాథలఁ బ్రకటించెను. కుమారిల భట్టు శంకరాచార్యుఁడు మొదలగు ప్రాచీన మత సంస్కర్తలు వేదాంతగర్భితమైన యద్వైతమును బోధింప, రామానుజుఁడు చైతన్యుఁడు కబీరు మొదలగు నవీన సంస్కర్తలు పురుషాకృతిగల భగవంతుని యారాధమును బోధించి యెల్లవారిని గలుపఁ జూచిరి. కోట్లకొలఁది జనులు బంగాళమునందు, రాజస్థానమునందు,

దక్షిణాపథమునందు, నుత్తరదేశమందు, విష్ణునామమువిని యశేఁడో క్కఁడే పరాత్పరుఁడనియు, బూజనీయుఁడనియు విశ్వసించి, మధురలో జన్మించిన యా వాసుదేవునిగూర్చి వారివారి భాషలలో, గేయములు రచియించి కీర్తించి కృతార్థు లగుచుందురు.

అది శీతకాలము. బంగాళమునుండి శిరీషుఁడు మొదలగు వారె క్కిన పడవ లోకనాఁటి యుదయమున మధురాపురము జేరెను. అది మేఘచ్ఛన్నముగాక సంపూర్ణ సూర్యప్రభ వెలిఁగిన ప్రాతఃకాలము. ప్రాతఃకాలపుటెండ గుడులమీఁదను, గోపురములమీఁదను వ్యాపించెను. గోపురములు, మేడలు, నెత్తయి యాకాశ మొఱయుచుండెను. ఉదయస్నానములుజేసి ప్రార్థనలు చేయుటకు జనులు మెట్లమీఁదినుండి నదిలోనికి గుంపులు గుంపులుగా దిగుచుండిరి. తొమ్మిలోతు నీటిలో దిగి బ్రాహ్మణులు యమునానదిలో నిలిచి జందెములు పట్టుకొని సూర్యా నుద్దేశించి, గాయత్రీమంత్రము జపించి, యర్ఘ్యప్రదానములు చేయు చుండిరి. ఈమంత్రము బ్రాహ్మణులు మూఁడువేలేండ్లనుండి ననుదినము జపించుచున్నారు.

"ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి
ధియో యోనః ప్రచోదయాత్"

ఉత్తమ స్త్రీలు మేలిముసుగులు దీసి, సూర్యభగవానుని జూచి నీట మునిఁగిరి. హిందూప్రపంచముయొక్క నానాభాగములనుండి వేనవేలు జనులు మెట్లెక్కి దిగుచుండిరి. ప్రాతఃకాల కైంకర్యముల నిమిత్తము కోవెలలోనికి రమ్మని గంటలు గణగణ మ్రోఁగుచుండెను.

నాఁటి ప్రాతఃకాలమున హేమలతయుఁ, దల్లియు, శైవలినియు నచ్చటి గుడులను, గోపురములను, మేడలను మిద్దెలను మిక్కిలి యక్క జంపడి చూచిరి. చిన్ననాఁడు తామెవ్వరిని గూర్చి విచిత్రకథలు వినిరో, యెవ్వనిగూర్చి పాటలుపాడిరో యట్టి కృష్ణుఁడు పసిబాలుఁడై గోష్ఠ

లకుఁడై వలపుకాఁడై జగద్రక్షకుఁడై గావించిన లీలలన్నియు నాదినమున మొట్టమొదటిసారి యతని జన్మస్థానమును జూచినతోడనే మనోవీధిని తాండవమాడుచు వారికి జ్ఞప్తికి వచ్చెను. ఆయనుభవమును వర్ణించుటకు మాటలుచాలమి వివశులై వారానందబాష్పములు విడచిరి. వారి హృదయములనుండి పవిత్రమైన యానందరసము, విపరీతమైన భక్తి, పరమేశ్వరుని దెలిసికోవలయునను నాసక్తి యొక్కసారి బయలు వెడలెను. తెల్లవారిన తరువాత నాపడఁతులు ముగ్గురు పడవలు దిగి నదిలో స్నానములు జపములు జేసిరి.

శిరీషుడు స్త్రీల కేర్పాటు జేయుటకై యొక దేవాలయమునకుఁ బోయెను. పిమ్మట వారందరుఁ బ్రభాతసేవ నిమిత్తమై యొక దేవాలయమున కరిగిరి. అది యుదయహారతి సమయము. జను లనేకులు-ముఖ్యముగా స్త్రీలు, కోవెలలో విగ్రహమున కభిముఖముగా నిలువఁబడిరి. కొందరు పూవులు దెచ్చిరి; కొందరు గంపలనిండ స్వామికి సమర్పించుట కితరవస్తువులను దెచ్చిరి; కొందరు రూపాయలను సమర్పించిరి. పూజారి సంస్కృతముతో స్తుతులు పఠించెను. సాంబ్రాణి ధూపముతో గర్భాలయము నిండిపోయెను. సేవాకాలము తరువాత, గంటలుకట్టి కడసారి మ్రోగినపిదప, యాత్రికులు విగ్రహములకు సాగిలఁబడి మ్రొక్కి యర్చకుల దీవనలఁ బడసిరి.

ఆపుణ్యక్షేత్రమునఁగల కోవెలలు మొదలగు వానిని జూచుచు వారుదయకాలము గడిపి, సాయంకాలమునఁ బావనమైన బృందావనముఁ జూడఁ బోయిరి.

మధుర కృష్ణుని జన్మస్థానము. బృందావనము కృష్ణుని బాల్యయౌవన క్రీడలగాధలు గలది. మానవబాలకుఁడై పుట్టి, మానవచాపల్యములుగలిగిన కృష్ణుడు మిక్కిలి యల్లరిపిల్లవాఁడనియు, నెన్నెన్నో తప్పులు చేసెననియుఁ దెలియపరచుగాధ లనేకములు గలవు. కృష్ణుఁడు

చెఱసాలలోఁ బుట్టుట, దురాత్ముఁడైన [illegible] తప్పించుకొని బ్రతుకుట, వ్రేపల్లెలో [illegible] కొన్ని మోగడలు, [illegible] మృచ్ఛిల [illegible] కోటకెక్కి గట్టిఁబడుట, [illegible] గోపకుమారులకుఁ జెలిమికాఁడగుట, కాళీయఫణిని మర్దించుట, [illegible] మెత్తు [illegible] నుండివచ్చి కంసుని జంపుట, [illegible] హిందూదేశమునఁ బ్రతిపల్లెయందుఁ [illegible] బాలురు వృద్ధులు, స్త్రీలు ధన్యులౌచుందురు జనులు కృష్ణుని [illegible] దేవుని యవతారమని విశ్వసించి యతని [illegible] దనుభవించిన సుఖదుఃఖములను [illegible] నీతులయం దధికప్రీతి గలిగి యారాధింతురు.

బంగాళీ స్త్రీలు చాలమంది [illegible] కృష్ణుని [illegible] సంబంధించిన ప్రతిష్ఠలమును జూచిరి. శిరీషుఁడు [illegible] యొడనెడ నాగ్రాకుఁ బోవుచుండెను. [illegible] వించెననియు నటనుండి రాజస్థానమునకుఁ బోయెనని [illegible] జెప్పిరే గాని, నరేంద్రుని తరువాతివృత్తాంత మెవ్వరుఁ జెప్పరైరి. అతం డెప్పుడు మరలివచ్చునో [illegible] రాజానుమతిని [illegible] బంగాళమునకు మరల వెళ్ళెను. శిరీషుఁడు తన మిత్రుని [illegible] దర్బారు లోనున్న హిందూమహమ్మదీయ [illegible] సిఫారసు జాబులు దీసికొని పోయి నరేంద్రుఁడు [illegible] నాగ్రాలోనే యుండ నిశ్చయించెను.

అత్తటి నతనికిఁ బరిచితులయిన [illegible] హేమాక్షను బంధువులు కొందఱుండిరి. వారతనిని [illegible] సన్మానించిరి. హేమాక్షను స్వయముగా దేవీపుర జమీందారుని గురించి తనచుట్టములకు [illegible]; యన భార్యయు హేమలతను [illegible] స్త్రీలకు జాబులు పంపెను.

మహాపూజ్యులగు స్త్రీలలో బంగాలీ సుందరిని దయమయో నాటకము, యాత్రా గర్భిణీ ముముక్షువైన స్థానములన్నియు జూపెను. హేరాష్ట్రను నొప్పెను హేమలతను నారోగ్యబజారునకుఁ దీసికొనిపోయెను పాపము లదియును తె యెఱుఁగుదురు గదా!

మీనాక్షికిఁ బంపఁబడిన రాయబారము వ్యర్థమైపోయెను, గాక, మదరాసునుండి పంపఁబడిన జడ్జిగారి వార్తలెట్లు కెలకుఁ దెలిసెను. నరేంద్రుఁడు కొలఁది దినములలోనే వచ్చునని చెప్పినారు. చిరకాలము తరువాత వచ్చిపోయిన బాల్యమిత్రుని జూడ నరేంద్రుఁడు మితిమీరిన యాత్మసౌఖ్యమును గలవాఁడయ్యెను. హేమలత యేమియుఁ బలుకక యూరకుండెనుగాని, యామె హృదయము మాత్రము నాసరాక నిరీక్షించుచుండెను.

బంగాళమునకు మరలిపోవుటకై ప్రయత్నములుగూడ జరుగుచుండెను. తల్లియుఁ గూఁతురు శాశ్వతవియోగము ముందున్న సమయము సమీపించుచున్నది. హేమలత, తల్లిని దనతో బంగాళమునకు నమ్మవచ్చి కాల్వలైపోని నెంతేని బ్రతిమాలెనుగాని, తల్లి గారిని వ్యర్థమయ్యెను. వ్యర్థమగునని హేమలతయు నెఱుఁగును. కాని, యావియోగదినము సమీపించినకొలఁది మున్నెన్నఁడు ననుభవించి యెఱుఁగని యపారమనోవ్యథ హేమలతకుఁ గలిగెను.

“నాయనగారు మృతినొంది, తల్లి యతిదూరమున నున్నప్పుడు—ఇల్లెందుకు, సంసారమెందుకు? నాకు. నేనొంటికత్తెనై విచారములో మునిఁగియున్నప్పుడు ధనమెందుకు? సంస్థానమెందుకు? రాణి తన మెందుకు?” అని యేడ్చుచు హేమలత తల్లి నడిగెను.

“బిడ్డా! నీ వొంటికత్తెవు కావు. దయాళువైన భగవంతుఁడు నిన్ను దుఃఖవంతురాలిని జేయఁడు, భర్తను ప్రేమింపుము. ఎల్లప్పుడు పతిసేవ జేయుము. దేవీపురమున గృహలక్ష్మివై వర్ధిల్లుము. నీయిల్లు నిత్యకల్యా

ణమై సౌఖ్యప్రదమై యుండునట్లు గాపుగాచేయుము. నీ యింటికి వచ్చిన పేదల నాదరింపుము. ఆకలితో వారిని నీయింటినుండి వెళ్ల నీయకుము. ఇదే మనమతప్రకారము స్త్రీల ధర్మము, దేవుని దయవల్ల నీకడుపుచల్లగా కొడుకులు కూతుళ్లు పుట్టిపెరిగి పెద్దవారైనతరువాత మన ధర్మప్రకారము జీవయాత్రలో కృతార్థులైనవారికి విధింపబడిన మార్గము ననుసరించి నీవును ఈశ్వరధ్యానము జేసికొనుచు సుఖముగా చరమదశ గడుపవచ్చును.

అనవుడు నప్పటికి నూరటజెందక హేమలత యిట్లుపలికెను:—

"అమ్మా! మేము చిన్నవాండ్రము. అనుభవశూన్యులము. పరిపక్వమైన నీజ్ఞానమువల్ల నీచేయూతవల్ల మేము మెలంగవలసినవారము. దేవీపురవ్యవహారములు నీవు లెస్సగా నెఱుగుదువు. ఆవిషయమునం దగుసలహాలిచ్చుటకు నీవు మాదాపున నుండవద్దా? వీరనగరము నీపుట్టినిల్లేగదా. నీవు నీకుమారునివలెనే పెంచిన నరేంద్రునకు సంస్థానము మరల ప్రాప్తించుచున్న సమయము వచ్చుచున్నది. అది కన్నులార నీవుజూచి యానందింపవా? భగవంతుడు దయగలిగి నీవన్నట్లు బిడ్డలు నాకుం గలిగినప్పుడు—అమ్మమ్మ అమ్మమ్మయని వాండ్రు నీపేరు తలంచుకొనుచుండ వినవా? ముద్దుపెట్టుకొనవా?" ఇట్లుపలికి యామె వలవలయేడ్చెను.

కూతురిట్లనం దల్లి కన్నీరు తుడుచుకొని యిట్లు మందలించెను. "బిడ్డా! నన్నింక భ్రమపెట్టకుము. ప్రపంచమంతయు మాయ. దేవీపుర వీరనగరములు స్వప్నములు. మన మీమాయలోంబుట్టి పెరిగి సంసారములో గిజగిజ తన్నుకొని, ముక్తిబడయుటకు జగము మిథ్యయనియు, బ్రహ్మ సత్యమనియుం దెలిసికొనువఱకు నానాబాధలు పడ వలసినదనియు సర్వేశ్వరుని యాజ్ఞ. ఈలోకవ్యవహారములలో నేను చిరకాలము నిద్రించినాను. అవ్యవహార విషయములై చిరకాలము స్వప్న

ములుగంటిని. నాకిప్పుడు శ్రీకృష్ణుని చరణమే శరణము అదేసత్యము. తక్కినదది మిథ్య. ఈభూలోక బంధములనరసి జగన్నాథుడు నన్ను విడిపించువఱకు ఈపుణ్యక్షేత్రమే నాకు నివాసము. ఆయన సంకల్పమే నెఱవేరును."

అని హేమలతతల్లి చెప్పెను. హిందూస్త్రీలందఱికిని యుండును ఏమిన వారికి జగత్తుమిథ్య, పతిధర్మమే సత్యము.

30

వదినే, శైవలిని! ఇదే మధురాపురపు సువర్ణదేవాలయము. ఈపండు వెన్నెలలో బంగారుపూత బూసిన యాగోపుర మెట్లు మెఱయుచున్నదో చూచితివా? ఈ యుత్సవమునాటిరాత్రి చిరకాలము క్రిందట విడిపోయిన మిత్రుని మనము కలిసికొందుమని యాభిక్షుక బాలుడు చెప్పలేదా?"

"హేమలతా! ఔను. చెప్పినాడు. ఆజెమ్మెకు చిత్రమైన పిల్లవాడమ్మా. వాడు మనకెన్ని సంగతులు చెప్పెను, అవన్నియు నిజమైనవి. ఈతొమ్మిదేండ్లనుంచి మనకు గనబడకుండపోయిన నరేంద్రునిగురించి చెప్పలేదా?"

"ఆ. చెప్పినాడు" అని హేమలత మెల్లగా బదులుచెప్పెను.

"ఆగ్రాలో నున్నప్పుడు బంగాళాదేశపు జమీందారుని గలసికొన్నట్లును, అతని సుఖలక్షణములనుబట్టి యతని చరిత్రము తెలిసికొన్నట్లును వాడు చెప్పినాడుకాదా? నరేంద్రుడు స్వగృహమున సుఖపడడనియు, బయట సుఖపడునెనియు, బంగాళములో సంస్థానమును గౌరవమును గోల్పోవుననియు, కాని యాగ్రాలో గౌరవమును కీర్తిని సంపాదించుననియు వాడు చెప్పెను."

“శైవలినీ! ఆగ్రాలో నతఁడు గొప్ప గౌరవమును, పాదుషా యొక్క యనుగ్రహమును గూడ సంపాదించెను.”

“అతని దారిలో నొకసారి విడచినది. కాని గూడ తప్పిపోయిన దని, నరేంద్రుని భవిష్యత్తు అంధకారమయము కాసాగా లేదని వాని సంస్థానము వానికి స్థిరముగా వచ్చునని కూడ చెప్పెంగదా?”

“వదినే, శైవలిని! అదిగూడ జరిగినది. పాదుషా సంస్థాన మిచ్చినట్లు ఫర్మానా వ్రాయించినాఁడు.”

“సరేగాని, హేమలత! బలవంతసెట్టి యతనిని మాతో తీసికొని పోవలెను. మాతమ్ముఁడు చాలదూరము భోగట్టా చేసి నరేంద్రుఁడిక్కడికి ఏనాటి కానాఁడే వచ్చునని వానిరాక నిరీక్షించుచున్నాఁడు. పాటలీపుత్ర గూఢభిక్షు బాలకుఁడు, చిరకాలము క్రిందట విడిపోయిన మిత్రుని నేటిరాత్రి మరల కలసికొనునని చెప్పుట నరేంద్రుని గురించికే సుమీ!”

అది విని హేమలత యూరకుండెను.

“ఇల్లు విడిచి దేశద్రిమ్మరియై యతఁడు చిరకాలముండెను. సంస్థానము పోయినది మొదలుకొని చాలకష్టము లనుభవించెను. ఇప్పుడు సంస్థానము మరల చేకూరినది గదా! ఇఁక మీఁదట దేశాలవెంట తిరుగనక్కరలేదు. హేమలతా! నేఁడు మీ రాత్రి యతనిని కలిసికొన్న వెంటనే మాటలాడి, మాతో రమ్మని నొక్కి చెప్పఁగలవా?”

“మీ తమ్ముఁడుగారు మాటలాడుదురులే” అని హేమలత సన్నముగా నుత్తరమిచ్చెను.

“అతఁడు మాటలాడును లే. నీవుకూడ మాటలాడు! ఏమి మాటాడవా? మాతమ్ముఁడతని నెఱుఁగకయుండే నీవు, నరేంద్రుఁడు కలసి యుండుకొనువారు కారా? అతను చెల్లెలికంటె నెక్కువగా నిన్ను ప్రేమించెను. సాయంకాలము చీకటిపడిన తరువాతఁగూడ మీరిద్దరు తోఁట

లలో తిరుగుచున్నప్పుడు మీ యన్న నీకోసము బెంగబెట్టుకొని మా యన్నాయి యింకను రాలేదని ప్రతీక్షించుచుండెడి జ్ఞాపకముకేదా?"

"వదినే! జ్ఞాపకమున్నది."

"నిన్ను పడవమీద నెక్కించి మా తమ్ముడు—నరేంద్రుడును తెడ్లువేచి, గంగానదిలో పడవ నడుపుచుండగా, పడవ కన్నులకుం గనబడక చాలదూరము పోయినప్పుడు, మీ నాయన మీ నిమిత్త మెంతో యాత్రపడుట జ్ఞాపకమున్నదా?"

"వదినే! జ్ఞాపకమున్నది. ఆ దినము మాట తలపెట్టకు, గత కాలము తిరిగి రాదు."

"కాదు. గత కాలస్మృతి వచ్చినదాక మన మనసులో నుండును. నీ వప్పుడు చిన్నపిల్లవు గనుక నెనకటి వృత్తాంతము మఱచియుండ వచ్చును."

"వదినే! నేను మఱచిపోలేదు. కాని, యాదినములు తలపెట్టకు."

"కాదు. ఆదినము లీరాత్రి నాకు జ్ఞప్తికి వచ్చుచున్నవి. ఈ నది, ఈవెన్నెలరాత్రి, యీపడవ, మొదలగు నన్నియు వెనుకటి వృత్తాంతమును జ్ఞాపకము చేయుచున్నవి. మనము వీరనగరములోనే యున్నట్లును, నరేంద్రుడు నీకోసము, నా తమ్మునికోసము ఆ యిసుకతిన్నెలలో వేచి యున్నట్లును నాకుం దోచుచున్నది. ఈలాటి వెన్నెలరాత్రులలో నిసుకతిన్నెలమీద మీ రాడుకొనుచుండెడివారు. జ్ఞాపకమున్నదా?"

"వదినే! జ్ఞాపకమున్నది. మే మిప్పుడు పిల్లలము కాము గదా! అందుచే నవి తలంచుకొన్నందున లాభము లేదు."

"హేమలతా! వెనుకటి సంగతులే మరల జరుగవచ్చును. నరేంద్రుడు వీరనగరము వచ్చును. అప్పుడప్పుడు దేవీపురమునుండి మన మతనిని జూడఁబోవచ్చును. ఆ తోటలోనే పూవులు కోయ వచ్చును. ఆ గుడిలోనే పూజ చేయవచ్చును. ఆ యిసుకతిన్నెలలోనే

మునుపటివలె నాడుకొనవచ్చును చిరకాలమునకు కలసికొన్న మన యందఱమీఁద నక్షత్రములు మునుపటివలె ప్రకాశింపవచ్చును."

"వదినే! శైవలిని, వెనుకటి వృత్తాంతము మరల జరుగదు."

"హేమలతా! మన మాశచే బ్రతుకుచున్నాము. స్థితిగతు లెట్లున్నను మన కృత్యములు మనము నెఱవేర్చుకొనవలెను. హేమలత! నీ విషయమై నాకు విచారము. మీ నాయన బ్రతికియున్నప్పుడు, మీ తల్లిదగ్గఱ నున్నప్పుడు ఉన్నట్లు మీ యిల్లిక మీఁద నుండదే. కాని, పోయినవారు పోయినను ఉన్నవారు బాగుండవలెనని మనము దేవుని వేఁడుకొందము. హేమలతా! నరేంద్రుఁడు మనతో వచ్చునట్లు నీవు గట్టిగా జెప్పు. అతఁడు నీమాట త్రోసివేయఁడు. చెల్లెలువలె నిన్నతఁడు చిన్నప్పటినుండి చూచుకొన్నాఁడు."

"చేయఁగలంత పని చేసెదను వదినే! ఉండుండు! తెడ్లు వేసిన చప్పుడు నాకు వినఁబడుచున్నది."

ఆ చప్పు డిద్దఱు నాలకించిరి. ఇద్దఱు వెన్నెలలోఁ జూచిరి.

దూరమునఁ దేలికయైన పడవ యొకటి తెడ్లవల్ల విసురుగా నీటిమీఁద వచ్చుచున్నట్లు కనఁబడెను. పొడుగుపాటి విగ్రహ మొకటి సిపాయివేషముతోఁ బడవమీఁద నిలిచెను. వెన్నెల యతని మొగము మీఁదఁ బూర్తిగాఁ బడెను. హేమలత మేను వడఁకెను. ఆమె తన పడవలోని కిటికీలో నుండి మరలఁ జూచెను.

"అతఁడే నమ్మా." అని కేకవైచి, గుండె తనచేతితో నొక్కుకొనెను.

అంతకంతకు నావ దగ్గఱకు వచ్చి మెల్లగ నడిచెను. అది సువర్ణ దేవాలయము ముందఱకు వచ్చి యాగకమునుపే యా యోధుఁడు మెట్లమీఁది కుఱికి గుడిలోనికి నడిచిపోయెను.

"హేమలతా! అతఁడు నరేంద్రుఁడేనా? గుడిలోనికి వెళ్ళుచున్నందున మొగము నాకు సరిగా కనబడలేదు."

"అతఁడేనమ్మా!" అని హేమలత మరలఁ బలికి కన్నులు మూసి కొనెను.

"మెల్లగా వెళ్లి యతఁడు నరేంద్రుఁడైన పక్షమున నేను సాయంకాల ప్రార్థనలు ముగించి మీకడకు వచ్చువఱకు నీ వతనితో మాట్లాడు చుండుము."

"శైవలినీ! నీవే వెళ్లి కుశలప్రశ్న మడుగుము. నేను—తొమ్మిదేండ్లనుండి కలిసికొనలేదు గనుక మాటలాడుటకు సిగ్గుపడుచున్నాను."

"సిగ్గుపడుచున్నావా? ఎందుకు! నీకు చిన్నప్పటి ప్రియమిత్రుఁడు; సోదరప్రాయుఁడు. చెల్లెలు అన్నగారి నొంటిగాఁ గలిసికొనుటకు భయపడునా?"

"అతనికి నీవు కూడా చెల్లెలివంటిదానవే. వెళ్ళి పలుకరించు. నేనాతని నొంటిగాఁ గలిసికొనఁజాలను."

"హేమలతా! చిన్నపిల్లలాగేమిటీ సిగ్గు? ఆతఁడు మనలను కలిసికొనేందుకు వచ్చినాఁడు. తప్పక వెళ్ళు నెళ్ళి, మనము బంగాళమునకుఁ బోవుచున్నామనియు, సంస్థానము మరల వచ్చినది గనుక మనతో రావలసినదనియు గట్టిగాఁ జెప్పు."

"వదినే! నన్ను క్షమించు. క్షమించు, నేనతని నొంటిగాఁ గలిసికొనఁజాలను. మొదట నీవు వెళ్ళి కలిసికొనవమ్మా! నీవు వెళ్ళిన తరువాత నేను వచ్చెదను."

"ఏమి హేమలతా! నీ విలాగెప్పుడు మునుపు చెప్పలేదు. నీ వెప్పుడు సరిగాను, తెలివిగాను మాటలాడుచుండెడిదానవు. విశంతువు జపము తపము చేసికొనకుండ రాత్రి దేవాలయమునకు వెళ్లఁగూడదని నీ వెఱుఁగవా? నిజము గంటయిన పట్టదు."

"అట్లయిన వదినే! నీ జపమైన తరువాత మన మిద్దఱము కలిసే వెళ్ళుదము."

"అట్లుకాదు. కోవెలలో సేవలైన తరువాత నతఁడక్కడ డాగఁడు. మనము కనఁబడక పోయిన యెడల వెళ్ళిపోవును. మునుపు విన్నట్లు యీమాటు కూడ నామాట వినుము. వెళ్ళి యతనిని కలిసికో! జపము కాఁగానే నేను వచ్చెదను."

హేమలత కొట్టుకొనుచున్న తన గుండెమీఁదఁ జేయి వైచుకొని పడవ దిగి వెన్నెలలో నడిచి గుడికిఁ బోయెను. దేవాలయ ద్వారమునఁ బ్రవేశింపఁగానె సన్న దీపపు వెలుఁగున గర్భగుడిలో నున్న దేవతా విగ్రహ మామెకుఁ గనఁబడెను. హేమలత యక్కడ నాఁగి, విగ్రహమునకు నేల జాగిలఁబడి మ్రొక్కి యీ లోకమందుఁ గలుగు చిక్కులలోఁ దన కెట్టి కీడు సంభవింపకుండఁ జేయుమని వేఁడుకొనెను.

ఆలయములో గంటలు మ్రోగెను. మొదటిజామున జరుగు నారతి కైంకర్యము జరిగెను. నరేంద్రుఁడు మఱికొందఱు భక్తులతోఁ గలసి విగ్రహము నెదుట నిలువఁబడెను. అర్చకుఁడు మంత్రపుష్పములు చదివి తీర్థము వారిమీఁదఁ జల్లెను. అంతట మఱియొక యర్చకుఁడు మఱికొన్ని శ్లోకములు చదివెను. ఆ శ్లోకములు పూర్వము భారవి మహాకవి రచించినవి. అందలి భావ మన్నియుగములయందు మానవ హృదయమునుండి ప్రవహించునట్టి భక్తిరసముతో నిండియుండెను.

సేవ ముగిసెను. దీపము లారిపోయెను. యాత్రికులు, భక్తులు కోవెల విడిచిపోయిరి. హేమలత యొక స్తంభముచాటున స్థిరమై ప్రశాంతమైన హృదయముతో నిలువఁబడెను.

౩౧

ఆ యోధుఁడు మెల్లగాఁ గోవెలనుండి వెన్నెలలోనికిఁ బోవుచుండఁ "నరేంద్రా!" అని హేమలత మెల్లగఁ బలుకరించెను.

నరేంద్రునాథుఁ డాఁగి వెనుకకుఁ దిరిగి స్తంభపు నీడనున్న యావిగ్రహమును జూచెను. అతఁడు తెప్పవాల్చక యామెవంక జూడఁ జూడ శరీరము వడఁకెను. ఏవిగ్రహమును బాల్యమున వీరనగరములోఁ జూచెనో, దూరదేశములలో నున్నప్పుడు పలుమాఱు రాత్రుల నేవిగ్రహమును స్వప్నములోఁ జూచెనో యాకాంతిముఖము నతఁడు మరలఁ జూచెను. ఆవిగ్రహ మిప్పుడు యౌవనము ప్రాపించి సంపూర్ణ వికాసము నొందియుండెను. తానొక్కసారియైన మఱచిపోక జ్ఞప్తిలో నుంచుకొన్న యాస్ఫటిక లలాటమును విశాలనేత్రములను, మఱియొకసారిచూచెను. చూచిచూచి పెద్ద కేక వైచి, క్షణమునోవీధిని గోపుర మున్న యామెకై చేతులు చాఁచెను.

హేమలత కొంచెము వెనుకకుఁ బోయెను. ఆమెను దనను నెడము చేసిన కాలమును, స్థానమును దలఁచుకొని సిగ్గుపడి నిశ్శబ్దముగ నుండెను. హేమలత నెమ్మదిగా నిట్లనియె ;

"నరేంద్రా! అనేకసంవత్సరములు తరువాత మనము నేఁడు కలిసికొంటిమి. మనము చిన్నప్పుడు కలసి యాడుకొని స్వప్నములవంటి పిచ్చిపిచ్చి కోరికలెన్నో పెట్టుకొంటిమి. కాని, మన జీవితములు మాఱిపోయినవి. యోధుఁడవై నీవు చేయవలసినపని ముగిసినది. నీవు జమీందారుఁడవైతివిగాన నింటికి వెళ్ళి కార్యములు నిర్వహింపవలెను. నేను ఉత్తమగుణసంపన్నుఁడైన యొకపురుషుని వివాహమాడితిని. నేను మహాపతివ్రతనై యాయన సేవలఁ జేయునట్లు భగవంతుఁ డనుగ్రహించుఁగాక !"

అప్పుడు నరేంద్రుఁ డేమిప్రత్యుత్తరము చెప్పగలఁడు ?

హేమలతయొక్క మృదుమధుర వచనములు వానిహృదయమును కత్తితోఁ గోసినట్లు జీల్చెను. పొడుగై, సుకుమారమై, చక్కఁదనమునకు నిలయమై, తనజీవితానందమై, తన ప్రణయమునకు నిధానమై

యున్న యానారీరత్న మతనియెదుట నిలిచెను. ఆమె యప్పుడు మతనియొకని ధర్మపత్నియై యుండెను. పెదవులు తడబడ నరేంద్రుం డిట్లు ప్రత్యుత్తరమిచ్చెను:

"హేమలతా! నేను నాధర్మమేదో యెఱుంగుదును. దానిని జ్ఞాపకముంచుకొనుటకుం బ్రయత్నించెదను. కాని, పూర్వస్మృతి నాజీవితమున నీడవలెను, నన్ననుసరించి యుండును."

"నరేంద్ర! పూర్వస్మృతి యెల్లవారికి నుండును. కాని యది నీవంటివాని జీవితమును గప్పివేయగూడదు. మానసింగురాజు నీవు మేటి జోదువని కనిపెట్టినాడు. పాదుషా నిన్ను గౌరవించినాడు. నీకీర్తి నేనప్పటికప్పుడు విని హృదయమున మిక్కిలి సంతసించితిని."

"హేమలతా! కీర్తి పక్షపాతములతో పలుకును. నీకు నాయెడం గలగౌరవమునకు నేను పాత్రుండ నయిన బాగుండును. యోధుని చరిత్రము దుఃఖభాజనమైనది. మాలో శ్రేష్ఠులుగూడ క్రూరులై యనర్హ కృత్యములు జేసినవారై కళంకితులై యుందురు అందఱి కంటె నే మొనగాండనుగాను. నేను జేసినపాపములను భగవంతుండు క్షమించుగాక! నాసంసారములలోను, నాదౌర్భల్యములలోను దైవసాక్షిగా బాల్యమున నేను ప్రేమించిన విగ్రహమును, నాహృదయమున నిలకొల్పుకొనియుంటిని. ఆవిగ్రహమే యిన్నంత కాలము రక్షించినది."

"నీయుదారభావము, నీసత్యనిత్యత నిన్ను తప్పక కాపాడియుండును. నరేంద్రా! చిన్నతనమందే యది నీయందు నేను కనిపెట్టితిని. పెద్దవాండయిన తరువాత నేడుకూడ నీమొగముమీంద నే నదే చదువగలను. నీస్వభావమున కనుగుణముగా వర్తించి నీకులమునకు, నీజాతికి ననువుగా విధింపంబడిన కృత్యములను శ్రద్ధగా నిర్వర్తింపుము."

"హేమలతా! అవి గొప్పకృత్యములె. నాతల్లిపోయిన తరువాత మీతల్లియె నాకు తల్లియై నాకుటుంబధర్మములను మరచిపోక నాకుపదేశించెను."

"మా నాయనగారు పోయినారు. మాయమ్మ జీవితశేషమును విరాగిణియై గడుపవలెనని వచ్చి యీ యూరనే యున్నది. నే నిప్పుడొంటికత్తె నైతిని." అని హేమలత కన్నీరు వెట్టుకొని వెండియు నిట్లనియె: "కాదు. నొంటికత్తెనుగాను. ఈదుఃఖమును నేను భరించుటకు ధైర్యశాలియైన నాభర్తగారు నాకుం దోడ్పడుదురు. శైవలిని యాడుపడుచున్నదూ తేగాని, నేనంటే యెంతో అంతప్రేమ నరేంద్రా! నీవు బంగాళమునకు రమ్ము; వచ్చి తరుచుగా మాతోం గలిసియుండుము. అట్లుండుట కిష్టము లేదా?"

ఏమనలేక నరేంద్రుండూరకుండెను. ఏలయన కన్నీరు వెట్టుకొనుచు వినయముతో మాటాడిన యామెకోరిక నిరాకరించుట క్రూరత్వమగును; ఆమెతోం గలిసి బంగాళమునకుం బోవుట నరేంద్రుండు భరింపలేనిపని. అయిన నెట్టకేల కతడిట్లనియె: "హేమలతా! నీగృహమందు నీకృత్యములు నెరవేర్చుకొనుచు హాయిగా నుండుము నాకృత్యములు నన్ను వేఱొకచోటికిం గొనిపోవును."

"అట్లు కాదు. యోధుండవై నీవు చేయవలసిన కృత్యములు ముగిసినవి. నీనగరములో నీగృహము, నీమిత్రులు నీరాక నపేక్షించుచున్నారు."

"హేమలతా! నీవనగరము పూర్వము నానివాసము. ఇప్పుడు నాక్రింద నదియున్నదో లేదో నేనెఱుంగను."

నరేంద్రా! అది నీనివాసమే. నా భర్తగారు నీయాస్తి, తన యాస్తివలెనే జాగ్రత్తచేసి నిలిపినారు. నీసంస్థానమును నీకు మరల నిచ్చివేయవలసినదని పాదుషా ఉత్తరవులు పంపెనని వింటిని.

"చక్రవర్తి నామీంద మిక్కిలి దయగలిగి యున్నాండు. నీమగడును నాకు సోదరునికంటె నెక్కువవాండు. ఒకప్పుడు నేనతనిని గురించి తప్పభిప్రాయము పడితిని. అతనికి నే నపకారము చేసితిని:

నన్నతఁడు క్షమించి నాయెడ నౌదార్యముజూపి యుపకారము చేసెను. నే నతనిదయకుఁ దగినవాఁడ ననిపించుకొని ప్రత్యుపకారమేమి చేయఁ గలను ?"

శిరీషుని భార్యతో నరేంద్రుఁ డంతకన్న నధికమేమియు ననలేక పోయెను ఎవనిని బాల్యమునఁ దాను కొట్టి యడఁగఁ దలఁచెనో యతఁడే తనకుఁ బ్రాణమిత్రుఁడై మహోపకారి యగుటచే మనసున నతని కెంతో సిగ్గుతోఁచెను.

"నీవు మాతో బంగాళమునకు వచ్చుటే యాయనకు ప్రత్యుపకారము. ఆయనకు నీమీఁద చాలా ప్రేమగౌరవములు గలవు గనుక నిన్నుఁ గలుసుకొనుట సంతోషము. ప్రేమగల చెల్లెలు చేసినట్లు నీవు సుఖపడునట్లు నేను చేయుదును." ఈ మాట లనునప్పుడు హేమలత స్వరములో నించుక కంపము పొడకట్టెను.

నరేంద్రుని యాలోచనలు చిక్కులి కష్టములమీఁద వ్యాగ్రూపమున వోఁవడెను పరకాంతతో ముఖ్యముగా శిరీషునిభార్యతోఁ— చెప్పఁ దగని విషయము లతనిమనస్సులో నుండెను. అట్లుండుటయే "నాకుఁ గొంత యవకాశమిమ్ము. దీనిని గురించి యాలోచించుకొనవలెను." అని మాత్రమే యప్పుడతఁడు చెప్పఁగలిగెను.

"నరేంద్రా! నేను చిన్నపిల్లనైనప్పుడు నేఁజెప్పినపని చేయుటకు నీవెన్నఁడు నవకాశమిమ్మని యడుగలేదు. ఇటీవల నీవు మారిపోయి నావా ? నేను మునుపటిదానను గానా ?"

"హేమలతా! మన చిన్నప్పటికి, ఇప్పటికి స్థితిగతులు మారినవి." అని నరేంద్రుఁడు పరుషముగ నుత్తరమిచ్చెను.

హేమలత కన్నులు బాష్పపూరితములయ్యెను. తిరస్కార భావముతో నామెను దానుజూచినట్లు నరేంద్రునకుఁ దోఁచెను కాని తన భావములెట్లు వెలిబుచ్చవలెనో యెఱుఁగఁ డయ్యెను.

"హేమలతా ! తొమ్మిదేండ్ల తరువాత నిన్ను నేను గలసికొంటిని. నేను నీకు మనోవ్యాధ గలిగింపను. కాని, నీకోరిక చెల్లించునెడల నేనెంత బాధపడవలెనో నీవు తెలిసికొనజాలవు." అని మెట్టకేల కతఁడు పలికెను.

"బాధల సంగతి యాఁడుదిగూడ కొంత యెఱుఁగును." అని హేమలత మృదువుగా నుత్తరము చెప్పెను.

"హేమలతా! యీరాత్రి నేను మాటలాడుటకిష్టములేని విషయములు కొన్నియున్నవి. నేనొకవేళ మాటాడినను నీవుగ్రహింపఁజాలవు. చెల్లెలివలె నీవు నన్ను ప్రేమించితివి, కాని యంతకన్న లోతుగానున్న భావమును, నిరాశవల్ల గలిగిన పరితాపమును, దృఢమయిన గుండె భిన్నమగుటను నీవెఱుఁగవు. నిష్కళంకమయిన నీహృదయము నాపడుచున్న తాపము పడియెఱుఁగదు. నేను భరించినంత తాపమును ఆడుదాని మృదుహృదయము సహింపలేదు. హేమలతా ! నీవు హాయిగా నుండుము. దుఃఖము నన్ను సహింపనీ, నన్ను వేరుగా బ్రతుకనీ."

"నరేంద్రా ! ఆడుదిగూడ సహింపగలదు." అని హేమలత మృదువుగాఁ జెప్పెను.

"నీ యమాయకత్వముచేత నాకు వెఱ్ఱియెత్తించుచున్నావు హేమలతా ! ఆశ లడుగంటి, జీవితము శూన్యమయినప్పుడు మగవాఁడు సహించు మనోవ్యధను నీవు తెలిసికొనలేవు ; భావించుకొనలేవు."

"నరేంద్రా ! ఆడుదిగూడ ఎంతో చూడఁగలదు. ఎంతో భావింపఁగలదు."

"నీకంతయుఁ దెలిసినయెడల నాపూర్వపు మందిరములలో వసించి, యాశాభంగమునకు, మనస్తాపమునకు నిలయమయిన పాడుబ్రతుకు బ్రతుకుమని సెలవయిచ్చెదవా? అక్కడ ప్రతితావు పూర్వగాథలను జ్ఞప్తికిఁ దెచ్చుచుండునే. హేమలతా ! నీవు భర్తృగృహమున పతివ్ర

త్వె యాయన సేవలు చేయుచు హాయిగా నుండుము. ఏదృశ్యములను నేను చూడ సాహసింపనో వాటిని వదలి నన్ను దూరముగాఁ బోనీ. నేను వృద్ధుఁడనయిన తరువాత పూవు వాఁడిపోయినట్లు పూర్వ వృత్తాంతమంతయు వాడి స్మృతిపథమును దాటిపోయిన తరువాత మన మొండొరులము మఱియొకసారి చూచుకొనవచ్చును. అప్పుడు నీవు సోదరివలె దుర్బలుఁడయిన వృద్ధమిత్రుని కుపచారములు చేసి పోషించి సుఖముగా కాలధర్మము నొందనీయవచ్చును."

"సోదరా, నరేంద్రా! నీవు మాట్లాడితివిగాని, విచారముగా మాట్లాడితివి. చెప్పుచున్న దాఁడుదయినను కొంచెము చెవియొగ్గి శ్రద్ధతో వినుము! నీవు దేనిని సహించితివో దానిని సహించిన స్త్రీలు గూడ లోకమునఁ గొందఱుందురు. కాని, వారు జీవితములో తమ ధర్మములు తాము నెఱవేర్చిరి. మనకు వేరు వేరు కృత్యముల విధించిన పరమేశ్వరుఁ డొక్కఁడు కలండనియు, ఆయన యేర్పరచిన రంగములలో విధిగా మనసులు మనము జేయవలెననియు నాకుఁ దోఁచుచున్నది. మన మశక్తులమయిన మనుష్యులము. మనము వట్టి కోరికలు కోరుదుము. మాత్సర్యము బెంచుకొందుము. అల్లరి చిల్లరి విషయములను గురించి మాటాడుదుము. మనకు విధించిన కృత్యములు నిర్వర్తించి కృతకృత్యులయిన పురుషులట్లు, కృతార్థులయిన స్త్రీలట్లు బ్రతికి చనిపోయితిమా ధన్యులమగుదుము. నరేంద్రా! నీకు గొప్ప సంస్థానమున్నది. భక్తిగల ప్రజలున్నారు. సుఖదుఃఖములలో నిన్ను నమ్ముకొన్న జనులు వేనవేలున్నారు. ఇవన్నియు వదలిపోవుదువా? యోధుఁడు తనకృత్యమునుండి యెన్నఁడు మరలఁడు గదా! ఏవో వట్టికోరికలు కొన్ని నీమనసులోఁ బెట్టుకొంటివని సమస్తము చెంగ నాడుకొనవచ్చునా?"

హేమలత కొంచెమాఁగెను. నరేంద్రుఁడు మాటలాడలేదు. కావున నామె మరల నిట్లు హెచ్చరించెను:

"నరేంద్రా! నీ వింతకుమున్ను చేసిన యుద్ధములకన్న గొప్ప యుద్ధమొకటి చేయువలెను. ఈ జీవితయుద్ధములో నిజమైన యోధుండవై బ్రతికి పోరాడి జయింపుము. కాలమువచ్చినప్పుడు జీవితములో తన కృత్యమును సుఖపడియో కష్టపడియో నిర్వర్తించిన వానివలె వీర మరణమొందుము. మనము చేసిన కృత్యములే లెక్కకు వచ్చును గాని, మన కోరికలు, మన స్వప్నములు లెక్కకు రావు. మనము కోరిన కోరిక నెరవేరిన నేమి, నెరవేరకపోయిన నేమి! విచారముతోను ఆశా భంగముతోను క్రుంగిపోయిన నది యొక లెక్కలోనిది గాదు. మనకు విధింపఁబడిన ధర్మము నెరవేర్తుమేని, పరమేశ్వరేచ్ఛ ననుసరించిన వారమగుదుము. మనము దుర్బలుల మైనప్పుడు దేవుని హస్తము కనఁబడకుండ మనకు సాయము జేయును. నరేంద్రా! నీ జీవితధర్మము నీవు నిర్వర్తింపుము. తన కృత్యము యథావిధిగా నిర్వర్తించిన ప్రియ సోదరునిగూర్చి నీ చెల్లెలు గర్వపడును. పురుషుఁడవై మెలఁగుము. పురుష కృత్యము నీవు చేయవలసి యున్నది."

సువర్ణ దేవాలయములో రెండుజాముల రాత్రి గంట కొట్టబడెను. చంద్రకాంతి జీవితములోఁ దన కృత్యమును సంపూర్ణముగ నెరవేర్చిన యా ప్రౌఢబాలిక మొగముమీఁదను, గన్నులమీఁదను బ్రసరించి వింతవిలాసము దెచ్చెను. నరేంద్రుఁడు తొమ్మిదేండ్లు మహాయోధుఁడై యుండియు, నా బాలికచేత ధర్మోపదేశములు బడయవలసినంత పంద యు, వ్యర్థుఁడు, తానయినట్లు భావించెను. కన్నులెత్తి పైకిఁ జూచు నప్పటి కతనికి ధ్రువనక్షత్రము కనఁబడెను. అది చూడఁగానే తన కృత్యము మాట యతనికి జ్ఞప్తికి వచ్చెను. వచ్చుటయు నతఁ డిట్లనియె:

"కోమలతా! నేను నీయాజ్ఞ చేసెదను. నేను నీతో బంగాళమునకు వత్తును. నాకృత్యమందు నేను నెరవేరునట్లు దేవుఁడనుగ్రహించుఁగాక!"

"నరేంద్రా! ఆ తండ్రి కొడుకువై నందు కాయనవలెనే మాట లాడితివి. నీవు చిన్నప్పటినుండియు నాకు సాయము జేయుచునే యుంటివి. ఈ లోకములో తనకు పట్టించిన కృత్యములు నిర్వహించుటలో, తన కష్టములు తాను పడుచున్న యాందుదానికి తోడు పడుము."

ఇద్దఱూరకుండిరి. ఓపికగల యా యువతి సహించి జయింపఁగలిగిన కష్టములను నరేంద్రుఁడెఱుఁగఁడు.

"శైవలిని జపము చాలించి యిక్కడికి వచ్చును. ఆమె రాకమును పొక్కమాట! నీవు వీనసగరములో నన్ను కడసారి చూచితివి. అది జ్ఞాపక మున్నదా?"

జ్ఞాపకమున్నదసి నరేంద్రుఁడు బదులు చెప్పెను.

"ఆ శీతకాలపు ప్రాతఃకాలము, మంచు గ్రమ్మిన దెఱువు, చెట్ల తోఁపులో నున్న గుడి, నీకు జ్ఞాపక మున్నవా?"

జ్ఞాపకమున్నవని యతఁడు చెప్పెను.

"మనము పాతిన మల్లెమొక్కయు, అందు పూచిన పూవులు జ్ఞాపక మున్నవా?"

అన్నియు జ్ఞాపకమున్నవని నరేంద్రుఁడు బదులు చెప్పెను.

"అట్లయిన తొమ్మిదేండ్లక్రిందట నీవు నాకిచ్చిన యీ యభిజ్ఞానము (గుర్తు) నీకు జ్ఞాపక మున్నదా?" అని హేమలత మృదువై ధవళమైన తన హస్తము చాపి, తన్ను విడిచిపోవునప్పుడు చేతి కతఁడు కట్టిన యా మల్లికాకంకణము జూపెను. వాడి త్రుత్తుషియలైన యా మల్లికాకంకణమును నరేంద్రుఁడు చూచెను.

అది ముక్కలయినను హేమలత దారముతో గ్రుచ్చి దాచి హేమలత కోవెలకుఁ బోవునప్పుడు మరల నొకసారి ధరించెను.

"నరేంద్రా! ఇది నీ బహుమానము. అది విప్పివేయుము. దానిని

తీసికొనుటకు నీ కొక్కనికే హక్కు కలదు." అనునప్పుడామె కంఠము కొంచెము కంపించెను.

"నన్ను నీ మనస్సులో జ్ఞాపక ముంచుకొనుట కిది యొక గుర్తు. హేమలతా! నన్ను నీవు మఱతువా యేమి?" అని నరేంద్రుఁడు పలికెను.

"అన్నా! కంఠములో ప్రాణ ముండఁగా మఱువను. కాని యీ యభిజ్ఞానమునం దింతకన్న నెక్కువ యర్థ మున్నది. నేను మనశ్శాంతి గోరినప్పుడు నా కది దొరకనీక యిది వైకల్యము గలిగించినది. నేను గృహకృత్యములు నిర్వర్తించునప్పుడు నా కన్నుల కిది మైకము గలిగించినది. నరేంద్రా! నే నిది ధరింపఁగూడదు. మరలఁ దీసికొనుము! నేను నా భర్తకు విధేయురాలను. పతివ్రతను."

అప్పు డిద్దఱు మాటాడఁజాలరైరి. కాని, యొండొరుల భావములు గ్రహించిరి. నరేంద్రుని గుండె కొట్టుకొనెను. అతఁడు బాష్పపూర్ణ నేత్రుఁడై దానిని విప్పి యమునానదిలోఁ బాఱవైచెను.

హేమలతయు, నరేంద్రుఁడును నీటిమీఁదఁ దేలి యది కొట్టుకొని పోవుచుండఁగా దృష్టిపథమును దాఁటి పోవువఱకుఁ జూచిరి.